విశాఖదత్త

ముద్రారాక్షసము

అమలాపురము, 1932.

Record no. 41

Viśākhadatta

Mudrārākṣasamu

Amalāpuramu, 1932.

Record no. 41

Bibliographic Record Target

కృష్ణమూర్తిశాస్త్రి, శ్రీపాద, 1866-1960
ఆయుర్వేదౌషధరత్నాకరము / శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి. - 3. ముద్రణ. - బెజవాడ : ఆంధ్రగ్రంధాలయ ముద్రాక్షరశాల, 1934.
(1), 5, (1), 8, 332, 7, (1) p. : port, ;22 cm.
Record no. 41

Kṛṣṇamūrtiśāstri, Śrīpāda, 1866-1960
Āyurvēdauṣadharatnākaramu / Śrīpāda Kṛṣṇamūrtiśāstri. - 3. mudraṇa. - Bejavāḍa : Āṃdhragrandhālaya Mudrākṣaraśāla, 1934.
(1), 5, (1), 8, 332, 7, (1) p. : port, ;22 cm.
Record no. 41

ఓమ్

శ్రీరస్తు

ఆరోగ్యమస్తు

ఆంధ్రతాత్పర్యసహిత

ఆయుర్వేదౌషధరత్నాకరము

గ్రంథకర్త

"ఆయుర్వేదభూషణ" "భిషగ్వర"

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, ఏ. ఎమ్. ఏ. సి.

'ఆంధ్రభైషజ్యరత్నావళి' 'భస్మపరికాళిక' ప్రణేత

చరకచికిత్సాస్థానానువాదకుడు

"కృష్ణాఫార్మసీ" వ్యవస్థాపకుడు

తృతీయముద్రణము : 2000 ప్రతులు

బెజవాడ

ఆంధ్రగ్రంథాలయముద్రాక్షరశాలయందు

ముద్రితము

1934

వెల రు 3-0-0

విజ్ఞాపన

(ప్రథమముద్రణము)

ఈ పుస్తకమునందలి చాలయోగములు అనేక ప్రాచీనశిథిలగ్రంథములనుండియు చాలమందియొద్దనున్న వ్రాతపుస్తకములనుండియు గ్రహింపబడి వ్రాయబడియున్నవి. ఆ యోగములలో కొన్ని అసంపూర్ణముగను సందిగ్ధముగను తప్పులుగను భేదములుగను నున్నవి. మరియు ఆశ్చర్యజనకమగు వ్యాఖ్యకూడ కలిగియున్నవి. అటువంటి ఆ యోగముల యొక్క స్వరూపమును ఇంతవరకు సవరించి వ్రాయుటకు నేను పొందిన శ్రమ వ్రాయనలవికాదు. అందుచే ఇంతకన్నను పరిశుద్ధముగను వ్యాఖ్యానము ఇంకను విపులముగను వ్రాయుటకు ఈముద్రణయందు ఇంతకంటె అవకాశము కలుగలేదు. భగవంతుని దయవలన కొద్దిగ సంస్కృతమును కొద్దిగ ఆయుర్వేదమును తెలియుటచేతను, 10 సంవత్సరములనుండియు అనేకవిధములగు యోగములను సంపాదించియుండుటచేతను, ఇంతవరకైనను వ్రాయగలిగితిని.

తెలిసియుకూడ సవరించుటకు వీలులేక అచ్చటచ్చట స్త్రీనపుంసకాదిలింగములు వ్యాకరణశాస్త్రవిరుద్ధముగను శ్లోకపాదములయందు అక్షరవ్యత్యాసముగను వ్రాయవలసివచ్చెను. ధ థ మొదలగు వర్ణవ్యత్యాసములును అక్షరపొరపాటులును గ్రామ్యపదములును చాలనుండును. సీసపద్యములయందు పాదవిభాగములయందు వ్యత్యాసము కలదు. పదవిభాగావకాశములు సరిగ వేయబడలేదు. ఇటువంటి సూక్ష్మపొరపాటులు చాలవరకు నుండవచ్చును. వానినన్నిటిని ముందుముద్రణయందు మిగుల పరిశోధించి ముద్రింపించగలను. కావున విషయప్రధానులగు తాము విషయమును గ్రహించి పొరపాటులను సవరించుకొని మీకుకలుగజేసినశ్రమకు నన్ను మన్నింప ప్రార్థించుచున్నాడను.

బెజవాడ
1-12-24

ఇట్లు, గ్రంథకర్త
శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

విజ్ఞాపన

(ద్వితీయముద్రణము)

భగవంతుడగు నా ధన్వంతరియొక్క కరుణాకటాక్షమువలన నీ ఆయుర్వేదౌషధరత్నాకరముయొక్క రెండవముద్రణమును ఈవిధముగ ముద్రింపించి ఆంధ్రవైద్యసోదరులకందించినందులకు ఆధన్వంతరికి అనేకశిరఃప్రణామము లర్పించుచున్నాడను. ఇట్లు విమర్శనముగ వ్రాయుట కొంతవరకు మంచిదేయని మొదట తెలిసినను చాలకాలము కావలయునని యప్పుడట్లు వ్రాయలేదు. ఇప్పుడింకను అనేకవిషయములను వ్రాయదలచియుకూడ కొన్నికారణములచే ప్రస్తుతమిట్లు ముగించితిని.

శాస్త్రకారులు వస్తుసంయోగమునే ప్రధానముగ నెంచుకొని శబ్దప్రయోగమును సరిగ చూడకపోవుటచే యోగములందచ్చటచ్చట భాగములయందు అనేకవిధములగు అర్థములను కల్పించుటకు తగిన అవకాశమేర్పడుచున్నది. అట్టివిషయములను బాగుగ ఆలోచించి చాలవరకు సవరించియే వ్రాసితిని. కాని కొన్నిస్థలములయందు మార్పుచేయుటకు వీలులేక అటులనే యుంచవలసివచ్చినది.

నేనువ్రాసిన మందుల పేరులయొక్క అర్థమునందు కొన్నిటికి ధాత్వర్థము సరిగ లేకపోయినను సామాన్యాభిప్రాయముతో కొన్నియర్థములను వ్రాయవలసివచ్చినది. ఇందు సూతికాభరణము, త్రైలోక్యచింతామణి, నవరత్నచింతామణి, మొదలగుమందులు ప్రతివారును చేయునవి కాదుగదా యెందులకు వ్రాయవలయునని కొందరికి సందేహము కలుగవచ్చును. సూతికాభరణము మొదలగువానిని అందరును చేయకపోయినను వాడుచున్నారు. వాడునప్పుడు అందు కలియువస్తువులును గుణములును తెలియనక్కరలేదా? మరియు నవరత్నచింతామణిమొదలగుయోగములయొక్క స్వభావము తెలిసియుండుటయు అనేకవిధముల మంచిదే.

అచ్చటచ్చట ఉదావర్తము, గృధ్రసి, పరికర్తిక, మొదలగు కొన్నివ్యాధుల శబ్దములకు ప్రతిచోటను అర్థము వివరించివ్రాయుట కష్టమని యాశబ్దములే వ్యాఖ్యానమునందుపయోగింపవలసివచ్చినది. మరియు నిటులనే మేద, జీవకము, ఋద్ధి, మొదలగు మూలికల శబ్దములను

కూడ నుపయోగింపవలసివచ్చినది. మరియు కోలపొన్న, ముయ్యాకుపొన్న, మొదలగు కొన్ని మూలికలను దేశభేదములచే ననేకవిధములుగ గ్రహించుచున్నారు. బలా అనుదానిని బలయనియు, చిట్టాముట్టియనియు, ముత్తవపులగమనియు, బృహతీ యనుదానిని వాకుడనియు, నేలములగయనియు, దేశభేదములచే ననేకవిధముల వాడెదరు. ఇట్టివి తెలిసియుకూడ వివరించివ్రాయుటకు వీలులేక బలయనియో ముత్తవపులగమనియో వాకుడనియో యర్థమును వ్రాసియూరకుంటిని.

ఆయుర్వేదమునందు అసంఖ్యాకములగు యోగములు కలవు. ఇది చాలగొప్పవిషయము. ఒక్క యోగముకూడ అనవసరముగ వ్రాయబడియుండలేదు. దీనినిగూర్చి ప్రశ్నసమాధానపరంపరలో వ్రాసియేయున్నాను. కాని యోగములు సరిగ నిర్ధారితములుగ లేకపోవుటవలన ననేకాసందర్భములు కలుగుచున్నవి. ఎట్లుచేసినను కస్తూరిమాత్రలని సామాన్యముగ పేరు ఒకటియే. ఎవరి ఇష్టము వచ్చినట్లు వారు చేసెదరు. అందు ఏవస్తువులు పడినవో కస్తూరి ఎంత కలిసినదియో ఎవరికిని తెలియదు. అది అట్లుండ సువర్ణవాతరాక్షసము, మహాలక్ష్మీవిలాసము, మొదలగు కొన్ని యోగములను కొందరు కొన్నిటిని మరికొందరు మరికొన్నిటిని చేయుదురు. మరియు అందరికిని తెలిసిన సంనిపాతభైరవి, శీతాంశురసము, మొదలగు యోగములయందే భాగములను భేదముగ వేయుచున్నారు. ఇట్టివి అనేకవిషయములు కలవు. ఇట్లుండుటచే ఒకరుచేసినమందును ఇంకొకరు వాడుటకు తగిన వీలు లేకున్నది. కాన ఆయుర్వేదమభివృద్ధిలోనికి రావలయునన్నచో ఆంధ్రవైద్యసోదరులందరును కలిసి ఆంధ్రదేశమునందలి యోగములైనను సరిగనిర్ధారణచేయవలయును. కాని ఈకష్టము మందులను చేయువారలకే తెలియునుగాని ఇతరులకు తెలియకున్నది. ఇతరుల యొద్దనుండి మందులను తెప్పించి వాడువారు "మనము ఈరజతలోహరసాయనమును ఈకస్తూరిమాత్రలను తెప్పించి వాడుచున్నాము. వీనియందు ఏవస్తువులు ఎంతెంతకలిసియున్నవి" అని విమర్శించి వాడుటలేదు. చేసినవారు ఏయోగప్రకారముచేసిరో వీరికి చెప్పుట లేదు. ఇట్లుచేయుట న్యాయమా? ఆయుర్వేదపుమందులను ఎవరికి

వారే చేసికొని వాడవలయుననియు ఇతరులయొద్ద తెప్పించి వాడుట ఆయుర్వేదాభివృద్ధికి భంగకరమనియు స్వాతంత్ర్యమునశించుననియు కొందరు పెద్దలు చెప్పుదురు, ఎందుచేతనో పరులమీదనే ఆధారపడుచున్నారు. మందులనుచేయుట యనునది ఎంతమాత్రమును సామాన్యవిషయముకాదు. మందులనుచేయుటకు అన్నిసంగతులును తెలియుట, ఓపిక, అభిరుచి, ధనము, మొదలగు ననేకవిషయములు కావలయును. ఎంతమందిరోగులకైనను సమాధానము చెప్పవచ్చును. కాని ప్రతివస్తువును సమకూర్చుట, శుద్ధులుచేయుట, వండుట, మొదలగు ననేకశ్రమలుకలయొక యౌషధమును తయారుచేయుట బహుకష్టము. ఎంత తెలిసినను ఒక్కొక పాకసమయమున ననేకవిధములగు కష్టములు కలుగుచుండును. ఒకనిమిషమునకే పాకభేదము కలుగును. ఇట్లుండ స్వయముగ దగ్గర నుండి మందులను తయారుచేయించనియెడల అవి ఎట్లు తయారగునో వేరుగ చెప్పనక్కరలేదు. ప్రతినిమిషమునకును ప్రతివిషయమును స్వయముగ చూచుచుండవలయును. వైద్యమును చేయువారు రోగముయొక్క స్థితిని అనేకసారులు అనేకవిధముల పరీక్షించియే మందును ఇచ్చుచుండవలయును. కాన వైద్యమునుచేయువారు మందులను చేయించుటయు మందులను చేయించువారు వైద్యమునుచేయుటయు నెంతమాత్రమును సమంజసముకాదు. మరియు ఆయుర్వేదము నభ్యసింపచేయదలచినవారు అధ్యాపకులుగనే యుండవలయును. సరియైన మూలికలు మొదలగుద్రవ్యములను అందుబాటుచేయువారు ప్రత్యేకముగ నుండవలయును. ఒక్కొకరొక్కొకవిధానమునే ఆచరించినచో నావిధానములు చక్కగ సిద్ధింపగలవు. కాని అవసరమునుబట్టి యొకరికొకరు సాహాయ్యమును చేయవచ్చును. ఒక్కొకరు యొక్కొకమందునే తయారుచేయుటమంచిదని చెప్పుటకు సాహసింపము గాని ఒకరు ఆసవములనే, ఒకరు భస్మలనే, ఒకరు వంటయౌషధములనే, ఇట్లు నొక్కొకరు నొక్కొకవిభాగపు మందులనే తయారుచేయవలయుననియు అట్లుచేయుటచేతనే ఆయుర్వేదపుమందులు చక్కగతయారై యందరును నిస్సందేహముగవాడుటకు తావేర్పడి బహుజనాదరణము నొంది యధికవ్యాప్తినిపొందగలవనియు నిస్సందేహముగ చెప్పుచున్నాము. ఇంతకును ముఖ్యమేమనగా? వాడుకలోనున్న యోగములనన్నిటిని సరిగ పరిష్కరించి నిర్ధారణచేసి

ప్రత్యక్షపరచవలయును. ఆమందులను సరిగ తయారుచేయువారు వేరుగనుండి పరిశుభ్రముగ తయారుచేసి చక్కగ వ్యాపకముచేసినచో ఆయుర్వేదపుమందులు బహువ్యాప్తినొందకలవు. వాడుకలోనున్న మందులను పరిష్కరించి నిర్ధారణచేయవలయునని చెప్పుటచే నితరౌషధములనుగాని ఇతరవిషయములనుగాని విమర్శించి పరిష్కరింప నవసరములేదని మా అభిప్రాయముకాదు.

అనేకయోగములయం దనేకవిధములగు మతభేదములు కలవు. వానినన్నిటిని విమర్శించి యిందు వ్రాసినచో నంతములేని విషయమగును. కాన నా మతభేదములన్నిటిని సాధ్యమైనంతవరకు విమర్శించి నాకు మంచిదనితోచిన మతమునే యిందు వ్రాసితిని.

మొదటిముద్రణవిజ్ఞాపనలో నేను వ్రాసినవిధమున సూక్ష్మములగు ధ థ మొదలగు వర్ణవ్యత్యాసములనే గాక పదవిభాగావకాశములు మొదలగు నతిసూక్ష్మవిషయములనుకూడ అధికమగుశ్రమతో చాలవరకు సవరించి ముద్రింపించితిని. కాని కొన్నిస్థలములయందు ఎంతగ విమర్శించినను సవరించి వ్రాయుటకు ఎంతమాత్రమును వీలులేక కొన్ని యటులనే యుంచవలసివచ్చినది. మరియు వరుసగనుంచుట శ్రేష్ఠమేమైనను కొన్ని యోగములయందు కొన్నిసంస్కృతపదములు సరిగనుండకపోవుటచే కొన్నిపదముల నిటునటు త్రిప్పవలసివచ్చినది. అందుచే అర్థమునందచ్చుటచ్చుట.మర్దనద్రవ్యములు వ్యాధులు మొదలగునవి కొన్ని ఇటునటు పడియుండును.

లఘుసూర్యావర్తి, సువర్ణసూర్యావర్తి, రసరాట్, రజతలోహరసాయనము, మొదలగు మందులే ఇదివరలో నందరికిని సులభగ్రాహ్యము లగునట్లు ప్రత్యక్షములో లేకపోవుటచే నీగ్రంథమింతశ్రమపడి వ్రాయవలసివచ్చినది. అట్టిసమయమున వాడుకలోనున్న యోగముల నన్నిటి నేకముగచేర్చినచో బాగుండునని తలచి సూతికాభరణము, సిద్ధమకరధ్వజము, మొదలగు మందులనుకూడ చేర్చితిని. మరియు బసవరాజీయాదిగ్రంథములయందున్న వాతవిధ్వంసిమొదలగు కొన్ని యోగములనుకూడ చేర్పవలసివచ్చినది.

ఆయుర్వేదమునందు అనేకగ్రంథకర్తలు మిక్కిలి శ్రమపడి

ఔషధానుక్రమణిక

ఓమ్

శ్రీరస్తు

ఆరోగ్యమస్తు

ఆంధ్రతాత్పర్యసహిత

ఆయుర్వేదౌషధరత్నాకరము

మంగళాచరణము

శ్లో॥ నమామి ధన్వన్తరిమాదిదేవం సురాసురైర్వన్దితపాదపద్మమ్। లోకే జరారుగ్భయమృత్యునాశం దాతారమీశం వివిధౌషధీనామ్ ॥1॥

అ॥ ఆదిదేవుడైనట్టియు, దేవతలచేతను రాక్షసులచేతను నమస్కరింపబడిన పాదపద్మములు కలిగినట్టియు, లోకమునందు ముసలితనముయొక్కయు వ్యాధులయొక్కయు భయమును మృత్యువును నశింపజేసినట్టియు, సమస్తమైన ఓషధులయొక్క జ్ఞానమునిచ్చినట్టియు, ప్రభువైనట్టియు, ధన్వంతరిని నమస్కరించుచున్నాడను.

శ్లో॥ యోగేన చిత్తస్య పదేన వాచాం మలం శరీరస్య చ వైద్యకేన। యోఽపాకరోత్తం ప్రవరం మునీనాం పతఞ్జలిం ప్రాఞ్జలిరానతోఽస్మి॥ 1॥

అ॥ యోగశాస్త్రముచే మనస్సుయొక్కయు, వ్యాకరణశాస్త్రముచే వాక్కులయొక్కయు, వైద్యశాస్త్రముచే శరీరముయొక్కయు, మాలిన్యమును పోగొట్టినట్టియు మునిశ్రేష్ఠుడైనట్టియు పతంజలికి దోసిలొగ్గి నమస్కరించుచున్నాడను.

శ్లో॥ ఆయుర్వేదం మహాశాస్త్రం ధర్మార్థసుఖసాధనమ్। యేభ్యోఽగమంస్తాన్ గోపాలాచార్యాదీన్గురుసత్తమాన్ ॥ 1 ॥ ప్రణమ్య శిరసా సమ్యక్ప్రథితౌషధశేవధిమ్। సర్వలోకహితార్థాయ గ్రన్థం పరమదుర్లభమ్। కరోమి సూక్ష్మయా బుద్ధ్యా లోకరఞ్జకముత్తమమ్॥ 2॥

అ॥ మహాశాస్త్రమును ధర్మార్థసుఖసాధనమైన ఆయుర్వేదమును అభ్యసింపజేసినట్టియు, గురుశ్రేష్ఠులైనట్టియు, గోపాలాచార్యులు మొదలగువారిని శిరస్సుచే బాగుగనమస్కరించి ప్రసిద్ధౌషధములకు నిధియైనట్టియు, మిక్కిలి దుర్లభమైనట్టియు

లోకమును సంతోషింపజేయునట్టియు, శ్రేష్ఠమైనట్టియు, గ్రంథమును లోకముయొక్క మేలుకొఱకు సూక్ష్మబుద్ధిచే రచించుచున్నాడను.

శ్లో॥ శ్రీపాదసోమయాజ్యాఖ్యం పితరం పుత్రవత్సలమ్ । గురుం పరమపూజ్యం మే స్మరామి హృది సర్వదా ॥ 1 ॥ అశేషసుగుణోపేతాం మాతరం పరదేవతామ్ । సుబ్బమాంబాభిధాం వన్దే నిత్యం శ్రేయోఽభివృద్ధయే॥ 2 ॥

ఆ॥ శ్రీపాదసోమయాజియనెడి పేరుగలిగినట్టియు, పుత్రప్రేమకలిగినట్టియు, గౌరవనీయుడైనట్టియు, అధికముగ పూజింపదగినట్టియు, తండ్రిని హృదయమందెల్లప్పుడు స్మరించుచున్నాడను. సమస్తసుగుణములతో కూడినట్టియు, దైవస్వరూపిణియైనట్టియు, సుబ్బమ్మయనెడి పేరుకలిగినట్టియు, తల్లిని శ్రేయోభివృద్ధికొఱకు నెల్లప్పుడు నమస్కరించుచున్నాడను.

శ్లో॥ తయోర్ద్వితీయపుత్రోఽహం ప్రథమో వేఙ్కటేశ్వరః । సుబ్రహ్మణ్యో రామమూర్తిస్సత్యనారాయణస్తతః॥ 1 ॥ శేషరాయో నృసింహశ్చ క్రమాత్పఞ్చాపి మేఽనుజాః। సుబ్బమామ్బా రామమామ్బా వేఙ్కటరత్నమ్బికా తథా॥ 2 ॥ సోదర్యోఽస్మాకమభవం స్త్రిస్సుగుణరాశయః । గోదావరీతటే కోనసీమ్ని విద్వద్వరావృతే ॥ 3 ॥ మోడేకుర్త్యాఖ్యసద్గ్రామే జాతాః ఖ్యాతిం గతా వయమ్ । సోఽహం కౌశికసద్గోత్రశ్శ్రీపాదకులసమ్భవః ॥ 4 ॥ కృష్ణమూర్తిసమాఖ్యాతో వైద్యవిద్యావిశారదః । పరీక్ష్య వివిధాన్యోగాన్కరోమి గ్రన్థముత్తమమ్ । ఆయుర్వేదౌషధాభిఖ్యరత్నాకరసమాహ్వయమ్ ॥5॥

ఆ॥ మాతల్లిదండ్రులకు నేను ద్వితీయపుత్రుడను. వేంకటేశ్వర్లు ప్రథమపుత్రుడు. సుబ్రహ్మణ్యము రామమూర్తి సత్యనారాయణ శేషారావు నృసింహము ఈ యైదుగురు నాకు క్రమముగ ననుజులు (తమ్ములు). సుబ్బమ్మ రామమ్మ వెంకటరత్నమ్మ అనెడి సుగుణవతులగు ముగ్గురు తోబుట్టువులు (అక్కసెల్లెండ్రు) మాకు గలరు. మేము గోదావరిప్రాంతమున కోనసీమయందు విద్వాంసులతో కూడినట్టియు, మోడేకుర్రు అనెడి పేరుకలిగినట్టియు, యోగ్యమైనట్టియు, గ్రామమందు జన్మించితిమి. కౌశిక సగోత్రమందు శ్రీపాదవంశమున జన్మించినట్టియు, కృష్ణమూర్తియనెడి పేరుకలిగినట్టియు, వైద్యవిద్యనభ్యసించినట్టి నేను అనేకవిధములైనయోగములను విమర్శించి శ్రేష్ఠమైనట్టియు, ఆయుర్వేదౌషధరత్నాకరమనెడి పేరుకలిగినట్టియు, గ్రంథమును రచించుచున్నాడను.

గ్రంథప్రారంభము

ప్రథమగుచ్ఛము

కాంతవల్లభరసము

శ్లో॥ కాన్తం షోడశభాగం చ చతుర్దశమయోరజః। కిట్టం ద్వాదశకం చైవ దశభాగం తు టఙ్కణమ్ ॥1॥ మనశ్శిలాష్టభాగాం షడ్భాగం చ శిలాజతు। సర్వేణ చ సమం సూతం గన్ధకం చాపి తత్సమమ్॥2॥ ఆర్ద్రామూషోదరే న్యస్య వాలుకాయన్త్రకే క్షిపేత్ । పాచయేత్సప్తరాత్రిం తు సంగ్రాహ్యః సూక్ష్మచూర్ణితః ॥ 3 ॥ సేవితో మధునా యుక్తః నిష్కార్ధేన సమన్వితః । పాణ్డురోగం క్షయం గుల్మం గ్రహణీరోగకం తథా ॥4॥ కాసం శ్వాసం జ్వరం ఛర్దిం ప్లీహోదరమరోచకమ్। మన్దాగ్నిం కుష్ఠరోగం చ మూలరోగం భగన్దరమ్ ॥ 5 ॥ వాతం శూలం హరేద్వృష్యస్తథా చైవాతిదీపకః । తుష్టిపుష్టికరః కాన్తివర్ధనో బలవర్ధకః ॥ 6 ॥ కాన్తవల్లభనామాఽయం విష్ణునా నిర్మితః పురా! సర్వపాణ్డుక్షయహరః లోకస్యారోగ్యహేతుకః ॥ 7 ॥

ఆ॥ కాంతభస్మ 16 భా, ఖిట్టలోహభస్మ 14 భా, మాండూరభస్మ 12 భా, శు॥ వెలిగారము 10 భా, శు॥ మణిశిల 8 భా, శిలాజతుభస్మ 6 భా, వీనియన్నిటికిని సమానము శు॥ పాదరసము, పాదరసముతో సమానము శు॥ గంధకము, ఇట్లు వీనిని గ్రహించి ఆర్ద్రమూసయందు పోసి వాలుకాయంత్రమందుంచి యేడురోజులు వండవలయును. పిమ్మట తీసి మెత్తగచూర్ణించి అర్ధనిష్కపరిమాణముచొప్పున తేనెతో సేవించినయెడల పాండురోగము, క్షయ, గుల్మము, గ్రహణీరోగము, కాస, శ్వాస, జ్వరము, వాంతి, ప్లీహోదరము, అరోచకము, అగ్నిమాంద్యము, కుష్ఠరోగము, మూలవ్యాధి, భగందరము, వాతము, శూల, ఈ రోగములను హరించును. వీర్యవృద్ధిని, అధికమగుజాఠరదీప్తిని, మనస్సంతోషమును, శరీరపుష్టిని, కలిగించును. శరీరకాంతిని, బలమును, వృద్ధిపొందించును. కాంతవల్లభరసమనెడి యీయౌషధము పూర్వకాలమందు విష్ణువుచే చెప్పబడినది. సమస్తములైన పాండురోగములను, క్షయలను, హరించును. లోకమునకు ఆరోగ్యమును కలిగించును.

సువర్ణకాంతవల్లభరసము

శ్లో॥ కాన్తం షోడశభాగం చ చతుర్దశమయోరజః।కిట్టం ద్వాదశకం చైవదశభాగం తు టఙ్కణమ్॥1॥మనశ్శిలాష్టభాగాం షడ్భాగంచ

శిలాజతు। సువర్ణమేకభాగం చ రౌప్యకం చ ద్విభాగకమ్ ॥2॥ సర్వైస్సమం శుద్ధసూతం గన్ధకం సూతతుల్యకమ్। జమ్బీరఫలసారేణ దృఢం మర్ద్యం చ యత్నతః ॥3॥ ఆర్ద్రమూషోదరే న్యస్య వాలుకాయన్త్రకే క్షిపేత్। పాచయేత్సప్తరాత్రం తు సంగ్రాహ్యః సూక్ష్మచూర్ణితః ॥4॥ జలేన తు విమర్ద్యైశ్చ వటకాంశ్చైవ కారయేత్। సేవితో మధునాయుక్త శ్చతుర్గుఞ్జాప్రమాణతః ॥5॥ పాణ్డురోగం క్షయం గుల్మం గ్రహణీరోగకం తథా। కాసం శ్వాసం జ్వరం ఛర్దిం ప్లీహోదరమరోచకమ్ ॥6॥ మన్దాగ్నిం కుష్ఠరోగం చ మూలరోగం భగన్దరమ్। వాతం శూలం హరే ద్వృష్యస్తథా చైవాతిదీపకః ॥7॥ తుష్టిపుష్టికరః కాన్తివర్ధనో బలవర్ధకః। కాన్తవల్లభనామాఽయం సువర్ణపదపూర్వకః ॥8॥

అ॥ కాంతభస్మ 16 భా, ఖడ్గలోహభస్మ 14 భా, మాండూరభస్మ 12 భా, శు॥ వెలిగారము 10 భా, శు॥ మణిశిల 8 భా, శిలాజతుభస్మ 6 భా, సువర్ణభస్మ 1భా, వెండిభస్మ 2భా, వీనియన్నిటికిని సమానము శు॥ పాదరసము, పాదరసముతో సమానము శు॥ గంధకము, ఇట్లు వీనిని గ్రహించి నిమ్మకాయరసముతో దృఢముగ మర్దించి ఆర్ద్రమూసయందు పోసి వాలుకాయంత్రమందుంచి యేడురోజులు వండవలయును. పిమ్మట తీసి మెత్తగ చూర్ణించి నీటితోనూరి కుప్పెలుగచేసి నాలుగుగురివిందగింజలపరిమాణముగ తేనెతో సేవించినయెడల పాండురోగము, క్షయ, గుల్మము, గ్రహణరోగము, కాస, శ్వాస, జ్వరము, వాంతి, ప్లీహోదరము, అరోచకము, అగ్నిమాంద్యము, కుష్ఠరోగము, మూలవ్యాధి, భగందరము, వాతము, శూల, ఈ రోగములు హరించును. వీర్యవృద్ధిని, అధికమగు జఠరదీప్తిని, మనస్సంతోషమును, శరీరపుష్టిని, కలిగించును. శరీరకాంతిని, బలమును, వృద్ధిపొందించును. ఇది సువర్ణకాంతవల్లభరసమని చెప్పబడును.

మహాసువర్ణకాంతవల్లభరసము

శ్లో॥ కాన్తం షోడశభాగం చ లోహభస్మ చతుర్దశ। కిట్టం ద్వాదశకం చైవ చతుర్భాగం తథాభ్రకమ్ ॥1॥ తామ్రభస్మ త్వష్టభాగం షడ్భాగాం చ మనశ్శిలామ్। టఙ్కణం తు చతుర్భాగం ద్విరౌప్యం చైకస్వర్ణకమ్ ॥2॥ సర్వైస్సమం శుద్ధసూతం గన్ధకం సూతతుల్యకమ్। హంసపాదీరసైస్మర్ద్యం వాలుకాయన్త్రయోగతః ॥3॥ పాచయేత్సప్తదివసం సంగ్రాహ్యః సూక్ష్మచూర్ణితః। నీరేణ తు విమర్ద్యైశ్చ వటకాంశ్చైవ కారయేత్ ॥4॥ సేవితో మధునాయుక్తః గుఞ్జాత్రయప్రమాణతః। పాణ్డురోగం క్షయం

గుల్మం గ్రహణీరోగకం తథా ॥5॥ అజీర్ణం వివిధం హన్తి జీర్ణజ్వరవినాశకః। కాసం శ్వాసం జ్వరం ఛర్దిం ప్లీహోదరమరోచకమ్ ॥6॥ శోఫం చ వివిధం హన్యాత్కామలాం చ హలీమకమ్। కుష్ఠరోగమతీసారం మూలరోగం భగన్దరమ్ ॥7॥ వాతవ్యాధిహరః శ్రేష్ఠః శూలఘ్నః శ్లేష్మరోగహృత్। అనుపానవిశేషేణ సర్వరోగహరః పరమ్ ॥8॥ తుష్టిపుష్టికరః కాన్తివర్ధనో బలవర్ధకః। వీర్యవృద్ధికరశ్చైవ తథా శ్రేష్ఠం రసాయనమ్ ॥9॥ కాన్తవల్లభనామాఽయం సువర్ణపదపూర్వకః। లోకానాం రక్షణార్థం చ లక్ష్మీనాథప్రకల్పితః ॥10॥

అ॥ కాంతభస్మ 16 భా, ఖడ్గలోహభస్మ 14 భా, మాండూరభస్మ 12 భా, అభ్రకభస్మ 4 భా, తామ్రభస్మ 8 భా, శు॥ మణిశిల 6భా, శు॥ వెలిగారము 4 భా, వెండిభస్మ 2 భా, సువర్ణభస్మ 1 భా, వీనియన్నిటికిని సమానము శు॥ పాదరసము, పాదరసముతో సమానము శు॥ గంధకము, ఇట్లు వీనిని గ్రహించి హంసపాదిరసముతో మర్దించి వాలుకాయంత్రమందు ఏడురోజులు వండవలయును. పిమ్మట తీసి మెత్తగ చూర్ణించి నీటితోనూరి కుప్పెలను చేసి మూడుగురివిందగింజలప్రమాణముగ తేనెతో సేవించినయెడల పాండురోగము, క్షయ, గుల్మము, గ్రహణీరోగము, అజీర్ణము, జీర్ణజ్వరము, కాస, శ్వాస, జ్వరము, వాంతి, ప్లీహోదరము, అరోచకము, నంజు, కామిర్లు, హలీమకము, కుష్ఠరోగము, అతిసారము, మూలవ్యాధి, భగందరము, వాతవ్యాధులు, శూల, శ్లేష్మవ్యాధులు, ఇవి హరించును. అనుపానవిశేషములతో సేవించినయెడల సర్వరోగములు హరించును. మనస్సంతోషమును, శరీరపుష్టిని, చేయును. శరీరకాంతిని, బలమును, వృద్ధిపొందించును. వీర్యవృద్ధిని చేయును. శ్రేష్ఠమైన రసాయనము. ఈ మహాసువర్ణకాంతవల్లభరసము, లక్ష్మీనాథునిచే లోకరక్షణార్థమై చెప్పబడినది.

రజతలోహరసాయనము

శ్లో॥ ఏకైకం సూతరౌప్యే చ ద్విభాగం జీవలోహకమ్। గన్ధకం తు త్రిభాగం చ తథా ఖల్వే వినిక్షిపేత్ ॥1॥ కన్యారసేన విమలా భృఙ్గరాజకటిల్లకైః। భద్రేణ వజ్రివల్ల్యా చ ప్రత్యేకం మర్దయేద్దినమ్ ॥2॥ అథాతో వాలుకాయన్త్రే పచేద్యామచతుష్టయమ్। భాషితం పూజ్యపాదేన తారలోహరసాయనమ్ ॥3॥ గుఞ్జాద్వయం ప్రదాతవ్యమనుపానవిశేషతః। రాజయక్ష్మాదికాన్ రోగాన్ శ్లేష్మపిత్తాధికాన్ జయేత్ ॥4॥ అజీర్ణం తిమిరం శ్వాసం కాసం చైవాతిదుస్తరమ్। పాణ్డుం శోఫం చ హృద్రోగం కామలాం కుమ్భకామలామ్। పక్షాఘాతార్దితౌ హన్తి వాతవ్యాధివినాశకమ్ ॥5॥

ఆ॥ శు॥ పాదరసము 1 భా, వెండిభస్మ 1 భా, శు॥ ఉక్కురజను 2 భా, శు॥ గంధకము 3 భా, ఇట్లు వీనిని ఖల్వమందువేసి కలుబంద, సాంబరేణు, గుంటగలగర, గలిజేరు, అల్లము, నల్లేరు, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ నొక్కొక్క రోజు మర్దించి వాలుకాయంత్రమందు నాలుగుజాములు వండవలయును. ఈ రజతలోహరసాయనము పూజ్యపాదులచే చెప్పబడినది. రెండుగురివిందగింజలపరిమితిగ అనుపాన విశేషముతో నియ్యవలయును. రాజయక్ష్మ మొదలగువ్యాధులను, శ్లేష్మమధికముగల వ్యాధులను, పిత్తమధికముగలవ్యాధులను, నశింపజేయును. అజీర్ణము, తిమిరవ్యాధి, శ్వాస, కాస, పాండువు, సంజు, హృద్రోగము. కామిర్లు, కుంభకామల, పక్షవాతము. అర్దితవాతము. వాతవ్యాధి, వీనిని నశింపజేయును.

రజతలోహరసాయనము

సీ॥ రసమేకభాగంబు రజతజీవపులోహబలియుగ్మభాగముల్ బాగుగాను। ఖల్వంబులోనుంచి కలుబంద సాంబ్రాణిభృంగపునర్నవ శృంగవేర। వహ్ని వజ్రవల్లిరసములతో నూరి వజ్రమూసనుంచి వాలుకమున। వండిచల్లార్చి మున్వాడినరసముల మఱలమర్దన జేసి మాషమాత్ర। పరిమితంబును తగునను పానమునను। సేవనము జేయు జనులకు చెలువుగాను। రోగములనెల్ల వేగమె మాపుమాపు। జగమునను తారలోహరసాయనంబు॥

ఆ॥ శు॥ రసము 1 భా, వెండి 2 భా, శు॥ లోహరజను 2 భా, శు॥ గంధకము 2 భా, వీనిని ఖల్వమందుంచి కలుబంద, సాంబరేణి, గుంటగలగర, గలిజేరు, అల్లము, చిత్రమూలము, నల్లేరు, వీనియొక్క రసములతో మర్దించి వజ్రమూసయందుంచి వాలుకాయంత్రమందు వండి చల్లారినపిదప మొదటిరసములతో మఱల మర్దింపవలయును. దీనిని మాషపరిమితిగ తగినయనుపానములతో సేవించినయెడల సమస్తమైన వ్యాధులు వెంటనే నశించును. ఇది రజతలోహరసాయనమని చెప్పబడును.

రజతలోహరసాయనము (పుటయోగము)

శ్లో॥ రజతాద్ద్విగుణం తీక్ష్ణం ద్వయోస్తుల్యం తు పారదమ్। పారదాద్ద్విగుణం గన్ధం కుమార్యా తు విమర్దయేత్ ॥1॥ మూషామధ్యే వినిక్షిప్య బన్ధయేద్వస్త్రమృత్తికామ్। తతస్సూక్ష్మపుటే పాచ్యం స్వాఙ్గశీతల ముద్ధరేత్ ॥2॥ పునర్నవాకుమార్యోశ్చ బ్రాహ్మీజమ్బీరయో స్తథా। వజ్రవల్ల్యా రసేనాపి పేషయేద్దివసత్రయమ్ ॥3॥ ఔషధం గులికాన్ కృత్వా ఛాయాయాం శోషయేత్తతః। మాషద్వయం ప్రదాతవ్య మనుపానవిశేషతః ॥4॥ కాసశ్వాసక్షయహరం మేహవ్యాధివినాశకమ్। పాణ్డురోగం నిహన్త్యాశు వాతఘ్నం కఫనాశకమ్ ॥5॥ రక్తపిత్తాతిసారఘ్నం ఛర్దిహిక్కావినాశకమ్। సర్వశూలహరం చైవ సర్వజ్వరహరం పరమ్ ॥6॥ తత్తద్రోగానుపానేన సర్వరోగనికృన్తకమ్। సఞ్జీవనీసమం జ్ఞేయం తారలోహరసాయనమ్ ॥7॥

ఆ॥ వెండిభస్మ 1 భా, శు॥ ఉక్కులోహము 2 భా, శు॥ పాదరసము 3 భా, గంధకము 6 భా, ఇటుల వీనిని కలుబందరసముతో మర్దించి మూసలయందుంచి మట్టిపూసినగుడ్డలచే సంధిబంధనమును చేసి చిన్నపుటమును వేసి స్వాంగశీతలమైనపిదప తీసికొనవలయును. పిమ్మట గలిజేరు, కలుబంద, సరస్వతీయాకు, నిమ్మకాయ, నల్లేరు, వీనియొక్క రసములతో మూడురోజులుమర్దించి కుప్పెలను చేసి నీడను ఎండించవలయును. పిమ్మట రెండుమాషములపరిమితిగ అనుపానవిశేషముతో నియ్యవలయును. కాస, శ్వాస, క్షయ, మేహవ్యాధి, పాండురోగము, వాతవ్యాధి, కఫవ్యాధి, రక్తపిత్తము, అతిసారము, వాంతి, ఎక్కిళ్లు, శూల, జ్వరము, ఈ వ్యాధులు హరించును. ఆయారోగములకు తగినయనుపానములతో నిచ్చినయెడల సమస్తరోగములను నశింపచేయును. ఈరజతలోహరసాయనము సంజీవనితో సమానమైనదానినిగ తెలిసికొనవలెను.

తార(రజత)లోహరసాయనము

శ్లో॥ అయోరజస్త్రిభాగం చ త్రిభాగం సూతకం తథా। షడ్భాగం గన్ధకం చైవ తారమభ్రకసంజ్ఞకమ్ ॥1॥ కన్యారసేన సంమర్ద్యం సాతలాయా రసేన చ। నిర్గుణ్డ్యా భృఙ్గరాజస్య శోఫఘ్న్యాశ్చార్ద్రికస్య చ ॥2॥ చిత్రభానోర్వజ్రవల్ల్యా రసైరష్టభిరేవ వై। మర్దయేదష్టరాత్రం తు వాలుకాయన్త్రికే పచేత్ ॥3॥ తారలోహరసో నామ విష్ణునా నిర్మితః పురా। పాణ్డుక్షయశ్వాసకాసమజీర్ణారోచకం హరేత్ ॥4॥ శోఫం జీర్ణజ్వరం హన్తి శూలఘ్నః కఫనాశకః। అనుపానవిశేషేణ సర్వరోగహరః పరమ్ ॥5॥

ఆ॥ శు॥ ఉక్కురజను 3 భా, శు॥ పాదరసము 3 భా, శు॥ గంధకము 6 భా, వెండిభస్మ 1 భా, ఇట్లు వీనిని గ్రహించి కలుబంద, సాంబరేణు, వావిలి, గుంటగలగర, గలిజేరు, అల్లము, చిత్రమూలము, నల్లేరు, ఈయెనిమిదివస్తువులయొక్క రసములచే ఎనిమిదిదినములు మర్దించి వాలుకాయంత్రమందు వండవలయును. ఇది తారలోహరసాయనమని చెప్పబడును. పూర్వకాలమందు విష్ణువుచే చెప్పబడినది. పాండువు, క్షయ, శ్వాస, కాస, అజీర్ణము, అరోచకము, సంజు, జీర్ణజ్వరము, శూల, కఫవ్యాధి, ఈ వ్యాధులను హరించును. అనుపానవిశేషముతో సమస్తవ్యాధులను హరించును.

రజతలోహరసాయనము (పుటయోగము)

సీ॥ ఖడ్గరాపొడి తులము గంధకంబును తులము రజతచూర్ణము తులము రసము తులము। ఖల్వంబులోనుంచి కలగరరసమున సాంబ్రాణిర సమునసరసముగను।వజ్రవల్లీరసము వహ్ని పునర్నవ కలుబందయల్లము కాకరాకు। ఇన్నిరసంబుల విడవకుండగజాల రెండురోజులునూరి రేయి బగలు। అదిబిళ్ళవలెజేసి యార్చి ప్రమిదను బెట్టి ప్రమిదగప్పియు మన్ను ప్రబలరాచి।గజముపొడవున పుటము ఘనముగా వేసియు శీతలంబునతీసి శీఘ్రముగను ముందురసములతో నూరి ముదముమీర। అనుదినంబును నౌషధమడ్డిగెత్తు।అనుభవించిన జనులకు నమృతమగును। సర్వవ్యాధుల మాన్పును జగతిలోన। రజతలోహరసాయనంబండ్రు దీని॥

అ॥ శు॥ ఖడ్గరాపొడి 1 తు, శు॥ గంధకము 1 తు, శు॥ వెండిరాపొడి 1 తు, శు॥ రసము 1 తు, వీనిని ఖల్వమందుంచి గుంటగలగర, సాంబరేణు, నల్లేరు, చిత్రిమూలము, గలిజేరు, కలుబంద, అల్లము, కాకరాకు, వీనియొక్క రసములతో రెండు రోజులు రాత్రింబగళ్లు విడవకుండనూరి బిళ్ళలుచేసి ఆరనిచ్చి ప్రమిదలో బెట్టి పైన ప్రమిద మూసి మన్ను బాగుగపూసి గజముపొడవున పుటము బాగుగపెట్టి చల్లారిన పిదప తీసి పూర్వపురసములతో నూరవలయును. దీనిని అడ్డిగెత్తు చొప్పున పుచ్చుకొనినయెడల అమృతతుల్యమగును. సమస్తవ్యాధులను నశింపజేయును. రజతలోహరసాయనమని చెప్పబడును.

జ్వరగజాంకుశము

శ్లో॥రసామ్లసాగగన్ధాచదన్తీబీజం సటఙ్కణమ్।కజ్జలీవత్సంప్రమ ర్ద్యం ముద్గమాత్రం ప్రమాణతః ॥1॥ చణమాత్రం చ వా దేయో నాగ వల్లీదలాన్వితః। అయం సర్వజ్వరాన్ హన్తి సన్తతం తరుణం తథా॥2॥ పథ్యం చైవ ప్రదాతవ్యం దధిక్షీరం చ శర్కరామ్। పూజ్యపాదేన చ ప్రోక్తశ్చాయం జ్వరగజాఙ్కుశః ॥3॥

అ॥ శు॥ పాదరసము, శు॥ అమరశిలగంధకము, శు॥ నేపాళపువిత్తులు, శు॥ వెలిగారము, వీనిని కాటుకవలెనూరి పెసరగింజపరిమితిగ గాని సెనగగింజపరిమితిగ గాని తమలపాకులతో కూడ నియ్యవలయును. ఇవి సమస్తజ్వరముల్లను, సన్తతజ్వరమును, తరుణజ్వరమును, హరించును. పెరుగును, పాలను, పంచదారను, పథ్యముల నుగ నియ్యవలయును. ఈ జ్వరగజాంకుశము పూజ్యపాదునిచే చెప్పబడినది.

సూచికాముఖరసము

శ్లో॥ రుచకం చాభ్రగన్ధౌ చ నేపాలం చ మనశ్శిలామ్।ఖర్పరం తుత్థకం చైవ తాలకం టఙ్కణం తథా ॥1॥ దరదం సైన్ధవం చైవ సర్వతుల్యం తు పారదమ్।మధుపుష్పస్య తైలేన సంమర్ద్యం దివసత్రయమ్ ॥2॥ డోలాయన్త్రే పచేద్యామం తన్నీత్వా ఖల్వమధ్యకే।కృష్ణసర్పస్య పిత్తేన సంభావ్యం దివసద్వయమ్। బ్రహ్మద్వారే క్షురేణైవ ఛిత్వా గుఞ్జాం విమర్దయేత్ । జమ్బీరరసీరే యుఞ్జీత సంనిపాతాన్నిహన్తి చ॥ 4॥ హిక్కాం మూర్ఛాం చ కమ్పం చ మూకత్వం బధిరత్వకమ్।కాసాం స్తథోర్ధ్వశ్వాసంచ మధువాతం నికృన్తయేత్। సూచికాముఖనామా ఽయం రసః ప్రాణప్రదాయకః ॥ 5 ॥

అ॥ సౌవర్చలవణము, అభ్రకభస్మ, శు॥ గంధకము, శు॥ నేపాళపువిత్తులు, శు॥ మణిశిల, శు॥ కఫరి, శు॥ మైలతుత్థము, శు॥ తాళకము, శు॥ వెలిగారము, శు॥ ఇంగిలీకము, సైంధవలవణము, వీనిని సమభాగములుగను వీనియన్నిటితో సమానమగు శు॥ పాదరసమును గ్రహించి ఇప్పనూనెతో మూడురోజులు మర్దించి డోలాయంత్రమందొకజాము వండవలయును పిదప తీసి ఖల్వమందుంచి నల్లత్రాచుపాముయొక్క పిత్తముచే రెండురోజులు భావనచేయవలయును. బ్రహ్మద్వారమునందు కత్తిచే గీరి యీయౌషధమును గురివిందగింజపరిమితిగ నిమ్మకాయరసముతో కలిపి యాగాయము నందు వేసి వ్రేలితో రుద్దినయెడల సంనిపాతములు, ఎక్కిళ్లు, మూర్ఛ, వణుకు, మూగతనము, చెముడు, దగ్గులు, ఊర్ధ్వశ్వాస, మధువాతము, వీనిని నశింపచేయును. సూచికాముఖరసమనెడి యీ యౌషధము ప్రాణముల నిచ్చును.

పంచవక్త్రరసము

శ్లో॥ శుద్ధసూతం విషం గన్ధం మరిచం టఙ్కణం కణామ్ । మర్దయేద్ధూర్తజద్రావైర్దినమేకం తు శోషయేత్ ॥ 1॥ పఞ్చవక్త్రరసో నామ ద్విగుఞ్జః సంనిపాతజిత్ । అర్కమూలకషాయం చ త్ర్యూషణం చానుపాయయేత్ ॥2॥ యుక్తం దధ్యోదనం పథ్యం జలయోగం చ కారయేత్ । రసేనానేన శామ్యన్తి సక్షౌద్రేణ కఫాదయః ॥3॥ ... ధాత్రీకరసం చానుపిబేదగ్నివివృద్ధయే।యథేష్టఘృతమాంసాశీ శక్తో భవతి పావకః॥ 4 ॥

అ॥ శు॥ పాదరసము, శు॥ నాభి, శు॥గంధకము,మిరియాలు,శు॥ వెలిగారము, పిప్పళ్ళు, వీనిని సమభాగములనుగ గ్రహించి ఉమ్మెత్తరసముతో నొకదినము మర్దించి ఎండిన

చవలయును. పంచవక్త్రరసమని చెప్పబడును. రెండుగురివిందగింజలపరిమితిగ నిచ్చిన యెడల సంనిపాతములను నశింపచేయును. జిల్లేడువేళ్ళయొక్కయు, త్రికటుకముల యొక్కయు, కషాయమును అనుపానముగ నివ్వవలయును. పెరుగుతోకూడిన యన్నమును పెట్టవలయును. స్నానమును చేయింపవలయును. దీనిని తేనెతో కూడ నిచ్చిన యెడల కఫరోగములు మొదలగునవి నశించును. ఘృతమును, మాంసమును, ఇష్టానుసారముగ భుజించి దీనిని సేవించి వెంటనే తేనెను, అల్లపురసమును, త్రాగినయెడల జాఠరాగ్ని వృద్ధినిపొంది ఘృతమాంసములను వెంటనే జీర్ణింపచేయును.

చండభానురసము

శ్లో॥ సూతం త్రైగుణ్యగన్ధం పరిమితమమృతం తీక్ష్ణకం భానునేత్రం । హరితాలం తచ్చతుష్కం గగనమథయుగం మారిచం సర్వతుల్యమ్। ఏతం దద్యాన్నిహన్తి జ్వరవనదహనస్తామసాహేః ఖగేన్ద్రః। కాసశ్వాసాపహన్తా క్షయతరుదహనః పాణ్డురోగాపహన్తా ॥ 1॥ వాతవ్యాధీభసింహో హ్యుదరజలనిధేశ్శోషకో బాడబాగ్నిః।నష్టాగ్నేర్దీపకస్స్యాజ్జఠరమలమహాక్లేశహృద్రోగహారీ । మూలవ్యాధ్యన్ధకారప్రశమనతపనః కుష్ఠరోగాపహన్తా । నామ్నాఽయం చణ్డభానుస్సకలగదహరో భాషితః పూజ్యపాదైః ॥2॥

అ॥ శు॥ రసము 1 భా, శు॥ గంధకము 3 భా, శు॥ నాభి 3 భా, లోహభస్మ 3 భా, తామ్రభస్మ 3 భా, శు॥ తాలకము 4 భా, అభ్రకభస్మ 2 భా, మిరియాలు 19 భా, వీనిని నూరి యియ్యవలయును. జ్వరమనెడివనమునకు కారుచిచ్చువంటిదగును. సంనిపాతమనెడిపామునకు గరుత్మంతుడువంటిదగును. దగ్గును, ఉగర్పును, హరించును. క్షయయనెడి వృక్షమును దహింపజేయును. పాండురోగమును హరించును. వాతవ్యాధులనెడిగజములకు సింహామువంటిదగును. ఉదరరోగమనెడిసముద్రమునకు శోషింపజేసెడి బాడబానలమువంటిదగును. నష్టమైనజాఠరాగ్నిని ప్రజ్వలింపజేయును. జాఠరాశ్రితమలజనితవ్యాధులను, హృద్రోగములను, హరించును. మూలవ్యాధియనెడి చీకటికి సూర్యునివంటిదగును. కుష్ఠరోగములను హరించును. చండభానురసమని చెప్పబడును. సమస్తవ్యాధులను హరించును. పూజ్యపాదునిచే చెప్పబడినది.

సంనిపాతభైరవరసము

శ్లో॥ తాలకం గన్ధకం సూతం వత్సనాభం త్రిభిస్సమమ్।శితాం చ టఙ్కణం చైవ సర్వైస్తుల్యం తు హిఙ్గులమ్ ॥1॥ సంమర్ద్యం చిత్రజమ్మాభ్యామార్ద్రకేణ దినత్రయమ్।అనుపానవిశేషేణ సంనిపాతకభైరవః॥2॥

త్రిదోషజాతిసారం చ కఫం పాణ్డుమరోచకమ్ । కుక్షిశూలముదావర్తం సంనిపాతం నికృన్తయేత్ ॥ 3 ॥

అ॥ శు॥ తాళకము 1 భా, శు॥ గంధకము 1 భా, శు॥ పాదరసము 1 భా, శు॥ నాభి 3 భా, శు॥ మణిశిల 1 భా, శు॥ వెలిగారము 1 భా, శు॥ ఇంగిలీకము 8 భా, వీనిని చిత్రమూలము, నిమ్మకాయ, అల్లము, వీనియొక్కరసములచే మూడురోజులు మర్దించవలయును. ఈసంనిపాతభైరవరసమును అనుపానవిశేషముతో నిచ్చినయెడల మూడుదోషములవలన జనించిన యతిసారమును, కఫవ్యాధిని, పాండువును, అరోచకమును, ఉదరశూలను, ఉదావర్తమును, సంనిపాతమును, నశింపజేయును.

వైష్ణవరసము (వైష్ణవీరసము)

శ్లో॥ హిఙ్గులం వత్సనాభం చ చక్రాఙ్గీం కటుకత్రియమ్।చిత్రమూలకషాయేణ సమభాగం విమర్దయేత్ ॥1॥ డోలాయన్త్రే యామమాత్రం పచేన్నిష్పాదితో భవేత్।ఆర్ద్రికస్యానుపానేన మాషమాత్రం జ్వరాపహః ॥2॥ ద్వన్ద్వజ్వరం సంనిపాతం పురాణం విషమజ్వరమ్।నాశయేదఖిలాన్ రోగాన్నామ్నాఽయం వైష్ణవో రసః ॥ 3 ॥

అ॥ శు॥ ఇంగిలీకము, శు॥ నాభి, కటుకరోహిణి, త్రికటుకములు, వీనిని సమభాగములనుగ గ్రహించి చిత్రమూలకషాయముతో నూరి డోలాయంత్రమందు నొకజాము వండవలయును. తయారగును. దీనిని రెండుమాషముల పరిమితిగ అల్లపురసముయొక్క అనుపానముతో నిచ్చినయెడల జ్వరములు, ద్వంద్వజ్వరము, సంనిపాతజ్వరము, పురాణజ్వరము, విషమజ్వరము, అనువ్యాధులను నశింపచేయును. సమస్తమైనవ్యాధులను నశింపచేయును. ఇది వైష్ణవరసమని చెప్పబడును.

సూచికాభరణరసము

శ్లో॥ విషం పలమితం సూతం శాణికం చూర్ణయేద్ద్వయమ్। తచ్చూర్ణం సమ్పుటే క్షిప్త్వా కాచలిప్తశరావయోః॥ముద్రాం కృత్వా చ సంశోష్య తతశ్చుల్ల్యాం నివేశయేత్ ।వహ్నిం శనైశ్శనైః కుర్యాత్ప్రహరద్వయమాత్రకమ్॥2॥ తత ఉద్ఘాట్య తన్ముద్రాముపరిస్థశరావకే।సంలగ్నో యో భవేత్సూతస్తం గృహ్ణీయాచ్ఛనైశ్శనైః ॥3॥ వాయుస్పర్శో యథా న స్యాత్తథా కూప్యాం నివేశయేత్ ।సూచ్యత్ర్యాచ్యాముఖేలగ్నః కూప్యా నిర్యాతిచాగదః ॥4॥ తావన్మాత్రో రసో దేయో మూర్ఛాయాం సంనిపాతినః।క్షురేణ ప్రచ్ఛితే మూర్ధ్ని తత్రాఙ్గుల్యా చ ఘర్షయేత్ ॥5॥ రక్తభేషజసమ్పర్కాన్మూర్ఛితోఽపి హి జీవతి।తథైవ సర్పదష్టస్తు మృతా

వస్థోఽపి జీవతి। యది తాపో భవేత్తస్య మధురం చైవ దీయతామ్॥6॥

అ॥ శు॥ నాభి 1 పలము, శు॥ పాదరసము 1 శాణము, ఈరెండింటిని చూర్ణము చేసి గాజుపూసీమూకుళ్ళయందుంచి సంధిబంధనమును చేసి ఎండించి పొయ్యిమీద పెట్టి రెండుజాములకాలము మెల్లమెల్లగ మంటను వేయవలయును. పిమ్మట సంధిబంధనమును తీసి పైమూకుటియందు పట్టుకొనియున్న పాదరసమును మెల్లమెల్లగ తీసి గాలితగలకుండ ఒకసీసాయందుంచవలయును. సంనిపాతరోగికి మూర్ఛ కలిగినప్పుడు (స్మారకము తప్పినప్పుడు) శిరస్సునందు కత్తితో గీరి నూదికొనకు వచ్చినంతయౌషధమును యీగాయమునందు వేసి వ్రేలితో రుద్దవలయును. ఔషధము రక్తముతో కలియగనే స్మారకములేనివాడుకూడ జీవించును. ఇటుల చేసినచో పాముచే కరవబడి చచ్చుటకు సిద్ధముగనున్నవాడుకూడ జీవించును. ఈ యౌషధప్రయోగముచే రోగికి తాపము కలిగినయెడల మధురపదార్థముల నియవలయును.

వాతవిధ్వంసిరసము

శ్లో॥ రసం గన్ధకం నాగవఙ్గే చ లోహం తథా తామ్రజం వ్యోమ నిశ్చన్ద్రికం చ। కణాం టఙ్కణం చోషణం నాగరం వై పృథగ్భాగమేకం క్షిపేత్ ఖల్వమధ్యే॥1॥ తతో వత్సనాభం చతుస్సార్ధభాగం దృఢం మర్దయేద్వ్యోషజైశ్చ త్రివారమ్। వరాచిత్రకైర్మార్కవైః కుష్ఠజాద్భిః పృథగ్భావయేత్సిన్ధువారార్ద్రివాసైః॥ 2 ॥ తథా మోహినీజమ్భనీరైః పృథగ్వై భావయేద్వాతవిధ్వంసకోఽయం రసః। సమీరే చ శూలే తథా శ్లేష్మరోగే తథా సంనిపాతే చ మూర్ఛే॥3॥ అపస్మారప్లీహోదరే కుష్ఠరోగేఽగ్నిమాన్ద్యే తథా శీతపిత్తే చ దద్యాత్। స్త్రియస్సూతికావాతరోగే తథైవ ద్విగుఞ్జాం ప్రదద్యాదిమం సూతరాజమ్॥4॥

అ॥ శు॥ పాదరసము, శు॥ గంధకము, సీసభస్మ, వంగభస్మ, లోహభస్మ, తామ్రభస్మ, అభ్రకభస్మ, పిప్పళ్లు, శు॥ వెలిగారము, మిరియాలు, శుంఠి, వీనిని ప్రత్యేకముగ నొక్కొక్కభాగముగను శు॥ నాభిని నాలుగున్నరభాగముగను గ్రహించి ఖల్వమందుంచి త్రికటుకములు, త్రిఫలములు, చిత్రమూలము, గుంటగలగర, చెంగల్వకోష్టు, వావిలి, అల్లము, అడసరము, గంజాయాకు, నిమ్మకాయ, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ మూడేసిరోజులు చొప్పున దృఢమగు మర్దనను, భావనను, చేయవలయును. ఇది వాతవిధ్వంసకరసమని చెప్పబడును. దీనిని రెండుగురివిందగింజల పరిమితిగ వాతరోగము, శూల, శ్లేష్మరోగము, సంనిపాతము, మూర్ఛ, అపస్మారము, ప్లీహోదరము, కుష్ఠరోగము, అగ్నిమాంద్యము, శీతపిత్తము, ఈ వ్యాధులయందును స్త్రీలకుగలుగు సూతికావాతరోగమునందు నియ్యవలయును.

బృహద్వాతవిధ్వంసిరసము

శ్లో॥ సూతాభ్రతీక్ష్ణకాన్తాని తామ్రతాలకగన్ధకాన్। స్వర్ణం శుణ్ఠీం బలాం ధాన్యం కట్ఫలం చాభయాం విషమ్ ॥ 1 ॥ పథ్యాం శృఙ్గీం పిప్పలీం చ మరిచం టఙ్కణం తథా। తుల్యం ఖల్వే దినం మర్ద్యం ముణ్డీనిర్గుణ్డిజద్రవైః॥ 2 ॥ ద్విగుఞ్జాం వటికాం ఖాదేత్సర్వవాతప్రశాన్తయే। సాధ్యాఽసాధ్యం నిహన్త్యాశు వాతవిధ్వంసకో రసః ॥ 4 ॥

అ॥ శు॥ పాదరసము, అభ్రకభస్మ, ఖడ్గలోహభస్మ, కాంతలోహభస్మ, తామ్రభస్మ, శు॥ తాలకము, శు॥ గంధకము, సువర్ణభస్మ, శుంఠి, ముత్తవపులగము, ధనియాలు, పెగ్గుమ్మడు, కరక్కాయ, శు॥ నాభి, ఉసిరికపప్పు, కర్కాటకశృంగి, పిప్పళ్లు, మిరియాలు, శు॥ వెలిగారము, వీనిని సమభాగములనుగ గ్రహించి ఖల్వమందు వేసి బోడసరరసముతోడను వావిలిరసముతోడను ఒకరోజు మర్దించవలయును. రెండుగురివిందగింజలపరిమితిగల మాత్రను సేవించినయెడల సమస్తములగు వాతరోగములు శమించును. ఈవాతవిధ్వంసకరసము, సాధ్యములును అసాధ్యములునునైన సమస్తవ్యాధులను నశింపచేయును.

మహావాతవిధ్వంసిరసము

శ్లో॥ సూతతారకాభ్రగన్ధతామ్రకాన్తనాగవఙ్గతాలకం శిలా। కృష్ణలోహమాక్షితీక్ష్ణశుక్తికా వరాటికా చ శఙ్ఖకం తథా॥1॥ పీగవృక్షవజ్రవహ్నిసూర్యపుష్పికారసేన మర్దితం తథా। మాషమాత్రకం చ కాచకుమ్భవాలుకాఖ్యయన్త్రపాచితం తథా ॥2॥ శ్లో॥ దినత్రయం పాచయిత్వా గృహీత్వా స్వాఙ్గశీతలమ్। తత్తుల్యం వత్సనాభం చ మర్దయేచ్చ జయారసైః॥3॥ సిన్ధువారార్కభృఙ్గాణాం వారిణా నిమ్బపత్త్రయోః॥ మర్దయేత్త్రిదినం చైవ త్వౌషధం ముద్గమాత్రకమ్॥4॥ హన్తి వాతాన్సూతికాదీన్సంనిపాతాంస్త్రయోదశ। కణ్ఠరోగాన్నాశయేచ్చ సర్వరోగవినాశకః। భాషితశ్చాశ్వినేయాభ్యాం వాతవిధ్వంసినామకః॥ 5 ॥

అ॥ శు॥ రసము, రజతభస్మ, అభ్రకభస్మ, శు॥ గంధకము, తామ్రభస్మ, కాంతభస్మ, సీసభస్మ, వంగభస్మ, శు॥ తాళకము, శు॥ మణిశిల, మాండూరభస్మ, మాక్షికభస్మ, ఖడ్గలోహభస్మ, ముత్యపుచిప్పలభస్మ, గవ్వలభస్మ, శంఖభస్మ, వీనిని వెణుతురువ్వేళ్ళు, నల్లేరు, చిత్రమూలము, జిల్లేడు, వీనియొక్క రసములతో మర్దించి మాషప్రమాణము మాత్రలు చేసి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు మూడురోజులువండి స్వాంగశీతలమైన పిదప దీని యామందుకు సమానముగ

శు॥ నాభిని కలిపి తెక్కలి, వావిలి, జిల్లేడు, గుంటగలగర, వేప, నేలముష్టి, వీని యొక్కరసములతో మూడురోజులు మర్దించవలయును. దీనిని పెసరగింజపరిమితిగ సేవించినయెడల సూతికావాతము మొదలగువాతములు, పదుమూడు సంనిపాతములు, కంఠవ్యాధులు, సమస్తవ్యాధులు, నశించును. అశ్వినిదేవతలచే చెప్పబడినది. వాతవిధ్వంసియని చెప్పబడును.

మహావాతవిధ్వంసిరసము (గ్రన్థాన్తరే)

శ్లో॥ వజ్రం హేమాభ్రకం తామ్రంకాన్తం రజతలోహకే। మృతం భాగోత్తరం సర్వం మాక్షికం గన్ధకం శిలామ్॥1॥ తాలకం చ ప్రవాలం చ ప్రత్యేకం చైకభాగకమ్। సర్వం ఖల్వేచ సంమర్ద్యం పాదాంశం రసభస్మ చ॥2॥ కాచకూప్యాం వినిక్షిప్య వాలుకాయన్త్రికే పచేత్। స్వాఙ్గశీతలముద్ధృత్య వత్సనాభాష్టభాగకమ్॥3॥ స్నుహ్యర్కక్షీరసర్పాక్షిభృఙ్గరాజకురణ్టకైః। ప్రత్యేకం భావయేత్ ఖల్వే భావయేద్దివసద్వయమ్॥4॥ విషముష్టికషాయేణ మాతులుఙ్గరసేనచ। శిద్వజ్జమ్బీరజద్రావైరార్ద్రకస్య ద్రవేణ చ ॥5॥ అయంసిద్ధరసస్సేవ్యో మహావాతవినాశకః ॥6॥ త్రయోదశసంనిపాతాన్ సర్వవాతగదానపి। సూతికారోగజాలం చ నాశయేన్నాత్ర సంశయః ॥7॥

అ॥ వజ్రభస్మ 1 భా, సువర్ణభస్మ 2 భా, అభ్రకభస్మ 3 భా, తామ్రభస్మ 4 భా, కాంతలోహభస్మ 5 భా, రజతభస్మ 6 భా, ఖర్గలోహభస్మ 7 భా, మాక్షికభస్మ 1 భా, శు॥ గంధకము 1 భా, శు॥ మణిశిల 1 భా, శు॥ తాళకము 1 భా, పగడభస్మ 1 భా, రసభస్మ $\frac{1}{4}$ భా, ఇటుల వీనిని ఖల్వమందుంచి నూరి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు వండి స్వాంగశీతలమైన పిదప తీసి 8 భాగముల శు॥ నాభిని కలిపి జెముడుపాలు, జిల్లేడుపాలు, సర్పాక్షిరసము, గుంటగలగరరసము, గోరింటరసము, విషముష్టిగింజలకషాయము, మాదీఫలరసము, నిమ్మకాయలరసము, అల్లప్రరసము, అనెడివానిచే రెండేసి రోజులు భావనను చేయవలయును. ఈమహావాతవిధ్వంసనరసమును సేవించినయెడల పదమూడువిధములగు సన్నిపాతములను, సమస్తములగు వాతరోగములను, సూతికారోగములను, నిశ్చయముగా నశింపచేయును.

సువర్ణవాతవిధ్వంసిరసము

సీ॥ కాఞ్చనభస్మ మొక్కటి తామ్రభస్మంబు రెండుపాళ్లును నాభి మూడుపాళ్లు। రసగంధకంబులు రహి మూడు వైక్రాన్తభస్మ మొక్కటి రెండువఙ్గభస్మ। నాగభస్మము రెండు నభ్రకంబును మూడు పరిశుద్ధటఙ్కణ భస్మనాల్గు। పగడభస్మంబును బలుతీక్ష్ణలోహంబు నొకొక్కకపాల్ గూర్చి నిక్కమైన। కాన్తభస్మంబైదుగా గూర్చి వావిలిచిత్రమూలము భానుపత్ర రసము। లందు నాల్గుదినంబులందఱుగా నూరి కాచకుప్పెను వాలుకమున వండి। తీసి గోవులచేదు భానురమా చేపచేదులు ఖల్వానచేర్చి కల్పి। మాతులుఙ్గరసాన మర్దనంబైదురోజులుసల్పి మరియు కస్తూరికల్పి। పూటకు చిన్నంబుపాటి గోలిన వాతమణ్డలల్ సన్నుల సమయజేయు॥ మన్దాగ్నులను దుష్టమారుతంబుల దోషచయములనెల్లను సమయజేయు। పక్షఘాతామయంబుల బారద్రోలు। వాతశోఫలనెల్లను వడి హరించు। దాహకరపాదదాహముల్ దగ్ధపరచు। ధరణి సౌవర్ణవాతవిధ్వంసియనగ॥

అ॥ బంగారుభస్మ 1 భా, తామ్రభస్మ 2 భా, శు॥ నాభి 3 భా, శు॥ పాదరసము 3 భా, శు॥ గంధకము 3 భా, వైక్రాంతభస్మ 1 భా, వంగభస్మ 2 భా, సీసభస్మ 2 భా, అభ్రకభస్మ 3 భా, టంకణభస్మ 4 భా, పగడభస్మ 1 భా, ఖర్గలోహభస్మ 1 భా, కాంతభస్మ 5 భా, వీనిని వావిలి, చిత్రమూలము, జిల్లేడాకులు, వీని యొక్కరసములతో నాలుగురోజులు బాగుగమర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు వండి తీసి ఖల్వమందుంచి గోవులచేదును, చేపలచేదును, కలిపి మాదీఫలరసముతో నైదురోజులు మర్దించి కస్తూరిని కలుపవలయును. దీనిని పూటకు చిన్నముచొప్పున పుచ్చుకొనినయెడల వాతములు, సంనిపాతములు, అగ్నిమాంద్యములు, చెడువాతములు, దోషసముదాయములు, పక్షవాతములు, వాతనంజులు, తాపము, పాదములయందును చేతులయందును మంట, ఇవి హరించును. ఇది సువర్ణవాతవిధ్వంసియనిచెప్పబడును.

జ్వరమురారిరసము

శ్లో॥ త్రిస్సప్తజమ్భీరసభావితఖర్పరస్య చూర్ణం విమర్ద్య నవనీతసమానయుక్తమ్। వల్లద్వయం హరతి శర్కరయానుపానం సద్యో జ్వరం జ్వరమురారిసమాఖ్యమేతత్ ॥1॥

అ॥ నిమ్మకాయరసముతో 21 సారులు భావనచేయబడిన ఖర్పరియొక్క చూర్ణమును సమానమగువెన్నతో మర్దించి రెండువల్లముల పరిమితిగ పంచదారయనుపానముతో పుచ్చుకొనినచో జ్వరము వెంటనే హరించును. ఇది జ్వరమురారియనెడి పేరు కలది,

జ్వరగజకేసరిరసము

శ్లో॥ జల్లదదరదయుక్తం శుద్ధసూతం సగన్ధం ప్రహరమధుసుపిష్టం

వల్లయుగ్మం చ దద్యాత్ । జ్వరగజహరిసంజ్ఞః శృఙ్గవేరోదకేన ప్రథమ
జ్వరితదాహే క్షీరభక్తం చ భోజ్యమ్ ॥ 1 ॥

అ॥ తుంగగడ్డలు, శు॥ ఇంగిలీకము, శు॥ రసము, శు॥ గంధకము, వీనిని తేనెతో నొకజాము బాగుగ నూరవలయును. దీనిని రెండువల్లముల పరిమితిగ అల్లపు రసముతో జ్వరమువచ్చినవెంటనే కలిగిన తాపమునందియ్యవలయును. పాలతోకూడిన అన్నమును పెట్టవలయును. ఇది జ్వరగజకేసరి యనబడును.

పైత్త్యాంతకరసము

వ॥ అల్లము 6 భా, జీలకర్ర 6 భా, సైంధవలవణము 1 భా, శు॥ సాభి 1 భా, రససిందూరము 2 భా, శు॥ ఇంగిలీకము 3 భా, వీనిని నిమ్మకాయలరసముతో మర్దించ వలయును. దీనిని మాషపరిమితిగ సేవించినయెడల సమస్తమైన పైత్త్యవ్యాధులు, అజీర్ణము, అరోచకము, అగ్నిమాంద్యము, ఒడలుతిరుగుట, కడుపులోమంట, నోటి పూత, ఎక్కిళ్లు, మొదలగునవి నశించును.

పైత్త్యాంతకరసము (ప్రకారాంతరము)

వ॥ అల్లము 1 భా, జీలకర్ర 1 భా, ఉసిరికపప్పు 1 భా, సైంధవలవణము 1 భా, రససిందూరము 1 భా, వీనిని నిమ్మకాయలరసముతో 2 నెలలు మర్దించి సేవించిన యెడల వాంతులు, అరుచి, అమ్లపిత్తము, ఎక్కిళ్లు, కడుపులోమంట, వికారముగనుండుట, తలతిరుగుట, నోట నీరూరుట, మొదలగు సమస్తపైత్త్యవ్యాధులు నశించును.

పైత్త్యాంత్రకరసము

వ॥ ధనియాలు 3 భా, ఉసిరికపప్పు 3 భా, నాగకేసరములు 3 భా, జీలకర్ర 3 భా, శుంఠి 3 భా, సైంధవలవణము 3 భా, శు॥ ఇంగిలీకము 3 భా, వీనిని అల్లపు రసముతోడను నిమ్మకాయలరసముతోడను 2 నెలలు మర్దించి గురివిందగింజపరిమితిగ సేవించినయెడల అమ్లపిత్తము, నోటనీరూరుట, అరోచకము, కడుపులోమంట, ఒడలుతిరుగుట, మొదలగు సమస్తపైత్త్యవికారములు నశించును.

హేమరజతరసాయనము

శ్లో॥ హేమ తారం లోహసూతౌ సమభాగం తు కారయేత్ । గన్ధకం తు చతుర్భాగం ఖల్వమధ్యే వినిక్షిపేత్ ॥ 1 ॥ వజ్రవల్లీరసేనైవ వహ్నిమూలరసేన చ । దినైకం మర్దయేచ్చైవ మూషామధ్యే వినిక్షిపేత్ ॥ 2 ॥ మూషాముఖం బన్ధయిత్వా మృదా సంలేపయేద్బహిః । క్షిప్త్వా గజపుటే

పాచ్యం స్వాఙ్గశీతలముద్ధరేత్ ॥ 3 ॥ ద్విగుఞ్జం భక్షయేన్నిత్యం సర్వరోగాన్వినాశయేత్ । శుక్లస్రావం తథా కాసం ప్రమేహానపి దుస్తరాన్ ॥ 4 ॥ క్షయం పాణ్డుమజీర్ణం చ ప్రదరా శ్వేతరక్తకౌ । దౌర్బల్యం చ తథా వృష్యో రసాయనవరస్తథా । హేమతారరసో నామ సీతానాథప్రకల్పితః ॥

అ॥ సువర్ణభస్మ 1 భా, రజతభస్మ 1 భా, లోహభస్మ 1 భా, శు॥ రసము 1 భా, శు॥ గంధకము 4 భా, వీనిని ఖల్వమందుంచి నల్లేరురసముతోను, చిత్రమూలరసముతోడను, ఒకరోజుమర్దించి మూసయందుంచి మూసయొక్క ముఖమును కప్పి పైన మట్టినిపూసి గజపుటమును వేసి స్వాంగశీతలమైనపిదప తీయవలయును. దీనిని రెండు గురివిందగింజల పరిమితిగ పుచ్చుకొనినయెడల సమస్తవ్యాధులను నశింపజేయును. మఱియు శుక్లస్రావము, దగ్గు, ప్రమేహములు, క్షయ, పాండువు, అజీర్ణము, శ్వేతప్రదరము, రక్తప్రదరము, దౌర్బల్యము, వీనిని నశింపచేయును. వీర్యవృద్ధిని చేయును. రసాయనములలో శ్రేష్ఠమైనది. హేమతారరస (హేమరజతరసాయన) మని ప్రసిద్ధమైనది. సతానాథునిచే చెప్పబడినది.

వాతకుఠారరసము

శ్లో॥ దరదం చ శిలాగన్ధౌ సమభాగం తు కారయేత్ । రసేన్ద్రం చ తథా కుర్యాజ్జమ్బీరేణ మర్దయేత్ ॥ 1 ॥ ఛాయాశుష్కం తు తం కృత్వా లోహపాత్రే తు ద్రావయేత్ । గుఞ్జాభాన్ వటకాన్ కృత్వా వాతరోగేషు యోజయేత్ ॥ 2 ॥ అనుపానవిశేషేణ సర్వశ్లేష్మగదేషు చ । కాసే శ్వాసే తథా కుష్ఠే నామ్నా వాతకుఠారకః ॥ 3 ॥

అ॥ శు॥ ఇంగిలీకము, శు॥ మణిశిల, శు॥ గంధకము, శు॥ పాదరసము, వీనిని సమభాగములనుగ గ్రహించి నిమ్మకాయరసముతో నూరి నీడను ఎండించి ఇనుపపాత్ర యందు కరగించి గురివిందగింజపరిమితిగ మాత్రలను చేసి వాతవ్యాధులు, శ్లేష్మవ్యాధులు, కాస, శ్వాస, కుష్ఠము, వీనియందు అనుపానవిశేషములతో నియ్యవలయును. వాతకుఠారమని చెప్పబడును.

వాతగజాంకుశరసము

శ్లో॥ అష్టభాగం రసస్యాపి విషతిన్దోస్తథైవ చ । గన్ధకస్య త్రిభాగం చ కటుత్రయఫలత్రయే ॥ 1 ॥ గుఞ్జామాత్రా వటీః కుర్యాద్వాతాశీతివినాశకః । ఊరుస్తమ్భం నిహన్త్యాశు నామ్నా వాతగజాఙ్కుశః ॥

అ॥ శు॥ పాదరసము 8 భా, శు॥ విషముష్టిగింజలు 8 భా, శు॥ గంధకము 3 భా, త్రికటుకములు 3 భా, త్రిఫలములు 3 భా, వీనిని గురివిందగింజపరిమితిగల మాత్రలను చేసి సేవించినయెడల ఎనుబదివాతములను నశింపజేయును. ఊరుస్తంభమును శీఘ్రమే నశింపజేయును. వాతగజాంకుశమని చెప్పబడును.

సింహప్రతీపాలనము

శ్లో॥ సూతం గన్ధకవత్సనాభగరలం చైకైకభాగాన్వితమ్। సర్వం మర్దయ హంసపాదిస్వరసే గుఞ్జా తు మాత్రామితిః। తైలాభ్యఙ్గజలోపచారసహితం పథ్యం చ దధ్యోదనమ్। శాన్తిం నేష్యతి సర్వదోషనివహం సింహప్రతీపాలనమ్ ॥ 1 ॥

అ॥ శు॥ రసము, శు॥ గంధకము, శు॥ నాభి, గరళము, వీనినొక్కొక్కభాగముగ గ్రహించి హంసపాదిరసముతో మర్దింపవలయును. ఈ సింహప్రతీపాలనమును గురివిందగింజపరిమితిగ నిచ్చి తైలాభ్యంగమును శీతలజలోపచారమును చేయించి పెరుగుతోకూడిన యన్నము నిచ్చినచో సమస్తదోషములను శాంతింపజేయును.

రజతచంద్రోదయము

శ్లో॥ ద్విభాగం రజతం చైవ హ్యష్టభాగం తు పారదమ్। గన్ధం షోడశభాగం చ కన్యయా తు విమర్దయేత్ ॥1॥ త్రిదినం వాలుకాయన్త్రే పాచయేత్స్వాఙ్గశీతలః। అనుపానవిశేషేణ ప్రమేహాన్ హన్తి దుస్తరాన్ ॥2॥ శుక్లస్రావం తథా కాసం దౌర్బల్యం శ్వాసమేవ చ। పాణ్డుం జీర్ణజ్వరం హన్తి మన్దాగ్నిం క్షయనాశకః। తత్తద్రోగానుపానేన సర్వరోగవినాశకః ॥ 3 ॥

అ॥ వెండిభస్మ 2 భా, శు॥ పాదరసము 8 భా, శు॥ గంధకము 16 భా, వీనిని కలుబందరసముతో మర్దించి వాలుకాయంత్రమందు మూడురోజులు వండి సాంగశీతలమైనపిదప తీయవలయును. దీనిని అనుపానవిశేషములతో నిచ్చినయెడల ప్రమేహములు శుక్లస్రావము, దగ్గు, బలహీనత, ఆయాసము, పాండువు, జీర్ణజ్వరము, అగ్నిమాంద్యము, క్షయ, ఈ రోగములను నశింపజేయును. ఆయారోగములకు తగిన యనుపానములతో నిచ్చినయెడల సమస్తవ్యాధులను నశింపజేయును.

తారచంద్రోదయము (రజతచంద్రోదయము)

శ్లో॥ రజతం తు చతుర్భాగమష్టభాగం తు పారదమ్। గన్ధం షోడశభాగం చ కన్యయా తు విమర్దయేత్ ॥1॥ రక్తకార్పాసపుష్పైశ్చ మాసమేకం ప్రయత్నతః। క్రమాగ్నా వాలుకాయన్త్రే పాచయేత్తు దినత్రయమ్ ॥2॥ స్వాఙ్గశీతలముద్ధృత్య త్వగేలాపత్రకేసరైః। అనుపానవిశేషైర్వా మిశ్రితస్సర్వరోగహృత్ ॥3॥ క్షయం పాణ్డుం ప్రమేహాంశ్చ దౌర్బల్యం కాసమేవ చ। హన్త్యజీర్ణం తథా హిక్కాం గ్రహణీం మూలరోగకమ్ ॥ 4 ॥ వీర్యవృద్ధిం కరోత్యేష శుక్రస్తమ్భం చ కారయేత్। సముదా మనసా నిత్యం నరో గచ్ఛేత్ స్త్రియాశతమ్। తారచన్ద్రోదయో నామ్నా నిర్మితో నిజతేజసా ॥ 5 ॥

అ॥ వెండిభస్మ 4 భా, శు॥ పాదరసము 8 భా, శు॥ గంధకము 16 భా, వీనిని కలుబందరసముతోడను, ఎఱ్ఱప్రత్తిపూలరసముతోడను, ఒకనెలరోజులు మర్దించి వాలుకాయంత్రమందు క్రమాగ్నులచే మూడురోజులు వండి స్వాంగశీతలమున తీయవలయును. పిదప దాల్చినచెక్క, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరములు, వీనితోగాని అనుపానవిశేషములతోగాని యిచ్చినయెడల సమస్తవ్యాధులు హరించును. క్షయ, పాండువు, ప్రమేహములు, బలహీనత, దగ్గు, అజీర్ణము, ఎక్కిళ్ళు, గ్రహణీరోగము, మూలవ్యాధి, ఈరోగములుకూడహరించును. ఇదివీర్యవృద్ధిని శుక్రస్తంభమును, చేయును. దీనిని సేవించినమనుజుడు సంతోషముతో కూడిన మనస్సుకలవాడై ఎల్లప్పుడును నూరుగురు స్త్రీలను రమించును. ఇది తారచంద్రోదయ (రజతచంద్రోదయ) మనిచెప్పబడును. నిజశక్తిచే చెప్పబడినది.

వాతరాక్షసము (పుటయోగము)

సీ॥ రౌప్యభస్మంబును రససిందురము నభ్రకము లోహకాన్తముల్ క్రమముగాను। కాఞ్చనభస్మంబు ఘనతామ్రమును గన్ధకము వత్సనాభియు సముచితముగ। సమములుగా గూర్చి చక్కగా మర్దించి యొప్పుమీరంగను తిప్పతీగ। తెల్లగలిజేరును నల్లము తులసియు వహ్నిద్రవంబుల వరుసగాను। మర్దనల్ జేసియు మహితకుక్కుటపుటం బొనరించి చల్లార్చి తనర నదియు। తద్రసంబులచేత తగ రెండు దినములు మర్దనమొనరించి మానితముగ.। గుటికలు గావించుకొని పూటకర్ధి గత్తనుపానములతోడ నలరగొనిన। పార్శ్వశూలయు పక్షవాతంబు కంపమున్ పదుమూడుసంధుల బలము లణచి। సూతికావాతముల్ శూలరోగంబుల పెంపు నణచియు చాలనింపుగాను। సర్వరోగంబులను దన్తిసముదయమును। కొదమసింగంబురీతిని మదమణంచి। వాతరాక్షసమను పేర వన్నెమీర। నిలను విహరించునని పల్కె నీశ్వరుండు॥

అ॥ వెండిభస్మ, రససిందూరము, అభ్రకభస్మ, లోహభస్మ, కాంతభస్మ, బంగారుభస్మ, తామ్రభస్మ, శు॥ గంధకము, శు॥ నాభి, వీనిని సమభాగములుగ గ్రహించి బాగుగనూరి తిప్పతీగ, తెల్లగలిజేరు, అల్లము, తులశాకు, చిత్రమూలము, వీనియొక్కరసములతో

వరుసగ మర్దనచేసి కుక్కుటపుటము వేసి చల్లారినపిదప పూర్వపురసములతో రెండురోజులు మర్దించి కప్పెలుకట్టవలయును. దీనిని పూటకు అడ్డగెత్తు అనుపానవిశేషములతో సేవించినయెడల పార్శ్వశూల, పక్షవాతము, కంపవాతము, పదుమూడుసన్నిపాతములు, సూతికావాతములు, శూలలు, వీనిని సమస్తవ్యాధులను, మదపుటేనుగులను సింహమణంచుకరణి నణంచును. వాతరాక్షసమనెడి పేరుతో ప్రసిద్ధినొందునని యీశ్వరుడు పలికెను.

వాతరాక్షసము (వంటయోగము)

శ్లో॥ శుద్ధసూతం తథా తామ్రం కాన్తం చాభ్రకమేవ చ। తారం హేమ చ తాలం చ మౌక్తికం విద్రుమం తథా॥ 1 ॥ మనశ్శిలాం మాక్షికం చ సర్వతుల్యం తు గన్ధకమ్। పునర్నవారసేనైవ హంసపాదీరసేన చ ॥ 2 ॥ మర్దయేచ్ఛాయయా శుష్కం వాలుకాయన్త్రకే క్షిపేత్। పాచయేద్దశయామం చ స్వాఙ్గశీతం సముద్ధరేత్ ॥ 3 ॥ గుఞ్జామాత్రం నిహన్త్యాశు వ్యానుపానవిశేషతః। ఊరుస్తమ్భం వాతరక్తం గాత్రభఙ్గం తథైవ చ ॥ 4 ॥ ఆమవాతం ధనుర్వాతం కుబ్జవాతం తథైవ చ। సన్ధివాతం పక్షవాతం సూతికావాతమేవ చ। వాతరాక్షసనామాఽయం వాతరోగాన్వినాశయేత్ ॥ 5 ॥

ఆ॥ శు॥ పాదరసము, తామ్రభస్మ, కాంతభస్మ, అభ్రకభస్మ, రజతభస్మ, సువర్ణభస్మ, శు॥ తాళకము, ముత్యపుభస్మ, పగడపుభస్మ, శు॥ మణిశిల, మాక్షికభస్మ, వీనిని సమభాగములుగను వీనియన్నిటితో సమానముగ శు॥ గంధకమును, గ్రహించి గలిజేరురసముతోడను, హంసపాదిరసముతోడను, మర్దించి నీడయందు ఎండించి వాలుకాయంత్రమందు పదిజాములు వండి సాంగశీతలమైన పిదప తీయవలయును. దీనిని గురివిందగింజపరిమితిగ అనుపానవిశేషములతో సేవించినయెడల ఊరుస్తంభము, వాతరక్తము, గాత్రభంగము, ఆమవాతము, ధనుర్వాతము, కుబ్జవాతము (గూను), సంధివాతము, పక్షవాతము, సూతికావాతము, ఈవ్యాధులను హరింపచేయును. ఈ వాతరాక్షసము సమస్తవాతరోగములను నశింపచేయును.

వాతరాక్షసము (పుటయోగము)

శ్లో॥ రసం గన్ధం వత్సనాభమభ్రకం కాన్తతామ్రకే। స్వర్ణం తారం సమం చైవ నృశ్చీరకరసేన చ॥1॥ అమృతావహ్నితులసీపిప్పలీనాం

రసేన చ। ఖల్వే తు మర్దయేత్సమ్యగ్దినైకం చ పృథక్పృథక్ ॥ 2 ॥ గులికాః ఛాయయా శుష్కాన్ క్షిపేచ్ఛరావసమ్పుటే। పక్త్వా లఘుపుటేనైవ స్వాఙ్గశీతలముద్ధరేత్ ॥3॥ ద్విగుఞ్జో భక్షితశ్చైవ తాపజ్వరవినాశకః। ఆమవాతం ధనుర్వాతం పక్షాఘాతం చ నాశయేత్ ॥ 4 ॥ ఆక్షేపకం హనుస్తమ్భం మన్యాస్తమ్భం తథైవ చ। సంనిపాతజ్వరం హన్తి వివిధాన్విషమానపి। వాతరాక్షసకో నామ గౌరీనాథప్రకల్పితః ॥5॥

ఆ॥ శు॥ పాదరసము, శు॥ గంధకము, శు॥ నాభి, అభ్రకభస్మ, కాంతభస్మ, తామ్రభస్మ, సువర్ణభస్మ, రజతభస్మ, వీనిని సమభాగములనుగ గ్రహించి గలిజేరు, ఉప్పుతీగ, చిత్రమూలము, తులసి, పిప్పళ్లు, వీనియొక్కరసములతో ప్రత్యేకముగ నొక్కొకరోజు ఖల్వమందు బాగుగ మర్దించి మాత్రలనుగజేసి నీడయందు ఎండించి మూకుళ్లయందుంచి లఘుపుటమును వేసి సాంగశీతలమైన పిదప తీయవలయును. దీనిని రెండుగురివిందగింజలపరిమితిగ సేవించినయెడల తాపజ్వరము, ఆమవాతము, ధనుర్వాతము, పక్షవాతము, ఆక్షేపకవాతము, హనుస్తంభము, మన్యాస్తంభము, సంనిపాతజ్వరము, విషమజ్వరము, ఈ వ్యాధులను నశింపచేయును. ఇది వాతరాక్షసమని ప్రసిద్ధమైనది. గౌరీనాథునిచే చెప్పబడినది.

వాతరాక్షసము (వంటయోగము)

సీ॥ తామ్రవఙ్గము లోహతారకాంచనములు నాల్గురసంబులు నభ్రకమును। కాన్తము గన్ధంబు కఫరినేపాలంబు సమభాగములుగూర్చి చక్కగాను। ఖల్వమందుంచి త్రికటుకరసమున మర్దనముజేసి కుప్పెలో నమరబెట్టి। సరసంబుగా నది చట్టిలోపలబెట్టి యిసుక చుట్టును బోసి యిష్టముగను। పదునాలుగడియలు పక్వంబుగా వండి దేహమును పానంబు దెలిసికొనుచు। నడ్డిగెత్తును పూటకు నమరనిడిన। వాతరోగంబులన్నియు వదలిపోవు। శోఫకాసల శూలల సొంపునణచు। వాతరాక్షసమిదియును వాడికలది॥

ఆ॥ తామ్రభస్మ, వంగభస్మ, లోహభస్మ, రజతభస్మ, సువర్ణభస్మ, శు॥రసము, శు॥ రసకర్పూరము, శు॥ ఇంగిలీకము, రససిందూరము, అభ్రకభస్మ, కాంతభస్మ, శు॥ గంధకము, శు॥ కఫరి, శు॥ నేపాళములు, వీనిని సమభాగములుగ గ్రహించి ఖల్వమందుంచి త్రికటురసముతో మర్దించి కుప్పెయందుంచి కుండలోబెట్టి చుట్టు నిసుకపోసి పదునాలుగడియలు పక్వమగునట్లు వండవలయును. తత్త్వమును అనుపానమును తెల్పికొని దీనిని పూటకు అడ్డగెత్తు నిచ్చినయెడల వాతరోగములు, వంజులు, కాసలు,

శూలలు, ఇవి చిత్రముగ హరించును. ఇది వాతరాక్షసమని చెప్పబడును. మిక్కిలి వాడికలది.

వాతరాక్షసము

శ్లో॥ మృతం సూతం తథా గన్ధం కాన్తం చాభ్రకమేవ చ। తామ్రభస్మకృతం సమ్యఙ్మర్దయిత్వా సమాంశకమ్ ॥1॥ పునర్నవాగుడూచ్యగ్నిసురసాత్ర్యూషణైస్తథా। ఏతేషాం స్వరసేనైవ భావయేత్త్రిదినం పృథక్ ॥2॥ దత్వా లఘుపుటం సమ్యక్ స్వాఙ్గశీతం సముద్ధరేత్। వాతరాక్షసనామాఽయం వాతరోగే ప్రయోజయేత్ ॥3॥ తత్తద్రోగానుపానేన ద్విగుఞ్జామాత్రసేవనాత్। ఊరుస్తమ్భం వాతరక్తం గాత్రభఙ్గం తథైవ చ ॥4॥ ఆమవాతం ధనుర్వాతం వేదనావాతమేవ చ। పక్షాఘాతం కమ్పవాతం సర్వసన్ధిగతం తథా ॥5॥ సుప్తివాతం చ శూలం చ హన్యాదున్మాదం చ వినాశయేత్। తత్తద్రోగానుపానేన వాతాశీతివినాశకః ॥6॥

అ॥ రసభస్మ, శు॥ గంధకము, కాంతభస్మ, అభ్రకభస్మ, తామ్రభస్మ, వీనిని సమభాగములనుగ గ్రహించి గలిజేరు, తిప్పతీగ, చిత్రమూలము, తులసి, త్రికటుకములు, వీనియొక్క రసములతో నూరి వీనియొక్క రసములచేతనే మూడేసిరోజులు భావనను జేసి చిన్నపుటమును వేసి స్వాంగశీతలమైనపిదప తీయవలయును. ఇది వాతరాక్షసమని చెప్పబడును. దీనిని వాతరోగములందీయవలయును. ఆయారోగములకు తగిన అనుపానముతో రెండుగురివిందగింజలపరిమితిగ నిచ్చినయెడల ఊరుస్తంభము, వాతరక్తము, గాత్రభంగము, ఆమవాతము, ధనుర్వాతము, వేదనావాతము, పక్షవాతము, కంపవాతము, సంధివాతము, సుప్తివాతము, శూల, ఉన్మాదము, ఈ రోగములను నశింపచేయును. ఆయారోగములకు తగిన యనుపానములతో నిచ్చినయెడల ఎనుబది వాతములను నశింపచేయును.

మహావాతరాక్షసము

శ్లో॥ హేమ తారాభ్రకే లోహం రసేన్ద్రం శుద్ధగన్ధకమ్। వైక్రాన్తం మౌక్తికం చైవ విద్రుమం తామ్రతాలకే ॥1॥ శఙ్ఖచూర్ణం మృతం వజ్గం మాణ్డూరం కాన్తమేవ చ। త్రిఫలాచూర్ణకం చైవ సూతార్ధం విషకం తథా ॥2॥ వాశానిమ్బరసైః పఞ్చ భావనాశ్చ పృథక్పృథక్। చతుర్యామం మర్దనం చ కారయేచ్ఛోషయేత్తతః ॥3॥ కుక్కుటాఖ్యపుటే పక్త్వా స్వాఙ్గశీతం విచూర్ణయేత్। గుఞ్జామాత్రప్రయోగేణ కణామధ్వాజ్యసంయుతమ్ ॥4॥ ఊరుస్తమ్భం వాతరక్తం గాత్రస్తమ్భం చ నాశ

యేత్। ఆమవాతం ధనుర్వాతం సూతికావాతమేవ చ ॥5॥ ఆధ్మానం చాగ్నిమాన్ద్యం చ తూనీం ప్రతితూనీమపి। వాతరాక్షసనామాఽయం వాతాశీతివినాశకః ॥6॥

అ॥ సువర్ణభస్మ, రజతభస్మ, అభ్రకభస్మ, ఖర్గలోహభస్మ, శు॥ పాదరసము, శు॥ గంధకము, వైక్రాంతభస్మ, ముత్యపుభస్మ, పగడపుభస్మ, తామ్రభస్మ, శు॥ తాళకము, శంఖభస్మ, వంగభస్మ, మండూరభస్మ, కాంతభస్మ, త్రిఫలాచూర్ణము, వీనినొక్కొకభాగముగను శు॥ నాభిని అర్ధభాగముగను గ్రహించి అడ్డసరపురసముతోడను వేపరసముతోడను ప్రత్యేకముగ నైదేసిభావనలను, నాలుగేసిజాములుమర్దనను, చేసి నీడను ఎండించి కుక్కుటపుటమునువేసి స్వాంగశీతలమైనపిదప తీసి చూర్ణమునుగ చేయవలయును. దీనిని గురివిందగింజపరిమితిగ పిప్పళ్లు, తేనె, నెయ్యి, వీనితో నిచ్చినయెడల ఊరుస్తంభము, వాతరక్తము, గాత్రస్తంభము, ఆమవాతము, ధనుర్వాతము, సూతికావాతము, కడుపుబ్బరము, అగ్నిమాంద్యము, తూని, ప్రతితూని, ఈవ్యాధులను నశింపజేయును. ఈ వాతరాక్షసము ఎనుబది వాతములను నశింపచేయును.

మహావాతరాక్షసము (ప్రకారాంతరము)

శ్లో॥ తామ్రం విద్రుమమభ్రకాన్తరజతం వైక్రాన్తకం మాక్షికమ్। వైడూర్యాయసభస్మనీ మృతరసం స్వర్ణం చ వహ్నిం సమమ్। సర్వం హంసపదీద్రవైస్త్రిదివసం పిష్ట్వా శరావైరిదమ్। కుర్యాత్సూక్ష్మపుటం నిహన్తి మరుతో వాతాసురోఽయం రసః ॥1॥

అ॥ తామ్రభస్మ, పగడభస్మ, అభ్రకభస్మ, కాంతభస్మ, రజతభస్మ, వైక్రాంతభస్మ, హేమమాక్షికభస్మ, వైడూర్యభస్మ, లోహభస్మ, రసభస్మ, సువర్ణభస్మ, చిత్రమూలము, వీనిని సమభాగములనుగ గ్రహించి హంసపాదిరసముతో మూడురోజులు మర్దించి మూకుళ్ళయందుంచి చిన్నపుటమును వేసి యుపయోగించినచో వాతరోగములను నశింపచేయును. ఇది వాతాసురము (వాతరాక్షసము) అని చెప్పబడును.

సువర్ణవాతరాక్షసము

శ్లో॥ స్వర్ణం నాగం వఙ్గలోహం తామ్రం కాన్తం చ తారకమ్। రసభూతిం గన్ధకం చ విషనేపాలమాక్షికాన్ ॥1॥ ఖర్పరం తుత్థకం చైవ వరాటం శఙ్ఖభస్మకమ్। టఙ్కణం దరదం చైవ తాలకం చ మనశ్శిలామ్ ॥2॥ కృష్ణాభ్రకం సమం చైవ ఖల్వమధ్యే వినిక్షిపేత్। కటుభద్రరసే

నైవ లవఙ్గక్వాథకేన చ ॥3॥ చిత్రమూలరసేనైవ మర్దయేద్వటకాన్సురః। కాచకూప్యాం వినిక్షిప్య వాలుకాయన్త్రయోగతః ॥4॥ మన్దాగ్నినా ద్వియామం చ పాచయేత్స్వాఙ్గశీతలమ్।ద్విగుఞ్జం మాక్షికేణైవ ఖాదేద్వాతవినాశనమ్ ॥5॥ స్నాయువాతం పిత్తవాతం సూతికావాతమేవ చ।పక్షాఘాతార్దితానాహాన్కమ్పవాతం చ నాశయేత్ ॥6॥ ఊరుం జాను కటిం సన్ధిం మూత్రపిణ్డాగతం చలమ్।అశీతి వాతజాన్రోగాన్నాశయేన్నాత్ర సంశయః । వాతరాక్షసనామాఽయం సువర్ణపదపూర్వకః ॥7॥

అ॥ సువర్ణభస్మ, సీసభస్మ, వంగభస్మ, లోహభస్మ, తామ్రభస్మ, కాంతభస్మ, రజతభస్మ, రసభస్మ, శు॥ గంధకము, శు॥ నాభి, శు॥ నేపాళములు, హేమమాక్షికభస్మ, శు॥ కపరి, శు॥ మైలతుత్థము, గవ్వలభస్మ, శంఖభస్మ, శు॥ టంకణము, శు॥ ఇంగిలీకము, శు॥ తాళకము, శు॥ మణిశిల, కృష్ణాభ్రకభస్మ, వీనిని సమభాగములుగ ఖల్వమందుంచి అల్లము, లవంగములు, చిత్రమూలము, వీనియొక్క రసములతో మర్దించి మాత్రలుచేసి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు మందాగ్నిచే రెండుజాములు వండి స్వాంగశీతలమున తీయవలయును. దీనిని రెండుగురివిందగింజల పరిమితిగ తేనెతో సేవించినయెడల వాతము, స్నాయువాతము, పైత్యవాతము,సూతికావాతము, పక్షవాతము, అర్దితవాతము, ఆనాహవాతము, కంపవాతము, ఇవి నశించును. తొడలు మోకాళ్లు కటిప్రదేశము సంధులు మూత్రపిండములు వీనిని పొందిన వాతము నశించును. ఎనుబదివాతరోగములును నిశ్చయముగ నశించును. ఇది సువర్ణవాతరాక్షసమనబడును.

రత్నవాతరాక్షసము

శ్లో॥ రసం చ గన్ధకం వజ్రం కాన్తం లోహం చ తామ్రకమ్। అభ్రకం దరదం తాలం నాగం వఙ్గం చ హాటకమ్॥1॥ రౌప్యకం చైవ వైక్రాన్తం రాజావర్తం చ మౌక్తికమ్।విద్రుమం విమతార్క్ష్యే చ సమం ఖల్వే వినిక్షిపేత్ ॥2॥ సూర్యాహ్వయస్య పయసా కృష్ణోన్మత్తరసేన చ।చిత్రమూలరసేనైవ త్రివారం తు పృథక్పృథక్॥3॥సప్తధా వ్యోషనిర్యాసైర్భావయేద్వాతరాక్షసమ్।శ్లేష్మోద్రేకే త్రికటుకైర్వల్లమాత్రం ప్రయోజయేత్ ॥ 4 ॥ త్రయోదశ సంనిపాతాన్ జ్వరానష్టౌ నివారయేత్।అపస్మారం ధనుర్వాతం విద్రధిం రక్తగుల్మకమ్ ॥ 5 ॥ ఆనాహం మూత్రకృచ్ఛ్రం చ సర్వవాతగదానపి। వాతరాక్షసనామాఽయం ప్రసిద్ధో రత్నపూర్వకః ॥6॥

అ॥ రసభస్మ, శు॥ గంధకము, వజ్రభస్మ, కాంతభస్మ, ఖడ్గలోహభస్మ, తామ్రభస్మ, అభ్రకభస్మ, శు॥ఇంగిలీకము, శు॥ తాళకము, సీసభస్మ, వంగభస్మ, సువర్ణభస్మ, రజతభస్మ, వైక్రాంతభస్మ, రాజావర్తభస్మ, ముత్యపుభస్మ, పగడపుభస్మ, శు॥ నాభి, పచ్చలభస్మ, వీనిని సమభాగములనుగ గ్రహించి ఖల్వమందుంచి జిల్లేడుపాలు, నల్లయుమ్మెత్తరసము, చిత్రమూలరసము, వీనితో ప్రత్యేకముగ మూడేసిసారులు భావనచేయవలయును. పిదప త్రికటురసముతో ఏడుసారులు భావనను చేయవలయును. ఈ వాతరాక్షసమును శ్లేష్మోద్రేకమందు త్రికటుకములతోకూడ వల్లపరిమితిగ నియ్యవలయును. ఇది పదమూడువిధములగు సంనిపాతములను, ఎనిమిదివిధములగు జ్వరములను, అపస్మారమును, ధనుర్వాతమును, విద్రధిని, రక్తగుల్మమును, ఆనాహమును, మూత్రకృచ్ఛ్రమును, సమస్తవాతవ్యాధులను, నశింపచేయును. ఇది రత్నవాతరాక్షసమని ప్రసిద్ధమైనది.

పాషాణవాతరాక్షసము

శ్లో॥ రసభూతిం చాభ్రకం చ లోహం తామ్రం చ హిఙ్గులమ్। జాతరూపం నాగవఙ్గే ఉల్లీపాషాణటఙ్కణౌ॥1॥తుత్థద్వయం వత్సనాభం మాక్షికం విమలాలకే।నవసారం కునటికాం రామఠం ఘటకీం తథా॥2॥ సమాంశం నిక్షిపేత్ ఖల్వే వహ్నిమూలరసేన చ।కటుత్రయరసేనైవ హ్యాజమోదాలవఙ్గకైః । హస్తికర్ణ్యా రసేనైవ మర్దయేద్ద్విదినం పృథక్।వటకాన్కారయేచ్ఛుష్కాన్వజ్రమూషాన్తరే క్షిపేత్ ॥4॥ ద్వియామం వాలుకాయన్త్రే పాచయేత్స్వాఙ్గశీతలమ్। ఆర్ద్రకస్య చ నిర్గుణ్డ్యా లశునస్య రసేన చ॥5॥త్రిదినం మర్దయేచ్చైవ హ్యనుపానవిశేషకైః।ఖాదయేదతిశీఘ్రం చ వాతాశీతిం వినాశయేత్ । వాతరాక్షసనామాఽయం వాణీనాథప్రకల్పితః ॥6॥

అ॥ రసభస్మ, అభ్రకభస్మ, లోహభస్మ, తామ్రభస్మ, శు॥ఇంగిలీకము, సువర్ణభస్మ, సీసభస్మ, వంగభస్మ, శు॥ ఉల్లిపాషాణము, శు॥ వెలిగారము, శు॥ మైలతుత్థము, శు॥ పాలతుత్థము, శు॥ నాభి, మాక్షికభస్మ, విమలభస్మ, శు॥ తాళకము, నవాసారము, శు॥ మణిశిల, శు॥ ఇంగువ, శు॥ పటిక, వీనిని సమభాగములనుగ గ్రహించి ఖల్వమందుంచి చిత్రమూలము, త్రికటుకములు, వాము, లవంగములు, బలురక్కసి, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ రెండేసిరోజులు మర్దించి మాత్రలను చేసి ఎండించి వజ్రమూసయందుంచి వాలుకాయంత్రమందు రెండుజాములు వండి స్వాంగశీతలమైనపిదప తీసి అల్లము, వావిలి, వెల్లుల్లి, వీనియొక్క రసములతో మూడురోజులు మర్దించవలయును. దీనిని అనుపానవిశేషములతో నిచ్చినయెడల ఎనుబదివాతములను అతిశీఘ్రముగ నశింపచేయును. ఈ వాతరాక్షసము వాణీనాథునిచే చెప్పబడినది.

కఫరికల్పము

శ్లో॥ ఖర్పరం మర్దయేత్ క్షీరైర్యామాంశ్చతురశీతికాన్ । నిరన్తరం దివారాత్రిం మర్దనేనామృతం భవేత్ । మాషమాత్రం సానుపానో జ్వరం హన్తి దినార్ధతః ॥1॥

ఆ॥ శు॥ కఫరిని ఆవుపాలతో ఎనుబదినాలుగుజాములు రాత్రింబవళ్లయందు ఎడతెగక మర్దించినయెడల అమృతతుల్యముగ నగును. దీనిని మాషపరిమితిగ అనుపానములతో కూడ నిచ్చినయెడల జ్వరమును అర్ధదినములో హరించును.

కఫరికల్పము (ప్రకారాంతరము)

శ్లో॥ ఖర్పరం శోధితం కృత్వా సమగన్ధకమిశ్రితమ్ । అజాక్షీరేణ సంమర్ద్య హ్యష్టాశీతికయామకమ్ ॥1॥ గవాం క్షీరేణ దాతవ్యశ్చాగ్నిమాన్ద్యజ్వరాదికాన్ । శమయేద్ఘటికార్ధేన దేవానామమృతం యథా ॥2॥

ఆ॥ శు॥ కఫరిని, సమానపరిమితిగల శు॥ గంధకముతో చేర్చి మేకపాలతో ఎనుబదియెనిమిదిజాములు మర్దించి ఆవుపాలతో కూడ నిచ్చినయెడల దేవతలకు అమృతమువలె అగ్నిమాంద్యము, జ్వరము, మొదలగు వ్యాధులను అర్ధఘడియ కాలములో శమింపచేయును.

మాలినీవసంతము (పురాణజ్వరములకు)

శ్లో॥ రసకయుగలభాగం వేల్లజం చైకభాగం ద్వితయమపి చ ఖల్వే మర్దయేత్ శ్లక్ష్ణకేన । భవతి జ్వరవిముక్తో నిమ్బనీరేణ తావత్ జ్వరహరమథకుర్యాన్మాలినీ ప్రాగ్వసన్తమ్ ॥1॥ శ్లో॥ జీర్ణజ్వరే ధాతుగతేఽతిసారే రక్తాన్వితే రక్తగవిట్స్వరూపే । జ్వరేఽస్థిగే మాంసగతే పురాణే వల్లద్వయం దుగ్ధమతీవ పథ్యమ్ ॥2॥

ఆ॥ శు॥ కఫరి 2 భా, మిరియాలు 1 భా, ఈరెంటిని ఖల్వమందుంచి వేపచెక్కరసముతో మెత్తగ నూరి సేవించినయెడల జ్వరములు హరించును. వసంతమాలిని యనబడును. దీనిని జీర్ణజ్వరము, ధాతుగతజ్వరము, అతిసారము, రక్తాతిసారము, రక్తముతోకూడిన మలాతిసారము, అస్థిగతజ్వరము, మాంసగతజ్వరము, పురాణజ్వరము, వీనియందు రెండువల్లముల పరిమితిగ నియ్యవలయును. పాలు మిక్కిలి పథ్యకరముగ నుండును.

మహాలక్ష్మీవిలాసరసము

శ్లో॥ సువర్ణం రజతం తామ్రం తీక్ష్ణలోహాభ్రకే తథా । నాగవఙ్గే ప్రవాలం చ మౌక్తికం కృష్ణకాన్తకే ॥1॥ రసం వైక్రాన్తకం చైవ శుద్ధభస్మీకృతాని చ । సమభాగం తు సంగ్రాహ్య ఖల్వమధ్యే వినిక్షిపేత్ ॥2॥ త్రికటుక్వాథకే మర్ద్యం లవఙ్గక్వాథకే తథా । భావ్యం చ శోషయేత్పశ్చాచ్చూర్ణయేచ్చ ద్విగుఞ్జకః ॥3॥ వ్యోషచూర్ణసమాయుక్తః సేవితో రాజరోగకమ్ । సర్వమేహాన్ వ్రణాన్ ఘోరాన్ శ్వాసం కాసం క్షయం హరేత్ ॥4॥ లిఙ్గదార్ఢ్యం బలం పుష్టిమాయుః కాన్తిం చ వర్ధయేత్ । రసో లక్ష్మీవిలాసాఖ్యస్సర్వరోగాన్వినాశయేత్ ॥5॥

ఆ॥ బంగారపుభస్మ, వెండిభస్మ, తామ్రభస్మ, ఉక్కుభస్మ, అభ్రకభస్మ, సీసభస్మ, వంగభస్మ, పగడపుభస్మ, ముత్యపుభస్మ, ఇనుపభస్మ, కాంతలోహభస్మ, రసభస్మ, వైక్రాంతభస్మ, వీనిని సమభాగములనుగ గ్రహించి ఖల్వమందుంచి త్రికటుకషాయముతోడను, లవంగకషాయముతోడను, మర్దనను భావనను చేసిఎండించి చూర్ణించవలయును. దీనిని రెండుగురివిందగింజలపరిమితిగ త్రికటుచూర్ణముతో సేవించినయెడల రాజయక్ష్మను, సమస్తమేహములను, ఘోరమైనవ్రణములను, ఆయాసమును, దగ్గును, కృశించుటను, హరించును. లింగదార్ఢ్యమును, బలమును, శరీరపుష్టిని, ఆయువును, శరీరకాంతిని, వృద్ధిపొందించును. లక్ష్మీవిలాసరసమని చెప్పబడును. సమస్తవ్యాధులను నశింపచేయును.

మహాలక్ష్మీవిలాసరసము (పుటయోగము)

శ్లో॥ సువర్ణతారాభ్రకతామ్రవఙ్గత్రిలోహనాగామృతమౌక్తికాని । ఏతత్సమం భస్మ రసస్య యుఞ్జ్యాత్ ఖల్వే కృతం స్యాత్కృతకజ్జలీకమ్ ॥1॥ సుమర్దయేన్మాక్షికసంప్రయుక్తం తచ్ఛోషయేద్ద్విత్రిదినం చ ఘర్మే । కల్కం తు మూషోదరమధ్యగామి యత్నాత్కృతం తార్క్ష్యపుటేన పక్వమ్ ॥2॥ యామాష్టకం పావకమర్దితం చ లక్ష్మీవిలాసో రసరాజ ఏషః । క్షయం త్రిదోషప్రభవం చ పాణ్డుం సకామలాసగ్వసమీరణం చ ॥3॥ శోథప్రతిశ్యాయవినష్టవీర్యం మూలామయం చైవ సశూలకుష్ఠమ్ । మన్దాగ్నిమేహానపి సంనిపాతం శ్వాసం చ కాసం చ హరేత్ప్రయుక్తః । తారుణ్యలక్ష్మీప్రతిబోధనాయ శ్రీమద్విలాసో రసరాజ ఏషః ॥5॥

ఆ॥ బంగారుభస్మ, వెండిభస్మ, అభ్రకభస్మ, తామ్రభస్మ, వంగభస్మ, ఖడ్గలోహభస్మ, మాండూరభస్మ, కాంతభస్మ, సీసభస్మ, శు॥ నాభి, ముత్యభస్మ, వీనిని సమభాగములుగను వీనియన్నిటితోసమానమగు రసభస్మను ఖల్వమందుంచి మెత్తగ నూరి ఆనెతో బాగుగ మర్దించి 2-3 రోజులు ఎండయందు ఎండించి దానిని మూసయందుంచి శార్ఙ్గ్యపుటముచే పక్వముచేసి చిత్రమూలరసముతో నెనిమిదిజాములు మర్దించవలయును. ఇది లక్ష్మివిలాసమని చెప్పబడును. శ్రేష్ఠమైనది. దీనిని సేవించినయెడల త్రిదోషములవలనజనించిన క్షయ, పాండువు, కామిర్లు, సమస్తవాతవ్యాధులు, నంజు, జలుబు, వీర్యనష్టము, మూలవ్యాధి, శూల, కుష్ఠము, అగ్నిమాంద్యము, ప్రమేహములు, సంనిపాతము, శ్వాస, కాస, ఇవి హరించును. ఇది అధికమగులక్ష్మిని కలిగించును.

మహాలక్ష్మీవిలాసరసము (వంటయోగము)

సీ॥మృతరౌప్యకనకముల్ మతి కాన్తలోహముల్ తగ హేమమాక్షికదరదములను। సరిగూర్చి యంతకుసమముగారసముంచి తద్రసతుల్యగన్ధకమునొసగి। తిప్పతీగెను నేడుదినములు మర్దించి పూతవెట్టినకుప్పెబోసియుంచి। వాలుకాయంత్రానవరుస నెన్మిదిజాములమరంగవండిచల్లార్చితీసి।యల్లపురసముతో నమరకుప్పెలుజేసి యనుపానములచేత నడ్డిగెత్తు। సేనజేయగవలయు లక్ష్మివిలాస। మనిలకఫపిత్తరాజయక్ష్మార్శశోఫ। పాండుకామిలగుల్మముపవనశీత । సతతతాపజ్వరంబుల శాంతిబఱచు॥

ఆ॥ వెండిభస్మ 1 భా, బంగారుభస్మ! 1 భా, కాంతభస్మ 1 భా, లోహభస్మ 1 భా, హేమమాక్షికభస్మ 1 భా, శు॥ ఇంగిలీకము 1 భా, శు॥ రసము 6 భా, శు॥ గంధకము 6 భా, వీనిని తిప్పతీగరసముతో నేడుదినములు మర్దించి చీలమన్నులిచ్చిన కుప్పెయందుపోసి వాలుకాయంత్రమందు ఎనిమిదిజాములు వండి చల్లారినపిదప తీసి అల్లపురసముతో కుప్పెలు కట్టవలయును. దీనిని అనుపానవిశేషములతో నడ్డిగెత్తు సేవించవలయును. లక్ష్మివిలాసమని చెప్పబడును. ఇది వాతవ్యాధులు, శ్లేష్మవ్యాధులు, పైత్యవ్యాధులు, రాజయక్ష్మ, మూలవ్యాధి, నంజు,పాండు, కామిర్లు, గుల్మము, వాతజ్వరము, శీతజ్వరము, సంతతజ్వరము, తాపజ్వరము, వీనిని శాంతింపజేయును.

క్రిమవృద్ధిమహాలక్ష్మీవిలాసరసము

శ్లో॥ హేమభస్మైకభాగం చ రౌప్యభస్మ ద్విభాగకమ్।శుల్బభస్మ త్రిభాగం చ చతుర్భాగం తుకాన్తకమ్॥1॥పఞ్చభాగం తీక్ష్ణకం చ షడ్భాగం లోహకిట్టకమ్। నిశ్చన్ద్రికం వ్యోమభస్మ గృహ్ణీయాత్సప్తభాగకమ్ ॥2॥ అష్టభాగం వఙ్గభస్మ నవభాగం తు నాగకమ్ । దశభాగం మౌక్తికం చ తథైకాదశభాగకమ్ ॥3॥ ప్రవాలభస్మ గృహ్ణీయాద్యత్నతో కుశలో భిషక్ । సర్వైస్సమం హిఙ్గులోత్థరససిన్దూరకం తథా ॥4॥ మర్దయేద్భావయేచ్చాపి జాతిపత్ర్యా రసేన చ। త్రికటుత్రిఫలాచాతుర్జాతసారేణ కుఙ్కుమైః। 5॥ మృగనాభ్యా చ తద్వద్ధి సప్తాహం చ భిషగ్వరైః। మాషమాత్ర ప్రయోగేణ సితాజ్యమధుసంయుతః॥6॥ రాజరోగం నిహన్త్యాశు క్షయం పాణ్డుం వినాశయేత్ ।ద్వన్ద్వజం మూర్ఛరోగం చ శ్వాసం కాసం చ కామలామ్ ॥7॥ తాపజ్వరం చ గుల్మం చ సర్వశూలాని నాశయేత్। ఉన్మాదం చ మతిభ్రంశమజీర్ణకమరోచకమ్ ॥ 8 ॥ ప్రమేహం వింశతి విధం షణ్డత్వం చ జ్వరం జయేత్ । మన్దాగ్నిం కుష్ఠరోగం చ మూలరోగం భగన్దరమ్ ॥9॥ వాతశూలం హరేద్వృష్యస్తథా చైవాతిదీపకః । తుష్టిపుష్టికరో బల్యః కఫవాతవినాశకః । అసాధ్యరోగహన్తా చ మహాలక్ష్మీవిరాజితః ॥10॥

ఆ॥ బంగారపుభస్మ 1 భా, వెండిభస్మ 2 భా, తామ్రభస్మ 3 భా, కాంతభస్మ 4 భా, ఉక్కుభస్మ 5 భా, మాండూరభస్మ 6 భా, అభ్రకభస్మ 7 భా, వంగభస్మ 8 భా, సీసభస్మ 9 భా, ముత్యపుభస్మ 10 భా, పగడపుభస్మ 11 భా, వీనియన్నిటికిని సమానము, శు॥ ఇంగిలీకమునుండి తీయబడిన పాదరసముతో వండబడిన రససిందూరము, ఇటుల వీనిని గ్రహించి జాపత్రి, త్రికటుకములు,త్రిఫలములు, చాతుర్జాతకములు, వీనియొక్క రసములతోడను కుంకుమపువ్వుతోడను కస్తూరితోడను ఏడురోజులు మర్దనను భావనను చేసి మాషపరిమితిగ పంచదార, నెయ్యి, తేనె, వీనితో నిచ్చినయెడల రాజయక్ష్మ, క్షీణించుట, పాండురోగము,ద్వంద్వమువలన జనించిన మూర్ఛరోగము, శ్వాస, కాస, కామిర్లు, తాపజ్వరము, గుల్మము, సమస్తశూలలు, ఉన్మాదము, మతిభ్రంశము, అజీర్ణము, అరోచకము, ఇరువదివిధములగు ప్రమేహములు, నపుంసకత్వము, జ్వరము, అగ్నిమాంద్యము, కుష్ఠము, మూలరోగము, భగందరము, వాతశూల, ఇవి హరించును. ఇది వీర్యవృద్ధిని, అధికమగుజాఠరదీప్తిని, మనస్సంతోషమును, శరీరపుష్టిని, బలమును, కలిగించును. కఫవాతములను నశింపచేయును. అసాధ్యములగు రోగములను హరించును. మహాలక్ష్మివిలాసమని చెప్పబడును.

వంగాదియోగము

శ్లో॥ మారితం త్రపుకం సీసం హరిణశ్శృఙ్గమాకులమ్ । కార్పాసో నాకులీ తక్రం మాహిషం చ ప్రమేహజిత్ ॥ 1॥

ఆ॥ వంగభస్మ, సీసభస్మ, దుప్పికొమ్ముభస్మ, ప్రత్తివిత్తులలోనిపప్పు, తంగేడువిత్తులు, వీనిని బఱ్ఱెమజ్జిగతో నిచ్చినయెడల ప్రమేహములు నశించును.

సుధానిధిరసము

శ్లో॥ గన్ధకం పారదం చాభ్రమేలాతగరకేసరాః । సమభాగం తథా ఖల్వే జీరకేణ చ మర్దయేత్ ॥1॥ కాచకూప్యాం నివేశ్యాథ ద్వియామం తు తుషాగ్నినా। పాచయేత్స్వాఙ్గశీతం చ ద్విగుఞ్జం భక్షయేత్సదా। శర్కరామధుసంయుక్తం సర్వపిత్తవికారనుత్ ॥ 2 ॥

ఆ॥ శు॥ గంధకము, శు॥ పాదరసము, అభ్రకభస్మ, ఏలకులు, గ్రంధితగరము, నాగకేసరములు, వీనిని సమభాగములనుగ గ్రహించి జీలకర్రరసముతో మర్దించి కాచకుప్పెయందుపోసి ఊముకనిప్పులో రెండుజాములు వండి స్వాంగశీతలమైన పిదప తీయవలయును. దీనిని రెండుగురివిందగింజలపరిమితిగ పంచదారతోడను, తేనెతోడను, పుచ్చుకొనినయెడల సమస్తములగు పిత్తవ్యాధులును నశించును.

మహాతాలేశ్వరరసము

శ్లో॥ తాలం తాప్యం శిలాం సూతం శుద్ధం సైన్ధవటఙ్కణే। సమాంశం చూర్ణయేత్ ఖల్వే సూతాద్ద్విగుణగన్ధకమ్ ॥1॥ గన్ధతుల్యం మృతం తామ్రం జమ్బీరైర్దినపఞ్చకమ్।మర్ద్యం షడ్భిః పుటైః పాచ్యం భూధరే సమ్పుటోదరే ॥2॥ పుటేపుటే ద్రవైర్మర్ద్యం సర్వమేతచ్చ షట్పలమ్। ద్విపలం మారితం తామ్రం లోహభస్మ చతుష్పలమ్ ॥3॥ జమ్బీరామ్లేన తత్సర్వం దినం మర్ద్యం పుటేల్లఘు। త్రింశాంశం చ విషం చాస్య క్షిప్త్వా సర్వం విచూర్ణయేత్ ॥4॥ మాహిషాజ్యేన సంమిశ్రం నిష్కార్ధం భక్షయేత్సదా। మధ్వాజ్యైర్వాకుచీచూర్ణం కర్షమాత్రం లిహేదను। సర్వకుష్ఠాన్నిహన్త్యాశు మహాతాలేశ్వరో రసః ॥5॥

ఆ॥ శు॥ తాళకము 1 భా, స్వర్ణమాక్షికభస్మ 1 భా, శు॥ మణిశిల 1 భా, శు॥ పాదరసము 1 భా, సైంధవలవణము 1 భా, శు॥ వెలిగారము 1 భా, శు॥ గంధకము 2 భా, తామ్రభస్మ 2 భా, వీనిని నిమ్మకాయరసముతో నైదురోజులు మర్దించి మూసలయందుంచి భూధరయంత్రమునందు ఆరుపుటములను వేయవలయును. ప్రతిపుటమునకును నిమ్మకాయరసముతో నూరవలయును. పిదప దీనిని ఆరుపలములుగను తామ్రభస్మను రెండుపలములుగను లోహభస్మను నాలుగుపలములుగను గ్రహించి నిమ్మకాయరసముతో నొకదినము మర్దించి లఘుపుటమును వేయవలయును. పిదప నీమందుకు ముప్పదియవవంతు శు॥ నాభిని కలిపి నూరవలయును. దీనిని అర్ధనిష్కపరిమితిగ బఱ్ఱెవెన్నతో పుచ్చుకొని వెంటనే కర్షపరిమితిగల బావంచాలచూర్ణమును తేనె, నెయ్యి, వీనితో పుచ్చుకొనవలయును. ఈ మహాతాలేశ్వరరసము సమస్తకుష్ఠములను వెంటనే హరించును.

పూర్ణచంద్రోదయరసము (ఛర్దులకు)

శ్లో॥ తుల్యం తుల్యం రసం గన్ధం ఖల్వమధ్యే వినిక్షిపేత్ ।కపిత్థమూలసారేణ మర్దయేచ్చ దినత్రయమ్ ॥ 1 ॥ వటకాః ఛాయయా శుష్కాః కాచకూప్యాం వినిక్షిపేత్ ।భాణ్డమధ్యే వినిక్షిప్య వాలుకాభిః ప్రపూరయేత్ ॥2॥ దీపాగ్నా చ ద్విషడ్యామం పాచయేత్స్వాఙ్గశీతలమ్ । కపిత్థమూలసారేణ త్రిదినం మర్దయేత్ క్రమాత్ ॥3॥ బిల్వమూలకషాయేణ మర్దయేత్త్రిదినం పునః।చాతుర్జాతకకర్పూరలవఙ్గానాం తథైవ చ ॥4॥ చూర్ణం రససమం చైవ మేలయేచ్చాథ యత్నతః। లాజచూర్ణసితామిశ్రం మధునా సహ సేవయేత్ ॥ 5 ॥ వల్లద్వయమితం సూతం వమనస్తమ్భకస్తథా। కాసానాం పఞ్చఛర్దీనామరుచేర్నాశకస్తథా ॥6॥ హృద్రోగం స్వరభఙ్గం చ మన్దాగ్నిం చ నివారయేత్ । పూర్ణచన్ద్రోదయో నామ నిర్మితశ్శూలపాణినా॥ 7 ॥

ఆ॥ శు॥ పాదరసమును, శు॥ గంధకమును, సమభాగములుగ ఖల్వమందుంచి వెలగవేళ్ళరసముచే మూడురోజులు మర్దించి మాత్రలనుగ చేసి నీడను ఎండించి కాచకుప్పెయందుంచి కుండయందడిడి ఇసుకచే నింపి దీపాగ్నియందు పన్రెండు జాములు వండి స్వాంగశీతలమైనపిదప తీసి వెలగవేళ్ళరసముతోడను,మారేడువేళ్ళరసముతోడను, మూడేసిరోజులు మర్దించి చాతుర్జాతకములు, పచ్చకర్పూరము, లవంగములు, వీనియొక్క చూర్ణమును పాదరసముతో సమానముగ కలుపవలయును. ఈయౌషధమును రెండువల్లములపరిమితిగ పేలాలపిండి, పంచదార, వీనితో కలిపి తేనెతో పుచ్చుకొనవలయును. వాంతి కట్టును. దగ్గులను, అయిదువిధములగు ఛర్దులను, అరుచిని, హృద్రోగమును, స్వరభంగమును, అగ్నిమాంద్యమును, నశింపచేయును. పూర్ణచంద్రోదయమని చెప్పబడును. శూలపాణిచే చెప్పబడినది.

విద్యాధరరసము

శ్లో॥ గన్ధకం తాలకం తాప్యం మృతం తామ్రం మనశ్శిలామ్।శుద్ధ సూతం చ తుల్యాంశం మర్దయేద్భావయేద్దినమ్ ॥1॥ పిప్పలీనాం కషాయేణ వజ్రీక్షీరేణ చైవ హి। నిష్కార్ధం భక్షయేత్ క్షౌద్రైర్గుల్మప్లీహాదికం జయేత్॥ రసో విద్యాధరో నామ గోమూత్రం తు పిబేదను॥ 2 ॥

ఆ॥ శు॥ గంధకము, శు॥ తాళకము, మాక్షికభస్మ, తామ్రభస్మ, శు॥ మణిశిల, శు॥ పాదరసము, వీనిని సమభాగములనుగ గ్రహించి పిప్పళ్ళకషాయముతోడను,

జెముడుపాలతోడను, ఒక్కొక్క దినముచొప్పున మర్దనను, భావనను, చేయవలయును. దీనిని యర్ధనిష్క పరిమితిగ తేనెతో సేవించి వెంటనే గోమూత్రమును త్రాగినయెడల గుల్మము, ప్లీహవ్యాధి, మొదలగునవి నశించును. విద్యాధరరసమని చెప్పబడును.

రసభూపతి

శ్లో॥ రసం గన్ధామృతే చైవ తీక్ష్ణమాదుమ్బరం సమమ్ । హంసపాదీద్రవైః ఖల్వే మర్దయేద్దివసత్రయమ్ ॥1॥ కాచకూప్యాం నివేశ్యాథ లేపయేద్వస్త్రమృత్తికామ్ । వాలుకాయన్త్రకే క్షిప్త్వా శనైః మృద్వగ్నినా పచేత్ ॥ 2॥ ద్విపద్యామం సముద్ధృత్య చూర్ణయేన్మాషమాత్రకః। ఆర్ద్రకస్యానుపానేన సర్వశోఫాన్ నిహన్తి చ। రసో హ్యగ్నికుమారాఖ్యో యోగోఽయం రసభూపతిః ॥ 3 ॥

అ॥ శు॥ రసము, శు॥ గంధకము, శు॥ నాభి, ఉక్కుభస్మ, తామ్రభస్మ, వీనిని సమభాగములుగ ఖల్వమందుంచి హంసపాదియాకురసముతో మూడు రోజులు మర్దించి కాచకుప్పెయందుంచి మట్టిపూసినగుడ్డలను చుట్టి వాలుకాయంత్రమందుంచి మందాగ్నిచే పండ్రెండుజాములు మెల్లగవండితీసి చూర్ణముగచేయవలయును. దీనిని మాషపరిమితిగ అల్లపురసముతో పుచ్చుకొనినయెడల సమస్తములగు శోఫలును హరించును. అగ్నికుమారరసమని చెప్పబడును. రసౌషధములలో శ్రేష్ఠమైనది.

త్రినేత్రరసము

శ్లో॥ టఙ్కణం హారిణం శృఙ్గం స్వర్ణం శుల్బం మృతం రసమ్ । దినైకమార్ద్రకద్రావైర్మర్ద్యం రుద్ధ్వా పుటే పచేత్ ॥1॥ త్రినేత్రాఖ్యరసస్యైకం మాషం మధ్వాజ్యకైర్లిహేత్ । సైన్ధవం జీరకం హిఙ్గు మధ్వాజ్యాభ్యాం లిహేదను । పక్తిశూలహరః ఖ్యాతో మాసమాత్రాన్న సంశయః ॥ 2 ॥

అ॥ శు॥ వెలిగారము,దుప్పికొమ్ముభస్మ, సువర్ణభస్మ, తామ్రభస్మ, రసభస్మ, వీనిని సమభాగములనుగ గ్రహించి అల్లపురసముచే నొకదినము మర్దించి మూకుళ్లయందుంచి సంధిబంధనమునుచేసి పుటమును వేయవలయును. ఈ త్రినేత్రరసమును మాషపరిమితిగ తేనె, నెయ్యి, వీనితో పుచ్చుకొని వెంటనే సైంధవలవణము, జీలకర్ర, శు॥ ఇంగువ, వీనిని తేనె, నెయ్యి, వీనితో పుచ్చుకొనినయెడల నొకమాసమునకు పరిణామశూల నిశ్చయముగ హరించును.

స్వచ్ఛందభైరవము (స్వచ్ఛన్దము)

శ్లో॥ సమభాగాంశ్చ సంగృహ్య పారదామృతగన్ధకాన్ । జాతీఫలం చ భాగార్ధం తథా కుర్యాచ్చ కజ్జలీమ్ ॥ 1 ॥ పర్యార్ధం మాగధీ చూర్ణం మర్దయిత్వా నిధాపయేత్ । ద్విగుఞ్జం వా త్రిగుఞ్జం వా నాగవల్లీరసేన చ ॥2॥ ఆర్ద్రకస్య రసేనాపి ద్రోణపుష్పీరసేన వా । శీతజ్వరే సంనిపాతే విషూచ్యాం విషమజ్వరే ॥3॥ పీనసే చ ప్రతిశ్యాయే జ్వరేఽజీర్ణే తథైవ చ । మన్దాగ్నావమనే చైవ శిరోరోగే చ దారుణే। ప్రయోజ్యో భిషజా సమ్యగ్రసస్స్వచ్ఛన్దభైరవః ॥ 4 ॥

అ॥ శు॥ రసము 1 భా, శు॥ నాభి 1 భా, శు॥ గంధకము 1 భా, జాజికాయలు ½ భా, పిప్పళ్ళచూర్ణము 1¼ భా, ఇటుల వీనిని గ్రహించి కాటుకవలె నూరవలయును. దీనిని 2-3 గురివిందగింజలపరిమితిగ తమలపాకులరసముతోగాని అల్లపురసముతోగాని తుమ్మిపువ్వులరసముతోగాని శీతజ్వరము, సంనిపాతము, విషూచి, విషమజ్వరము, పీనసము, జలుబు, జ్వరము, అజీర్ణము, అగ్నిమాంద్యము, వాంతి, శిరోరోగము, వీనియందియ్యవలయును. స్వచ్ఛందభైరవరసమని చెప్పబడును.

మహాచంద్రకలారసము

శ్లో॥ ప్రత్యేకం తోలకం చైవ సూతం కాన్తాభ్రభస్మనీ। గృహీత్వా గన్ధకం చైవ కృత్వా కజ్జలికాం తథా ॥ 1 ॥ ముస్తామాలతిదూర్వాభిః కేతకీస్తనవారిణా । సహదేవ్యాః కుమార్యాశ్చ పర్పటస్య చ వారిణా ॥2॥ మృణాలానాం శతాహ్వాయాః శతావర్యాస్తథైవ చ । భావయిత్వా ప్రయత్నేన దివసేదివసే పృథక్ ॥ 3 ॥ క్షిపేద్గుడూచికాసత్వం పర్పటోశీరమాగధీః । శ్రీగన్ధం శారిబాం చైవ సమాంశం సూక్ష్మచూర్ణితమ్ ॥4॥ ద్రాక్షాదికకషాయేణ సప్తధా పరిభావయేత్। ఛాయాయాం పరిశోష్యాథ వట్యః కార్యాశ్చణోపమాః ॥5॥ అయం చన్ద్రకలానామా రసేన్ద్రః పరికీర్తితః । సర్వపిత్తగదధ్వంసీ వాతపిత్తగదాపహః ॥ 6 ॥ అన్తర్బాహ్యమహాదాహధ్వంసకోఽయం మహారసః । గ్రీష్మకాలే శరత్కాలే విశేషేణ ప్రశస్యతే ॥7॥ కురుతే నాగ్నిమాన్ద్యం చ మహాతాపజ్వరం హరేత్ । శోషం మూర్ఛాం హరత్యాశు

స్త్రీణాం రక్తం మహాస్రవమ్ ॥ 8 ॥ ఊర్ధ్వాధోరక్తపిత్తం చ రక్తవాన్తిం విశేషతః । మూత్రకృచ్ఛ్రాణి సర్వాణి నాశయేన్నాత్ర సంశయః ॥9॥

అ॥ శు॥ రసము, కాంతభస్మ, అభ్రకభస్మ, శు॥ గంధకము, వీనినొక్కొక తులముపరిమితిగ గ్రహించి మెత్తగనూరి తుంగగడ్డలు, మాలతీపుష్పములు, గరికవేళ్ళు, మొగలిచన్నులు, సహదేవి, కలబంద, పర్పాటకము, తామరతూండ్లు, సదాప, పిల్లిపీచర, వీనియొక్క రసములతో నొక్కొకరోజు భావనచేసి తిప్పసత్తు, పర్పాటకము, వట్టివేళ్ళు, పిప్పళ్ళు, చందనము, సుగంధిపాల, వీనియొక్క చూర్ణమును ఆయౌషధమునకు సమభాగముగ కలిపి ద్రాక్ష మొదలగువానియొక్క కషాయముతో నేడురోజులు భావనజేసి నీడయందు ఆరనిచ్చి సెనగగింజలంతమాత్రలను చేయవలయును. ఇది మహాచంద్రకలారసమని చెప్పబడును. సమస్తపైత్యవ్యాధులను, వాతపైత్యవ్యాధులను, అంతస్తాపమును, బాహ్యతాపమును, హరించును. గ్రీష్మకాలమందును, శరత్కాలమందును, మిక్కిలి ప్రశస్తముగ నుండును. అగ్నిమాంద్యమును చేయదు. తాపజ్వరము, కృశించుట, మూర్ఛ, స్త్రీలకు కలుగు రక్తస్రావము, ఊర్ధ్వగరక్తపిత్తము, అధోగరక్తపిత్తము, రక్తవమనము, మూత్రకృచ్ఛ్రము, వీనిని నిశ్చయముగ నశింపచేయును.

శూలగజకేసరిరసము

శ్లో॥ సూతం ద్విగుణగన్ధం చ యామైకం మర్దయేద్దృఢమ్ । ద్వయోస్తుల్యే శుద్ధతామ్రసమ్పుటే తన్నిరోధయేత్ ॥1॥ ఊర్ధ్వాధో గన్ధకం దత్వా మృద్భాణ్డే ధారయేద్భిషక్ । తతో గజపుటే పక్త్వా స్వాఙ్గశీతం సముద్ధరేత్ ॥ 2 ॥ సమ్పుటం చూర్ణయేత్సూక్ష్మం పర్ణఖణ్డైర్ద్విగుఞ్జకమ్ । భక్షయేత్సర్వశూలార్తో హిఙ్గు శుణ్ఠీం సజీరకామ్ ॥ 3 ॥ వచాం మరిచజం చూర్ణం కర్షముష్ణజలైః పిబేత్ । అసాధ్యాన్నాశయేత్ శూలాన్ రసోఽయం గజకేసరీ॥ 4 ॥

అ॥ శు॥ రసము 1 భా, శు॥ గంధకము 2 భా, వీనినొకజాము దృఢముగ మర్దించి ఈరెంటికిని సమానమైనట్టియు శుద్ధిచేయబడినట్టియు రాగిడిప్పలయొక్క సంపుటమునందుంచి సంధిబంధనముచేసి కుండయందుంచి యాసంపుటమునకు క్రిందను మీదను శు॥ గంధకమును పోసి కుండకుమూతిమూసి సంధిబంధనముచేసి గజపుటమునందు పక్వముచేసి చల్లారినపిదప తీసి యాసంపుటమును మెత్తగ చూర్ణముచేయవలయును. దీనిని రెండుగురివిందగింజలపరిమితిగ తమలపాకులతో సేవించి శు॥ ఇంగువ, శుంఠి, జీలకఱ్ఱ, వస, మిరియాలు, వీనియొక్క చూర్ణమును కర్షపరిమితిగ వేడినీటితో పుచ్చుకొనినయెడల సమస్తములగు శూలలు హరించును. ఈ శూలగజకేసరిరసము అసాధ్యములగు శూలలను కూడ హరించును.

లఘుసిందూరభూషణము

శ్లో॥ అభ్రం గన్ధం టఙ్కణం చ రససిన్దూరకం తథా । సంగృహ్య సమభాగం చ కృష్ణధత్తూరకేన చ ॥1॥ మర్దయేద్భిషగిత్యేవం లఘుసిన్దూరభూషణమ్ । అనుపానవిశేషేణ సర్వరోగనికృన్తకమ్ ॥2॥ గర్భిణీరోగకాన్హన్యాత్ శుష్కకాసవినాశకమ్ । వింశతిం చ ప్రమేహాణాం నాశయేన్నాత్ర సంశయః ॥3॥

అ॥ అభ్రకభస్మ, శు॥ గంధకము, శు॥ వెలిగారము, రససిందూరము, వీనిని సమభాగములుగ గ్రహించి నల్లఉమ్మెత్తరసముతో మర్దింపవలయును. ఇది లఘుసిందూరభూషణమని చెప్పబడును. అనుపానవిశేషములతో సమస్తవ్యాధులను నశింపజేయును. గర్భిణస్త్రీకికలుగువ్యాధులను, పొడిదగ్గును, ఇరువదివిధములగు ప్రమేహములను, నిశ్చయముగ నశింపజేయును.

మహాసిందూరభూషణము

శ్లో॥ అభ్రం గన్ధం టఙ్కణం చ రససిన్దూరకం తథా । నాగం వఙ్గం చ కాన్తం చ లోహం విద్రుమభస్మకమ్ ॥1॥ తథా దినత్రయం ఖల్వే భావయేచ్చామ్బుభిస్తథా । మర్దయేద్భిషగిత్యేవం మహాసిన్దూరభూషణమ్ ॥2॥ ఔషధం సర్వరోగఘ్నం నానామేహవినాశకమ్ । క్షయాదికానశేషాంశ్చ నాశయేన్నాత్ర సంశయః ॥3॥

అ॥ అభ్రకభస్మ, శు॥ గంధకము, శు॥ వెలిగారము, రససిందూరము, సీసభస్మ, వంగభస్మ, కాంతభస్మ, ఉక్కుభస్మ, పగడపుభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి ఉదకముతో మూడుదినములు భావనను, మర్దనను, చేయవలయును. ఇది మహాసిందూరభూషణమని చెప్పబడును. సమస్తవ్యాధులను హరించును. సమస్తప్రమేహములను, క్షయమొదలగు సమస్తవ్యాధులను, నిశ్చయముగ హరించును.

సువర్ణసిందూరభూషణము

శ్లో॥ సువర్ణం మౌక్తికం చైవ విద్రుమం చాభ్రకం తథా । గన్ధకం టఙ్కణం చైవ రససిన్దూరకం తథా ॥1॥ కృష్ణధత్తూరతోయేన మర్దయేన్మాషమాత్రికమ్ । సేవితం చానుపానేన క్షయరోగం వినాశయేత్ ॥2॥ చత్వారింశత్త్రిత్రికాంశ్చ ప్రమేహానపి దుస్తరాన్ । ప్రయోజ్యం సర్వరోగేషు గర్భిణీనాం విశేషతః । సిన్దూరభూషణం నామ సువర్ణపదపూజితమ్ ॥3॥

అ॥ సువర్ణభస్మ, ముత్యభస్మ, పగడపుభస్మ, అభ్రకభస్మ, శు॥ గంధకము, శు॥ వెలిగారము, రససిందూరము, వీనిని సమభాగములుగ గ్రహించి నల్లఉమ్మెత్తరస

ముతో మర్దింపవలయును. దీనిని మాషపరిమితిగ సేవించినయెడల క్షయ, నలుబదివిధములగు పైత్త్యవ్యాధులు, మూత్రకృచ్ఛ్రములగు ప్రమేహములు, నశించును. గర్భిణీస్త్రీలకు కలుగు సమస్తవ్యాధులయందును ముఖ్యముగ నియ్యతగినది. సువర్ణసిందూరభూషణమని చెప్పబడును.

మహాసువర్ణసిందూరభూషణము

శ్లో॥ సువర్ణం రజతం వజ్రం మౌక్తికం చాపి విద్రుమమ్। భుజఙ్గమభ్రకం కాన్తం రససిన్దూరవఙ్గకే ॥1॥ పృథగ్ద్విభాగం పూర్వార్ధే త్వేకభాగం పరార్ధకే । జాతీపుష్పరసైశ్శోణమునిపుష్పైతుషువాలకైః ॥2॥ వరావారాహీలామఙ్జాహిమశాల్మలివారిభిః। ప్రత్యేకం త్రిదినం పిష్ట్వా మాషమాత్రం తు మానతః ॥3॥ మధునా సేవయేత్ప్రాతః కుష్ఠం సర్వం చ కామలామ్ । వింశతిం చ ప్రమేహాంశ్చ చత్వారింశచ్చ పైత్తికాన్ ॥4॥ సిన్దూరభూషణం నామ గర్భిణీరోగనాశకమ్ । వీర్యవృద్ధికరం నిత్యం షణ్డోఽపి తరుణాయతే ॥5॥

అ॥ బంగారపుభస్మ 2 భా, వెండిభస్మ 2 భా, వజ్రభస్మ 2 భా, ముత్యపుభస్మ 2 భా, పగడపుభస్మ 2 భా, సీసభస్మ 1 భా, అభ్రకభస్మ 1 భా, కాంతభస్మ 1 భా. రససిందూరము 1 భా, వంగభస్మ 1 భా, వీనిని జాజిపువ్వులు, ఎఱ్ఱఅవిసిపువ్వులు. చెఱకు, కురువేరు, పిల్లిపీచర, నేలతాడి, వట్టివేళ్ళు, ఎఱ్ఱచందనము, బూరుగ, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ మూడేసిరోజులు మర్దింపవలయును. దీనిని మాషపరిమితిగ తేనెతో ఉదయమున సేవించినయెడల పదునెనిమిది కుష్ఠములు, కామిల్లు, ఇరువది ప్రమేహములు, నలుబది పైత్త్యవ్యాధులు, నశించును. సిందూరభూషణమని చెప్పబడును. గర్భిణీస్త్రీలకు గలుగు వ్యాధులను నశింపజేయును. నిత్యము వీర్యవృద్ధిని చేయును. నపుంసకునికూడ యౌవనవంతునిగ చేయును.

మహాసువర్ణసిందూరభూషణము (ప్రకారాంతరము)

శ్లో॥ సువర్ణం చైవ వైక్రాన్తం వజ్రం విద్రుమమౌక్తికే।భుజఙ్గమభ్రకం కాన్తం రససిన్దూరం విమిశ్రయేత్ ॥1॥ ఏకైకభాగం సంగృహ్య సువర్ణాదీని షట్ చ। భుజఙ్గాదీని చత్వారి చతుర్భాగం పృథక్పృథక్ ॥2॥ జాతీపుష్పరసై రక్తమునిపుష్పైతుషువాలకైః । వరావార్తాహీల్యామజ్జాహిమశాల్మలివారిభిః ॥3॥ పృథగ్దినైకం మర్ద్యం చ మాషమాత్రం తు సేవయేత్ । వింశతిం శ్లైష్మికాన్ రోగాన్ చతుర్వింశతిపైత్తికాన్ ॥4॥

అశీతిం వాతజాన్ రోగాన్ కుష్ఠం సర్వం చ కామలామ్ । ప్రమేహాంశ్చ తథా శూలం సంనిపాతాంస్త్రయోదశ ॥5॥ అతిసారం చ యక్ష్మాణం శ్లేష్మపాణ్డుం జ్వరం జయేత్ ।ప్రదరం గలరోగం చ వీర్యవృద్ధికరం తథా ॥6॥ నిత్యం చ సేవనాదస్య షణ్డోఽపి తరుణాయతే। బాలవృద్ధాదిభిస్సేవ్యం గర్భిణీభిర్విశేషతః।సిన్దూరభూషణం నామ రేవణేనసుభాషితమ్॥7॥

అ॥ సువర్ణభస్మ 1 భా, వైక్రాంతభస్మ 1 భా, వజ్రభస్మ 1 భా, పగడపుభస్మ 1 భా, ముత్యభస్మ 1 భా, సీసభస్మ 4 భా, అభ్రకభస్మ 4 భా, కాంతభస్మ 4 భా, రససిందూరము 4 భా, వీనిని జాజిపువ్వులు, ఎఱ్ఱఅవిసిపువ్వులు, చెఱకు, కురువేరు, పిల్లిపీచర, నేలతాడి, వట్టివేళ్ళు, ఎఱ్ఱచందనము, బూరుగ, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ నొక్కొక్కరోజు మర్దింపవలయును. దీనిని మాషపరిమితిగ సేవించినయెడల ఇరువది శ్లేష్మవ్యాధులు, ఇరువదినాలుగు పైత్త్యవ్యాధులు, ఎనుబది వాతవ్యాధులు, పదునెనిమిది కుష్ఠములు, కామిల్లు, ప్రమేహములు, శూల, పదమూడు సన్నిపాతములు, అతిసారము, రాజయక్ష్మ, శ్లేష్మపాండువు, జ్వరము, ప్రదరము, కంఠవ్యాధులు, ఇవి నశించును. వీర్యవృద్ధి కలుగును. దీనినెల్లప్పుడు సేవించినచో నపుంసకుడు కూడ యౌవనవంతుడగును. బాలురు, వృద్ధులు, మొదలగువారిచే కూడ సేవింపదగినది. గర్భిణీస్త్రీలచే ప్రధానముగ సేవింపదగినది. సిందూరభూషణమని ప్రసిద్ధమైనది. రేవణునిచే చెప్పబడినది.

ఆమకుఠారరసము

శ్లో॥ జాతీఫలం త్రికటుకం టఙ్కణం రసగన్ధకౌ । అఫేనం వత్సనాభం చ ముస్తాం కుటజచిత్రకే॥1॥వరాం చాతివిషాం మోచనిర్యాసం క్షారరామఠే।సంమర్దయేచ్చ విజయాస్వరసేన దినత్రయమ్॥ 2 ॥ వల్లప్రమాణవటికా శుణ్ఠీద్రావానుపానతః । ఆమం శూలమతీసారం గ్రహణీం చ చిరన్తనామ్ । హన్తి చామకుఠారాఖ్యో రసస్త్రైలోక్యపూజితః ॥3॥

అ॥ జాజికాయలు, త్రికటుకములు, శు॥ వెలిగారము శు॥ రసము, శు॥ గంధకము, శు॥ నల్లమందు, శు॥నాభి, తుంగగడ్డలు, కొడిశపాల, చిత్రమూలము, త్రిఫలములు, అతివస, బూరుగబంక, యవక్షారము, శు॥ ఇంగువ, వీనిని సమభాగములుగ గ్రహించి గంజాయిఆకురసముతో మూడురోజులు మర్దించి వల్లపరిమితిగ మాత్రలను చేసి శుంఠిరసానుపానముతో సేవించినయెడల ఆమము, శూల, అతిసారము,చిరకాలగతమైన గ్రహణీరోగము, నశించును. ఈ అమకుఠారరసము మూడులోకముల యందును ప్రసిద్ధమైనది.

ఆనందరసము

శ్లో॥ జాతీఫలం హిఙ్గులసైన్ధవం చ వరాటశుణ్ఠీవిష హేమబీజమ్। సపిప్పలీకంవటికాం ప్రకుర్యాద్ధత్తూరమూలస్య రసేన మర్ద్యమ్॥1॥గుఞ్జా

ప్రమాణం జఠరామయఘ్నం నిహన్తి వాతం కఫశూలకం చ ।
ఆమాతిసారం గ్రహణీవికారం నిహన్తి శోషం సితయా సమేతమ్ ।
రసోఽయమానన్ద ఇతి ప్రదిష్టో గ్రహణీగదానాం యమపాశిదణ్డః ॥2॥

అ॥ జాజికాయలు, శు॥ ఇంగిలీకము, సైంధవలవణము, గవ్వలభస్మ, శుంఠి, శు॥ నాభి, శు॥ ఉమ్మెత్తవిత్తులు, పిప్పళ్లు, వీనిని ఉమ్మెత్తవేళ్లరసముతో మర్దించి గురివిందగింజపరిమితిగల మాత్రలను జేసి సేవించినయెడల జఠరరోగములు, వాతము, కఫము, శూల, ఆమాతిసారము, గ్రహణీరోగము, ఇవి హరించును. పంచదారతో పుచ్చుకొనినయెడల కృశించుట హరించును. ఆనందరసమని చెప్పబడును. గ్రహణీ వ్యాధులకు యమదండమువంటిది.

గ్రహణీవజ్రకవాటరసము

శ్లో॥ మృతే సూతాభ్రకే గన్ధం యవక్షారం చ టఙ్కణమ్। అగ్నిమన్థం వచాం కుర్యాత్సమభాగం తథా సుధీః ॥1॥ తతో జయన్తీజమ్బీరభృఙ్గద్రావైర్విమర్దయేత్ । త్రివాసరం తతో గోలం కృత్వా సంశోష్య ధారయేత్ ॥2॥ లోహపాత్రే శరావం చ దత్వోపరి విముద్రయేత్ । అధో వహ్నిం శనైః కుర్యాద్యామార్ధం తత ఉద్ధరేత్ ॥ 3 ॥ రసతుల్యామతివిషాం దద్యాన్మోచరసం తథా । కపిత్థవిజయానీరైర్భావయేత్సప్తధా పృథక్ ॥4॥ ధాతకీన్ద్రియవాముస్తాలోధ్రప్రతివిషామృతాః । ఏతద్ద్రవైర్భావయిత్వా దినైకం చ విశోషయేత్ ॥5॥ రసో వజ్రకవాటాఖ్యో మాషైకం మధునా లిహేత్ । వహ్నిం శుణ్ఠీం వేల్లబిల్వౌ లవణం చూర్ణయేత్సమమ్। పిబేదుష్ణామ్బునా చాను సర్వాం చ గ్రహణీం హరేత్ ॥ 6 ॥

అ॥ రసభస్మ, అభ్రకభస్మ, శు॥ గంధకము, యవక్షారము, శు॥ వెలిగారము, కూరనెల్లి, వస, వీనిని సమభాగములుగ గ్రహించి వెక్కలి, నిమ్మకాయ, గుంటగలగర, వీనియొక్క రసములతో మూడురోజులు మర్దించి ఉండచేసి ఎండించి లోహపాత్రియందుంచి పైన మూకుడుమూసి సంధిబంధనముచేసి క్రిందను అరజాము మెల్లిగ మంటవేసి తీసి యామందుకు సమానమగు అతివసను, బూరుగబంకను, కలిపి వెలగయొక్కయు, గంజాయియొక్కయు, రసములతో నేడేసి రోజులును ఆరెపువ్వు, కొడిశపాలవిత్తులు, తుంగగడ్డలు, లొద్దుగ, అతివస, తిప్పతీగ, వీనియొక్క రసములతో నొక్కొకరోజును భావనచేసి ఎండింపవలయును. వజ్రకవాటరసమని చెప్పబడును. దీనిని మాషపరిమితిగ తేనెతో పుచ్చుకొని వెంటనే చిత్రమూలము, శుంఠి, వాయువిడంగములు, మారేడు, సైంధవలవణము, సమభాగములగు వీనియొక్క చూర్ణమును వేడినీటితో పుచ్చుకొనవలయును. సమస్తమైన గ్రహణీరోగములు హరించును.

ప్రదరరిపురసము

శ్లో॥ రసం గన్ధం సీసం మృతమితిసమం త్రైస్తు రసకం సమానం సర్వైస్సార్ధైస్తులితమపి లోధ్రం వృషరసైః । దినం పిష్టం నామ్నా ప్రదరరిపురేషోఽపహరతి ద్వివల్లః క్షౌద్రేణ ప్రదరమపి దుస్సాధ్యమపి చ ॥1॥

అ॥ శు॥ రసము, శు॥ గంధకము, సీసభస్మ, ఇవి సమభాగములు వీనితో సమానము శు॥ కపరి, వీనియన్నిటితో సమానము లొద్దుగచూర్ణము, వీనిని అడ్డసరపురసముతో నొకరోజు మర్దించవలయును. ఇది ప్రదరరిపురసమనబడును. దీనిని రెండువల్లములపరిమితిగ తేనెతో పుచ్చుకొనినయెడల కఠినసాధ్యమైన ప్రదరవ్యాధికూడ నశించును.

నింబనిర్యాసయోగము

శ్లో॥ పిచుమన్దస్య నిర్యాసో ధాత్రీక్వాథేన పేషితః । శిలాధాతుసమాయుక్తశ్శుక్లమేహవినాశకః ॥1॥

అ॥ వేపబంకను ఉసిరికపండ్లరసముతో నూరి శిలాజతు కలిపి సేవించినయెడల శుక్లమేహము హరించును.

నారాచరసము

శ్లో॥ భృష్టటఙ్కణకం చైవ మరిచం చ రసం తథా। ఏకైకభాగం సంగృహ్య యత్నతః కుశలో భిషక్ ॥1॥ గన్ధకం పిప్పలీం శుణ్ఠీం ద్విభాగం చ విచూర్ణయేత్ ॥ సర్వతుల్యం తథా దన్తీబీజం కృతమకల్మషమ్। ద్విగుఞ్జం రేచనం చైతదుదరాణి వ్యపోహతి ॥2॥

అ॥ పొంగించిన వెలిగారము 1 భా, మిరియాలు 1 భా, శు॥ రసము 1 భా, శు॥ గంధకము 2 భా, పిప్పళ్లు 2 భా, శుంఠి 2 భా, శు॥ నేపాళపువిత్తులు 9 భా, వీనిని చూర్ణముచేసి రెండుగురివిందగింజలపరిమితిగ సేవించినయెడల విరేచనములను చేయును. ఉదరములను నశింపచేయును.

మృతసంజీవనీరసము

శ్లో॥ కర్పూరం రసగన్ధకే చ దరదం తీక్ష్ణోద్భవం భస్మకం। కాలేయేన్ద్రయవాజమోదసహితం భుక్చిఞ్చాస్థికం ధాతకీమ్ । ఏలామాంసిలవఙ్గశాల్మలిమలం జాతీఫలం టఙ్కణం । సీకాసిన్ధుభవం విషం సమమిదం ప్రత్యేకనిష్కాన్వితమ్ ॥1॥ సర్వేషాం సదృశం చ బిల్వఫలకం కాన్తాభ్రసిన్దూరకం । సిన్దూరం చ సఫేనకం చ తులితం దుత్తూరబీజం క్షిపేత్ । భఙ్గాపత్రకకోకిలాక్షుసహితం సర్వం చ చూర్ణీకృతం । దుత్తూరస్వరసేన

సన్తతమిదం గుఞ్జాప్రమాణా వటీ ॥2॥ సేవ్యా చేన్మధునా హరేద్భ్రమియం రక్తాతిసారం పరం। సర్వేషు గ్రహణీగదేషు సహజేష్వామాతిసారేషు చ।తద్వచ్ఛూలయుతాంశ్చదుస్తరతరాన్నాతిసారాన్జయేత్ ॥3॥

అ॥ శు॥ రసకర్పూరము, శు॥ రసము, శు॥ గంధకము, శు॥ ఇంగిలీకము, తీక్ష్ణలోహభస్మ, కస్తూరిపసుపు, కొడిశపాలవిత్తులు, వాము, చిత్రమూలము, చింతగింజలు, ఆరెపువ్వు, ఏలకులు, జటామాంసి, లవంగములు, బూరుగబంక, జాజికాయలు, శు॥ టంకణము, సముద్రఫలవిత్తులు, శు॥ నాభి, వీనిని ఒక్కొక్క నిష్కము చొప్పునను మారేడుజేసము (గుజ్జు), కాంతభస్మ, అభ్రకసిందూరము, రససిందూరము, శు॥ నల్లమందు, శు॥ ఉమ్మెత్తవిత్తులు, శు॥ గంజాయాకు, నీరుగొలిమిడివిత్తులు, వీనిని పందొమ్మిదినిష్కముల చొప్పునను గ్రహించి ఉమ్మెత్తరసముతో ఎడతెగక మర్దించి గురివిందగింజపరిమితిగల మాత్రలనుచేసి తేనెతో సేవించినయెడల రక్తాతిసారము, సమస్త గ్రహణీరోగములు. ఆమాతిసారములు, ఇవి నశించును. నొప్పితోకూడినట్టియు, అసాధ్యములైనట్టియు, అతిసారములుకూడ నశించును.

పూగాదిలేపము (ఉపదంశమునకు)

శ్లో॥ పూగం సుదగ్ధమేకైకం రసం గన్ధకహిఙ్గులౌ। ఖదిరం తుత్థకం చైవ మర్దయేన్నిమ్బనీరకైః। ఉపదంశే ఘృతైర్లేపస్త్రిదినాద్వ్రణరోపణమ్ ॥1॥

అ॥ పోకచెక్కలమసి, రసము, గంధకము, ఇంగిలీకము, చంద్ర, మైలతుత్తము, వీనినొక్కొకభాగము గ్రహించి వేపాకురసముతోనూరి నేతితో పూసినయెడల కొరుకురోగమందలి పుండ్లు మూడురోజులలో శమించును.

స్వర్ణమాలినీవసంతము

శ్లో॥ స్వర్ణం ముక్తాదరదమరిచంభాగవృద్ధ్యా ప్రదేయం।ఖర్పర్యష్టౌ ప్రథమనవనీతేన నిమ్బ్వమ్బునా చ। యావత్స్నేహో వ్రజతి విలయం మర్దయేద్దీయతేఽసౌ। గుఞ్జాద్వన్ద్వం మధుచపలయా సర్వరోగే వసన్తః ॥1॥ శ్లో॥ జీర్ణజ్వరే ధాతుగతేఽతిసారే రక్తాన్వితే రక్తభవే వికారే। ఘోరవ్యథే పిత్తభవే చ దోషే వల్లద్వయం దుగ్ధయుతం చ పథ్యమ్ ॥2॥ శ్లో॥ ప్రదరం నాశయత్యాశు తథా దుర్నామశోణితమ్। విషమం నేత్రరోగం చ గజేన్ద్రమివ కేసరీ ॥3॥ వసన్తో మాలినీపూర్వస్సర్వరోగహరశ్శివః। గర్భిణ్యాస్తత్ర దేయో వై జయన్త్యాః పుష్పకైస్సహ। సర్వరోగహరశ్శ్రేష్ఠో గర్భపోషణ ఉత్తమః ॥4॥

అ॥ బంగారుభస్మ 1 భా, ముత్యభస్మ 2 భా, శు॥ ఇంగిలీకము 3 భా, మిరియాలచూర్ణము 4 భా, శు॥ కపరి 8 భా, వీనిని పాలుచిలికితీసిన వెన్నతోడను, నిమ్మకాయరసముతోడను, మర్దింపవలయును. వెన్నయొక్క చమురు(జిడ్డు)పోవువరకు మర్దింపవలయును. దీనిని రెండుగురివిందగింజలపరిమితిగ తేనె, పిప్పళ్లు, వీనితో సమస్తవ్యాధులయందు నియ్యవలయును. స్వర్ణమాలినీవసంతమని చెప్పబడును. జీర్ణజ్వరము, ధాతుగతజ్వరము, అతిసారము, రక్తాతిసారము, రక్తదోషము. అధికమగుబాధకల పిత్తదోషము, వీనియందు రెండువల్లములపరిమితిగ నిచ్చి పాలతోకూడిన యాహారము నియ్యవలయును. ప్రదరము, అర్శస్సునుంచు రక్తముస్రవించుట, విషమజ్వరము, నేత్రవ్యాధులు, వీనిని "ఏనుగును సింహమువలె" హరించును. పసిపిల్లలకు కలుగు సమస్తవ్యాధులను హరించును. గర్భిణీస్త్రీలకు తెక్కలిపువ్వురసముతో నియ్యవలయును. సమస్తజ్వరములను హరించుటయందు శ్రేష్ఠమైనది. గర్భమును పోషించుటయందుత్తమమైనది.

స్వర్ణమాల్యవసంతము

శ్లో॥ హేమభస్మ చ భాగైకం మౌక్తికం చ ద్విభాగకమ్। దరదం చ త్రిభాగం చ చతుర్థం మరిచం క్షిపేత్ ॥ 1 ॥ భాగాష్టకం సూతభస్మ జమ్బీరేణ విమర్దయేత్। నవనీతేన మర్ద్యం చ గులికాన్ కారయేద్భిషక్ ॥ 2 ॥ యక్ష్మరాజం నిహన్త్యాశు ధాతుగజ్వరనాశకః। ఛర్ద్యతీసారహన్తా చ స్వర్ణమాల్యవసన్తకః॥ 3 ॥

అ॥ బంగారుభస్మ 1 భా, ముత్యభస్మ 2 భా, శు॥ ఇంగిలీకము 3 భా, మిరియాలచూర్ణము 4 భా, రసభస్మ 8 భా, వీనిని నిమ్మకాయరసముతోడను, వెన్నతోడను, మర్దించి కుప్పెలను కట్టవలయును. ఇది రాజయక్ష్మను, ధాతుగతజ్వరమును, వాంతిని, అతిసారమును, హరించును. స్వర్ణమాల్యవసంతమని చెప్పబడును.

సువర్ణవసంతమాల్యము

శ్లో॥ సువర్ణం మౌక్తికం తారం వజ్రం వైక్రాన్తమభ్రకమ్॥ కాన్తం ఖర్పరతాలే చ ప్రవాలం తామ్రహిఙ్గులౌ॥1॥ సర్వభాగైస్సమం సూతం సూతతుల్యం చ గన్ధకమ్। సుముహూర్తే ఖల్వమధ్యే చాదిత్యే గురువాసరే॥2॥మర్దయేద్ద్రాక్షజరస్సైరక్తకార్పాసజద్రవైః। కుమార్యాశ్చరసేనైవ కాచకూప్యాం ప్రపాచయేత్ ॥3॥ స్వాఙ్గశీతలముద్ధృత్య నవనీతేన మర్దయేత్। పునర్జమ్బీరనీరేణ మర్దయేద్యామమాత్రకమ్ ॥4॥ మాషమాత్రం ప్రదాతవ్యం మధుశర్కరయాయుతమ్। ఏకాదశక్షయాన్ హన్తి పాణ్డుకామలనాశకః ॥5॥ వింశతిం

చ ప్రమేహాంశ్చ చతుర్వింశతిపైత్తికాన్ । శుక్లమేహమజీర్ణం చ కాస శ్వాసజ్వరాన్ హరేత్ । అశ్వినీదేవతైః ప్రోక్తః స్వర్ణమాల్యవసన్తకః ॥ 6 ॥

అ॥ సువర్ణభస్మ, ముత్యభస్మ, రజతభస్మ, వంగభస్మ, వైక్రాంతభస్మ, అభ్రక భస్మ, కాంతలోహభస్మ, శు॥ కఫరి, శు॥ తాలకము, పగడభస్మ, తామ్రభస్మ, శు॥ ఇంగిలీకము, వీనిని సమభాగములుగను వీనియన్నిటితో సమానమగు శు॥ పాదరసమును, పాదరసముతో సమానమగు శు॥ గంధకమును, యోగ్యమైన ముహూర్తమునందు ఖల్వమందుంచి ఆదిత్య (ఆది) వారమునందును గురువారమునందును ద్రాక్షపండ్లరసము తోడను, ఎఱ్ఱపత్తిపువ్వులరసముతోడను, కలుబందరసముతోడను, మర్దించి కాచకుప్పె యందుంచి వండి స్వాంగశీతలమునతీసి వెన్నతో మర్దించి మరల నిమ్మకాయరసముతో నొకజాము మర్దించి మాషపరిమితిగ తేనె, పంచదార, వీనితోకూడ నిచ్చినయెడల పదు నొకండు క్షయలు, పాండువు, కామిల్ల, ఇరువది ప్రమేహములు, ఇరువదినాలుగు పైత్య వ్యాధులు, శుక్లనష్టము, అజీర్ణము, దగ్గు, ఆయాసము, జ్వరము, ఇవి హరించును. ఇది అశ్వినీదేవతలచే చెప్పబడినది. స్వర్ణమాల్యవసంతమని చెప్పబడును.

సువర్ణమాల్యము

వ॥ బంగారుభస్మ 1 భా, వెండిభస్మ 2 భా, ఇనుపలోహభస్మ 3 భా, ఖడ్గలోహ భస్మ 4 భా, శంఖభస్మ 5 భా, మాండూరభస్మ 6 భా, ముత్యభస్మ 7 భా, పగడ భస్మ 8 భా, హేమమాక్షికభస్మ 9 భా, వైక్రాంతభస్మ 10 భా, కాంతభస్మ 11 భా, సీసభస్మ 12 భా, వంగభస్మ 13 భా, అభ్రకభస్మ 14 భా, కఫరి 3½ భా, వీనిని ఆవువెన్న, వేపచెక్కరసము, నిమ్మపండ్లరసము, వీనితో నూరి కుప్పెలు కట్టవలయును. దీనిని సేవించినయెడల ఏకాదశక్షయలు, ఇరువదిప్రమేహములు, శుక్లనష్టము, శ్వేత రక్తప్రదరములు, జీర్ణజ్వరము, దౌర్బల్యము, దగ్గు, పాండువు, అజీర్ణము, అతిమూత్ర ము, మధుమేహము, మొదలగువ్యాధులు నశించును. ఇది వీర్యమును చిక్కపరచి వీర్యస్తంభనమును చేయును. సంభోగశక్తిని హెచ్చించును.

జలజామృతరసము

శ్లో॥ త్వక్క్షీరీం చ శిలాధాతుం వఙ్గం కుణ్డలిసత్వకమ్ । మేహారి బీజకాన్యేవ విదారీజీవనీరసైః ॥ 1 ॥ భావయేచ్చ త్రివారం తు సితోపల సమన్వితః । జలజామృతవిఖ్యాతో రసోఽయం మేహకృచ్ఛ్రనుత్ ॥ 2 ॥

అ॥ వెదురుప్పు, శిలాజతు, వంగభస్మ, తిప్పసత్తు, నేలతంగేడివిత్తులు, వీనిని నేలగుమ్మడియొక్కయు, పాలకూరయొక్కయు, రసములతో మూడురోజులు భావన చేయవలయును. జలజామృతరసమనెడి యీయౌషధమును పటిక బెల్లముతో సేవించిన యెడల మేహములును, మూత్రకృచ్ఛ్రమును, నశించును.

లోకనాథరసము (గ్రహణ్యాదులకు)

శ్లో॥ శుద్ధసూతం విషం గన్ధం టఙ్కణం లోహభస్మకమ్ । జాతీ ఫలం ధాతకీం చ వరాఙ్గం చిత్రమూలకమ్ ॥ 1 ॥ జీరకం నాగరం సిన్ధుం చూతబీజం చ పిప్పలీమ్ । మోచాపిచ్ఛాం బిల్వమజ్జాం ముస్తాం చాతి విషాం పృథక్ ॥ 2 ॥ సప్తభాగమ ఫేనం చ సర్వతుల్యం మృతాభ్రకమ్ । ధత్తూరత్వక్కషాయేణ మర్దయేద్యామమాత్రకమ్ ॥ 3 ॥ బదరాస్థిసమం ఖాదేద్వహ్నిదీప్తికరః పరమ్ । అనుపానవిశేషేణ గ్రహణీం చ చిరన్తనామ్ । సర్వాజీర్ణాని మధునా శమయత్యేవ నిశ్చయమ్ ॥ 4 ॥

అ॥ శు॥ రసము, శు॥ నాభి, శు॥ గంధకము, శు॥ టంకణము, లోహభస్మ, జాజి కాయలు, ఆరెపువ్వు, దాసెనచెక్క, చిత్రమూలము, జీలకఱ్ఱ, శుంఠి, సైంధవలవ ణము, మామిడిటెంకలోనిపప్పు, పిప్పళ్లు, బూరుగబంక, మారేడుగుజ్జు, తుంగగడ్డ లు, అతివస, వీనినొక్కొక భాగముగను, శు॥ నల్లమందును 7 భాగములుగను, అభ్రక భస్మను వీనియన్నిటితో సమానముగను, గ్రహించి ఉమ్మెత్తవేళ్లపట్టయొక్క కషా యముతో నొకజాము మర్దింపవలయును. దీనిని రేగుగింజంత పరిమితిగ సేవింపవల యును. అగ్నిదీపిని చేయును. అనుపానవిశేషముతో చిరకాలగతమైన గ్రహణ రోగమును, తేనెతో సమస్తమైన అజీర్ణములను, నిశ్చయముగ శమింపజేయును.

హృదయబంధురసము

శ్లో॥ రసగన్ధాభ్రభస్మాని పార్థవృక్షత్వగమ్బునా । ఏకవింశతిధా ఘర్మే భావయేచ్చ విధానతః ॥ 1 ॥ మాషమాత్రమిదం చూర్ణం మధు నా సహ లేహయేత్ ॥ వాతజం పిత్తజం శ్లేష్మసముద్భూతం వా త్రిదో షజమ్ । కృమిజం చాపి హృద్రోగం నిహన్త్యేవ న సంశయః ॥ 2 ॥

అ॥ శు॥ రసము, శు॥ గంధకము, అభ్రకభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి మద్దిచెక్క రసముతో ఇరువదియొక పర్యాయములు ఎండయందు యథావిధిగ భావనను చేసి చూర్ణము చేయవలయును. ఈ చూర్ణమును తేనెతో కూడ పుచ్చుకొనిన యెడల వాతమువలనను, పిత్తమువలనను, శ్లేష్మమువలనను, జనించినట్టియు త్రిదోషముల వలనగాని క్రిములవలనగాని జనించినట్టియు హృద్రోగము నిశ్చయముగ నశించును.

శూలేభహరిరసము

శ్లో॥ రసవిషగన్ధకవర్ధకూరేణ సిన్ధుపిప్పలివిశ్వైః । అహివల్ల్యమ్బు విమృష్టశ్శూలేభహరిరసో గుఞ్జాద్వయకః ॥ 1 ॥

అ॥ శు॥ రసము, శు॥ నాభి, శు॥ గంధకము, గవ్వలభస్మ, శు॥ వెలిగారము, సైంధవలవణము, పిప్పళ్లు, శుంఠి, వీనిని తమలపాకులరసముతో నూరి రెండు గురువింద గింజలపరిమితిగ సేవించినయెడల ఏనుగును సింహమువలె శూలలను హరించును.

సువర్ణభూపతి

శ్లో॥ శుద్ధసూతం సమం గన్ధం మృతశుల్బం తయోస్సమమ్ । అభ్రలోహకయోర్భస్మ కాన్తభస్మ సువర్ణజమ్ ॥1॥ రజతం చ విషం సమ్యక్ పృథక్సూతసమం భవేత్ । హంసపాదీరసైర్మర్ద్యం దినమేకం వటీకృతమ్ ॥ 2 ॥ కాచకూప్యాం వినిక్షిప్య మృదా సంలేపయేద్బహిః। శుష్కాం తాం వాలుకాయన్త్రే శనైర్మృద్వగ్నినా పచేత్ ॥ 3 ॥ చతుర్గుఞ్జామితం దేయం పిప్పల్యార్ద్రద్రవేణ తు। క్షయం త్రిదోషజం హన్తి సంనిపాతాంస్త్రయోదశ ॥4॥ ఆమవాతం ధనుర్వాతం శృఙ్ఖలావాతమేవ చ । ఆఢ్యవాతం పఙ్గువాతం కఫవాతాగ్నిమాన్ద్యకమ్ ॥ 5 ॥ కటివాతం సర్వశూలం నాశయేన్నాత్ర సంశయః। గుల్మశూలముదావర్తం గ్రహణీమతిదుస్తరామ్ ॥ 6 ॥ ప్రమేహముదరం సర్వామశ్మరీం మూత్రవిడ్గ్రహమ్ । భగన్దరం సర్వకుష్ఠం విద్రధిం మహతీం తథా।శ్వాసం కాసమజీర్ణం చ జ్వరమష్టవిధం తథా ॥ 7 ॥ కామలాం పాణ్డురోగం చ శిరోరోగం చ నాశయేత్ ॥ 8 ॥ అనుపానవిశేషేణ సర్వరోగాన్వినాశయేత్ । యథా సూర్యోదయే నశ్యేత్తమః సర్వగతం తథా । సర్వరోగవినాశాయ సర్వేషాం స్వర్ణభూపతిః॥ 9 ॥

అ॥ శు॥ రసము 1భా, శు॥గంధకము 1భా, తామ్రభస్మ 2భా, అభ్రకభస్మ 1భా, లోహభస్మ 1భా, కాంతభస్మ 1భా, సువర్ణభస్మ 1భా, వెండిభస్మ 1భా, శు॥ నాభి 1భా, వీనిని హంసపాదిరసముతో నొకదినము మర్దించి మాత్రలు చేసి కాచకుప్పెయందుంచి మట్టితో పైనపూసి ఎండినపిదప వాలుకాయంత్రమందుంచి మందాగ్నిచే మెల్లగ వండవలయును. దీనిని నాలుగుగురివిందగింజల పరిమితిచొప్పున పిప్పళ్లు, అల్లము, వీనియొక్కరసముతో నిచ్చినయెడల త్రిదోషజక్షయ, త్రయోదశసంనిపాతములు, ఆమవాతము, ధనుర్వాతము, శృంఖలావాతము, అఢ్యవాతము, పంగువాతము, కఫము, వాతము, అగ్నిమాంద్యము, కటివాతము, సమస్తశూలలు, గుల్మశూల, ఉదావర్తము, కఠినమైనగ్రహణి, ప్రమేహము, ఉదరవ్యాధి, అశ్మరి, మూత్రబంధము, మలబంధము, భగందరము, సమస్తకుష్ఠములు, విద్రధి, శ్వాస, కాస, అజీర్ణము, ఎనిమిదిజ్వరములు, కామిర్లు, పాండురోగము, శిరోరోగము, ఇవి నశించును. అనుపాన

విశేషముతో సమస్తవ్యాధులను హరించును. సూర్యోదయము సర్వవ్యాప్తమైన చీకటినివలె నీ స్వర్ణభూపతి సమస్తవ్యాధులను నశింపజేయును.

గుంజాగర్భరసము

శ్లో॥ నిష్కత్రియం శుద్ధసూతం నిష్కద్వాదశగన్ధకమ్ । గుఞ్జాబీజం విషం నిష్కం నిమ్బబీజం జయాం తథా ॥1॥ ప్రత్యేకం నిష్కమాత్రం తు మాషం జేపాలబీజకమ్। జాతీజమ్బీరధత్తూరకాకమాచీద్రవైర్దినమ్ ॥2॥ మర్దయేచ్చ వటీః కుర్యాత్ ఘృతైర్గుఞ్జాద్వయం లిహేత్। గుఞ్జాగర్భరసో నామ హిఙ్గుసైన్ధవసంయుతమ్ । మణ్డం తు దాపయేత్పథ్యమూరుస్తమ్భప్రశాన్తయే ॥ 3 ॥

అ॥ శు॥ రసము 3 నిష్కములు, శు॥ గంధకము 12 ని, గురివిందగింజలు 1 ని, శు॥ నాభి 1 ని, వేపగింజలు 1 ని, తెక్కలి 1 ని, శు॥ నేపాళములు 1 మాషము, ఇట్లు వీనిని గ్రహించి జాజికాయలు, నిమ్మకాయలు, ఉమ్మెత్త, కాచికూర, వీని యొక్క రసములతో నొకదినము మర్దించి కుప్పెలు కట్టవలయును. దీనిని రెండు గురివిందగింజల పరిమితిగ నేతితో సేవింపవలయును. గుంజాగర్భరసమని చెప్పబడును. ఇంగువ, సైంధవలవణము, వీనితోకూడిన మండమును (జావమీదితేటను) పథ్యముగ నియ్యవలయును. ఊరుస్తంభము శాంతించును.

లంకేశ్వరరసము

శ్లో॥ పలైకం శుద్ధసూతం చ కర్షైకం శుద్ధగన్ధకమ్। గన్ధతుల్యం మృతం తామ్రం సూతాంశం మర్దయేద్విషమ్॥1॥ సర్వతుల్యం పునర్గన్ధం దత్వా కించిద్విమర్దయేత్ । ఘృతాభ్యక్తే లోహపాత్రే పచేద్యామం సముద్ధరేత్ ॥2॥ రమ్భాపత్రపుటే చాథ పాచయేత్పర్పటీం యథా। మాషైకం చూర్ణితం ఖాదేత్సర్వకుష్ఠం నియచ్ఛతి । నిష్కైకం వాకుచీచూర్ణం క్షౌద్రైర్లేహ్యం తథాను చ॥ 3 ॥

అ॥ శు॥ రసము 1 పలము, శు॥ గంధకము 1 కర్షము, తామ్రభస్మ 1 కర్షము, శు॥ నాభి 1 పలము, ఇట్లు వీనిని గ్రహించి మర్దించి అన్నిటికిని సమానముగు శు॥ గంధకమును మరల చేర్చి కొద్దిగ నూరి నేతితో పూయబడిన ఇనుపపాత్రయందు నొక జాము వండి పర్పటీరసమునువలెనే అరటియాకులయందుంచుకొనవలయును. పిదప చూర్ణముచేసి మాషపరిమితిగ సేవించి వెంటనే నిష్కపరిమితిగల బావంచాలచూర్ణమును తేనెతో పుచ్చుకొనినయెడల సమస్తకుష్ఠవ్యాధులును నశించును.

రక్తమాహేశ్వరము

శ్లో॥ సూతం గన్ధం మృతం స్వర్ణం రససిన్దూరకాన్తకే। అభ్రకం సర్వద్విగుణం తామ్రభస్మ ద్విభాగకమ్ ॥ 1 ॥ నాగం వఙ్గం తథా రౌప్యం ప్రత్యేకం సూతసామ్యకమ్। లోహభస్మ త్రిభాగం చ ముణ్డసిన్దూరకం తథా॥2॥ సర్వం ఖల్వే వినిక్షిప్య మర్దయేదతియత్నతః। ఖర్జూరో యష్టికా ద్రాక్షా మధుపుష్పం శతావరీ॥3॥ లోధ్రః కాశ్మర్యహ్రీబేరే పద్మకేసరపద్మకే।మృణాలం చన్దనోశీరనీలోత్పలఘనాస్తథా ॥4॥ శ్రీగన్ధం వాలుకం కుష్ఠం బలా శాల్మలిమూలకే। రమ్భాకన్దం గోక్షురకః మాధవీ సహదేవికా ॥5॥ పరూషణం తథైభిస్తు భావయేచ్ఛతవారకమ్ ।వల్లప్రమాణకం చైవ శర్కరామృతమాక్షికైః॥ 6 ॥ భక్షయేత్ ఘృతమిశ్రం తు రక్తపిత్తహరః పరమ్।వింశతిం చ ప్రమేహాణాం మూత్రకృచ్ఛ్రం సుదుస్తరమ్ ॥ 7 ॥ మధుమేహం శుక్లమేహం ప్రదరౌ శ్వేతరక్తకౌ ।సర్వాంశ్చ పైత్తికాన్ హన్తి రక్తమాహేశ్వరో రసః॥8॥

అ॥ శు॥ రసము 1 భా, శు॥ గంధకము 1 భా, బంగారుభస్మ 1 భా, రససిందూరము 1 భా, కాంతభస్మ 1 భా, అభ్రకభస్మ 10 భా, తామ్రభస్మ 2 భా, సీసభస్మ 1 భా, వంగభస్మ 1 భా, రజతభస్మ 1 భా, ఖడ్గలోహభస్మ 3 భా, ముండలోహసిందూరము 3 భా, వీనిని ఖల్వమందుంచి బాగుగ మర్దించి ఖర్జూరకాయలు, అతిమధురము, ద్రాక్షపండ్లు, ఇప్పపువ్వు, పిల్లితేగలు, లొద్దుగచెక్క, పెగ్గుమ్మడు, కురువేరు, తామరఅగరులు, పద్మకాష్ఠము, తామరతూండ్లు, రక్తచందనము, వట్టివేళ్లు, నల్లకలువ, తుంగగడ్డలు, చందనము, కూతురుబుడమ, చెంగల్వకోష్టు, ముత్తవపులగము, బూరుగచెక్క, ముల్లంగి, అరటిదుంప, పల్లేరు, పువ్వులగురివింద, సహదేవి, చిట్టీత, వీనియొక్క రసములతో నూరుసారులు భావనచేయవలయును. దీనిని వల్లపరిమితిగ పంచదార, తిప్పసత్తు, తేనె, వీనితో కూడచేర్చి నేతితో కలిపి సేవింపవలయును. రక్తపిత్తము, ఇరువదిప్రమేహములు, కఠినమైన మూత్రకృచ్ఛ్రము, మధుమేహము, వీర్యనష్టము, శ్వేతప్రదరము, రక్తప్రదరము, సమస్తమైన పైత్యములు, ఇవి హరించును. రక్తమాహేశ్వరరసమని చెప్పబడును.

రక్తమాహేశ్వరము (ప్రకారాంతరము)

శ్లో॥ సూతం గన్ధకచూర్ణం చ కాన్తం వైక్రాన్తమాక్షికౌ।నాగం వఙ్గం చ తారం చ ప్రత్యేకం వేదభాగకమ్॥ 1 ॥లోహభస్మ త్రిభాగం చ తత్సమం కృష్ణలోహకమ్। తామ్రభస్మ ద్విభాగం చ తత్సమం

కాకమాక్షికమ్ ॥ 2 ॥ శాల్మలీరససంమిశ్రం మర్దయేదేకరాత్రకమ్ । పాచయేద్వాలుకాయన్త్రే తత ఉద్ధృత్య శీతలమ్ ॥ 3 ॥ అభ్రం వింశతిభాగం చ సిన్దూరం సూతభాగకమ్ । విమిశ్రయేత్తతః క్షిప్త్వా ఖల్వమధ్యే తు యత్నతః ॥ 4 ॥ ఖర్జూరో యష్టికా ద్రాక్షా మధుపుష్పం శతావరీ । లోధ్రః కాశ్మర్యహ్రీబేరే పద్మకేసరపద్మకే ॥ 5 ॥ మృణాలం చన్దనోశీరనీలోత్పలఘనాస్తథా । శ్రీగన్ధం వాలుకం కుష్ఠం బలా శాల్మలిమూలకే ॥ 6 ॥ రమ్భాకన్దం గోక్షురకో మాధవీ సహదేవికా । పరూషణం తథైభిస్తు భావయేచ్ఛతవారకమ్ ॥ 7 ॥ వల్లప్రమాణకం చైవ శర్కరామృతశర్కరైః॥ భక్షయేత్ ఘృతమిశ్రం తు రక్తపిత్తహరః పరమ్ ॥ 8 ॥ వింశతిం చ ప్రమేహాణాం మూత్రకృచ్ఛ్రం సుదుస్తరమ్ । మధుమేహం శుక్లమేహం ప్రదరౌ శ్వేతరక్తకౌ । సర్వాంశ్చ పైత్తికాన్ హన్తి రక్తమాహేశ్వరో రసః ॥ 9 ॥

అ॥ శు॥ రసము 4 భా, శు॥ గంధకము 4 భా, కాంతభస్మ 4 భా, వైక్రాంతభస్మ 4 భా, హేమమాక్షికభస్మ 4 భా, సీసభస్మ 4 భా, వంగభస్మ 4 భా, వెండిభస్మ 4 భా, ఖడ్గలోహభస్మ 3 భా, మాండూరభస్మ 3 భా, తామ్రభస్మ 2 భా, కాకమాక్షికభస్మ 2 భా, వీనిని బూరుగచెక్క రసముతో నొకరోజు మర్దించి వాలుకాయంత్రమందు వండి చల్లారినపిదప తీసి 20 భాగముల అభ్రకభస్మను, 4 భాగముల రససిందూరమును, కలిపి ఖర్జూరపుకాయలు, యష్టిమధుకము, ద్రాక్షపండ్లు, ఇప్పపువ్వు, పిల్లిపీచర, లొద్దుగ, పెగ్గుమ్మడు, కురువేరు, తామరఅగరులు, పద్మకాష్ఠము, తామరతూండ్లు, రక్తచందనము, వట్టివేళ్లు, నల్లకలువ, తుంగగడ్డలు, చందనము, కూతురుబుడమ, చెంగల్వకోష్టు, ముత్తవపులగము, బూరుగ, ముల్లంగి, అరటిదుంప, పల్లేరు, పువ్వులగురివింద, సహదేవి, చిట్టీత, వీనియొక్క రసములతో నూరుసారులు భావనచేయవలయును. దీనిని వల్లపరిమితిగ పంచదార, తిప్పసత్తు, వీనితోగూడ చేర్చి నేతితో కలిపి సేవింపవలయును. రక్తపిత్తము, ఇరువదిప్రమేహములు, కఠినమైన మూత్రకృచ్ఛ్రము, మధుమేహము, వీర్యనష్టము, శ్వేతప్రదరము, రక్తప్రదరము, సమస్తమైన పైత్యములు, ఇవి హరించును. రక్తమాహేశ్వరరసమని చెప్పబడును.

తాలకభస్మయోగము

శ్లో॥ అపామార్గస్య భస్మాని ఘటే నిక్షిప్య యత్నతః। తన్మధ్యే తాలకం క్షిప్త్వా పచేద్ద్వాదశయామకమ్ ॥ 1 ॥ ధవలం జాయతే భస్మ సర్వకుష్ఠనివారణమ్। సర్వవాతప్రశమనం సర్వరోగనివారణమ్ ॥ 2 ॥

ఆ॥ ఉత్తరేణిబూడిదను కుండయందుంచి యాబూడిదమధ్యయందు శు॥ తాళకమును ఉంచి 12 ఝాములు వండినయెడల తెల్లగ భస్మ యగును. ఇది సమస్తకుష్ఠములను, సమస్తవాతములను, సమస్తరోగములను, నివారింపజేయును.

క్షయకుఠారము

శ్లో॥ శుద్ధసూతం విషం గన్ధమభ్రం తామ్రం వరాటకమ్ । ప్రవాలం తారకం చైవ లోహం మాణ్డూరటఙ్కణౌ ॥ 1 ॥ మాక్షికం నాగవఙ్గే చ తథా మౌక్తికకాన్తకే । సమభాగం చ సంగ్రాహ్య ఖల్వమధ్యే వినిక్షిపేత్ ॥ 2 ॥ వర్షాభూమూలసారేణ వజ్రవల్లీరసేన చ । శీలూచిత్రరసాభ్యాం చ హంసపాదీరసేన చ ॥ 3 ॥ గుడూచ్యా భృఙ్గరాజస్య నాగవల్ల్యాస్తథైవ చ । కుణ్డల్యాశ్చ రసేనాపి పృథగ్యామం విమర్దయేత్ ॥ 4 ॥ శరావసమ్పుటే చైవ కౌక్కుటే పుటకే పచేత్ । స్వాఙ్గశీతలముద్ధృత్య ఖల్వమధ్యే వినిక్షిపేత్ ॥ 5 ॥ శిగ్రుమూలరసేనైవ దినైకం మర్దయేద్దృఢమ్ । గులికాః కారయిత్వాథ ఛాయాశుష్కాంశ్చ కారయేత్ ॥ 6 ॥ తత్తద్రోగానుపానేన దేయం గుఞ్జాచతుష్టయమ్ । తువరీముద్గయూషౌ చ తణ్డులీయకమేవ చ ॥7॥ గోక్షీరం వాస్తుకం చైవ తథాఽలర్కం త్వజాపయః । గోఘృతం మధు తక్రం చ సైన్ధవం లవణం భిషక్ ॥ 8 ॥ తథా పురాణశాలిం చ దీయతాం తత్ర యత్నతః । క్షయం క్షయకృతాన్ వ్యాధీనస్థిగజ్వరకం తథా ॥ 9 ॥ వాతం పిత్తం హరేచ్చైవ పాణ్డుం గుల్మం కఫం హరేత్ ॥ సద్యః క్షయకుఠారోఽయం పూజ్యపాదేన నిర్మితః ॥ 10 ॥

ఆ॥ శు॥ పాదరసము, శు॥ నాభి, శు॥ గంధకము, అభ్రకభస్మ, తామ్రభస్మ, గవ్వలభస్మ, పగడభస్మ, వెండిభస్మ, ఖడ్గలోహభస్మ, మాండూరభస్మ, శు॥ టంకణము, హేమమాక్షికభస్మ, నాగభస్మ, వంగభస్మ, ముత్యభస్మ, కాంతభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి ఖల్వమందుంచి గలిజేరువేళ్లు, నల్లేరు, వరగోగు, చిత్రమూలము, హంసపాది, తిప్పతీగె, గుంటగలగర, తమలపాకులు, ఉప్పి, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ నొక్కొకజాము మర్దించి శరావసంపుటమందుంచి కుక్కుటపుటము వేసి స్వాంగశీతలమున తీసి ఖల్వమందుంచి మునగవేళ్లరసముతో నొకరోజు దృఢముగ మర్దించి కుప్పెలుచేసి నీడను ఎండించవలయును. దీనిని ఆయారోగములకు తగిన యనుపానములతో నాలుగుగురివిందగింజల పరిమితిగ నిచ్చుచు కందికట్టు, పెసరకట్టు, చిఱ్ఱికూర, ఆవుపాలు, చక్రవర్తికూర, తెల్లజిల్లేడుకూర, మేకపాలు, ఆవునెయ్యి, తేనె, ఆవుమజ్జిగ, సైంధవలవణము, పాతవరిబియ్యము, వీనిని పథ్యముగ నిచ్చుచుండినయెడల క్షయ, క్షయవలన కలిగినవ్యాధులు, అస్థిగతజ్వరము, వాతవ్యాధులు, పిత్తవ్యాధులు,

పాండువు, గుల్మము, శ్లేష్మవ్యాధులు. ఇవి వెంటనే హరించును. ఈ క్షయకుఠారము పూజ్యపాదునిచే జెప్పబడినది.

మహాక్షయకుఠారము

శ్లో॥ స్వర్ణం తారం తామ్రలోహే నాగం వఙ్గం చ మౌక్తికమ్ । ప్రవాలం పమమాణిక్యే సూతభస్మ సమాంశకమ్ ॥ 1 ॥ గన్ధకం పఞ్చభాగం చ హ్యభ్రకం చ త్రిభాగకమ్ । అహిఫేనం చతుర్భాగం చతుర్భాగం చ చిత్రకమ్ ॥ 2 ॥ లవఙ్గం పిప్పలీమూలం ప్రత్యేకం పఞ్చభాగకమ్ । మరిచం పిప్పలీం చైవ ప్రత్యేకం చైకభాగకమ్ ॥ 3 ॥ ప్రత్యేకం త్రిదినం మర్ద్యం ధత్తూరవిజయారసైః । చతుర్దినం పచేదగ్నౌ వాలుకాయన్త్రయోగతః ॥ 4 ॥ ద్విగుఞ్జం మధుసర్పిర్భ్యాం లవఙ్గేన చ దీయతామ్ । వాతికాన్ శ్లైష్మికాంశ్చైవ యక్ష్మాణం శూలకం తథా ॥ 5 ॥ పాణ్డురోగమజీర్ణం చ హరేచ్చైవ న సంశయః । మహాక్షయకుఠారోఽయం గౌరీనాథప్రకల్పితః ॥ 6 ॥

ఆ॥ సువర్ణభస్మ 1 భా, వెండిభస్మ 1 భా, తామ్రభస్మ 1 భా, లోహభస్మ 1 భా, సీసభస్మ 1 భా, వంగభస్మ 1 భా, ముత్యభస్మ 1 భా, పగడభస్మ 1 భా, శు॥ నాభి 1 భా, మాణిక్యభస్మ 1 భా, రసభస్మ 1 భా, శు॥ గంధకము 5 భా, అభ్రకభస్మ 3 భా, శు॥ నల్లమందు 4 భా, చిత్రమూలము 4 భా, లవంగములు 5 భా, మోడి 5 భా, మిరియాలు 1 భా, పిప్పళ్ళు 1 భా, ఇట్లు వీనిని ఖల్వమందుంచి ఉమ్మెత్త, గంజాయి, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ మూడేసిరోజులు మర్దించి వాలుకాయంత్రమందు నాలుగురోజులు వండవలయును. దీనిని తేనె, నెయ్యి, లవంగములు, వీనితో రెండుగురివిందగింజల పరిమితిగ నిచ్చినయెడల వాతవ్యాధులు, శ్లేష్మవ్యాధులు, రాజయక్ష్మ, శూల, పాండురోగము, అజీర్ణము, ఇవి హరించును. ఈ మహాక్షయకుఠారము గౌరీనాథునిచే చెప్పబడినది.

మహాక్షయకుఠారము (ప్రకారాంతరము)

శ్లో॥ లోహస్య భసితం తామ్రం వైక్రాన్తం కాన్తమభ్రకమ్ । నాగం వఙ్గం చ మాణ్డూరం శఙ్ఖశుక్తివరాటకాన్ ॥ 1 ॥ పారదం గన్ధకం చైవ తాలకం చ మనశ్శిలామ్ । సువర్ణం రజతం చైవ ప్రత్యేకం సమభాగకమ్ ॥ 2 ॥ కన్యారసేన సంమర్ద్య కాచకూప్యాన్తరే క్షిపేత్ । పాచయేద్వాలుకాయన్త్రే క్రమాగ్నౌ యామయుగ్మకమ్ ॥ 3 ॥ రక్తచిత్రకమూలం చ వ్యాఘ్రీకన్దదురాలభే । కన్యా భృఙ్గీ కాకమాచీ నిర్గుణ్డీ చ

కురణ్టకః ॥ 4 ॥ వాసా ముణ్డీ కాకజఙ్ఘా నీలీ నిమ్బపటోలకే। ఏభిర్యామం పృథఙ్మర్ద్యం భావయేచ్చ పునఃపునః ॥ 5 ॥ మహాక్షయకుఠారోఽయం సర్వరోగనిబర్హణః। క్షయం కాసం జ్వరం శ్వాసం శోఫం పాణ్డుం చ పీనసమ్ ॥ 6 ॥ మన్దాగ్నిం తిమిరం వాతం మేహజక్షయకం జయేత్ । కఫజాన్వివిధాన్ రోగానజీర్ణం గుల్మమేవ చ । సర్వరోగాన్హరేచ్ఛీఘ్రమాత్రేయమునిభాషితః ॥ 7 ॥

ఆ॥ లోహభస్మ, తామ్రభస్మ, వైక్రాంతభస్మ, కాంతభస్మ, అభ్రకభస్మ, నాగభస్మ, వంగభస్మ, మండూరభస్మ, శంఖభస్మ, ముత్యపుచిప్పలభస్మ, గవ్వలభస్మ, శు॥ రసము, శు॥ గంధకము, శు॥ తాళకము, శు॥ మనశ్శిల, సువర్ణభస్మ, రజతభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి కలుబందరసముతో మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు క్రమాగ్నులచే రెండుజాములు వండి తీసి ఎఱ్ఱచిత్రమూలము, వాకుడు, అడవికంద, దూలగొండి, కలుబంద, గుంటగలగర, కాచిమారు, వావిలి, గోరింట, అడ్డసరము, బోడసరము, వెలుమసంధి, నీలి, వేప, చేదుపొట్ల, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ నొక్కొకజాము మర్దింపవలయును. తలుచు భావననుకూడ చేయవలయును. ఈ మహాక్షయకుఠారము సర్వరోగములను నశింపజేయును. మఱియు క్షయ, కాస, జ్వరము, శ్వాస, నంజువ్యాధి, పాండువు, జలుబు, అగ్నిమాంద్యము, తిమ్మిర్లు, వాతవ్యాధులు, మేహక్షయ, సమస్తమైన శ్లేష్మవ్యాధులు, అజీర్ణము, గుల్మము, వీనిని నశింపజేయును. సమస్తవ్యాధులను వెంటనే హరించును. ఆత్రేయమునిచే చెప్పబడినది.

అర్శఃకుఠారము

శ్లో॥ శుద్ధసూతం పలైకం తు ద్విపలం శుద్ధగన్ధకమ్ । మృతం తామ్రం మృతం లోహం ప్రత్యేకం చ పలత్రయమ్ ॥1॥ త్ర్యూషణం లాఙ్గలీం దన్తీం చిత్రకం పీలుకం తథా । ప్రత్యేకం ద్విపలం యోజ్యం యవక్షారం చ టఙ్కణమ్॥ 2 ॥ఉభే పఞ్చపలం యోజ్యే సైన్ధవం పలపఞ్చకమ్।ద్వాత్రింశత్పలగోమూత్రం స్నుహీక్షీరం చ తత్సమమ్॥ 3 ॥ మృద్వగ్నినా పచేత్సమ్యక్ స్థాల్యాం యావత్సుపిణ్డితమ్ । మాషద్వయం సదా ఖాదేద్రసో హ్యర్శఃకుఠారకః ॥ 4 ॥

ఆ॥ శు॥ రసము 1 పలము, శు॥ గంధకము 2 ప, తామ్రభస్మ 3 ప. లోహభస్మ 3 ప, త్రికటుకములు 2 ప, చెన్నచెర్లగడ్డ 2 ప, శు॥ నేపాళములు 2 ప, చిత్రమూలము 2 ప, వరగోగు 2 ప, యవక్షారము 5 ప, శు॥ వెలిగారము 5 ప, సైంధవలవణము 5 ప, గోమూత్రము 32 ప, జెముడుపాలు 32 ప, వీనినన్నిటిని కలిపి కుండయందుంచి చిన్నమంటచే ముద్దయగువరకు చక్కగ వండవలయును. దీనిని రెండుమాషములపరిమితిగ నెల్లప్పుడు తినవలయును. ఈ అర్శఃకుఠారరసము అర్శస్సులను ఛేదించును.

శుద్ధామృతరసము

శ్లో॥ పారదం చ క్రియాశుద్ధం తత్తుల్యం శుద్ధగన్ధకమ్।అభ్రకం తు ద్వయోస్తుల్యం త్రిభిస్తుల్యం తు గుగ్గులుమ్ ॥ 1 ॥ సర్వాంశమమృతాసత్త్వం భావయేచ్చ పృథక్పృథక్ । నిర్గుణ్డీగోక్షురచ్ఛిన్నాకోకిలాక్షజైః రసైః ॥ 2 ॥ సప్తవారం తతో యుఞ్జ్యాద్వాతరక్తే త్రివల్లకమ్ । కోకిలాక్షస్య మూలానాం కషాయమనుపాయయేత్ ॥ 3 ॥

ఆ॥ శు॥ రసము 1 భా, శు॥ గంధకము 1 భా, అభ్రకభస్మ 2 భా, శు॥ మహిషాక్షిగుగ్గులు 4 భా, తిప్పసత్తు 8 భా, ఇట్లు వీనిని గ్రహించి వావిలి, పల్లేరు, తిప్పతీగ, నీరుగొలిమిడివేళ్ళు, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ నేడేసిరోజులు భావనను చేయవలయును. దీనిని మూడువల్లములపరిమితిగ సేవించి వెంటనే నీరుగొలిమిడివేళ్లకషాయమును త్రాగినయెడల వాతరక్తము నశించును.

అర్శోలేపము

శ్లో॥ గౌరీపాషాణైకకర్షం స్నుహీకాణ్డే వినిక్షిపేత్ । పాచయేత్పుటపాకేన తత ఉద్ధృత్య యత్నతః ॥ 1 ॥ రేవాచీనీం చ కుష్ఠం చ కల్కీకృత్య త్రయం సమమ్ । లేపయేత్తేన చార్శాంసి నివార్యన్తే న సంశయః ॥

ఆ॥ ఒకకర్షపరిమితిగల గౌరీపాషాణమును జెముడుకాడయందుంచి పుటపాకముగ పచనము చేసి జాగ్రత్తగ తీసి రేవల్చిన్ని, చెంగల్వకోష్టు, వీనిని ప్రత్యేకముగ పాషాణముతో సమానముగ గ్రహించి మూడింటిని కలిపి నూరి ముద్దచేసి లేపనము(పూత) చేసినయెడల మూలవ్యాధులు నిస్సందేహముగ నివారించును.

క్షయగజకేసరిరసము

శ్లో॥ మృతమభ్రం మృతం సూతం మృతం లోహం చ తామ్రకమ్ । మృతం నాగం మృతం కాంస్యం మణ్డూరం విమలం మృతమ్ ॥1॥ వజ్రం ఖర్పరకం తాలం శిలాజం టఙ్కణమాక్షికౌ। స్వర్ణం కాన్తం మౌక్తికం చ వైక్రాన్తం విద్రుమం తథా ॥ 2 ॥ వరాటికాకునటికే తథా వికటగన్ధకౌ।సమమేకత్ర సంమిశ్ర్య ఖల్వమధ్యే వినిక్షిపేత్ ॥3॥ మర్దయేదగ్నిభానుభ్యాం ప్రపుటే త్రిదినం లఘు। భావయేన్మర్దయేదేభిర్వారాంస్త్రీంశ్చ పృథక్పృథక్ ॥4॥ మాతులుఙ్గవరావహ్ని[illegible]వేతసమార్కవైః । హయమారార్ద్రికరసైః పాచయేల్లఘువహ్నినా ॥5॥ వాతపిత్తకఫా[illegible]శాన్ జ్వరాన్ సంమర్దితానపి । సంనిపాతం[illegible]సహన్యాశు సర్వా[illegible]

మారుతాన్ ॥6॥ క్షయమేకాదశవిధం శోషం పాణ్డుం కృమీఞ్జయేత్ । కాసం పఞ్చవిధం శ్వాసం మేహం మేదో మహోదరమ్ ॥7॥ అశ్మరీం శర్కరాం శూలం ప్లీహగుల్మౌ హలీమకమ్ । సేవితశ్చ సితాయుక్తః మాగధీకణసాయుతః ॥8॥ మధుకార్ద్రకసంయుక్తః తద్వ్యాధిహారిణౌషధైః । సర్వవ్యాధిహరో బల్యో వృష్యో మేధ్యో రసాయనమ్ । క్షయేభకేసరిరసో బ్రహ్మణా నిర్మితః పురా ॥9॥

ఆ॥ అభ్రకభస్మ, రసభస్మ, లోహభస్మ, తామ్రభస్మ, సీసభస్మ, కంచుభస్మ, మండూరభస్మ, విమలభస్మ, వంగభస్మ, శు॥ కపరి, శు॥ తాళకము, శంఖభస్మ, శు॥ టంకణము, హేమమాక్షికభస్మ, బంగారుభస్మ, కాంతభస్మ, ముత్యభస్మ, వైక్రాంతభస్మ, పగడభస్మ, గవ్వలభస్మ, శు॥ మణిశిల, శు॥ గౌరిపాషాణము, శు॥ గంధకము, వీనిని సమభాగములుగ కలిపి ఖల్వమందుంచి చిత్రమూలము, జిల్లేడు, వీనియొక్క రసములతో మర్దించి మూడురోజులు లఘుపుటము వేయవలయును. పిదప మాదీఫలము, నేలతాడి, చిత్రమూలము, అమ్లవేతసము, గుంటగలగర, గన్నేరు, అల్లము, వీనియొక్క రసములతో ప్రత్యేక ప్రత్యేకముగ మూడేసిరోజులు భావనను, మర్దనను చేసి మందాగ్నిచే వండవలయును. దీనిని పంచదార, పిప్పళ్ళచూర్ణము, తేనె, అల్లపురసము, వీనితో సేవించినయెడల వాతపిత్తకఫములవలనజనించిన జ్వరములు, కఠినమైన జ్వరములు, సంనిపాతము, సర్వాంగవాతము, ఏకాంగవాతము, పదునొకండుక్షయలు, కృశించుట, పాండువు, కృములు, దగ్గు, అయిదువిధములైనశ్వాసలు, మేహములు, మేదోవ్యాధులు, మహోదరము, అశ్మరి, శర్కరయనెడివ్యాధి, శూల, ప్లీహవ్యాధి, గుల్మము, హలీమకము, ఇవి హరించును. ఆయావ్యాధినాశకములగు అనుపానములతో సేవించినయెడల సర్వవ్యాధులను హరించును. బలమును, వీర్యమును, జ్ఞాపకశక్తియు, వృద్ధినొందును. ముసలితనమును, వ్యాధులును, నశించును. ఈక్షయగజకేసరిరసము పూర్వమందు బ్రహ్మచే చెప్పబడినది.

కీటమర్దరసము (కృమిముద్గరరసము)

శ్లో॥ శుద్ధసూతం శుద్ధగన్ధమజమోదాం విడఙ్గకమ్ । విషముష్టిం బ్రహ్మబీజం క్రమాదూర్ధ్వగుణం గ్రహేత్ ॥1॥ చూర్ణయేన్మధునా లేహ్యం నిష్కైకం జన్తుజిద్భవేత్ । కీటమర్దరసో నామ ముస్తాతోయం పిబేదను ॥2॥

ఆ॥ శు॥ రసము 1 భా, శు॥ గంధకము 2 భా, వాము 3 భా, వాయువిడంగములు 4 భా, శు॥ విషముష్టిగింజలు 5 భా, మోదుగవిత్తులు 6 భా, ఇట్లు వీనిని గ్రహించి చూర్ణము చేయవలయును. దీనిని తేనెతోకూడ నిష్కపరిమితిగ సేవించి వెంటనే తుంగగడ్డలకషాయమును త్రాగినయెడల కృములు నశించును. కీటమర్దరసమని చెప్పబడును.

స్మృతిసాగరరసము

శ్లో॥ రసగన్ధకతాలానాం సశిలాతామ్రభస్మనామ్ । శుద్ధానాం మూర్ఛితానాం చ చూర్ణం భావ్యం వచాశృతైః ॥1॥ ఏకవింశతిధా పశ్చాత్ బ్రాహ్మీవారా తథైవ చ । కటభీబీజతైలేన భావయేదేకవారకమ్ ॥2॥ స్మృతిసాగరనామాఽయం రసోఽపస్మారనాశకః । సర్పిషా మాషమాత్రోఽయం భుక్తో హన్త్యపస్మృతిమ్ ॥3॥

ఆ॥ శు॥ రసము, శు॥ గంధకము, శు॥ తాళకము, శు॥ మణిశిల, తామ్రభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి వసకషాయముతో 21 సారియు, సరస్వతీయాకు రసముతో 21 సారియు, జ్యోతిష్మతీతైలముతో 1 సారియు, భావనను చేయవలయును. ఇది స్మృతిసాగరరసమని చెప్పబడును. దీనిని నేతితో మాషపరిమితిగ పుచ్చుకొనినయెడల అపస్మారము హరించును.

శ్వాసకాసక్షయమత్తగజకేసరిరసము

శ్లో॥ రసం విషం చాభ్రకాలే గన్ధకం టఙ్కణం శిలామ్ । గరలం దరదం తుత్థం నిర్విషం విషబీజకమ్ ॥1॥ తీక్ష్ణం తామ్రమయోభస్మ వఙ్గం నాగం చ కాంస్యకమ్ । వైక్రాన్తం కాన్తవిమలౌ మనోహ్వాం చ వరాటికామ్ ॥2॥ మృతం రౌప్యం మృగం స్వర్ణం మృతౌ మౌక్తికవిద్రుమౌ । మాణిక్యం గారుడం నీలం గోమేదం పుష్యరాగకమ్ ॥3॥ వైదూర్యం వజ్రకం చైవ సమభాగం చ కారయేత్ । బృహతీక్షురగోకణ్టమణ్డీమర్కటిభృఙ్గకైః ॥4॥ నిదిగ్ధికామృతావాసావిషముష్టికపాయకైః । పృథక్ పృథక్ దినం భావ్యం కాచకూప్యన్తరే క్షిపేత్ ॥5॥ మృదా సంలేపనం కృత్వా తామ్రపాత్రేఽథ నిక్షిపేత్ । వాలుకాయన్త్రకే పాచ్యం త్రియామం మన్దవహ్నినా ॥6॥ స్వాఙ్గశీతలముద్ధృత్య ఖల్వమధ్యే వినిక్షిపేత్ । వాసానిర్గుణ్డ్యోః క్వాథేన బృహతీత్రయక్వాథకైః ॥7॥ చిత్రమూలకషాయేణ కణ్టకార్యాః పృథక్పృథక్ । కాసఘ్నమూలక్వాథేన ముణ్డీక్వాథేన మర్దయేత్ ॥8॥ పృథక్సంభావ్య తత్తుల్యం మిశ్రయేత్ మారిచం రజః । అనుపానవిశేషేణ శ్లేష్మజ్వరవినాశకః ॥9॥ క్షుద్రశ్వాసం మహాశ్వాసం తమకం చోర్ధ్వశ్వాసకమ్ । ఛిన్నశ్వాసం చ పఞ్చైతాన్సర్వాన్ శ్వాసాన్ హరేత్పరమ్ ॥10॥ కాసం పఞ్చవిధం హిక్కాః హృద్రోగం పీనసం తతః । ఏకాదశ క్షయాన్

హన్తి శ్లేష్మరోగం మహాభయమ్ ॥ 11 ॥ తిమిరం చ తథా శూలం వాతవ్యాధిం చ నాశయేత్ । పాణ్డుం శోఫం చ వివిధం జీర్ణజ్వరమజీర్ణకమ్ ॥ 12 ॥ అనుపానవిశేషేణ మహారసప్రభావతః । బహురోగహరః శ్రేష్ఠః విద్యతే నాత్ర సంశయః ॥ 13 ॥ నామ్నా కాసక్షయశ్వాసమత్తద్విరదకేసరీ । లోకోపకరణార్థం చ శమ్భునా నిర్మితః పురా ॥ 14 ॥

అ॥ శు॥ రసము, శు॥ నాభి, అభ్రకభస్మ, శు॥ తాళకము, శు॥ గంధకము, శు॥ వెలిగారము, శు॥ గౌరీపాషాణము, గరళము, శు॥ ఇంగిలీకము, శు॥ మైలతుత్థము, శు॥ విషముష్టిగింజలు, ఖర్గలోహభస్మ, తామ్రభస్మ, ఇనుపభస్మ, వంగభస్మ, సీసభస్మ, కంచుభస్మ, వైక్రాంతభస్మ, కాంతభస్మ, విమలభస్మ, శు॥ మణిశిల, గవ్వలభస్మ, వెండిభస్మ, బంగారుభస్మ, ముత్యభస్మ, పగడభస్మ, కెంపులభస్మ, పచ్చలభస్మ, నీలభస్మ, గోమేధికభస్మ, పుష్యరాగభస్మ, వైడూర్యభస్మ, వజ్రభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి పెద్దవాకుడు (పెద్ద నెలములగ), గొబ్బి, పల్లేరు, బోడతరము, దూలగొండి, గుంటగలగర, చిన్న నేలములగ, తిప్పతీగ, అడ్డసరము, ముషిణిగింజలు, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ నొక్కొక్కదినము భావనజేసి మట్టిచే పూయబడిన కాచకుప్పెయందు పోసి తామ్రపాత్రయందుంచి కాచకుప్పెమట్టును ఇసుకపోసి మందాగ్నిచే మూడు జాములు వండి స్వాంగశీతలమున తీసి ఖల్వమందుంచి అడ్డసరము, వావిలి, చిన్న నేలములగ, నేలములగ, పెద్ద నేలములగ, చిత్రమూలము, పల్లేరు, కసివింద, బోడసరము, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ నొక్కొక్కరోజు మర్దనను, భావనను, జేసి ఆ మందుకు సమానపరిమితిగల మిరియాలచూర్ణమును కలపవలయును. దీనిని అనుపానవిశేషములతో సేవించినయెడల శ్లేష్మజ్వరము, క్షుద్రశ్వాస మహాశ్వాస తమకశ్వాస ఊర్ధ్వశ్వాస ఛిన్నశ్వాస అనెడియైదువిధములైన సమస్తశ్వాసలు, దగ్గులు, అయిదు విధములైనఎక్కిళ్ళు, హృద్రోగము, జలుబు, పనునొకండుక్షయలు, భయంకరమైన శ్లేష్మవ్యాధులు, తిమిరవాతము, శూల, వాతవ్యాధులు, పాండువు, సమస్తమైన వంజులు, జీర్ణజ్వరము, అజీర్ణము, ఇవి హరించును. ఇది మహారసమగుటచే ననుపానవిశేషములతో ననేకములైన రోగములను నిశ్చయముగ హరించును. ఈశ్వాసకాసక్షయమత్తగజకేసరిరసము లోకోపకారార్థమై పూర్వమందు శివునిచే చెప్పబడినది.

అజీర్ణబడబానలరసము

శ్లో॥ ద్విపలం శుద్ధసూతం చ గన్ధకం చ సమం మృతమ్ । లోహం తామ్రం తథా తాలం విషం తుత్థం చ వఙ్గకమ్ ॥ 1 ॥ పృథక్ వల్లప్రమా

ణం చ లవఙ్గం టఙ్కణం తథా । కస్తూరీమూలం త్రివృచ్చూర్ణమేకైకం పలసంమితమ్ ॥ 2 ॥ అజమోదాం యవానీం చ ద్వౌ క్షారౌ లవణాని చ । పృథగర్ధపలం గ్రాహ్యమేకీకృత్య చ భావయేత్ ॥ 3 ॥ ఆర్ద్రకస్య రసేనైవ వింశతిః పఞ్చకోలజైః । దశ వై భావనాస్త్రయ్యగ్నిదూచీనాం రసైర్దశ ॥ 4 ॥ సర్వార్ధం మరిచం దత్వా కాచకూప్యాం చ ధారయేత్ । చణమాత్రాం వటీం కృత్వా ఛాయాయాం పరిశోషయేత్ ॥ 5 ॥ ఏషః ప్రఖ్యాపితరసో హ్యజీర్ణబడబానలః । అనేకకాలనష్టాగ్నేర్దీపకో నితరాం స్మృతః ॥ 6 ॥ ఆమవాతకులధ్వంసీ ప్లీహపాణ్డుగదాపహః । ప్రమేహానాహవిష్టమ్భసూతికాగ్రహణీహరః ॥ 7 ॥ శ్వాసకాసప్రతిశ్యాయయక్ష్మక్షయవినాశకః । అమ్లపిత్తం చ శూలం చ భగన్దరగుదోద్భవా ॥ 8 ॥ అష్టోదరాణి ప్లీహానం యకృతం హన్తి దారుణమ్ । ఆకణ్ఠం భోజయిత్వా తు ఖాదయేచ్చ రసోత్తమమ్ ॥ 9 ॥ అర్ధయామేన తత్సర్వం భస్మీభవతి నిశ్చయమ్ । చతుర్విధరసోపేతం మహాభోజనమిచ్ఛతః ॥ 10 ॥ భోజస్య నృపతేః కాఙ్క్షాభోజనాయ దయాకృతేః । గహనానన్దనాథేన సర్వలోకహితైషిణా ॥ 11 ॥

అ॥ శు॥ రసము 2 పలములు, శు॥ గంధకము 2 ప, లోహభస్మ 1 పలము, తామ్రభస్మ 1 ప, శు॥ తాళకము 1 ప, శు॥ నాభి 1 ప, శు॥ మైలతుత్థము 1 ప, వంగభస్మ 1 ప, లవంగములు 1 ప, శు॥ వెలిగారము 1 ప, శు॥ నేపాళములు 1 పలము, తెగడ 1 ప, ఓమము ½ ప, కురాసానివాము ½ ప, సర్జక్షారము ½ ప. యవక్షారము ½ ప, పంచలవణములు ½ ప, ఇట్లు వీనిని గ్రహించి ఏకముగచేసి అల్లపురసముతో 20 సారులును, పంచకోలకషాయముతో 10 సారులును, తిప్పతీగరసముతో 10 సారులును, భావనచేసి యా మందునకు సగము మిరియాలచూర్ణమును కలిపి సెనగగింజలంత మాత్రలనుచేసి నీడను ఎండించి సీసాయందుంచవలయును. ఇది అజీర్ణబడబానలరసమని చెప్పబడును. దీనిని సేవించినయెడల చిరకాలముగనున్న యగ్నిమాంద్యము, ఆమవాతములు, ప్లీహవృద్ధి, పాండువ్యాధి, ప్రమేహములు, ఆనాహము, మలబంధము, సూతికావ్యాధులు, గ్రహణీరోగము, శ్వాస, కాస, జలుబు, రాజయక్ష్మ, క్షీణించుట, అమ్లపిత్తము, శూల, భగందరము, మూలవ్యాధి, ఎనిమిదివిధములైన ఉదరవ్యాధులు, ప్లీహవ్యాధులు, దారుణమైన యకృద్వ్యాధులు, ఇవి హరించును. కంఠము పర్యంతము భుజింపజేసి యీమందును తినిపించినయెడల నా భోజనమంతయు నర్ధయామమునకు నిశ్చయముగ జీర్ణమగును. చతుర్విధరసోపేతమైనట్టియు, అధికమైనట్టియు, భోజనమునందిచ్ఛగల భోజమహారాజునకు భోజనమునందధికమగు ఇచ్ఛ కలుగుటకై సర్వలోకహితమును కోరిన గహనానందనాథునిచే నీయౌషధము చెప్పబడినది.

ఛర్దిరిపురసము

శ్లో॥ మనశ్శిలామాగధకోషణానాం చూర్ణం కపిత్థామ్లరసేన యుక్తమ్ । లాజైస్సమాంశైర్మధునాఽవలీఢం ఛర్దిం ప్రసక్తామసకృన్నిహన్తి॥

అ॥ శు॥ మణిశిల, పిప్పళ్ళు, మిరియాలు, వీనిని వెలగపండ్లరసము(గుజ్జు)తో కలిపి వీనికి సమానమగు పేలాలను కలిపి తేనెతో సేవించినయెడల తఱచుకలుగు వాంతి హరించును.

అరోచకరిపురసము

శ్లో॥ సూతగన్ధాభ్రమగధామ్లికామరిచసైన్ధవైః । గుటికాఽరోచకహరా జిహ్వావదనశుద్ధికృత్ ॥ 1 ॥

అ॥ శు॥ రసము, శు॥ గంధకము, అభ్రకభస్మ, పిప్పళ్ళు, చింతపండు, మిరియాలు, సైంధవలవణము వీనిని సమభాగములుగ గ్రహించి మాత్రలు చేసి సేవించినయెడల అరోచకమును పోగొట్టును. నాలుకకును, నోరునకును, శుభ్రతను కలుగచేయును.

వాసాసూతము

శ్లో॥ అటరూషనవపల్లవద్రవే పాలికే సరసభస్మవల్లకమ్ । కర్షసంమితమధుప్రయోజితం ప్రాశనాద్ధరతి రక్తపిత్తకమ్ ॥ 1 ॥

అ॥ ఆడ్డసరపులేతచిగుళ్ళయొక్క యొక పలము రసమందు నొకవల్లపరిమితిగల రసభస్మను కలిపి యందొకకర్షపరిమితిగల తేనెను కలిపి సేవించినయెడల రక్తపిత్తము నశించును.

త్రిభువనకీర్తిరసము

శ్లో॥ హిఙ్గులం చ విషం వ్యోషం టఙ్కణం మాగధీం శిఫామ్। సంచూర్ణ్య భావయేత్త్రేధా సురసార్ద్రకహేమభిః॥ 1॥ రసస్త్రిభువనకీర్తిర్గుఞ్జైకార్ద్రరసేన వై। వినాశయేజ్జ్వరాన్సర్వాన్సంనిపాతాంస్త్రయోదశ॥ 2

అ॥ శు॥ ఇంగిలీకము, శు॥ నాభి, త్రికటుకములు, శు॥ టంకణము, పిప్పళ్ళు, మోడి, వీనిని చూర్ణము చేసి తులసి, అల్లము, ఉమ్మెత్త, వీనియొక్క రసములతో మూడేసిసారులు భావన చేయవలయును. ఈ త్రిభువనకీర్తిరసమును అల్లపురసముతో గురివిందగింజపరిమితిగ నిచ్చినయెడల సమస్తజ్వరములును, పదమూడుసంనిపాతములును, హరించును.

క్రవ్యాదరసము (క్రవ్యాద లేక రసక్రవ్యాద)

శ్లో॥ ద్విపలం గన్ధకం శుద్ధం ద్రావయిత్వా వినిక్షిపేత్ । పారదం పలమానం తు మృతశుల్బాయసీ పృథక్ ॥1॥ పలార్ధమానే సంమిశ్ర్య పఞ్చాఙ్గులదలే క్షిపేత్ । తతో విచూర్ణ్య యత్నేన లోహపాత్రే విచక్షణః ॥2॥ నిధాపయేచ్ఛతపలం తత్ర జమ్బీరవారిణః । వస్త్రపూతం తతః కృత్వా లోహపాత్రే వినిక్షిపేత్ ॥ 3 ॥ మృద్వగ్నినా పచేత్తత్ర దర్వ్యా సంచాలయేన్ముహుః । సంచూర్ణ్య పఞ్చకోలోత్థైః కషాయైస్సామ్లవేతసైః ॥ 4 ॥ భావనాః కిల దాతవ్యాః పఞ్చాశత్ప్రమితాః పృథక్ । భృష్టటఙ్కణచూర్ణేన తుల్యేన సహ మేలయేత్ ॥5॥ తదర్ధం కృష్ణలవణం మరిచం సర్వతుల్యకమ్ । సప్తధా భావయేత్పశ్చాత్ చణకక్షారవారిణా ॥6॥ తతస్సంశోష్య సంపేష్య కూప్యాశ్చ జఠరే క్షిపేత్ । అత్యన్తగురుమాంసాని గురుభోజ్యాన్యనేకశః ॥ 7 ॥ భుక్త్వా చ కణ్ఠపర్యన్తం చతుర్వల్లమితో రసః । పథ్యాప్లుతక్రసహితః పీతమాత్రో హి పాచయేత్ ॥8॥ పునర్భోజయతి క్షిప్రం కింపునర్మన్దవహ్నితామ్ । రసః క్రవ్యాదనామాఽయం ప్రోక్తో మన్థానభైరవైః ॥ 9 ॥ సింహలక్షోణిపాలస్య భూరిమాంసప్రియస్య చ । ప్రోక్తో భోజనకామస్య భైరవానన్దయోగినా ॥ 10 ॥ శ్లో॥ కుర్యాద్దీపనమూర్ధ్వజత్రుగదహృద్దుష్టామసంశోధక । స్తున్దస్థౌల్యనిబర్హణో మదహరః శూలార్తిమూలాపహః । గుల్మప్లీహవినాశకో బహురుజాం విధ్వంసకో వాతహః। వాతగ్రన్థిమహోదరాపహారిణః క్రవ్యాదనామా రసః ॥ 11 ॥

అ॥ శు॥ గంధకము 2 పలములు కరగించి యందు శు॥ పాదరసము 1 ప, తామ్రభస్మ ½ ప, లోహభస్మ ½ ప, వీనిని మిశ్రమముజేసి ఆముదపాకునందు పోయవలయును. పిదప లోహపాత్రియందు నూరి నూరుపలముల నిమ్మకాయరసమును పోసి వడపోసి లోహపాత్రియందుంచి గరిటెతో త్రిప్పుచు మందాగ్నిచే వండవలయును. పిదప చూర్ణముచేసి పిప్పళ్లు, మోడి, చవ్యము, చిత్రమూలము, శొంఠి, వీనియన్నిటియొక్కయు, అమ్లవేతసముయొక్కయు, కషాయములతో ప్రత్యేకముగ ఏబది భావనలను చేసి యందు పొంగించిన వెలిగారచూర్ణము 4 పలములు, కృష్ణలవణము 2 ప, మిరియాలచూర్ణము 10 ప, ఇట్లు వీనిని కలిపి సెనగపులుసుతో ఏడుసారులు భావనను చేసి ఎండించి నూరి సాయంనుంచవలయును. అత్యంతగురుగుణముకల మాంసములను,

అనేకవిధములైన సర్వాహారములను. కంఠపర్యంతము భుజించి సైంధవలవణము, పుల్లని మజ్జిగ, వీనితో దీనిని నాలుగువల్లముల పరిమితిగ సేవించినయెడల సేవించిన వెంటనే యాభుజింపబడిన వానిని పచింపజేయును. మరల వెంటనే భోజనము కావలసినట్లు చేయును. ఇట్లుండ అగ్నిమాంద్యమును నశింపజేయునని యేమిచెప్ప వలయును? మన్థానభైరవులచే చెప్పబడిన యీక్రవ్యాదరసము,ఎల్లప్రడును అధికమగు మాంసమును భుజించు స్వభావముకలిగినట్టియు, భోజనప్రియుడైనట్టియు, సింహాల ద్వీపపురాజునకు భైరవానందయోగిచే చెప్పబడినది. ఇది అగ్నిదీపనమును చేయును. మరియు ఊర్ధ్వజత్రుగతవ్యాధులు, దుష్టమైన ఆమము, కడుపుపెరుగుట, స్థౌల్యము, మదము. శూల, మూలవ్యాధి, గుల్మము, ప్లీహవ్యాధి, అనేకవిధములైన వ్యాధులు, వాతము, వాతగ్రంధులు, మహోదరము, వీని నీక్రవ్యాదరసము హరించును.

లఘుక్రవ్యాదరసము

శ్లో॥ పారదాద్ద్విగుణం గన్ధం గన్ధాంశం మృతలోహకమ్ ।
పిప్పలీం పిప్పలీమూలమగ్నిం శుణ్ఠీం లవఙ్గకమ్ ॥1॥ లోహసామ్యం పృథక్కుర్యాత్ద్రససామ్యం తథాక్షకమ్ । టఙ్కణం మరిచం చాపి గన్ధతుల్యం ప్రదాపయేత్ ॥ 2 ॥ ఏతద్వచూర్ణ్య యత్నేన భావయే త్ప్రత్థాఽమ్లకైః॥ అయం రసాయనశ్రేష్ఠో మాషమాత్రం ప్రదాప యేత్ ॥3॥ తక్రేణ కేవలం వాఽపి దద్యాద్భోజనపక్తయే।క్షిప్రం తజ్జీర్యతే భుక్తం దీపనం చ భవేద్ధ్రువమ్ । సర్వాజీర్ణప్రశమకో లఘు క్రవ్యాదసంజ్ఞితః ॥ 4 ॥

అ॥ శు॥ పాదరసము 1 భా, శు॥ గంధకము 2 భా, లోహభస్మ 2 భా, పిప్పళ్లు 2 భా, మోడి 2 భా, చిత్రమూలము 2 భా, శుంఠి 2 భా, లవంగములు 2 భా, సౌవర్చలవణము 1 భా, పా॥ వెలిగారము 2 భా, మిరియాలు 2 భా, ఇట్లు వీనిని గ్రహించి బాగుగ చూర్ణించి అమ్లవర్గద్రవ్యరసములతో ఏడుసారులు భావనను చేయవలయును. ఇది శ్రేష్ఠమైన రసాయనము. ఆహారము జీర్ణించుటకై దీనిని మాష పరిమితిగ మజ్జిగతోగాని కేవలముగగాని సేవించినయెడల ఆహారము వెంటనే జీర్ణ మగును. అగ్నిదీప్తి కలుగును. ఇది సమస్తమైన అజీర్ణములను శమింపజేయును. లఘు క్రవ్యాదరసమని చెప్పబడుచున్నది.

సువర్ణక్రవ్యాదరసము

శ్లో॥ సువర్ణతారే త్వహికాన్తతీక్ష్ణం వైక్రాన్తకం మాక్షికమేక కర్షమ్।పలం రసస్య ద్విపలం బలేస్స్యాత్సుల్బాయసీ చార్ధపలప్రమా ణమ్ ॥1॥ సంవేశ్య సర్వంద్రుతమగ్ని యోగా దేరణ్డపత్రేషుని వేశనీయమ్। కృత్వా తతః కజ్జలికాం నిధాయ లోహే సుపాత్రే రసపూరితేఽస్మిన్॥2

జీర్ణే రసే భావితమేతదేవ సపఞ్చకోలోద్భవవారిపూరైః ॥ సవే తసామ్లం చ శతార్ధభావ్యం సమం రజో టఙ్కణజం సుభృష్టమ్ ॥ 3 ॥ బిడం తదర్ధం మరిచం సమాంశం తత్సర్వమార్ద్రే చణకామ్లవారి । క్రవ్యాదనామా ఖలు చైవ భావ్యో రసస్సమన్థానకభైరవోక్తః ॥ 4 ॥ వల్లద్వయం సైన్ధవతక్రమిశ్రితం సేవ్యేత ఖల్వేష చ భోజనాన్తే । గురూణి మాంసాని పయాంసి పిష్టం కృత్వాని ఖాద్యాన్యఖిలాని వేగాత్ ॥ 5 ॥ మాత్రాతిరిక్తాన్యపి తాని చైవ యామద్వయే జార యతి ప్రసిద్ధః । నిహన్త్యజీర్ణానపి షట్ప్రవృద్ధానగ్నిం కరోతి క్రమ సేవనేన ॥ 6 ॥ కుర్యాద్దీపనముద్ధృతం చ పవనం దుష్టామయోన్మూలనమ్ । తున్దస్థౌల్యనిబర్హణం మదహరం మూలార్తిశూలాపహమ్ ॥7॥

అ॥ సువర్ణభస్మ 1 కర్షము. వెండిభస్మ 1 క, సీసభస్మ 1 క, కాంతభస్మ 1 క, ఖడ్గలోహభస్మ 1 క, వైక్రాంతభస్మ 1 క, హేమమాక్షికభస్మ 1 క, శు॥ రసము 1 పలము, శు॥గంధకము 2 ప, తామ్రభస్మ ½ ప, ఇనపలోహభస్మ ½ ప, వీనినినూరి అగ్నియందు కర గించి ఆముదపాకులయందు పోసి పిదప మెత్తగా నూరి లోహపాత్రయందుంచి యందు నిమ్మకాయరసము పోసి యారసము ఇగురునట్లు పక్వముచేసి పిదప పంచకోలములు, అమ్లవేతసము, వీనియొక్క రసములతో నేబదిసార్లు భావనచేసి పూర్వపుమందుకు సమాన మగు పొంగించిన వెలిగారచూర్ణమును, వెలిగారములోసగము బిడాలవణమును, మొత్తమునందుకు సమానమగుమిరియాలచూర్ణమును, కలిపి అల్లపురసముతోడను, సెనగ పులుసుతోడను, భావనచేయవలయును. ఇట్లుసిద్ధమైనది క్రవ్యాదరసమనబడును. ఇది మంథానకభైరవునిచే చెప్పబడినది. దీనిని రెండువల్లములపరిమితిగ సైంధవలవణము, మజ్జిగ, వీనితో భోజనానంతరమునందు సేవింపవలయును. గురుకరములైనమాంసములు, పాలు, పిండివంటలు, భక్ష్యములు, వీని నధికముగ భుజించినను రెండుజాములలో వెం టనే జీర్ణింపజేయును. ప్రవృద్ధములైన యారువిధములగు నజీర్ణములను నశింపజేయును. క్రమముగ సేవించుటచే జాఠరాగ్నిని వృద్ధిపరచును. ప్రకోపించిన వాతము, దుష్టవ్యాధులు, కడుపుపెరుగుట, స్థౌల్యము, మదము, మూలవ్యాధి, శూల, వీనిని హరించును.

సువర్ణక్రవ్యాదరసము (ప్రకారాంతరము)

శ్లో॥ మృతం స్వర్ణం మృతం కాన్తం మృతం శుల్బం చ తీక్ష్ణ కమ్ । మృతం రౌప్యం చ శఙ్ఖం చ తోలమానం పృథక్పృథక్ ॥ 1 ॥ మాతులుఙ్గరసైర్మర్ద్యం లోహపాత్రే వినిక్షిపేత్ । గన్ధకం ద్విపలం శుద్ధం పారదం పలమానకమ్ ॥ 2 ॥ తత్ర సంమేలయేత్సర్వాఞ్జ్వాలయే న్మృదువహ్నినా । అమ్లవేతసకేనైవ హ్యామ్లవర్గేణ చైవ హి ॥ 3 ॥

పఞ్చకోలకషాయేణ శతార్ధం భావయేత్క్రమాత్ । భృష్టటఙ్కణచూర్ణేన తుల్యేన సహ మేలయేత్ ॥ 4 ॥ తదర్ధపఞ్చలవణైః సర్వసామ్యమరీచకైః । త్రిసప్తభావనాః పశ్చాచ్చణకక్షారవారిణా ॥ 4 ॥ తతస్సంశోష్య సంపేష్య కాచకూప్యాం వినిక్షిపేత్ । అత్యన్తగురుమాంసాని గురుభోజ్యాన్యనేకశః ॥ 6 ॥ భుక్త్వా చ కణ్ఠపర్యన్తం చతుర్వల్లమిమం రసమ్ । పట్వమ్లతక్రసహితం పిబేత్తదనుపానతః ॥ 7 ॥ క్షిప్రం తజ్జీర్యతే భుక్తం దీపనం జాయతే పునః । రసః క్రవ్యాదనామాఽయం ప్రోక్తశ్చానన్దభైరవైః ॥ 8 ॥

అ॥ సువర్ణభస్మ 1 తులము, కాంతభస్మ 1 తు, తామ్రభస్మ 1 తు, ఖడ్గలోహభస్మ 1 తు, వెండిభస్మ 1 తు, శంఖభస్మ 1 తు, వీనిని మాదీఫలరసముతో మర్దించి లోహపాత్రయందుంచి శు॥ గంధకము 2 పలములు, శు॥ రసము 1 ప, ఇట్లు వీనిని అందు కలిపి చిన్నమంటచే వండి (గంధకము కరగి అన్నియు కలియువరకు) పిదప అమ్లవేతసము, అమ్లవర్గద్రవ్యములు, పంచకోలములు, వీనిరసములతో క్రమముగ నేబది సారులు భావనచేసి యామందుకు సమానమగు పొంగించిన వెలిగారమును, వెలిగారములో సగము పంచలవణములను, మొత్తము మందునకు సమానమగు మిరియాలచూర్ణమును, కలిపి సెనగపులుసుతో నిరువదియొక్క భావనలను చేసి పిదప నెండించి నూఱి సీసా యందుంచవలయును. మిక్కిలి గురుగుణముకలమాంసమును, గురుగుణముకలిగినట్టియు అనేకములైనట్టియు ఆహారములను, కంఠపర్యంతము భుజించి సైంధవలవణము, పుల్లనిమజ్జిగ, వీనియనుపానముతో నీయౌషధమును నాలుగువల్లములపరిమితిగ సేవించిన యెడల నాపదార్థములు వెంటనే జీర్ణమగును. తిరిగి వెంటనే జాఠరదీప్తి (ఆకలి) కలుగును. ఈ క్రవ్యాదరసము ఆనందభైరవులచే చెప్పబడినది.

మహాసువర్ణక్రవ్యాదరసము

శ్లో॥ సువర్ణం రజతం తామ్రం కాన్తం వైక్రాన్తతీక్ష్ణకే । ప్రత్యేకం తోలమానేన ఖల్వమధ్యే వినిక్షిపేత్ ॥1॥ పారదం పలమానం చ ద్విపలం గన్ధకం తథా । సర్వం చైకత్ర సంమిశ్ర్య ఖల్వమధ్యే వినిక్షిపేత్ ॥2॥ పఞ్చకోలకషాయేణ భావయేద్దినపఞ్చకమ్ । తతో విచూర్ణ్య యత్నేన నిక్షిప్యాయసపాత్రకే ॥3॥ చుల్ల్యాం నివేశ్య యత్నేన జ్వాలయేన్మృదువహ్నినా । తత్పాత్రస్థం చ జమ్బీరరసంసమ్యక్ప్రపచ్యతామ్ ॥4॥ జమ్బీరఫలసారేణ పఞ్చకోలకషాయకైః । భావనాః ఖలు దాతవ్యాః చణకక్షారవారిణా ॥5॥ ఆర్ద్రికస్య రసేనైవ శిగ్రుమూలరసేన చ । పఞ్చాంశపరిమిత్యా తు భావనాః కిల వింశతిః । సద్యఃక్షారం యవక్షారం

క్షారం ధామార్గవోత్థితమ్ ॥6॥ భృష్టటఙ్కణచూర్ణం తు సర్వతుల్యం చ మేలయేత్ । సౌవర్చలం తదర్ధం చ సర్వతుల్యం మరీచకమ్ ॥7॥ సప్తధా భావయేత్పశ్చాచ్చణకక్షారవారిణా । తతస్సంశోష్య సంపేష్య కూపికాజఠరే క్షిపేత్ ॥8॥ అత్యన్తగురుమాంసాని గురుభోజ్యాన్యనేకశః । భుక్త్వా చ కణ్ఠపర్యన్తం చతుర్వల్లమిమం రసమ్ ॥9॥ పట్వమ్లతక్రసహితం పిబేత్తదనుపానతః । క్షిప్రం తజ్జీర్యతే భుక్తం జాయతే దీపనం పునః । చతుర్విధమజీర్ణం చ హన్తి దీపకపాచకః ॥10॥ ॥శ్లో॥ కుర్యాద్దీపన ముద్ధృతం చ పవనం దుష్టామయం ధ్వంసయేత్ । తున్దస్థౌల్యనిబర్హణో గరహరః శూలామమూలాపహః । గుల్మప్లీహవినాశనో గ్రహణికారోగం చ విధ్వంసయేత్ । వాతవ్యాధిమహోదరాపహరణః క్రవ్యాదనామా రసః ॥ 11 ॥

అ॥ సువర్ణభస్మ 1 తులము, రజతభస్మ 1 తు, తామ్రభస్మ 1 తు, కాంతభస్మ 1 తు, వైక్రాంతభస్మ 1 తు, ఖడ్గలోహభస్మ 1 తు, శు॥ రసము 1 పలము, శు॥గంధకము 2 ప, వీనిని ఖల్వమందుంచి నూరి అన్నిటిని కలిపి (వండి) ఖల్వమందుంచి పంచకోలకషాయముతో నైదుదినములు భావనచేసి పిదప చూర్ణించి లోహపాత్రయందుంచి పొయ్యిమీదనుంచి నిమ్మకాయరసము పోసి ఆ రసము ఇగురువరకు మందాగ్నిచే పచనముచేసి నిమ్మకాయలరసము, పంచకోలకషాయము, సెనగపులుసు, అల్లపురసము, మునగవేళ్లరసము, వీనితో నాలుగునాలుగు చొప్పున ఇరువది భావనలను చేసి సద్యఃక్షారము, యవక్షారము, ఉత్తరేణిక్షారము, వీనిని ఒక్కొక్కతులము చొప్పునకలిపి ఆ మందునకు సమానముగు పొంగించిన వెలిగారమును, వెలిగారములో సగము సౌవర్చలవణమును, మొత్తము మందునకు సమానమగు మిరియాలచూర్ణమును, కలిపి సెనగపులుసుతో నేడుసారులు భావనచేసి పిదపఎండించి నూరి సీసాయందుంచవలయును. మిక్కిలి గురుగుణముకలమాంసములను, అనేకవిధములైనట్టియు గురుగుణముకలిగినట్టియు ఆహారములను, కంఠముపర్యంతము భుజించి సైంధవలవణము, పుల్లనిమజ్జిగ, వీనియనుపానముతో నీయౌషధమును నాలుగువల్లముల పరిమితిగ సేవించినయెడల నాపదార్థములు వెంటనే జీర్ణమగును. తిరిగివెంటనే జాఠరదీప్తి(ఆకలి)కలుగును. ఇది నాలుగువిధములగు అజీర్ణములను హరించును. జాఠరదీప్తిని ఆహారపాచనమును చేయును. ప్రకోపించిన వాతము, దుష్టమైనవ్యాధులు, కడుపుపెరుగుట, స్థౌల్యము, కృత్రిమవిషము, శూల, ఆమము, మూలవ్యాధి, గుల్మము, ప్లీహవ్యాధి, గ్రహణీరోగము, వాతవ్యాధులు, మహోదరము, వీనిని హరించును. క్రవ్యాదరసమని చెప్పబడును.

శీతాంకుశరసము

శ్లో॥ తుత్థం టఙ్కణసూతఖర్పరవిషం స్యాద్గన్ధకం తాలకమ్ ।

సర్వం ఖల్వతలే విమర్ద్య ఘటికాం తత్కారవల్లీరసైః। గుఞ్జైకా ఘుటికా సుశర్కరయుతా సజ్జీరకేణాథవా। ఏకద్విత్రిచతుర్థశీతహరణ శ్శీతాఙ్కుశో నామతః ॥1॥

అ॥ శు॥ మైలతుత్తము, శు॥ వెలిగారము, శు॥ రసము, శు॥ కఫరి, శు॥ నాభి, శు॥ గంధకము, శు॥ తాళకము, వీనిని ఖల్వమందు కాకరరసముతో నొకఘడియ మర్దించి గురివిందగింజపరిమితికల మాత్రను పంచదారతోగాని జీలకఱ్ఱతోగాని సేవించినయెడల ఏకాహికజ్వరము, ద్వ్యాహికజ్వరము, త్ర్యాహికజ్వరము, చాతుర్థికజ్వరము, శీతజ్వరము, ఇవి హరించును. ఇది శీతాంకుశమనెడి పేరుకలది.

రక్తపిత్తకులకుఠారరసము

శ్లో॥ శుద్ధపారదబలిప్రవాలకం - హేమమాక్షికశిరఃపుర్భుజ జ్గకమ్। మారితం సకలమేతదుత్తమం భావనాం కురు పృథక్ద్రవైస్త్రిధా ॥1॥ చన్దనస్య కమలస్య మాలతీకోరకస్య వృషపల్లవస్య చ। ధాన్యవీరణశతావరీద్రవైశ్శాల్మలీవలజటామృతస్య చ ॥2॥ రక్తపిత్తకులఖణ్డనాభిధో జాయతే రసవరోఽస్రపిత్తినామ్। ప్రాణదో మధువృషద్రవైరయం సేవితస్తు వసుకృష్ణలైర్మితః। నాస్త్యనేన సమమత్ర భూతలే భేషజం కిమపి రక్తపిత్తినామ్ ॥3॥

ఆ॥ శు॥ రసము, శు॥ గంధకము, పగడభస్మ, హేమమాక్షికభస్మ, వంగభస్మ, సీసభస్మ, వీనిని మంచిగంధము, కమలములు, మాలతీపుష్పములు, అడ్డసరపుచిగుళ్లు, ధనియాలు, వట్టివేళ్లు, పిల్లిపీచర, బూరుగ, మర్రియూడలు, తిప్పతీగ, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ మూడేసిసారులు భావనచేయవలయును. రక్తపిత్తకులఖండనము(కుఠారము) అని చెప్పబడును. దీని నెనిమిదిమిరియాలపరిమితిగ తేనె, అడ్డసరపు రసము, వీనితో సేవించినయెడల నిది రక్తపిత్తవ్యాధికలవారలకు ప్రాణము నిచ్చును. రక్తపిత్తవ్యాధికలవారలకు దీనితో సమానమైన మందు భూతలమందు లేదు.

క్రిమికుఠారరసము

శ్లో॥ విశ్వం రామఠసైన్ధవాగ్నిమరిచం పథ్యా వచా గుగ్గులు। ర్మోచలం శాత్రివిడఙ్గకుష్ఠలశునం గన్ధః కుబేరాక్షకః। ఇన్ద్రోద్భూత పలాశబీజఖదిరాజాజీకణాదీప్యకం। సౌవర్చం మధునా గుటీ క్రిమికుఠారాహ్వా హరేజ్జన్తురుక్ ॥1॥

అ॥ శుంఠి, శు॥ ఇంగువ, సైంధవలవణము, చిత్రమూలము, మిరియాలు, ఉసిరిపప్పు, వస, శు॥ మహిసాక్షిగుగ్గులు, శు॥ బాలింతకోలు, పసుపు, వాయువిడంగములు, చెంగల్వకోష్టు, వెల్లుల్లి, కచ్చూరములు, కలిగొట్టు, కొడిశపాలవిత్తులు, మోదుగవిత్తులు, చండ్ర, వాము, పిప్పళ్లు, జీలకఱ్ఱ, సౌవర్చలవణము. వీనిని తేనెతో మాత్రలు చేసి సేవించినయెడల, క్రిమివ్యాధులు నశించును. ఇది క్రిమికుఠారమని చెప్పబడును.

స్వర్ణవంగము (హేమసుందరరసము)

శ్లో॥ పారదం గన్ధకం వఙ్గం నవసారం చ తుల్యకమ్। కన్యారసేన సంమర్ద్య వాలుకాయన్త్రయోగతః ॥1॥ పాచయేద్దినమేకం తు స్వాఙ్గశీతలముద్ధరేత్। అనుపానవిశేషేణ సర్వమేహాన్వినాశయేత్ ॥2॥ మూత్రకృచ్ఛ్రం శుక్లమేహం ద్వివిధా ప్రదరా తథా। నాశయేత్పిత్తరోగాంశ్చ దాహం వై పాణిపాదయోః ॥3॥ ఆస్యపాకం చాఙ్గదాహం నేత్రదాహం తథైవ చ। హేమసున్దరనామాఽయం విష్ణునా నిర్మితః పురా ॥4॥

ఆ॥ శు॥ రసము, శు॥ గంధకము, శు॥ వంగము, నవాసారము, వీనిని సమభాగములుగ గ్రహించి కలుబందరసముతో నూరి వాలుకాయంత్రమందు ఒకరోజు వండి స్వాంగశీతలమున తీయవలయును. దీనిని అనుపానవిశేషములతో సేవించినయెడల సమస్తమేహములు, మూత్రకృచ్ఛ్రము, శుక్లమేహము, శ్వేతప్రదరము, రక్తప్రదరము, పైత్యవ్యాధులు, కాళ్లయందును చేతులయందును మంట, నోటిపూత, శరీరమందు మంట, కండ్లయందు మంట, ఇవి హరించును. హేమసుందరరసమని చెప్పబడును. పూర్వమందు విష్ణువుచే చెప్పబడినది.

స్వర్ణవంగము (హేమసుందరరసము)

(ప్రకారాంతరము)

శ్లో॥ పారదాద్ద్విగుణం గన్ధం గన్ధసామ్యం తు వఙ్గకమ్। నవసారం సూతతుల్యం ఖల్వమధ్యే వినిక్షిపేత్ ॥1॥ కన్యారసేన సంమర్ద్య వాలుకాయన్త్రకే పచేత్। గుఞ్జాత్రయం ప్రదాతవ్యం గుడూచీసత్త్వకేన చ ॥2॥ త్రిఫలాచూర్ణకేనాఽపి సర్వమేహాన్వినాశయేత్। మూత్రకృచ్ఛ్రం శుష్కకాసం సోమరోగం చ దారుణమ్ ॥3॥ ఆస్యపాకం చాఙ్గదాహం నేత్రదాహం తథైవ చ। శుక్లమేహం చ శ్వాసం చ ప్రదరా శ్వేతరక్తకౌ। హేమసున్దరనామాఽయం విష్ణునా నిర్మితః పురా ॥ 4 ॥

అ॥ శు॥ రసము 1 భా, శు॥ గంధకము 2 భా, శు॥ వంగము 2 భా, నవాసారము 1 భా, వీనిని ఖల్వమందుంచి కలుబందరసముతో మర్దించి వాలుకాయంత్రమందు వండవలయును. దీనిని తిప్పసత్తుతోగాని, త్రిఫలాచూర్ణముతోగాని, [illegible]

గురివిందగింజల పరిమితిగ నిచ్చినయెడల సమస్తమేహములు, మూత్రకృచ్ఛ్రము, పొడి దగ్గు, కఠినమైనసోమరోగము, నోటిపూత, శరీరతాపము, నేత్రములయందు మంట, శుక్లమేహము, శ్వాస, శ్వేతప్రదరము, రక్తప్రదరము, ఇవి హరించును. ఈ హేమసుందరరసము పూర్వకాలమందు విష్ణువుచే చెప్పబడినది.

వంగరాజీయము

శ్లో॥ రసమేకం ద్వయం వఙ్గం వఙ్గసామ్యం తు గన్ధకమ్ । కుమార్యాస్స్వరసే మర్ద్యం దినమేకం విచక్షణః ॥ 1 ॥ పాచయేద్వాలుకాయన్త్రే దినమేకం క్రమాగ్నినా । తత ఉద్ధృత్య శీతం చ సేవ్యం తదనుపానతః ॥ 2 ॥ వింశతిం చ ప్రమేహాణాం నాశయేన్నాత్ర సంశయః । మూత్రాతిసారం కృచ్ఛ్రం చ గ్రహణీం పాదదాహకమ్ । మూత్రాఘాతం చాశ్మరీం చ హన్త్యత్ర న విచక్షణా ॥ 3 ॥

అ॥ శు॥ రసము 1 భా, శు॥ వంగము 2 భా, శు॥ గంధకము 2 భా, ఇట్లు వీనిని కలుబందరసముతో నొకరోజు మర్దించి వాలుకాయంత్రమందు నొకరోజు వండి చల్లారినపిదప తీయవలయును. దీనిని అనుపానభేదములతో సేవించినయెడల ఇరువది మేహములు, మూత్రమనేకసారులు వెడలుట, మూత్రకృచ్ఛ్రము, గ్రహణీరోగము, కాళ్ళమంటలు, మూత్రాఘాతము, అశ్మరి, ఇవి నిశ్చయముగ హరించును.

మేహవంగరాజీయము

శ్లో॥ రసమేకం త్రయం వఙ్గం వఙ్గసామ్యం తు గన్ధకమ్ । మర్దయేద్దినమేకం తు కుమార్యాస్స్వరసే బుధః ॥ 1 ॥ సంస్థాప్య గోలకం భాణ్డే రోధయేత్సుదృఢం ముఖమ్ । పాచయేద్వాలుకాయన్త్రే దినమేకం దృఢాగ్నినా ॥ 2 ॥ స్వాఙ్గశీతలమాదాయ సంపూజ్య ద్విజదేవతాః । పిప్పలీమధునా యుక్తం సర్వమేహేషు యోజయేత్ ॥ 3 ॥ క్షీరాన్నం యోజయేత్పథ్యం లవణామ్లవివర్జితమ్ । మేహవఙ్గేశ్వరో నామ సర్వమేహనికృన్తకః ॥ 4 ॥

అ॥ శు॥ రసము 1 భా, శు॥ వంగము 3 భా, శు॥ గంధకము 3 భా, వీనిని కలుబందరసముతో నొకరోజు మర్దించి కాచకుప్పెయందు పోసి కుండయందుంచి ఇసుకపోసి కుండయొక్క ముఖమును బాగుగమూసి (సంధిబంధనము చేసి) దృఢాగ్నిచే నొకరోజువండి స్వాంగశీతలమున తీయవలయును. పిదప బ్రాహ్మణులను, దేవతలను, పూజించి పిప్పళ్లచూర్ణము, తేనె, వీనితో సమస్తమేహములయందును నియ్యవల్లయును. క్షీరాన్నమును, ఉప్పు పులుపు లేని ఆహారమును, ఇయ్యవలయును. మేహవంగేశ్వరము (మేహవంగరాజీయము) అనిచెప్పబడును. సమస్తమేహములను హరించును.

రజతమేహవంగరాజీయము

శ్లో॥ రసమేకం ద్వయం వఙ్గం వఙ్గసామ్యం తు గన్ధకమ్ । రజతం చైకభాగం చ కన్యయా తు విమర్దయేత్ ॥ 1 ॥ వాలుకాయన్త్రకే పాచ్యం దినమేకం విచక్షణః । స్వాఙ్గశీతలముద్ధృత్య నారికేలామ్బుమర్దితమ్ ॥2॥ వటకాన్కారయిత్వా తు ద్విగుఞ్జం భక్షయేత్సదా । సర్వమేహాన్హరత్యేవ శుక్రవృద్ధిం చ కారయేత్ ॥3॥ శుక్రదోషం హరత్యేవ బుద్ధీన్ద్రియబలప్రదః । నానారోగప్రశమకస్సర్వమేహనికృన్తకః ॥4॥

అ॥ శు॥ రసము 1 భా, శు॥ వంగము 2 భా, శు॥ గంధకము 2 భా, రజతము (వెండి) 1 భా, వీనిని కలుబందరసముతో మర్దించి వాలుకాయంత్రమందు ఒకరోజు వండి స్వాంగశీతలమున తీసి కొబ్బరికాయనీటితో మర్దించి కుప్పెలు కట్టవలయును. దీనిని రెండుగురివిందగింజల పరిమితిగ సేవించినయెడల సమస్తమేహములను హరించును. శుక్రవృద్ధి కలుగును. శుక్రదోషములు నశించును. బుద్ధికిని, ఇంద్రియములకును, బలము కలుగును. సమస్తరోగములును శమించును.

సువర్ణమేహవంగరాజీయము

శ్లో॥ స్వర్ణమేకం ద్వయం వఙ్గం స్వర్ణసామ్యం తు పారదమ్ । గన్ధకం తు ద్విభాగం చ కన్యయా చ విమర్దయేత్ ॥1॥ పాచయేద్వాలుకాయన్త్రే దినం సార్ధం భిషగ్వరైః । స్వాఙ్గశీతలమాదాయ గుఞ్జాద్వయప్రమాణకమ్ ॥2॥ సేవనీయం తథా హన్తి చాఙ్గదాహం చ కృచ్ఛ్రకమ్ । క్షయం క్షయకృతాన్వ్యాధీన్ దౌర్బల్యం శ్వాసమేవ చ ॥3॥ ప్రమేహాన్వివిధాంశ్చైవ బహుమూత్రం తథైవ చ । వృష్యం రసాయనం చైవ బుద్ధీన్ద్రియబలప్రదమ్ ॥4॥

అ॥ సువర్ణము 1 భా, శు॥ వంగము 2 భా, శు॥ పాదరసము 1 భా, శు॥ గంధకము 2 భా, వీనిని కలుబందరసముతో మర్దించి వాలుకాయంత్రమందు ఒకటిన్నర రోజు వండి స్వాంగశీతలమున తీయవలయును. దీనిని రెండుగురివిందగింజల పరిమితిగ సేవించినయెడల శరీరతాపము, మూత్రకృచ్ఛ్రము, క్షయ, క్షయవలనకలిగిన వ్యాధులు, దౌర్బల్యము, శ్వాస, సమస్తమైన ప్రమేహములు, బహుమూత్రము, ఇవి హరించును. ఇది వీర్యవృద్ధిని చేయును. రసాయనము. బుద్ధికిని, ఇంద్రియములకును, బలము కలిగించును.

అమృతకలానిధిరసము

శ్లో॥ అమృతవరాటకమరిచైర్ద్విపఞ్చనవమాంశైః । ముద్గప్రమా

ణావటకో జ్వరపిత్తకఫాగ్నిమాన్ద్యహారీ ॥1॥

అ॥ శు॥ నాభి 2 భా, గవ్వలభస్మ 5 భా, మిరియాలు 9 భా, వీనిని పెసరగింజలంతమాత్రలుచేసి సేవించినయెడల జ్వరము, పైత్యము, కఫము, అగ్నిమాంద్యము, ఇవి నశించును.

రసరాట్

చ॥ దరదము గన్ధలోహపొడి ధాతురకర్పూరముల్ రసంబునున్। ధర వసు వేద చన్ద్ర హిమధామసుధాంశులగూర్చి నేర్పుమై।వరుసకుమారి సారమున నొప్పుగ నూరి శరావమందు సు। స్థిరముగనుంచి యగ్ని నిడ శీఘ్రమె గన్ధము దగ్ధమయ్యెడున్।మఱలకుమారిసారమున మర్దనమై రసరాట్టనంబరగ్। వరకఫజాతులన్ ప్రబలవాయువులన్ దెగటార్చు వేగమే॥

అ॥ శు॥ ఇంగిలీకము 1 భా, శు॥ గంధకము 8 భా, లోహారాపొడి 4 భా, రససిందూరము 1 భా, రసకర్పూరము 1 భా, శు॥ పాదరసము 1 భా, వీనిని కలుబందరసముతో మర్దించి మూకుడ్లయందుంచి అగ్నివేయగ వంకలి గంధకము కాలిపోవును. దానిని మఱల కలుబందరసముతో మర్దింపవలయును. ఇది రసరాట్టు అనబడును. కఫవ్యాధులను, వాతవ్యాధులను, వెంటనే నశింపజేయును.

అగ్నిముఖరసము

శ్లో॥ సూతం గన్ధం విషం తుల్యం మర్దయేదార్ద్రికద్రవైః।అశ్వత్థచిఞ్చాపామార్గక్షారాః క్షారా చ టఙ్కణమ్ ॥1॥ జాతీఫలం లవఙ్గం చ త్రికటు త్రిఫలాం సమమ్। శఙ్ఖక్షారం పఞ్చపలం హిఙ్గు జీరం ద్విభాగకమ్ ॥2॥ మర్దయేదమ్లయోగేన గుఞ్జామాత్రా వటీ శుభా। పాచనీ దీపనీ సద్యోఽజీర్ణశూలవిషూచికాః ॥3॥ హిక్కాం గుల్మం చోదరం చ నాశయేన్నాత్ర సంశయః। రసేన్ద్రసంహితాయాం చ నామ్నా వహ్నిముఖో రసః ॥4॥

అ॥ శు॥ రసము 1 పలము, శు॥ గంధకము 1 ప, శు॥ నాభి 1 ప, వీనిని అల్లపురసముతో మర్దించి యందు రావిక్షారము 1 ప, చింతక్షారము 1 ప, ఉత్తరేణిక్షారము 1 ప, యవక్షారము 1 ప, సద్యఃక్షారము 1 ప, పొ॥ వెలిగారము 1 ప, జాజికాయలు 1 ప, లవంగములు 1 ప, త్రికటుకములు 1 ప, త్రిఫలములు 1 ప, శంఖభస్మ 5 ప, శు॥ ఇంగువ 2 ప, జీలకఱ్ఱ 2 ప, వీనిని కలిపి ఆమ్లవర్గద్రవ్యరసములతో మర్దించి గురివిందగింజలంత మాత్రలను చేయవలయును. ఇవి పచనశక్తిని, అగ్నిదీపిని, కలుగజేయును. అజీర్ణము, శూల, విషూచి, ఎక్కిళ్లు, గుల్మము, ఉదరము, వీనిని నిశ్చయముగ హరించును. ఇది రసేంద్రసంహితయందు వహ్నిముఖరసమని చెప్పబడినది.

హేమాభ్రకరససిందూరము (క్షయకు)

శ్లో॥ అభ్రకం రససిన్దూరమిశ్రితం హేమభస్మనా। సమభాగం ప్రయుఞ్జీత రసేనార్ద్రకజేన చ ॥1॥ క్షయం చ క్షయపాణ్డుం చ క్షయకాసం చ కుష్ఠకమ్। జయేన్మణ్డలపర్యన్తే పూర్వకర్మవిపాకకృత్ ॥2॥

అ॥ అభ్రకభస్మ, రససిందూరము, సువర్ణభస్మ, వీనిని సమభాగములుగ కలిపి అల్లపురసముతో సేవించినయెడల క్షయ, క్షయవలనకలిగిన పాండువు, క్షయకాస, కుష్ఠము, ఇవి యొకమండలమునకు హరించును. పూర్వకర్మవిపాకము నొందును.

శంఖోదరరసము

శ్లో॥ శఙ్ఖభస్మ చతుష్కర్షం కర్షైకమహిఫేనకమ్। జాతీఫలం టఙ్కణం చ పృథక్కర్షం వినిక్షిపేత్ ॥1॥ అతిసూక్ష్మం మర్దయేచ్చ నవనీతేన గుఞ్జికః। రసః శఙ్ఖోదరో నామ సర్వాతీసారనాశకః ॥2॥

అ॥ శంఖభస్మ 4 కర్షములు, శు॥ నల్లమందు 1 క, జాజికాయలు 1 క, పొ॥ వెలిగారము 1 క, వీనిని మిక్కిలిమెత్తగ నూరవలయును. ఇది శంఖోదరరసమని చెప్పబడును. దీనిని వెన్నతోకూడ ఒకగురివిందగింజ పరిమాణముగ నిచ్చినయెడల సమస్తమైన అతిసారములను నశించును.

వంగేశ్వరరసము (లఘు)

శ్లో॥ వఙ్గం కాన్తం చ గగనం హేమపుష్పం సమాంశకమ్। కుమారీరసకే భావ్యం సప్తవారం భిషగ్వరైః ॥1॥ ఏష వఙ్గేశ్వరో నామ ప్రమేహాన్వింశతిం జయేత్।మూత్రకృచ్ఛ్రం సోమరోగం పాణ్డురోగం మహాశ్మరీమ్। రసాయనేషు శ్రేష్ఠోఽయం నాగార్జునవినిర్మితః ॥2॥

అ॥ వంగభస్మ, కాంతభస్మ, అభ్రకభస్మ, నేలతంగేడుపువ్వులచూర్ణము, వీనిని సమభాగములుగ గ్రహించి కలుబందరసముతో నేడుసార్లు భావనచేయవలయును. ఇది వంగేశ్వరరసమని చెప్పబడును. దీనిసేవనచే వింశతిప్రమేహములు, మూత్రకృచ్ఛ్రము, సోమరోగము, పాండురోగము, అశ్మరి, ఇవి హరించును. ఇది రసాయనములలో శ్రేష్ఠమైనది. నాగార్జునునిచే చెప్పబడినది.

వంగేశ్వరరసము

శ్లో॥ రసం వఙ్గం సమం కృత్వా చతుర్భాగం చ గన్ధకమ్।కుమారీ రససంయుక్తం దినమేకం విమర్దయేత్ ॥ 1 ॥ మన్దమధ్యమతీవ్రాగ్నా

వాలుకాయన్త్రగం పచేత్ । అశ్వగన్ధామృతాసారో మోచారస శతావరీ॥ 2 ॥ గోక్షురధాత్రీకూష్మాణ్డాః వారాహీ పత్రకం కణా । త్రిఫలామర్కటీముస్తా యష్టి చైతాన్విచూర్ణయేత్ ॥ 3 ॥ సర్వసామ్యసితాయుక్తాః చూర్ణకర్షార్ధసంయుతామ్ ।గుఞ్జాచతుష్టయాం మాత్రాం గోక్షీరమనుపానతః॥4॥ప్రాతరుత్థాయ సేవేత లవణామ్లా చ వర్జయేత్ । బహుమూత్రం మూత్రకృచ్ఛ్రం రక్తార్శశ్చ ప్రమేహకమ్ ॥ 5 ॥ మధుమేహం నష్టశుక్రం నష్టలిఙ్గం చ నాశయేత్ । సర్వమేహప్రశమకో వఙ్గేశ్వర ఇతి స్మృతః॥ 6 ॥

అ॥ శు॥ రసము 1 భా, శు॥ వంగము 1 భా, శు॥ గంధకము 4 భా, వీనిని కలుబందరసముతో నొకరోజు మర్దించి వాలుకాయంత్రమందు మందమధ్యమతీవ్రాగ్నులచే వండవలయును. పెన్నేరు, ఉప్పుసత్తు, బూరుగబంక, పిల్లిపీచర, పల్లేరు, నేలయుసిరిక, బూడిదగుమ్మడికాయ, నేలతాడి, ఆకుపత్రి, పిప్పళ్లు, త్రిఫలములు, దూలగొండివిత్తులు, తుంగగడ్డలు, అతిమధురము, వీనిని సమభాగములుగను పంచదారను వీనికన్నిటికిని సమానముగను గ్రహించి చూర్ణము చేయవలయును. అర్ధకర్ష పరిమితిగల యీచూర్ణముతో నాలుగుగురివిందగంజల పరిమితిగ నా యౌషధమును కలిపి ఉదయమున లేచి సేవించి వెంటనే ఆవుపాలను త్రాగవలయును. ఉప్పును, పులుపును, విసర్జింపవలయును. ఇట్లు చేసినయెడల బహుమూత్రము, మూత్రకృచ్ఛ్రము, రక్తార్శస్సు, ప్రమేహము, మధుమేహము, శుక్రముతగ్గుట, లింగముక్షీణించుట, సమస్తమేహములు, ఇవి నశించును. వంగేశ్వరరసమని చెప్పబడును.

బృహద్వంగేశ్వరరసము

శ్లో॥ రసం గన్ధం మృతం లోహం మృతం రౌప్యం చ ఖర్పరమ్ । మృతాభ్రకం మృతం తామ్రం సర్వతుల్యం చ వఙ్గకమ్॥ 1 ॥ పుటేద్గజపుటేనైవ స్వాఙ్గశీతలముద్ధరేత్ । రక్తికాద్వయమానేన మధునా సేవయేన్నరః॥ 2 ॥ నిశాచూర్ణం క్షౌద్రయుతం పిబేద్ధాత్రీరసం హ్యను । బృహద్వఙ్గేశ్వరో నామ మహాదేవప్రకాశితః ॥ 3 ॥ ప్రమేహాన్వింశతిం హన్తి చామదోషం విషూచికామ్ । విషమజ్వరగుల్మార్శో మూత్రాతీసారపిత్తజిత్ । వీర్యవృద్ధికరో హ్యాశు సోమరోగనిబర్హణః ॥ 4 ॥

అ॥ శు॥ రసము 1 భా, శు॥ గంధకము 1 భా, లోహభస్మ 1 భా, వెండిభస్మ 1 భా, శు॥ కఫరి 1 భా, అభ్రకభస్మ 1 భా, తామ్రభస్మ 1 భా, వంగభస్మ 7 భా, వీనిని నూరి గజపుటము వేసి స్వాంగశీతలమున తీయవలయును. దీనిని రెండురక్తికల పరిమితిగ తేనెతో పుచ్చుకొని, వెంటనే పసుపుచూర్ణమును తేనెతో పుచ్చుకొని

ఉసిరికపండ్లరసమును త్రాగవలయును. ఇది బృహద్వంగేశ్వరమని చెప్పబడును. మహాదేవునిచే చెప్పబడినది. వింశతిప్రమేహములు, ఆమదోషము, విషూచి, విషమజ్వరము, గుల్మము, అర్శస్సు, అతిమూత్రము, పిత్తవ్యాధులు, వీనిని నశింపజేయును. వీర్యవృద్ధిని చేయును. సోమరోగమును నశింపజేయును.

మహావంగేశ్వరరసము

శ్లో॥ వఙ్గభస్మ రసం గన్ధం రౌప్యం కర్పూరమభ్రకమ్ । కర్షం కర్షం సూతపాదే గృహీత్వా హేమమాక్షికే ॥1॥ కేశరాజరసైర్భావ్యం గుఞ్జాద్వయప్రమాణతః। ప్రమేహాన్వింశతిం చైవ సాధ్యాసాధ్యమథాపి వా ॥2॥ మూత్రకృచ్ఛ్రం తథా పాణ్డుం ధాతుస్థం చ జ్వరం జయేత్ । హలీమకం రక్తపిత్తం వాతపిత్తకఫోద్భవాన్ ॥3॥ గ్రహణీమామదోషం చ మన్దాగ్నిత్వమరోచకమ్ । బహుమూత్రం బహువిధం ప్రదరం శ్వేతరక్తకమ్ ॥4॥ ఏతాన్సర్వాన్నిహన్త్యాశు వృక్షమిన్ద్రాశనిర్యథా।ఓజస్తేజస్కరో నిత్యం స్త్రీషు సమ్యక్వృషాయతే॥5॥ బలవర్ణకరో వృష్యః శుక్లసంస్తమ్భకః పరమ్।ఛాగం వా యది వా గవ్యం పయో వా దధి నిర్మలమ్ ॥ 6 ॥ అనుపానం ప్రయోక్తవ్యం బుద్ధ్వా దోషగతీర్భిషక్ । దద్యాచ్చ బాలే ప్రౌఢే చ సేవనార్థం రసాయనమ్ । మహావఙ్గేశ్వరో నామ సోమరోగం నిహన్తి చ ॥7॥

అ॥ వంగభస్మ 1 కర్షము, శు॥ రసము 1 క, శు॥ గంధకము 1 క, వెండిభస్మ 1 క, పచ్చకర్పూరము 1 క, అభ్రకభస్మ 1 క, బంగారపుభస్మ $\frac{1}{4}$ క, ముత్యభస్మ $\frac{1}{4}$ క, వీనిని గుంటగలగరరసముతో భావనచేయవలయును. దీనిని రెండుగురివిందగింజల పరిమితిగ సేవించినయెడల నిది వింశతిప్రమేహములు, సాధ్యమైనట్టిగాని అసాధ్యమైనట్టిగాని మూత్రకృచ్ఛ్రము, పాండువు, ధాతుగతజ్వరము, హలీమకము, రక్తపిత్తము, వాతపిత్తకఫములవలనకలిగిన వ్యాధులు, గ్రహణీరోగము, ఆమదోషము, అగ్నిమాంద్యము, అరోచకము, బహుమూత్రము, శ్వేతప్రదరము, రక్తప్రదరము, వీనిని పిడుగు వృక్షమునువలె నశింపజేయును. ఓజస్సును, తేజస్సును, చేయును. స్త్రీలనెల్లప్పుడు వృషభమువలె రమించునట్లుచేయును. బలమును, శరీరకాంతిని, వీర్యవృద్ధిని, శుక్రస్తంభనమును, చేయును. ఈయౌషధమును సేవించినవెంటనే మేకపాలనుగాని ఆవుపాలనుగాని మేకపెరుగునుగాని ఆవుపెరుగునుగాని దోషగతులను తెలిసికొని అనుపానముగ నియ్యవలయును. దీనిని బాలురకును, యౌవనవంతులకును, ఇయ్యవచ్చును. రసాయనము. మహావంగేశ్వరరసమని చెప్పబడును. సోమరోగమును నశింపజేయును.

విష్ణుచక్రరసము

శ్లో॥ కాన్తభస్మ చతుర్భాగం తీక్ష్ణం లోహం త్రిభాగకమ్। తత్సమం గిరిజం చైవ సౌభాగ్యం చ ద్విభాగకమ్ ॥ 1 ॥ తాలం మనశ్శిలాం చైవ ప్రత్యేకం వేదభాగకమ్। శిలాం వైక్రాన్తమభ్రం చ స్వర్ణం రజతమాక్షికా ॥2॥ ప్రత్యేకంతు ద్విభాగం చ నాగవఙ్గే వరాటకమ్।శుక్తిం ప్రవాలం శఙ్ఖం చ ప్రత్యేకం పఞ్చభాగకమ్ ॥ 3 ॥ తామ్రభస్మ చతుర్భాగం సర్వతుల్యం చ పారదమ్।తత్సమం గన్ధకం చైవ ఖల్వమధ్యే వినిక్షిపేత్ ॥4॥ మాసమేకం తథా కుర్యాత్కార్పాస రసమర్దనమ్। వాలుకాయన్త్రకే క్షిప్త్వా పాచయేత్సప్తరాత్రికమ్ ॥5॥ స్వాఙ్గశీతలముద్ధృత్య దేయం గుఞ్జాప్రమాణతః। క్షయాదికాన్సర్వరోగాన్వాతవ్యాధీంశ్చ నాశయేత్ ॥ 6 ॥ కఫవ్యాధీనశేషాంశ్చ సంనిపాతాంస్త్రయోదశ। జ్వరాంశ్చ వివిధాన్హన్తి నాత్ర కార్యా విచారణా।విష్ణుచక్రరసో నామ బ్రహ్మణా నిర్మితః పురా ॥ 7 ॥

అ॥ కాంతభస్మ 4 భా, తీక్ష్ణలోహభస్మ 3 భా, శిలాజతు 3 భా, శు॥ టంకణము 2 భా, శు॥ తాళకము 4 భా, శు॥ మణిశిల 4 భా, శు॥ గౌరీపాషాణము 2 భా, వైక్రాంతభస్మ 2 భా, అభ్రకభస్మ 2 భా, సువర్ణభస్మ 2 భా, వెండిభస్మ 2 భా, హేమమాక్షికభస్మ 2 భా, సీసభస్మ 5 భా, వంగభస్మ 5 భా, గవ్వలభస్మ 5 భా, ముత్యపుచిప్పలభస్మ 5 భా, పగడభస్మ 5 భా, శంఖభస్మ 5 భా, తామ్రభస్మ 4 భా, శు॥ పాదరసము 66 భా, శు॥ గంధకము 66 భా, వీనిని ఖల్వమందుంచి ప్రత్తివేళ్ళ రసముతో నొకమాసము మర్దించి వాలుకాయంత్రమందుంచి యేడురోజులు వండి సాంగశీతలమున తీయవలయును. దీనిని ఒకగురివిందగింజపరిమితిగ నిచ్చినయెడల క్షయమొదలగు సమస్తవ్యాధులు, వాతవ్యాధులు, సమస్తమైన శ్లేష్మవ్యాధులు, పదుమూడు సంనిపాతములు, సమస్తజ్వరములు, ఇవి నిశ్చయముగ హరించును. ఇది విష్ణుచక్రరసమని చెప్పబడును. పూర్వకాలమందు బ్రహ్మచే చెప్పబడినది.

మహావిష్ణుచక్రరసము

శ్లో॥ పారదం గన్ధకం చైవ తుత్థం చైవ మనశ్శిలామ్।తాలకద్వితయం చైవ స్వర్ణభస్మ సమాంశకమ్ ॥1॥ ఏతైస్సర్వైస్సమం చైవ నాగభస్మ వినిక్షిపేత్ । ఏతైస్సర్వైస్సమం చైవ వత్సనాభం వినిక్షిపేత్ ॥2॥ ఏతైస్సర్వైస్సమం చైవ గరలం చ వినిక్షిపేత్।ఏతైస్సర్వైస్సమం చైవ హ్యుల్లిపాషాణకం క్షిపేత్ ॥3॥ సర్వం ఖల్వే వినిక్షిప్య వహ్నిమూలరసేన చ।కటుత్రయకషాయేణ మూర్వార్ద్రకజహారసైః ॥4॥ ఏకైకేన త్రిదివసం దృఢం సంమర్ద్య కారయేత్ । గులికాన్ ఛాయయా శుష్కాన్ వంశనాలే వినిక్షిపేత్ ॥ 5 ॥ శాలిబీజప్రమాణేన హ్యనుపాన విశేషతః। ఘోరాణి సంనిపాతాని త్రయోదశ హరేచ్చ వై ॥ 6 ॥ కఫజాన్వివిధాన్ వ్యాధీన్వాతవ్యాధీంస్తథైవ చ । సఞ్జీవనీవ సంరక్షేదన్త్యకాలప్రయోగతః ॥ 7 ॥ నాతః పరతరః కశ్చిదస్తి శీతలనాశకః । విష్ణుచక్రమితి ఖ్యాతో లక్ష్మీనాథప్రకల్పితః ॥ 8 ॥

అ॥ శు॥ పాదరసము 1 భా, శు॥ గంధకము 1 భా, శు॥ మైలతుత్థము 1 భా, శు॥ మణిశిల 1 భా, శు॥ తాళకము 1 భా, శు॥ పిండతాళకము (అరిదళము) 1 భా, సువర్ణభస్మ 1 భా, సీసభస్మ 7 భా, శు॥ నాభి 14 భా, గరళము 28 భా, శు॥ ఉల్లిపాషాణము 56భా, ఇట్లు వీనిని గ్రహించి ఖల్వమందుంచి చిత్రమూలము, త్రికటుకములు, చాగ, అల్లము, దూలగొండి, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ మూడేసి రోజులు దృఢముగ మర్దించి సుప్పెలు కట్టి నీడనుఎండించి వెదురుగొట్టమందుంచవలయును. దీనిని అనుపానవిశేషములతో నొకవడ్లగింజపరిమితిగ నిచ్చినయెడల ఘోరమైన పదుమూడు సన్నిపాతములు, సమస్తమైన శ్లేష్మవ్యాధులు, వాతవ్యాధులు, ఇవి నశించును. ప్రాణావసానకాలమందు నిచ్చినయెడల సంజీవనివలె జీవింపజేయును. శీతలమును తగ్గించి వెంటనే వేడి చేయుటకు దీనికంటె శ్రేష్ఠమైన మందు వేరొకటిలేదు. ఇది విష్ణుచక్రరసమని ప్రసిద్ధమైనది. లక్ష్మీనాథునిచే చెప్పబడినది.

అగ్నికుమారరసము

శ్లో॥ టఙ్కణం రసగన్ధౌ చ సమభాగం త్రయం విషమ్। కపర్దశఙ్ఖౌ త్రినవౌ వసుభాగం మరీచకమ్ ॥ 1 ॥ దినం జమ్బామ్భసా పిష్టం భవేదగ్నికుమారకః।విషూచీశూలవాతాధివహ్నిమాన్ద్యే ద్విగుఞ్జకః। అజీర్ణే సంగ్రహణ్యాం చ ప్రయోజ్యోఽయం నిజౌషధైః ॥2॥

అ॥ శు॥ టంకణము 1 భా, శు॥ రసము 1 భా, శు॥ గంధకము 1 భా, శు॥ నాభి 3 భా, గవ్వలభస్మ 3 భా, శంఖభస్మ 9 భా, మిరియాలచూర్ణము 8 భా, వీనిని నిమ్మకాయరసముతో నొకరోజు మర్దించినచో నగ్నికుమారమగును. విషూచి, శూల, వాతవ్యాధులు అగ్నిమాంద్యము, అజీర్ణము, సంగ్రహగ్రహణి, వీనియందు దీనిని తగినయనుపానములతో రెండుగురివిందగింజల పరిమితిగ నియ్యవలయును.

అగ్నికుమారరసము

శ్లో॥ రసశ్చ గన్ధోపి చ టఙ్కణాఙ్గస్సమం విషం యోజ్యమతస్త్రి భాగమ్। కపర్దశఙ్ఖావపి నేత్రభాగా మరీచకం చాష్టగుణం విమర్ద్య ॥ 1 ॥ సుపక్వజమ్బీరరసేన ఖల్వేసిద్ధో భవత్యగ్నికుమారకోఽయమ్। అజీర్ణ వాతం గుదగుల్మవాతం విషూచికాద్యం వినిహన్తి సద్యః ॥ 2 ॥

అ॥ శు॥ రసము 1 భా, శు॥ గంధకము 1 భా, శు॥ టంకణము 1 భా, శు॥ నాభి 3 భా, గవ్వలభస్మ 3 భా, శంఖభస్మ 3 భా, మిరియాలచూర్ణము 8 భా, వీనిని ఖల్వమందు నిమ్మకాయలరసముతో మర్దించినయెడల అగ్నికుమార మగును. ఇది అజీర్ణము, వాతము, గుదవాతము, గుల్మవాతము, విషూచి మొదలగువ్యాధులు, వీనిని వెంటనే హరించును.

అగ్నికుమారరసము

శ్లో॥ మరిచోగ్రాకుష్ఠముస్తాస్సర్వైరేవ సమం విషమ్। పేషయే దార్ద్రకేణైవ వటికా రక్తికామితా॥1॥ఆమజ్వరే ప్రథమతః శుణ్ఠ్యా చ మధుపిష్టయా। ఆర్ద్రకస్య రసేనాపి నిర్గుణ్డ్యాశ్చ కఫజ్వరే ॥ 2 ॥ పీనసే చ ప్రతిశ్యాయే మరీచస్య చ వారిణా। అగ్నిమాన్ద్యే లవఙ్గేన శోఫే చ దశమూలకైః ॥3॥ గ్రహణ్యాం సహ శుణ్ఠ్యా చాతిసారే దశమూలకైః। సామే చ ధాన్యశుణ్ఠీభ్యాం పక్వే సమధుకౌటజైః ॥ 4 ॥ సంనిపాత జ్వరారమ్భే పిప్పల్యార్ద్రకవారిణా। కణ్టకార్యా రసైః కాసే శ్వాసే వాసారసేన చ ॥ 5 ॥ పీత్వా వటీద్వయం రోగీ స్వాస్థ్యం సముపగచ్ఛతి। సర్వేష్వేవ చ రోగేషు చామదోషప్రశాన్తయే। అగ్నివృద్ధికరో నామ్నా విఖ్యాతోఽగ్నికుమారకః ॥ 6 ॥

అ॥ మిరియాలు 1 భా, వస 1 భా, చెంగల్వకోష్టు 1 భా, తుంగగడ్డలు 1 భా, శు॥ నాభి 4 భా, వీనిని అల్లపురసముతో నూరి రక్తికపరిమితిగల మాత్రలను చేయవలయును. వీనిని ఆమజ్వరముయొక్క ప్రారంభమందు తేనెతో నరగదీయబడిన శుంఠితోడను లేక అల్లపురసముతోడను, కఫజ్వరమందు వావిలాకురసముతోడను, పీనసయందును జలుబునందును మిరియాలరసముతోడను, అగ్నిమాంద్యమందు లవంగకషాయముతోడను, వంజునందు దశమూలకషాయముతోడను. గ్రహణీవ్యాధియందు శుంఠిరసముతోడను, అతిసారమందు దశమూలకషాయముతోడను, ఆమాతిసారమందు ధనియాలు శుంఠి వీనియొక్క రసముతోడను, పక్వాతిసారమందు తేనెతోకూడిన కొడిశెపాల కషాయముతోడను, సంనిపాతజ్వరారంభమందు పిప్పళ్లు అల్లము వీనియొక్క రసము

తోడను, వగుసనందు వాకుడురసముతోడను, శ్వాసయందు అడ్డసరపురసముతోడను, రెండుమాత్రలు చొప్పున పుచ్చుకొనినయెడల ఆయావ్యాధులయందు స్వాస్థ్యము కలుగును. సమస్తవ్యాధులయందును ఆమదోషమును శాంతింపజేయును. అగ్నివృద్ధిని చేయును. అగ్నికుమారరసమనెడి పేరుతో ప్రసిద్ధమైనది.

లఘుసూర్యావర్తి

శ్లో॥ మృతాభ్రం మాక్షికం చైవ హేమకార్పాసబీజకమ్। కాకబిమ్బ్యాశ్చ బీజాని గుడూచీసత్వమేవ చ ॥1॥ టఙ్కణం మౌక్తికం చైవ గీర్వాణకుసుమం తథా। హిఙ్గులం సర్వతుల్యం స్యాజ్జమ్బీరేణ విమర్దయేత్ ॥2॥ ద్రాక్షాపార్థికరసైశ్చాపి భావయేత్సప్తవారకమ్। గుఞ్జామాత్రప్రమాణేన హ్యనుపానవిశేషతః ॥3॥ సర్వపిత్తగదధ్వంసీ వాతపిత్తగదాపహః। ఛర్దిహిక్కాకాసశ్చైవ గ్రహణీదోషకం జయేత్ ॥4॥ మన్దాగ్నిమమ్లపిత్తం చ కాసం శ్వాసమరోచకమ్। సూర్యావర్తిరసో నామ హ్యశ్వినీదేవనిర్మితః ॥5॥

అ॥ అభ్రకభస్మ 1 భా, హేమమాక్షికభస్మ 1 భా, పమిడిపత్తిగింజలలోని పప్పు 1 భా, కాకిదొండవిత్తులలోని పప్పు 1 భా, తిప్పసత్తు 1 భా, పా॥ వెలిగారము 1 భా, ముత్యభస్మ 1 భా, లవంగాలచూర్ణము 1 భా, శు॥ ఇంగిలీకము 8 భా, వీనిని నిమ్మపండ్లు, ద్రాక్షపండ్లు, అల్లము, వీనిరసములతో ఏడురోజులు మర్దనను, భావనను, చేయవలయును. దీనిని అనుపానవిశేషములతో నొకగురివిందగింజపరిమితిగ సేవించిన యెడల సమస్తపైత్యవ్యాధులు, వాతపైత్యవ్యాధులు, వాంతులు, ఎక్కిళ్లు, గ్రహణీరోగము, అగ్నిమాంద్యము, అమ్లపిత్తము, దగ్గు, వగర్పు, అరోచకము, ఇవి హరించును. ఇది సూర్యావర్తిరసమని చెప్పబడును. అశ్వినీదేవతలచే చెప్పబడినది.

లఘుసూర్యావర్తి (ప్రకారాంతరము)

శ్లో॥ మౌక్తికం మాక్షికం చైవ టఙ్కణం చోగ్రగన్ధకమ్। హేమకార్పాసబీజం చ కాకబిమ్బ్యద్రుమాస్థిజమ్ ॥1॥ పృథక్పృథక్పత్తు ర్భాగం ద్వాదశామృతసత్వకమ్। తత్సమం శుద్ధదరదం జమ్బీరాద్భ్యాం విమర్దయేత్ ॥2॥ మన్దాగ్నిం ఛర్దిరోగం చ శ్వాసం కాసమరోచకమ్। హిక్కాం చ మూత్రకృచ్ఛ్రం చ గ్రహణీమమ్లపిత్తకమ్ ॥3॥ సర్వపిత్తగదాన్హన్తి వాతపిత్తగదాపహః। సూర్యావర్తిరసో నామ చేశ్వరేణ సుభాషితః ॥4॥

అ॥ ముత్యభస్మ 4 భా, హేమమాక్షికభస్మ 4 భా, పా॥ టంకణము 4 భా, వస 4 భా, పమిడిపత్తిగింజలలోని పప్పు 4 భా, కాకిదొండవిత్తులలోని పప్పు 4 భా, తిప్పసత్తు 12 భా, శు॥ ఇంగిలికము 12 భా, వీనిని నిమ్మకాయలు, అల్లము, వీనియొక్కరసములతో మర్దింపవలయును. దనిని సేవించినయెడల అగ్నిమాంద్యము, వాంతులు, శ్వాస, కాస, అరోచకము, ఎక్కిళ్లు, మూత్రకృచ్ఛ్రము, గ్రహణీరోగము, ఆమ్లపిత్తము, సమస్తమైన పైత్యవ్యాధులు, వాతపైత్యవ్యాధులు, ఇవి నశించును. సూర్యావర్తిరసమని చెప్పబడును. ఈశ్వరునిచే చెప్పబడినది.

సువర్ణసూర్యావర్తి

శ్లో॥ఏకభాగం జాతరూపం తదర్ధాం మృగనాభికామ్। త్రిభాగం టఙ్కణం చైవ త్రిభాగం నాగకేసరమ్ ॥1॥ లవఙ్గం చ చతుర్భాగం శుణ్ఠీం వై పఞ్చభాగికామ్।ఏలాం తథా వై షడ్భాగాం హ్యమృతాసత్వమేవ చ ॥2॥ సప్తభాగం తథా శుద్ధం హిఙ్గులం సప్తభాగకమ్। లవఙ్గార్ద్రరసేనాపి మర్దయేదష్టవారకమ్ ॥3॥ మాషమాత్రప్రయోగేణ హ్యనుపానవిశేషతః। పఞ్చహిక్కాస్తథా ఛర్దిం శ్వాసం కాసమరోచకమ్ ॥4॥ సమస్తాన్ పైత్తికాన్ రోగాన్ జీర్ణజ్వరమజీర్ణకమ్। ఆస్యపాకం కణ్ఠదాహం హృద్రోగం పాణ్డుకామలే ॥5॥ ఉన్మాదం మూర్ఛరోగం చ హ్యపస్మారం జ్వరం తథా। మూత్రకృచ్ఛ్రం ప్రమేహాంశ్చ శుక్లమేహం తథాఽశ్మరీమ్ ॥6॥ గ్రహణీం శూలతృష్ణే చ దాహం వై కరపాదయోః। నాశయేన్నాత్ర సందేహో వృష్యశ్చైవ రసాయనమ్॥7॥ పుష్ట్యాయుఃకాన్తిజనకో హ్యశ్వినీదేవనిర్మితః। సూర్యావర్తిరసో నామ మహాకనకపూర్వకః। నాతః పరతరః శ్రేష్ఠో విద్యతే పిత్తనాశకః ॥8॥

అ॥ బంగారుభస్మ 1 భా, కస్తూరి ½ భా, శు॥ టంకణము 3 భా, నాగకేసరములు 3 భా, లవంగములు 4 భా, శుంఠి 5 భా, ఏలకులు 6 భా, తిప్పసత్తు 7 భా, శు॥ ఇంగిలీకము 7 భా, వీనిని లవంగములు, అల్లము, వీనియొక్కరసములతో నెనిమిదిదినములు మర్దింపవలయును. దీనిని అనుపానవిశేషములతో మాషపరిమితిగ నిచ్చినయెడల అయిదువిధములైన ఎక్కిళ్లు, వాంతి, ఆయాసము, దగ్గు, అరోచకము, సమస్తమైన పైత్యవ్యాధులు, జీర్ణజ్వరము, అజీర్ణము, నోటిపూత, కంఠమందుమంట హృదయవ్యాధి, పాండువు, కామిర్లు, ఉన్మాదము, మూర్ఛరోగము, అపస్మారము, జ్వరము, మూత్రకృచ్ఛ్రము, ప్రమేహములు, వీర్యనష్టము, అశ్మరి, గ్రహణీరోగము, శూల, దప్పిక, కాళ్లయందును చేతులయందును మంట, ఇవి నిశ్చయముగ నశించును. ఇది వీర్యవృద్ధిని చేయును. ముసలితనమును వ్యాధులను పోగొట్టును. శరీర

పుష్టిని, ఆయురభివృద్ధిని, శరీరకాంతిని, కలిగించును. మహాసువర్ణసూర్యావర్తియని చెప్పబడును. పైత్యమును నశింపజేయుటకు దీనికంటె శ్రేష్ఠమైనది వేరొకటిలేదు.

మహాసువర్ణసూర్యావర్తి (వంటయోగము)

సీ॥ హేమభస్మమొకండు హేమమాక్షికమును కాంతమభ్రకము వైక్రాంత పవడ। భస్మముల్ మౌక్తికభస్మ వంగంబు టంకణభస్మ పరిశుద్ధగంధకంబు । రౌహిషశృంగంబు రససిందురంబును వెండిభస్మయు పాళ్లు రెండుగాను । పచ్చవరాటకభస్మంబు నాలుగు నాగసిందూరంబు నాల్గుపాళ్లు।ఇంగిలీకపుపాళ్లు నింపుగా పదునారు నిమ్మదాడిమఫలసీరములను। నారంగ పులిచింత సారంపు వారి నామలకమాదీఫలసలిలములను। దబ్బకాయలనీట నిబ్బరంబుగ నూరి తగినట్టి తామ్రపాత్రమున మందు। మాత్రలుగాఁజేసి మఱి వాలుకంబున నాల్గుజాములువండినయముగాను। తులితమౌతిప్పసత్తును కాకిదొండవిత్తులు పైడిపత్తివిత్తులును దంచి । ఔషధంబుకుసరియౌనట్లుగాదూచితొల్లిటిరసములతోడ నేడు।దివసంబులును నూరి దిటవుగాఁనందున మృగనాభిశశిఖండములను జేర్చి। కుంకుమంబును గల్పి కుప్పెలనమఱిచి రేపుమాపును గుంజరీతి గ్రోల। పైత్యకామిలములు పైత్యహృద్రోగముల్ పరిణామశూలల బాఱద్రోలు। మండతల్ మూర్ఛలు కందువుల్ రుధిరముల్ పైత్యదద్దురముల బాయజేయు।మేహముల్ దుస్తరదాహముల్ కరపాదదాహముల్ వహ్నులఁ దరిమివైచు। పైత్యకాకలు మహాపైత్యపైత్యపస్మారగదముల కృమిశూల గదలడంచు।పైత్యవాతములను పైత్యమేహంబుల పైత్యహిక్కల నెల్ల భస్మజేయు। మందాగ్నులను ఘోరమారుతమరిశస్సు పిచ్చులున్మాదముల్ బెఱికివైచు। మూత్రకృచ్ఛ్రలు బహుమూత్రముల్ కుష్ఠలు శోఫలు పాండువుల్ శూలలార్చు।జ్వరములుసన్నులు శ్వాసకాసంబులు శ్లేష్మముల్ గ్రహణుల చెండివైచు। వీర్యవృద్ధియొనర్చు నవార్యమైన। వంధ్యతలమాన్పు నశ్మరుల్ వదలఁజేయు। నరుచులను గూల్చు శోఫల నార్చివైచు। మహితకనకసూర్యావర్తి మహిని వెలయు॥

అ॥ బంగారభస్మ 1 భా, హేమమాక్షికభస్మ 2 భా, కాంతభస్మ 2 భా, అభ్రకభస్మ 2 భా, వైక్రాంతభస్మ 2 భా, పగడభస్మ 2 భా, ముత్యభస్మ 2 భా, వంగ

భస్మ 2 భా. టంకణభస్మ 2 భా, శు॥ గంధకము 2 భా, రుప్పీకొమ్ముభస్మ 2 భా. రససిందూరము 2 భా, వెండిభస్మ 2 భా, పచ్చగవ్వలభస్మ 4 భా, నాగసిందూరము 4 భా, శు॥ ఇంగిలీకము 16 భా, వీనిని నిమ్మకాయలు. దానిమ్మకాయలు, నారింజపండ్లు, ప్రత్తిచింత, ఉసిరికపండ్లు, మాదీఫలములు, దబ్బకాయలు, వీనియొక్క రసములతో నూరి కాసిమాత్రయందు మాత్రలుచేసి వాలుకాయంత్రమందు నాలుగుజాములు వండి తీయ వలయును. పిదప తిప్పసత్తు, కాకిదొండవి తేనములలోనిపప్పు, పమిడిపత్తివి తేనముల లోని పప్పు, వీనిని సమభాగములుగ గ్రహించి మెత్తగ దంచి పూర్వపుమందుతో సమానముగ తూచి దానితో కలిపి మొదటివియగు నిమ్మమొదలగువానియొక్క రసములతో నేడురోజులు నూరి యందు కస్తూరి, పచ్చకర్పూరము, కుంకుమపువ్వు, వీనిని కలిపి కుప్పెలను చేయవలయును. దీనిని ఉదయమందును, సాయంకాలమందును, గురి విందగింజపరిమితిగ సేవించినయెడల పైత్యకామిలు, పైత్యహృద్రోగములు. పరిణామ శూలలు, నపుంసకత్వము, మూర్ఛలు, కంఠాటు, రక్తవ్యాధులు, పైత్యదద్దుర్లు, మేహములు, మంటలు, కాళ్ళయందును చేతులయందును మంటలు, పైత్యకాకలు, మహాపైత్యములు, పైత్యములు, అపస్మారములు, కృమిశూలలు, పైత్యవాతములు, పైత్యమేహములు, పైత్యహిక్కలు, అగ్నిమాంద్యము. వాతవ్యాధులు, అర్శస్సు, పిచ్చిలు, ఉన్మాదములు, మూత్రకృచ్ఛ్రము, బహుమూత్రము, కుష్ఠములు, నంజులు, పాండువులు, శూలలు, జ్వరములు, సంనిపాతములు, ఆయాసములు, దగ్గులు, శ్లేష్మవ్యాధ్యులు, గ్రహణులు, ఇవి నశించును. ఇది వీర్యవృద్ధిని చేయును, వంధ్యతలు, అశ్మరులు, అరుచులు, శోఫలు, వీనిని హరించును. మహాసువర్ణసూర్యావర్తి యనబడును.

హుతాశనరసము

శ్లో॥ ఏకం చ దిగ్ద్వాదశభాగమానం యోజ్యం విషం టఙ్కణ మూషణం చ। హుతాశనో నామ హుతాశనస్య కరోతి వృద్ధిం కఫ వాతహన్తా॥

అ॥ శు॥ నాభి 1 భా, శు॥ టంకణము 8 భా, మిరియాలచూర్ణము 12 భా, వీనిని గ్రహింప (ఉదకముతో నూర)వలయును. ఇది హుతాశనరస మనబడును. జఠరాగ్నివృద్ధిని చేయును. కఫవ్యాధులను, వాతవ్యాధులను, హరించును.

హుతాశనరసము

శ్లో॥ గన్ధకటఙ్కాంశైకైకాన్విషమత్ర త్రిభాగకమ్। అష్టభాగం మరీచం చ జమ్బీరద్భిర్మర్దయేద్దినమ్॥ తద్వటీం ముద్గమానేన కృత్వా ఉష్ణోదకేన ప్రయోజయేత్। శూలారోచకగుల్మేషు విషూచ్యాం వహ్ని మాన్ద్యకే। అజీర్ణే సంనిపాతాద్యా శైత్యరోగే శిరోగదే ॥2॥

అ॥ శు॥ గంధకము 1 భా, శు॥ రసము 1 భా, శు॥ టంకణము 1 భా, శు॥

నాభి 8 భా, మిరియాలు 8 భా, వీనిని నిమ్మకాయలరసముతో నొకరోజు మర్దించి పెసరగింజలంత మాత్రలు చేయవలయును. వీనిని అల్లపురసముతో శూల, అరోచకము, గుల్మము, విషూచి, అగ్నిమాంద్యము, అజీర్ణము, సంనిపాతము మొదలగువ్యాధులు, శైత్యరోగములు, శిరోవ్యాధి, వీనియందియ్యవలయును.

హుతాశనరసము

శ్లో॥ ఏకాంశకాః పారదగన్ధటఙ్కాః కపర్దశఙ్ఖామృతగేహ ధూమాః। త్ర్యంశా ఇమేఽథో మరిచం త్రిభాంశం సంమర్దితం జమ్బీ రసేన గాఢమ్॥ 1 ॥ గుల్మోఽరోచకజాఠరాగ్నిసదనాజీర్ణం విషూచీం కఫమ్। జాడ్యం శీర్షసముద్భవం చ కసనం ముద్గప్రమాణా వటీ। లీఢార్ద్రస్య రసేన హన్తి కథితా నేతా న్నదార్ (బ్రహ్మణా। పూర్వం నిర్మితః ఏష యత్నశతైర్నామ్నా హుతాశో రసః ॥2॥

అ॥ శు॥ పాదరసము 1 భా, శు॥ గంధకము 1 భా, శు॥ టంకణము 1 భా, గవ్వలభస్మ 3 భా, శంఖభస్మ 3 భా, నాభి 3 భా, కత్తిధూపము 8 భా, మిరియాలు 8 భా. వీనిని నిమ్మకాయలరసముతో దృఢముగ మర్దించి పెసరగింజపరిమాణపు మాత్రను అల్లపురసముతో సేవించినయెడల గుల్మము, అరోచకము, అగ్నిమాంద్యము, అజీర్ణము, విషూచి, కఫము, శిరోరోగము, దగ్గు.ఈవ్యాధులు హరించును. ఇది బ్రహ్మచే పూర్వకాలమందనేకప్రయత్నములచే చెప్పబడినది. హుతాశనరస మనబడును.

వాతాగ్నికుమారరసము

శ్లో॥ పారదం గన్ధకం తుల్యం తాలకం తుల్యభాగకమ్। తామ్బూలీవారిణా మర్ద్యం మాసమేకం ప్రయత్నతః ॥ 1 ॥ తతః సూర్యపుటం కృత్వా పునరేవ చ మర్దయేత్। కాచకూప్యాం వినిక్షిప్య సికతాయన్త్రికే పచేత్ ॥2॥ స్వాఙ్గశీతలముద్ధృత్య హ్యనుపానవిశేషతః। సమస్త వాతరోగేషు జ్వరే జీర్ణే తథైవ చ ॥ 3 ॥ కాసే శ్వాసే క్షయే చైవ కఫరోగేషు యోజయేత్। శ్లేష్మజ్వరేషు సర్వేషు తథా శీతజ్వరేఽపి చ। నామ్నా ఖ్యాతశ్చ వాతాగ్నికుమారో ధరణీతలే ॥ 4 ॥

అ॥ శు॥ పాదరసము 1 భా, శు॥ గంధకము 1 భా, తాళకము $\frac{1}{4}$ భా, వీనిని తమలపాకులరసముతో నొకమాసము బాగుగ మర్దించి సూర్యపుటమువేసి మరల తమలపాకులరసముతో మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు వండి సాంగ శీతలమున తీయవలయును. దీనిని అనుపానవిశేషముతో సమస్తమైన వాతవ్యాధులు, జీర్ణజ్వరము, దగ్గు, వగర్పు, క్షయ, శ్లేష్మవ్యాధులు, సమస్తమైన శ్లేష్మజ్వరములు,

శీతజ్వరము. వీనియందియ్యవలయును. వాతాగ్నికుమారరసమనెడి పేరుతో భూమండలమందు ప్రసిద్ధమైనది.

శీతాంశురసము

శ్లో॥ కునటీం శుద్ధతాలం చ తద్యుగ్మం వ్యోషకం క్షిపేత్ । మర్దయేన్నిమ్బనీరేణ గుఞ్జాయుగ్మం తు సేవయేత్ ॥ 1 ॥ అనుపానం క్షౌద్రపథ్యే చోష్ణవారి తథార్ద్రికమ్ । శీతజ్వరం సంనిపాతం కామలాం పఞ్చగుల్మకమ్ ॥ 2 ॥ సర్వశ్వాసం చ కాసం చ హన్త్యుదరే పూర్వరూపకమ్ । సంనిపాతం తథా ఛర్దిం వాతాశీతిం చ పైత్తికాన్ ॥ 3 ॥ శూలం శూకమజీర్ణం చ నాభికుక్షిస్థశూలకమ్ । ఆధ్మానానాహవిష్టమ్భాన్ తాపం సర్వాఙ్గదాహకమ్ ॥ 4 ॥ జఙ్గమస్థావరవిషం హిక్కాం వై వహ్నిమాన్ద్యకమ్ । శోఫం చ భ్రమమూర్ఛే చ తిమిరం విద్రధిం హరేత్ ॥ 5 ॥ మర్దితో నిమ్బతోయేన లేపనాద్గజచర్మకమ్ । విసర్పమణ్డలే చైవ తుషాచర్మ వ్యపోహతి ॥ 6 ॥ సేవనం లేపనం కుర్యాద్వేధత్వా గ్రన్థికేఽర్బుదే । లేపితో దన్తరోగాంశ్చ జిహ్వానేత్రరుజస్తథా ॥ 7 ॥ అర్కపత్రరసైః కర్ణే కర్ణరోగస్య నాశకః । నిర్గుణ్డీముశ్రితో నస్యే హ్యపస్మారం శిరోరుజమ్ ॥ 8 ॥ అఞ్జనం సర్షపసమం నేత్రరోగవినాశకమ్ । మాషమాత్రో సంనిపాతాన్ కామలాం శీతకం జ్వరమ్ ॥ 9 ॥ ధనుర్వాతం హరేత్ భూతాన్ శేషరోగేషు కా కథా । భాషితో రేవణేనైవ రసః శీతాంశునామకః ॥ 10 ॥

అ॥ శు॥ మణిశిల 1 భా, శు॥ తాళకము, 1 భా, త్రికటుచూర్ణము 2 భా, వీనిని ఖల్వమందుంచి వేపచెక్కరసముతో మర్దింపవలయును. దీనిని తేనె, కరక్కాయల రసము, వేడినీళ్ళు, అల్లపురసము, వీనియొక్క అనుపానములతో రెండుగురివిందగింజల పరిమితిగ సేవించినయెడల శీతజ్వరము, సంనిపాతజ్వరము, కామిర్లు, అయిదువిధములైన గుల్మములు, సమస్తమైన శ్వాసలు, కాస, ఉదరరోగముయొక్క పూర్వరూపములు, సంనిపాతము, వాంతి, ఎనుబదివాతములు, పైత్యవ్యాధులు, శూల, శూకదోషము, అజీర్ణము, బొడ్డునందలినొప్పి, కడుపునందలినొప్పి, కడుపుబ్బరము, ఆనాహము, విష్టంభము, తాపము, సమస్త శరీరమందు మంటగనుండుట, జంగమవిషము, స్థావరవిషము, ఎక్కిళ్లు, అగ్నిమాంద్యము, నంజు, భ్రమ, మూర్ఛ, తిమ్మెర్లు, విద్రధి, ఇవి హరించును. వేపాకురసముతో అరగదీసి లేపనముచేసినయెడల గజచర్మము, విసర్పము, మండలకుష్ఠము, చర్మము పొట్టువలెనూడుట, ఇవి హరించును. కత్తివాల్లువేసి లేపనముచేసి లోనికికూడపుచ్చుకొనినయెడల గ్రంథి, అర్బుదము, ఇవి నశించును. లేపనము చేసిన యెడల దంతరోగములు, జిహ్వారోగములు, నేత్రరోగములు, ఇవిహరించును. జిల్లేడాకురసముతో చెవిలోపోసినయెడల కర్ణరోగములు హరించును. వావిలాకురసముతో

కలిపి నస్యము చేయించినయెడల అపస్మారము, శిరోరోగములు, ఇవి హరించును. కన్నులయందు ఆవగింజంత కలికము వేసినయెడల నేత్రరోగములు హరించును. ఇది మాషపరిమితిగ నుపయోగింపబడి సంనిపాతములు, కామిర్లు, శీతజ్వరము, ధనుర్వాతము, భూతవ్యాధులు, వీనినే హరించుచుండగ నితరవ్యాధులను హరించునని చెప్ప నవసరము లేదు. ఇది రేవణునిచే చెప్పబడినది. శీతాంశురసమని చెప్పబడును.

సువర్ణపుష్పరసాయనము

శ్లో॥ ద్విభాగం పారదం శుద్ధం గన్ధకం చ తథావిధమ్ । రజతం చ తథా వఙ్గమేకభాగం తదర్ధకమ్ ॥ 1 ॥ సువర్ణం చైవ ఘటకీం టఙ్కణం చ తథావిధమ్ । ద్విభాగం నవసారం చ మర్దయిత్వా భిషగ్వరైః ॥ 2 ॥ కాచకూప్యాం వినిక్షిప్య వాలుకాయన్త్రికే పచేత్ । స్వాఙ్గశీతలముద్ధృత్య భక్షయేచ్చ నిరన్తరమ్ ॥ 3 ॥ మణ్డలం మణ్డలార్ధం వా గుఞ్జాద్వయపరిమాణతః । అశ్మరీం మూత్రకృచ్ఛ్రం చ సర్వమేహాన్నికృన్తయేత్ ॥ 4 ॥ దేహపుష్టికరం నౄణాం పుత్రప్రసవకారణమ్ । వీర్యవృద్ధిం బలాధిక్యం కురుతే నాత్ర సంశయః ॥ 5 ॥ మహారాజోపచారేణ పథ్యం దద్యాద్యథావిధి । పూజ్యపాదేన కథితం స్వర్ణపుష్పరసాయనమ్ ॥ 6 ॥

అ॥ శు॥ రసము 2 భా, శు॥ గంధకము 2 భా, వెండిభస్మ 1 భా, వంగభస్మ 1 భా, సువర్ణభస్మ $\frac{1}{2}$ భా, పటిక $\frac{1}{2}$ భా, శు॥ టంకణము $\frac{1}{2}$ భా, నవాసారము 2 భా, వీనిని మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు వండి స్వాంగశీతలమున తీయవలయును. దీనిని మండలముగాని అర్ధమండలముగాని విడువకుండ రెండు గురివిందగింజలపరిమితిచొప్పున సేవించినయెడల అశ్మరి, మూత్రకృచ్ఛ్రము, సమస్తమైన మేహములు, ఇవి నశించును. ఇది శరీరపుష్టినిచేయును. పుత్రసంతానము కలుగుటకు కారణముగనుండును. వీర్యవృద్ధిని, బలవృద్ధిని, నిశ్చయముగ చేయును. దీనిని సేవించునప్పుడు మహారాజులకుచేయు నుపచారమునుచేయుచు పథ్యాహారమును యథావిధిగ నియ్యవలయును. ఇది పూజ్యపాదునిచే చెప్పబడినది, సువర్ణపుష్పరసాయన మనిచెప్పబడును.

జ్వరాంకుశరసము

శ్లో॥ సూతం గన్ధం విషం తుల్యం ధూర్తబీజం త్రిభిస్సమమ్ । చతుర్ణాం ద్విగుణం వ్యోషం చూర్ణయేద్దినమాత్రకమ్ ॥ 1 ॥ జమ్బీరస్య రసైర్మర్ద్యమూర్ద్రికస్య ద్రవేణ చ । గుఞ్జాద్వయం ప్రదాతవ్యం వాతజ్వరహరః పరమ్ ॥ 2 ॥ అయం జ్వరాఙ్కుశో నామ్నా సర్వజ్వరవినాశకః । ఐకాహికం ద్వ్యాహికం చ త్ర్యాహికం చాతురాహికమ్ । త్రిదోషజం

వా విషమం హన్తి సత్యం న సంశయః ॥ 3 ॥

అ॥ శు॥ రసము 1 భా, శు॥ గంధకము 1 భా, శు॥ నాభి 1 భా, శు॥ ఉమ్మెత్త విత్తులు 3 భా, త్రికటుకములు 12 భా, వీనిని చూర్ణించి నిమ్మకాయరసము, అల్లపు రసము, వీనితో నొకరోజు మర్దింపవలయును. దీనిని రెండుగురివిందగింజల పరిమితిగ నిచ్చినయెడల వాతజ్వరము హరించును. ఇది జ్వరాంకుశరస మని చెప్పబడును. సమస్త జ్వరములను హరింపజేయును. ఐకాహికజ్వరము ద్వ్యాహికజ్వరము, త్ర్యాహిక జ్వరము, చాతుర్థికజ్వరము, త్రిదోషజ్వరము, విషమజ్వరము, వీనిని నిశ్చయముగ హరింపజేయును.

మహాజ్వరాంకుశరసము

శ్లో॥ పారదో గన్ధకస్తామ్రం హిఙ్గులస్తాలమేవ చ। లోహం వఙ్గం మాక్షికశ్చ ఖర్పరశ్చ మనశ్శిలా ॥1॥ మృతాభ్రకం గైరికం చ టఙ్కణో దన్తిబీజకమ్। సర్వాణ్యేతాని తుల్యాని చూర్ణయిత్వా విభావయేత్ ॥2॥ జమ్బీరవిజయాచిత్రవిజయాతిన్త్రిణీరసైః। ప్రత్యేకం దినత్రయం రౌద్రే నిర్జనే ఖల్వగహ్వరే ॥3॥ చణమాత్రవటీః కృత్వా ఛాయాశుష్కాశ్చ కారయేత్। మహాగ్నిజననీ చైషా సర్వజ్వరవినాశనీ ॥4॥ ఏకజం ద్వన్ద్వజం చైవ చిరకాలసముద్భవమ్। ఐకాహికం ద్వ్యాహికం చ తథా చ త్ర్యాహికం జ్వరమ్ ॥5॥ చాతుర్థికం తథాత్యుగ్రం జలదోషసముద్భవమ్। సర్వాన్ జ్వరాన్నిహన్త్యాశు భాస్కరస్తిమిరం యథా ॥6॥ నాతః పరతరం కిఞ్చిజ్జ్వరనాశకభేషజమ్। మహాజ్వరాఙ్కుశో నామ రసోఽయం మునిభాషితః ॥7॥

అ॥ శు॥ పాదరసము, శు॥ గంధకము, తామ్రభస్మ, శు॥ ఇంగిలీకము, శు॥ తాళకము, లోహభస్మ, వంగభస్మ, మాక్షికభస్మ, శు॥ కపరి, శు॥ మణిశిల, అభ్రక భస్మ, శు॥ కావిరాయి, శు॥ వెలిగారము, శు॥ నేపాళములు, వీనిని సమభాగములుగ గ్రహించి నూరి నిమ్మకాయలు, తులసి, చిత్రమూలము, గంజాయి, చింతాకు, వీని యొక్కరసములతో భయంకరమైనట్టియు, నిర్జనమైనట్టియు, ప్రదేశమందు ఖల్వములో మూడురోజులుభావనచేసి సెనగగింజలంత మాత్రలను చేసి నీడను ఎండింపవలయును. ఈ మాత్రనుపయోగించినచో నధికమగు అగ్నిదీప్తి కలుగును. సమస్తజ్వరములును నశించును. ఏకదోషజ్వరము, ద్వంద్వజజ్వరము, చిరకాలముక్రిందట జనించినజ్వరము, ఐకాహిక జ్వరము, ద్వ్యాహికజ్వరము, త్ర్యాహికజ్వరము, చాతుర్థికజ్వరము, అత్యుగ్రమైన జ్వరము, జలదోషముచే జనించిన జ్వరము, వీనిని హరింపజేయును. సూర్యుడు చీకటినివలె నిది సమస్తజ్వరములనుహరింపజేయును. ఇంతకంటెను శ్రేష్ఠమైనజ్వరనాశకమగుమందు వేరొకటి లేదు. మహాజ్వరాంకుశ మని చెప్పబడును. ఇది మునీశ్వరులచే చెప్పబడినది.

లోకనాథరసము

శ్లో॥ వరాటతుల్యమానేన [illegible] తదర్ధం తీక్ష్ణలోహకమ్। తత్పాదాంశం మృతం సూతం సూతాద్ద్విగుణగన్ధకమ్ ॥1॥ ఖల్వోదరే వినిక్షిప్య మర్దయేద్దినసప్తకమ్। వర్షాభూమూలతోయేన వజ్రవల్లీరసేన చ ॥ 2॥ వాసాసాతిలకాభ్యాం చ చిత్రమూలేన మర్దయేత్। గోలకాన్ శ్వేతపే శోష్య దినాన్తం తు వినిక్షిపేత్ ॥3॥ శరావయోస్తు సంపుట్య గర్తే కుక్కుటాఖ్యపుటే పచేత్। సూక్ష్మచూర్ణం తతః కృత్వా తత్సమం మారిచం క్షిపేత్ ॥ 4 ॥ భావ్యం చానన్తరతైలం చైవ నాగవల్ల్యార్ద్రయోస్తథా। భృఙ్గరాజస్య నిర్గుణ్డ్యా ముణ్డ్యా [illegible] సేన వై ॥ 5 ॥ త్రిఫలాయా రసేనైవ ఛాయాశుష్కం తు కారయేత్। నిష్కార్ధం మధునా లేహ్యం యామే యామే చ లేహయేత్ ॥ 6 ॥ క్షయం క్షయకృశం వ్యాధీన్వాతపిత్తకఫోద్భవాన్। కాసశ్వాసప్రతిశ్యాయశోఫపాణ్డుగదాదికాన్ ॥ 7 ॥ హలీమకం చాస్థిగతం వినిహన్తి తథా జ్వరమ్। దీపనం వీర్యవృద్ధిం చ కారయేన్నాత్ర సంశయః। లోకనాథరసో నామ శమ్భునా పరికీర్తితః ॥ 8 ॥

అ॥ గవ్వలభస్మ 1 భా, మాండూరభస్మ 1 భా, తీక్ష్ణలోహభస్మ $\frac{1}{2}$ భా, సూత (రస) భస్మ $\frac{1}{8}$ భా, శు॥ గంధకము $\frac{1}{4}$ భా, వీనిని ఖల్వమందుంచి గలిజేరువేళ్లు, నల్లేరు, అడ్డసరము, సాంబరేణాకు, చిత్రమూలము, వీనియొక్కరసములతో మూడు రోజులు మర్దించి మాత్రలు (ఉండలు) చేసి ఎండయందొకరోజు ఎండించి మూకుళ్ల యందుంచి మందాగ్నిచే కుక్కుటపుటమందు పక్వముచేసి పిదప మెత్తగ చూర్ణము చేసి యామందుకు సమానపరిమితిగల మిరియాలచూర్ణమును కలిపి తమలపాకులు, అల్లము, గుంటగలగర, వావిలి, బోడతరము, మునగచెక్క, త్రిఫలములు, వీని యొక్క రసములతో భావనచేసి నీడయందెండించవలయును. దీనిని అర్ధనిష్కపరి మితిగ తేనెతో ప్రతిజామునందును సేవింపుచుండినయెడల క్షయ, క్షయచే కలిగిన శరీరకృశత్వము, వాతపిత్తకఫములవలన కలిగినవ్యాధులు, దగ్గు, ఉబ్బసము, జలుబు, నంజు, పాండురోగము మొదలగు వ్యాధులు, హలీమకము, అస్థిగతజ్వరము, ఇవి హరించును. అగ్నిదీప్తియు, వీర్యవృద్ధియు, నిశ్చయముగ కలుగును. ఇది లోకనాథరస మని ప్రసిద్ధమైనది. శివునిచే చెప్పబడినది.

మహాలోకనాథరసము

శ్లో॥ శుద్ధో బుభుక్షితస్సూతో భాగద్వయమితో భవేత్। తథా గన్ధస్య

భాగౌ ద్వౌ కర్త్యాత్కజ్జలికాం తయోః ॥1॥ సూతాచ్చతుర్గుణేష్వేవ కపర్దేషు వినిక్షిపేత్ । భాగైకం టంకణం మర్ద్యం గోక్షీరేణ విరోధయేత్ ॥ 2 ॥ తథా శఙ్ఖస్య ఖణ్డానాం భాగానష్టౌ ప్రకల్పయేత్ । క్షిపేత్సర్వం పుటస్యాన్తశ్శరావ్యాన్తశ్శరావయోః । గర్తే హస్తోన్నతే క్షిప్త్వా పచేద్గజపుటేన చ ॥ 3 ॥ స్వాఙ్గశీతం సముద్ధృత్య పేషయేత్సర్వమేకతః । షడ్గుఞ్జాసంమితం చూర్ణమనుపానవిశేషతః ॥ 4 ॥ క్షయం తథాతిసారం చ శ్వాసం కాసమరోచకమ్ । అజీర్ణం గ్రహణీదోషమామం శూలమథాపి చ ॥ 5 ॥ శ్లేష్మజాన్వివిధాన్ రోగాన్నాశయేన్నాత్ర సంశయః । లోకనాథరసో నామ్నా సర్వరోగాన్వినాశయేత్ ॥ 6 ॥

అ॥ శుద్ధిచేయబడి బుభుక్షితంబైన గంధకాస్త్రకొవలలను జీర్ణింపచేయబడిన పాదరసము 2 భా, శు॥ గంధకము 2 భా, ఈరెండిటియొక్క కజ్జలిని 8 భాగముల గవ్వలయందుంచి 1 భాగము టంకణమును ఆవుపాలతో నూరి దీనితో గవ్వలయొక్క ముఖములను మూసి యీగవ్వలను, 8 భాగముల శంఖపుముక్కలను, మూకుళ్ళయందుంచి శీలయిచ్చి మూరప్రమాణముగల గోతియందుంచి గజపుటము వేసి స్వాంగశీతలమున తీసి యన్నిటిని కలిపి యేకముగ నూరవలయును. ఇది అనుపానవిశేషములతో ఆరుగురివింద గింజలపరిమితిగ సేవించబడి క్షయ, అతిసారము, ఆయాసము, దగ్గు, అరుచి, అజీర్ణము, గ్రహణిదోషము, ఆమదోషము, శూల, సమస్తమైన శ్లేష్మవ్యాధులు, వీనిని నిశ్చయముగ నశింపజేయును. మహాలోకనాథరసమని చెప్పబడును. సమస్తవ్యాధులను నశింపజేయును,

సువర్ణలోకనాథరసము

సీ॥ కాంచనభస్మంబుగరిమొక్కపాలును పారదంబును రెండుపాళ్లు
గాను । వరగంధకము మూడు వత్సనాభము నాల్గు ఖడ్గలోహంబైదు
కాంతమాఱు। మాండూరమారును మఱిదరదము నేడు నేడుసిందూరమై
దభ్రకంబు । శుద్ధటంకణమారు సొంపుగా గ్రహియించి త్రిఫలరసమున
తెల్ల తెగడనీట । వారాహిరసమున వావిలిరసమున చింతాకురసమున
శిగ్రుకంద।రసమునను మ్మెత్తరసమునజిల్లేడుక్షీరసంబున బ్రాహ్మినీట।
తెలిపునర్నవనీట కలగరాకురసాన చేదుపుచ్చరసంబుచేర్చియింక।సాం
బరాణిరసంబు శైఖరికరసంబు నల్లేరురసముతో నయముగాను ।గొబ్బి
వేళ్లరసాన కూతురుబుడమాకురసమున వరగోగురసముతోడ।నొక్కొ
క్కదానిచేనొక్కొక్కదివసంబు మర్దించి కుప్పెనమర్చి మఱియు।వాలుకా
యంత్రాన మేలుగ నాల్గుయామములు గంధము జీర్ణమగువఱకును।

వండి కుక్కుటస్సైరిభంబు కోతిమయూరచేపచేమల నందు జేర్చి పిదప।
తొల్లిటిరసములతో మనెనిమిదివాసరంబులు నూరి వల్లమాత్ర।త్రిఫల
కషాయాన దినిన శోఫలక్షంగు రాజయక్ష్మలు పాండు రాజి యడగు।
మారుతంబులు నగ్నిమాంద్యముల్ షండతల్ శ్వాసకాసములు
మూర్ఛలు నడంగు । కామిలాముల నెల్లను గండడంచు । సూతికా
వాతశూలముల్ సొక్కజేయు । సన్నిపాతజ్వరంబుల సమయజేయు ।
ధరను లోకనాథరసము తథ్యముగను॥

అ॥ బంగారుభస్మ 1 భా, శు॥ పాదరసము 2 భా, శు॥ గంధకము 3 భా, శు॥ నాభి 4 భా, ఖడ్గలోహభస్మ 5 భా, కాంతలోహభస్మ 6 భా, మాండూరభస్మ 6 భా, శు॥ ఇంగిలీకము 7 భా, రససిందూరము 7 భా, అభ్రకభస్మ 5 భా, శు॥ టంకణము 6 భా, వీనిని త్రిఫలములు, తెగడ, నేలతాడి, వావిలి, చింతాకు, మునగవేళ్లు, ఉమ్మెత్త, జిల్లేడాకు, సరస్వతీయాకు, తెల్లగలిజేరు, గుంటగలగర, వెఱ్ఱిపుచ్చకాయలు, సాంబ్రాణాకు, ఉత్తరేణి, నల్లేరు, గొబ్బివేళ్లు, కూతురుబుడమాకు, అవరగోగు, వీని యొక్క రసములతో ప్రత్యేకముగ నొక్కొకదినము మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు నాలుగుజాములు గంధకము జీర్ణమగునట్లుగ వండి తీసి కోడి, దున్నపోతు, కోతి, నెమలి, చేప, వీనియొక్క పేగులను చేర్చి మొదటిరసములతో పదునెనిమిది రోజులు నూరవలయును. దీనిని వల్లపరిమితిగ త్రిఫలాకషాయముతో సేవించినయెడల నంజు, రాజయక్ష్మ, పాండువు, వాతవ్యాధులు, అగ్నిమాంద్యము, నపుంసకత్వము, శ్వాస, దగ్గు, మూర్ఛ, కామిల్ల, సూతికావాతము, శూల, సంనిపాత జ్వరము, ఇవి నశించును. ఇది సువర్ణలోకనాథరస మనబడును.

అభ్రకయోగము

శ్లో॥ నిశ్చన్ద్రిమాభ్రికం భస్మ సవరారజనీరజః । మధునా లీఢమచిరాత్ప్రమేహాన్వినివర్తయేత్ ॥ 1 ॥

అ॥ చంద్రికలేని అభ్రకభస్మను త్రిఫలాచూర్ణము, పసుపుచూర్ణము, వీనితో కూడ చేర్చి తేనెతో కలిపి, సేవించినయెడల ప్రమేహములు వెంటనే నివర్తించును.

లోహరసాయనము

శ్లో॥ రసం చ తీక్ష్ణలోహం చ భాగమేకం ప్రకల్పయేత్ । గన్ధకం చ ద్విభాగం చ ఖల్వమధ్యే వినిక్షిపేత్ ॥ 1 ॥ సహదేవీవజ్రివల్లీకన్యార్కత్రిఫలారసైః । గోమూత్రేణ చ సంమర్ద్య కాచకూప్యాం వినిక్షిపేత్ ॥ 2 ॥ వాలుకాయన్త్రకే పాచ్యమగ్నిత్రయవిభాగతః । గతోష్ణకం

తథోత్థైస్త్రిఫలాక్వాథైర్దేవ రసైః పునః ॥ 3 ॥ మర్దయేదర్ధమాసం చ గుఞ్జా ద్వయనిషేవణాత్ । శోఫం పాణ్డుం క్షయం శూలమజీర్ణం కామలాం తథా ॥ 4 ॥ జీర్ణజ్వరం తథాధ్మానం కఫవాతగదాంస్తథా । నాశయత్యేవ క్షిప్రం చ నామ్నా లోహరసాయనమ్॥ 5 ॥

అ॥ శు॥ రసము 1 భా, ఖడ్గలోహభస్మ 1 భా, శు॥ గంధకము 2 భా, వీనిని ఖల్వమందుంచి సహదేవి, నల్లేరు, కలబంద, జిల్లేడు, త్రిఫలములు, వీనియొక్క రసములతోడను గోమూత్రముతోడను మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు మందమధ్యమతీక్ష్ణాగ్నులచే వండి చల్లారినపిదప తీసి పూర్వపురసములతో మరల అర్ధమాసము మర్దింపవలయును. దీనిని మూడుగురివిందగింజల పరిమితిగ సేవించినయెడల నంజు, పాండువు, క్షయ, శూల, అజీర్ణము, కామిర్లు, జీర్ణజ్వరము, కడుపుబ్బరము, కఫవ్యాధులు, వాతవ్యాధులు, ఇవి వెంటనే నశించును. లోహరసాయనమని చెప్పబడును.

ఆనందభైరవరసము

శ్లో॥ హిఙ్గులం చ చతుర్భాగం టఙ్కణం వసుసంమితమ్ । కణాం చ వత్సనాభం చ ప్రత్యేకమినసఙ్ఖ్యయా ॥ 1 ॥ ఆర్ద్రకస్య రసేనైవ మాసాని త్రీణి మర్దయేత్ । ఆర్ద్రకస్య రసేనైవ గుఞ్జామాత్రం ప్రదాపయేత్ । సర్వేషు సంనిపాతేషు రసో హ్యానన్దభైరవః ॥ 2 ॥

అ॥ శు॥ ఇంగిలీకము 4 భా, శు॥ టంకణము 8 భా. పిప్పళ్లు 12 భా, శు॥ నాభి 12 భా, వీనిని అల్లపురసముతో మూడుమాసములు మర్దింపవలయును. దీనిని అల్లపు రసముతోడనే యొకగురివిందగింజపరిమితిగ సమస్తమైన సంనిపాతములయందు నియ్యవలయును. ఆనందభైరవరసమని చెప్పబడును.

ఆనందభైరవరసము

శ్లో॥ హిఙ్గులం చ విషం వ్యోషం మరిచం టఙ్కణం కణామ్ । మాతులుఙ్గరసైర్మర్ద్యం చతుర్మాసం ప్రయత్నతః ॥ 1 ॥ కాసే శ్వాసే క్షయే గుల్మే ప్రమేహే విషమజ్వరే । తృష్ణాయాం గ్రహణీరోగేఽప్యజీర్ణే సంనిపాతకే । గుఞ్జైకం తు ప్రదాతవ్యో రసో హ్యానన్దభైరవః ॥ 2 ॥

అ॥ శు॥ ఇంగిలీకము, శు॥ నాభి, త్రికటుకములు, మిరియాలు, శు॥ టంకణము, పిప్పళ్లు, వీనిని సమభాగములుగ గ్రహించి మాదీఫలరసముతో నాలుగుమాసములు బాగుగ మర్దింపవలయును. దీనిని కాస, శ్వాస, క్షయ, గుల్మము, ప్రమేహములు, విషమజ్వరము, దప్పిక, గ్రహణీరోగము, అజీర్ణము, సంనిపాతము, వీని

యందు ఒకగురివిందగింజపరిమితిగ నియ్యవలయును. ఇది ఆనందభైరవరస మని చెప్పబడును.

ఆనందభైరవరసము

శ్లో॥ దరదం వత్సనాభం చ మరిచం టఙ్కణం కణామ్ । చూర్ణయేత్సమభాగేన జామ్బీరేణ విమర్దయేత్ ॥ 1 ॥ షణ్మాసం తు దృఢం చైవ రసో హ్యానన్దభైరవః । గుఞ్జైకం వా ద్విగుఞ్జం వా బలం జ్ఞాత్వా ప్రయోజయేత్ ॥ 2 ॥ మధునా లేహయేచ్చాను కుటజస్య ఫలం త్వచమ్। చూర్ణితం కర్షమాత్రం తు త్రిదోషోత్థాతిసారజిత్ ॥ 3 ॥ దధ్యన్నం దాపయేత్పథ్యం గవ్యాజ్యం తక్రమేవ చ । పిపాసాయాం జలం శీతం విజయా చ హితా నిశి॥ 4 ॥

అ॥ శు॥ ఇంగిలీకము, శు॥ నాభి, మిరియాలు, శు॥ టంకణము, పిప్పళ్లు, వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి నిమ్మకాయరసముతో ఆరునెలలు దృఢముగ మర్దింపవలయును. ఇది ఆనందభైరవరసమని చెప్పబడును. దీనిని ఒకగురివింద గింజ పరిమితిగగాని రెండుగురివిందగింజల పరిమితిగగాని రోగియొక్క బలమును తెలిసికొని యిచ్చి వెంటనే కొడిశపాలయొక్క విత్తులచూర్ణము, పట్టచూర్ణము, వీనిని తేనెతో కర్షపరిమితిగ నిచ్చినయెడల త్రిదోషములవలన కలిగిన అతిసారము నశించును. దీని నిచ్చినప్పుడు పెరుగుఅన్నము, ఆవునెయ్యి, ఆవుమజ్జిగ, వీనిని పథ్యముగ నియ్యవలయును. దప్పిక అయినయెడల చల్లనినీటిని యియ్యవలయును. రాత్రియందు గంజాయియాకును ఇచ్చుట మంచిది.

వంగభస్మప్రయోగము

శ్లో॥ వఙ్గం శిలాజతుయుతం తు మతం ప్రమేహే।జాతీఫలార్కకరహాటలవఙ్గయుక్తమ్।ధాతుక్షయే దుర్బలనష్టశుక్రయో।రభ్రేణ యుక్తం తు సుతప్రదం స్యాత్ ॥1॥ శ్లో॥ శాల్మలీత్వగ్రసోపేతం సక్షౌద్రరజనీరజః । వఙ్గభస్మ హరేన్మేహాన్పఞ్చానన ఇవ ద్విపాన్ ॥3॥ గుడూచీసారమధునా వఙ్గభస్మ ప్రమేహజిత్ । నాగభస్మ తథైవాపి సర్వమేహవినాశకమ్॥4॥

అ॥ వంగభస్మను శిలాజతుతో కూడ ప్రమేహమందియ్యవలయును. జాజికాయలు, జిల్లేడు, తామరదుంప, లవంగములు, వీనితో ధాతుక్షయ, దౌర్బల్యము, శుక్లనష్టము, వీనియందియ్యవలయును. అభ్రకభస్మముతో నిచ్చినయెడల పుత్రసంతానము కలుగును. బూరుగచెక్కరసముతోడను, తేనె పసుపుచూర్ణము వీనితోడను, ఇచ్చిన

యొడల సింహము ఏనుగులనువలె ప్రమేహములను హరించును. తిప్పసత్తు, తేనె,వీనితో ప్రమేహములను హరించును, ఈవిధముగనే సీసభస్మకూడ ప్రమేహములనుహరించును.

నవగ్రహి

శ్లో॥ గౌరీశిలాహిఙ్గులగన్ధకాంశ్చ రసం చ గోదన్తమయూరతుత్థే। తాలం శిలాం ఖర్పరసంయుతాం చ సామ్యేన కృత్వా నవ ఖల్వమధ్యే।సుకారవేల్లీరసనిమ్బతోయైర్విమర్దయేత్సార్ధదినం చ గాఢమ్॥1॥

శ్లో॥ కాచకుమ్భే తతః క్షిప్త్వా వాలుకాయాం చ పాచయేత్ । సర్వ రోగేషు దాతవ్యశ్చానుపానవిశేషకైః॥ 2 ॥

ఆ॥ శు॥ గౌరీపాషాణము, శు॥ ఇంగిలీకము, శు॥ గంధకము, శు॥ పాదరసము, శు॥ తాళకము, శు॥ మైలతుత్థము, శు॥ పింపతాళకము, శు॥ మణిశిల, శు॥ కఘరి, ఈ తొమ్మిదింటిని సమభాగములుగ గ్రహించి ఖల్వమందుంచి కాకరాకు రసముతోడను, వేపాకురసముతోడను, ఒకటిన్నరరోజు దృఢముగ మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు వండవలయును. దీనిని సమస్తవ్యాధులయందును అనుపానవిశేషములతో నియ్యవలయును.

లక్ష్మీవిలాసము (సూతికలకు సర్వవాతములకు)

వ॥ శు॥ ఇంగిలీకమును చిత్రమూలరసముతో నూరి ఎండించి కోడిగ్రుడ్లపెంకులయందుంచి యొకకుండలో ఇసుక పోసి యందు నాకోడిగుడ్లపెంకులను కంఠము వరకు మునుగునట్లు పెట్టి యొకజాము వండవలయును. ఔషధము పక్వమై గట్టిపడును.

లక్ష్మీవిలాసము (ప్రకారాంతరము)

వ॥ శు॥ ఇంగిలీకమును కోడిగుడ్లయందలి తెల్లసొనతో మర్దనచేసి కుప్పెలుకట్టి బాగుగ ఆరనిచ్చి కోడిగ్రుడ్లలో తెల్లసొనమాత్రముంచి యందు నీకుప్పెలనుంచి వరిపిండితో మూతమూసి డోలాయంత్రమందు సున్నపునీటిలో నొకజాము వండవలయును.

అరచిన్నము మోతాదుచొప్పున తమలపాకులరసముతో రెండు పూటలయందు నియ్యవలయును.

గుణములు:—సూతికావాతములు, సమస్తవాతవ్యాధులు, జ్వరములు, చంటిపిల్లలకు కలుగు శ్లేష్మవ్యాధులు, మొదలగువానిని నశింపజేయును.

కస్తూరిమాత్రలు (4 వ రకము)

వ॥ కస్తూరి 1 భా, మిరియాలచూర్ణము 1 భా, గోరోచనము 1 భా, రససిందూరము 1 భా, పిప్పళ్ళచూర్ణము 1 భా, అక్కలకర్రచూర్ణము 1 భా, శు॥ ఇంగిలీకము 1 భా, వీనిని తమలపాకులరసముతో మర్దించి మాత్రలను కట్టవలయును.

కస్తూరిమాత్రలు (3 వ రకము)

వ॥ శు॥ పాదరసము 1 భా, శు॥ గంధకము 1 భా, వీనిని మొదట మెత్తగా నూరి కజ్జలిచేసి పిదప శు॥ రసకర్పూరము 1 భా, గోరోచనము 1 భా, శు॥ ఇంగిలీకము 1 భా, శు॥ నాభిచూర్ణము 1 భా, మిరియాలచూర్ణము 1 భా, రససిందూరము 1 భా, శుంఠిచూర్ణము 1 భా, కస్తూరి 1 భా, వీనిని కలిపి తమలపాకులరసముతోడను, మిరియాలరసముతోడను, నూరి మాత్రలు కట్టవలయును.

కస్తూరిమాత్రలు (2 వ రకము)

వ॥ పావుదారు 1 భా, జున్ను 1 భా, శు॥ రసకర్పూరము 1 భా, శు॥ ఇంగిలీకము 1 భా, గోరోచనము 1 భా, రససిందూరము 1 భా, లవంగములచూర్ణము 1 భా, మిరియాలచూర్ణము 1 భా, రొయ్యిఎకి 1 భా, శు॥ నాభిచూర్ణము 1 భా, కస్తూరి 1భా, వీనిని మిరియాలరసముతోగాని చిత్రమూలకషాయముతోగాని మర్దించి మాత్రలు కట్టవలయును.

కస్తూరిమాత్రలు (1 వ రకము)

వ॥ శు॥ రసకర్పూరము 1 భా, రససిందూరము 1 భా, సన్నిపాతభైరవి 1 భా, జున్ను 1 భా, శు॥ ఇంగిలీకము 1 భా, శు॥ నాభిచూర్ణము 1 భా, వాతరాక్షసము 1 భా, పావుదారు 1 భా, గోరోచనము 1 భా, కస్తూరి 1 భా, వీనిని మునగచెక్కరసముతోగాని చిత్రమూలరసముతోగాని నూరి మాత్రలు కట్టవలయును.

గుణములు:—అజీర్ణము, వాతప్రకోపము, శ్లేష్మప్రకోపము, అతిసారము, కాళ్లుచేతులుచల్లపడుట, చెమటలు కలుగుట, సూతికావాతము, పక్షవాతము, జ్వరము, మొదలగు వ్యాధులను బోగొట్టి వాతమును నశింపజేసి వేడిని కలిగించును. మరియు నివి చంటిపిల్లలకు కలుగు ఎగరొప్పు, డొక్కలెగరవేయుట, దగ్గు, అజీర్ణవిరేచనములు, జ్వరము, శ్లేష్మప్రకోపము, జలుబు, మాంద్యము, వాతవ్యాధులు, కడుపుబ్బరము, వాంతులు, మొదలగువ్యాధులను నశింపజేసి చక్కనివేడిని కలిగించును.

విజయసిందూరము

వ॥ నాగభస్మ 3 భా, వంగభస్మ 3 భా, రజతభస్మ 3 భా, పాదరసము 3 భా, శు॥ గంధకము 18 భా, వీనిని కలుబందరసముతోడను, గంజాయిఆకురసముతోడను,

నూరి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు వండి స్వాంగశీతలమునతీసి మొదటి రసములతో మర్దింపవలయును. దీని ననుపానవిశేషములతో సేవించినయెడల ఉడుకు (మేహ) వ్యాధులు, శుక్లనష్టము, బలహీనము, తెల్లబట్ట, ఎఱ్ఱబట్ట, సెగవ్యాధులు, మూత్రకృచ్ఛ్రము, అతిమూత్రము, మొదలగు వ్యాధులు నశించును. వీర్యవృద్ధియు, వీర్యస్తంభనమును, కలుగును. ఇది రసాయనము.

కుముదేశ్వరరసము

శ్లో॥ పారదం శోధితం గన్ధమభ్రకం చ సమం సమమ్ । తదర్ధం దరదం దద్యాత్తదర్ధాం చ మనశ్శిలామ్॥ 1 ॥ సర్వార్ధం మృతలోహం చ ఖల్వమధ్యే వినిక్షిపేత్ । ద్విసప్తభావనా దేయాశ్శతావర్యారసేన చ ॥ 2 ॥ తతస్సిద్ధో భవత్యేష కుముదేశ్వరసంజ్ఞకః । సితయా మరిచేనాథ గుఞ్జాద్విత్రిప్రమాణతః ॥ 3 ॥ భక్షయేత్ప్రాతరుత్థాయ పూజయిత్వేష్టదేవతామ్ । యక్ష్మాణముగ్రం హన్త్యేవ వాతపిత్తకఫామయాన్ ॥4॥ జ్వరాదీనఖిలాన్ రోగాన్యథా దైత్యాన్ జనార్దనః । సతతాభ్యాసయోగేన వలీపలితనాశకః ॥ 5 ॥

అ॥ శు॥ పాదసరము 1 భా, శు॥ గంధకము 1 భా, అభ్రకభస్మ 1 భా, శు॥ ఇంగిలీకము $\frac{1}{2}$ భా. శు॥ మణిశిల $\frac{1}{4}$ భా, లోహభస్మ $1\frac{7}{8}$ భా, వీనిని ఖల్వమందుంచి పిల్లిపీచరరసముతో 14 సారులు భావనచేయవలయును. ఇది కుముదేశ్వరరసమని చెప్పబడును. ఉదయమున లేచి ఇష్టదేవతను పూజించి పంచదార. మిరియాలచూర్ణము, వీనితో 2 లేక 3 గురివిందగింజల పరిమితిగ సేవించినయెడల కఠినమైనయక్ష్మను, వాతపిత్తకఫములచే జనించినవ్యాధులను, జ్వరము మొదలగువ్యాధులను, విష్ణువు రాక్షసులనువలె హరించును. ఎల్లప్పుడును సేవించుచుండినయెడల శరీరము ముడతలుపడుటను, వెంట్రుకలు నెరయుటను, నశింపజేయును.

మహాకుముదేశ్వరరసము

శ్లో॥ హేమభస్మ రసభస్మ గన్ధకం మౌక్తికం తు రసటఙ్కణం తథా । తారభస్మ గరుడం చ తుల్యకం కాఞ్జికేన పరిమర్ద్య గోలకమ్॥ 1 ॥ మృత్స్నయా చ పరివేష్ట్య శోషితం భాణ్డకే లవణగేఽథ పాచయేత్ । సంపుటేన మృదునైకరాత్రకం సిద్ధిమేతి కుముదేశ్వరో రసః । వల్లమస్య మరిచైర్ఘృతాప్లుతై రాజయక్ష్మపరిశాన్తయే పిబేత్ ॥ 2 ॥

అ॥ బంగారుభస్మ, రసభస్మ, శు॥ గంధకము, ముత్యభస్మ, శు॥ రసము, శు॥ టంకణము, వెండిభస్మ, పచ్చలభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి పులికడుగుతో

నూరి ముద్దచేసి యా ముద్దకు మట్టిపూసిన గుడ్డలను చుట్టి ఎండించి చిన్నసంపుటమందిడి ఉప్పుపోసిన కుండలయందుంచి యొకరాత్రి వండవలయును. తయారగును. ఇది కుముదేశ్వరరసమని చెప్పబడును. దీని నొకవల్లపరిమితిగ నేతితో కలపబడిన మిరియాలచూర్ణముతో సేవించినయెడల రాజయక్ష్మ శాంతించును.

షడ్గుణము

వ॥ శు॥ రసము 1 భా, శు॥ గంధకము 6 భా, ఇట్లు వీనిని కలబందరసముతో నొకమాసమురోజులు నూరి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు వండవలయును. దీని ననుపానభేదములతో సేవించినయెడల ప్రమేహములు, పాడిదగ్గు, శుక్లనష్టము, బలహీనత, శరీరమెల్లప్పుడు వేడిగనుండుట, జీర్ణజ్వరము, శుష్కించుట, పాండువు, నోటిపూత, మొదలగు వేడివలన జనించు వ్యాధులెల్లను నిశ్చయముగ నశించును.

సర్వమేహారిపురసము

శ్లో॥ సువర్ణం రజతం కాన్తం నాగం వఙ్గం తథాభ్రకమ్ । రసేన్ద్రం దేవతాపుష్పం సమభాగం తు యోజయేత్ ॥ 1 ॥ మాతులుఙ్గరసేనైవ లవఙ్గశ్వేతచన్దనైః । త్రిదినం మర్దనం కృత్వా వల్లమాత్రం ప్రదాపయేత్ ॥ 2 ॥ శ్రీచన్దనానుపానేన దాపయేద్భిషగుత్తమః । బద్ధమూత్రం ఖణ్డమూత్రం మధుమూత్రం హాలీమకమ్ ॥ 3 ॥ అశ్మరీం మూత్రకృచ్ఛ్రం చ సర్వమేహాన్నికృన్తయేత్ । దేహపుష్టికరో నౄణాం పుత్రప్రసవకారణమ్ ॥ 4 ॥ వీర్యవృద్ధిం బలాధిక్యం కురుతే నాత్ర సంశయః । మహారాజోపచారేణ పథ్యం దద్యాద్యథావిధి । సర్వమేహారిపుర్నామ్నా కాలజ్ఞానేన భాషితః ॥5॥

అ॥ సువర్ణభస్మ, వెండిభస్మ, కాంతభస్మ, సీసభస్మ, వంగభస్మ, అభ్రకభస్మ, రససిందూరము, లవంగములు, వీనిని సమభాగములుగ గ్రహించి మాదీఫలము, లవంగములు, తెల్లచందనము, వీనియొక్క రసములతో మూడురోజులు మర్దింపవలయును. దీనిని చందనముయొక్క అనుపానముతో వల్లపరిమితిగ నిచ్చినయెడల మూత్రము వెడలకుండుట, మూత్రము ఆగిఆగివచ్చుట, మూత్రమునందు తీపియుండుట, హాలీమకము, అశ్మరీవ్యాధి, మూత్రకృచ్ఛ్రము, సమస్తమైన మేహములు, ఇవి హరించును. ఇది శరీరపుష్టిని కలుగజేయును. పుత్రులుకలుగుటకు కారణముగ నుండును, వీర్యవృద్ధిని, బలవృద్ధిని, నిశ్చయముగ చేయును. దీనిని సేవించునప్పుడు మహారాజోపచారము చేయుచు పథ్యమును యథావిధిగ చేయింపవలయును. ఇది సర్వమేహారిపురసమనెడి పేరుకలది. కాలజ్ఞానునిచే చెప్పబడినది.

సువర్ణకల్పామృతము

వ॥ మేలిమిబంగారము 1 భా, శు॥ ఛాదీవెండి 2 భా, శు॥ సీసము 3 భా, శు॥ తగరము $1\frac{1}{2}$ భా, శు॥ సత్తు $2\frac{1}{2}$ భా, వీనినన్నిటి నేకముగ కరిగించి యందు బోడసరపాకుపసరు పోసినయెడల గుల్లగ పొంగును. దీనిని ఖల్వములో కాటుకవలె మెత్తగా నూరి బోడసరపాకురసముతో బాగుగ మర్దించి బిళ్ళచేసి ఆరనిచ్చి కుక్కుటపుటము వేసినయెడల భస్మమగును. దీనిని పంచదార, నెయ్యి, వీనితో పుచ్చుకొనినయెడల వీర్యవృద్ధియు, మేహశాంతియు, కలుగును. మరియు బలహీనత, శుక్లనష్టము, అతిమూత్రము, మొదలగు సమస్తవ్యాధులును నశించును.

సువర్ణాదిలేపము (సంనిపాతములయందు)

శ్లో॥ సువర్ణముక్తారజతప్రవాలం కస్తూరికాకుఙ్కుమరోచనం చ। వరాటరుద్రాక్షమధూకబిల్వం కుష్ఠం చ ఖర్జూరపునర్నవే చ॥1॥ ద్రాక్షా కణా నాగరపుత్రజీవీ సారఙ్గశృఙ్గం కతకస్య బీజమ్। ఏరణ్డమూలం కరశీరకం చ మయూరికా శ్వేతపునర్నవే చ। స్తన్యేన పిష్ట్వా కురు సంనిపాతే లేపం సదా సర్వగదాన్నిహన్తి॥ 2 ॥

అ॥ బంగారము, ముత్యములు, వెండి, పగడములు, కస్తూరి, కుంకుమపువ్వు, గోరోచనము, గవ్వలు, రుద్రాక్షు, ఇప్ప, మారేడు, చెంగల్వకోష్టు, ఖర్జూరము, గలిజేరు, ద్రాక్ష, పిప్పళ్లు, శుంఠి, పుత్రజీవి, లేడికొమ్ము, చిల్లగింజ, ఆముదపువేరు, కల్లుగడ్డి, నెమలిపింఛము, తెల్లగలిజేరు, వీనిని చనుపాలతో నూరి సంనిపాతమందు లేపనము చేసినయెడల సకలరోగములు నశించును.

శ్లేష్మవిధ్వంసిరసము

సీ॥ తామ్రకాంతాభ్రకతారవిద్రుమలోహభస్మముల్ గంధకపారదములు। పర్పాటకము గంటుభారంకి పిప్పళ్ళు చిత్రమూలము మణిశిలయు నాభి। తాళకం బగరును తగ గజపిప్పళ్లు పొగచెట్టుకట్టెలబూడిదయును। పరిశుద్ధులొనరించిసరిపాళ్ళుగానూర్చి వెల్లుల్లి జిల్లేడు వేళ్ళరసము। మునగ రక్కిస చిత్రమూలము వావిలిరసములు వేర్వేరు కనటుతీసి। యొక్కొక్క దినమును నొప్పుగా మర్దించి యనుపానములచేత నడ్డిగెత్తు। మాత్రమిడ్వగనగ్ని మాంద్యంబులణచును మారుతరుజములమడియజేయు। దోషత్రయంబు నిశ్శేషంబుగాంజేయు కృమిరోగముల నెల్ల కూలజేయు। క్షయకాస శుష్కకాసలు రక్తకాసయు శీతకాసయు కంఠశ్లేష్మకాస।

పైత్యకాస క్షతబంగాళకాసలు బలమైన శ్వాసముల్ బారజేయు। భువిని విద్వేషుడగు పఙ్క్తిముఖుని ద్రుంచి। నట్టి రఘురాము దివ్యబాణాగ్ని మాడ్కి। సఖిలరోగంబులను బట్టి హతముచేయు। శ్లేష్మవిధ్వంసి యిది యండ్రు శేషశయన॥

అ॥ తామ్రభస్మ, కాంతభస్మ, అభ్రకభస్మ, వెండిభస్మ, పగడభస్మ, లోహభస్మ, శు॥ గంధకము, శు॥ పాదరసము, పర్పాటకము, గంటుభారంకి, పిప్పళ్లు, చిత్రమూలము, శు॥ మణిశిల, శు॥ నాభి, శు॥ తాళకము, అగరు, గజపిప్పళ్లు, పొగాకుచెట్టుకాడలబూడిద, వీనిని సమభాగములుగ గ్రహించి వెల్లుల్లి, జిల్లేడువేళ్లు, మునగచెక్క, రక్కిస, చిత్రమూలము, వావిలి, వీనియొక్క రసములతో వేరువేరుగ నొక్కొకదినము మర్దించి అనుపానవిశేషములతో నడ్డిగెత్తు సేవించినయెడల నిది అగ్నిమాంద్యము, వాతవ్యాధులు, దోషత్రయము, క్రిమిరోగములు, క్షయ, కాస, శుష్కకాస, రక్తకాస, శీతకాస, కంఠజిహ్వాకకాస, శ్లేష్మకాస, పైత్యకాస, క్షతకాస, బంగాళకాస, కఠినమైన శ్వాసవ్యాధులు, వీనిని నశింపజేయును. మఱియు శ్రీరామునియొక్క దివ్యబాణములు రావణాసురునియొక్క ముఖములను ద్రుంచినట్లు సకలరోగములను నశింపజేయును. దీనిని శ్లేష్మవిధ్వంసి యందురు.

కఫవిధ్వంసకరసము

శ్లో॥ సూతం గన్ధం స్వర్ణతారే తామ్రం రీతిప్రవాలకే। నాగవఙ్గాభ్రకస్తూర్యో రోప్యేతా ఘోమతే విషమ్ ॥ 1 ॥ హారీతకీం త్రికటుకం సమం ఖల్వే వినిక్షిపేత్। నిర్గుణ్డీక్షుద్రజార్ద్రైశ్చ త్రిదినం మర్దయేద్దృఢమ్ ॥2॥ గుఞ్జామాత్రోఽనుపానేన నాశయేత్ శ్లేష్మజాన్గదాన్। వాతజాన్వివిధాంశ్చైవ కాసం శ్వాసమజీర్ణకమ్ । కఫవిధ్వంసకో నామ్నా సీతానాథపరికల్పితః ॥ 3 ॥

అ॥ శు॥ రసము, శు॥ గంధకము, సువర్ణభస్మ, వెండిభస్మ, తామ్రభస్మ, ఇత్తడిభస్మ, పగడభస్మ, సీసభస్మ, వంగభస్మ, అభ్రకభస్మ, కస్తూరి, రొయ్యిపీత, మాండూరభస్మ, శు॥ నాభి, కరక్కాయ, త్రికటుకములు, వీనిని సమభాగములుగ గ్రహించి ఖల్వమందుంచి వావిలి, వాకుడు, అల్లము, వీనియొక్క రసములతో మూడురోజులు దృఢముగ మర్దింపవలయును. దీనిని ఒకగురివిందగింజపరిమితిగ అనుపానముతో నిచ్చినయెడల శ్లేష్మవ్యాధులు, సమస్తమైన వాతవ్యాధులు, దగ్గు, వగర్పు, అజీర్ణము, ఇవి హరించును. ఇది కఫవిధ్వంసకరసమని చెప్పబడును. సీతానాథునిచే చెప్పబడినది.

గద్య: ఇతి శ్రీగోదావరీమణ్డలమణ్డనాయమానకోనసీమాన్తర్వర్తి మోడేకుర్రుగ్రామవాసినా భూసురాగ్రగణ్యేన శ్రీపాదోపనామ్నా కాశి

కసగోత్రపవిత్రేణ వేఙ్కటేశ్వరపౌత్రేణ సోమయాజిపుత్రేణ సుబ్బ
మామ్బాగర్భశుక్తిముక్తాఫలాయమానేన సద్గురుసేవాసమా
సాదితసాహితీశబ్దశాస్త్రాయుర్వేదాదివిద్యానిధానేన
భిషగ్వరాయుర్వేదభూషణాదిబిరుదావలీవిరాజమా
నేన విద్వత్ప్రభుసభాస్థానసమ్మానవభ్రాజమానేన
సకలసజ్జనవిధేయేన కృష్ణమూర్తిశాస్త్రిణా
ప్రణీతే ఆయుర్వేదౌషధరత్నాకరే
ప్రథమ గుచ్ఛ
స్సమాప్తః

ఓమ్

శ్రీరస్తు

ఆరోగ్యమస్తు

ఆంధ్రతాత్పర్యసహిత

ఆయుర్వేదౌషధరత్నాకరము

ద్వితీయగుచ్ఛము

పూర్ణచంద్రోదయము

శ్లో॥ పలం మృదుస్వర్ణదలం రసేన్ద్రం పలాష్టకం షోడశ గన్ధకస్య । శోణైస్సుకార్పాసభవైః ప్రసూనైస్సర్వం విమర్ద్యాథ కుమారికాద్భిః ॥1॥ తత్కాచకుమ్భే నిహితం ప్రగాఢే మృత్కర్పటీభిర్దివసత్రయం చ । పచేత్క్రమాగ్నౌ సికతాఖ్యయన్త్రే తతో రసం పల్లవరాగరమ్యమ్ ॥2॥ నిగృహ్య చైతచ్చ పలం పలం చ చత్వారి కర్పూరరజస్తథైవ । జాతీఫలం చోషణమిన్ద్రపుష్పం కస్తూరికాయా ఇహ శాణమేకమ్ ॥3॥ చన్ద్రోదయోఽయం కథితోఽస్య మాషో భుక్తో హి వల్లీదలమధ్యవర్తీ । మదోత్కటానాం ప్రమదాశతానాం గర్వాధికత్వం శ్లథయత్యకాణ్డే ॥4॥ ఘృతం ఘనీభూతమతీవ దుగ్ధం మృదూని మాంసాని సమణ్డకాని । మాషాన్నపిష్టాని భవన్తి పథ్యాన్యానన్దదాయీన్యపరాణి చాత్ర ॥ 5 ॥ శ్లో॥ వలీపలితనాశనస్తనుభృతాం వయస్స్తమ్భనస్సమస్తగదఖణ్డనః ప్రచురరోగపఞ్చాననః । గృహేఽపి గృహభూపతిర్భవతి యస్య చన్ద్రోదయః । స పఞ్చశరదర్పితో మృగదృశాం భవేద్వల్లభః ॥6॥ శ్లో॥ రతికాలే రతాన్తే వా సేవితవ్యో రసోత్తమః । మానహానిం కరోత్యేష ప్రమదానాం సునిశ్చితమ్ ॥ 7 ॥ కృత్రిమం స్థావరం చైవ జఙ్గమం చాపి యద్విషమ్ । న వికారాయ భవతి సాధకేన్ద్రస్య వత్సరాత్ ॥ 8॥ మృత్యుఞ్జయో యథాఽభ్యాసాన్మృత్యుం జయతి దేహినామ్ । తథాఽయం సాధకేన్ద్రశ్చ జరామరణనాశకః । తన్త్రాన్తరే ప్రసిద్ధోఽయం మకరధ్వజనామతః ॥9॥

ఆ॥ మృదువైన సువర్ణరేకము 1 పలము, శు॥ పాదరసము 8 ప, శు॥ గంధకము 16 ప, వీనిని ఎఱ్ఱప్రత్తిపువ్వులరసముతో మర్దించి పిదప కలబందరసముతో మర్దించి మట్టిపూయబడినగుడ్డలతో బాగుగ చుట్టబడిన కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు క్రమాగ్నులచే మూడురోజులు వండి చిగురుటాకువలె ఎఱ్ఱగ రమ్యంబుగనుండు రసమును (మందును) గ్రహించి పచ్చకర్పూరము 1 పలము, జాజికాయలు 1 ప, పిప్పళ్లు 1 ప, లవంగాలు 1 ప. కస్తూరి 1 శాణము, వీనిని కలుపవలయును. ఇది చంద్రోదయమని చెప్పబడును. దీనిని మాషపరిమితిగ తమలపాకులలోనుంచి సేవించినయెడల మిక్కిలి మదించిన నూరుగురు స్త్రీలయొక్క గర్వాధిక్యమును వెంటనే నశింపజేయును. దీనిని సేవించునప్పుడు పేరిన (గడ్డగనున్న) నెయ్యి, అధికమగు పాలు, మృదువైన మాంసము, మీగడ, మినుము, హితకరమైన యన్నము, పిండివంటలు, మనస్సునకు సంతోషమును కలిగించు నితరములు, ఇవి పథ్యకరములుగ (సేవింపదగినవిగ) నుండును. ఇది శరీరము ముడతలుపడుట, వెంట్రుకలు నెరయుట, వీనిని నశింపజేయును. వయస్సు నాపును. సమస్తవ్యాధులను ఖండించును. ప్రసిద్ధరోగములకు సింహామువంటిది. ఎవనిగృహమందు నీ చంద్రోదయ ముండునో నా గృహయజమాని మన్మథోద్రేకముకలవాడై అనేకమంది స్త్రీలకు ఇష్టుడగు (రమించు) ను. ఈ దివ్యౌషధమును రతికాలమందుగాని రతాంతమందుగాని సేవింపవలయును. దీనిసేవన స్త్రీలకు మానహానిని నిశ్చయముగ చేయును. దీని నొకసంవత్సరము సేవించినయెడల కృత్రిమస్థావరజంగమవిషములు ఉపద్రవమును కలుగజేయనేరవు, ఈశ్వరధ్యానముచే మృత్యువు నశించురీతి దీనిసేవనచే ముసలితనమును, మృత్యువును, నశించును. కొన్ని గ్రంథములం దిది మకరధ్వజమని చెప్పబడినది.

మకరధ్వజము (కజ్జలి)

శ్లో॥ రౌప్యస్య భాగా వఙ్గం చ మౌక్తికం కాన్తమేవ చ। జాతీకోశఫలే నాగం కాంస్యం సిన్దూరకం తథా॥1॥కస్తూరీం చన్ద్రిమభ్రం చ ప్రవాలం చైకభాగకమ్। స్వర్ణసిన్దూరతో భాగాంశ్చతురః కల్పయేద్బుధః ॥2॥ నాతఃపరతరః శ్రేష్ఠస్సర్వరోగనిషూదనః।తన్త్రాన్తరే ప్రసిద్ధోఽయం మకరధ్వజనామతః । సర్వలోకహితార్థాయ శివేన పరిభాషితః ॥3॥

అ॥ రజతభస్మ 2 భా, వంగభస్మ 1 భా, ముత్యభస్మ 1 భా, కాంతభస్మ 1 భా, జాపత్రి 1 భా, జాజికాయలు 1 భా, సీసభస్మ 1 భా, కంచుభస్మ 1 భా, రససిందూరము 1 భా, కస్తూరి 1 భా, పచ్చకర్పూరము 1 భా, అభ్రకభస్మ 1 భా, పగడభస్మ 1 భా, సువర్ణసిందూరము 4 భా, ఇట్లు వీనిని గ్రహింపవలయును. సర్వరోగములను నశింపజేయుటకు దీనికంటెను శ్రేష్ఠమైన మందు మరియొకటి లేదు. ఇది తంత్రాంతరములలో మకరధ్వజమనెడి పేరుతో ప్రసిద్ధమైనది. సర్వలోకములకును మేలుకొరకు ఈశ్వరునిచే చెప్పబడినది.

మకరధ్వజము

శ్లో॥ స్వర్ణాదష్టగుణం సూతం మర్దయేత్త్రికగన్ధకమ్।రక్తకార్పాసకుసుమైః కుమార్యద్భిస్త్వమర్దయేత్ ॥ 1 ॥ శుష్కం కాచఘటే క్షిప్త్వా వాలుకాయన్త్రికే పచేత్ । భస్మ గృహ్యేద్రసేన్ద్రస్య నవార్కకిరణోపమమ్ ॥ 2 ॥ భాగా అస్య చతుర్భాగాః కర్పూరస్య సుశోభనాః। లవఙ్గం మరిచం జాతీఫలం కర్పూరమాత్రయా ॥ 3 ॥ మేలయేన్మృగనాభిం చ తత్పాదకమితం తతః। శ్లక్ష్ణపిష్టో రసో నామ్నా జాయతే మకరధ్వజః ॥ 4 ॥ వల్లం వల్లద్వయం ఖాదేత్తామ్బూలీదలసంయుతమ్ । భక్షయేన్మధురం స్నిగ్ధం మృదుమాంసమవాతలమ్ ॥ 5 ॥ శృతశీతం సితాయుక్తం దుగ్ధం గోభవమాజ్యకమ్ । మధ్వాద్యమిష్టమపరం మద్యాని వివిధాని చ ॥6॥ కరోత్యగ్నిబలం పుంసాం వలీపలితనాశకః। మేధాయుఃకాన్తిజనకః కామోద్దీపనకృన్మహాన్ ॥7॥ అభ్యాసాదస్య తు స్త్రీణాం శతం జయతి నిత్యశః । రతికాలే రతాన్తే వా సేవితోఽయం రసోత్తమః ॥8॥ మానహానిం కరోత్యేవ ప్రమదానాం సునిశ్చితమ్।కృత్రిమం స్థావరం చైవ జఙ్గమం చాపి యద్విషమ్ ॥9॥ న భవేచ్చ వికారాయ సాధకేన్ద్రస్య వత్సరాత్ । మృత్యుఞ్జయో యథాఽభ్యాసాన్మృత్యుం జయతి దేహినామ్।తథాఽయం సాధకేన్ద్రశ్చ జరామరణనాశకః॥10॥

అ॥ సువర్ణము 1 భా, శు॥ రసము 8 భా, శు॥ గంధకము 24 భా, వీనిని నూరి ఎఱ్ఱప్రత్తిపువ్వులరసముతోడను, కలబందరసముతోడను, మర్దించి ఎండినపిదప కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు వండి బాలసూర్యునియొక్క కిరణమువలెనుండు దానిని తీసి పచ్చకర్పూరము 4 భా, లవంగములు 4 భా, మిరియాలు 4 భా, జాజికాయలు 4 భా, కస్తూరి 1 భా, వీనిని కలిపి మెత్తగ నూరవలయును. ఇది మకరధ్వజమని చెప్పబడును. దీనిని వల్లము లేక రెండువల్లముల పరిమితిగ తమలపాకులతో సేవించుచు తియ్యనివస్తువులను, స్నిగ్ధగుణము (చమురు) కలవస్తువులను, వాతమునుచేయనట్టియు మృదువైనట్టియు మాంసమును, కాగి చల్లారినట్టియు పంచదారకలపబడినట్టియు ఆవుపాలను, నేతిని, తేనె మొదలగు ఇష్టమైనఇతరపదార్థములను, అనేకవిధములైన మద్యములను, పుచ్చుకొనవలయును. దీనివలన జాఠరాగ్నికి బలము కలుగును. శరీరము ముడుతలుపడుట, వెంట్రుకలు నెరయుట, ఇవి నశించును. సూక్ష్మబుద్ధి, ఆయురభివృద్ధి, శరీరకాంతి, అధికమగు కామోద్దీపనము, ఇవి కలుగును. దీనిని సేవించుటవలన అనేకమంది స్త్రీలను నిత్యము రమించును. రతికాలమందుగాని రతాంతమందుగాని ఈ దివ్యౌషధమును సేవిం

చినచో స్త్రీలకు మానహానికలుగునట్లు చేయును. దీని నొకసంవత్సరము సేవించినచో కృత్రిమస్థావరజంగమవిషములు ఉపద్రవమును కలుగజేయనేరవు. ఈశ్వరధ్యానముచే మృత్యువునశించురీతి దీనిసేవనచే ముసలితనమును, మరణమును, నశించును.

షడ్గుణబలిజారితమకరధ్వజము

వ॥ స్వర్ణపత్రము 8 తు, శు॥ పాదరసము 64 తు, శు॥ గంధకము 128 తు, వీనిని కలుబందరసముతో మర్దించి ఎండినపిదప కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు వండి చల్లారినపిదప తీసి 128 తులముల శు॥ గంధకమును కలిపి కలుబందరసముతో బాగుగ మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు వండి చల్లారినపిదప తీసి మరల 128 తులముల శు॥ గంధకమును కలిపి కలుబందరసముతో మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమునందు వండవలయును. ఇట్లు సిద్ధమైన దీనిని షడ్గుణబలిజారితమకరధ్వజ మందురు.

సిద్ధమకరధ్వజము

శ్లో॥ పలమానం రసం సమ్యగ్బహుసంస్కారసంస్కృతమ్।తథా పలద్వయం గన్ధం శుద్ధం హేమ ద్వికర్షికమ్ ॥ 1 ॥ కైలాసాచలసమ్భూతే సుదృఢే చ సుచిక్కణే। శోణప్రస్తరజే ఖల్వే సర్వం సంస్థాప్య మిశ్రయేత్ ॥2॥ మర్దయేద్యత్నతో వైద్యో యామానష్టౌ నిరన్తరమ్। రక్తకార్పాసపుష్పాణాం శ్వేతాఙ్కోటఫలస్య చ ॥3॥ కుమార్యాశ్చ రసే మర్ద్యం సంభావ్య చ పృథక్పృథక్।స్థాపయిత్వా కాచకూపీమధ్యే సర్వం ప్రయత్నతః ॥4॥ తథా చ సాలసరళఖదిరశ్రీఫలోద్భవైః।కాష్ఠైః శ్లేష్మతమైరేవ నీరసైస్తు ప్రతాపయేత్ ॥ 5 ॥ మృదునానలయోగేన ప్రాగ్యామద్వితయం పచేత్।పునర్యామద్వయం పాచ్యం మధ్యతాపేన వహ్నినా ॥ 6 ॥ అగ్నినా ప్రఖరేణైవ తతో యామద్వయం పచేత్ । భూయో మన్దాగ్నినా పాచ్యమవశిష్టద్వియామకమ్॥7॥ స్వాఙ్గశీతమథోద్ధృత్య నవచూతదలోపమమ్ । భఙ్గురే లోహితం ఫిష్టే దాడిమీకుసుమోపమమ్ ॥ 8 ॥ తతోఽవతార్య గన్ధేన ద్విగుణేన విమర్దయేత్ । భావయేత్పూర్వవద్వైద్యః పాచయేచ్చ ప్రయత్నతః ॥ 9 ॥ ఏవం వారద్వయం కుర్యాత్సమ్యగౌషధసిద్ధయే। సంనిపాతం జ్వరం ఘోరం మన్దాగ్నిత్వమరోచకమ్ ॥ 10 ॥ ఆమశూలం కటీశూలం హృచ్ఛూలం పక్తి

శూలకమ్।కాసం శ్వాసం చ యత్నాస్త్రాణాం శూలం కుష్ఠమశేషతః ॥11॥ గలోత్థానస్త్రివృద్ధిం చ తథాఽతీసారమేవ చ।శ్లీపదం కఫవాతోత్థం చిరజం కులజం తథా ॥12॥నాడీవ్రణం వ్రణం ఘోరం గుదామయభగన్దరౌ । వాయుం బహువిధం హన్తి ధ్వజభఙ్గం విశేషతః ॥13॥ సేవనాదస్య నశ్యన్తి సర్వే రోగా న సంశయః । కరోత్యగ్నిబలం వీర్యం వలీపలితనాశకః॥14॥ విధివత్సేవితో హ్యేష ముమూర్షుమపి జీవయేత్। స్వేచ్ఛాహారవిహారోఽపి న కదాచిద్విపద్యతే ॥15॥ మేధాయుఃకాన్తిజనకః కామోద్దీపనకృన్మహాన్। వృద్ధోఽపి తరుణస్పర్ధః స్త్రీషు చాపి వృషాయతే ॥16॥ సేవనాదస్య సమాశ్రిజో గచ్ఛన్తి ప్రియశాశ్వతమ్ । త్రైలోక్యశుభదం శ్రీమదేతద్దేవ మహౌషధమ్ ॥ 17 ॥ మృత్యుఞ్జయో యథాఽభ్యాసాన్మృత్యుం జయతి దేహినామ్ । తథాఽయం సాధకేన్ద్రాశ్చ జరామరణనాశకః ॥18॥ స్వయం త్రైలోక్యనాథేన త్రైలోక్యహితమిచ్ఛతా।సమర్పితోఽయం సిద్ధేభ్యః కరుణార్ద్రేణ వై యతః ॥19॥ అతోఽయం భువనే ఖ్యాతః శ్రీసిద్ధమకరధ్వజః । భాస్వాన్ యథా తమో హన్తి కేసరీ కరిణం యథా।తూలసఙ్ఘం యథా వహ్నిస్తథా రోగానసౌ హరేత్ ॥ 20 ॥

అ॥ బహువిధములగు సంస్కారములచే బాగుగ సంస్కరింపబడిన పాదరసము 1 పలము, శు॥ గంధకము 2 ప, శు॥ బంగారము 2 కర్షములు ($\frac{1}{2}$ ప), ఇటుల వీనిని గ్రహించి కైలాసపర్వతమందు జనించినట్టియు, దృఢముగను దట్టముగను నున్నట్టియు, ఎఱ్ఱనిరంగుతో కూడినట్టియు, రాతితో చేయబడిన ఖల్వమందు అన్నిటినుంచి కలిపి యెనిమిదిజాములు నెడతెగక బాగుగ మర్దించి పిదప ఎఱ్ఱపత్తిపువ్వులు, తెల్లయూడిగపండ్లు,కలుబంద వీనియొక్క రసములతో ప్రత్యేకప్రత్యేకముగ మర్దనను, భావనను చేసి కాచకుప్పెయందుంచి ఏపి, సరళదేవదారు, చండ్ర, మారేడు, వీనియొక్క శ్లేష్మములైనట్టియు, ఎండినట్టియు, కట్టెలతో మంటను వేయవలయును. మొదటి రెండుజాములయందు మందాగ్నిచేతను, పిదప రెండుజాములయందు మధ్యమాగ్నిచేతను, పిదప రెండుజాములయందు మరల తీవ్రాగ్నిచేతను, మిగిలిన రెండుజాములయందు మరల మందాగ్నిచేతను, వండవలయును. చల్లారినపిదప తీసి మామిడిచిగురుతో సమానవర్ణము కలిగినట్టియు, విరచినచో ఎఱ్ఱగ నుండునట్టియు, నూరినచో దానిమ్మపువ్వువలె నుండునట్టియు, ఔషధమును గ్రహించి ఖల్వమందుంచి పాదరసమునకు రెట్టింపు శు॥ గంధకమును చేర్చి పూర్వమందువలెనే మర్దనను, భావనను, వంటను, సరిగ చేయవలయును. ఔషధము సరిగ సిద్ధించుటకై యిట్లు రెండుసారులు చేయవలయును. దీనిని సేవించినచో సంనిపాతము, ఘోరమైన జ్వరము, అగ్నిమాంద్యము, అరోచకము, ఆమశూల,

కటిశూల, హృదయశూల, పరిణామశూల, కాస, శ్వాస, రాజయక్ష్మ, శూల, సమస్తములగు కుష్ఠములు, కంఠవ్యాధులు, అంత్రవృద్ధి, అతిసారము, కఫవాతములవలన జనించినట్టియు చిరకాలమై జనించినట్టియు వంశపారంపర్యముగ జనించినట్టియు బోదకాలు, నాడీవ్రణము, ఘోరమైనవ్రణము, గుదవ్యాధి, భగందరము, బహువిధములైన వాతవ్యాధులు, ఇవి నశించును. ధ్వజభంగము ముఖ్యముగ నశించును. దీనిని సేవించినచో సమస్తవ్యాధులును నిశ్చయముగ నశించును. ఇది జాఠరదీప్తిని, వీర్యవృద్ధిని, చేయును. శరీరము ముడతలుపడుటను, వెంట్రుకలు నెరయుటను, నశింపచేయును. విధిప్రకారముగ సేవించినయెడల చచ్చుటకు సిద్ధముగ నున్నవానినిగూడ జీవింపచేయును. దీనిని సేవించునప్పుడు స్వేచ్ఛావిహారవిహారములు కలవాడైనను ఎప్పుడును వికృతిని కలిగింపదు. జ్ఞాపకశక్తిని, ఆయువును, శరీరకాంతిని, మన్మథోద్రేకమును, వృద్ధిపొందించును. వృద్ధుడుకూడ పడుచువారలను ధిక్కరించువాడగును. స్త్రీలను ఆబోతువలె రమించును. అనేకమంది స్త్రీలను రమించు శక్తిగలవాడగును. గొప్పదియగు నీయౌషధము మూడులోకములయందు మేలును కలిగించును. ఈశ్వరధ్యానముచే మృత్యువు నశించు విధమున నీయౌషధమును సేవించుటచే ముసలితనమును, మృత్యువును, నశించును. మూడులోకములయొక్క మేలునుకోరిన త్రైలోక్యనాథునిచే నీయౌషధము సిద్ధులకొరకు దయతో స్వయముగ చెప్పబడినది. అందుచే నిది సిద్ధమకరధ్వజమని చెప్పబడినది. సూర్యుడు చీకటిని, సింహము ఏనుగును, అగ్ని దూదిపోగును, హరింపచేయువిధమున నీయౌషధము రోగములను హరింపచేయును.

పంచశరరసము

శ్లో॥ రసాభ్రహేమతారాణి వజ్రమాక్షికభస్మనీ। నాగశుల్బే కాన్తభస్మ సమభాగం చ కారయేత్ ॥1॥ కోకిలాక్షస్య బీజాని వ్యోషచూర్ణం తథైవ చ। మర్కటీమూలజద్రావైర్గోక్షీరేణ చ మర్దయేత్ ॥ 2 ॥ శాల్మలీవృక్షనిర్యాసతాలమూలీభవైర్ద్రవైః। కణాకుఙ్కుమతక్కోలచన్దనానాం కషాయకైః ॥3॥ ఏకైకేన త్రిదివసం మర్దయేచ్చ పృథక్పృథక్। వల్లయుగ్మం ప్రదాతవ్యం సితాజ్యక్షీరసంయుతమ్॥ 4॥ అష్టాదశ ప్రమేహాంశ్చ సర్వరోగాన్నిహన్త్యయమ్। కామం వర్ధయతే నౄణాం స్త్రీణామత్యన్తవల్లభః। కథితో హరగౌరీభ్యామయం పఞ్చశరో రసః॥5॥

అ॥ రసభస్మ, అభ్రకభస్మ, బంగారుభస్మ, వెండిభస్మ, వంగభస్మ, మాక్షికభస్మ, సీసభస్మ, తామ్రభస్మ, కాంతభస్మ, గొబ్బివిత్తులచూర్ణము, త్రికటుకములు, వీనిని సమభాగములుగ గ్రహించి దూలగొండివేళ్లకషాయము, ఆవుపాలు, బూరుగబంకరసము, తాటివేళ్ళరసము, పిప్పళ్లు కుంకుమపువ్వు తక్కోలములు చందనము వీనియొక్క కషాయములు, వీనిలో నొక్కొకదానితో మూడేసిరోజులు ప్రత్యేకముగ మర్దింపవలయును. దీనిని రెండువల్లముల పరిమితిగ పంచదార, నెయ్యి, పాలు, వీనితో

నిచ్చినయెడల పదునెనిమిదిప్రమేహములును, సర్వరోగములును, హరించును. కామము వృద్ధినొందును. దీని సేవనచే స్త్రీలకు మిక్కిలి ఇష్టుడగును. ఇది పార్వతీపరమేశ్వరులచే చెప్పబడినది. పంచశరరసమని చెప్పబడును.

సూతికామాత్రలు (3వ రకము)

వ॥ సూతికాభరణము $\frac{1}{2}$ భా, సన్నిపాతభైరవి 1 భా, వాతవిధ్వంసి 1భా, శు॥ రసకర్పూరము $\frac{1}{2}$ భా, శు॥ ఇంగిలీకము $\frac{1}{2}$ భా, పావుదారు $\frac{1}{2}$ భా, జున్ను $\frac{1}{2}$ భా, గోరోచనము $\frac{1}{2}$ భా, కస్తూరి $\frac{1}{4}$ భా, వీనిని మిరియాలరసముతోడను, చిత్రమూలరసముతోడను, నూరి మాత్రలు కట్టవలయును.

సూతికామాత్రలు (2వ రకము)

వ॥ సూతికాభరణము 1 భా, శు॥ రసకర్పూరము 1 భా, శు॥ నాభిచూర్ణము 1 భా, పావుదారు 1 భా, జున్ను 1 భా, గోరోచనము 1 భా, సంనిపాతభైరవి 1 భా, వాతరాక్షసము 1 భా, వాతవిధ్వంసి 1 భా, శు॥ ఇంగిలకము 1 భా, కస్తూరి $\frac{1}{2}$ భా, వీనిని ఉప్పిచెక్క, చిత్రమూలము, వరగోగుచెక్క, వీనియొక్క రసములతో మర్దించి మాత్రలు కట్టవలయును.

సూతికామాత్రలు (1 వ రకము)

వ॥ సూతికాభరణము 1 భా, త్రైలోక్యచింతామణి 1 భా, వాతరాక్షసము 1 భా, శు॥ రసకర్పూరము 1 భా, సువర్ణవాతరాక్షసము 1 భా, వాతవిధ్వంసి 1 భా, సంనిపాతభైరవి 1 భా, కాలకూటము 1 భా, పావుదారు 1 భా, జున్ను 1 భా, గోరోచనము 1 భా, కస్తూరి 1 భా, వీనిని మునగచెక్క, వరగోగు, నల్లఉప్పి, తెల్లఉప్పి, వీనియొక్క రసములతో మర్దించి మాత్రలు కట్టవలయును.

గుణములు=సూతికాజ్వరములు, వాతదోషములు, దోషజ్వరములు, సంనిపాతజ్వరములు, కాళ్లుచేతులు చల్లబడుట, శ్లేష్మప్రకోపము, మొదలగు ఘోరవ్యాధులను నశింపచేసి వెంటనే ఉష్ణమును కలిగించును.

రాజరసాయనము

శ్లో॥ కస్తూరీ హిమరశ్మి కుఙ్కుమసితే జాతీఫలం హాటకమ్। చామ్పేయం వృషహేమబీజవిజయాయష్టీజయ స్త్రీవిషమ్॥1॥ శ్లో॥ ప్రత్యేకం వల్లమానం ఘృతమధుసహితం లిహ్యమానం దినాన్తే। కిఞ్చిన్మూర్చాం భజన్తే హరతి చ సమయే భక్షయేదిక్షుఖణ్డాన్। స్త్రీణాం గర్భాధికారం శమయతి సకలం వీర్యపాతం న యాతి। లిఙ్గం వై యాతి వృద్ధిం

స్థిరతరవపుషాం స్తమ్భకృద్యోనిభంగమ్ ॥2॥ శ్లో॥ సేవనాదస్య కందర్పరూపో భవతి మానవః।సహస్రంయాతి నారీణాముత్సాహో జాయతేఽధికః॥ 3 ॥ నిత్యం స్త్రీసేవనాద్యస్తు క్షీణశుక్లో భవేన్నరః। మహాశుక్లో భవేత్సోఽపి సేవనాదస్య నాన్యథా ॥4॥ మహాబలో మహాబుద్ధిర్జాయతే నాత్ర సంశయః।స్థూలానాం కర్షకశ్శ్రేష్ఠః కృశానాం పుష్టికారకః॥5॥ శ్లో॥ సర్వాఙ్గం సన్నివాతం బహువిధవ్రణతాగ్రన్థిలూతాః స్ఫుటన్తి।దుర్గన్ధావిష్టలూతాః స్రవతి చ బహులం తీవ్రదుఃఖేన యుక్తమ్। దాహం మోహం చ తృష్ణాం క్షయకృమికృశతాం పీనసం పాణ్డురోగమ్।గుల్మాధ్మానే చ శూలం గ్రహణిగుదరుజౌ కుష్ఠరోగం నిహన్తి॥ 6 ॥

అ॥ కస్తూరి, పచ్చకర్పూరము, కుంకుమపువ్వు, పంచదార, జాజికాయలు, సువర్ణభస్మ, బొమ్మడోలుగడ్డ, శు॥ ఉమ్మెత్త విత్తులు, శు॥గంజాయాకు, అతిమధురము, తెక్కలివిత్తులు, శు॥ నాభి, వీనిని సమభాగములుగ గ్రహించి తేనె, నెయ్యి,వీనితో సాయంకాలమునందుకల్లపరిమాణముగ సేవింపవలయును. కొంచెముమూర్ఛనుపొందును. అప్పుడు చెరుకుతునకలను భక్షించినయెడల నామూర్ఛ హరించును. దీనిని సేవించువాడు స్త్రీలయొక్క గర్వాధిక్యమును హరించును. వీర్యస్ఖలనమును పొందడు. లింగవృద్ధియు, దృఢశరీరమును, వీర్యస్తంభనమును, కలవాడగును. స్త్రీలయొక్క మదము నణగించును. దీనిసేవనచే మన్మథరూపమును పొందును. చాలమంది స్త్రీలను రమించును. అధికమైన యుత్సాహమును పొందును, స్త్రీల నెల్లప్పుడు రమించుటచే క్షీణించిన శుక్లముకలవాడుకూడ దీనిసేవనచేతనే యధికమగు శుక్లము కలవాడగును. అధికమగు బలమును, అధికమగు బుద్ధియు, కలవాడగును. ఇది స్థూలురను కృశింపజేయును. కృశించినవారలకు పుష్టిని కలిగించును. సర్వాంగవాతము, సంధివాతము, బహువిధవ్రణములు, గ్రంథులు, లూతవ్రణములు, దుర్గంధముకలిగినట్టియు అధికమైనట్టియు బాధతో కూడినట్టియు చీమును స్రవించుచున్న లూతవ్రణములు, తాపము, మోహము, దప్పిక, క్షయ, కృమివ్యాధులు, కృశించుట, పీనసము, పాండురోగము, గుల్మము, కడుపుబ్బరము, శూల, గ్రహణి, గుదస్థానమందలి బాధ, కుష్ఠము, వీనిని హరించును.

మహాకామసంజీవనరసము

శ్లో॥మారితం హేమ భాగైకం ద్విభాగం శుద్ధమాక్షికమ్।త్రిభాగం రజతం చైవ వైక్రాన్తం వేదభాగకమ్ ॥1॥ పఞ్చభాగం కాన్తభస్మ షడ్భాగం తామ్రభస్మకమ్। నాగవఙ్గే సప్తభాగే హ్యభ్రకం వసుభాగకమ్॥ 2॥ మౌక్తికం బ్రహ్మభాగం చ విద్రుమం దశభాగకమ్। సిన్దూరం రుద్రభాగం చాప్యేకాదశ చ తీక్ష్ణకమ్॥ 3॥ ఖల్వమధ్యే వినిక్షిప్య

మర్దయేల్లుఙ్గవారిణా। శాల్మలీకోకిలాక్షాభ్యాం గాన్ధార్యా చ విమర్దయేత్ ॥4॥ కణాలవఙ్గతక్కోలగోక్షీరేణ చ మర్దయేత్। వాశావిదారీవారాహీగోక్షురేక్షురకైస్తథా॥5॥ ఏతైశ్చ భావితవ్యాని త్రిస్త్రిర్భావ్యం పృథక్పృథక్। కాచకూప్యాం పాచయిత్వా దినమేకం క్రమాగ్నినా ॥6॥ స్వాఙ్గశీతలముద్ధృత్య ఖల్వమధ్యే వినిక్షిపేత్। అఫేనం చాస్య పాదాంశం లవఙ్గం జాతిపత్రికమ్॥7॥ కస్తూరీం చన్ద్రికం చైవ దాపయేచ్చ యథావిధి। ధత్తూరబీజతైలేన గాన్ధార్యా చ విమర్దయేత్ ॥ 8 ॥ కదల్యాః ఫలసారేణ జాతీక్వాథైః పునఃపునః। ద్రాక్షాదాడిమఖర్జూరైః పన్నీరేణ చ మర్దయేత్ ॥9॥శతపత్రరసేనైవ కుఙ్కుమస్య కషాయకైః।ఏతైశ్చ భావయేచ్చాపి యామంయామంపృథక్పృథక్ ॥10॥ వల్లద్వయమితం ఖాదేత్కదలీఫలమధ్యతః। జాతీఫలం జాతిపత్రం శ్రీగన్ధం చ వరాఙ్గకమ్॥11॥ ఏలా కణైభిస్సంయుక్తం సితాక్షౌద్రేణ సంయుతమ్। అశ్వస్య దణ్డవద్భూయాత్ స్వదణ్డమనివారితమ్॥12॥మన్మథోద్రేకయుక్తస్తు మహామదగజేన్ద్రవత్। నిరన్తరమహాగాఢరతిక్రీడాసమర్థకః ॥13॥ యామత్రయే శతం స్త్రీణాం రత్యుద్యోగే జనో జయేత్। ముహుర్ముహుః పిబేత్ క్షీరం శర్కరేణ చ సంయుతమ్॥14॥ నారికేలజలం పీత్వా తతః శీతోపచారితః। కర్పూరాన్వితతామ్బూలం కుర్యాన్నిత్యమనర్గలమ్ ॥15॥ వృద్ధస్య స్తమ్భనకరం నష్టలిఙ్గం చ మణ్డతామ్। లిఙ్గరోగం పృష్ఠరోగం వ్రణాన్ సర్వాన్నివారయేత్ ॥16॥జమ్బీరఫలసారం వా మహాపఞ్చఫలాని వా। స్థాపయేత్ క్షణమాత్రేణ తదుద్రేకం వినాశయేత్ ॥17॥సర్వేషామపి రోగాణాం మనుష్యాణాం విశేషతః।ఏతదౌషధరాజం తు న ప్రమత్తః ప్రయోజయేత్ ॥18॥క్షయమేకాదశవిధం మేహవింశతికం జయేత్। మన్దాగ్నిం గ్రహణీం చైవ హ్యజీర్ణత్రయమేవ చ। కామసఞ్జీవనం నామ్నా సర్వవ్యాధివినాశకమ్॥19॥

అ॥ సువర్ణభస్మ 1 భా, శు॥ మాక్షికము 2 భా, రజతభస్మ 3 భా, వైక్రాంతభస్మ 4 భా, కాంతభస్మ 5 భా, తామ్రభస్మ 6 భా, సీసభస్మ 7 భా, వంగభస్మ 7 భా, అభ్రకభస్మ 8 భా, ముత్యభస్మ 9 భా, పగడభస్మ 10 భా, రససిందూరము 11 భా, ఖడ్గలోహభస్మ 11 భా, వీనిని ఖల్వమంద[illegible] మాదీఫలము, బూరుగబంక, గొబ్బివిత్తులు, గంజాయాకు, పిప్పళ్లు, లవంగములు, తక్కోలములు, అడ్డసరము, నేలగుమ్మడి, నేలతాడి, పల్లేరు, గాలిమిడి, వీనియొక్క రసములతోడను ఆవుపాలతోడను

మూడేసిరోజులు ప్రత్యేకముగ మర్దనను, భావనను, చేసి కాచకుప్పెయందుంచి వాలుకా యంత్రమందు క్రమాగ్నులచే నొకరోజువండి స్వాంగశీతలమున తీసి ఖల్వమందుంచి యీమందుకు $\frac{1}{4}$ వ వంతు శు॥ నల్లమందును కలిపి లవంగములు, జాపత్రి, కస్తూరి, పచ్చకర్పూరము, వీనిని తగుకీతిని కలిపి ఉమ్మెత్తవిత్తులతైలము, గంజాయాకురసము, అరటిపండ్లరసము, జాజికాయలకషాయము, ద్రాక్షపండ్లరసము, దానిమ్మపండ్లరసము, ఖర్జూరపుకాయలరసము, పన్నీరు, పద్మములరసము, కుంకుమపువ్వుకషాయము, వీనితో ప్రత్యేకముగ నొక్కొకజాము మర్దనను, భావనను, చేయవలయును. దీనిని రెండు వల్లముల పరిమితిగ జాజికాయలు, జాపత్రి, చందనము, లవంగములు, ఏలకులు, పిప్పళ్లు, పంచదార, తేనె, వీనితోకూడ అరటిపండుమధ్యయందుంచి పుచ్చుకొనినయెడల గుఱ్ఱపుదండమువలె అనివార్యమైన దండముకలవాడై మన్మథోద్రేకముతో మదించిన గొప్పఏనుగువలె ఎల్లప్పుడును మహాగాఢమైనరతినిచేయుటయందు సామర్థ్యముకలవాడై మూడుజాములలో నూరుగురుస్త్రీలను రమించి జయించును. పంచదారవేయబడిన పాలను తరుచుగ త్రాగవలయును. కొబ్బరికాయనీళ్ళను త్రాగి పిదప శీతోపచారమును చేసికొనవలయును. పచ్చకర్పూరముతోకూడిన తాంబూలమును ఎల్లప్పుడు సేవింపవలయును. ఈయౌషధము వృద్ధునికికూడ వీర్యస్తంభనమును చేయును. మరియు లింగము కృశించుట, నపుంసకత్వము, లింగదోషములు, నడుమునొప్పి, సమస్తమైన వ్రణములు, వీనిని నశింపజేయును. నిమ్మకాయరసమునుగాని ఫలపంచామ్లరసమునుగాని నోటియందుంచుకొనినచో క్షణకాలములో నామందుయొక్క ఉద్రేకము నశించును. విశేషమైన జాగరూకతకలవాడై సమస్తమైనవ్యాధులకు నీయౌషధమును ప్రయోగింపవలయును. ఇది ఏకాదశక్షయలు, వింశతిమేహములు, అగ్నిమాంద్యము, గ్రహణీరోగము, మూడువిధములైన అజీర్ణము, వీనిని హరింపజేయును. కామసంజీవనరస మని చెప్పబడును. సర్వవ్యాధులను నశింపజేయును.

సువర్ణపర్పటీరసము

శ్లో॥ శుద్ధసూతం పలమితం తుర్యాంశస్వర్ణసంయుతమ్। మర్దయేజ్జమ్భనీరేణ యావదేకత్వమాప్నుయాత్ ॥ 1 ॥ ప్రక్షాల్యోష్ణామ్బునా పశ్చాత్పలమాత్రే తు గన్ధకే। ద్రుతే లోహమయే పాత్రే బదరానలయోగతః ॥ 2 ॥ ప్రక్షిప్య చాలయేల్లోహే మన్దం లోహశలాకయా। తతః పాకం విదిత్వా తు రమ్భాపత్రే శనైః క్షిపేత్ ॥ 3 ॥ గోమయస్థే తత్త్రైవ రమ్భాపత్రేణ యన్త్రియేత్। శీతం తు చూర్ణితం గుఞ్జాక్రమవృద్ధం నిషేవయేత్ ॥4॥ మాషమాత్రం భవేద్యావత్తతో మాత్రాం న వర్ధయేత్। సక్షౌద్రేణోషణేనైవ లేహయేద్భిషగుత్తమః ॥5॥ గ్రహణీం

హన్తి శోషం చ సువర్ణరసపర్పటీ। సద్యో బలకరీ శుక్రవర్ధనీ వహ్నిదీపనీ। క్షయకాసశ్వాసమేహశూలాతీసారపాణ్డునుత్ ॥ 6 ॥

అ॥ శు॥ రసము 1 పలము, శు॥ సువర్ణము $\frac{1}{4}$ పలము, వీనిని నిమ్మకాయరసముతో బాగుగా కలియువరకు నూరి వేడినీటితో కడిగి పిదప ఒకపలముపరిమితిగల శుద్ధగంధకమును ఇనుపపాత్రయందు రేగుకట్టెలమంటచే కరగించి యందు వేసి ఇనుపగరటితో మెల్లగ కలియత్రిప్పి పాకమువచ్చినపిదప ఆవుపేడను కుండువలె చేసి యందుపై అరటియాకునుంచి యందుపైని మందును పోసి పైన మరల అరటియాకును కప్పి చల్లారినపిదప చూర్ణము చేయవలయును. దీనిని ఒక్కొక్కగురివిందగింజపరిమితిచొప్పున హెచ్చుచేయుచు నొకమాషపరిమితియగువరకు పరిమితిని హెచ్చుచేయవలయును. పిదప పరిమితిని హెచ్చుచేయరాదు. తేనె, పిప్పళ్లచూర్ణము, వీనితో పుచ్చుకొనవలయును. ఇట్లు సేవించినయెడల గ్రహణీరోగము, శోష, వీనిని హరించును. ఇది సువర్ణరసపర్పటియని చెప్పబడును. వెంటనే బలమును చేయును. శుక్రమును వృద్ధినొందించును. అగ్నిదీప్తిని చేయును. క్షయ, కాస, శ్వాస, మేహములు, శూల, అతిసారము, పాండువు, వీనిని హరించును.

సువర్ణపర్పటీరసము (ప్రకారాంతరము)

శ్లో॥ శుద్ధం సువర్ణదలమష్టగుణేన శుద్ధసూతేన పిణ్డితమథో వసుభాగభాజి। గన్ధే ద్రుతే బదరవహ్నిషు లోహపాత్రే దత్వావలోడ్య లఘులోహశలాకయా తత్ ॥ 1 ॥ మన్దం నిరస్య సురభీమలమణ్డలస్థే రమ్భాదలే తదుపరి ప్రణిధాయ చాన్యత్। రమ్భాదలం లఘు నియన్త్ర్య తదాదదీత శీతం సువర్ణరసపర్పటికాభిధానమ్ ॥ 2 ॥ పిత్తోల్బణే ససితయా తుగయాఽథ వాతశ్లేష్మోల్బణే కిలతుగామధుపిప్పలీభిః। క్షీణే విరేకిణి చ శోషిణి మన్దవహ్నౌ పాణ్డౌ ప్రమేహిణి చిరజ్వరిణి గ్రహణ్యామ్। వృద్ధే శిశౌ సుఖిని రాజ్ఞి తథైవ నార్యాం భైషజ్యమేతదుదితం హితమామయఘ్నమ్ ॥ 3 ॥

అ॥ శు॥ కుందనపురేకులు 1 భా, శు॥ రసము 8 భా, వీనిని కలియనూరి 8 భాగముల శు॥ గంధకమును రేగుకట్టెలమంటయందు ఇనుపపాత్రలో కరగించి యందు పోసి చిన్నఇనుపగరిటెతో కలియత్రిప్పి ఆవుపేడకుదురునందు అరటియాకువేసి యందు మెల్లగపోసి పైన చిన్నఅరటియాకును కప్పి చల్లారినపిదప తీయవలయును. ఇది సువర్ణపర్పటీరసమని చెప్పబడును. దీనిని పిత్తప్రధానవ్యాధులయందు పంచదార, తవాక్షీరి వీనితోడను, వాతశ్లేష్మప్రధానవ్యాధులయందు తవాక్షీరి, తేనె, పిప్పళ్లు, వీనితోడను, ఇయ్యవలయును. క్షీణించుట, విరేచనములగుచుండుట, శోష, అగ్నిమాంద్యము, పాండువు, ప్రమేహము, జీర్ణజ్వరము, గ్రహణి, వీనియందియ్యవలయును. వృద్ధుడు,

శిశువు, సుకుమారుడు, రాజు, స్త్రీ, వీరలకు హితకరమైనది. సమస్తవ్యాధులను నశింపజేయును.

శూలనికృంతనము

శ్లో॥ శుద్ధసూతం తథా తామ్రం శిలా మాక్షికతాలకే। రజతం గన్ధ వఙ్గే చ లోహమభ్రం చ నాగకమ్॥1॥ చూర్ణయేత్పఞ్చలవణం దేయం సర్వైశ్చతుల్యకమ్।సువర్ణం మిశ్రయేత్పశ్చాద్రసైరేతైర్విభావయేత్ ॥2॥ శుణ్ఠీజయన్తీవిజయామహారాష్ట్రికధూర్తజైః।ఖాదేదేరణ్డశుణ్ఠీభ్యాం మాషమాత్రం దినే దినే॥3॥కఫవాతామయం హన్తి చానుపానం వదామ్యహమ్।వ్యోషం సౌవర్చలం హిఙ్గు కారఞ్జం బీజమేవ చ ॥4॥ పిబేదుష్ణామ్బునానామ్నా సర్వశూలనికృన్తనమ్।అజీర్ణం గ్రహణీదోషం చామశూలంతథాహరేత్ ।ఆధ్మానముదరంగుల్మమతీసారాగ్నిమాన్ద్యకే॥5॥

అ॥ శు॥ రసము, తామ్రభస్మ, శు॥ మణిశిల, మాక్షికభస్మ, శు॥ తాళకము, రజతభస్మ, శు॥ గంధకము, వంగభస్మ, లోహభస్మ, అభ్రకభస్మ, సీసభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి నూరి వీనియన్నిటికిని సమానమగు పంచలవణములను కలిపి పిదప సువర్ణభస్మ 1 భా, కలిపి శుంఠి, తెక్కలి, గంజాయాకు, మరాటీమొగ్గలు, ఉమ్మెత్త, వీనియొక్క రసములతో భావనచేయవలయును. దీనిని ఆముదము,శుంఠి, వీనితో నొకమాషపరిమితిగ ప్రతిదినమందు సేవించినయెడల కఫవాతములచే జనించిన వ్యాధులు నశించును. త్రికటుకములు, సౌవర్చలవణము, శు॥ ఇంగువ, కానుగవిత్తులు, వీనితోచేర్చి పుచ్చుకొని వేడినీటిని త్రాగవలయును. సర్వశూలనికృంతనరసమని చెప్పబడును. ఇది అజీర్ణము, గ్రహణీదోషము, ఆమము, శూల, కడుపుబ్బరము, ఉదరవ్యాధి, గుల్మము, అతిసారము, అగ్నిమాంద్యము, వీనిని హరించును.

చంద్రశీతరసము

శ్లో॥ రసగన్ధకవైక్రాన్తం తారం హేమ తథైకతః।త్రిభాగం లోహకాన్తేఽభ్రం త్రైఫలేన విమర్దయేత్ ॥1॥శతావర్యారనేనైవ మత్స్యాక్షీమేఘనాదయోః। మేహారిపుష్పతోయేన నారికేలామ్బునా తథా॥2॥ మర్దయేత్త్రిదినం చైవ హ్యుశీరం దాడిమం ఫలమ్। ముస్తకం చన్దనం చైభిః సప్తధా పరిభావయేత్ ॥3॥ఏకగుఞ్జామితం సేవ్యం ద్రాక్షాఖర్జూరమాక్షికైః।స్త్రీణాం ప్రదరరోగం చ సర్వమేహాన్వినాశయేత్ ॥4॥ యోనిదోషం లిఙ్గదోషం తృష్ణాం తాపం చ నాశయేత్ ।గర్భస్య వృద్ధిం పుష్టిం

చ శీతం వీర్యం చ వర్ధయేత్ ॥5॥ అనుపానవిశేషేణ వాతపిత్తహరః పరమ్। పుష్టితేజోబలకరః క్షయిణామమృతం తథా। చన్ద్రశీతరసో నామ శ్రీమచ్చన్ద్రవినిర్మితః ॥6॥

అ॥ శు॥ రసము 1 భా, శు॥ గంధకము 1 భా, వైక్రాంతభస్మ 1 భా, రజతభస్మ 1 భా, సువర్ణభస్మ 1 భా, లోహభస్మ 3 భా, కాంతభస్మ 3 భా, అభ్రకభస్మ 3 భా, వీనిని త్రిఫలములు, పిల్లిపీచర, పొన్నగంటికూర, చిత్తికూర, తంగేడుపువ్వులు, వీనియొక్క రసములతోడను కొబ్బరికాయనీటితోడను మూడేసిరోజులు మర్దించి వట్టివేళ్ళు, దానిమ్మపండ్లు, తుంగగడ్డలు, మంచిగంధము, వీనియొక్క రసములతో ఏడేసి భావనలను చేయవలయును. దీనిని ద్రాక్షపండ్లరసము, ఖర్జూరపుకాయల రసము, తేనె, వీనితో నొకగురివిందగింజపరిమితిగ సేవించినయెడల స్త్రీలయొక్క ప్రదరవ్యాధి, సమస్తమైన మేహములు, యోనిదోషములు, లింగదోషములు, దప్పిక, శరీరతాపము, ఇవి నశించును. ఇది గర్భవృద్ధిని, గర్భపుష్టిని, చలువను, వీర్యవృద్ధిని, చేయును. అనుపానభేదముచే వాతపైత్యములను హరించును. శరీరపుష్టి, తేజస్సు, బలము, వీనిని చేయును. క్షయరోగులకు అమృతముతో సమానమైనది. చంద్రశీతరసమని చెప్పబడుచున్నది. చంద్రునిచే చెప్పబడినది.

ఆమకులాంతకము

శ్లో॥ పారదం గన్ధకం చాభ్రం లోహం చాపి వరాటకమ్ । రౌప్యం చాతివిషం చైవ కర్షభాగం ప్రకల్పయేత్ ॥ 1 ॥ ధాన్యశుణ్ఠీకృతక్వాథైర్భావయేచ్చ పృథక్పృథక్ । గుఞ్జాప్రమాణవటికాం కారయేత్కుశలో భిషక్ ॥ 2 ॥ భక్షయేత్ ప్రాతరుత్థాయ గురుదేవద్విజార్చకః । దగ్ధబిల్వం గుడం చైవ కుర్యాత్తదనుపానకమ్ ॥ 3 ॥ అజాదుగ్ధేన వా పేయః జమ్బూత్వక్శృతకేన వా । అతిసారే జ్వరే ఘోరే గ్రహణ్యామరుచౌ తథా ॥ 4 ॥ ఆమే శూలే భ్రమే చైవ పిచ్ఛారక్తస్రుతౌ తథా । శోఫే రక్తాతిసారే చ సంగ్రహగ్రహణీషు చ ॥ 5 ॥

అ॥ శు॥ రసము, శు॥ గంధకము, అభ్రకభస్మ, లోహభస్మ, గవ్వలభస్మ, రజతభస్మ, అతివస, వీనినొక్కొకకర్ష పరిమితిగ గ్రహించి ధనియాలు, శుంఠి, వీనియొక్క కషాయములతో ప్రత్యేకముగ భావనచేసి యొకగురివిందగింజపరిమితిగల మాత్రలను చేయవలయును. ఉదయమునలేచి గురువులను, దేవతలను, బ్రాహ్మణులను, పూజించి యొకమాత్రను మారేడుకాయలమసి, బెల్లము, వీనితో గాని మేకపాలతోగాని నేరేడుచెక్క కషాయముతోగాని సేవించినయెడల అతిసారము, తీవ్రమైన జ్వరము, గ్రహణి, అరుచి, ఆమదోషము, శూల, భ్రమ, జిగురుపడుట, రక్తస్రావము, నంజు, రక్తాతిసారము, సంగ్రహగ్రహణి, ఇవి నశించును.

కామవిలాసరసము

శ్లో॥ రసం చాభ్రకం హేమం తారం వఙ్గం మాక్షికభస్మకమ్ । నాగం శుల్బం మృతం కాన్తం సమభాగం చ కారయేత్ ॥ 1 ॥ మర్కటీక్షురబీజాని శుద్ధం చైవాహిఫేనకమ్ । ఏతదేకీకృతం సర్వం గోక్షీరేణ చ మర్దయేత్ ॥ 2 ॥ శాల్మలీరసకేనైవ తాలమూల్యా రసేన చ । కణాకుఙ్కుమకక్కోలచన్దనైశ్చ విభావయేత్ ॥ 3 ॥ వల్లయుగ్మం చ దాతవ్యం క్షీరాజ్యమధుసంయుతమ్ । వింశతిం చ ప్రమేహాంశ్చ సర్వరోగాన్నిహన్తి చ ॥ 4 ॥ వీర్యస్తమ్భం కరోత్యేవ కామోద్దీపనకృన్మహాన్ । సహర్షమనసా నిత్యం రమతే యోషితాం శతమ్ । అయం కామవిలాసాఖ్యో రసో దేవవినిర్మితః ॥ 5 ॥

అ॥ రసభస్మ, అభ్రకభస్మ, సువర్ణభస్మ, రజతభస్మ, వంగభస్మ, మాక్షికభస్మ, సీసభస్మ, తామ్రభస్మ, కాంతభస్మ, దూలగొండివిత్తులు, గొబ్బివిత్తులు, శు॥ నల్లమందు, వీనిని సమభాగములుగ గ్రహించి ఆవుపాలతోడను బూరుగబంక, తాటివేళ్లు, పిప్పళ్లు, కుంకుమపువ్వు, తక్కోలములు, నందనము, వీనియొక్కరసములతోడను మర్దనను, భావనను, చేయవలయును. దీనిని రెండువల్లములపరిమితిగ పాలు, నెయ్యి, తేనె, వీనితో సేవించినయెడల ఇరువదిప్రమేహములును, సర్వరోగములును, హరించును. ఇది వీర్యస్తంభనమును, అధికమగు కామోద్రేకమును, చేయును. దీనిని సేవించువాడు సంతోషముతోకూడిన మనస్సుతో ననేకస్త్రీలను రమించును. ఈకామవిలాసరసము దేవతలచే చెప్పబడినది.

సూర్యప్రభారసము

సీ॥ కాంతవిద్రుమశంఖగంధకమాక్షికటంకణరోచనకుంకుమములు । కటుకరోహిణి చిత్రకము జున్న రొయిపీత పావుదారులును పిప్పలిమరిచి।కర్పురంబు కస్తూరి కమఠనక్రంబులచేదు లొక్కొక పాలు చెలువుగాను । రసభస్మగరళ తామ్రములునభ్రకము లోహమును రెండేసిభాగములు నల్ల । మందును నాభియు సిందూరమును నాలుగేసి భాగంబులు వేసి పిదప । త్రికటుకటుకవహ్ని త్రిఫలకషాయంబు ఝషబర్హిగాధికఛాగపిత్త । ముల లికుచదత్తూరముల హంసపాదిస్వరసముల మూడహోరాత్రములను । మర్దించి సర్షపమానమాత్రలుచేసి సేవింప ననుపానచిత్రమెరిగి । సర్వరోగప్రపంచంబు సమయజేసి । భాసిలుచునుండు సూర్యప్రభారసంబు । సూర్యనారాయణజగత్పతి సుకృతబుద్ధి । నవని నిర్మించె బ్రఖ్యాతి నమృతముగను॥

అ॥ కాంతభస్మ 1 భా, పగడభస్మ 1 భా, శంఖభస్మ 1 భా, శు॥ గంధకము 1 భా, హేమమాక్షికభస్మ 1 భా, శు॥ టంకణము 1 భా, గోరోచనము 1 భా, కుంకుమపువ్వు 1 భా, కటుకరోహిణి 1 భా, చిత్రమూలము 1 భా, జున్ను 1 భా, రొయ్యిపీత 1 భా, పావుదారు 1 భా, పిప్పళ్లు 1 భా, మిరియాలు 1 భా, పచ్చకర్పూరము 1 భా, కస్తూరి 1 భా, మొసలిచేదు 1 భా, తాబేలుచేదు 1 భా, రసభస్మ 2 భా, గరళము 2 భా, తామ్రభస్మ 2 భా, అభ్రకభస్మ 2 భా, లోహభస్మ 2 భా, శు॥ నల్లమందు 4 భా, శు॥ నాభి 4 భా, రససిందూరము 4 భా, వీనిని త్రికటుకములు, కటుకరోహిణి, చిత్రమూలము, త్రిఫలములు, వీనియొక్క రసములతోడను చేప, నెమలి, ఉడుము, మేక, వీనియొక్క పిత్తములతోడను నిమ్మకాయలు, ఉమ్మెత్త, హంసపాది, వీనియొక్క రసములతోడను మూడహోరాత్రములు మర్దించి ఆవాలంతమాత్రలు చేయవలయును. వీని ననుపానభేదములతో సేవించినయెడల సమస్తవ్యాధులు నశించును. సూర్యప్రభారసంబనబడు దీనిని సూర్యనారాయణజగత్పతి భూమియందమృతమగునట్లుగ చెప్పెను.

నీలకంఠరసము

శ్లో॥ వజ్రసూతేఽభ్రహేమార్కం తీక్ష్ణం ముణ్డం క్రమోత్తరమ్ । మారితాని విమర్ద్యామ్లవర్గేణ దివసత్రయమ్ ॥1॥ త్రిక్షారం పఞ్చలవణం మర్దితస్య సమం తథా । దత్వా నిర్గుణ్డికాద్రావైర్మర్దయేద్దివసత్రయమ్ ॥2॥ శుష్కమేతద్విచూర్ణ్యాథ విషం స్యాదష్టమాంశతః । టఙ్కణం విషతుల్యాంశం దత్వా జమ్బీరజద్రవైః ॥3॥ భావయేద్దినమేకం తు రసోఽయం నీలకణ్ఠకః ॥ దాతవ్యస్సర్వరోగేషు సంనిపాతే విశేషతః ॥4॥ ద్విగుఞ్జామార్ద్రకద్రావైర్ఘృతైర్వా వాతరోగిణామ్ । నిర్గుణ్డీమూలచూర్ణం తు మాహిషాఖ్యం చ గుగ్గులుమ్ ॥5॥ సమాంశం మర్దయేదాజ్యే తద్వటీ కర్షసంమితా । అనుయోజ్యా ఘృతైర్నిత్యం స్నిగ్ధముష్ణం చ భోజనమ్ ॥6॥ మణ్డలాన్నాశయేత్సర్వాన్వాతరోగాన్న సంశయః । సంనిపాతే పిబేచ్చాను రవిమూలకషాయకమ్ । ధాన్యశుణ్ఠీకషాయేణ త్వజీర్ణకులనాశకః ॥7॥

అ॥ వజ్రభస్మ 1 భా, రసభస్మ 2 భా, అభ్రకభస్మ 3 భా, సువర్ణభస్మ 4 భా, తామ్రభస్మ 5 భా, తీక్ష్ణలోహభస్మ 6 భా, ముండలోహభస్మ 7 భా, వీనిని అమ్లవర్గద్రవ్యరసములతో మూడురోజులు మర్దించి వీనియన్నిటికిని సమానమగు మూడుక్షారములను, పంచలవణములను, కలిపి వావిలిరసముతో మూడురోజులు మర్దించి ఎండినపిదప నూరి యీ మందుకు నెనిమిదవవంతు శు॥ నాభిని, నాభితో సమానమగు

శు॥ టంకణమును, కలిపి నిమ్మకాయరసముతో నొకరోజు భావనచేయవలయును. ఇది నీలకంఠరసమని చెప్పబడును. దీనిని అల్లపురసముతో రెండుగురివిందగింజలపరిమితిగ సమస్తవ్యాధులయందును, ప్రధానముగ సంనిపాతమందును, ఇయ్యవలయును. వాతరోగులకు నేతితోకూడ నియవచ్చును. వావిలివేళ్లచూర్ణమును, శు॥ మహిసాక్షి గుగులును, సమభాగములుగ గ్రహించి నేతితో నూరి కరప్రమాణముకల మాత్రలను చేసి నేతితోకూడ నీమాత్రను మందుసేవించినవెంటనే పుచ్చుకొనుచు స్నిగ్ధగుణమును ఉష్ణవీర్యమును కల ఆహారమును భుజించుచుండినయెడల నొకమండలముదినములకు సమస్తవాతవ్యాధులును నిశ్చయముగ నశించును. సంనిపాతమందు జిల్లేడువేళ్ల కషాయముతోడను, అజీర్ణమందు ధనియాలు శుంఠి వీనియొక్క కషాయముతోడను, ఇయ్యవలయును.

లఘుబాలసూర్యోదయము

శ్లో॥ హారవీర్యం త్రిభాగం చ నిశరాజం చ గన్ధకమ్। శుద్ధామ్రతం ద్వాదశ చ తీక్ష్ణం చ ద్విజరాజకమ్ ॥1॥ వరాటం తు చతుర్భాగం బాణభాగం తథాఽభ్రికమ్।మరిచం సూతతుల్యం తు గన్ధతుల్యం తు తామ్రికమ్॥2॥హారవీర్యార్ధకిట్టం తు శరభాగం తు విద్రుమమ్। మర్దయే దార్ద్రికస్యైవ జమ్బీరస్య రసేన చ ॥3॥ గులికాన్బదరీబీజాన్వజ్రమూషే వినిక్షిపేత్। యన్త్రేణ వాలుకాఖ్యేన పాచయేత్ రుద్రయామకమ్ ॥4॥ స్వాఙ్గశీతలముద్ధృత్య దాతవ్యశ్చానుపానకైః। అన్తర్జ్వర శ్వాసకాసఛర్దిపాణ్డుషు శ్లేష్మకే ॥5॥ మూత్రకృచ్ఛ్రేఽతిసారే చ సర్వరోగే హితస్తథా। బాలసూర్యోదయో నామ ప్రసిద్ధో దేహవృద్ధిదః ॥6॥

అ॥ శు॥ రసము 3 భా, శు॥ గంధకము 1 భా, శు॥ నాభి 12 భా, ఖడ్గలోహభస్మ 1 భా, గవ్వలభస్మ 4 భా, అభ్రకభస్మ 5 భా, మిరియాలు 3 భా, తామ్రభస్మ 1 భా, మాండూరభస్మ 1½ భా, పగడభస్మ 5 భా, వీనిని అల్లపురసముతోడను, నిమ్మకాయలరసముతోడను, మర్దించి రేగుగింజలంతమాత్రలను చేసి వజ్రమూసయందుంచి వాలుకాయంత్రమందు పదునొకండుజాములు వండి స్వాంగశీతలమున తీయవలయును. దీనిని తగుననుపానములతో అంతర్గతజ్వరము, శ్వాస, కాస, వాంతి, పాండువు, శ్లేష్మవ్యాధులు, మూత్రకృచ్ఛ్రము, మూత్రాతిసారము, వీనియందును సర్వరోగములందును ఇయ్యవలయును. ఇది బాలసూర్యోదయమని చెప్పబడును. దేహవృద్ధిని చేయును.

వంటబాలసూర్యోదయము

శ్లో॥ సూతం స్యాద్దశధా చ హాటకమిదం చైకం మృతం వారిజం। భాగం ద్వాదశ గన్ధకస్య సకలం ద్రవ్యం కృతం నిర్మలమ్।

కన్యాహంసపదీరసైశ్చ సుచిరం పిష్ట్వా కృతం గోలకమ్ ।క్షిప్త్వా కాచఘటోదరే పటవృతే కుమ్భే చ సికతాయుతే ॥1॥ పక్త్వా తు త్రిదినం క్రమాగ్నిసహితం స్వాఙ్గం సశీతోద్భవం। చోద్యద్భాస్కరతుల్యరాగసహితం భిత్వా తు దివ్యౌషధమ్। తత్పాదాంశకమభ్రభస్మసహితం కాన్తం తదర్ధాన్వితం। తాప్యం తత్తులితం నిధాయ చ మృతం నాగం తదర్ధం క్షిపేత్ ॥2॥ కస్తూరీఘనసారకుఙ్కుమరజోజాతీఫలం త్ర్యూషణం। ప్రత్యేకం భుజగాంశపాదసహితం క్షిప్తం చ ఖల్వోదరే। మర్ద్యం పూర్వరసేన యోజితమిదం వల్లం సదా ఖాదయేత్। పాణ్డుం శోఫహలీమకోదరగదాస్యక్ష్మాణి మేహం జయేత్ ॥3॥ కాసశ్వాసగలామయాశ్మరిరుజం మూత్రేక్షుమేహాదికాన్। హిక్కారోచకముగ్రరక్తప్రదరం ప్లీహోనమున్మాదకమ్ । నానారోగహితానుపానసహితం నానామయధ్వంసకం। సర్వం సౌఖ్యకరం రసాయనమిదం శ్రీనిత్యనాథోదితమ్। యద్వైభషజ్యగణస్య భూషణమిదం శ్రీబాలసూర్యోదయమ్ ॥4॥

అ॥ శు॥ రసము 10 భా, సువర్ణభస్మ 1 భా, తామ్రభస్మ 1 భా, శు॥ గంధకము 12 భా, వీనిని కలుబంద, హంసపాది, వీనియొక్క రసములతో మర్దించి మాత్రలుచేసి మట్టిపూసిన గుడ్డలతో చుట్టబడిన కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు క్రమాగ్నులచే మూడురోజులు వండి స్వాంగశీతలమున తీసి ఉదయించుచున్న సూర్యునివలె ఎర్రగనుండు ఆ మందును గ్రహించి యా మందుకు నాలుగవవంతు అభ్రకభస్మను, అభ్రకభస్మలో సగము కాంతభస్మను, కాంతభస్మతో సమానము వెండిభస్మను, వెండిభస్మలో సగము సీసభస్మను, సీసభస్మలో ప్రత్యేకముగ నాల్గవవంతు చొప్పున కస్తూరి పచ్చకర్పూరము కుంకుమపువ్వు జాజికాయలు త్రికటుకములు వీనిని, కలిపి ఖల్వమందుంచి హంసపాది, కలుబంద, వీనియొక్క రసములతో మర్దింపవలయును. దీనిని వల్లపరిమితిగ సేవించినయెడల పాండువు, నంజు, హలీమకము, ఉదరరోగము, రాజయక్ష్మ, మేహము, కాస, శ్వాస, కంఠవ్యాధులు, అశ్మరి, మూత్రకృచ్ఛ్రము, ఇక్షుమేహము మొదలగువ్యాధులు, ఎక్కిళ్ళు, అరోచకము, తీవ్రమైన రక్తప్రదరము, ప్లీహవ్యాధి, ఉన్మాదము, ఇవి నశించును. ఆయా రోగములకు తగిన యనుపానములతో నిది సమస్తవ్యాధులను హరించును. సౌఖ్యమును కలిగించును. రసాయనము నిత్యనాథునిచే చెప్పబడినది. సమస్తౌషధములలోను శ్రేష్ఠమైనది. బాలసూర్యోదయమని చెప్పబడును.

బాలసూర్యోదయము

శ్లో॥ సూతం త్రైగుణ్యగన్ధం పరిమితమమృతం భానుతీక్ష్ణం చ నేత్రం। చారూఢం తచ్చతుర్థం గగనశరయుతం మారిచం సర్వతుల్యమ్।

ఏతద్ద ద్యాన్నిహన్తి జ్వరవనదహనం శ్వాసకాసం చ ఛర్దిం। పాణ్డుం ప్లీహప్రమేహౌ క్షయగుదజరుజౌ లిఙ్గదోషం చ పుంసామ్॥1॥ నారీణాం యోనిదోషం బహువిధప్రదరాన్మూత్రకృచ్ఛ్రంచ సర్వం। నామ్నాయం బాలసూర్యోదయ ఇతి కథితో రోగహారీ మునీన్ద్రైః ॥2॥

అ॥ శు॥ రసము 1 భా, శు॥ గంధకము 3 భా, శు॥ నాభి 3 భా, తామ్రభస్మ 2 భా, ఖడ్గలోహభస్మ 2 భా, శు॥ ఇంగువ $\frac{1}{2}$ భా, అభ్రకభస్మ 5 భా, మిరియాలు 16$\frac{1}{2}$ భా, ఇట్లు వీనిని గ్రహించి సేవించినయెడల జ్వరము, శ్వాస, కాస, వాంతి, పాండువు, ప్లీహవ్యాధి, ప్రమేహము, క్షయ, అర్శస్సు, పురుషులయొక్క లింగదోషము, స్త్రీలయొక్క యోనిదోషము, సమస్తమైన ప్రదరములు, సమస్తమైన మూత్రకృచ్ఛ్రములు, ఇవి నశించును. ఇది బాలసూర్యోదయమని చెప్పబడును. సమస్తవ్యాధులను హరించును. మునీశ్వరులచే చెప్పబడినది.

మహాబాలసూర్యోదయము

శ్లో॥ సూతం త్రైగుణ్యగన్ధం పరిమితమమృతం భానుతీక్ష్ణం చ నేత్రం। చాగూఢం తచ్చతుర్థం గగనశరయుతం కాన్తతారే చ తుల్యే। మారీచం చైకయుక్తం త్రిచతురసహితం నాగవఙ్గం క్రమేణ। తే రమ్యం సూక్ష్మమర్ద్యం మునిరసమథితం చాటరూషేక్షురాభ్యామ్ ॥1॥ ఏతద్ద ద్యాన్నిహన్తి జ్వరకులవిపినం శ్వాసకాసం చ ఛర్దిం। పాణ్డుం శూల ప్రమేహాన్జయతి గుదరుజాః ప్లీహగుల్మాన శేషాన్। వాతవ్యాధేః కుఠారః క్షయజకఫరుజో రాజయక్ష్మాదిరోగాన్। నామ్నాఽయం బాలసూర్యోదయ ఇతి కథితో విష్టపేఽయం ప్రసిద్ధః ॥2॥

శు॥ రసము 1 భా, శు॥ గంధకము 3 భా, శు॥ నాభి 3 భా, తామ్రభస్మ 2 భా, తీక్ష్ణలోహభస్మ 2 భా, శు॥ ఇంగువ $\frac{1}{2}$ భా, అభ్రకభస్మ 5 భా, కాంతభస్మ 5 భా, వెండిభస్మ 5 భా, మిరియాలు 1 భా, సీసభస్మ 3 భా, వంగభస్మ 4 భా, వీనిని మెత్తగనూరి అవిసియాకు, అడ్డసరము, గొబ్బి, వీనియొక్క రసములతో మర్దింపవలయును. దీనిని సేవించినయెడల జ్వరములు, శ్వాస, కాస, వాంతి, పాండువు, శూల, ప్రమేహములు, మూలవ్యాధి, ప్లీహవ్యాధి, గుల్మము, వాతవ్యాధులు, క్షయవలనజనించిన కఫవ్యాధులు, రాజయక్ష్మ మొదలగువ్యాధులు, ఇవి నశించును. ఇది బాలసూర్యోదయ మనబడును. లోకమందు ప్రసిద్ధమైనది.

వంటమహాబాలసూర్యోదయము

శ్లో॥ దశభాగం శుద్ధసూతం గన్ధం ద్వాదశభాగకమ్। ద్విభాగే చ శిలాతాళే తాలార్ధం శుద్ధస్వర్ణకమ్ ॥1॥ తారం తామ్రం నాగవఙ్గే

స్వర్ణపాదాంశకాని చ। కుమారీదాడిమద్రావైశ్చిత్రమూలద్రవేణ చ ॥2॥ త్రిదినం మర్దయేత్సమ్యక్కాచకూప్యాస్తతః క్షిపేత్। సమ్యగావేష్టయేత్పశ్చాద్వస్త్రఖణ్డైస్సమృత్తికైః ॥3॥ గోలకం తం క్షిపేద్భాణ్డే వాలుకాసహితే భిషక్। త్రిదినం పాచయేచ్చుల్ల్యాం మన్దమధ్యోత్తమైః క్రమాత్ ॥4॥ స్వాఙ్గశీతలముద్ధృత్య సిన్దూరం రక్తవర్ణకమ్। సిద్ధం చైతదితి జ్ఞాత్వా సర్వరోగేషు యోజయేత్ ॥5॥ సంనిపాతజ్వరం ఘోరం చైకాదశక్షయం హరేత్। ఉదరాణి చ సర్వాణి వాతరోగాన్విశేషతః ॥6॥ సన్తతోచ్ఛ్వాసకాసౌ చ వలీపలితనాశకః। గుఞ్జాద్వయం ప్రదాతవ్యం తత్తద్రోగానుపానతః ॥7॥ నాశయేదితి తత్సర్వం శివేన పరిభాషితః। బాలసూర్యోదయో నామ భిషగాశ్చర్యకారకః ॥8॥

అ॥ శు॥ రసము 10 భా, శు॥ గంధకము 12 భా, శు॥ మణిశిల 2 భా, శు॥ తాళకము 2 భా, శు॥ బంగారము 1 భా, వెండిభస్మ $\frac{1}{4}$ భా, తామ్రభస్మ $\frac{1}{4}$ భా, సీసభస్మ $\frac{1}{4}$ భా, వంగభస్మ $\frac{1}{4}$ భా, వీనిని కలబంద, దానిమ్మ, చిత్రమూలము, వీనియొక్క రసములతో మూడురోజులు బాగుగ మర్దించి కాచకుప్పెయందుంచి పైన మట్టిపూసినగుడ్డలతో బాగుగచుట్టి దానిని ఇసుకతోకూడిన కుండయందుంచి పొయ్యిమీదనుంచి మందమధ్యమతీవ్రాగ్నులచే మూడురోజులు వండి స్వాంగశీతలమున తీసి ఎఱ్ఱగ సిందూరించుటచే తయారైనదానిని గ్రహింపవలయును. దీనిని సర్వరోగములయందు నియ్యవలయును. ఇది ఘోరమైన సంనిపాతజ్వరము, ఏకాదశక్షయలు, సమస్తమైన ఉదరరోగములు, వాతవ్యాధులు, ఎల్లప్పుడు ఎగరొప్పుట, దగ్గు, శరీరము ముడతలుపడుట, వెంట్రుకలు నెరయుట, వీనిని హరింపజేయును. రెండుగురివిందగింజలపరిమితిగ నాయా యనుపానములతో నిచ్చినయెడల సమస్తరోగములను నశింపజేయునని ఈశ్వరునిచే చెప్పబడెను. బాలసూర్యోదయమని చెప్పబడును. గుణములచే వైద్యుల కాశ్చర్యమును కలిగించును.

సువర్ణబాలసూర్యోదయము

శ్లో॥ సువర్ణం రజతం కాంస్యం తామ్రభస్మ తథైవ చ। మృతసూతం తథా గన్ధం నాగం వఙ్గం చ లోహకమ్ ॥1॥ పునర్నవాకుమారీభ్యాం ద్విదినం చ విమర్దయేత్। గులికాన్కారయేచ్చైవ హ్యాతపే చైవ శోషితాన్ ॥2॥ కాచకూప్యాం నివేశ్యాథ వాలుకాయన్త్రయోగతః। త్రివిధాగ్నిక్రమేణైవ పాచయేత్పఞ్చయామకమ్ ॥3॥ స్వాఙ్గశీతలముద్ధృ

త్య దినమేకం విమర్దయేత్। త్రిఫలాక్వాథకేనైవ చణ్డాల్యార్ద్రిరసైస్తథా ॥4॥ మత్స్యాక్ష్యాశ్చ రసేనైవ నాగవల్లీరసేన చ। అనుపానవిశేషేణ నానారోగనివారణమ్। బాలసూర్యోదయో నామ సీతానాథప్రకల్పితః ॥5॥

అ॥ బంగారుభస్మ, వెండిభస్మ, కంచుభస్మ, తామ్రభస్మ, రసభస్మ, శు॥ గంధకము, నాగభస్మ, వంగభస్మ, లోహభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి గలిజేరు, కలుబంద, వీనియొక్క రసములతో రెండురోజులు మర్దించి గులికలుచేసి ఎండయందు ఎండించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు మూడువిధములైన యగ్నులచే క్రమముగ నైదుజాములు వండి సాంగశీతలమున తీసి త్రిఫలాకషాయముతోడను నీలియాకు, అల్లము, పొన్నగంటికూర, తమలపాకులు, వీన్నియొక్క రసములతోడను ఒక్కొక దినము మర్దించవలయును. దీనిని అనుపానవిశేషములతో నిచ్చినయెడల సమస్తవ్యాధులు నశించును. బాలసూర్యోదయమని చెప్పబడును. సీతానాథునిచే చెప్పబడినది.

సువర్ణమహాబాలసూర్యోదయము

శ్లో॥ శుద్ధసూతంగృహీత్వాదౌ పలద్వితయసమ్మితమ్। శుద్ధగన్ధం చ తత్సామ్యం హేమరౌప్యే చ కర్షకే ॥1॥ కాన్తాభ్రేతామ్రతీక్ష్ణే చ నాగవఙ్గే చ మాక్షికమ్। వైక్రాన్తం చ తథా సర్వం కర్షార్ధం చ నిదాపయేత్ ॥ 2 ॥ హంసపాదీకుమారీభ్యామీశ్వరీమూలచిత్రకైః। సంమర్ద్య కజ్జలీం కృత్వా కాచకూప్యాం నివేశయేత్ ॥3॥ వాలుకాయన్త్రభాణ్డస్థం న్యసేచ్చుల్ల్యాం ప్రయత్నతః। దినత్రయంత్వహోరాత్రే క్రమవహ్నిం చ దీపయేత్ ॥ 4 ॥ స్వాఙ్గశీతలతాయాం తు సమాకృష్య రసోత్తమమ్। ఇన్ద్రగోపసమం చైవ తేజసా యోజయేద్బుధః ॥ 5 ॥ ఏతత్సర్వం నిధాయాథ పునః ఖల్వే శుభేఽహని। ద్వినిష్కం మృగనాభిం చ దేవపుష్పం చ తత్సమమ్ ॥6॥ నిష్కమాత్రం చ కర్పూరం సమ్యఙ్మేలయ యత్నతః। దృఢం మర్ద్యం జలేనైవ గులికాన్కారయేత్సుధీః ॥7॥ యోజ్యం సర్వేషు రోగేషు గుఞ్జాద్వయమితం రసమ్। అశీతివాతజాన్రోగాన్హన్తి శూలత్రయం తథా ॥8॥ వింశతిశ్లేష్మరోగాంశ్చ చతుర్వింశతిపైత్తికాన్। తత్తద్రోగానుపానేన నిహన్తి సకలామయాన్ ॥9॥ క్షయమేకాదశవిధంగ్రహణీం పాణ్డుకామలే। కుమ్భకామలకాంచైవహ్యుదావర్తం మహోదరమ్ ॥10॥ దీపనం పరమం ప్రోక్తం సర్వనాశకరః పరమ్।

బాలానాం పరమం పథ్యం వృష్యశ్చాయుర్వివర్ధకః ॥11॥ బహునాత్ర కిముక్తేన సర్వరోగహరః పరమ్। బాలసూర్యసమాభశ్చ బాలసూర్యోదయో రసః ॥ 12 ॥

అ॥ శు॥ రసము 2 పలములు, శు॥ గంధకము 2 ప, సువర్ణభస్మ 1 కర్షము, వెండిభస్మ 1 క, కాంతభస్మ $\frac{1}{2}$ క, అభ్రకభస్మ $\frac{1}{2}$ క, తామ్రభస్మ $\frac{1}{2}$ క, ఖర్పరలోహభస్మ $\frac{1}{2}$ క, నసభస్మ $\frac{1}{2}$ క, వంగభస్మ $\frac{1}{2}$ క, మాక్షికభస్మ $\frac{1}{2}$ క, వైక్రాంతభస్మ $\frac{1}{2}$ క, ఇట్లు వీనిని గ్రహించి హంసపాది, కలుబంద, ఈశ్వరివేరు, చిత్రమూలము, వీనియొక్క రసములతో కాటుకవలె మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు మూడురోజులు అహోరాత్రములందు క్రమాగ్నులచే వండి సాంగశీతలమైనపిదప ఆరుద్రపురుగుతో సమానకాంతిగల రసమును (సిందూరము) గ్రహించి యామందును అన్నిటిని తిరిగి ఖల్వమందుంచి కస్తూరి 2 నిష్కములు, లవంగములు 2 ని, పచ్చకర్పూరము 1 ని, వీనినికూడ కలిపి ఉదకముతో దృఢముగ మర్దించి గులికలను (కుప్పెలను) చేయవలయును. దీనిని రెండుగురివిందగింజలపరిమితిగ సమస్తరోగములందియ్యవలయును. ఇది ఎనుబదివాతవ్యాధులను, మూడువిధములగుశూలలను, ఇరువదిశ్లేష్మవ్యాధులను, ఇరువదినాలుగుపైత్యవ్యాధులను, హరించును. ఆయారోగములకుతగినయనుపానములతో సమస్తరోగములను హరించును. ఏకాదశక్షయలు, గ్రహణి, పాండువు, కామిర్ల, కుమ్భకామల, ఉదావర్తము, మహోదరము, వీనిని సమస్తవ్యాధులను నశింపజేయును. అగ్నిదీప్తిని చేయును. బాలురకు మిక్కిలిహితకరమైనది. శుక్రమును, ఆయువును, వృద్ధినొందించును. సమస్తరోగములను హరించునని విశేషముగ జెప్పనవసరములేదు. ఇది బాలసూర్యునితో సమానమైన కాంతిగలదిగ నుండును. బాలసూర్యోదయమని చెప్పబడును.

కనకబాలసూర్యోదయము

శ్లో॥ సూతాత్త్రిగుణ్యగన్ధం విమలకనకయుతం భానుతీక్ష్ణం చ నేత్రం। చారూఢం తచ్చతుర్థం గగనశరయుతం కాన్తభూతించ తుల్యమ్। మారీచం సూతభాగం త్రయమపి రజతం విద్రుమం శుక్తిజాతం। సిన్దూరం నాగవఙ్గం త్రయమపి సకలం ఖల్వమధ్యేతు మర్ద్యమ్ ॥1॥ గోక్షీరం గోక్షురం వైశ్వతపదిసహితం గోపివాశేక్షురాశ్చ। భూకూష్మాణ్డస్య కన్దం ముసలికదలికాశాల్మలీమూలమేతైః। ఏనం దద్యాన్నిహన్తి జ్వరవనదహనం శ్వాసకాసం చ ఛర్దిం। పాణ్డుం శూలప్రమేహౌ న్వరతి గుదరుజా లిఙ్గదోషం చ పుంసామ్ ॥ 2॥ యోషాణాం యోనిదోషం బహువిధప్రదరాన్రాజయక్ష్మాతిసారాన్। నామ్నాయం బాలసూర్యోదయ ఇతి కథితో రోగహారీ మునీన్ద్రైః ॥ 3 ॥

అ॥ శు॥ పాదరసము 1 భా, శు॥ గంధకము 3 భా, శు॥ నాభి 2 భా, బంగారుభస్మ 2 భా, తామ్రభస్మ 2 భా, లోహభస్మ 2 భా, గవ్వలభస్మ ½ భా, అభ్రకభస్మ 5 భా, కాంతభస్మ 5 భా, మిరియాలు 1 భా, వెండిభస్మ 1 భా, పగడభస్మ 1 భా, ముత్యభస్మ 1 భా, రససిందూరము 1 భా, సీసభస్మ 1 భా, వంగభస్మ 1 భా, వీని నన్నిటిని ఖల్వమందుంచి ఆవుపాలతోడను పల్లేరు, పిల్లిపీచర, పాలసుగంధి, అడ్డసరము, గొబ్బి, నేలగుమ్మడుసుంప, నేలతాడి, అరటిదుంప, బూరుగవేళ్లు, వీనియొక్క రసములతోడను మర్దించవలయును. దీని నిచ్చినయెడల జ్వరము, శ్వాస, కాస, వాంతి, పాండువు, శూల, ప్రమేహములు, అర్శస్సు, పురుషులయొక్క లింగదోషము, స్త్రీలయొక్క యోనిదోషము, అనేకవిధములైన ప్రదరములు, రాజయక్ష్మ, అతిసారము, ఇవి హరించును. ఇది బాలసూర్యోదయమని చెప్పబడును. సమస్తవ్యాధులను హరించును. మునీశ్వరులచే చెప్పబడినది.

కామేశ్వరరసము

శ్లో॥ మృతసూతాభ్రకే స్వర్ణం కాన్తం తీక్ష్ణం మృతం తథా। ప్రవాళం మౌక్తికం వఙ్గం శోధితం చ శిలాజతు ॥1॥ రమ్భా గోక్షుర శాల్మల్యాశ్చేక్షుర్వాశా శతావరీ। బీజానీక్షురకస్యైవ మర్కటీ జీరకం బలా॥2॥ అశ్వగన్ధా విదారీ చ తథా భూశర్కరాపి వై। మృణాలం వాలకం కుష్ఠం చైలా చన్దనముత్పలమ్॥3॥ జాతీపత్రం జాతిఫలం కూష్మాణ్డః కదలీఫలమ్। ద్రాక్షా ఖర్జూరవిజయే చార్ద్రకం తు తథైవ చ ॥4॥ కుఙ్కుమం చ లవఙ్గం చ రసైరేషాం విమర్దయేత్। ప్రత్యేకం యామమాత్రం తు గోక్షీరేణ తు భావయేత్ ॥5॥ ఘనసారం మిశ్రయేచ్చ హ్యౌషధస్య దశాంశకమ్। ఏతద్రసాయనం సర్వం పన్నీరేణ చ భావయేత్ ॥6॥ గులికాన్ఛాయయా శుష్కాన్వంశనాలే వినిక్షిపేత్। చతుర్గుఞ్జాప్రమాణేన శర్కరాక్షీరసంయుతమ్ ॥7॥ పూర్వయామే తథా గ్రాహ్యం చాపరాహ్ణే తదర్ధకమ్। రాత్రౌ గోక్షీరసితయా త్వభ్యాసేన మహౌషధమ్ ॥8॥ వలీపలితనాశం చ వృద్ధోఽపి తరుణాయతే। వన్ధ్యోఽపి లభతే పుత్రం వీర్యవృద్ధికరం నృణామ్ ॥9॥ స్తమ్భనం మోహనం చైవ కాన్తిదం పుష్టివర్ధనమ్। లాలామేహం వసామేహం హారిద్రం శుక్లమేహకమ్ ॥10॥ మధుమేహం చేక్షుమేహం బహుమూత్రం చ తన్తుకమ్। రక్తమేహం మూత్రకృచ్ఛ్రమశ్మరీం పిష్టమేహకమ్ ॥ 11॥ కదలీకాకవన్ధ్యాత్వం స్త్రీణాం రోగాన్నివారయేత్। రక్తపిత్తం చామ్లపిత్తం నారీణాం

ప్రదరం తథా ॥12॥ ఛర్దిం హిక్కామపస్మారమున్మాదం మూర్ఛరోగకమ్। అఙ్గదాహం లిఙ్గదాహం నష్టవీర్యం ప్రపూర్ణకమ్ ॥ 13 ॥ గుల్మోదరప్రశమనం చాష్టశూలనివారణమ్। తత్తద్రోగానుపానేన సర్వరోగనివారణమ్॥ 14 ॥ శ్రేష్ఠం రసాయనం చైవ మదనోద్రేకకారణమ్। కామేశ్వరరసో నామ హ్యశ్వినీదేవనిర్మితః ॥ 15 ॥

అ॥ రసభస్మ, అభ్రకభస్మ, సువర్ణభస్మ, కాంతభస్మ, తీక్ష్ణలోహభస్మ, పగడభస్మ, ముత్యభస్మ, వంగభస్మ, శు॥ శిలాజతు, వీనిని సమభాగములుగ గ్రహించి అరటిదుంప, పల్లేరు, బూరుగ, చెఱకు, అడ్డసరము, పిల్లిపీచర, గొబ్బివిత్తులు, దూలగొండివిత్తులు, జీలకఱ్ఱ, ముత్తవపులగము, పెన్నేరు, నేలగుమ్మిడి, భూశర్కర, తామరతూండ్లు, కురువేరు, చెంగల్వకోష్టు, ఏలకులు, మంచిగంధము, నల్లకలువ, జాపత్రి, జాజికాయ, బూడిదగుమ్మడికాయ, అరటిపండు, ద్రాక్షపండ్లు, ఖర్జూరపుకాయ, గంజాయాకు, అల్లము, కుంకుమపువ్వు, లవంగములు, వీనియొక్క రసములతో నొక్కొకజాము మర్దించి ఆవుపాలతో భావనచేసి యీయౌషధమునకు పదియవవంతు పచ్చకర్పూరమును కలిపి దీని నంతను పన్నీరుతో భావనచేసి గుప్పెలుకట్టి నీడ నెండించి వెదురుగొట్టమందుంచవలయును. దీనిని ఉదయమందు నాలుగుగురివిందగింజల పరిమితిగను, మధ్యాహ్నమందు నాలుగుగురివిందగింజల పరిమితిగను, రాత్రియందు రెండు గురివిందగింజల పరిమితిగను, పంచదార పాలు వీనితో సేవించినయెడల శరీరము ముడతలుపడుట, వెంట్రుకలు నెరయుట, ఇవి నశించును. దీనిసేవనచే ముసలివాడు కూడ యౌవనవంతుడగును. సంతానములేనివాడుకూడ పుత్రసంతానమును పొందును. వీర్యవృద్ధి, వీర్యస్తంభనము, మోహము, శరీరకాంతి, శరీరపుష్టి, ఇవి కలుగును. లాలామేహము, వసామేహము, హారిద్రమేహము, శుక్లమేహము, మధుమేహము, ఇక్షుమేహము, బహుమూత్రము, తంతుమేహము, రక్తమేహము, మూత్రకృచ్ఛ్రము, అశ్మరి, పిష్టమేహము, కదలీవంధ్యాత్వము, కాకవంధ్యాత్వము, స్త్రీలకు కలుగు వ్యాధులు, రక్తపిత్తము, అమ్లపిత్తము, స్త్రీలయొక్క ప్రదరము, వాంతి, ఎక్కిళ్లు, అపస్మారము, ఉన్మాదము, మూర్ఛ, శరీరతాపము, లింగమందలిమంట, వీర్యమునశించుట, గుల్మము, ఉదరము, ఎనిమిదివిధములగు శూలలు, ఇవి నశించును. ఆయా రోగములకు తగు అనుపానముతో సమస్తరోగములును హరించును. ఇది శ్రేష్ఠమైనరసాయనము. మన్మథోద్రేకమును కలిగించును. కామేశ్వరరసమని చెప్పబడును, అశ్వనీదేవతలచే చెప్పబడినది.

కృశామృతరసము

శ్లో॥ రసభస్మ ద్విభాగం చ భాగైకం హేమభస్మకమ్। గుడూచీసత్వకం తుల్యం ఖల్వే సంమర్దయేద్దినమ్॥1॥ సితయా మధుసర్పిర్భ్యాం మాషైకం భక్షితం సదా। అశ్వగన్ధాపలార్ధం చ గవాం క్షీరైః పిబే

దనః॥2॥ కృశానాం కురుతే పుష్టిం కృశామృతరసః స్మృతః। కృశానాం బృంహణం దేయం సర్వం పానాన్నభేషజమ్। నిద్రాం చైవ దివారాత్రౌ ఛాగమాంసాశనం సదా ॥3॥

అ॥ రసభస్మ 2 భా, సువర్ణభస్మ, 1 భా, తిప్పసత్తు 3 భా, వీనిని ఖల్వమందుంచి యొకరోజు నూరి పంచదార, తేనె, నెయ్యి, వీనితో నొకమాషపరిమితిగ పుచ్చుకొని వెంటనే అర్ధపలముపరిమితిగల పెన్నేరుచూర్ణమును ఆవుపాలతో పుచ్చుకొనినయెడల కృశించినవారలకు శరీరపుష్టి కలుగును. ఇది కృశామృతరసమని చెప్పబడును. కృశించిన వారలకు పుష్టికరములైన ఔషధాన్నపానముల నియ్యవలయును. రాత్రింబగళ్లయందు నిద్రను కలిగింపవలయును. మేకమాంసమును తినిపించవలయును.

సువర్ణలోహరసాయనము

శ్లో॥ సువర్ణం పారదం గన్ధం క్రమోత్తరగుణం భవేత్। రసతుల్యం తీక్ష్ణలోహం సర్వమేకత్ర మర్దయేత్ ॥1॥ జమ్బీరతులసీవాశానిర్గుణ్డీచిత్రమూలకైః। క్షిప్త్వా కాచఘటే పక్త్వా సికతాయన్త్రయోగతః॥2॥ శీతాగ్నికం చ సంగృహ్య పూర్వైరేవ చ మర్దయేత్। కృత్వా చ గులికాన్సమ్యక్ త్రిగుఞ్జాం భక్షయేత్తతః॥3॥ కాసం శ్వాసం తథాఽజీర్ణం కామలాం క్షయశోఫకౌ। వాతవ్యాధీన్ తథా శీఘ్రం కఫవ్యాధీనశేషతః। సర్వరోగాన్హరత్యేవ స్వర్ణలోహరసాయనమ్ ॥4॥

అ॥ సువర్ణభస్మ 1 భా, శు॥ రసము 2 భా, శు॥ గంధకము 3 భా, ఖడ్గలోహభస్మ 2 భా, వీనినన్నిటిని కలిపి నిమ్మకాయలు, తులసి, అడ్డసరము, వావిలి, చిత్రమూలము, వీనియొక్క రసములతో మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు వండి చల్లారినపిదప తీసి పూర్వపురసములతోడనే మర్దించి కుప్పెలను కట్టవలయును. దీనిని మూడుగురివిందగింజల పరిమితిగ సేవించినయెడల దగ్గు, వగర్పు, అజీర్ణము, కామిర్లు, క్షయ, నంజు, వాతవ్యాధులు, కఫవ్యాధులు, ఇవి వెంటనే హరించును. ఈ స్వర్ణలోహరసాయనము సమస్తవ్యాధులను హరించును.

సూతికారిరసము

శ్లో॥ తాలం గన్ధక పారదం త్రికటుకం జాతీఫలం సైన్ధవమ్। నాగం వఙ్గకలోహకాభ్రకమిదం తామ్రం శిలా తుత్థకమ్ ॥1॥ నేపాలం విషటఙ్కణం చ యవజక్షారామృతే వై తథా। తారం తాలకహిఙ్గులం చ సకలం చైకైకభాగాన్వితమ్ ॥2॥ జమ్బీరార్ద్రకమేఘనాదసహితం చిత్రం చ గౌరీదలమ్। ఏకైకం దివసం విమర్ద్య రసైర్మాషప్రమాణా

వటీ। రోగం సౌతికమేవ హన్తి నిఖిలం తాపం చ ఛర్దిం తథా ॥3॥ శ్లో॥ జీర్ణజ్వరం తథా శోఫం గ్రహణీప్లీహకాసకాన్। గుల్మం మహోదరం హన్తి కఫవాతం హరేత్తథా। సూతికారిరసో నామ సోమనాథోదితోఽగదః ॥4॥

అ॥ శు॥ తాళకము, శు॥ గంధకము, శు॥ రసము, త్రికటుకములు, జాజికాయలు, సైంధవలవణము, సీసభస్మ, వంగభస్మ, లోహభస్మ, అభ్రకభస్మ, తామ్రభస్మ, శు॥ మణిశిల, శు॥ మైలతుత్థము, శు॥ నేపాళములు, శు॥ నాభి, శు॥ వెలిగారము, యవక్షారము, గరళము, రజతభస్మ, శు॥ పిండతాళకము, శు॥ ఇంగిలీకము, వీని నొక్కొక భాగముగ గ్రహించి నిమ్మకాయలు, అల్లము, చిర్రికూర, చిత్రమూలము, తులసియాకు, వీనియొక్క రసములతో నొక్కొకరోజు మర్దించి మినపగింజపరిమితిగ మాత్రలను చేసి సేవించినయెడల సమస్తమైన సూతికారోగములు, తాపము, వాంతి, జీర్ణజ్వరము, నంజు, గ్రహణి, ప్లీహవ్యాధి, దగ్గు, గుల్మము, మహోదరము, కఫవ్యాధులు, వాతవ్యాధులు, ఇవి హరించును. ఇది సూతికారిరస మనబడును. సోమనాథునిచే చెప్పబడినది.

సువర్ణతిలకరసము

శ్లో॥ తోలం హేమ చ రౌప్యకం ద్విగుణితం లోహాత్త్రయః పారదాత్। చత్వారో నియతం తు వఙ్గయుగలం చైకీకృతం మర్దయేత్। ముక్తావిద్రుమయో రసేన సమతా గోక్షీరవాసేక్షుభిః। మర్ద్యం వన్యకరీషకైశ్చ సుదృఢం తప్తం పుటే శీతలమ్ ॥1॥ కస్తూరీఘనసారమర్దితరసః పశ్చాత్సుసిద్ధో భవేత్। కాసశ్వాసపిత్తవాతకఫజిత్పాణ్డుక్షయాదీన్హరేత్। శూలార్తిగ్రహణీం విషాదిరుజకం మేహాశ్మరిం వింశతిం। హృద్రోగాదివారం జ్వరాదిశమకం వృష్యం వయోవర్ధకమ్। శ్రేష్ఠం పుష్టికరం సువర్ణతిలకం మృత్యుఞ్జయేనోదితమ్॥2॥

అ॥ సువర్ణభస్మ 1 తులము, రజతభస్మ 2 తు, లోహభస్మ 3 తు, రసభస్మ 4 తు, వంగభస్మ 2 తు, ముత్యభస్మ 4 తు, పగడభస్మ 4 తు, వీనిని ఆవుపాలతోడను అడ్డసరము, చెఱకు, వీనియొక్క రసములతోడను మర్దించి ఏరుపిడకలతో గొప్పపుటము వేసి చల్లారినపిదప తీసి కస్తూరిని, పచ్చకర్పూరమును, కలిపి మర్దించినయెడల తయారగును. ఇది కాస, శ్వాస, పైత్యవ్యాధులు, వాతవ్యాధులు, కఫవ్యాధులు, పాండువు, క్షయ మొదలగునవి; శూల, గ్రహణి, విషములచే జనించిన వ్యాధులు, ఇరువదిమేహములు, అశ్మరి, వీనిని హరించును. హృద్రోగము మొదలగువ్యాధులను, జ్వరాదులను, నశింపజేయును. శుక్రవృద్ధిని, ఆయుర్వృద్ధిని, పుష్టిని, చేయును. శ్రేష్ఠమైనది. సువర్ణతిలక మనబడును. మృత్యుంజయునిచే చెప్పబడినది.

తామ్రలోహరసాయనము

శ్లో॥ పారదం గన్ధకం శుద్ధం ద్విభాగం పరికల్పయేత్ । తామ్రభస్మ త్వయోభస్మ చైకభాగం పృథక్పృథక్ ॥1॥ నిర్గుణ్డీబృహతీవాశారవిదుగ్ధకచిత్రకైః । మరీచశృఙ్గవేరాభ్యాం మర్దయేచ్చ పృథక్పృథక్ ॥2॥ కాచకూప్యన్తరే క్షిప్త్వా వాలుకాయన్త్రకే పచేత్ । తత ఉద్ధృత్య తత్సర్వం మర్దయేల్లికుచద్రవైః ॥3॥ గులికాన్ ఛాయయా శుష్కాననుపానవిశేషతః । కఫరోగే ప్రయోక్తవ్యం ద్విగుఞ్జాపరిమాణతః ॥4॥ తిమిరం వాతశూలే చ కాసం శ్వాసం హరేత్పరమ్ । క్షయం కుష్ఠం తథాఽజీర్ణం శోఫం పాణ్డ్వామయం హరేత్ । ప్రసిద్ధం భువనే నిత్యం తామ్రలోహరసాయనమ్ ॥5॥

అ॥ శు॥ రసము 2 భా, శు॥ గంధకము 2 భా, తామ్రభస్మ 1 భా, లోహభస్మ 1 భా, వీనిని వావిలి, నేలములగ, అడ్డసరము, చిత్రమూలము, మిరియాలు, అల్లము, వీనియొక్క రసములతోడను జిల్లేడుపాలతోడను వేరువేరుగ మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు వండి తీసి యామందునంతను నిమ్మకాయల రసముతో నూరి కుప్పెలను కట్టి నీడను ఎండింపవలయును. దీనిని రెండుగురివిందగింజల పరిమితిగ ననుపానవిశేషములతో కఫవ్యాధులయం దియ్యవలయును. మరియు నిది తిమ్మిర్లు, వాతవ్యాధులు, శూల, దగ్గు, వగర్పు, క్షయ, కుష్ఠము, అజీర్ణము, నంజు, పాండువు, వీనిని హరించును. ఈ తామ్రలోహరసాయనము లోకమునం దెల్లప్పుడును ప్రసిద్ధమైనది.

కాసశ్వాసాంకుశరసము

శ్లో॥ విషం చతుర్గుణం దద్యాత్తదర్ధం తీక్ష్ణకం తథా । విద్రుమం మౌక్తికం శఙ్ఖం కాన్తం వ్యోమ రసం తథా ॥1॥ కమఠీభాగమాయూరమకరీపిత్తకాని చ । హరీతకీం గన్ధమేతాన్యేకైకం మరిచం తథా ॥2॥ సర్వమేతత్తు సంమిశ్ర్య ఖల్వమధ్యే వినిక్షిపేత్ । నిర్గుణ్డీచిత్రకరసైర్మర్దయేద్దివసత్రయమ్ ॥3॥ గుఞ్జామాత్రప్రమాణేన దాపయేద్భిషగుత్తమః । పాణ్డుశూలప్రమేహాంశ్చ కాసశ్వాసాగ్నిమాన్ద్యకాన్ ॥4॥ వాతాదీన్ సంనిపాతాంశ్చ జ్వరం శ్లైష్మికమాహరేత్ । కాసశ్వాసాఙ్కుశఖ్యాతోఽశ్వినీదేవనిర్మితః ॥5॥

అ॥ శు॥ నాభి 4 భా, తీక్ష్ణలోహభస్మ 2 భా, పగడభస్మ 1 భా, ముత్యభస్మ 1 భా, శంఖభస్మ 1 భా, కాంతభస్మ 1 భా, అభ్రకభస్మ 1 భా, రసభస్మ 1 భా, తాబేలుచేదు 1 భా, మేకచేదు 1 భా, నెమలిచేదు 1 భా, మొసలిచేదు 1 భా, కరక్కాయ 1 భా, శు॥ గంధకము 1 భా, మిరియాలు 1 భా, వీనినన్నిటిని కలిపి ఖల్వమందుంచి వావిలి, చిత్రమూలము, వీనియొక్క రసములతో మూడేసి రోజులు మర్దింపవలయును. దీని నొకగురివిందగింజపరిమితిగ నిచ్చినయెడల పాండువు, శూల, ప్రమేహము, కాస, శ్వాస, అగ్నిమాంద్యము, వాతవ్యాధులు, సంనిపాతములు, శ్లేష్మజ్వరము, ఇవి హరించును. ఇది కాసశ్వాసాంకుశమని ప్రసిద్ధమైనది. అశ్వనీదేవతలచే చెప్పబడినది.

ఆనందరసము

శ్లో॥ వఙ్గభస్మ మృతం స్వర్ణం రసభస్మ విమర్దయేత్ । ద్విగుఞ్జం భక్షయేన్నిత్యం హన్తి మేహం చిరోద్భవమ్ । గుడూచీసత్త్వకం క్షౌద్రైరనుపానం ప్రశస్యతే ॥1॥

అ॥ వంగభస్మ, సువర్ణభస్మ, రసభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి నూరి రెండుగురివిందగింజల పరిమితిగ సేవించి వెంటనే తిప్పసత్తును తేనెతో పుచ్చుకొనిన యెడల చిరకాలముక్రిందట జనించిన ప్రమేహముకూడ నశించును.

సంనిపాతసూర్యరసము

శ్లో॥ రసేన గన్ధం ద్విగుణం ప్రగృహ్య తత్పాదభాగం రవితారహేమ । భస్మీకృతం యోజయ మర్దయిత్వా దినత్రయం వహ్నిగరేన ఘర్మే ॥ 1 ॥ విషం చ దత్వాత్ర కలార్ధమానం మత్స్యాజపిత్తైః పరిభావయేచ్చ । కటుత్రయార్ద్రాగ్నిరసప్రయుక్తం వల్లద్వయం చాస్య దదీత వైద్యః । తైలేన చాభ్యఞ్జనమేవ కుర్యాత్స్నానం జలేనాపి చ శీతలేన ॥2॥ శ్లో॥ సంనిపాతే మహాఘోరే సర్వేష్వపి జ్వరేషు చ । విషమేషు సమస్తేషు జ్వరేఽజీర్ణే తథైవ చ ॥ 3 ॥ అజీర్ణే చాగ్నిమాన్ద్యే చ వాతశ్లేష్మగదేషు చ । సూతికాజ్వరవాతేషు ప్రయోక్తవ్యం రసోత్తమమ్ । విష్ణునా నిర్మితస్సంనిపాతసూర్యరసశ్చ వై ॥ 4 ॥

అ॥ శు॥ రసము 1 భా, శు॥ గంధకము 2 భా, తామ్రభస్మ $\frac{1}{4}$ భా, రజతభస్మ $\frac{1}{4}$ భా, సువర్ణభస్మ $\frac{1}{4}$ భా, వీనిని చిత్రమూలరసముతో మూడురోజులు ఎండయందు మర్దించి 8 భాగముల శు॥ నాభి కలిపి చేపయొక్కయు, మేకయొక్కయు, చేదులతో భావనచేయవలయును. దీనిని రెండువల్లములపరిమితిగ త్రికటుకములు, అల్లము, చిత్రమూలము, వీనియొక్క రసముతో నిచ్చి తైలాభ్యంగనమును, శీతలజలస్నానమును,

చేయింపవలయును. మహాఘోరమైన సంనిపాతము, సమస్తమైన జ్వరములు, సమస్తమైన విషజ్వరములు, జీర్ణజ్వరము, అజీర్ణము, అగ్నిమాంద్యము, వాతవ్యాధులు, శ్లేష్మవ్యాధులు, సూతికాజ్వరము, సూతికావాతము, వీనియందియ్యవలయును. ఈ సంనిపాతసూర్యరసము విష్ణువుచే చెప్పబడినది.

వృష్యహేతురసము

శ్లో॥ రసభస్మ త్రిభాగం స్యాదష్టభాగం తు గన్ధకమ్। చతుర్ధా మౌక్తికం హేమ ద్విభాగం తాలకం శిలామ్॥ 1 ॥ తారమభ్రం లోహకం చ వఙ్గం మాక్షికనాగకే। అయస్కాన్తం ప్రవాలం చేత్యేకభాగం ప్రకల్పయేత్ ॥2॥ భావయేత్త్రిశ్చ దుగ్ధేన చోశీరం కేతకీ జయా। బలాశ్వగన్ధామాషాశ్చ దశధైభిః పృథక్పృథక్ ॥3॥ లవఙ్గేక్షురజాతీభిః త్వగేలాగోక్షురైస్తథా । శతావరీమోచసారమర్కటీచన్దనోత్పలైః ॥4॥ ఏకైకా భావనా దేయా పాదాంశం శుద్ధఫేనకమ్ । మేలయిత్వా ప్రయత్నేన హ్యనుపానవిశేషకైః ॥ 5 ॥ మాషమాత్రం ప్రయోక్తవ్యం మధునా సితయా తథా। మైథునే దృఢలిఙ్గశ్చ హ్యఙ్గనానాం శతత్రియమ్॥6॥ గచ్ఛేదవికృతో నిత్యం భోక్తవ్యం చ యథేప్సితమ్ । ప్రాతరుత్థాయ సేవేత తత్తద్రోగోపశాన్తయే ॥ 7 ॥ శుక్లమేహం ప్రమేహం చ మూత్రకృచ్ఛ్రం చ నాశయేత్ । కాసం శ్వాసం క్షయం ఛర్దిం సర్వాంశ్చ గ్రహణీగదాన్ ॥ 8 ॥ సర్వాతిసారశోఫౌ చ త్వగ్నిమాన్ద్యమజీర్ణకమ్। వృష్యహేతురసో నామ లోకైకహితకాఙ్క్షయా। ఆరోగ్యరక్షణార్థం చ పూజ్యపాదేన నిర్మితః ॥ 9 ॥

ఆ॥ రసభస్మ 3 భా, శు॥ గంధకము 8 భా, ముత్యభస్మ 4 భా, సువర్ణభస్మ 2 భా, శు॥ తాళకము 1 భా, శు॥ మణిశిల 1 భా, రజతభస్మ 1 భా, అభ్రకభస్మ 1 భా, లోహభస్మ 1 భా, వంగభస్మ 1 భా, మాక్షికభస్మ 1 భా, సీసభస్మ 1 భా, అయస్కాంతభస్మ 1 భా, పగడభస్మ 1భా, వీనిని ఆవుపాలతో మూడు భావనలను, వట్టివేళ్ళు, మొగలిపువ్వులు, తెక్కలి, ముత్తవపులగము, పెన్నేరు, మినుములు, వీనిరసములతో పదేసిభావనలను, లవంగములు, గొబ్బివిత్తులు, జాజికాయలు, దాసెనచెక్క, ఏలకులు, పల్లేరు, పిల్లిపీచర, బూరుగబంక, దూలగొండి, మంచిగంధము, నల్లకలువ, వీనిరసములతో నొక్కొక భావనను, చేసి యీమందుకు నాలవవంతు శు॥ నల్లమందును కలుపవలయును. దీనిని అనుపానవిశేషములతోడను, తేనెతోడను, పంచదారతోడను, మాషపరిమితిగ సేవించుచు యథేష్టముగ భుజించుచుండినయెడల మైథునమందు దృఢమైన లింగముకలవాడై

మూడువందల స్త్రీలను అలసటలేనివాడై రమించును. ఆయారోగములు నశించుటకై ఉదయమున లేచి సేవించినయెడల ఇంద్రియస్ఖలనము, ప్రమేహము, మూత్రకృచ్ఛ్రము, కాస, శ్వాస, క్షయ, వాంతి, సమస్తమైన గ్రహణులు, సమస్తమైన అతిసారములు, నంజు, అగ్నిమాంద్యము, అజీర్ణము, ఇవి శాంతించును. ఇది వృష్యహేతురసమని చెప్పబడును. లోకముయొక్క మేలుకొరకై ఆరోగ్యమునిమిత్తము పూజ్యపాదునిచే చెప్పబడినది.

నేత్రామృతవర్తి

శ్లో॥ తారం తామ్రం రసం తుత్థం ఖర్పరం కటురోహిణీమ్।రసాఞ్జనం కాంస్యశఙ్ఖౌ హంసపాద్యా ద్రవైర్దినమ్। వర్తిం కృత్వాఽఞ్జనాద్ధన్తి సమస్తాన్నేత్రజామయాన్ ॥ 1 ॥

ఆ॥ రజతభస్మ, తామ్రభస్మ, రసభస్మ, శు॥ మైలతుత్తము, శు॥ కఫరి, కటుకరోహిణి, రసాంజనము, కంచుభస్మ, శంఖభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి హంసపాదిరసముతో నొకరోజు మర్దించి కణికలుచేసి నేత్రములయందు అంజనము వేసినచో సమస్తనేత్రవ్యాధులను హరించును.

మహానేత్రామృతవర్తి

శ్లో॥ తారం తామ్రం రసం సీసం కర్పూరం ఖర్పరం శిలామ్ । రసాఞ్జనం కాంస్యశఙ్ఖౌ ద్రోణపుష్పీద్రవైర్దినమ్ । వర్తిం కృత్వాఽఞ్జనాద్ధన్తి సమస్తాన్నేత్రజామయాన్ ॥ 1 ॥

ఆ॥ రజతభస్మ, తామ్రభస్మ, రసభస్మ, సీసభస్మ, పచ్చకర్పూరము, శు॥ కఫరి, శు॥ మైలతుత్థము, రసాంజనము, కంచుభస్మ, శంఖభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి తుమ్మిపువ్వులరసముతో నొకరోజు మర్దించి కణికలుచేసి నేత్రములయందు అంజనము వేసినచో సమస్తనేత్రవ్యాధులు హరించును.

శృంగారాభ్రకరసము

శ్లో॥ శుద్ధసూతం ద్విభాగం చ భాగైకం శుద్ధగన్ధకమ్।త్రిభాగం తామ్రజం భస్మ త్రిభాగే నాగవఙ్గకే ॥ 1 ॥ భాగైకే లోహమణ్డూరే భాగైకం స్వర్ణభస్మకమ్। మాక్షికం కోశకం లాక్షాం మాంసీం తాలీసపత్రకమ్ ॥ 2 ॥ కర్పూరం జాతికోశం చ మృగనాభిం చ హిఙ్గులమ్ । మఞ్జిష్ఠాం దేవదారుం చ లవఙ్గం చ మనశ్శిలామ్ ॥ 3 ॥ ఏతాన్యేకైకభాగాని సర్వస్యార్ధం తథాఽభ్రకమ్। అభ్రకార్ధాం యవానీమప్యుత్పలం

చ తథావిధమ్ ॥4॥ ఏకీకృత్యాఽఖిలం మర్ద్యం నాగవల్లీరసైస్త్ర్యహమ్। శృఙ్గారాభ్రరసో నామ మహాదేవేన నిర్మితః ॥5॥ చణమాత్రాం వటీం ఖాదేల్లవఙ్గస్యానుపానతః। పయశ్శాల్యోదనం పథ్యం ఘృతం మాంసాది భోజనమ్ ॥ 6 ॥ శర్కరామధుకం పిష్టమిష్టాన్నం వివిధం తథా। వినాశయేత్సర్వరోగానగ్నిమాన్ద్యమజీర్ణకమ్ ॥ 7 ॥ వాతవ్యాధ్యతిసారాం చ గ్రహణీం మూత్రకృచ్ఛ్రకమ్। పైత్తికం శ్లైష్మికం చైవ వ్యాధిం సర్వప్రమేహకమ్। హృదిన్ద్రియం చ పుష్ణాతి శతస్త్రీరమణో భవేత్ ॥8॥

అ॥ శు॥ రసము 2 భా, శు॥ గంధకము 1 భా, తామ్రభస్మ 3 భా, సీసభస్మ 3 భా, వంగభస్మ 3 భా, లోహభస్మ 1 భా, మండూరభస్మ 1 భా, సువర్ణభస్మ 1 భా, మాక్షికభస్మ 1 భా, మరాటీమొగ్గలు 1 భా, లక్క 1 భా, జటామాంసి 1 భా, తాలీసపత్రి 1 భా, పచ్చకర్పూరము 1 భా, జాపత్రి 1 భా, కస్తూరి 1 భా, శు॥ ఇంగిలీకము 1 భా, మంజిష్టి 1 భా, దేవదారు 1 భా, లవంగములు 1 భా, శు॥ మణిశిల 1 భా, అభ్రకభస్మ 14 భా, వాము 7 భా, నల్లకలువదుంప 7 భా, వీనిని తమలపాకురసముతో మూడురోజులు మర్దింపవలయును. ఇది శృంగారాభ్రకరసమని చెప్పబడును. మహాదేవునిచే చెప్పబడినది. దీనిని సెనగగింజంత పరిమితిగ పుచ్చుకొని లవంగములరసమును అనుపానముగ త్రాగవలయును. పాలు, శాల్యన్నము, నెయ్యి, మాంసము మొదలగువానియొక్క భోజనము, పంచదార, తేనె, పిండివంటలు, ఇష్టమైన వివిధాహారములు, వీనిని సేవింపవలయును. ఇట్లు చేసినచో సమస్తవ్యాధులు, అగ్నిమాంద్యము, అజీర్ణము, వాతవ్యాధులు, అతిసారము గ్రహణి, మూత్రకృచ్ఛ్రము, పిత్తవ్యాధులు, శ్లేష్మవ్యాధులు, సమస్తప్రమేహములు, ఇవి నశించును. ఇది హృదయమునకును, ఇంద్రియములకును, బలమును చేయును. దీనిని సేవించువాడు నూరుగురుస్త్రీలను సంతోషింపజేయును.

కాసకుఠారరసము

శ్లో॥ రసం గన్ధం సమం తారం శిలాతాలే చతుర్గుణే। వాసాగోక్షురసారాభ్యాం మర్దయేచ్చ దినద్వయమ్ ॥ 1 ॥ ద్వియామం వాలుకాయన్త్రే పాచయేచ్చూర్ణయేత్తతః। గుఞ్జాద్వయం నిహన్త్యాశు కాసం శ్వాసం క్షయం తథా ॥2॥ రసః కాసకుఠారోఽయమనుపానం చ కథ్యతే। దాడిమం త్రిఫలాం వ్యోషం త్రయాణాం తు సమం గుడమ్। చూర్ణితం భక్షయేత్కర్షం క్షయకాసాపనుత్తయే ॥ 3 ॥

అ॥ శు॥ రసము 1 భా, శు॥ గంధకము 1 భా, రజతభస్మ 1 భా, శు॥ మణిశిల 4 భా, శు॥ తాళకము 4 భా, వీనిని అడ్డసరము, పల్లేరు, వీనియొక్క రసముతో రెండురోజులు మర్దించి వాలుకాయంత్రమందు రెండుజాములు వండవలయును.

దీనిని చూర్ణించి రెండుగురివిందగింజల పరిమితిగ సేవించినయెడల దగ్గు, వగర్పు, క్షయ, ఇవి వెంటనే నశించును. ఇది కాసకుఠారరసమని చెప్పబడును. దానిమ్మబెరడు, త్రిఫలములు, త్రికటుకములు, వీనిని సమభాగములుగను వీనికి సమానమగు బెల్లమును, గ్రహించి చూర్ణించి యా చూర్ణమును కర్షపరిమితిగ ననుపానముగ పుచ్చుకొనవలయును. క్షయ, దగ్గు, నశించును.

రోగశోషణరసము

శ్లో॥ చతుర్వింశతిభాగశ్చ గన్ధో వఙ్గం తదర్ధకమ్। వఙ్గభాగాద్భవేదర్ధః పారదః కృష్ణమభ్రకమ్ ॥1॥ చతుర్దశవిభాగం స్యాన్మృతం తద్గృహ్యతాం పునః। మృతలోహం చాష్టభాగం మృతతామ్రం నవాష్ట చ ॥2॥ మృతహేమ ద్విభాగం స్యాద్రౌప్యకం సప్తభాగకమ్। అతిశుద్ధమతిస్థూలం మృతం హీరం త్రయోదశ ॥ 3 ॥ మాక్షికం తు విశుద్ధం తు గ్రాహ్యం షోడశభాగకమ్। అష్టాదశమితం గ్రాహ్యం తథా కాసీసకం పునః ॥ 4 ॥ షడ్భాగం తుత్థకం చైవ శుద్ధం సంగ్రాహ్యమేవ చ। తాలకం చ చతుర్భాగం శిలా యోజ్యా త్రిభాగికా ॥ 5 ॥ శైలేయం పఞ్చభాగం చ సర్వానేకత్ర నూతనాన్। మౌక్తికం చైకభాగం స్యాత్సౌభాగ్యం చ ద్విభాగకమ్ ॥6॥ కుట్టయిత్వా విచూర్ణ్యాథ జమ్బీరస్వరసేన వై। భావయేత్సప్తధా గాఢం గులికాంస్తస్య కారయేత్ ॥ 7 ॥ శరావద్వితయే క్షిప్త్వా ముద్రయేద్ద్వా శరావకౌ। ఘటమధ్యే నివేశ్యాథ దత్త్వా పూర్వం చ వాలుకామ్ ॥ 8 ॥ ఊర్ధ్వం చ తాం పునర్దత్త్వా వాలుకాం ముద్రయేన్ముఖమ్। అహోరాత్రం దహేదగ్నా స్వాఙ్గశీతం సముద్ధరేత్ ॥ 9 ॥ వకులస్య చ బీజేన కణ్టకారీద్వయేన చ। గుడూచ్యాస్త్రిఫలావారా భావయేత్సప్తధా పృథక్ ॥10॥ గిరికర్ణ్యారసేనాపి తతో రోహితపిత్తతః। ఏవం సిద్ధో భవేత్సమ్యగ్రసోఽసౌ రోగశోషకః ॥11॥ దేవాన్గురూన్సమభ్యర్చ్య యతినో విప్రకాంస్తథా। రక్తికాద్వితయం దేయం సంనిపాతే సముచ్ఛ్రయే ॥ 12 ॥ మరిచేన సమం దేయం తేన జాగర్తి మానవః। శ్లైష్మికే చ గదే దేయం గ్రహణ్యామగ్నిమాన్ద్యకే ॥ 13॥

ప్లీహ్ని పాణ్డౌ ప్రయోక్తవ్యం త్రికటుత్రిఫలామ్భసా। శూలరోగే ప్రయోక్తవ్యం వాతరోగే విశేషతః ॥ 14 ॥ కుష్ఠే సుదుష్టే దేయోఽయం కాకోదుమ్బరికామ్భసా। క్షయహ్రాసకరశ్శ్రీదో బలవర్ణాగ్నివర్ధకః ॥15॥

ధన్వన్తరికృతిస్సద్యో రసః పరమదుర్లభః । సర్వరోగేషు యోక్తవ్యో నిస్సందేహం భిషగ్వరైః ॥ 16 ॥

అ॥ శు॥ గంధకము 24 భా, వంగభస్మ 12 భా, శు॥ రసము 6 భా, అభ్రక భస్మ 14 భా, లోహభస్మ 8 భా, తామ్రభస్మ 17 భా, సువర్ణభస్మ 2 భా, రజత భస్మ 7 భా, వజ్రభస్మ 13 భా, శు॥ మాక్షికము 16 భా, శు॥ కాసీసము 18 భా, శు॥ మైలతుత్తము 6 భా, శు॥ తాళకము 4 భా, శు॥ మణిశిల 3 భా, శిలాజితు 5 భా, ముత్యభస్మ 1 భా, శు॥ వెలిగారము 2 భా, వీనిని దంచి చూర్ణముచేసి నిమ్మ పండ్లరసముతో నేడుసారులు బాగుగ భావనచేసి మాత్రలుచేసి రెండుమూకుళ్ళయం దుంచి సంధిబంధనముచేసి యొకకుండయందు ముందుగ నిసుకబోసి యందుపై నీసం పుటమునుంచి పైన మరల నిసుకపోసి కుండయొక్క ముఖమును మూసి సంధిబంధనము చేసి యొకరాత్రియు బవలును వండి సాంగశీతలమున తీసి పొగడగింజలు, చిన నేలములగ, పెదనేలమునగ, తిప్పతీగ, త్రిఫలములు, పెదమాను, కొండగురి వింద, వీనియొక్క రసములతోడను రోహితకమనెడి చేపయొక్క పిత్తము తోడను ఏడేసిసార్లు భావన చేయవలయును. ఈప్రకారముగ బాగుగ తయారైన యీయౌషధము రోగశోషణరసమని చెప్పబడును. దేవతలు, గురువులు, యతీశ్వరులు, బ్రాహ్మణులు, వీరిని పూజించి దీనిని రెండురక్తికల పరిమితిగ నుద్ధృతమైన సంని పాతమందు మిరియాలరసముతో నిచ్చినయెడల రోగి వెంటనే స్వాస్థ్యమును పొందును. శ్లేష్మవ్యాధి, గ్రహణి, అగ్నిమాంద్యము, ప్లీహవ్యాధి, పాండువు, శూల, వాతవ్యాధి, వీనియందు త్రికటుకములు, త్రిఫలములు, వీనియొక్క రసముతో నియ్యవలయును. దుష్టమైన కుష్ఠమందు మేడిరసముతో నియ్యవలయును. ఇది క్షయను తగ్గించును. లక్ష్మి, బలము, శరీరకాంతి, జాఠరాగ్ని, వీనిని వృద్ధినొందించును. ధన్వంతరిచే చెప్ప బడినది. వ్యాధులను వెంటనే తగ్గించును. మిక్కిలి దుర్లభమైనది. వైద్యులచే సమస్త వ్యాధులయందును నిస్సందేహముగ ప్రయోగింపదగినది.

పాశుపతాస్త్రరసము

శ్లో॥ రసభస్మ చ తామ్రం చ గన్ధకం చ మనశ్శిలామ్।పాషాణ ద్వితయం చాథ భృఙ్గనీరేణ మర్దయేత్ ॥ 1 ॥ ద్విదినం వాలుకాయన్త్రే చణ్డాగ్నౌ చ ద్వియామకమ్ । పచేద్ద్విగుఞ్జం భక్ష్యం వై చార్ద్రకస్యానుపానతః । పశుపత్యస్త్రనామాఽయం సర్వాహికజ్వరం హరేత్ ॥ 2 ॥

అ॥ రసభస్మ, తామ్రభస్మ, శు॥ గంధకము, శు॥ మణిశిల, శు॥ ఉల్లిపాషాణ ము, శు॥ గౌరీపాషాణము, వీనిని సమభాగములుగ గ్రహించి గుంటగలగరరసము తో రెండుదినములు మర్దించి వాలుకాయంత్రమందు గాఢాగ్నిచే రెండుజాముల్లు వండ వలయును. దనిని రెండుగురివిందగింజలపరిమితిగ అల్లపురసానుపానముతో సేవింపవల యును. ఇదిపాశుపతాస్త్రమని చెప్పబడును. సమస్తమైనఆహికజ్వరములను హరించును.

మహాపాశుపతాస్త్రరసము

శ్లో॥ ద్విభాగం శ్వేతపాషాణం రసం నేపాలమ్లేచ్ఛకే। ప్రత్యేక మేకభాగం తు ఖల్వమధ్యే వినిక్షిపేత్ ॥ 1 ॥ కృష్ణధత్తూరతోయేన మర్ద యేద్యామమాత్రకమ్ । ముద్గప్రమాణమాత్రశ్చ త్వార్ద్రకస్యాను పానతః। ఐకాహికం ద్వ్యాహికం చ త్ర్యాహికం నాశయేజ్జ్వరమ్॥ 2 ॥

అ॥ శు॥ ఉల్లిపాషాణము 2 భా, రసభస్మ 1 భా, శు॥ నేపాళములు 1 భా, తామ్రభస్మ 1 భా, వీనిని ఖల్వమందుంచి నల్లఉమ్మెత్తరసముతో నొకజాము మర్దింప వలయును. దీనిని పెసరగింజపరిమితిగ అల్లపురసానుపానముతో సేవించినయెడల ఐకాహికజ్వరము, ద్వ్యాహికజ్వరము, త్ర్యాహికజ్వరము, ఇవి నశించును.

సంనిపాతపాశుపతాస్త్రరసము

శ్లో॥ ద్విపాషాణం ద్వితుత్థం చ నేపాలం తాలకం విషమ్ । సర్వ తుల్యం సూతభస్మ త్వర్కక్షీరేణ మర్దయేత్ ॥1॥ డోలాయన్త్రే పచే ద్యామం తముద్ధృత్య విచూర్ణయేత్ । భావయేత్ఫణిపిత్తేన గుఞ్జామా త్రం భిషగ్వరః ॥ 2 ॥ లశునస్య చ తైలేన బ్రహ్మద్వారే విలేపయేత్ । తత్క్షణేన నిహన్త్యాశు సంనిపాతాంస్త్రయోదశ । రసః పాశుపతాస్త్రో౽ యం శఙ్కరేణ ప్రకల్పితః ॥ 3 ॥

అ॥ శు॥ ఉల్లిపాషాణము, శు॥ గౌరీపాషాణము, శు॥ మైలతుత్థము, శు॥ పాల తుత్థము, శు॥ నేపాళములు, శు॥ తాళకము, శు॥ నాభి, వీనిని సమభాగములుగను రసభస్మను, వీనియన్నిటితో సమానముగను గ్రహించి జిల్లేడుపాలతో మర్దించి డోలా యంత్రమందొకజాము వండి తీసి చూర్ణించి త్రాచుపాముచేదుతో భావనచేయవల యును. దీనిని ఒకగురివిందగింజపరిమితిగ వెల్లుల్లితైలముతో బ్రహ్మద్వారమందు లేపనము చేసినయెడల పదుమూడుసంనిపాతములు వెంటనే హరించును. ఇది పాశు పతాస్త్రరసమని చెప్పబడును. ఈశ్వరునిచే చెప్పబడినది.

మాణిక్యరసాయనము

శ్లో॥ సుజాతిగుణమాణిక్యం సమకర్షమితం శుభమ్ । కనకాభ్రక తామ్రాణాం కాన్తస్య భసితం పృథక్ ॥ 1 ॥ త్రిగుణత్వేన సమ్బద్ధం మర్దయేత్సమగన్ధకైః। ఘృతే వన్యకరీషైశ్చ పఞ్చవారాణి యత్నతః ॥2॥ ఏవంశిలాలకాభ్యాంచపుటేస్నిలాఞ్జనేన చ।తుల్యగన్ధాశ్మసూతాభ్యాం

విహితాం కజ్జలీం శుభామ్ ॥3॥ లోహపాత్రే పరిద్రావ్యం బాదరేణాల్ప వహ్నినా। మాణిక్యాదీని భస్మాని క్షిప్త్వా తత్ర విమిశ్రయేత్ ॥4॥ అథార్ద్రికరసైస్తాం తు సమ్యఙ్నిర్వాప్య కజ్జలిమ్ । సముత్క్షిప్య విచూర్ణ్యాథ క్షిపేద్ద్రవ్యం కరణ్డకే ॥5॥ వ్యోషాజ్యసహితం హ్యేతన్మాణిక్యాఖ్యం రసాయనమ్ । వ్యోషాజ్యేన హితం లీఢం షణ్మాసం పథ్యభోజినా ॥6॥ నిహన్తి సకలాన్రోగాన్జరాపలితసంయుతాన్ । జీవేద్వర్షశతం చైవ త్రివారకృతభోజనః। క్షయకాసాదికాన్సర్వాన్తత్తద్రోగానుపానతః ॥7॥

అ॥ మంచిజాతికలిగినట్టియు మంచిగుణముకలిగినట్టియు యోగ్యమైనట్టియు మాణిక్యములు 1 కర్షము, సువర్ణభస్మ 3 క, అభ్రకభస్మ 3 క, తామ్రభస్మ 3 క, కాంతభస్మ 3 క, శు॥ గంధకము 13 క, వీనిని మర్దించి కుండయందుంచి అడవియేరుపిడకలతో నైదుసారులు పుటములు వేయవలయును. పిదప 13 కర్షముల శు॥ మణిశిలతో మర్దించి కుండయందుంచి అడవియేరుపిడకలతో నైదుపుటములు వేయవలయును. ఇట్లు 13 కర్షముల శు॥ తాళకముతోడను, 13 కర్షముల శు॥ నీలాంజనముతోడను, ఐదేసి పుటములు వేయవలయును. పిదప 13 క శు॥ గంధకమును, 13 క శు॥ రసమును, కజ్జలిచేసి యాకజ్జలిని లోహపాత్రియందు రేగుకట్టెలతో చిన్నమంటయందు కరిగించి యందు మాణిక్యము మొదలగువానియొక్క భస్మలనుంచి కలిపి యందు అల్లపురసమును పోసి చల్లార్చి తీసి చూర్ణించి దానిని భరణి(కొయ్యపాత్ర)యందుంచవలయును. ఈమాణిక్యరసాయనమును త్రికటుకములు, నెయ్యి, వీనితో నాఱుమాసములు సేవించుచు పథ్యాహారమును భుజించుచుండినచో సమస్తవ్యాధులును, ముసలితనమును, వెంట్రుకలునెరయుటయు, నశించును. దీనిని సేవించువాడు మూడుసారులు భోజనమును చేయుచు ననేకసంవత్సరములు జీవించును. ఇది ఆయారోగములకు తగిన అనుపానములతో క్షయ, దగ్గు, మొదలగు వ్యాధులను హరించును.

మౌక్తికరసాయనము

శ్లో॥ జయన్తీరసనిష్పిష్టం బర్హిపిచ్ఛేన మారితమ్। మౌక్తికం ఫలమాత్రం హి ద్విగుణం స్వర్ణభస్మకమ్ ॥1॥ త్రిగుణం కాన్తజం భస్మ వ్యోమభస్మ చతుర్గుణమ్ । తత్పాదగన్ధసౌభాగ్యం భృఙ్గసారేణ మర్దయేత్ ॥2॥ పుటేద్వింశతివారాణి విధేయం పటగాలనమ్ । సర్వతుల్యేన బలినా రసేన కృతకజ్జలీమ్ ॥3॥ విద్రావ్య పూర్వవద్భస్మ ముక్తాదీనాం వినిక్షిపేత్ । విమిశ్ర్య నిక్షిపేత్తత్ర క్షీరం ఛాగీసముద్భవమ్ ॥4॥ విశోషితం విచూర్ణ్యాథ కాచకూప్యాం వినిక్షిపేత్ । పిప్పలీమధునా

సార్థం సేవయేద్వల్లమాత్రయా ॥5॥ రసాయనవిధానేన లభతే వత్సరేణ వై । వలీపలితనిర్ముక్తో వార్ధకేన వివర్జితః ॥6॥ నవయౌవనసంపన్నః శతాయుశ్చ సుచక్షుషీ । మదహస్తిబలోద్రేకః రాజీవనయనాన్వితః ॥7॥ లీఢం మధ్వాజ్యతైలైస్సకణోపేతాశ్వగన్ధికైః । క్షయరోగం నిహన్త్యాశు మణ్డలార్ధేన నిశ్చయః ॥8॥ తత్తద్రోగానుపానైశ్చ నిహన్తి సకలామయాన్ । వర్ణ్యం పుత్రప్రదం హ్యేతత్ సూతికామయనాశకమ్ ॥9॥ బాలానాం పరమం పథ్యం వృష్యమాయుర్వివర్ధకమ్। నాగోదరోపవిష్టౌ చ హన్తి స్త్రీణాం చ వేగతః ॥10॥ హైయఙ్గవీనసంయుక్తం స్థలరాజసమన్వితమ్ । గర్భిణీసర్వరోగేషు ప్రశస్తం పరికీర్తితమ్ ॥11॥

అ॥ తెక్కలిరసముతో నూరబడినట్టియు నెమలిఫించముతో భస్మచేయబడినట్టియు ముత్యభస్మ 1 పలము, సువర్ణభస్మ 2 ప, కాంతభస్మ 3 ప, అభ్రికభస్మ 4 ప, శు॥ గంధకము ½ ప, శు॥ వెలిగారము ½ ప, వీనిని గుంటగలగరరసముతో భావనచేయుచు ఇరువదిపుటములు వేయవలయును. పిదప వస్త్రగాలితము చేయవలయును. శు॥ గంధకము 11 ప, శు॥ రసము 11 ప, వీనిని కజ్జలిచేసి కరగించి యందు పూర్వమందలి ముత్యభస్మమొదలగువానిని వేసి కలిపి యందు మేకపాలను పోయవలయును. ఎండించి పిదప చూర్ణముచేసి సీసాయందుంచవలయును. దీనిని పిప్పళ్లు, తేనె, వీనితో వల్లపరిమితిగ రసాయనవిధితో నొకసంవత్సరము సేవించినయెడల శరీరము ముడతలుపడుట, వెండ్రుకలు నెరయుట, ముసలితనము, ఇవి లేనివాడై నూతనమైన యౌవనముతో కూడుకొని నూరుసంవత్సరముల ఆయువును, యోగ్యమైన దృష్టిని, పొందును. మదించిన యేనుగుతో సమానమైన బలమును పద్మములవంటి నేత్రములును కలవాడగును. తేనె, నెయ్యి, నూనె, పిప్పళ్లు, పెన్నేరు, వీనితో నొకయర్ధమండలము సేవించినయెడల క్షయరోగము నిశ్చయముగా నశించును. ఆయారోగములకు తగిన అనుపానములతో సేవించినయెడల సమస్తవ్యాధులును హరించును. శరీరకాంతిని, సంతానమును కలిగించును. సూతికావ్యాధులను నశింపచేయును. బాలురకు మిక్కిలి హితకరము. వీర్యవృద్ధిని, ఆయురభివృద్ధిని చేయును. స్త్రీలకు కలుగు నాగోదరమునందును ఉపవిష్టోదరమునందును వెన్నతోడను, గర్భిణీస్త్రీలకు కలుగు సమస్తవ్యాధులయందును కలుబందరసముతోడను, పుచ్చుకొనుట ప్రశస్తముగ నుండును.

ప్రవాలరసాయనము

శ్లో॥ చతుష్పలం ప్రవాలస్య భస్మ స్యాన్మృతపారదమ్ । తత్సమం భసితం తామ్రం ప్రవాలాదర్ధభాగకమ్ ॥1॥ త్రింశద్విభాగకం వజ్రం షోడశాంశం చ నీలకమ్। వ్యోమసత్త్వం సమం సర్వైస్తాలకం

సర్వతః పరమ్ ॥2॥ మర్దయేల్లుఙ్గతోయేన యావద్దినచతుష్టయమ్ । సర్వార్ధశుద్ధసూతేన తస్మాద్ద్విగుణగన్ధకైః ॥ 3 ॥ విహితాం కజ్జలీం సమ్యక్ద్రావయిత్వా తథాపరమ్। ప్రవాలాదీని భస్మాని వినిక్షిప్య విమిశ్ర్య చ ॥4॥ నిర్వాప్య గోఘృతైస్సమ్యగ్ద్వాదశాబ్దపురాతనైః। శరావసంపుటే రుద్ధ్వా ఘృతాంశం స్వేదయేచ్ఛనైః ॥5॥ విచూర్ణ్య భావయేల్లుఙ్గరసైర్వారాణి సప్త చ। వ్యోషాజ్యసహితం హన్తి సర్వరోగం దినైస్త్రిభిః ॥6॥ క్షయం తు మణ్డలార్ధేన గ్రహణీం పాణ్డుకామలే। కుమ్భకామలకా రోగముదావర్తం మహోదరమ్ ॥ 7 ॥ ప్రమేహం మేదసో వృద్ధిం వాతవ్యాధిం కఫామయమ్ । గుదరోగం చ మన్దాగ్నిం మూత్రరోగమశేషకమ్ ॥8॥ స్మరమన్దిరరోగాంశ్చ వన్ధ్యారోగాంస్త్వగామయాన్ । వ్యోషార్ద్రచిత్రతోయైశ్చ సంనిపాతానశేషకాన్ ॥9॥ భూయోభూయో విషూచ్యార్తిర్దేహినో యస్య జాయతే। రసోఽయం తస్య దాతవ్యం మణ్డలానాం త్రయం ఖలు। ఆమరోగే చ దాతవ్యో భిషగ్భిర్వత్సరావధి ॥10॥

అ॥ పగడభస్మ 4 పలములు, రసభస్మ 4 ప, తామ్రభస్మ 2 ప, వజ్రభస్మ 30 ప, నీలభస్మ 16 ప, అభ్రకసత్వము 56 ప, శు॥ తాళకము 112 ప, వీనిని మాదీఫలరసముతో నాలుగుదినములు మర్దింపవలయును. శు॥ పాదరసము 112 ప, శు॥ గంధకము 224 ప, వీనిని బాగుగ కజ్జలిచేసి కరగించి యందు పగడభస్మ మొదలగు వానిని కలిపి పండ్రెండుసంవత్సరములు నిలవయున్న ఆవునేతిని పోసి చల్లార్చి మూకుళ్ళయందుంచి నెయ్యి యిగురువరకు మెల్లగ నుడికించి పిదప చూర్ణించి మాదీఫలరసముతో నేడుసారులు భావనచేయవలయును. దీనిని త్రికటుకములు, నెయ్యి, వీనితో సేవించినయెడల సమస్తవ్యాధులను మూడురోజులకు హరింపజేయును. క్షయను అర్ధమండలమునకు హరింపజేయును. గ్రహణి, పాండువు, కామిర్లు, కుంభకామల, ఉదావర్తము, మహోదరము, ప్రమేహము, మేదోవృద్ధి, వాతవ్యాధులు, కఫవ్యాధులు, గుదస్థానమునందలి రోగము, అగ్నిమాంద్యము, మూత్రరోగము, యోనిరోగములు, వంధ్యారోగములు, చర్మవ్యాధులు, వీనిని హరింపజేయును. త్రికటుకములు, అల్లము, చిత్రమూలము, వీనియొక్క రసములతో సమస్తసంనిపాతములను హరించును. తఱుచు విషూచివ్యాధి కలుగువానికి దీనిని మూడుమండలము లియ్యవలయును. ఆమరోగమందొకసంవత్సర మియ్యవలయును.

తార్క్ష్యరసాయనము

శ్లో॥ తార్క్ష్యజం భస్మ శాణైకం వజ్రభస్మ తదర్ధకమ్।భస్మ స్వ

ర్ణార్క-కాన్తానాం నిష్కద్వయమితం పృథక్ ॥ 1 ॥ లోహమేవం తథా సర్వమేకత్ర పరిమర్దయేత్ । పుటేద్వింశతివారాణి పుటైః కుక్కుటసంజ్ఞకైః ॥2॥ అమృతామ్బుసమాయుక్తైశ్శిలాగన్ధకతాలకైః। సప్తవారం ద్రవైస్సార్థం దశభిః పుటయేత్పుటైః ॥3॥ ఏవంసిద్ధప్రచారో హి తార్క్ష్యం నామ రసాయనమ్। చిత్రార్ద్రయో రసేనైవ రాజికానాం చ సేవితమ్ ॥4॥ త్రిదోషజాన్హరేద్రోగాన్కఫవాతోద్భవానపి । అసాధ్యాన్సర్వవైద్యానాం భేషజానాం చ కోటిభిః । కరోతి క్షుధమత్యర్థం జితానలవతాం నృణామ్ ॥5॥

అ॥ గరుడపచ్చరాళ్ళభస్మ 1 శాణము, వజ్రభస్మ ½ శా, సువర్ణభస్మ 2 నిష్కములు, తామ్రభస్మ 2 ని, కాంతభస్మ 2 ని, లోహభస్మ 2 ని, వీనినన్నిటిని నూరి ఇరువదికుక్కుటపుటములు వేయవలయును. పిదప శు॥ మణిశిల, శు॥ గంధకము, శు॥ తాళకము, వీనిని చేర్చి తిప్పతీగరసముతో ఏడురోజులు నూరి పదిపుటములు వేయవలయును. ఇట్లు సిద్ధమైనది తార్క్ష్యరసాయనమని చెప్పబడును. దీనిని చిత్రమూలము, అల్లము, ఆవాలు, వీనియొక్క రసములతో సేవించినయెడల త్రిదోషములవలన కలిగిన వ్యాధులును, కఫవాతములచే కలిగినవ్యాధులును, సమస్తవైద్యులకును కోట్లసంఖ్యగల మందులచే నశింపని వ్యాధులును, నశించును. ఇది అగ్నిమాంద్యముకలవారలకు అధికమగు ఆకలిని కలిగించును.

పుష్యరాగరసాయనము

శ్లో॥ పుష్యరాగోద్భవం భస్మ పలార్ధప్రమితం శుభమ్। తదర్ధం పీతకాచం చ తదర్ధం తామ్రభస్మకమ్ ॥ 1॥ తామ్రస్యార్ధం చ రజతం జాతరూపం తదర్ధకమ్। వజ్రభస్మ తదర్ధం చ సర్వైస్తుల్యం మృతాభ్రకమ్ ॥2॥ తత్సమం సూర్యకాన్తం చ మారితం బలినా సహ। తుల్యేన బలినా సార్ధం దశవారం పుటేత్ఖలు ॥ 3 ॥ ఏతత్సిద్ధౌషధం నామ్నా పుష్యరాగరసాయనమ్ । క్షయాదిసర్వరోగఘ్నం కుష్ఠవ్యాధిహరం పరమ్ ॥ 4 ॥ గుదశూలార్తిశమనం సువృతం వృష్యముత్తమమ్ । క్షిప్రగుల్మహరం ప్రోక్తం రక్తగుల్మం హరేత్స్త్రియః ॥ 5 ॥ దీపనం పరమం ప్రోక్తం కామలాపాణ్డునాశనమ్ । బహునాత్ర కిముక్తేన సర్వరోగహరం పరమ్ ॥ 6 ॥

అ॥ పుష్యరాగభస్మ ½ ప, పచ్చలభస్మ ¼ ప, తామ్రభస్మ ⅛ ప, రజతభస్మ $\frac{1}{16}$ ప, సువర్ణభస్మ $\frac{1}{32}$ ప, వజ్రభస్మ $\frac{1}{64}$ ప, వీనియన్నిటితో సమానమగు అభ్రక

భస్మ, అభ్రకభస్మతో సమానమగు గంధకసంయోగముతో భస్మచేయబడిన సూర్యకాంతపురాళ్లభస్మ, వీనిని అన్నిటికిని సమానమగు శు॥ గంధకముతో పదిపుటములు వేయవలయును. ఇట్లు తయారైన మందు పుష్యరాగరసాయనమని చెప్పబడును. ఇది క్షయ మొదలగు సమస్తవ్యాధులను, కుష్ఠవ్యాధిని, గుదప్రదేశమందలి శూలను, హరించును. పవిత్రమైనది. వీర్యవృద్ధిని చేయును. గుల్మమును వెంటనే హరించును. స్త్రీలకు కలుగు రక్తగుల్మమును హరించును. జాఠరదీపిని కలిగించును. కామిర్లను, పాండువును, హరించును. విశేషించి చెప్పనవసరము లేదు. సమస్తవ్యాధులను హరించును.

వజ్రరసాయనము

శ్లో॥ ఏకకర్షం మృతం వజ్రం తావద్భూనాగసత్వకమ్।తస్మాచ్చ ద్విగుణం స్వర్ణం స్వర్ణతుల్యాభ్రసత్వకమ్॥1॥ తావన్మానంచ కాన్తాయ స్సత్వం వారితరీకృతమ్।రసం చాష్టాంశభాగం తు సర్వేషాం పరికీర్తితమ్ ॥2॥ బర్హిపిఞ్ఛం సమం సర్వైర్మర్దయేచ్చణకామ్లకైః। విధాయ గోలకం తత్తు ఛాయాశుష్కం సమాచరేత్ ॥3॥తతో భూనాగధాతంహి తుల్యగన్ధకసంయుతమ్ । పుటేత్తు శతవారాణి శతవారాణి తాప్యకైః ॥4॥ తతో పిష్టం చ దుగ్ధైశ్చవారాణాం వింశతిం తతః।గుఞ్జాటఙ్కణసిద్ధం చ భూనాగానాం రజో మృతమ్॥5॥వర్తయిత్వా కృతం గోలం కల్కేనానేనలేపయేత్ ।అర్ధాఙ్గులదలేనాపి పరిశోష్య ఖరాతపే॥6॥నిక్షిప్య వాలుకాయన్త్రే ప్రపచేద్దినపఞ్చకమ్।తతస్త్రికోణగన్ధేరదుగ్ధైర్గన్ధకసంయుతైః ॥7॥ మర్దయిత్వా కృతం గోలం పుటేద్వారాణి వింశతిమ్। పటచూర్ణం తతః కృత్వా క్షిపేద్దన్తకరణ్డకే ॥8॥ గుఞ్జామితం భజేదేనం రమ్యం వజ్రరసాయనమ్।జ్ఞాత్వాజ్ఞా తేషు సర్వేషు గదేషు వివిధేషుచ॥9॥తత్తద్రోగానుపానేన దాతవ్యం భిషజా ఖలు।న సోఽస్తి రోగో లోకేఽస్మిన్ యోఽనేనచన శామ్యతి॥10॥రసాయనప్రయోగేణ సేవితం మణ్డలత్రయమ్। దేహసిద్ధిం కరోత్యేవ విశ్వవిస్మయకారిణీమ్।బిల్వమేకం వినాచాన్యత్పథ్యమత్ర ప్రకీర్తితమ్ ॥ 11 ॥

అ॥ వజ్రభస్మ 1 కర్షము, వానపాములయొక్క సత్వము 1 క, సువర్ణభస్మ 2 క, అభ్రకసత్వము 2 క, అయస్కాంతసత్వము 2 క, శు॥ రసము 8 కీ, నెమలిపించము 16 క, వీనిని సెనగపులుసుతో మర్దించి ఉండగచేసి నీడను ఎండించి వానపాములయొక్క క్షారోదకముతో కడిగి 32 కర్షముల శు॥గంధకమును కలిపి నూరుసారులు పుటము వేయవలయును. పిదప మాక్షికమును కలిపి నూరుసారులు పుటము వేయవలయును. పిదప పాలతో నూరి ఇరువదిసారులు పుటము వేయవలయును. పిదప ఉండగాచేసి గురివిందగింజలు, వెలిగారము, వీనితో తయారైన వానపాములయొక్క భస్మ (బూడిద)ను నూరి యాముద్దచే నా ఉండను అరంగుళము దళసరిగ పూసి తీవ్రమైన ఎండయందు ఎండించి వాలుకాయంత్రమందుంచి యైదురోజులు బాగుగవండవలయును. పిదప శు॥ గంధకమును కలిపి మూడుపలకలజెముడుపాలతో నూరి యుండగజేసి ఇరువదిసారులు పుటము వేయవలయును. పిదప వస్త్రగాలితముచేసి దంతపుభరణి (పాత్ర) యందుంచవలయును. ఈవజ్రరసాయనమును శ్రేష్ఠమైనదానినిగ తెలిసికొని గురివిందగింజపరిమితిగ సేవింపవలయును. వైద్యులచే తెలిసిన సమస్తమైన వ్యాధులయందును ఆయారోగములకుతగిన అనుపానములతో నియ్యతగినది. లోకమునందు దీనిచే శాంతింపనివ్యాధి లేదు. మూడుమండలములకాలము రసాయనవిధిచే సేవించినయెడల ప్రపంచకమందు ఆశ్చర్యకరమైన దేహసిద్ధిని చేయును. దీనిని సేవించునప్పుడు మారేడునుగాక నితరములను పథ్యములనుగ సేవింపవచ్చును.

నీలరసాయనము

శ్లో॥ నీలరత్నం పలం స్యాచ్చ పలమాత్రం మనోహరమ్ । స్వర్ణం రౌప్యం చ కాన్తం చ తాప్యం చ నృపకీర్తితమ్॥ 1 ॥ సమాంశం సర్వమేతత్స్యాత్సర్వతుల్యం చ శుల్బకమ్।సర్వమేతన్మృతం గ్రాహ్యం సమగన్ధకసంయుతమ్॥2॥ మర్దయేత్కఙ్గుణీతైలైర్యావత్స్యాచ్చ దినాష్టకమ్। ఊర్ధ్వాధో గన్ధకం దత్వా పుటేద్వారాణి వింశతిమ్॥3। శ్వేతముణ్డీరసైః పశ్చాద్భావయేత్సప్తవారకమ్।ఇతిసిద్ధంప్రతాపాఢ్యం ఖ్యాతం నీలరసాయనమ్॥ 4 ॥నిహన్తి సకలాన్ రోగాన్గుఞ్జామాత్రం నిషేవితమ్ । జ్వరం పాణ్డుం క్షయం శోఫం శూలం మూలం చ గుల్మకమ్ ॥ 5 ॥ ఉదుమ్బరం కుష్ఠరోగం శ్వాసం పఞ్చవిధం తథా । తత్తద్భైషజ్యయోగేన తత్తద్రోగనివారణమ్॥ 6 ॥

అ॥ నీలములభస్మ 1 పలము, సువర్ణభస్మ 1 ప, రజతభస్మ 1 ప, కాంతభస్మ 1 ప, మాక్షికభస్మ 1 ప, తామ్రభస్మ 5 ప, శు॥ గంధకము 10 ప, వీనిని మాల్కంగునీతైలముతో నెనిమిదిరోజులు మర్దించి దీనికి క్రిందను మీదను గంధకమునుంచి ఇరువదిపుటములు వేయవలయును.పిదప తెల్లబోడసరరసముతో నేడుసారులు భావన చేయవలయును. ఇట్లు సిద్ధమైన యిది నీలరసాయనమని చెప్పబడును. దీని నొకగురివిందగింజపరిమితిగ సేవించినయెడల సమస్తవ్యాధులు హరించును. మఱియు జ్వరము, పాండువు, క్షయ, వ్రంజు, శూల, మూలవ్యాధి, గుల్మము, ఉదుంబరకుష్ఠము, కుష్ఠము, అయిదువిధములైన శ్వాసలు, ఇవి నశించును. ఆయారోగములకు తగిన యౌషధములతో సేవించినయెడల ఆయారోగములు నశించును.

వైడూర్యరసాయనము

శ్లో॥ కాన్తిప్రకృష్టం వైడూర్యం పగన్ధకమృతం శుభమ్।తథాహి చాష్టభాగం తు తదర్ధం మృతహేమ చ॥ 1 ॥ తయోస్సమం తు తీక్ష్ణం చ వ్యోమాయోరాప్యకాని చ।మృతం చ విమలం సర్వైస్సమం సర్వం విమర్దయేత్ ॥2॥ హేమలోచకసారేణ గోలీకృత్య విశోషయేత్। వాలుకాయన్త్రసంధ్యస్థం పశూర్ధం శనకైః పచేత్ ॥3॥ స్వాఙ్గశీతం సమాహృత్య కుమారీమూలసారతః। మర్దయిత్వా విశోష్యాథ పీలుమూలజలైస్తథా॥4॥తథైవచిత్రమూలార్ద్రికన్దాదీనాంచసారతః।చిరిబిల్వత్వచస్తోయైర్విశోష్య చ విచూర్ణయేత్ ॥ 5 ॥ మృతసఞ్జీవనం హ్యేతద్వైడూర్యకరసాయనమ్ । ఆర్ద్రికద్రవసంయుక్తం గుఞ్జామాత్రం రసాయనమ్ ॥ 6 ॥ దాతవ్యంచిత్రతోయైర్వా సంనిపాతేవిసంజ్ఞికే।దన్తబాధేతుసఞ్జాతేఏతద్రసనిషేవణాత్ ॥7॥ పాదయోరూర్ధ్వయన్వాతం తతశ్చేష్టామవాప్నుయాత్। ఏతచ్చేష్టాసు సలిలం మూర్ధ్ని శీతం వినిక్షిపేత్ ॥ 8 ॥ శతకుమ్భమితంస్వాదుతీవ్రాక్షో జాయతేతతః।యత్కిఞ్చిద్వ్యాచతే చాస్మై తత్తద్దేయమశఙ్కితః॥9॥ ఆయుషోవిద్యమానత్వే సుఖంజీవతి మానవః। త్రిదోషజాతరోగేషు దాతవ్యం తణ్డులామ్భసా ॥ 10 ॥ పలార్ధసితయా యుక్తంసోఽన్యథా హన్తి రోగిణమ్। ఏకదోషోద్భవే రోగేసంసర్గజనితే తథా । తద్దాతవ్యం హి భిషజా వైడూర్యకరసాయనమ్ ॥ 11 ॥

ఆ॥ గంధకముతో భస్మచేయబడిన వైడూర్యభస్మ 8 భా, సువర్ణభస్మ 4 భా, తీక్ష్ణలోహభస్మ 12 భా, అభ్రకభస్మ 12 భా, ఇనుపభస్మ 12 భా, వెండిభస్మ 12 భా, విమలభస్మ60భా, వీనినివట్టివేళ్లు, అరటిదుంప, వీనియొక్క రసముతో మర్దించియుండలుగజేసి ఎండించి వాలుకాయంత్రమందు ఏడున్నరరోజులు మెల్లగ వండి సాంగశీతలమునతీసి కలబంద, కొండగోగు, చిత్రమూలము, అల్లము, కంద మొదలగునవి, కానుగపట్ట, వీనియొక్క రసములతో నొక్కొక్కదానితో మర్దించుచు ఎండించుచు తుదకు చూర్ణముచేయవలయును. ఇది సంజీవినితో తుల్యముగనుండును. వైడూర్యరసాయనమని చెప్పబడును. స్మారకములేని సంనిపాతరోగికి, దీనినొకగురివిందగింజపరిమితిగ అల్లపురసముతోగాని చిత్రమూలరసముతోగాని యియ్యవలయును. దీనిని సేవించుటచే దంతములయందు బాధకలిగి పాదములనుండి వాతము ఊర్ధ్వగతినొంది ఆయాచేష్టలను కలిగించినయెడల చల్లగను తియ్యగను నుండు జలమును అనేకకుంభముల (పాత్రల) పరిమితిగ శిరస్సునందు పోయవలయును. పిదప తీవ్రమైన నేత్రములు కలవాడై ఆయా

పదార్థములనుకోరినయెడల వానిని నిస్సందేహముగ నియ్యవలయును. ఇట్లుచేసినయెడల ఆయువున్నచో సుఖముగ జీవించును. మూడుదోషములవలనను జనించిన వ్యాధులయందు దీనిని అర్ధపలపరిమితిగల పంచదారతో కలిపి బియ్యపుకడుగుతో నియ్యవలయును. అట్లియ్యనియెడల రోగిని చంపును. ఏకదోషమువలన జనించినట్టియు ద్విదోషములవలన జనించినట్టియు వ్యాధులయందీ వైడూర్యరసాయనము నియ్యవలయును.

గోమేదకరసాయనము

శ్లో॥ గోమేదం గన్ధయోగేన లికుచద్రావయోగినా । పుటిత్వా దశవారేణ జాతం భస్మ పలాన్వితమ్ ॥ 1 ॥ సువర్ణం రజతం కాన్తం సర్వమేతచ్చ మారితమ్ । గ్రాహయేత్ పాదపాదేన గ్రాసితం చూలికామ్బునా॥2॥పుటయేత్తాప్యగర్భస్థైలేన దశవారకమ్ । నిరుద్ధం జాయతే భస్మ న్యక్తాస్తేషాం గుణాదయః॥3॥తదర్ధసూతగన్ధాభ్యాం కృతకజ్జలికాద్రవే।పూర్వభస్మచయంక్షిప్త్వా విమిశ్ర్య చ సమాహరేత్ ॥4॥విచూర్ణ్య ముణ్డికాద్రావైర్భావయేత్సప్తవారకమ్ । పటచూర్ణం విధాయాథ క్షిపేద్దాశనికే శుభే॥5॥ఇదం హి పరమం శ్రేష్ఠం గోమేదికరసాయనమ్। యోజ్యం చ సర్వరోగేషు తత్తద్రోగానుపానతః ॥ 6॥ కరోతి దీపనం తీవ్రం సర్వవ్యాధిభయంకరమ్।దదాతి పరమాం పుష్టిం బలం వీర్యబలావహామ్।పరమం వృష్యమాయుష్యం నేత్ర్యం ముఖగదాపహమ్ ॥ 7 ॥

ఆ॥ శు॥ గంధకముచేర్చబడి నిమ్మకాయరసముతో నూరబడి పదిసారులు పుటము వేయబడిన గోమేదకభస్మ 1 పలము, సువర్ణభస్మ1/16ప, వెండిభస్మ1/16ప, కాంతభస్మ1/16ప, వీనిని గ్రహించి చూలికాక్షారోదకములతో మర్దించి మాక్షికము, ఆముదము, వీనితో పదిపుటములు వేయవలయును. పరిశుద్ధమగు భస్మయగును. శు॥ రసము 19/64 ప, శు॥ గంధకము 19/64 ప, వీనిని కజ్జలిజేసి కరగించి యందు పూర్వభస్మసముదాయమునుంచి కలిపి తీసి చూర్ణించి బోడసరరసముతో నేడుసారులు భావనచేసి వస్త్రగాలితముచేసి దంతపుపాత్రయందుంచవలయును. ఈ గోమేదకరసాయనము మిక్కిలి శ్రేష్ఠమైనది. దీనిని ఆయావ్యాధులకు తగిన యనుపానములతో సమస్తవ్యాధులయందు నియవలయును. ఇది తీవ్రమైన జాఠరదీప్తిని చేయును. సమస్తవ్యాధులను హరింపజేయును. శరీరపుష్టి, బలము, వీర్యబలము, వీర్యవృద్ధి, ఆయురభివృద్ధి, వీనిని చేయును. నేత్రవ్యాధులు, ముఖవ్యాధులు, వీనిని నశింపజేయును.

శ్లో॥ ధృతాని దత్తాని సమర్చితాని దృష్టాని భుక్తాని పరిష్టుతాని।
నిఘ్నన్తి రత్నాన్యఖిలం దురిష్టం కుర్వన్త్యభీష్టం సతతం సదేష్టమ్॥1॥

హారన్త్యలక్ష్మీం సతతం సమస్తాన్ దుష్కర్మభిర్నిర్మితసర్వరోగాన్ ।ఆయుర్వివృద్ధిం ప్రదదాతి సర్వం రత్నం ప్రశస్తాని రసాయనాని ॥ 2 ॥

అ॥ రత్నములను ధరించినను, ఇచ్చినను, పూజించినను, చూచినను, సేవించినను, స్తోత్రముచేసినను, సమస్తమైన పాపములు నశించును. ఎల్లప్పుడు నభీష్టసిద్ధి కలుగును. అలక్ష్మి నశించును. దుష్టకార్యములచే కలిగిన వ్యాధులును నశించును. ఆయుర్వివృద్ధి కలుగును. ముసలితనమును, వ్యాధులును, నశించును.

భేదిజ్వరాంకుశరసము

శ్లో॥ విషం సూతం హిఙ్గులం చ ప్రత్యేకం నిష్కసంమితమ్ । ద్వినిష్కం గన్ధకం చైవ టఙ్కణం చ ద్వినిష్కకమ్ ॥ 1 ॥ మరిచం పఞ్చనిష్కం స్యాత్ షణ్ణిష్కం దన్తిబీజకమ్ । సింహీఫలరసైర్మర్ద్యం ద్వియామం శ్లక్ష్ణతాం నయేత్ ॥ 2 ॥ మాషమాత్రా వటీః కృత్వా ఛాయాశుష్కాశ్చ కారయేత్ । ఆర్ద్రకద్రవయుక్తం చ జ్వరే జీర్ణే ప్రయోజయేత్ । సర్వజ్వరహరశ్చైవ నామ్నా భేదిజ్వరాఙ్కుశః ॥3॥

అ॥ శు॥ నాభి 1 నిష్కము, శు॥ రసము 1 ని, శు॥ ఇంగిలీకము 1 ని, శు॥గంధకము 2 ని, శు॥ టంకణము 2 ని, మిరియాలు 5 ని, శు॥ నేపాళము 6 ని, వీనిని నేలములగపండ్లరసముతో రెండుజాములు మెత్తగనూరి మినపగింజల పరిమితిగ మాత్రలనుచేసి నీడను ఎండించవలయును. అల్లపురసముతో నిచ్చినయెడల జీర్ణజ్వరమును, సమస్తజ్వరములును, హరించును. ఇది భేదిజ్వరాంకుశమని చెప్పబడును.

కాంచనకాంతిరసము

శ్లో॥ కాఞ్చనం రససిన్దూరం మౌక్తికం లోహమభ్రకమ్। విద్రుమం కాన్తతారే చ కస్తూరీం చ మనశ్శిలామ్॥1॥ ప్రత్యేకమేకభాగం స్యాత్సర్వం సంమర్ద్య యత్నతః।వారిణా వటకాః కార్యా ద్విగుఞ్జాఫలమానతః॥ 2॥ అనుపానం ప్రయోక్తవ్యం తథా దోషానుసారతః । నానా రోగాన్ ప్రశమయేత్సర్వోపద్రవసంయుతాన్ ॥3॥ క్షయం హన్తి తథా కాసం శ్లేష్మపిత్తహరస్తథా । ప్రమేహం వివిధం చైవ సంనిపాతం జ్వరం తథా ॥4॥కఫజాన్వాతజాన్రోగాన్నాశయేత్సద్య ఏవ హి । బలవృద్ధిం వీర్యవృద్ధిం లిఙ్గదార్ఢ్యం కరోతి చ ॥ 5 ॥ కాఞ్చనస్య సమాం కాన్తిం మదనస్య సమం వపుః। శ్రీకరః పుష్టిజనకః నానారోగనిషూదనః । గ్రహానానన్దనాథోక్తః రసః కాఞ్చనకాన్తికః ॥ 6 ॥

అ॥ సువర్ణభస్మ, రససిందూరము, ముత్యభస్మ, లోహభస్మ, అభ్రకభస్మ,

పగడభస్మ, కాంతభస్మ, రజతభస్మ, కస్తూరి, శు॥ మణిశిల, వీని నొక్కొక్కభాగము చొప్పున గ్రహించి ఉదకముతో నూరి రెండుగురివిందగింజలపరిమితిగల మాత్రలను చేయవలయును. వీనిని దోషానుసారమగు అనుపానములతో నిచ్చినయెడల ఉపద్రవములతో కూడిన సమస్తవ్యాధులు, క్షయ, దగ్గు, శ్లేష్మము, పిత్తము, సమస్తప్రమేహములు, సంనిపాతములు, జ్వరములు, కఫవ్యాధులు, వాతవ్యాధులు, ఇవి వెంటనే హరించును. ఇది బలవృద్ధి, వీర్యవృద్ధి, లింగధార్ఢ్యము, బంగారుతోసమానమైనకాంతి, మన్మథునితోసమానమైన శరీరము, లక్ష్మి, పుష్టి, వీనిని చేయును. సమస్తవ్యాధులను, గ్రహములను, నశింప జేయును. ఆనందనాథునిచే చెప్పబడినది. కాంచనకాంతరసమని చెప్పబడును.

విస్ఫోటనాశకరసము

శ్లో॥ మృతస్వర్ణాభ్రకే శుణ్ఠీం భస్మసూతం త్రిభిస్సమమ్। అమ్లైర్మర్ద్యం తు తద్గోలం పిష్ట్వా తుల్యైకగన్ధకైః॥ 1॥ కటుతైలయుతం పాచ్యం లోహే చ మృదునాగ్నినా।ద్రవే జీర్ణే విమర్ద్యాథ వహ్నిమూలకటుత్రికైః॥2॥త్వగ్విడఙ్గవిషాన్ తుల్యాన్ త్రిగుణాం త్రిఫలాం విషాత్। అజామూత్రే దినం పిష్ట్వా గుఞ్జైకాం భక్షయేద్వటీమ్॥3॥ నిష్కైకం వాకుచీతైలం పిబేద్విస్ఫోటకుష్ఠజిత్ ।మసూరికాదికహరో రసో విస్ఫోటనాశకః ॥ 4 ॥

అ॥ సువర్ణభస్మ 1 భా, అభ్రకభస్మ 1 భా, శుంఠి 1 భా, రసభస్మ 3 భా, వీనిని ఆమ్లవర్గముతో మర్దించి శు॥ గంధకము 6 భా, కలిపి నూరి ఆవనూనె కలిపి ఇనుపపాత్రయందు మందాగ్నిచే తడిపోవువరకువండి చిత్రమూలము, త్రికటుకములు, వీనితో మర్దించి దాసెనచెక్క 1 భా, వాయువిడంగములు 1 భా, శు॥నాభి 1 భా, త్రిఫలములు 3 భా, వీనిని కలిపి మేకమూత్రముతో నొకదినము నూరి గురివిందగింజ పరిమితిగల మాత్రలను చేయవలయును. ఈ మాత్రను సేవించి నిష్కపరిమితిగల బావంచి తైలమును త్రాగినయెడల స్ఫోటకము, కుష్ఠము, ఇవి నశించును. మశూచికము మొదలగు వ్యాధులను నశింపజేయును. విస్ఫోటనాశకరస మని చెప్పబడును.

కందర్పరసము

శ్లో॥ రసభస్మ సువర్ణం చ కాన్తం వైక్రాన్తభస్మకమ్।మధురత్రయసంయుక్తం మాషమాత్రం దినేదినే ॥1॥ లీఢ్వాఽనుపానం పాతవ్యం మన్దతప్తం గవాం పయః। త్రిసప్తదివసైః క్షీణో భవేదక్షీణధాతుకః ॥2॥ ఊర్ధ్వలిఙ్గస్సదా తిష్ఠేద్ద్రావయేద్వనితాశతమ్।జ్వరాది

రోగనిర్ముక్తో దృఢదీపనపావకః । కామదేవ ఇవ శ్రీమాన్సంసారసుఖమశ్నుతే ॥ 3 ॥

అ॥ రసభస్మ, సువర్ణభస్మ, కాంతభస్మ, వైక్రాంతభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి నెయ్యి, తేనె, పంచదార, వీనితో మాషపరిమితిగ ప్రతిదినము సేవించుచు కొద్దిగ కాచబడిన ఆవుపాలను త్రాగవలయును. ఇట్లు మూడువారములు చేసినయెడల కృశించినవాడు వృద్ధిపొందినధాతువులు కలవాడగును. ఎల్లప్పుడును ఉత్థాపనమైన లింగముకలవాడగును. నూర్గురు స్త్రీలకు సంతోషము కలిగించును. జ్వరము మొదలగు రోగములు లేనివాడై అధికమగు నగ్నిదీప్తి కలవాడగును. లక్ష్మీవంతుడై కామదేవుడువలె సంసారసుఖమును పొందును.

క్షారతామ్రరసము

శ్లో॥ పలమితమృతశుల్బం తన్మితం గన్ధచూర్ణం వసుమితపరిమాణం తింత్రిణీక్షారచూర్ణమ్ । శ్రీయుతమిదమభిదిష్టం క్షారతామ్రాఖ్యమేతద్ధరతి సకలశూలం పీతముష్ణోదకేన ॥ 1 ॥

అ॥ తామ్రభస్మ 1 పలము, శు॥ గంధకము 1 ప, చింతక్షారము 8 ప, వీని నేకముగ చేర్చినయెడల క్షారతామ్రమని చెప్పబడును. దీని నుష్ణోదకముతో పుచ్చుకొనినయెడల సమస్తశూలలు హరించును.

వీరవిక్రమరసము

శ్లో॥ పారదస్య తు భాగాష్టౌ ద్విభాగం మృదుకాఞ్చనమ్ । శిలాతాలకగన్ధానాం చత్వారః షట్చ ద్వాదశ ॥1॥ సర్వమేకత్ర సంచూర్ణ్య దాడిమీచిత్రకద్రవైః । త్రిదినం మర్దయేత్తత్తు కాచకూప్యాం వినిక్షిపేత్ ॥2॥ వాలుకాయన్త్రమధ్యస్థం పాచయేద్దివసత్రయమ్ । స్వాఙ్గశీతలమాదాయ క్షిపేత్సర్వం కరణ్డకే ॥3॥ ఆర్ద్రకస్య ద్రవే గుఞ్జా సంనిపాతం మహాజ్వరమ్ । తత్క్షణేన హరేచ్చైవ సర్వరోగగణానపి । వీరవిక్రమనామాఽయం క్షయకాసనికృన్తకః ॥ 4 ॥

అ॥ శు॥ పాదరసము 8 భా, కుందనపుబంగారము 2 భా, శు॥ మణిశిల 4 భా, శు॥ తాళకము 6 భా, శు॥ గంధకము 12 భా, వీనినన్నిటిని కలిపి నూరి దానిమ్మ, చిత్రమూలము, వీనియొక్క రసములతో మూడుదినములు మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు మూడురోజులు వండి సాంగశీతలమున తీసి డబ్బిలో వేయవలెను. దీని నొకగురివిందగింజపరిమితిగ అల్లపురసముతో సేవించినయెడల గొప్పదియగు సంనిపాతజ్వరమును, సమస్తవ్యాధులను, వెంటనే హరించును. ఇది వీరవిక్రమరసమని చెప్పబడును. క్షయను, దగ్గును, నశింపజేయును.

శూలకుఠారరసము

శ్లో॥ టఙ్కణం పారదం గన్ధం త్రిఫలాం వ్యోషతాలకే । విషం తామ్రం చ నేపాలం భృఙ్గకేన విమర్దయేత్ ॥1॥ ద్విగుఞ్జాం వటికాం ఖాదేన్మరిచేనార్ద్రకేన వా । కుఠారయతి శూలాని విష్ణుచక్రమివాసురాన్ ॥ 2 ॥

అ॥ శు॥ వెలిగారము, శు॥ రసము, శు॥ గంధకము, త్రిఫలములు, త్రికటుకములు, శు॥ తాళకము, శు॥ నాభి, తామ్రభస్మ, శు॥ నేపాళములు, వీనిని సమభాగములుగ గ్రహించి గుంటగలగరరసముతో మర్దించి రెండుగురివిందగింజల పరిమితిగ మాత్రలను చేయవలయును. ఒకమాత్రను మిరియాలరసముతో గాని అల్లపురసముతో గాని సేవింపవలయును. విష్ణుచక్రము రాక్షసులనువలె నిది శూలలను నశింపజేయును.

సహస్రకిరణార్కరసము

శ్లో॥ త్రిక్షారం పఞ్చలవణం టఙ్కణం చైకభాగకమ్ । నాగవిద్రుమకాన్తాభ్రరజతానాం చ భస్మకమ్ ॥1॥ పాషాణపఞ్చకం వత్సనాభతాప్యమనశ్శిలాః । ద్విభాగమష్టభాగాఢ్యరసగన్ధకసంయుతమ్ ॥2॥ చతుర్భాగం లోహతామ్రతాలవైక్రాన్తభస్మకమ్ । ఏతత్సర్వం రసైరేతైః శిగ్రుచిత్రకపీలుజైః ॥3॥ త్రిఫలాకుణ్డలీశ్యామావృశ్చీరకగుడూచిజైః । నైదిగ్ధికాచక్రపర్ణీవారుణైర్వజ్రివల్లిజైః ॥4॥ సంమర్ద్య ఖల్వే ప్రత్యేకం యామంయామం ప్రయత్నతః । తతః కాచకూప్యాం నిక్షిప్య మృద్ఘటే సికతాన్తరే ॥5॥ యామద్వయం పచేదగ్నిక్రమవిద్భిషగుత్తమః । స్వాఙ్గశీతం సముద్ధృత్య మాత్స్యమాయూరకౌక్కుటైః ॥ 6 ॥ ఔష్ట్రవారాహశశకకమఠైణకగోధికైః । మార్కటైర్భల్లుకైరాజైః స్థలకామఠపిత్తకైః ॥7॥ ఏతైర్గాఢం చాప్రమత్తః భావయేత్త్రికటీకృతః । సహస్రకిరణాఖ్యోఽయం రసశ్చారోగ్యవర్ధకః ॥8॥ సంనిపాతం మహాఘోరం సర్వాన్దోషజ్వరానపి । అశీతివాతరోగాంశ్చ వింశతిశ్లేష్మరోగకాన్ । సూతికారోగకాన్హన్తి మహాతాపః ప్రజాయతే ॥9॥

అ॥ మూడుక్షారములు, పంచలవణములు, శు॥ టంకణము, సీసభస్మ, పగడభస్మ, కాంతభస్మ, అభ్రకభస్మ, రజతభస్మ, వీనినొక్కొక భాగముగను శు॥ ఐదుపాషాణములు, శు॥ నాభి, హేమమాక్షికభస్మ, శు॥ మణిశిల, వీనిని రెండేసిభాగములుగను శు॥ రసము, శు॥ గంధకము, వీనినెనిమిదేసిభాగములుగను లోహభస్మ, తామ్రభస్మ, శు॥

తాళకము, వైక్రాంతభస్మ, వీనిని నాలుగేసి భాగములుగను గ్రహించి మునగ, చిత్రమూలము, వరగోగు, త్రిఫలములు, ఉప్పి, నల్లతెగడ, గలిజేరు, తిప్పతీగ, వాకుడు, తులసి, ఉలిమిరి, నల్లేరు, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ నొక్కొకజాము మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు క్రమాగ్నులచే రెండుజాములు వండి చల్లారిన పిదప తీసి చేప, నెమలి, కోడి, ఒంటె, అడవిపంది, చెవులపిల్లి, తాబేలు, లేడి, ఉడుము, కోతి, ఎలుగుబంటి, మేక, పెట్టతాబేలు, వీనియొక్క పిత్తములతో నతిజాగరూకతగ భావనచేయవలయును. ఇది సహస్రకిరణార్కరసమని చెప్పబడును. ఆరోగ్యమును వృద్ధినొందించును. మహాఘోరమైన సంనిపాతము, సమస్తదోషజ్వరములు, ఎనుబదివాతవ్యాధులు, ఇరువదిశ్లేష్మవ్యాధులు, సూతికావ్యాధులు, వీనిని నశింపజేయును. అధికమగు వేడిని కలిగించును.

శ్వాసకుఠారరసము

శ్లో॥ రసం గన్ధం విషం చైవ టఙ్కణం చ మనశ్శిలామ్।ఏతాని
టఙ్కమాత్రాణి మరిచం చాష్టటఙ్కకమ్॥1॥ఏకైకం మరిచం దత్వా
ఖల్వే సూక్ష్మం విమర్దయేత్ । వ్యోషం తు టఙ్కషట్కం చ దత్వా
పశ్చాద్విచూర్ణయేత్ ॥2॥ సర్వమేకత్ర సంయోజ్య కాచకూప్యాం
వినిక్షిపేత్ । శ్వాసే కాసే చ మన్దాగ్నివాతశ్లేష్మామయేషు చ ॥3॥
గుఞ్జామాత్రం ప్రదాతవ్యం పర్ణఖణ్డేన ధీమతా।సంనిపాతే చ మూర్ఛా
యామపస్మారే తథా పునః॥4॥అతిమోహాత్వమాపన్నే నస్యం దద్యా
ద్విచక్షణః । రసః శ్వాసకుఠారోఽయం సర్వశ్వాసగజప్రణుత్ ॥ 5 ॥

ఆ॥ శు॥ రసము 1 టంకము, శు॥ గంధకము 1 టం, శు॥ నాభి 1 టం, శు॥ వెలిగారము 1 టం, శు॥ మణిశిల 1 టం, మిరియాలు 8 టం, ఇట్లు గ్రహించి ఖల్వమందు మిరియాలను ఒక్కొకటిచొప్పున వేయుచు మెత్తగనూరి 6 టంకముల త్రికటుకములను కలిపి మెత్తగనూరి సీసాయందుంచవలయును. దీని నొకగురివిందగింజ పరిమితిగ తమలపాకులతో శ్వాస, కాస, అగ్నిమాంద్యము, వాతవ్యాధులు, శ్లేష్మవ్యాధులు, వీనియందియ్యవలయును. సంనిపాతము, మూర్ఛ, అపస్మారము, వీనియందు స్పృహతప్పినప్పుడు దీనిని నస్యముచేయవలయును. ఇది శ్వాసకుఠారరసమని చెప్పబడును. సమస్తశ్వాసవ్యాధులను నశింపజేయును.

మహాశ్వాసకుఠారరసము

సీ॥ పారదంబొక్కటి బలిరెండు విసమైదు రసభస్మమొక్కటి రాగి
రెండు । అభ్రకంబొక్కటి హరిదళంబునురెండు తాళకమణిశిలల్ తాళ

తామ్ర। భాగముల్ టంకణభస్మంబు మూడును కాంతమూడును లోహ
భస్మమొకటి।తుత్థమొక్కటి పరిశుద్ధరసకంబాఱు స్థిరతర హేమమాక్షి
కమునైదు। జెముడుకాడలు నాకుజెముడాకురసముల చంద్రచెక్కలనీట
నంద్రనీట। వాసరసంబున వావిలిరసమున దుష్టుపపామార్గ ధూర్తపత్త్రి।
రసముల భువివేమురసమున వాకుడురసమున కసివింద దుంపరాస్న। రస
ముల రహిముల్లకరసము నిరికిచెక్కనీట హారీతకీనీటితోడ। నొక్కొక
దానిచే నొక్కొకదివసంబు మర్దించి మాత్రలమర్చి యార్చి। వాలుకా
యంత్రాన మేలుకుప్పెను గంధకము జీర్ణమగునట్లుగాను వండి।సర్వంబు
నకు సమాంశములు పిప్పలిచూరకుక్కుటాండములపై చెక్కుభస్మ।కలిపి
పూర్వపురసంబుల పదిరోజులు మర్దించి కుప్పెలమర్చి పూట। పూటకు
చిన్నంబుపాటిగా గ్రోలిన శ్వాసలు శ్లేష్మముల్ కాసలార్చు।దగ్గునెగ
రొప్పుతెల్లను దగ్ధపఱుచు। పాండువుల రాజయక్ష్మల భస్మచేయు।సూతి
కావాతముల నెల్ల పొలయజేయు।ధరను శ్వాసకుఠారాఖ్య దనరుచుండు॥

ఆ॥ శు॥ పాదరసము 1 భా, శు॥ గంధకము 2 భా, శు॥ నాభి 5 భా, రసభస్మ 1 భా, తామ్రభస్మ 2 భా, అభ్రకభస్మ 1 భా, శు॥ అరిదళము 2 భా, శు॥ పత్రతాళకము 2 భా, శు॥ మణిశిల 2 భా, పొ॥ వెలిగారము 3 భా, కాంతభస్మ 6 భా, లోహభస్మ 1 భా, శు॥ మైలతుత్థము 1 భా, శు॥ ఇంగిలీకము 6 భా, హేమమాక్షికభస్మ 5 భా, వీనిని జెముడుకాడలు, ఆకుజెముడాకులు, చంద్రచెక్క, ఉంద్ర, అడ్డసరము, వావిలి, దుష్టుపు, ఉత్తరేణి, ఉమ్మెత్త, నేలవేము, వాకుడు, కసివింద, దుంపరాస్నము, నేలములగ, ఇరికిచెక్క, కరక్కాయలు, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ నొక్కొకరోజు మర్దించి మాత్రలుచేసి ఆరనిచ్చి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు గంధకము జీర్ణమగువరకు వండి యామందుకు సమానమగు పిప్పళ్లచూర్ణమును, కోడిగుడ్లపెంకులబూడిదెను, కలిపి పూర్వపురసములతో పదిరోజులు మర్దించి కుప్పెలు కట్టవలయును. దీనిని పూటకు చిన్నము చొప్పున పుచ్చుకొనినయెడల శ్వాసలు, శ్లేష్మవ్యాధులు, దగ్గులు, దగ్గుఎగరొప్పు, పాండువు, రాజయక్ష్మ, సూతికావాతములు, ఇవి నశించును. ఇది శ్వాసకుఠార మనబడును.

హేమగర్భపోటలీరసము

శ్లో॥ శుద్ధసూతం త్రిభాగం చ తత్సమం శుల్బభస్మ చ।భాగైకం
గన్ధకం దత్వా తదర్ధం స్వర్ణమేవ చ ॥ 1 ॥ కజ్జలీం కారయేత్తత్తు
ఖల్వకే సప్తవాసరమ్।అథ నిర్గుణ్డికాద్రావైర్మర్దయేద్దినసప్తకమ్ ॥2॥

అథవా కనకద్రావైర్ఘటికాం కారయేత్తతః । కిఞ్చిద్బలిసమాయుక్తే వస్త్రే గోలం నిధాయ చ ॥3॥ బధ్నీయాత్పోటలీం గాఢామేవం చ త్రిపుటం చరేత్ । దృఢమృణ్మయపాత్రే తు గన్ధం దత్త్వాధరోత్తరమ్॥4॥తన్మధ్యే పోటలీం న్యస్య నిర్వాతభవనాన్తరే । వితస్తిప్రమితే గర్తే తం చ సంస్థాప్య ముద్రయేత్ ॥5॥ అఙ్గులీమృత్తికాభిశ్చ జ్వాలయే దిన్ధనాని చ । యామేన సిద్ధతాం యాతి హేమగర్భాఖ్యపోటలీ ॥6॥ కాసే శ్వాసే క్షయే వాతే కఫే గ్రహణికాగదే । అనుపానానుసారేణ సర్వరోగేషు యోజయేత్ ॥7॥

అ॥ శు॥ రసము 3 భా, తామ్రభస్మ 3 భా, శు॥ గంధకము 1 భా, సువర్ణభస్మ ½ భా, వీనిని ఖల్వమందుంచి యేడురోజులు కాటుకవలె నూరి పిదప వావిలిరసముతో గాని ఉమ్మెత్తరసముతో గాని ఏడురోజులు మర్దించి ఉండగచేసి యొకబట్టయందు కొద్దిగ శు॥ గంధకము చల్లి యందు నీయుండనుంచి మూడుమడతలు వచ్చునట్లుగ మూడుసార్లు గట్టిగమూటకట్టి యొకగట్టికుండయందు క్రిందను మీదను శు॥ గంధకమును పోసి యాగంధకముయొక్క మధ్యయందు నా మూటనుంచి గాలితగలనిప్రదేశమందు జానెడు లోతుగల గోతిని త్రవ్వి యాగోతియందు నాకుండనుంచి కుండపైన అంగుళముఎతున మన్నుకప్పి పైన మంటవేసినయెడల నొకజామునకు తయారగును. ఇది హేమగర్భపోటలీరస మనబడును. దీనిని దగ్గు, వగర్పు, క్షయ, వాతవ్యాధులు, కఫవ్యాధులు, గ్రహణీరోగము, వీనియందియ్యవలయును. ఆయా అనుపానములతో సమస్తవ్యాధులయందు నియ్యవలయును.

చంద్రహాసరసము

శ్లో॥ ద్విభాగం పారదం దద్యాత్ షడ్భాగం శుద్ధగన్ధకమ్। దరదం తు ద్విభాగం చ చతుర్భాగం తు టఙ్కణమ్ ॥1॥ అమృతం తు ద్విభాగం చ కునటీం చ ద్విభాగికామ్। సురాష్టారం చతుర్భాగం వ్యోషం షోడశభాగకమ్ ॥2॥ త్రీణిత్రీణి లవఙ్గైలాద్వయం జాతీఫలం ద్విధా।దన్తిబీజం ద్విభాగం చ జమ్బీరేణ విమర్దయేత్ ॥3॥ భృఙ్గరాజస్య నిర్గుణ్డ్యా నాగవల్ల్యార్ద్రయో స్తథా। త్రిఫలాయా రసైర్మర్ద్యం చతస్రో ఘటికా స్తథా ॥4॥మాషమాత్రాం వటీం కృత్వా హ్యనుపానవిశేషతః । జ్వరమష్టవిధం హన్తి సంనిపాతాం స్త్రయోదశ ॥5॥

అ॥ శు॥ పాదరసము 2 భా, శు॥ గంధకము 6 భా, శు॥ ఇంగిలీకము 2 భా, శు॥ టంకణము 4 భా, శు॥ నాభి 2 భా, శు॥ మణిశిల 2 భా, సూరేకారము 4 భా.

త్రికటుకములు 16 భా, లవంగములు 3 భా, చిన్నఏలకులు 3 భా, పెద్దఏలకులు 3 భా, జాజికాయలు 2 భా, శు॥ నేపాళపువిత్తులు 2 భా, వీనిని నిమ్మకాయలు, గుంటగలగర, వావిలి, తమలపాకులు, అల్లము, త్రిఫలములు, వీనియొక్క రసములతో నాలుగేసి ఘడియలు మర్దించి మినపగింజలంత మాత్రలను చేయవలయును. ఒక్కొకమాత్రను అనుపానవిశేషములతో సేవించినయెడల ఎనిమిదివిధములగు జ్వరములును, పదుమూడు సంనిపాతములును, నశించును.

కఫకుంజరరసము

శ్లో॥ రసగన్ధౌ సమాంశౌ చ స్నుహ్యర్కపయసః పలమ్ । పలం చ పఞ్చలవణమేకీకృత్యావచూర్ణయేత్ ॥1॥ ఆలోడ్య చార్కదుగ్ధేన పూరయేచ్ఛఙ్ఖమధ్యతః । పిప్పలీభకణావారిచూర్ణం కృత్వా ప్రలేపయేత్ ॥2॥ ప్రజ్వాలయేద్యామమాత్రం సూక్ష్మచూర్ణం తు కారయేత్। కర్పూరనాగపత్రైశ్చ దేయో గుఞ్జార్ధమాత్రయా ॥3॥ శ్వాసం కాసం చ హృద్రోగం కఫం పఞ్చవిధం తథా । నాశయేత్సర్వరోగాంశ్చ రసోఽయం కఫకుఞ్జరః ॥ 4 ॥

అ॥ శు॥ రసము 1 పలము, శు॥ గంధకము 1 ప, జెముడుపాలు ½ ప, జిల్లేడుపాలు ½ ప, పంచలవణములు 1 ప, వీనిని కలిపి నూరి జిల్లేడుపాలు పోసి కలిపి శంఖమునందుంచి పిప్పళ్ళు, గజపిప్పళ్ళు, కురువేరు, వీనిని నూరి (జలముతో) శంఖమునకు పూసి యొకజాము మంటవేసి (కుండయందుంచి) పిదప మెత్తగనూరవలయును. దీనిని గురివిందగింజలో సగముపరిమితిగ పారతకర్పూరము, తమలపాకులు, వీనితో నిచ్చినయెడల శ్వాస, కాస, హృద్రోగము, ఐదువిధములైన కఫము, ఇవి నశించును. ఇది సమస్తవ్యాధులను నశింపజేయును. కఫకుంజరరస మనబడును.

హంసమండూరము

శ్లో॥ మణ్డూరం చూర్ణితం శ్లక్ష్ణం గోమూత్రేఽష్టగుణే పచేత్। త్ర్యూషణం త్రిఫలాం ముస్తం విడఙ్గం చవ్యచిత్రకే ॥1॥ దార్వీం గ్రన్థిం దేవదారుం తుల్యం సర్వం విచూర్ణయేత్ ।చూర్ణం మణ్డూరతుల్యం చ పాకకాలే విమిశ్రయేత్ ॥2॥భక్షయేత్కర్షమాత్రం చ జీర్ణాన్తే తక్రభోజనమ్ । హలీమకం పాణ్డుశోఫావూరుస్తమ్భం చ కామలామ్। అర్శాంసి హన్తి.శీఘ్రం చ హంసమణ్డూరకాహ్వయమ్ ॥ 3 ॥

అ॥ శు॥ మండూరమును మెత్తగచూర్ణించి ఎనిమిదిరెట్లగోమూత్రమందు పచనముచేయుచు త్రికటుకములు, త్రిఫలములు, తుంగముస్తలు, వాయువిడంగములు,

చవ్యము, చిత్రమూలము, మ్రానుపసుపు, గ్రంధితగరము, దేవదారు, వీనిని సమభాగములుగ చూర్ణించి యాచూర్ణమును పాకసమయమున మండూరమునకు సమానపరిమితిగ కలపవలయును. దీనినొక కర్ష పరిమితిగ సేవించి యామందు జీర్ణమైనపిదప మజ్జిగతో కూడినయన్నమును భుజింపవలయును. ఇట్లుచేసినయెడల హాలీమకము, పాండువు, నంజు, ఊరుసంక్షేమము, కామిల్ల, మూలవ్యాధి, ఇవి వెంటనే హరించును. ఇది హంసమండూరమనెడి పేరుకలది.

కస్తూరికారసము

శ్లో॥ లవఙ్గజాతీఫలజాతిపత్రికా స్తథైవనాగోషణగ్రన్థికాని। కర్షప్రమాణాని తథైకశాణం కస్తూరికాకుఙ్కుమయోః ప్రయుఞ్జ్యాత్ ॥1॥ శ్లో॥ ఆర్ద్రామ్బునాఽథ విహితా వటికా త్రిగుఞ్జా। చార్ద్రామ్బునాపి వినిహన్తి కఫక్షయాదీన్ ॥ శ్లో॥ కిం శ్వాసకాసం జఠరస్య శూలం నానానుపానైస్సకలామయఘ్నమ్ ॥ 2 ॥

ఆ॥ లవంగములు 1 కర్షము, జాజికాయలు 1 క, జాపత్రి 1 క, శుంఠి 1 క, పిప్పళ్లు 1 క, గ్రంధితగరము 1 క, కస్తూరి $\frac{1}{2}$ శాణము, కుంకుమపువ్వు $\frac{1}{2}$ శా, వీనిని అల్లపురసముతో నూరి మూడుగురివిందగింజల పరిమితికల మాత్రలను చేసి అల్లపురసముతో సేవించినయెడల కఫవ్యాధులు, క్షయ, మొదలగునవి నశించును. శ్వాస, కాస, ఉదరశూల, నశించునని చెప్పనవసరములేదు. ఆయారోగములకు తగిన అనుపానములతో నిది సమస్తవ్యాధులను హరించును.

కృచ్ఛ్రహరరసము

శ్లో॥ రసేన్ద్రబలివైక్రాన్తాన్ స్వర్ణం చాపి పృథక్సమమ్ । ఖల్వమధ్యే వినిక్షిప్య మర్దయేజ్జమ్భజద్రవైః ॥ 1 ॥ భూధరాఖ్యపుటే పక్త్వా తత ఉద్ధృత్య చూర్ణయేత్ । మాషైకం సితయా లేహ్యం మూత్రకృచ్ఛ్రప్రశాన్తయే। రసః కృచ్ఛ్రహరో నామ్నా సర్వకృచ్ఛ్రేషు యోజయేత్ ॥ 2॥

ఆ॥ శు॥ రసము, శు॥ గంధకము, వైక్రాంతభస్మ, సువర్ణభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి ఖల్వమందుంచి నిమ్మకాయరసముతో మర్దించి భూధరపుటము వేసి తీసి చూర్ణించవలయును. దీనిని మాషపరిమితిగ పంచదారతో సేవించినయెడల మూత్రకృచ్ఛ్రము శాంతించును. ఇది కృచ్ఛ్రహరరసమని చెప్పబడును. దీనిని సమస్తమూత్రకృచ్ఛ్రములయందు నియ్యవలయును.

లోకేశ్వరపోటలీరసము

శ్లో॥ రసస్య భస్మనో హేమ పాదాంశేన ప్రకల్పయేత్ । ద్విగుణం గన్ధకం దత్వా మర్దయేచ్చిత్రకామ్బునా ॥1॥ వరాటకాంశ్చ సంపూర్య టఙ్కణేన నిరుధ్య చ। భాణ్డే చూర్ణప్రలిప్తేఽథ శీఘ్రం రుద్ధ్వా త్తు మృణ్మయే ॥2॥ శోషయిత్వా గజపుటే పుటేద్గర్తేఽపరాహ్ణకే। స్వాఙ్గశీతలముద్ధృత్య చూర్ణయిత్వాథ విన్యసేత్ ॥3॥ ఏష లోకేశ్వరో నామ్నా వీర్యపుష్టివివర్ధకః। గుఞ్జాచతుష్టయం ఖాదేత్పిప్పలీమధుసంయుతమ్ ॥4॥ భక్షయేత్పరయా భక్త్యా లోకేశస్సర్వనాశకః । అఙ్గకార్శ్యేఽగ్నిమాన్ద్యే చ కాసే పిత్తే రసస్త్వయమ్ ॥5॥ మరీచైర్ఘృతసంయుక్తైః ప్రదాతవ్యో దినత్రయమ్॥ లవణం వర్జయేత్తత్ర సాజ్యం దధి చ యోజయేత్ ॥6॥ ఏకవింశత్యహాన్నిత్థం మరీచం సఘృతం పిబేత్ । పథ్యం మృగాఙ్కవత్ జ్ఞేయం శయీతోత్తానపాదతః ॥7॥ శ్లో॥ యే శుష్కా విషమాశనైః క్షయరుజా వ్యాప్తాశ్చ యే కుష్ఠినో। యే పాణ్డుత్వహతాః కువైద్యవిధినా యే శోషిణో దుర్భగాః।యే తప్తా వివిధైర్జ్వరైర్భ్రమమదోన్మాదైః ప్రమాదం గతా। స్తే సర్వే విగతామయా హి పరయా స్యుః పోటలీసేవయా ॥8॥

ఆ॥ రసభస్మ 1 భా, సువర్ణభస్మ $\frac{1}{4}$ భా, శు॥ గంధకము 2 భా, వీనిని చిత్రమూలరసముతో మర్దించి గవ్వలయందుంచి వెలిగారముతో గవ్వలయొక్క ముఖములను మూసి మట్టికుండయందుంచి కుండయొక్కమూతి మూసి సంధిబంధనమును చేసి ఎండించి గోతియందు మధ్యాహ్నకాలమున గజపుటమును వేసి చల్లారినపిదప తీసి చూర్ణముచేసి భద్రపరచుకొనవలయును, ఇది లోకేశ్వరరస మనబడును. ఇది వీర్యమును, శరీరపుష్టిని, వృద్ధిపొందించును. దీనిని పిప్పళ్ళు, తేనె, వీనితో నాలుగుగురివిందగింజల పరిమితిగ పరమభక్తితో సేవింపవలయును. ఈ లోకేశ్వరరసము సమస్తవ్యాధులను నశింపజేయును. శరీరము కృశించుట, అగ్నిమాంద్యము, దగ్గు, పైత్యవ్యాధులు, వీనియందు నేతితోకూడిన మిరియాల చూర్ణముతో మూడురోజులు పుచ్చుకొని ఉప్పుకలియనట్టియు, నెయ్యి పెరుగు వీనితో కూడినట్టియు, ఆహారమును సేవింపవలయును. పిదప ఇరువదియొక రోజులవరకు నేతితోకూడిన మిరియాల చూర్ణమును పుచ్చుకొనవలయును. మృగాంకరసమునకు చెప్పిన పథ్యమును చేయవలయును. వెల్లకిలగ పరుండవలయును. విషమాశనముచే శుష్కించినవారును, క్షయవ్యాధికలవారును, కుష్ఠరోగముకలవారును, కుత్సితవైద్యులయొక్క క్రియచే పాండువ్యాధిని పొందినవారును, కఠినమైన శోషవ్యాధి కలవారును, వివిధములగు జ్వరములచే బాధింపబడినవారును, భ్రమ మదము ఉన్మాదము వీనిచే ప్రమాదమును పొందినవారును, శ్రేష్ఠమైన యీ పోటలీరసమును సేవించుటచే ఆయావ్యాధులనుండి విముక్తులగుదురు.

యోగవాహిరసము

శ్లో॥ శుద్ధసూతం సమం గన్ధం మృతతామ్రాభ్రహాటకమ్ । ప్రత్యేకం సూతతుల్యం స్యాత్సూతార్ధం మృతలోహకమ్॥1॥ లోహార్ధం మృతవైక్రాన్తం మర్దయేద్భృఙ్గజద్రవైః । పర్పటీరసవత్పాచ్యం చూర్ణితం భావయేత్పృథక్ ॥2॥ శిగ్రువాసకనిర్గుణ్డీవచాభృఙ్గాగ్నిముణ్డికైః । ద్రాక్షామృతాజయన్తీభిర్మునిబ్రాహ్మీసుతిక్తకైః ॥3॥ కన్యాయాశ్చ ద్రవైర్భావ్యం ద్రవైర్ద్రవైస్త్రిధా త్రిధా । రుద్ధ్వా లఘుపుటే పాచ్యం వాలుకాయన్త్రమధ్యతః ॥4॥ యన్త్రం నిరుధ్య యత్నేన స్వాఙ్గశీతం సముద్ధరేత్ । చూర్ణం నవజ్వరే దేయం మాషమాత్రం రసస్య వై ॥5॥ కృష్ణాధాన్యసమాయుక్తం ముహూర్తాన్నాశయేజ్జ్వరమ్ । యోగవాహీ త్వయం స్యాద్వై రసో యోగస్య వాహకః ॥6॥

ఆ॥ శు॥ రసము 1 భా, శు॥ గంధకము 1 భా, తామ్రభస్మ 1 భా, అభ్రకభస్మ 1 భా, సువర్ణభస్మ 1 భా, లోహభస్మ ½ భా, వైక్రాంతభస్మ ¼ భా, వీనిని గుంటగలగరరసముతో మర్దించి పర్పటీరసమువలె తయారుచేసి చూర్ణించి మునగ, అడ్డసరము, వావిలి, వస, గుంటగలగర, చిత్రమూలము, బోడసరము, ద్రాక్షపండ్లు, తిప్పతీగ, నెక్కలి, అవిసి, సరస్వతియాకు, కటుకరోహిణి, కలుబంద, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ మూడేసి సారులు భావనను చేసి వాలుకాయంత్రమందుంచి బాగుగమూసి సంధిబంధనముచేసి లఘుపుటమువేసి స్వాంగశీతలమున తీయవలయును. దీనిని చూర్ణించి పిప్పళ్లు, ధనియాలు, వీనితోకూడ మాషపరిమితిగ తరుణజ్వరమం దిచ్చినయెడల ముహూర్తకాలములో నాజ్వరము నశించును. ఈయోగవాహిరసమును ఏ యౌషధముతో నైనను చేర్చినయెడల నా యౌషధముయొక్క గుణ మభివృద్ధి నొందును.

ఉన్మత్తభైరవరసము

శ్లో॥ పారదం దరదం శుద్ధం గన్ధకం కజ్జలాకృతిమ్ । వత్సనాభం గజకణాం శుణ్ఠీం చోన్మత్తబీజకమ్॥ 1 ॥ జాతీఫలం జాతిపత్రీం లవఙ్గం మరిచం తథా । ఆకారకరభం తుల్యం మర్దయేచ్చ దినత్రయమ్॥ 2 ॥ ఆర్ద్రకస్య రసేనైవ గుటికాం వల్లసంనిభామ్ । చపలామధునా చైవ శ్వాసకాసనిబర్హణః ॥3॥ కఫరోగవినాశాయ రస ఉన్మత్తభైరవః । అనుపానవిశేషేణ ధాతుపుష్టికరస్స్మృతః ॥4॥

ఆ॥ శు॥ రసము, శు॥ ఇంగిలీకము, శు॥ గంధకము, శు॥ నాభి, గజపిప్పళ్లు, శుంఠి, శు॥ ఉమ్మెత్తవిత్తులు, జాజికాయలు, జాపత్రి, లవంగములు, మిరియాలు, అక్కలకర్ర, వీనిని సమభాగములుగ గ్రహించి అల్లపురసముతో మూడురోజులు మర్దించి వల్లపరిమితిగల మాత్రలను చేసి పిప్పళ్ళు, తేనె, వీనితో సేవించినయెడల శ్వాస, కాస, కఫవ్యాధులు, ఇవి నశించును. ఇది ఉన్మత్తభైరవరస మనబడును. అనుపాన విశేషములతో ధాతుపుష్టిని చేయును.

హిక్కారిపురసము

శ్లో॥ హేమముక్తార్కకాన్తానాం భస్మ వల్లమితం వరమ్ । బీజపూరరసక్షౌద్రసౌవర్చలసమన్వితమ్ । హన్తి హిక్కాశతం సత్యమేకమాత్రాప్రయోగతః ॥ 1 ॥

ఆ॥ సువర్ణభస్మ, ముత్యభస్మ, తామ్రభస్మ, కాంతభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి వల్లపరిమితిగ మాదీఫలరసము, తేనె, సౌవర్చలలవణము, వీనితోకూడ నిచ్చినయెడల అనేకములగు ఎక్కిళ్లు ఒకమోతాదునకే నిశ్చయముగ హరించును.

సర్వకాలహితరసము

శ్లో॥ శుద్ధసూతసమం గ్రాహ్యం సువర్ణం గన్ధకం హ్యయః । కజ్జలీకృత్య యత్నేన శుల్బపాత్రే భిషగ్వరః ॥ 1 ॥ రాజికాస్వరసం దత్త్వా కృష్ణోన్మత్తస్య వై రసమ్ । దత్త్వా దత్త్వా ప్రయత్నేన మర్దయేచ్చ త్రిభిర్దినైః ॥2॥ త్రిభిశ్చ సార్షపం తైలం దత్త్వా కల్కం విమర్దయేత్ । శోషయేద్భానుభిర్భానోర్జ్వాలం దద్యాచ్ఛనైశ్శనైః ॥ 3 ॥ వాలుకాయన్త్రయోగే తు కూపికామధ్యయోగతః । తావజ్జ్వాలం ప్రదాతవ్యం యావత్స్యాదుష్ణవాలుకా ॥4॥ స్వాఙ్గశీతలతాం జ్ఞాత్వా కర్షయేత్తం భిషగ్వరః । తతో గుఞ్జాప్రమాణేన మాసం మాసార్ధకం పునః ॥5॥ జ్ఞాత్వా రోగం శరీరం చ యోజనీయం బుధైస్సదా । ఘృతేన మధునా సార్ధం పాణ్డ్వజీర్ణక్షయాపహః ॥6॥ సుస్నిగ్ధం నాతిమధురం భోజనం పక్షిమాంసకమ్ । భక్ష్యం ఛాగాదికం మాంసం యద్వా యస్య తు సాత్మ్యకమ్ ॥7॥ ఏతేనాపి విధానేన ప్రాతఃప్రాతర్నిషేవయేత్ । సాధ్యాసాధ్యేషు రోగేషు వివిధేషు గదేషు చ ॥8॥ వలీపలితహన్తాఽయం వార్ధకం చాపి నాశయేత్ । రమతే శతవర్షోఽపి ప్రత్యహం కామినీశతమ్ ॥9॥ అస్య సేవాప్రసాదేన సహస్రం జీవితం భవేత్ । రచితశ్శమ్భునా హ్యేష సర్వకాలహితో రసః ॥ 10 ॥

ఆ॥ శు॥ రసము, సువర్ణభస్మ, శు॥ గంధకము, లోహభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి రాగిపాత్రయందు మెత్తగనూరి తెల్లతివాలరసము, నల్లఉమ్మెత్త రసము, అవనూనె. వీనిని బాగుగ పోసికొనుచు మూడేసిరోజులు బాగుగ మర్దించి సూర్యకిరణములచే (ఎండయందు) ఎండించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు మెల్లగ మంటవేయుచు ఇసుక వేడిగ నగువఱకు వండి సాంగశీతలమున తీయవలయును. దీనిని గురివిందగింజపరిమితిగ నలుబదియైదురోజులు రోగమును, శరీరమును, తెలిసికొని తేనె, నెయ్యి, వీనితో నిచ్చినయెడల పాండువు, అజీర్ణము, క్షయ, ఇవి నశించును. అధికమగు చమురుకలిగినట్టియు అధికమగు తీపిలేనట్టియు భోజనమును, పక్షిమాంసమును, మేక మొదలగువానియొక్క మాంసము లేక అభ్యాసమైన మాంసమును, పుచ్చుకొనవలయును. ఇట్లు ప్రతిప్రాతఃకాలమందును ఔషధమును సేవించిన యెడల సాధ్యములైనట్టియు, అసాధ్యములైనట్టియు, అనేకవిధములగు వ్యాధులు నశించును. ఇది శరీరము ముడతలుపడుట, వెంట్రుకలు నెరయుట, వీనిని నశింపజేయును. ముసలితనమునుకూడ నశింపజేయును. దీనిని సేవించుటచే నూరుసంవత్సరములు వయస్సుకలవాడుకూడ ప్రతిదినము నూరుర స్త్రీలను రమించును. వెయ్యిసంవత్సరముల ఆయుువు కలుగును. ఈ సర్వకాలహితరసము శివునిచే చెప్పబడినది.

లఘుచింతామణి

శ్లో॥ భాగత్రయం స్వర్ణభస్మ ద్విభాగం తారమభ్రకమ్ । లోహాత్పఞ్చ ప్రవాలం చ మౌక్తికత్రయసంయుతమ్॥ 1॥ సూతభూతేస్సప్తకం చ సర్వం మర్ద్యం తు కన్యయా । ఛాయాశుష్కా వటీః కార్యాశ్చార్గీదుగ్ధానుపానతః॥ 2॥ క్షయం హన్తి తథా కాసం గుల్మం చాపి ప్రమేహకమ్। జీర్ణజ్వరహరశ్చైవ హ్యున్మాదస్య నికృన్తకః ॥ 3 ॥ సర్వదోషహరశ్చాపి వారిదోషనివారకః। లఘుచిన్తామణిర్నామ శివేన పరిభాషితః॥4॥

అ॥ సువర్ణభస్మ 3 భా, వెండిభస్మ 2 భా, అభ్రకభస్మ 2 భా, లోహభస్మ 5 భా, పగడభస్మ 3 భా, ముత్యభస్మ 3 భా, సూతభస్మ 7 భా, వీనినన్నిటిని కలబంద రసముతో మర్దించి మాత్రలనుచేసి నీడ నెండించి మేకపాలయొక్క అనుపానముతో సేవించినయెడల క్షయ,దగ్గు, గుల్మము, ప్రమేహము, జీర్ణజ్వరము, ఉన్మాదము, ఇవి హరించును. మరియు సమస్తదోషములును, ఉదకదోషజనితవ్యాధులును, హరించును. ఇది లఘుచింతామణియని చెప్పబడును. శివునిచే చెప్పబడినది.

లఘుచింతామణి (ప్రకారాంతరము)

శ్లో॥ హాటకం రజతం తాలం ముక్తాగన్ధకపారదాన్ । వ్యోమం కునటికాం చైవ కస్తూరీం చ పృథక్సమమ్ ॥ 1॥ జలేన వటికాః కార్యా ద్విగుఞ్జాఫలమానతః। చిన్తామణిరసో నామ జ్వరానష్టౌ నికృన్తయేత్ ॥2॥

కఫజాన్వాతజాంశ్చైవ కాసం శ్వాసం తథైవ చ । సంనిపాతజ్వరం చైవ హరత్యేవ తు నిశ్చయః ॥ 3 ॥

అ॥ సువర్ణభస్మ, వెండిభస్మ, శు॥ తాళకము, ముత్యభస్మ, శు॥ గంధకము, శు॥ రసము, త్రికటుకములు, శు॥ మణిశిల, కస్తూరి, వీనిని సమభాగములుగ గ్రహించి ఉదకముతో నూరి రెండుగురివిందగింజల పరిమితిగల మాత్రలను చేయవలయును. ఇది చింతామణి యనబడును. ఎనిమిదివిధములగు జ్వరములు, కఫవ్యాధులు, వాతవ్యాధులు, దగ్గు, వగర్పు, సంనిపాతజ్వరము, వీనిని నిశ్చయముగ హరించును.

చింతామణి

శ్లో॥ రసేన్ద్రవైక్రాన్తకరౌప్యతామ్రం సలోహముక్తాఫలగన్ధహేమ। త్రిర్భావితం చార్ద్రకభృఙ్గవహ్నిరసై రజాగోపయసా తథైవ॥1॥ అర్శః క్షయం కాసమరోచకం చ జీర్ణజ్వరం పాణ్డుమపి ప్రమేహాన్ । గుఞ్జాప్రమాణం మధుమాగధీభ్యాం లీఢం నిహన్త్యాద్విషమం చ వాతమ్॥2॥ శ్లో॥ చిన్తామణిరితిఖ్యాతః పార్వత్యా నిర్మితస్స్వయమ్॥

ఆ॥ శు॥ రసము, వైక్రాంతభస్మ, వెండిభస్మ, తామ్రభస్మ, లోహభస్మ, ముత్యభస్మ, శు॥ గంధకము, బంగారుభస్మ, వీనిని అల్లము, గుంటగలగర, చిత్రమూలము, వీనియొక్క రసములతోడను, మేకపాలతోడను, ఆవుపాలతోడను, మూడేసి భావనలను చేయవలయును. దీనిని తేనె, పిప్పళ్లు, వీనితో గురివిందగింజపరిమితిగ సేవించిన యెడల అర్శస్సు, క్షయ, దగ్గు, అరోచకము, జీర్ణజ్వరము, పాండువు, ప్రమేహములు, విషమజ్వరము, వాతవ్యాధులు, ఇవి నశించును. చింతామణియని ప్రసిద్ధమైనది. పార్వతీదేవిచే స్వయముగ చెప్పబడినది.

త్రైలోక్యచింతామణి

శ్లో॥ రసం వజ్రం హేమ తారం తామ్రం తీక్ష్ణాభ్రకే మృతమ్ గన్ధకం మౌక్తికం శఙ్ఖం ప్రవాలం తాలకం శిలామ్ ॥ 1 ॥ శోధితం చ సమం సర్వం సప్తాహం భావయేద్దృఢమ్। చిత్రమూలకషాయేణ భానుదుగ్ధైర్దినత్రయమ్ ॥2॥ నిర్గుణ్డీసూరణద్రావైః వజ్రీదుగ్ధైర్దినత్రయమ్।

అనేన పూరయేత్సమ్యక్ పీతవర్ణాన్వరాటకాన్ ॥3॥ టఙ్కణం రవిదుగ్ధేన పిష్ట్వా తేషాం ముఖం లిపేత్। రుద్ధ్వా భాణ్డే పుటే పక్త్వా త్సాఙ్గశీతం విచూర్ణయేత్ ॥4॥ చూర్ణతుల్యం మృతం సూతం వైక్రాన్తం సూతపాదకమ్। శిగ్రుమూలద్రవైస్సర్వం సప్తవారం విభావయేత్ ॥5॥ చిత్రమూలకషాయేణ భావనాశ్చైకవింశతిః। ఆర్ద్రకస్యరసే

చేసి శు॥ నాభి, చిత్రమూలము, శు॥ టంకణము, మిరియాలు, వీనిని ప్రత్యేకముగ వైక్రాంతభస్మము సమానముగను కరక్కాయలు, జాజికాయలు, లవంగములు, పిప్పళ్లు, శుంఠి, వీనిని ప్రత్యేకముగ నాభికి నాలవవంతుచొప్పునను కలిపి మాదీఫలరసముతో ఒకరోజు మర్దింపవలయును. ఇది త్రైలోక్యచింతామణియని చెప్పబడును. దీనిని ఒకటిన్నరవల్లపరిమితిగ ఆయారోగములకు తగిన అనుపానములతో ఉదయమున సేవించినచో సమస్తమైన వ్యాధులును నశించును. వాతవ్యాధి, ఆమవాతము, జ్వరము, ఉదరరోగము, క్రిమిరోగములు, శ్వాస, శూల, వాతరక్తము, రక్తపిత్తము, కృశించుట, దగ్గు, క్షయ, కఫరోగములు, ఉరఃక్షతము, అజీర్ణము, మేహము, కుష్ఠము, అతిసారము, పాండువు, గ్రహణి, తమకశ్వాస, వ్రణము, అర్శస్సు, పంగువాతము, ఆఢ్యవాతము, కర్ణరోగములు, యోనిరోగములు, వీనియందిది మిక్కిలి ప్రశస్తమైనది.

దివ్యచింతామణి

శ్లో॥ సువర్ణం కాన్తలోహే చ నాగవఙ్గే తథాఽభ్రకమ్ । మౌక్తికం చ ప్రవాలం చ హ్యేతేషాం శుద్ధభస్మకమ్ ॥ 1 ॥ గన్ధకం సూతదరదే శుద్ధాన్యేతాని యోజయేత్ । సర్వైస్సమం వత్సనాభం ఖల్వమధ్యే వినిక్షిపేత్ ॥ 2 ॥ అశ్వగన్ధారసేనైవ దృఢం చైవ హి మర్దయేత్ । మాషమాత్రాం వటీం కృత్వా ఖాదయేత్ప్రమేహ పాణ్డుజిత్ ॥ 3 ॥ ప్రమేహవాతరోగఘ్నస్సర్వరోగవినాశకః । దివ్యచిన్తామణిర్నామ గౌరీనాథప్రకల్పితః ॥ 4 ॥

అ॥ సువర్ణభస్మ, కాంతభస్మ, లోహభస్మ, సీసభస్మ, వంగభస్మ, అభ్రకభస్మ, ముత్యభస్మ, పగడభస్మ, శు॥ గంధకము, శు॥ రసము, శు॥ ఇంగిలీకము, వీనిని సమభాగములుగను శు॥ నాభిని, వీని అన్నిటితో సమానముగను గ్రహించి ఖల్వమందుంచి పెన్నేరురసముతో దృఢముగా మర్దింపవలయును. దీనిని మినపగింజపరిమితిగ మాత్రలనుచేసి సేవించినచో అయిదువిధములైన పాండువ్యాధులు, ప్రమేహములు, వాతరోగములు, సర్వరోగములు, వీనిని నశింపజేయును. ఇది గౌరీనాథునిచే కల్పింపబడినది. దివ్యచింతామణి యని చెప్పబడును.

శ్లేష్మచింతామణి

శ్లో॥ రసం గన్ధం విషం చైవ త్రికటు త్రిఫలాం తథా । శిలాహ్వాం కాప్యకం స్వర్ణం మౌక్తికం తాలకం సమమ్ ॥ 1 ॥ మృగకస్తూరికాయాశ్చ క్షిపేత్ షణ్మాషకం భిషక్ । భృఙ్గరాజరసేనైవ తులస్యాస్స్వరసేన చ ॥ 2 ॥ ఆర్ద్రకస్య రసేనైవ వటీం కుర్యాత్ ద్విగుఞ్జకామ్ । చిన్తామణిరసో హ్యేష సర్వరోగకులాన్తకః ॥ 3 ॥ సంనిపాతజ్వరం హన్తి కఫరోగం వినాశయేత్ । ఏకజం ద్వన్ద్వజం చైవ వివిధం విషమజ్వరమ్ ॥ 4 ॥ అగ్నిమాన్ద్యం శిరశ్శూలం విద్రధిం చ భగన్దరమ్ । ఏతాన్యేష నిహన్త్యాశు భాస్కరస్తిమిరం యథా ॥ 5 ॥

అ॥ శు॥ రసము, శు॥ గంధకము, శు॥ నాభి, త్రికటుకములు, త్రిఫలములు, శు॥ మణిశిల, వెండిభస్మ, సువర్ణభస్మ, ముత్యభస్మ, శు॥ తాళకము, వీనిని సమభాగములుగను కస్తూరిని ఆరుమినుపగింజల ప్రమాణముగను గ్రహించి గుంటగలగర, తులసి, అల్లము, వీనియొక్క రసములతో మర్దింపవలయును. రెండుగురివిందగింజల పరిమితిగల మాత్రలను చేయవలయును. ఇది చింతామణియని చెప్పబడును. సమస్త వ్యాధులను నశింపజేయును. మఱియు సంనిపాతజ్వరము, కఫరోగములు, ఏకదోషజ జ్వరము, ద్వంద్వజజ్వరము, సమస్తమైన విషమజ్వరములు, అగ్నిమాంద్యము, శిరశ్శూల, విద్రధి, భగందరము, వీనిని సూర్యుడు చీకటినివలె పోగొట్టును.

రాజచింతామణి

శ్లో॥ సువర్ణం రజతం తామ్రం కాన్తం తీక్ష్ణాభ్రకే సమమ్ । మనశ్శిలాయా ద్వౌ భాగౌ తాలం భాగత్రయం పృథక్ ॥ 1 ॥ చతుర్భాగం శుద్ధసూతం తత్సమం శుద్ధగన్ధకమ్ । ఖర్పరం టఙ్కణం చైవ భాగార్ధం స్యాత్పృథక్పృథక్ ॥ 2 ॥ ద్విభాగం వజ్రభూతిం చ తత్సమం మృతమౌక్తికమ్ । విద్రుమం గారుడం భస్మ మౌక్తికేన సమం భవేత్ ॥ 3 ॥ దరదం తాలతులితం ఖల్వమధ్యే వినిక్షిపేత్ । రక్తకల్హారకన్దోత్థరసేనైవ విభావయేత్ ॥ 4 ॥ హంసపాదీరసేనైవ నిర్గుణ్డీస్వరసేన చ । అశ్వగన్ధారసేనైవ ద్వౌ ద్వౌ యామౌ విమర్దయేత్ ॥ 5 ॥ రక్తకార్పాసకుసుమైర్మర్దితం తదనన్తరమ్ । తామ్రపాత్రోదరే క్షిప్త్వా వాలుకాయన్త్రమధ్యతః ॥ 6 ॥ మృద్వగ్నినా పచేద్ధీమానహోరాత్రం సమాహితః । స్వాఙ్గశీతం సమాదాయ మధునా వా ఘృతేన వా ॥ 7 ॥ వ్రీహిమానం ప్రదాతవ్యం సర్వదోషనివారకమ్ । యోనిదోషం రజోదోషం సంతాపం చ వినాశయేత్ ॥ 8 ॥ వాతపిత్తకఫోద్భూతజ్వరదోషవినాశకమ్ । మనఃప్రసాదకరణం తేజోవీర్యవివర్ధకమ్ ॥ 9 ॥ అనుపానవిశేషేణ సర్వరోగనివారకమ్ । చిన్తామణీనాం సర్వేషాం రాజా భవతి నిశ్చయః ॥ 10 ॥

అ॥ సువర్ణభస్మ 1 భా, రజతభస్మ 1 భా, తామ్రభస్మ 1 భా, కాంతభస్మ 1 భా, లోహభస్మ 1 భా, అభ్రకభస్మ 1 భా, శు॥ మణిశిల 2 భా, శు॥ తాళకము 3 భా, శు॥ రసము 4 భా, శు॥ గంధకము 4 భా, శు॥ కపరి ½ భా, శు॥ టంకణము ½ భా, వజ్రభస్మ 2 భా, ముత్యభస్మ 2 భా, పగడభస్మ 2 భా, పచ్చలభస్మ

2 భా, శు॥ ఇంగిలీకము 3 భా, వీనిని ఖల్వమందుంచి ఎఱ్ఱకలువదుంప, హంసపాది, వావిలి, పెన్నేరు, పైడిపత్తిపువ్వులు, వీనియొక్క రసములతో రెండేసి జాములు మర్దించి తామ్రపాత్రయందుంచి వాలుకాయంత్రమందు మందాగ్నిచే ఒకరాత్రింబగలు వండి స్వాంగశీతలమున తీయవలయును. దీని నొకవల్లగింజపరిమితిగ తేనెతోగాని నేతితోగాని సేవించినయెడల సమస్తదోషములు నశించును. మఱియు యోనిదోషము, రజోదోషము, తాపము, వాతపిత్తకఫములచేజనించిన జ్వరములు, నశించును, ఇది మనోనైర్మల్యమును, తేజస్సును, వీర్యవృద్ధిని, చేయును, అనుపానవిశేషములతో సమస్త వ్యాధులను నశింపజేయును. సమస్తమైన చింతామణులలోను ప్రశస్తమైనది.

రసచింతామణి

శ్లో॥ సూతం స్వర్ణం తారతామ్రే వైక్రాన్తం లోహమభ్రకమ్। కాన్తం తాప్యం చ సౌభాగ్యం గన్ధకం దరదం శిలామ్ ॥1॥ శిఖిగ్రీవం క్షీరతుత్థం మౌక్తికం చ ప్రవాలకమ్ । ఏకైకం చ సమాంశం తు సప్తాహం మర్దయేత్పృథక్ ॥2॥ చిత్రమూలకషాయేణ భానుదుగ్ధైర్దినత్రయమ్। కాచకూప్యన్తరే క్షిప్త్వా వాలుకాయన్త్రకే పచేత్ ॥3॥ దినత్రయం పచేత్తీవ్రం స్వాఙ్గశీతలముద్ధరేత్ । ఆదాయ తద్గతం భాగం మృతసూతం ద్విభాగకమ్ ॥4॥ హంసపాదీరసైః కన్యాకటుభద్రరసైస్తథా। మర్కటీమూలస్వరసైర్మర్దయేచ్చ పృథగ్దినమ్ ॥5॥ ఆతపే శోషయిత్వాథ తత్తుల్యం వత్సనాభకమ్ । తత్తుల్యం మరిచం చైవ హ్యార్ద్రకస్వరసైస్తథా ॥6॥ పఞ్చకోలకషాయేణ నాగవల్లీరసైస్తథా। వయస్థాస్వరసైశ్చైవ ప్రత్యేకం మర్దయేద్దినమ్ ॥7॥ శోష్యం పేష్యం చ మర్ద్యం చ వటీం కుర్యాత్ప్రయత్నతః। ఆతపే శోషయిత్వాథ లవఙ్గకణయా సహ ॥8॥ చతుర్గుఞ్జామితం ఖాదేదార్ద్రకస్వరసేన వా। పఞ్చకోలకషాయస్య మాక్షికస్యానుపానతః ॥9॥ సర్వవ్యాధివినాశం చ కుర్యాచ్చైవాగ్నిదీప్తికమ్ । వీర్యం తేజో బుద్ధిబలం కృశానాం పుష్టిమేవ చ ॥10॥ పురాణజ్వరనాశం చ సర్వజ్వరవినాశనమ్ । సంనిపాతజ్వరఘ్నం చ హ్యేకాదశ తథా క్షయాన్ ॥11॥ పఞ్చహిక్కాః పాణ్డుశోఫౌ వాతరోగప్రమేహకాన్ । తథా గ్రహణ్యతీసారమూత్రకృచ్ఛ్రాశ్మరీర్హరేత్ । రసచిన్తామణిర్నామ ధన్వన్తరివినిర్మితః ॥12॥

అ॥ శు॥ రసము, సువర్ణభస్మ, వెండిభస్మ, తామ్రభస్మ, వైక్రాంతభస్మ, లోహభస్మ, అభ్రకభస్మ, కాంతభస్మ, హేమమాక్షికభస్మ, శు॥ గంధకము, శు॥ ఇంగిలీకము, శు॥ మణిశిల, శు॥ మైలతుత్తము, శు॥ పాలతుత్తము, ముత్యభస్మ, పగడభస్మ, వీనిని సమభాగములుగ ఖల్వమందుంచి చిత్రమూలకషాయముతో ఏడురోజులు బాగుగ

మర్దించి జిల్లేడుపాలతో మూడురోజులు మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమునందు మూడురోజులు తీవ్రముగా వండి స్వాంగశీతలమున తీసి దానికి రెండురెట్లరసభస్మను కలిపి హంసపాది, కలబంద, అల్లము, దూలగొండివేళ్లు, వీనిరసములతో ప్రత్యేకముగ ఒక్కొక్కరోజుచొప్పున మర్దించి ఎండలో ఎండించి రసభస్మతో సమానమగు శు॥ నాభిని, నాభితో సమానమగు మిరియాలను కలిపి అల్లము, పంచకోలములు, తమలపాకులు, తిప్పతీగ, వీనిరసములతో ప్రత్యేకముగ ఒక్కొక్కదినము మర్దించి ఎండించి నూరి మఱల మర్దించి కుప్పెలు కట్టి ఎండయందు ఎండింపవలయును. దీనిని నాలుగుగురివిందగింజలపరిమితిగ లవంగములు, పిప్పళ్ళు, అల్లపురసము, పంచకోలకషాయము, తేనె, వీనిలో దేనితోనైనను సేవించినచో సమస్త వ్యాధులను నశించును. ఇది అగ్నిదీప్తిని, వీర్యవృద్ధిని, కాంతిని, బుద్ధిబలమును, కృశించినవారలకు పుష్టిని, కలుగజేయును. మఱియు పురాణజ్వరము, సమస్తజ్వరములు, సన్నిపాతజ్వరములు, ఏకాదశక్షయలు, అయిదుశ్వాసలు, అయిదుకాసలు, అయిదు ఎక్కిళ్ళు, పాండువు, నంజు, వాతరోగములు, ప్రమేహములు, గ్రహణి, అతిసారము, మూత్రకృచ్ఛ్రము, అశ్మరి, వీనిని పోగొట్టును. ధన్వంతరిచే కల్పింపబడినది. రసచింతామణి యని చెప్పబడును.

పాషాణచింతామణి

శ్లో॥ రసం గన్ధం విషం తాలముల్లిపాషాణగౌరికే। తీక్ష్ణం వఙ్గాహితామ్రాణి రౌప్యం తుత్థం చ మాక్షికమ్ ॥1॥ సువర్ణవజ్రముక్తాశ్చ ప్రవాలం పుష్యరాగకమ్। నీలం వైక్రాన్తసంయుక్తం సమం ఖల్వే వినిక్షిపేత్ ॥2॥ జమ్బీరమాతులుఙ్గార్ద్రద్రవైర్మర్ద్యం దినత్రయమ్। కృష్ణసర్పస్య పిత్తేన దినమేకం విభావయేత్ ॥3॥ మాయూరమాత్స్యవారాహచ్ఛాగమాహిషపిత్తకైః। దినత్రయం చ సంమర్ద్య చూర్ణయేద్భిషగుత్తమః ॥4॥ రసమేనం ప్రయుఞ్జీత త్రివల్లపరిమాత్రయా। సంనిపాతం హరేత్సర్వం శీఘ్రం సర్వజ్వరాపహః ॥5॥ ఆర్ద్రకైశ్చ ప్రయోక్తవ్యస్తత్తద్రోగానుపానతః। సర్వరోగాన్ హరేచ్చాశు భాస్కరస్తిమిరం యథా । చిన్తామణిరితి ఖ్యాతో పాషాణపదపూర్వకః ॥6॥

అ॥ శు॥ రసము, శు॥ గంధకము, శు॥ నాభి, శు॥ తాళకము, శు॥ ఉల్లిపాషాణము, శు॥ గౌరీపాషాణము, లోహభస్మ, వంగభస్మ, సీసభస్మ, తామ్రభస్మ, వెండిభస్మ, శు॥ మైలతుత్తము, మాక్షికభస్మ, సువర్ణభస్మ, వజ్రభస్మ, ముత్యభస్మ, పగడభస్మ, పుష్యరాగభస్మ, నీలభస్మ, వైక్రాంతభస్మ, వీనిని సమభాగములుగ ఖల్వమందుంచి నిమ్మకాయలు, మాదీఫలము, అల్లము, వీనిరసములతో మూడురోజులు మర్దించి నల్లత్రాచుపాముయొక్క పిత్తముతో ఒకరోజు భావనచేసి నెమలి, చేప, అడవిపంది, మేక, దున్నపోతు, వీనిపిత్తములతో మూడురోజులుమర్దించి చూర్ణముచేయవలయును. దీనిని మూడువల్లముల పరిమితిగ సేవించినచో సర్వసన్నిపాతములను, సర్వజ్వరము

లను, వెంటనే హరింపజేయును. అల్లపురసముతోగాని ఆయారోగములకు తగిన యనుపానములతోగాని పుచ్చుకొనినచో సర్వరోగములను వెంటనే సూర్యుడు చీకటిని నశింపజేయురీతిని నశింపజేయును. ఇది పాషాణచింతామణియని ప్రసిద్ధికెక్కినది.

లఘుపాషాణచింతామణి

వ॥ శు॥ ఉల్లిపాషాణము, శు॥ గౌరీపాషాణము, శు॥ శంఖపాషాణము, శు॥ తాలకము, శు॥ మణిశిల, వీనిని సమభాగములుగ గ్రహించి చిల్లాముదముతో మర్దించి బిళ్ళచేసి ఒకకుండలోనుంచి ఆబిళ్ళపై ఒకరాగిగిన్నెను బోర్లించి ఆగిన్నెకు కుండకు శీలమన్నునిచ్చి గిన్నెపైన ఇసుకపోసి గాఢాగ్నిచే వండినయెడల ఎగిరి పువ్వుమాదిరిగా గిన్నెకు పట్టుకొనును. చల్లారినపిదప గిన్నెనున్న పువ్వును తీసి మాత్రలుచేసి రోగియొక్కయు రోగముయొక్కయు బలమునననుసరించి వాడినచో సన్నిపాతజ్వరములు, శ్లేష్మవ్యాధులు, సవాయివ్యాధులు, క్రూరమైన వాతవ్యాధులు, కఠినవ్రణములు, మొదలగునవి నశించును.

మహాత్రైలోక్యచింతామణి

శ్లో॥ హేమాష్టసప్తతారం చ త్రయో భాగాశ్చ మిశ్రజమ్।చతుష్కమర్కలోహం చ పూతిలోహం త్రయోదశ॥1॥ ధాతుజాని చ లోహాని హ్యేకైకం చ చతుర్దశ।మౌక్తికం గారుడం వజ్రం ప్రత్యేకం చ చతుర్గుణమ్॥2॥ కురువిన్దాష్టభాగం చ విద్రుమం చ తథాష్టకమ్।గోమేదకం పుష్యరాగం నవభాగం పృథక్పృథక్॥3॥ వైడూర్యం శక్రనీలం చ దశభాగం పృథక్పృథక్।మాక్షికం సప్తభాగం చ పఞ్చపాషాణషోడశ॥4॥ భాగైకం శుద్ధసౌవీరమఞ్జనాని త్రయోదశ। శతభాగం శుద్ధరసం ద్విశతం బలిమేవ చ॥5॥నవసారం షష్టిభాగం సర్వచూర్ణాని పేషయేత్। కాచకూప్యన్తరే క్షిప్త్వా చతురగ్ని నిదాపయేత్॥6॥చతుర్వింశతివారాణి సికతాయన్త్రకే పచేత్।చతుస్సహస్రవిప్రాంశ్చ భోజనం కారయేద్దినమ్॥7॥ నవగ్రహజపం కుర్యాదష్టదిక్పాలకార్చనమ్।భూసురేభ్యః ప్రదేయాని దానాన్యేవ చ షోడశ॥8॥సతీపయశ్చ కాశ్మీరమనుపానం ప్రకథ్యతే।సర్వరోగకులఘ్నోఽయం భూతప్రేతనివారకః॥9॥ సర్వప్రయోగశమనస్సర్వపాపవినాశకః। ఆయుర్వర్ధయతే నౄణామశ్విభ్యాం నిర్మితః పురా। మహాత్రైలోక్యవిఖ్యాతశ్చిన్తామణిరయం మతః॥10॥

అ॥ సువర్ణభస్మ 8 భా, వెండిభస్మ 7 భా, ఇత్తడిభస్మ 1 భా, కంచుభస్మ 1 భా, వర్తలోహభస్మ 1 భా, తామ్రభస్మ 4 భా, తగరభస్మ 6½ భా, సీసభస్మ, 6½ భా, ఇనుపభస్మ 14 భా, ఉక్కుభస్మ 14 భా, మాండూరభస్మ 14 భా, కాంత

భస్మ14 భా, ముత్యభస్మ 4 భా, పచ్చలభస్మ 4 భా, వజ్రభస్మ 4 భా, కెంపులభస్మ 8 భా, పగడభస్మ 8 భా, గోమేధకభస్మ 9 భా, పుష్యరాగభస్మ 9 భా, వైడూర్యభస్మ 10 భా, ఇంద్రనీలభస్మ 10 భా, హేమమాక్షికభస్మ 7 భా, శు॥ ఉల్లిపాషాణము నెల్లిపాషాణము శంఖపాషాణము దొడ్డిపాషాణము గౌరీపాషాణము ఇవి 16 భా, శు॥ సౌవీరపాషాణము 1 భా, శు॥ పుష్పాంజనము స్రోతోఽంజనము నీలాంజనము రసాంజనము సౌవీరాంజనము ఇవి 13 భా, శు॥ రసము 100 భా, శు॥ గంధకము 200 భా, నవాసారము 60 భా, వీనిని ఖల్వములో నూరి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమునందు దీపాగ్ని, కమలాగ్ని, మందాగ్ని, గాఢాగ్ని, వీనిచే 10 రోజులు వండి స్వాంగశీతలమున తీయవలయును. నాలుగువేలబ్రాహ్మణులకు అన్నదానమును, నవగ్రహజపమును, అష్టదిక్పాలకార్చనను, బ్రాహ్మణులకు పదునారుదానములను, చేసి ఈమందుకు ఆవుపాలు, కుంకుమపువ్వు, వీని అనుపానముతో సేవించినచో సమస్తరోగములును, భూతములును, ప్రేతములును, సర్వప్రయోగములును, సమస్తపాపములును, నశించును. ఆయువు అభివృద్ధినొందును. ఈ మహాత్రైలోక్యచింతామణి పూర్వకాలమునందు అశ్వినీదేవతలచే చెప్పబడెను.

ప్రతాపలంకేశ్వరము

శ్లో॥ ఏకేన్దుచన్ద్రానలవార్ధిదన్తిక్ష్మైకభాగం క్రమశో విమిశ్రమ్।సూతాభ్రగన్ధోషణలోహశఙ్ఖవన్యోత్పలాభస్మ విషం చ పిష్టమ్॥1॥ ప్రసూతివాతేఽనిలదన్తబాధే సార్ద్రామ్భసా వల్లమముష్య దద్యాత్। వాతామయే శ్లేష్మగదేఽర్శసి స్యాత్పురామృతార్ద్రత్రిఫలాయుతోఽయమ్॥2॥ సశృఙ్గబేరద్రవ ఏష హన్తి ససంనిపాతం జ్వరముగ్రరూపమ్।నిజానుపానైర్నిజపథ్యయుక్తస్సర్వాతిసారాన్ గ్రహణీవికారాన్। ప్రతాపలఙ్కేశ్వరనామధేయో రసః ప్రయుక్తో గిరిరాజపుత్ర్యా॥3॥

అ॥ శు॥ రసము 1 భా, అభ్రకభస్మ 1 భా, శు॥ గంధకము 1 భా, పిప్పళ్లు 3 భా, లోహభస్మ 4 భా, శంఖభస్మ 8 భా, అడవిపిడకలభస్మ 1/16 భా, శు॥ నాభి 1 భా, వీనిని నూరవలయును. దీనిని అల్లపురసముతో వల్లప్రమాణముగ సేవించినయెడల సూతికావాతమును, వాతముచేపుట్టిన దంతములతీపును, నశించును. వాతవ్యాధులు, శ్లేష్మవ్యాధులు, అర్శస్సు, వీనియందు గుగ్గులు, తిప్పతీగ, అల్లము, త్రిఫలములు, వీనితోడను సంనిపాతజ్వరము, కఠినజ్వరములు, వీనియందు శొంఠిరసముతోడను సమస్తమైన అతిసారములు, గ్రహణీదోషములు, వీనియందు వానికి తగిన అనుపానములతోడను పథ్యములతోడను సేవింపవలయును. ఈప్రతాపలంకేశ్వరము పార్వతీదేవిచే చెప్పబడినది.

లఘుప్రతాపలంకేశ్వరము

వ॥ శు॥ నాభి, శిలాజతుభస్మ, శు॥ తాళకము, శు॥ పాదరసము, శు॥ గంధకము, పా॥ వెలిగారము, తామ్రభస్మ, శంఖభస్మ, పిప్పళ్లు, వీనిని సమభాగములుగ గ్రహించి చిత్రమూలము, అల్లము, వీనియొక్క రసములతో మర్దించి కుప్పెలు కట్టవలయును. దీనిని రెండుగురివిందగింజల పరిమితిగ అనుపానవిశేషములతో సేవించినచో సూతికావాతము, సూతికాజ్వరము, వాతవ్యాధులు, క్షయ, పాండువు, సంనిపాతములు, శ్లేష్మవ్యాధులు, మొదలగునవి నశించును.

మహాప్రతాపలంకేశ్వరము

శ్లో॥ మృతసూతం మృతం తామ్రం మృతం వజ్రం సువర్ణకమ్। ప్రవాలముక్తాదరదం మాక్షికం చ మనశ్శిలా ॥1॥ గన్ధకం తాలకం తారం కాన్తం తీక్ష్ణం చ ముణ్డకమ్। లోహాభ్రే నాగవఙ్గే చ కాంస్యం రీతిస్సమం సమమ్ ॥2॥ మర్దయేచ్చిత్రకద్రావైర్ద్విదినం చ నిరన్తరమ్। హంసపాదీరసైః పశ్చాద్దినమేకం విమర్దయేత్ ॥3॥ ఉన్మత్తముణ్డిజద్రావైర్దినం తద్గోలకీకృతమ్। తద్గోలం సంపుటే రుద్ధ్వా పచేల్లఘుపుటే తథా ॥4॥ స్వాఙ్గశీతం విచూర్ణ్యాథ తత్సమం వత్సనాభకమ్। దత్వా చూర్ణీకృతం సర్వమేషాం ద్రావైశ్చ భావయేత్ ॥5॥ నిర్గుణ్డీ భృఙ్గరాజశ్చ మహావృక్షాగ్నిముణ్డికాః। ధత్తూరార్ద్రకద్రవైశ్చైవ దినమేకం పృథక్పృథక్ ॥6॥ మర్దయేచ్ఛోషయేచ్చాథ తామ్రపాత్రాన్తరే క్షిపేత్। యామార్ధం వాలుకాయన్త్రే పాచయేత్స్వాఙ్గశీతలమ్ ॥7॥ ఖల్వమధ్యే వినిక్షిప్య చూర్ణీకృత్య తు పూర్వవత్। హాలాహలం సమం యోజ్యం శృఙ్గవేరరసేన తు ॥8॥ పునస్సమ్మర్ద్య తద్భావ్యం పఞ్చపిత్తైర్భిషగ్వరః। సూతస్య చ సమం దేయం గరళం కృష్ణసర్పజమ్ ॥9॥ ఏకీకృత్య తు తత్సర్వం శ్లక్ష్ణం ఖల్వే విమర్దయేత్। గుఞ్జైకమనుపానేన శృఙ్గవేరరసేన తు ॥10॥ సంనిపాతే మహాఘోరే సర్వత్రైవ ప్రదాపయేత్। దేశకాలవయోఽవస్థాచతురో భిషగుత్తమః ॥11॥ ద్రాక్షాదాడిమఖర్జూరఫలం దేయం చ ఖాదయేత్। రసస్యాస్య ప్రభావేణ వ్యాపమృత్యుర్భవేద్ధ్రువమ్ ॥12॥ రసః ప్రతాపలఙ్కేశో ధన్వన్తర్యుదాహృతః। దేవాసురమహాయుద్ధే సంనిపాతేన పీడితాః ॥13॥ తేషాం సంజీవనార్థాయ ప్రయుక్తశ్చ

మహర్షిభిః। అచిన్త్యమహిమా హ్యేష ఉపచారేణ మానవైః। తస్మాత్సర్వప్రయత్నేన కర్తవ్యోఽయం మహారసః ॥ 14 ॥

అ॥ రసభస్మ, తామ్రభస్మ, వజ్రభస్మ, సువర్ణభస్మ, పగడభస్మ, ముత్యాభస్మ, శు॥ ఇంగిలీకము, మాక్షికభస్మ, శు॥ మణిశిల, శు॥ గంధకము, శు॥ తాళకము, వెండిభస్మ, కాంతభస్మ, తీక్ష్ణలోహభస్మ, ముండలోహభస్మ, లోహభస్మ, అభ్రకభస్మ, సీసభస్మ, వంగభస్మ, కంచుభస్మ, ఇత్తడిభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి చిత్రమూలరసముతో రెండురోజులు నిరంతరము మర్దించి హంసపాది, ఉమ్మెత్త, బోడసరము, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ ఒక్కొక్కరోజు మర్దించి మాత్రలుచేసి ఆమాత్రలను మూకుళ్ళయందుంచి సంధిబంధనముచేసి లఘుపుటము వేసి స్వాంగశీతలమున తీసి చూర్ణించి దీనితో సమానమగు శు॥ నాభిని కలిపి నూరి వావిలి, గుంటగలగర, జెముడు, చిత్రమూలము, బోడతరము, ఉమ్మెత్త, అల్లము, వీనితో ప్రత్యేకముగ ఒక్కొక్క దినము చొప్పున భావనచేసి నూరి ఎండించి తామ్రపాత్రయందుంచి వాలుకాయంత్రమునందు అరజాము వండి స్వాంగశీతలమున తీసి ఖల్వమందు నూరి దీనికి సమానమగు శు॥ నాభిని కలిపి శొంఠిరసముతో మర్దించి పాము, నెమలి, తాబేలు, దున్నపోతు, మేక, వీనియొక్క చేదులతో భావనచేసి నల్లత్రాచుపాముయొక్క గరళమును రసభస్మముతో సమానముగ కలిపి మెత్తగ నూరవలయును. దేశము, కాలము, వయస్సు, వ్యాధ్యవస్థ, వీనిని గురెరిగిన వైద్యుడు దీనిని ఒకగురివిందగింజపరిమితిగ శుంఠిరసానుపానముతో మహాఘోరమైన సంనిపాతమునందును సర్వవ్యాధులయందును ఇయ్యవలయును. దీనిని సేవించునప్పుడు ద్రాక్షపండ్లను దానిమ్మపండ్లను ఖర్జూరపండ్లను పుచ్చుకొనవలయును. దీనియొక్క ప్రభావముచే మృత్యువు నశించును. ఈప్రతాపలంకేశ్వరము ధన్వంతరిచే చెప్పబడినది. దేవరాక్షసయుద్ధమునందు సంనిపాతముచే బాధింపబడినవారిని జీవింపజేయుటకు మునీశ్వరులచే ప్రయోగింపబడినది. గొప్పమహిమ కలది. కావున దీనిని మనుజులు సర్వప్రయత్నములచేతను చేయవలయును.

పాషాణప్రతాపలంకేశ్వరము

వ॥ రసభస్మ, సువర్ణభస్మ, సీసభస్మ, వంగభస్మ, సత్తుభస్మ, లోహభస్మ, తామ్రభస్మ, ఇత్తడిభస్మ, శు॥ ఉల్లిపాషాణము, నెల్లిపాషాణము, గౌరీపాషాణము, దొడ్డిపాషాణము, శంఖపాషాణము, వీనిని సమభాగములుగను శు॥ గంధకమును వీని అన్నిటికి రెట్టింపుగను గ్రహించి ఖల్వమునందుంచి కలుబందరసముతో ఏడురోజులు నూరి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమునందు గాఢాగ్నిచే ఈమందు కరుగువఱకు వండి స్వాంగశీతలమున తీసి సాంబ్రాణియాకు, వావిలియాకు, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ మూడేసి రోజులును కాకరాకు, తమలపాకుతొడిమెలు, వీనిరసములతో ప్రత్యేకముగ మూడేసిజాములును తులసియాకురసముతో ఒకజామును మర్దించి మాత్రలు చేసి నీడను ఎండించవలయును. దీనిని అనుపానవిశేషములతో పాతిక ఎత్తుచొప్పున సేవించినచో సూతికావాతములు, సూతికాజ్వరములు, శ్లేష్మవ్యాధులు,

వాతవ్యాధులు, క్షయ, భగందరము, అసాధ్యవ్రణము, సంనిపాతములు, దోషజ్వరములు, సవాయివ్యాధులు, మొదలగు అసాధ్యవ్యాధులు నశించును. ఈపాషాణప్రతాపలంకేశ్వరము నుపయోగించునప్పుడు కఠినపథ్యము చేయవలయును.

నవరత్నచింతామణి

శ్లో॥ సువర్ణం రజతం తామ్రం కాన్తం లోహం చ మాక్షికమ్। పారదం గన్ధకం నీలం రాజావర్తం తురుష్కరమ్ ॥ 1 ॥ వైక్రాన్తం వజ్రవైడూర్యే నాగం వఙ్గం వరాటకమ్ । గోమేదకం పుష్యరాగం ప్రవాలం మౌక్తికం శిలా ॥ 2 ॥ మాణిక్యం గారుడం శఙ్ఖం హరితాలం చ టఙ్కణమ్ । సర్వైస్సమం సూతభస్మ మర్దయేద్వింశతేర్ద్వయమ్ ॥ 3 ॥ చిత్రమూలకషాయేణ భావయేదాతపే పుటేత్ । కోలమాత్రాం వటీం చైవ ఛాయాశుష్కాం చ కారయేత్ ॥ 4 ॥ కాచకూప్యాం నివేశ్యాథ యన్త్రే విద్యాధరే పచేత్ । దీపాగ్నా పాచయేద్యామమష్టసఙ్ఖ్యం చ శీతలమ్ ॥ 5 ॥ తద్రసం ఖల్వమధ్యే తు మర్దయేత్పూర్వవత్క్రమాత్ । ఏకధా సూతసిన్దూరం తత్సమం హాటకం తథా ॥ 6 ॥ తత్సమం టఙ్కణం చూర్ణం సూక్ష్మచూర్ణం విమర్దయేత్। బాహ్లీకం మృగనాభిం చ వరాలం జాతికాఫలమ్ ॥ 7 ॥ ప్రత్యేకం పాదభాగం చ మర్దయేద్భావనావిధిః । చిత్రమూలకషాయేణ కేసరామ్లేన వింశతిః ॥ 8 ॥ మర్దయేద్భావనాత్పూర్వం యథాలాభం నియోజయేత్ । తద్రసం గులికాన్కృత్వా మేదినీపుటమాచరేత్ ॥ 9 ॥ మాసద్వయగతం చైవ తతస్తం సేవయేత్క్రమాత్ । మధుపిప్పలిసంయుక్తమనుపానవిశేషతః ॥ 10 ॥ తత్తద్రోగానుపానైశ్చ జీవేద్వర్షశతం సుఖీ। క్షయరోగాన్ హరత్యేవ సప్తధాతుగతాన్ హరేత్ ॥ 11 ॥ నాశయేత్ శ్లేష్మరోగాంశ్చ మూత్రకృచ్ఛ్రాంశ్చ నాశయేత్ । ప్రమేహాన్వింశతిం చైవ పైత్యరోగాంశ్చ నాశయేత్ ॥ 12 ॥ పాణ్డుశోఫోదరానాహగుల్మప్లీహాతిసారజిత్ । అమ్లపిత్తం గ్రహణీ కామజ్గదాహం చ నాశయేత్ ॥ 13 ॥ మూత్రబన్ధాతిసారాం చ లిఙ్గశూలాక్షిరోగజిత్ । శోధకస్సర్వరోగాణాం శోషయేద్భ్రమరోగకాన్ ॥ 14 ॥ ఉన్మాదాంశ్చ హరత్యేవ శిరోభ్రమణకమ్పనే । సూతికాజ్వరవాతఘ్నో జ్వరం నానావిధం హరేత్ ॥ 15 ॥ వ్రణానాం వింశతిం చైవ వన్ధ్యారోగనివారకః। కామ్ల

లాతిత్రయం చైవ సంనిపాతం చ దారుణమ్ ॥ 16 ॥ సుసన్తానకరో వృష్యస్తేజోబుద్ధిబలప్రదః । అయం చ సర్వరోగాంశ్చ నాశయేన్నాత్ర సంశయః ॥ 17 ॥ సర్వలోకహితార్థాయ చాత్రేయమునిభాషితః । చిన్తామణిం నవరత్నం సర్వరోగేషు యోజయేత్ ॥ 18 ॥

అ॥ సువర్ణభస్మ, రజతభస్మ, తామ్రభస్మ, కాంతభస్మ, లోహభస్మ, మాక్షికభస్మ, శు॥ రసము, శు॥ గంధకము, నీలభస్మ, రాజావర్తభస్మ, తురుష్కరభస్మ, వైక్రాంతభస్మ, వజ్రభస్మ, వైడూర్యభస్మ, సీసభస్మ, వంగభస్మ, గవ్వలభస్మ, గోమేదకభస్మ, పుష్యరాగభస్మ, పగడభస్మ, ముత్యభస్మ, శు॥ మణిశిల, మాణిక్యభస్మ, గారుడభస్మ, శంఖభస్మ, శు॥ తాళకము, పొం॥ వెలిగారము, వీనిని ఒక్కొక్కభాగముగను రసభస్మను వీని అన్నిటికిని సమానముగను గ్రహించి చిత్రమూలకషాయముతో నలుబదిరోజులు మర్దించి భావనచేసి సూర్యపుటము వేసి రేగుపండుపరిమితిగ మాత్రలుచేసి నీడను ఎండించి కాచకుప్పెయందుంచి విద్యాధరయంత్రమునందు దీపాగ్నిచే ఎనిమిదిజాములు వండి చల్లారినపిదప తీసి ఖల్వమందుంచి చిత్రమూలకషాయముతో పూర్వమందువలెనే మర్దించి భావనచేసి రససిందూరము 1 భా, సువర్ణభస్మ 1 భా, పొం॥ టంకణము 1 భా, వీనిని కలిపి మెత్తగనూరి కుంకుమపువ్వు $\frac{1}{4}$ భా, కస్తూరి $\frac{1}{4}$ భా, లవంగములు $\frac{1}{4}$ భా, జాజికాయలు $\frac{1}{4}$ భా, వీనిని కలిపి చిత్రమూలకషాయముతోడను మాదీఫలరసముతోడను ఇరువదిరోజులు మర్దనను భావనను చేసి మాత్రలు చేసి మూకుళ్లయందుంచి భూమిలో పాతిపెట్టి రెండుమాసములైన పిదప తీయవలయును. దీనిని తేనె, పిప్పళ్లు, వీనితోగాని ఆయారోగములకు తగిన అనుపానవిశేషములతోగాని సేవించినచో సుఖముకలవాడై నూరుసంవత్సరములు జీవించును. క్షయరోగములు, సప్తధాతుగతవ్యాధులు, శ్లేష్మరోగములు, మూత్రకృచ్ఛ్రములు, ఇరువది ప్రమేహములు, పైత్యరోగములు, పాండువు, నంజు, ఉదరవ్యాధి, కడుపుబ్బరము, గుల్మము, ప్లీహ, అతిసారము, అమ్లపిత్తము, గ్రహణి, శరీరతాపము, మూత్రబంధము, మూత్రాతిసారము, మేఢ్రశూల, నేత్రరోగములు, వీనిని నశింపజేయును. సర్వరోగములను శోధింపచేసి, నశింపజేయును. భ్రమరోగము, ఉన్మాదము, శిరోభ్రమణము, శిరఃకంపము, సూతికాజ్వరము, సూతికావాతము, సమస్తజ్వరములు, ఇరువది వ్రణములు, వంధ్యారోగము, మూడుకామిర్లు, దారుణమైన సన్నిపాతము, వీనిని నశింపజేయును. సుసంతానము, వీర్యవృద్ధి, తేజస్సు, బుద్ధి, బలము, వీనిని కలుగజేయును. సర్వరోగములను తప్పక నశింపజేయును. సర్వలోకములయొక్క మేలుకొఱకు ఈనవరత్నచింతామణి ఆత్రేయమునిచే చెప్పబడినది. దీనిని సమస్తవ్యాధులయందును సేవింపవలయును.

నవరత్నచింతామణి

శ్లో॥ మాణిక్యం గారుడం వజ్రం నీలం వైడూర్యమౌక్తికే। గోమేదకం పుష్యరాగం ప్రవాలం తీక్ష్ణతామ్రకే ॥ 1 ॥ సువర్ణం రజతం

వజ్రం కాన్తం తాలం మనశ్శిలా। గన్ధకం దరదం శఙ్ఖం ప్రత్యేకం కబల గ్రహమ్ ॥2॥ ఖల్వోదరే వినిక్షిప్య రసభస్మ సమాంశకమ్। మర్దయే త్పఞ్చరాత్రేణ పఞ్చకోలకషాయకైః ॥3॥ భృఙ్గరాజరసైశ్చైవ వజ్రి వల్లీరసైస్తథా। నిర్గుణ్డ్యాశ్చ రసేనైవ వనశిగ్రురసైస్తథా ॥4॥ వాలు కోత్థద్రవేణార్ద్రనిమ్బనీరైర్దినత్రయమ్। స్నుహీక్షీరేణ భావ్యం చ ఛాయాశుష్కం చ కారయేత్ ॥5॥ అనన్తరం కాచకూప్యాం యన్త్రే విద్యాధరే క్షిపేత్। త్రిదినం పాచయేచ్చైవ లఘుమధ్యోత్తమాగ్నిభిః ॥6॥ స్వాఙ్గశీతలమాదాయ చాఘోరేణ ప్రపూజయేత్। మాతులుఙ్గ రసైశ్చైవ హ్యార్ద్రజైర్వేల్లజై రసైః ॥7॥ త్రిదినం మర్దితం కుర్యా ద్గులికాన్నిష్కమాత్రకాన్। ధూపం దీపం చ నైవేద్యం తామ్బూ లాద్యర్చనావిధిః ॥ 8 ॥ దేవబ్రాహ్మణపూజాం చ ధన్వంతరిసమర్చ నమ్। తులసీబిల్వపత్రైశ్చ కమలైః కరవీరకైః ॥ 9 ॥ ద్వికాలం సేవయేన్నిత్యం చతుర్గుఞ్జం హితాశనః। మాక్షికం మాగధీచూర్ణం లవఙ్గం జీరకం తథా ॥10॥ కటుత్రికం చార్ద్రకం చ హ్యజమోదాఽను పానతః। రాజయక్ష్మహరశ్చైవ రక్తక్షయహరస్తథా ॥ 11 ॥ శ్లేష్మ క్షయహరశ్చాశు వాతమేహాం చ నాశయేత్। అసాధ్యరోగే విఖ్యాతః కుక్షిరోగహరస్తథా ॥12॥ వాతపిత్తకఫోద్భూతాన్ సర్వాన్రోగాన్వి నాశయేత్। నానారోగవినిర్ముక్తో జీవేద్వర్షశతం నరః। చిన్తామణిః కాశ్యపోక్తో నవరత్నప్రపూర్వకః ॥ 13 ॥

అ॥ మాణిక్యములు, పచ్చలు, వజ్రము, నీలము, వైడూర్యము, ముత్యములు, గోమేధకము, పుష్యరాగములు, పగడములు, ఖడ్గలోహము, తామ్రము, సువర్ణము, రజతము, వంగము, కాంతము, వీనిభస్మలు శు॥ తాళకము, శు॥ మణిశిల, శు॥ గంధకము, శు॥ ఇంగిలకము, శంఖభస్మ, వీనిని ప్రత్యేకముగ కర్షప్రమాణముగను రసభస్మను వీని యన్నిటికిని సమానముగను గ్రహించి ఖల్వమందుంచి పంచకోలములు, గుంటగలగర, నల్లేరు, వావిలి, అడవిమునగ, వీనిరసములతో అయిదురోజులు మర్దించి కూతురుబుడమ, అల్లము, వేప, వీనిరసములతో మూడురోజులు మర్దించి జెముడుపాలత భావన చేసి నీడను ఎండించి కాచకుప్పెయందుంచి విద్యాధరయంత్రమునందు లఘు మధ్యమ ఉత్తమ అగ్నులచే మూడురోజులు వండి స్వాంగశీతలమున తీసి అఘోరమంత్రముచే పూజించి మాదీఫలము, అల్లము, వాయువిడంగములు, వీని రసములతో మూడురోజులు మర్దించి నిష్కప్రమాణముగ కుప్పెలు కట్టవలయును. ధూపము, దీపము, నైవేద్యము, తాంబూలము మొదలగుఅర్చనము, దేవతలను బ్రాహ్మణులను పూజించుట, తులసి

మారేడు కమలములు గన్నేరు వీనిపత్రములతో ధన్వంతరిని పూజించుట, వీనిని చేసి తేనె, పిప్పళ్ళచూర్ణము, లవంగములు, జీలకర్ర, త్రికటుకములు, అల్లము, వాము, వీని యొక్క అనుపానముతో నాలుగుగురివిందగింజల పరిమితిగ ఉదయమునందును, సాయంకాలమునందును, సేవించి హితాహారమును భుజించినచో రాజయక్ష్మ, రక్తక్షయ, శ్లేష్మక్షయ, వాతవ్యాధులు, మేహవ్యాధులు, అసాధ్యవ్యాధులు, ఉదర రోగములు, వాతపిత్తకఫములచే జనించిన సమస్తవ్యాధులు, ఇవి నశించును. దీనిని సేవించువాడు ఏవిధమైన వ్యాధియులేనివాడై నూరుసంవత్సరములు జీవించును. ఈ నవరత్నచింతామణి కాశ్యపమునిచే చెప్పబడినది.

నవరత్నచింతామణి (ప్రకారాంతరము)

వ॥ మాణిక్యభస్మ, ముత్యాభస్మ, పగడభస్మ, తార్క్ష్యభస్మ, పుష్యరాగభస్మ, వజ్రభస్మ, నీలభస్మ, గోమేధకభస్మ, వైడూర్యభస్మ, విమలభస్మ, వైక్రాంతభస్మ, సువర్ణభస్మ, వెండిభస్మ, తామ్రభస్మ, ఖడ్గలోహభస్మ, ఇనుపభస్మ, కంచుభస్మ, కాంతలోహభస్మ, వర్తలోహభస్మ, శు॥ కఫరి, ఇత్తడిభస్మ, సతుభస్మ, శు॥ మైలతుత్థము, శు॥ పాలతుత్థము, సీసభస్మ, వంగభస్మ, శు॥ మణిశిల, శు॥ పంచాంజనములు, శు॥ పాదరసము, శు॥ గంధకము, పంచలవణములు, హేమమాక్షికభస్మ, తారమాక్షికభస్మ, శంఖభస్మ, గవ్వలభస్మ, ముత్యపుచిప్పలభస్మ, మాండూరభస్మ, అభ్రకభస్మ, శు॥ వెలిగారము, త్రికటుకములు, శు॥ ఇంగిలీకము, వీనిని ఒక్కొక్క భాగముగ గ్రహించి నల్లేరు, అల్లము, వెల్లుల్లి, చిత్రమూలము, వావిలి, వీనియొక్క రసములతో మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు మూడురోజులు వండి తీసి లవంగములు, దాసెనచెక్క, పిప్పళ్లు, వీనినొక్కొక్క భాగముగను కస్తూరిని ½ భాగముగను కలిపి మాదీఫలరసము, చిత్రమూలరసము, మునగరసము, అల్లపురసము, జిల్లేడుపాలు, వీనితో మర్దించి గురివిందగింజపరిమితిగల మాత్రలను చేయవలయును. ఇది త్రయోదశసంనిపాతములు, సమస్తజ్వరములు, క్షయ, సూతికాజ్వరములు, సూతికావాతములు, వాతవ్యాధులు, అసాధ్యకాస, శ్వాస, శ్లేష్మవ్యాధులు, వీనిని నశింపచేయును. వీర్యవృద్ధి, బలము, శరీరకాంతి, బుద్ధిబలము, వీనిని చేయును. ముసలితనమును, వ్యాధులను, నశింపజేయును. శివునిచే చెప్పబడినది. నవరత్నచింతామణి యనబడును.

పంచలోహరసాయనము

శ్లో॥ మృతాభ్రం కాన్తలోహం చ నాగవఙ్గే చ మారితే। యథో త్తరం భాగవృద్ధ్యా ఖల్వమధ్యే వినిక్షిపేత్ ॥ 1 ॥ తలపోటేన వారా హ్యా శతావర్యా హిమామ్బునా। భావనాఽత్ర ప్రకర్తవ్యా యామం యామం పృథక్పృథక్ ॥ 2 ॥ చణమాత్రాం వటీం కృత్వా నవనీతేన సేనయేత్। ప్రాతరుత్థాయ విధినా సర్వమేహాకులాన్తకమ్ ॥ 3 ॥ శాల్మి

మర్దయేత్ పటోలం చ శుణ్ఠీలియకవాస్తుకే । మత్స్యాక్షీం ముద్గ యూషం చ హ్యాపక్వం కదలీఫలమ్ ॥ 4 ॥ అర్శాంసి గ్రహణీదోష మూత్రకృచ్ఛ్రాశ్మరీర్హరేత్ । కామలాం పాణ్డుశోఫౌ చ హ్యపస్మారం క్షతక్షయాన్ । రక్తకాసం నిహన్త్యాశు పఞ్చలోహరసాయనమ్ ॥ 5 ॥

ఆ॥ అభ్రకభస్మ 1 భా, కాంతభస్మ 2 భా, లోహభస్మ 3 భా, సీసభస్మ 4 భా, వంగభస్మ 5 భా, వీనిని ఖల్వమందుంచి తంగేడు, నేలతాడి, పిల్లిపీచర, రక్తచందనము, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ నొక్కొక్కజాము మర్దించి సెనగగింజలపరిమితికల మాత్రలను చేయవలయును. ఉదయమున లేచి దీనిని వెన్నతో సేవించినయెడల సర్వమేహములను హరించును. దీనిని సేవించునప్పుడు వరియన్నము, పొట్ల, చిర్రికూర, ముల్లంగి, పొన్నగంటికూర, పెసరకట్టు, పచ్చిఅరటికాయ, వీనిని భుజింపవలయును. దీనిసేవనచే అర్శస్సులు, గ్రహణీదోషము, మూత్రకృచ్ఛ్రము, అశ్మరి, కామిర్లు, పాండువ్ర, నంజు, అపస్మారము, క్షతక్షయ, రక్తకాస, ఇవి హరించును. ఇది పంచలోహరసాయనమని చెప్పబడును.

పంచలోహరసాయనము (వంటయోగము)

శ్లో॥ స్వర్ణమభ్రం త్రిపుః కాన్తం సీసకం రజతం తథా। భస్మ లబ్ధ్వా చ సర్వేషాం షడ్భాగా రసగన్ధకౌ ॥ 1 ॥ వాలుకాయన్త్రకే పాచ్యం మన్దమధ్యోత్తమాగ్నిభిః । తాపయేద్యామషట్కేన పఞ్చలోహరసాయనమ్ ॥ 2 ॥ పునర్నవాముణ్డీశిగ్రువాసాభిన్నాగ్నిభిస్తథా। మర్దయేద్దినమేకైకం భవేన్మేహహరం తథా ॥ 3 ॥ ఏకాదశ క్షయాన్పాణ్డునామలాన్సర్వశూలకాన్ । వింశతిశ్లేష్మకాన్రోగాన్వాతాశీతిం చ నాశయేత్ ॥ 4 ॥

ఆ॥ సువర్ణభస్మ 1 భా, అభ్రకభస్మ 1 భా, వంగభస్మ 1 భా, కాంతభస్మ 1 భా, సీసభస్మ 1 భా, వెండిభస్మ 1 భా, శు॥ రసము 6 భా, శు॥ గంధకము 6 భా, వీనిని వాలుకాయంత్రమందు మందమధ్యమోత్తమాగ్నులచే ఆరుజాములు వండి గలిజేరు, బోడసరము, మునగ, అడ్డసరము, తిప్పతీగ, చిత్రమూలము, వీనియొక్క రసములతో నొక్కొకరోజు మర్దింపవలయును. ఇది పంచలోహరసాయన మనబడును. సమస్తమేహములు, ఏకాదశక్షయలు, పాండువ్యాధులు, కామిర్లు, సమస్త శూలలు, ఇరువదిశ్లేష్మవ్యాధులు, ఎనుబదివాతవ్యాధులు, వీనిని నశింపజేయును.

నవలోహచింతామణి

శ్లో॥ సువర్ణం రజతం తామ్రమయో నాగం చ వఙ్గకమ్ । రీతిః కాంస్యం చ వర్తం చ నవైతేషాం రజాంసి వై ॥ 1 ॥ శుద్ధీకృతానాం

సర్వేషాం సమభాగాని యోజయేత్ । తతో ద్విభాగం దరదం నవ భాగం తు తాలకమ్ ॥ 2 ॥ సంయోజ్య ఖల్వే నిక్షిప్య కుమారీస్వరసేన చ । ఏవం సర్వం మర్దయిత్వా శుచ్ఛ్రావేషు నిక్షిపేత్ ॥ 3 ॥ మృద్వస్త్రలేపనం కృత్వా పుటేచ్చ ద్విశతోత్పలైః । స్వాఙ్గశీతలమాదాయ చిత్రకేణార్ద్రకేణ చ ॥ 4 ॥ వాసాకుమారీస్వరసైర్మర్దయేద్భిషగుత్తమః । అనుపానవిశేషేణ గుఞ్జామాత్రం ప్రదాపయేత్ ॥ 5 ॥ ఏకాదశక్షయాంశ్చైవ సంనిపాతాంస్త్రయోదశ । కాసం శ్వాసం చ శూలం చ కుష్ఠరోగం తథైవ చ ॥ 6 ॥ శ్లేష్మజాన్వివిధాంశ్చైవ వాతాశీతిం చ నాశయేత్ । చిన్తామణిస్సర్వహరో నవలోహప్రపూర్వకః ॥ 7 ॥

ఆ॥ సువర్ణభస్మ, రజతభస్మ, తామ్రభస్మ, ఖరలోహభస్మ, సీసభస్మ, వంగభస్మ, ఇత్తడిభస్మ, కంచుభస్మ, వర్తలోహభస్మ, వీనిని సమభాగములుగను శు॥ ఇంగిలీకమును 2 భాగములుగను శు॥ తాళకమును 9 భాగములుగను గ్రహించి ఖల్వమందుంచి కలుబందరసముతో మర్దించి మూకుళ్లయందుంచి పట్టిపూసినగుడ్డలతో సంధిబంధనము జేసి రెండువందలపిడకలతో పుటమువేసి స్వాంగశీతలమున తీసి చిత్రమూలము, అల్లము, అడ్డసరము, కలుబంద, వీనిరసములతో మర్దింపవలయును. దీనిని అనుపానవిశేషముతో రెండుగురివిందగింజల పరిమితిగ సేవించినచో ఏకాదశక్షయలు, త్రయోదశసంనిపాతములు, కాస, శ్వాస, శూల, కుష్ఠము, సమస్త శ్లేష్మవ్యాధులు, ఎనుబదివాతవ్యాధులు, వీనిని నశింపజేయును. ఈ నవలోహచింతామణి సర్వరోగములను హరింపజేయును.

గద్య. ఇతి శ్రీగోదావరీమణ్డలమణ్డనాయమానకోనసీమాన్తర్వర్తిమోడేకుఱ్ఱుగ్రామవాసినా భూసురాగ్రగణ్యేన శ్రీపాదోపనామ్నా
కౌశికసగోత్రపవిత్రేణ వేఙ్కటేశ్వరపౌత్రేణ సోమయాజి
పుత్రేణ సుబ్బమామ్బాగర్భశుక్తిముక్తాఫలాయమా
నేన సద్గురుసేవాసమాసాదితసాహిత్యశబ్దశాస్త్రాయు
ర్వేదాదివిద్యానిధానేన భిషగ్వరాయుర్వేద
భూషణాదిబిరుదావలీవిరాజమానేన విద్వ
త్ప్రభుసభాస్థానసమ్మాననభాజనమానేన
సకలసజ్జనవిధేయేన కృష్ణమూర్తి
శాస్త్రిణా ప్రణీతే ఆయుర్వే
దౌషధరత్నాకరే ద్వితీయ
గుచ్ఛస్సమాప్తః.

ఓమ్

శ్రీరస్తు

ఆరోగ్యమస్తు

ఆంధ్రతాత్పర్యసహిత

ఆయుర్వేదౌషధరత్నాకరము

తృతీయగుచ్ఛము

చూడామణిరసము

శ్లో॥ మృతం సూతం ప్రవాలం చ స్వర్ణం తారం చ వఙ్గకమ్। ముక్తా శుల్బం తీక్ష్ణమభ్రం సర్వమేకత్ర యోజయేత్ ॥1॥ అమృతా ర్ద్రకకై రాతముస్తచిత్రకనిమ్బకైః। ఏతైశ్చ పిష్ట్వా వటికా కార్యా వల్లప్రమాణతః ॥2॥ ధాతుస్థం సంనిపాతోత్థం జ్వరం విషమసంభవమ్। కామశోకసముద్భూతం త్రిదోషజనితం తథా ॥3॥ కాసం శ్వాసం చ వివిధం శూలం సర్వాఙ్గసంభవమ్। శిరోరోగం కర్ణశూలం దన్తశూలం గలగ్రహమ్ ॥4॥ వాతపిత్తసముద్భూతాం గ్రహణీం సర్వసంభవామ్। ఆమవాతం కటీశూలం వహ్నిమాన్ద్యం విషూచికామ్ ॥5॥ అర్శాంసి కామలాం మేహం మూత్రకృచ్ఛ్రాదికం జయేత్ ।తత్సర్వం నాశయత్యాశు విష్ణుచక్రమివాసురాన్। చూడామణిరసో హ్యేష శివేన పరికీర్తితః॥6॥

ఆ॥ రసభస్మ, పగడభస్మ, సువర్ణభస్మ, రజతభస్మ, వంగభస్మ, ముత్యభస్మ, తామ్రభస్మ, తీక్ష్ణలోహభస్మ, అభ్రకభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి తిప్పతీగ, అల్లము, నేలవేము, తుంగగడ్డలు, చిత్రమూలము, వేపచెక్క, వీనియొక్క రసములతో నూరి వల్లపరిమితిగ మాత్రలు చేయవలయును. దీనిని సేవించినచో ధాతుగతజ్వరము, సంనిపాతజ్వరము, విషమజ్వరము, కామజనితజ్వరము, శోకజనితజ్వరము, త్రిదోషజనిత జ్వరము, దగ్గు, ఆయాసము, సర్వశరీరమునందుపుట్టినశూల, శిరోరోగము, కర్ణశూల, దంతశూల, కంఠముపట్టుకొనిపోవుట, వాతపిత్తములవలనపుట్టిన గ్రహణి, త్రిదోషజనిత గ్రహణి, ఆమవాతము, కటిశూల, అగ్నిమాంద్యము, విషూచి, మూలవ్యాధి, కామిల్ల,

మేహము, మూత్రకృచ్ఛ్రము, మొదలగువ్యాధులను విష్ణుచక్రము రాక్షసులనువలె ఖండించును. ఈ చూడామణిరసము ఈశ్వరునిచే చెప్పబడెను,

గ్రహణీమాతంగకంఠీరవము

శ్లో॥ గన్ధం పారదమభ్రకం చ దరదం లోహం చ జాతీఫలం। బిల్వం మోచరసం విషం క్షితివిషాం వ్యోషం తథా ధాతకీమ్। భృఙ్గామప్యభయాం కపిత్థజలదా దీప్యానలా దాడిమం। టఙ్కాద్భస్మ కలిఙ్గకాః కనకజం బీజం చ పఞ్చేక్షుణామ్ ॥1॥ ఏతత్పాద మఫేనమేతదఖిలం సంమర్ద్య సంచూర్ణయేత్ । ధత్తూరచ్ఛదజై రసైశ్చ మతిమాన్ కుర్యాన్మరీచాకృతిమ్ । దత్తా సా గ్రహణీగదం సరుధిరం సామం సశూలం చిరా । తీసారం వినిహన్తి జూర్తిసహితం తీవ్రాం విషూచీమపి। దుస్సాధ్యామపి బిమ్బసీం పరిహరేదుక్తానుపానైరయం। నామ్నా తు గ్రహణీమతఙ్గజమదధ్వంసీ చ కణ్ఠీరవః ॥2॥

ఆ॥ శు॥ గంధకము, శు॥ పాదరసము, అభ్రకభస్మ, శు॥ ఇంగిలీకము, లోహభస్మ, జాజికాయ, మారేడు, బూరుగబంక, శు॥ నాభి, అతివస, త్రికటుకములు, ఆరెపువ్వు, శు॥ గంజాయి, కరక్కాయ, వెలగ, తుంగగడ్డలు, జీలకర్ర, చిత్రమూలము, దానిమ్మబెరడు, వెలిగారభస్మ, కొడిశపాలవిత్తులు, శు॥ ఉమ్మెత్తవిత్తులు, ఈ ఇరువదిరెండిటిని సమభాగములుగను శు॥ నల్లమందును వీనియన్నిటికి నాల్గవవంతుగను గ్రహించి ఉమ్మెత్తాకులరసముతో మర్దించి మిరియాలవలె మాత్రలను చేయవలయును. దీనిని ఆయాయి అనుపానములతో సేవించినయెడల రక్తముతోడను ఆమముతోడను కడుపునొప్పితోడను కూడిన గ్రహణీరోగము, బాధతోకూడి చిరకాలము నుండి యున్న అతిసారము, కఠినమైన విషూచి, దుస్సాధ్యమైన విలంబిక, వీనిని నశింప జేయును. ఇది గ్రహణీమాతంగకంఠీరవమని చెప్పబడును.

జీవదరసము

శ్లో॥ సూతభూతిం తామ్రతారే ముణ్డం తీక్ష్ణాలమాక్షికాన్। వహ్నిటఙ్కణకౌ వ్యోషం సమం సమ్మర్దయేద్దినమ్ ॥1॥ పాఠానిర్గుణ్డికా చిత్రబిల్వమూలాద్రకైస్తథా । తతో మూషాగతం రుద్ధ్వా విపచేద్భూధరే పుటే ॥ 2 ॥ మాషైకం కృష్ణశుణ్ఠీభ్యాం పాయయేచ్చ విచక్షణః। మన్దమగ్నిం కరోత్యాశు కాలాగ్నిసమతేజసమ్ ॥ 3 ॥ పర్వతా అపి జీర్యన్తి ప్రాశనాదస్య దేహినః। దుర్నామపాణ్డుశ్వ

యకృత్ప్లీహోదరాపహః ॥4॥ అజ్ఞానేనాథవా న స్యాత్ సన్నిపాతం జయేత్ ధ్రువమ్ । జీవదాఖ్యరసశ్చాయం జీవం దాస్యతి దేహినః ॥5॥

అ॥ రసభస్మ, తామ్రభస్మ, రజతభస్మ, ముండలోహభస్మ, తీక్ష్ణలోహభస్మ, శు॥ తాళకము, మాక్షికభస్మ, చిత్రమూలము, శు॥ వెలిగారము, త్రికటుకములు, వీనిని సమభాగములుగ గ్రహించి చిరుబొద్ది, వావిలి, చిత్రమూలము, మారేడువేళ్లు, అల్లము, వీనియొక్క రసములతో నొక్కొకరోజు మర్దించి మూసయందుంచి సంధి బంధనముచేసి భూధరపుటము వేయవలయును. దీనిని మిరియాలు, శుంఠి, వీనితో మాషపరిమితిగ నిచ్చినయెడల మందగించిన జాఠరాగ్నిని ప్రళయకాలాగ్నితో సమానమైనదానినిగ చేయును. ఈ యౌషధమును సేవించినవానికి పర్వతములుకూడ జీర్ణమగును. ఇది అర్శస్సు, పాండువు, నంజు, కుష్ఠము, ప్లీహోదరము, వీనిని నశింప చేయును. కంటియందు కలికముగగాని ముక్కునందు నస్యముగగాని ఉపయోగించినచో సంనిపాతము నిశ్చయముగ నశించును. ఇది జీవదరసమనబడును. ప్రాణులకు జీవము నిచ్చును.

పుష్పహాసరసము

శ్లో॥ సువర్ణమభ్రకం ముక్తాం తామ్రం నాగం చ వఙ్గకమ్ । పారదం గన్ధకం చైలాం కుఙ్కుమం చన్దనం తథా ॥ 1 ॥ కేసరం జాతికోశం చ లవఙ్గం మృగనాభికామ్ । పిప్పలీం మరిచం పథ్యాం కర్పూరం సమభాగకమ్ ॥ 2 ॥ నీలోత్పలస్య నీరేణ మర్దయేత్ప్రహరద్వయమ్ । వటికా గుఞ్జమాత్రేణ కరోతి వివిధాన్ గుణాన్ ॥ 3 ॥ మధుమేహం చేక్షుమేహం సికతామేహమేవ చ । బహుమూత్రం మూత్రకృచ్ఛ్రం ప్రమేహాన్ వింశతిం జయేత్ ॥ 4 ॥ వీర్యవృద్ధికరం పుంసాం శుక్రస్తమ్భకరం పరమ్ । ఉత్సాహం జనయేత్పుంసాం నారీణాం చ తథైవ చ । పుష్పహాసరసో నామ్నా పార్వతీపతిభాషితః ॥ 5 ॥

అ॥ సువర్ణభస్మ, అభ్రకభస్మ, ముత్యభస్మ, తామ్రభస్మ, సీసభస్మ, వంగభస్మ, శు॥ రసము, శు॥ గంధకము, ఏలకులు, కుంకుమపువ్వు, మంచిగంధము, నాగకేసరములు, జాపత్రి, లవంగములు, కస్తూరి, పిప్పళ్లు, మిరియాలు, కరక్కాయలు, పచ్చకర్పూరము, వీనిని సమభాగములుగ గ్రహించి నల్లకలువరసముతో రెండుజాములు మర్దించి గురివిందగింజపరిమితిగల మాత్రలను చేయవలయును. దీనిని సేవించినయెడల అనేకములైన మంచిగుణములను చేయును. మధుమేహము, ఇక్షుమేహము, సికతామేహము, బహుమూత్రము, మూత్రకృచ్ఛ్రము, ఇరువదిప్రమేహములు, వీనిని నశింపజేయును. వీర్యవృద్ధిని, శుక్రస్తంభనమును, చేయును. పురుషులకును, స్త్రీలకును, ఉత్సాహమును కలిగించును. పుష్పహాసరస మనబడును. ఈశ్వరునిచే చెప్పబడినది.

జ్వరగణాంతకరసము

శ్లో॥ సంభూతం దరదాత్సూతం గన్ధకం టఙ్కణం తథా । తామ్రం వఙ్గం మాక్షికం చ సైన్ధవం మరిచం తథా ॥ 1 ॥ సమం సర్వం సమాహృత్య ద్విగుణం స్వర్ణభస్మకమ్ । తదర్ధం కాన్తలోహం చ రౌప్యభస్మాపి తత్సమమ్ ॥ 2 ॥ ఏతత్సర్వం విచూర్ణ్యాథ భావయేత్కనకద్రవైః । శేఫాలీదలజైశ్చాపి దశమూలరసేన చ ॥ 3 ॥ కిరాతతిక్తకక్వాథైస్త్రివారం భావయేత్సుధీః । భావయిత్వా తతః కుర్యాద్గుఞ్జాద్వయమితాం వటీమ్ ॥ 4 ॥ అనుపానం ప్రయోక్తవ్యం జీరకం మధుసంయుతమ్ । జీర్ణజ్వరం మహాఘోరం చిరకాలసముద్భవమ్ ॥ 5 ॥ జ్వరమష్టవిధం హన్తి సాధ్యాసాధ్యమథాపి వా । పృథగ్దోషాంశ్చ వివిధాన్ సమస్తాన్విషమజ్వరాన్ ॥ 6 ॥ మేదోమాంసగతం చైవ హ్యస్థిమజ్జగతం తథా । అన్తర్గతం మహాఘోరం బహిస్థం చ విశేషతః ॥ 7 ॥ నానాదోషోద్భవం చైవ జ్వరం శుక్రగతం తథా । నిఖిలజ్వరనామాపి హన్తి శ్రీశివశాసనాత్ । జ్వరౌఘాన్తకనామాఽయం రసశ్శ్రీశివనిర్మితః ॥ 8 ॥

అ॥ ఇంగిలీకమునుండితీయబడిన పాదరసము 1 భా, శు॥ గంధకము 1 భా, శు॥టంకణము 1 భా, తామ్రభస్మ 1 భా, వంగభస్మ 1 భా, మాక్షికభస్మ 1 భా, సైంధవలవణము 1 భా, మిరియాలు 1 భా, సువర్ణభస్మ 2 భా, కాంతభస్మ 1 భా, రజతభస్మ 1 భా, వీనినన్నిటిని నూరి ఉమ్మెత్త, వావిలాకు, దశమూలములు, నేలవేము, వీనియొక్క రసములతో మూడేసిసార్లు భావనచేసి రెండుగురివిందగింజల పరిమితిగల మాత్రలను చేయవలయును. దీనిని జీలకర్ర, తేనె, వీనియొక్క అనుపానముతో సేవించినయెడల మహాఘోరమైనట్టియు చిరకాలమై జనించినట్టియు జీర్ణజ్వరము, సాధ్యములైనట్టియు అసాధ్యములైనట్టియు ఎనిమిదివిధములైన జ్వరములు, సమస్తదోషములు, సమస్తములైన విషమజ్వరములు, మేదోగతజ్వరము, మాంసగతజ్వరము, అస్థిగతజ్వరము, మజ్జగతజ్వరము, అంతర్గతజ్వరము, ఘోరమైనజ్వరము, బహిర్గతజ్వరము, అనేకదోషములవలన జనించిన జ్వరము, శుక్రగతజ్వరము, ఇవి హరించును. ఇది ఈశ్వరాజ్ఞచే జ్వరమనేపేరునుకూడ హరించును. జ్వరగణాంతకరస మనెడిపేరు కలది. ఈశ్వరునిచే చెప్పబడినది.

గ్రహణిగజకేసరిరసము

శ్లో॥ సూతం గన్ధకమభ్రం చ తారం లోహం చ టఙ్కణమ్ ।

రసాఞ్జనం మాక్షికం చ శాణమేకం పృథక్పృథక్ ॥1॥ లవఙ్గం చన్దనం ముస్తం పాఠాం జీరకధాన్యకే।సమఙ్గాతివిషే లోధ్రం కుటజేన్ద్రయవత్వచౌ ॥ 2 ॥ జాతీఫలం విశ్వబిల్వౌ కనకం దాడిమీత్వచమ్। వరాఙ్గం ధాతకీం కుష్ఠం ప్రత్యేకం రససమ్మితమ్ ॥ 3 ॥ భావయేత్సర్వమేకత్ర కేశరాజరసైః పునః। చణాభా వటికాః కార్యాశ్ఛాగీదుగ్ధేన పేషితమ్ ॥ 4 ॥ అనుపానం ప్రదాతవ్యం దగ్ధబిల్వం సమం గుడైః। హన్తి సర్వానతీసారాన్ గ్రహణీం చిరజామపి ॥ 5 ॥ ఆమసంపాచకస్సమ్యగ్వహ్నివృద్ధికరస్తథా। గ్రహణీరోగనాశేన గ్రహణీగజకేసరీ ॥ 6 ॥

అ॥ శు॥ రసము, శు॥ గంధకము, అభ్రకభస్మ, రజతభస్మ, లోహభస్మ, శు॥ వెలిగారము, రసాంజనము, మాక్షికభస్మ, లవంగములు, మంచిగంధము, తుంగగడ్డలు, చిరుబొద్ది, జీలకర్ర, ధనియాలు, మంజిష్ఠి, అతివస, లొద్దుగ, కొడిశపాలవిత్తులు, కొడిశపాల పండ్లచెక్క, జాజికాయ, శుంఠి, మారేడు, ఉమ్మెత్తవిత్తులు, దానిమ్మబెరడు, దాసెనచెక్క, ఆరెపువ్వు, చెంగల్వకోష్టు, వీనినొక్కొక్క శాణపరిమితిగ గ్రహించి గుంటగలగరరసముతో భావనచేసి మేకపాలతో నూరి సెనగగింజల పరిమితిగ మాత్రలను చేయవలయును. దీనిని మారేడుమసి బెల్లము వీనియనుపానముతో సేవించినచో సమస్తాతిసారములను, చిరకాలగతగ్రహణీరోగమును, నశింపజేయును. ఆమమును పక్వముచేయును. అగ్నిదీప్తిని జేయును. ఇది గ్రహణీరోగములను నివారింపజేయును. కావున గ్రహణీగజకేసరియని చెప్పబడుచున్నది.

కనకసుందరరసము

శ్లో॥ రసభస్మచతుర్థాంశం హేమభస్మ ప్రకల్పయేత్। తాలకం రసకం తుల్యం మాక్షికం గన్ధకం శిలామ్ ॥1॥ రసమానాని యుఞ్జీత సూతపాదం చ టఙ్కణమ్। పృథగ్దినం క్రమేణైవ తత్సర్వం మర్దయేద్దృఢమ్ ॥ 2॥ అర్కక్షీరం జయన్తీ చ భృఙ్గో వాసా చ లాఙ్గలీ। అగస్తిశ్చిత్రకః పాఠా మర్ద్యం తేషాం ద్రవైః పృథక్ ॥ 3॥ ద్విగుఞ్జం భక్షయేన్నిత్యమనుపానం మృగాఙ్కవత్ । క్షయం హన్తి మహాతీవ్రం రసః కనకసున్దరః ॥ 4॥

అ॥ రసభస్మ 1 భా, సువర్ణభస్మ $\frac{1}{4}$ భా, శు॥ తాళకము 1 భా, పాలతుత్థము 1 భా, మాక్షికభస్మ 1 భా, శు॥ గంధకము 1 భా, శు॥ మణిశిల 1 భా, పొం॥ వెలిగారము $\frac{1}{4}$ భా, వీనిని గ్రహించి జిల్లేడుపాలు, లెక్కలి, గుంటగలగర, అడ్డసరము, చెన్నచర్లగడ్డ, అవిసి, చిత్రమూలము, చిరుబొద్ది, వీనియొక్క రసములతో నొక్కొక్క రోజు దృఢముగ మర్దింపవలయును. ఈ కనకసుందరరసమును మృగాంకరసము

నకు చెప్పబడిన అనుపానములతో రెండుగురివిందగింజలపరిమితిగ సేవించినయెడల మహాతీవ్రమైన క్షయ నశించును.

మహాకనకసుందరరసము

శ్లో॥ రసస్య తుల్యభాగేన హేమభస్మ ప్రయోజయేత్। మనశ్శిలాం గన్ధకం చ తుత్థం మాక్షికతాలకే॥1॥విషం టఙ్కణకం సర్వం రసతుల్యం ప్రదాపయేత్। మర్దయేత్సర్వమేకత్ర ఖల్వపాత్రే చ నిర్మలే ॥2॥ భృఙ్గరాజజయన్త్యోశ్చ పాఠాయా వాసకస్య చ। అగస్తిలాఙ్గలాగ్నీనాం స్వరసైశ్చ పృథక్పృథక్ ॥3॥ భావయిత్వా విశోష్యాథ పునశ్చార్ద్రకవారిణా। సప్తధా భావనాచ్చైవ రసః కనకసున్దరః ॥4॥ గుఞ్జాద్వయం త్రయం వాస్య రాజయక్ష్మప్రశాన్తయే। మధునా పిప్పలీభిర్వా మరిచైర్వా ఘృతాన్వితమ్ ॥5॥ సంనిపాతే ప్రదాతవ్యమార్ద్రకస్య రసేన వై। జయపాలరజోభిస్తు గుల్మినే శూలరోగిణే ॥6॥ అమ్లవర్జ్యం చరేత్పథ్యం బల్యం హృద్యం రసాయనమ్। వర్జయేల్లవణాం హిఙ్గు తక్రం దధి విదాహి యత్ ॥7॥

అ॥ రసభస్మ, సువర్ణభస్మ, శు॥ మణిశిల, శు॥ గంధకము, శు॥ మైలతుత్థము, మాక్షికభస్మ, శు॥ తాళకము, శు॥ నాభి, శు॥ వెలిగారము, వీనిని సమభాగములుగ గ్రహించి శుభ్రమైన ఖల్వమునందుంచి నూరి గుంటగలగర, లెక్కలి, చిరుబొద్ది, అడ్డసరము, అవిసి, చెన్నచర్లగడ్డ, చిత్రమూలము, వీనియొక్క రసములతో వేరువేరుగ భావనచేసి యెండించి మరల అల్లపురసముతో ఏడుసార్లు భావన చేయవలయును. ఇది కనకసుందరరసమని చెప్పబడును. దీనిని రెండు లేక మూడు గురివిందగింజల పరిమితిగ తేనె, పిప్పళ్ళచూర్ణము, వీనితోగాని మిరియాలచూర్ణము, నెయ్యి, వీనితోగాని సేవించినయెడల క్షయవ్యాధి నశించును. అల్లపురసముతో సేవించినయెడల సంనిపాతము నశించును. శు॥ నేపాళచూర్ణముతో సేవించినయెడల గుల్మము, శూల, ఇవి నశించును. దీనిని సేవించునప్పుడు పులుపుపదార్థములు, ఉప్పు, ఇంగువ, మజ్జిగ, పెరుగు, వేడిచేయువస్తువులు, వీనిని సేవింపరాదు. బలకరములును, హితములును, రసాయనములును, అగు పదార్థములను సేవింపవలయును.

లఘుకనకసుందరరసము

శ్లో॥ మరిచబలిహిఙ్గులైర్గరలపిప్పలీటఙ్కణైస్సువర్ణభవబీజకైస్సమలవైర్దినార్ధావధి। జయారసవిమర్దితైః కనకసున్దరస్సున్దరి స్మృతో గ్రహణికాజ్వరాతిసృతివహ్నిమాన్ద్యాపహః ॥ 1 ॥

అ॥ మిరియాలు, శు॥ గంధకము, శు॥ ఇంగిలీకము, శు॥ నాభి, పిప్పళ్లు, శు॥ టంకణము, శు॥ ఉమ్మెత్తవిత్తులు, లవంగములు, వీనిని సమభాగములుగ గ్రహించి యొక

పూట గంజాయియాకుయొక్క రసముతో మర్దింపవలయును. ఇది కనకసుందరరసము అని చెప్పబడును. గ్రహణి, జ్వరము, అతిసారము, అగ్నిమాంద్యము, వీనిని పోగొట్టును.

మహాసువర్ణకనకసుందరరసము

శ్లో॥ రసగన్ధకనాగాని రసకం మాక్షికాభ్రకే । కాన్తవిద్రుమముక్తాశ్చ వజ్రం చైవ చ తారకమ్॥1॥ భస్మ కృత్వా ప్రయత్నేన ప్రత్యేకం కర్షసంమితమ్।సర్వతుల్యం శుద్ధహేమ భస్మ కృత్వా ప్రయోజయేత్॥2॥ మర్దయేత్ త్రిదినం సర్వం హంసపాదీరసైర్భిషక్। తతో వై గోలకాన్కృత్వా కాచకూప్యాం వినిక్షిపేత్ ॥3॥ రుద్ధ్వా తత్కాచకూపీం చ సప్తవస్త్రేణ వేష్టితామ్। తతో వై సికతాయన్త్రే త్రిదినం చోక్తవహ్నినా ॥4॥ పాచితం స్వాఙ్గశీతం చ పూర్వోక్తరసమర్దితమ్। వినిక్షిప్య కరణ్డేఽథ సంపూజ్య రసరాజకమ్॥5॥ రాజయక్ష్మహరశ్చైవ మహాకనకసున్దరః । పాణ్డురోగం శ్వాసకాసౌ కామలాగ్రహణీగదాన్ ॥6॥ క్రిమిశోఫోదరావర్తగుల్మమేహగుదాఙ్కురాన్ । మన్దాగ్నిం ఛర్దిమరుచిం చామశూలహలీమకాన్॥7॥ జ్వరాన్ ద్వన్ద్వాదిజాన్ సర్వాన్ సంనిపాతాంస్త్రయోదశ । పైత్యరోగమపస్మారం వాతరోగాన్విశేషతః ॥8॥ రక్తపిత్తప్రమేహాంశ్చ స్త్రీణాం చైవ స్రవాంస్తథా । వింశతిశ్లేష్మరోగాంశ్చ మూత్రరోగాన్నిహన్త్యసౌ ॥9॥ హేమవర్ణ్యశ్చ బల్యశ్చాప్యాయుశ్శుక్రవివర్ధకః । సేవనీయో రసశ్చాయం కాశ్యపేన వినిర్మితః ॥10॥

ఆ॥ శు॥ రసము, శు॥ గంధకము, సీసభస్మ, శు॥ పాలతుత్థము, మాక్షికభస్మ, అభ్రకభస్మ, కాంతభస్మ, పగడభస్మ, ముత్యభస్మ, వంగభస్మ, రజతభస్మ, వీని నొక్కొక్కకర్షపరిమితిగను సువర్ణభస్మను వీనిఅన్నిటికి సమానముగను గ్రహించి ఖల్వమందుంచి హంసపాదిరసముతో మూడురోజులు మర్దించి మాత్రలు చేసి కాచకుప్పెయందుంచి మూతిని మూసి మట్టిపూసిన వస్త్రములను కుప్పెకు ఏడుసార్లు చుట్టి వాలుకాయంత్రమునందు మూడురోజులు క్రమాగ్నులచే వండి చల్లారినపిదప తీసి హంసపాదిరసముతో మరల నూరి భరిణియందుంచి రసరాజును పూజింపవలయును. ఈ మహాకనకసుందరరసమును సేవించినచో రాజయక్ష్మ, పాండువు, శ్వాస, కాస, కామిర్లు, గ్రహణి, క్రిమివ్యాధులు, నంజు, ఉదరరోగము, ఉదావర్తము, గుల్మము, మేహములు, మూలవ్యాధి, అగ్నిమాంద్యము, వాంతి, అరుచి, ఆమము, శూల, హలీమకము, ద్వంద్వజజ్వరము మొదలగు సమస్తజ్వరములు, పదుమూడు సంనిపాతములు, పైత్యవ్యాధులు, అపస్మారము, వాతవ్యాధులు, రక్తపిత్తము, ప్రమేహములు, శ్వేతప్రదరము, రక్తప్రదరము, ఇరువదిశ్లేష్మవ్యాధులు, మూత్రరోగములు, ఇవి నశించును.

బంగారపుకాంతి, బలము, ఆయువు, శుక్రవృద్ధి, ఇవి కలుగును. సేవింపతగిన ఈమహాకనకసుందరరసము కాశ్యపునిచే చెప్పబడినది.

నవరత్నకనకసుందరరసము

శ్లో॥ శుద్ధసూతం చతుస్తోలం వినిక్షిప్య ప్రయత్నతః । హాటకత్రపుతారాణాం రజస్తోలం పృథక్పృథక్ ॥1॥ మాక్షికం తోలకం చైవ నవరత్నం చ తోలకమ్ । ఏతేషాం గన్ధకం చైవ ద్విగుణం చ వినిక్షిపేత్ ॥2॥ నవసారం చతుస్తోలం నిక్షేప్తవ్యం ప్రయత్నతః । సర్వం ఖల్వతలే క్షిప్త్వా మర్ద్యం చూర్ణం చ కారయేత్ ॥3॥ కాచకూప్యాం వినిక్షిప్య పాతాలాఖ్యే చ యన్త్రకే । త్రియామం చ పచేదగ్నౌ స్వాఙ్గశీతలముద్ధరేత్ ॥4॥ అనుపానవిశేషేణ దేయం గుఞ్జాచతుష్కకమ్ । క్షయం పాణ్డుం శ్వాసకాసౌ పైత్యాపస్మారరోగకాన్ ॥5॥ రక్తపిత్తం ప్రమేహాంశ్చ ద్వివిధం ప్రదరం తథా । సీతానాథేన కథితో రసః కనకసున్దరః ॥6॥

అ॥ శు॥ రసము 4 తులములు, శు॥ బంగారపురజను 1 తు, శు॥ వంగరజను 1 తు, శు॥ వెండిరజను 1 తు, శు॥ హేమమాక్షికము 1 తు, శు॥నవరత్నములు 1తు, శు॥ గంధకము 18 తు, నవాసారము 4 తు, వీనిని గ్రహించి ఖల్వమందుంచి మర్దించి చూర్ణముచేసి కాచకుప్పెయందుంచి పాతాలయంత్రమునందు మూడుజాములు వండి సాంగశీతలమున తీయవలయును. దీనిని అనుపానవిశేషముతో నాలుగు గురివిందగింజలపరిమితిగ సేవించినయెడల క్షయ, పాండువు, శ్వాస, కాస, పైత్యవ్యాధులు, అపస్మారము, రక్తపిత్తము, ప్రమేహములు, శ్వేతప్రదరము, రక్తప్రదరము, వీనిని నశింపజేయును. ఈకనకసుందరరసము సీతానాథునిచే చెప్పబడినది.

శూలకులకంటకరసము

శ్లో॥ లోహమభ్రం తామ్రభస్మ రసగన్ధే చ తారకమ్ । ఏతాని పలమాత్రాణి కారయేచ్చ పృథక్తతః ॥1॥ జాతీఫలలవఙ్గాబ్దత్వగేలాటఙ్కరామఠమ్। జీరకం పత్రకం చైవ హ్యాజాజీవిశ్వసైన్ధవమ్ ॥2॥ మరిచం త్రివృతం క్షారం ప్రత్యేకం ద్విపలోన్మితమ్। ధాత్రీరసే వటీం కుర్యాచ్చతుర్గుఞ్జాప్రమాణతః ॥3॥ హన్తి శూలం తథా గుల్మం చామవాతం సుదారుణమ్। హృచ్ఛూలం పార్శ్వశూలం చ చక్షుశ్శూలం హలీమకమ్॥4॥ శిరశ్శూలం కటీశూలం హ్యానాహం చాష్టశూలకమ్ । క్రిమిరోగోదరవ్యాధీ వాతరక్తం భగన్దరమ్॥5॥ ఉపదంశమతీసారం గ్రహణ్యర్శః ప్రవాహికాః । శూలకణ్టకనామాఽయం మహేశేన ప్రకాశితః॥6॥

ఆ॥ లోహభస్మ 1 పలము, అభ్రకభస్మ 1 ప, తామ్రభస్మ 1 ప, శు॥ రసము 1 ప, శు॥గంధకము 1 ప, రజతభస్మ 1 ప, జాజికాయలు 2 ప, లవంగములు 2 ప, తుంగగడ్డలు 2 ప, దాల్చినచెక్క 2 ప, ఏలకులు 2 ప, శు॥ టంకణము 2 ప, శు॥ ఇంగువ 2 ప, జీలకఱ్ఱ 2 ప, ఆకుపత్రి 2 ప, వాము 2 ప, శుంఠి 2 ప, సైంధవలవణము 2 ప, మిరియాలు 2 ప, తెగడ 2 ప, యవక్షారము 2 ప, వీనిని ఉసిరికపండ్లరసముతో నూర వలయును. దీనిని నాలుగుగురివిందగింజలపరిమితిగ మాత్రలుచేసి సేవించినయెడల శూల, గుల్మము, ఆమవాతము, హృదయశూల, పార్శ్వశూల, నేత్రశూల, హలీమకము, శిరశ్శూల, కటిశూల, అనాహము, ఎనిమిదివిధములగు శూలలు, క్రిమిరోగములు, ఉదరవ్యాధి, వాతరక్తము, భగందరము, ఉపదంశము, అతిసారము, గ్రహణి, అర్శస్సు, జిగటవిరేచనములు, ఇవి హరించును. ఇది శూలవలకంటక మనబడును. మహేశునిచే చెప్పబడినది.

అర్ధనారీశ్వరము

శ్లో॥ సువర్ణం పారదో మ్లేచ్ఛం మాక్షికశ్చ మనశ్శిలా । ఏతాని సమభాగాని మర్దయేత్ ఖల్వమధ్యకే ॥1॥ సితఘూసరసే భాణ్డే స్థాప్యం యామద్వయం తథా । డోలాయన్త్రే పచేత్సమ్యక్ తచ్ఛేషరసభావితమ్ ॥2॥ మేషీక్షీరానుపానేన సర్వజ్వరనివారణమ్ । దక్షిణస్తన్యపానేన తత్పార్శ్వజ్వరనాశనమ్ ॥3॥ వామస్తన్యానుపానేన వామపార్శ్వజ్వరం హరేత్ । అర్ధనారీశ్వరో నామ రసోఽయం సర్వరోగజిత్ ॥4॥

ఆ॥ సువర్ణభస్మ, శు॥ రసము, శు॥ ఇంగిలీకము, మాక్షికభస్మ, శు॥ మణిశిల, వీనిని సమభాగములుగ ఖల్వమందుంచి నూరి డోలాయంత్రమందు తెల్లగరికరసముతో రెండుజాములు వండి మిగిలిన (యంత్రమందున్న) రసముతో భావన చేయవలయును. ఇది మేకపాలయొక్క అనుపానముతో సమస్తజ్వరములను హరించును. కుడివైపు పాలతోనిచ్చినయెడల కుడిపార్శ్వమందలి జ్వరమును, ఎడమవైపు పాలతో నిచ్చినయెడల ఎడమపార్శ్వమందలి జ్వరమును, హరించును. అర్ధనారీశ్వరమనబడును. సమస్తవ్యాధులను హరించును.

ప్రమేహగజకేసరిరసము

శ్లో॥ సంజాతం హిఙ్గులాత్సూతం చాఖునా మర్దయేద్బలిమ్ । తయోర్ద్విగుణితం కాన్తం కన్యయా తు విమర్దయేత్ ॥1॥ అభ్రకం వఙ్గకం రౌప్యం ఖర్పరం మాక్షికం తథా।సమం సర్వం సువర్ణం తు ప్రత్యేకం చ రసార్ధకమ్ ॥2॥ తత్సర్వం కన్యకాద్రావైర్మర్దయేద్భావయేత్తతః।భేకపర్ణీరసేనైవ గుఞ్జాద్వయవటీం తతః॥3॥ సితయా

భక్షయేచ్చాపి సోమరోగనివృత్తయే । ప్రమేహాన్వింశతిం హన్తి బహుమూత్రం చ దారుణమ్ ॥4॥ బహుదోషం బహువిధం ప్రమేహం మధుసంజ్ఞకమ్ । అస్థిమేహేక్షుమేహౌ చ లాలామేహం వినాశయేత్ ॥5॥ వాతికం పైత్తికం చైవ శ్లైష్మికం సోమరోగకమ్ । నాశయేత్సర్వరోగాంశ్చ ప్రమేహగజకేసరీ ॥6॥

ఆ॥ ఇంగిలీకమునుండి తీయబడిన పాదరసము 1 భా, శు॥ గంధకము 1 భా, వీనిని ఎలుకచెవికూరరసముతో మర్దించి 4 భాగముల కాంతభస్మను కలిపి కలబంద రసముతో మర్దించి అభ్రకభస్మ 4 భా, వంగభస్మ 4 భా, రజతభస్మ 4 భా, శు॥ కఫరి 4 భా, మాక్షికభస్మ 4 భా, సువర్ణభస్మ ½ భా, వీనిని కలిపి కలబందరసముతో మర్దించి సరస్వతీయాకురసముతో భావనచేయవలయును. దీనిని రెండుగురివింద గింజల పరిమితికల మాత్రలనుచేసి, పంచదారతో సేవించినయెడల సోమరోగము, ఇరువదిప్రమేహములు, కఠినమైన బహుమూత్రము, బహుదోషములుకలిగినట్టియు అనేక విధములైనట్టియు మధుమేహము, అస్థిమేహము, ఇక్షుమేహము, లాలామేహము, వాతిక పైత్తిక శ్లైష్మిక సోమరోగములు, ఇవి హరించును. మరియు సమస్తవ్యాధులు హరించును. ఇది ప్రమేహగజకేసరి యనబడును.

కఫకుఠారరసము

వ॥ శు॥ వెండి 1 తులము, శు॥ రాగి 1 తు, వీనిని ప్రత్యేకముగ గొట్టములు చేయింపవలయును. శు॥ రసము 1 తు, శు॥ గంధకము 1 తు, వీనిని నూరి వెండిగొట్టములో పోసి అదిమి రాగిగొట్టమును బోర్లించి యీవెండిగొట్టమునకు తొడిగి గోధుమ పిండితో మూడుపర్యాయములు కవచమిచ్చి (పైనపూసి) ఆరినపిదప మెత్తని మన్ను తో శీలనిచ్చి బాగుగ ఆరినపిదప క్రొత్తకుండలో నుంచి పైన ఇసుకపోసి పొయ్యి మీదనుంచి దీప్తాగ్నిచే నాలుగుజాములు వండి పిదప ఆయిసుకమీద గడ్డిపరకలు వేసినయెడల కాలిపోవును. అప్పుడు ఔషధమును తయారైనదానినిగ గ్రహించి మంటను తీసి చల్లారినపిదప పైనయిచ్చిన కవచములను చక్కగతీసివేసి వెండిగొట్టమును, రాగిగొట్టమును, కలిపి నూరినచో భస్మ యగును. దీనిని వీసమెత్తు ఇచ్చినయెడల శ్లేష్మములు, దగ్గు, వగర్పు, వాతవ్యాధులు, శ్లేష్మవ్యాధులు, మొదలగునవి నశించును.

శ్లేష్మాంతకరసము

శ్లో॥ మృతసూతాభ్రకే చైవ హేమార్కౌ తీక్ష్ణభస్మకమ్ । మాక్షికం తాలకం గన్ధం మర్దయేత్తుల్యభాగకమ్ ॥ 1 ॥ వజ్రవల్లీరసేనైవ తులసీచిత్రకామ్బునా । వటకాన్ ఛాయయా శుష్కాననుపానవిశేషతః ॥ 2 ॥ త్రిగుఞ్జాం దాపయేద్వైద్యశ్శ్లేష్మకోపే విశేషతః । శ్వాసేషు చ సమస్తేషు కాసరోగే తథైవ చ ॥ 3 ॥ క్షయే పాణ్డౌ

తథా శూలే వాతశ్లేష్మగదేషు చ । శ్లేష్మాన్తకరసో నామ్నా సూర్యవాక్యాసర్యభాషితః ॥ 4 ॥

ఆ॥ రసభస్మ, అభ్రకభస్మ, సువర్ణభస్మ, తామ్రభస్మ, ఖడ్గలోహభస్మ, మాక్షికభస్మ, శు॥ తాళకము, శు॥ గంధకము, వీనిని సమభాగములుగ గ్రహించి నల్లేరు, తులసి, చిత్రమూలము, వీనియొక్క రసములతో మర్దించి కుప్పెలను కట్టి నీడను ఎండింపవలయును. దీనిని అనుపానవిశేషములతో మూడుగురివిందగింజల పరిమితిగ శ్లేష్మప్రకోపము, సమస్తశ్వాసలు, కాస, క్షయ, పాండువు, శూల, వాతవ్యాధులు, శ్లేష్మవ్యాధులు, వీనియందు దియ్యవలయును. ఇది శ్లేష్మాంతకరస మనబడును. సూర్యునిచే చెప్పబడినది.

బడబానలరసము

సీ॥ రసకాంతహాటకాభ్రకహేమమాక్షికతామ్రభస్మంబులు తాళకమును । నీలాంజనము శుద్ధనీరధిఫేనముల్ లవణపంచకమును లాలితముగ । సమభాగములు బొమ్మజెముడుపాలను నూరి దినము భూధరయంత్రమునను వండి।తీసి యల్లపురసము వేసి నూరిన నది బడబానలంబని ప్రణుతి కెక్కె । దుర్వారమైనట్టి సర్వరోగంబుల నిర్మూలనము జేసి నెగడుచుండు । ముదముతో పిప్పలీమూలజలంబున పిప్పలితోనైన ప్రేమమలర । మాషమాత్రంపు సేవ నిశ్శేషము గను । కఠినమౌ శృంఖవాతముల్ కఠినదండ । వాతముల్ బాహుకటి గుల్ఫవాతములను । పక్షజానుధనుర్వాతప్రతతులడచు॥

ఆ॥ శు॥ రసము, కాంతభస్మ, సువర్ణభస్మ, అభ్రకభస్మ, హేమమాక్షికభస్మ, తామ్రభస్మ, శు॥ తాళకము, నీలాంజనము, శు॥ సముద్రపునురుగు, పంచలవణములు, వీనిని సమభాగములుగ గ్రహించి బొమ్మజెముడుపాలతో నూరి భూధరయంత్రమందు ఒకరోజు వండి తీసి అల్లపురసముతో నూరవలయును. మహాబడబానల మనబడును. ఇది సమస్తవ్యాధులను పోగొట్టును. మోడికషాయముతోగాని పిప్పళ్లకషాయముతోగాని మాషపరిమితిగ సేవించినయెడల కఠినమైన శృంఖలావాతము, కఠినమైనదండవాతము, బాహువాతము, కటివాతము, గుల్ఫవాతము, పక్షవాతము, జానువాతము, ధనుర్వాతము, ఇవి నశించును.

మహాబడబానలరసము

శ్లో॥ కాన్తం చ సూతం హరితాలగన్ధే సముద్రఫేనం లవణాని పఞ్చ । నీలాఞ్జనం తుత్థకమేవ రౌప్యభస్మ ప్రవాలాని వరాటకం చ ॥1॥ వైక్రాన్తశమ్బూకసముద్రశుక్తయస్సర్వాణి చైతానిసమానికుర్యాత్ । సూతం భవేద్ద్వాదశకం చ సమ్యక్ స్నుహ్యర్కదుగ్ధేన విమర్దయేచ్చ

॥2॥ దినత్రయం వహ్నిరసైస్తతశ్చ నివేశయేత్తామ్రజసంపుటే తత్ । మృదా చ సంలిప్య రసం పుటే త్రద్రసస్తతస్స్యాద్బడబానలాఖ్యః ॥3॥ తత్పాదభాగేన విషం నియోజ్య కృశానుతోయేన దినం విమర్ద్యమ్ । వాతప్రధానే చ కఫప్రధానే నియోజయేత్ త్ర్యూషణచిత్రయుక్తమ్। దోషత్రయోత్థేఽపి చ సంనిపాతే వాతాధికత్వాదిహ సూతశోక్తిః ॥4॥ శ్లో॥ అగ్నిమాన్ద్యమజీర్ణం చ హ్యతీసారం చ శూలకమ్ । ఆధ్మానం గ్రహణీమామం కుక్షిశూలం మహోదరమ్। నాశయేన్నాత్ర సందేహస్సర్వవ్యాధివినాశకః ॥5॥

ఆ॥ కాంతభస్మ 1 భా, శు॥ రసము 1 భా, శు॥ తాళకము 1 భా, శు॥ గంధకము 1 భా, సముద్రపునురుగు 1 భా, పంచలవణములు 1 భా, నీలాంజనము 1 భా, శు॥ మైలతుత్తము 1 భా, వెండిభస్మ 1 భా, పగడభస్మ 1భా, గవ్వలభస్మ 1 భా, వైక్రాంతభస్మ 1 భా, నత్తగుల్లలభస్మ 1 భా, ముత్యపుచిప్పలభస్మ 1 భా, శు॥రసము 12 భా, వీనిని జెముడుపాలు, జిల్లేడుపాలు, చిత్రమూలరసము, వీనితో ప్రత్యేకముగ మూడేసిరోజులు మర్దించి తామ్రపాత్రసంపుటమునందుంచి పైన మట్టిపూసి పుటము పెట్టి తీసి దానికి నాల్గవవంతు శు॥ నాభిని కలిపి చిత్రమూలరసముతో ఒకరోజు మర్దింపవలయును. ఇది బడబానలరసమని చెప్పబడును. దీనిని త్రికటుకములు, చిత్రమూలము, వీనితో వాతప్రధానమైనట్టియు, కఫప్రధానమైనట్టియు, సంనిపాతములయందు సేవింపవలయును. మూడుదోషములవలన పుట్టిన సంనిపాతమునందుకూడ సేవింపవలయును. సంనిపాతము మూడుదోషములవలనపుట్టినను వానిలో వాతము అధికముగా నుండును గావున దీనిని సేవింపవచ్చును. అగ్నిమాంద్యము, అజీర్ణము, అతిసారము, శూల, కడుపుబ్బరము, గ్రహణి, ఆమము, కడుపునొప్పి, మహోదరము, వీనిని ఇది తప్పక నశింపజేయును. సమస్తవ్యాధులనుకూడ నశింపజేయును.

శూలవిధ్వంసకరసము

శ్లో॥ టఙ్కణం జారితం స్వర్ణం శుల్బం శఙ్ఖం మృతం రసమ్ । దినం చైవార్ద్రకద్రావైర్మర్ద్యం రుద్ధ్వా పుటే పచేత్ ॥1॥ శూలవిధ్వంసకో నామ్నా హ్యసాధ్యం శ్వయథుం జయేత్ । శూలం గుల్మమథార్శాంసి నాశయత్యాశు దేహినామ్ ॥2॥

ఆ॥ పొం॥ వెలిగారము, సువర్ణభస్మ, తామ్రభస్మ, శంఖభస్మ, రసభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి అల్లపురసముతో ఒకరోజు మర్దించి మూకుళ్లయందుంచి పుటము వేయవలయును. ఇది శూలవిధ్వంసకరస మనబడును. దీనిని సేవించినచో అసాధ్యమైన నంజు, శూల, గుల్మము, మూలవ్యాధి, ఇవి నశించును.

శంఖచూడరసము

శ్లో॥ రసాభ్రహేమభస్మాని వైక్రాన్తం సర్వతుల్యకమ్ । సర్వపఞ్చగుణాం శఙ్ఖచూర్ణం శుష్కం విమర్దయేత్ ॥1॥ లేహయేన్మధునా మాషచతుష్కం సానుపానకమ్ । హిక్కాం పఞ్చవిధాం హన్తి ముమూర్షోరపి తత్క్షణాత్ ॥2॥

అ॥ రసభస్మ 1 భా, అభ్రకభస్మ 1 భా, సువర్ణభస్మ 1 భా, వైక్రాంతభస్మ 3 భా, శంఖభస్మ 30 భా, వీనిని పొడిగ నూరవలయును. దీనిని నాలుగుమాషముల పరిమితిగ తేనెతోకలిపి నాకినయెడల మృతినొందుటకు సిద్ధముగనున్నవాని యొక్కయు అయిదువిధములైన ఎక్కిళ్లు వెంటనే హరించును.

పంచామృతరసము

శ్లో॥ భస్మీభూతసువర్ణతారదినకృత్కృష్ణాభ్రసూతైః క్రమాదేతేషాం ఖలు భాగవృద్ధిరపి తత్కృత్వా శుభాం కజ్జలీమ్। నిర్గుణ్డీదశమూలవహ్నిరజనీవ్యోషార్ద్రకాద్యై ర్భావితం । గోలీకృత్య విశోష్య తన్నిగదితః పఞ్చామృతస్యాద్రసః ॥1॥ శ్లో॥ అనేన సదృశః కోఽపి నాస్త్యేవ భువనత్రయే। నిహన్తి సకలాన్రోగాన్భవరోగమివాచ్యుతః। అయం పఞ్చామృతో నృణాం త్రిదశానామివామృతమ్ ॥2॥

అ॥ సువర్ణభస్మ 1 భా, రజతభస్మ 2 భా, తామ్రభస్మ 3 భా, అభ్రకభస్మ 4 భా, రసభస్మ 5 భా, వీనిని మెత్తగ నూరి వావిలి, దశమూలములు, చిత్రమూలము, పసుపు, త్రికటుకములు, అల్లము, వీనియొక్క రసములతో భావన చేసి కుప్పెలను కట్టి ఆరనియ్యవలయును. ఇది పంచామృతరసమని చెప్పబడును. దీనితో సమానమైన మందు మూడులోకములయందును లేదు. విష్ణువు సంసారమనెడి రోగమును హరించు రీతి నిది సకలవ్యాధులను హరించును. దేవతలకు అమృతమువలె మనుజులకు నీ పంచామృతరస ముపకరించును.

కుష్ఠప్రళయరసము

శ్లో॥ మృతం సూతం గన్ధకం చ చూర్ణం కుర్యాచ్చ కజ్జలీమ్।కజ్జల్యాశ్చైవ భాగస్య షోడశాంశం చ తామ్రకమ్ ॥ 1 ॥ ఖల్వమధ్యే వినిక్షిప్య మర్ద్యం చామృతవారిణా । పుటం దేయం సూర్యవర్ణం చన్ద్రవర్ణం చ జాయతే ॥ 2 ॥ ఉదుమ్బరేణ సంయుక్తం కుష్ఠమష్టాదశం జయేత్ । అనుపానవిశేషేణ సర్వరోగవినాశకః ॥ 3 ॥

అ॥ రసభస్మ 1 భా, శు॥ గంధకము 1 భా, వీనిని ఖల్వమందుంచి మెత్తగ నూరి తామ్రభస్మ 1/8 భా, కలిపి తిప్పతీగరసముతో మర్దించి పుటము వేసినయెడల సూర్యచంద్రవర్ణతుల్యంబుగ నుండును. దీనిని మేడిమార్గముతో పుచ్చుకొనినయెడల పదునెనిమిదికుష్ఠములు హరించును. అనుపానవిశేషములతో పుచ్చుకొనినయెడల సమస్తవ్యాధులు హరించును.

కుష్ఠకుఠారరసము

శ్లో॥ శుల్బస్య గగనస్యాపి హేమధాతోరథాపి వై । సమాంశం పిష్టకం కృత్వా హ్యన్ధమూషాని వేశితమ్॥ 1 ॥ నిమ్బపఞ్చాఙ్గసంయుక్తం కుష్ఠాన్ సర్వాన్ వినాశయేత్ । నామ్నా కుష్ఠకుఠారోఽయం శమ్భునా పరికీర్తితః ॥ 2 ॥

అ॥ తామ్రభస్మ 1 భా, అభ్రకభస్మ 1 భా, సువర్ణభస్మ 1 భా, వీనిని నూరి అంధమూషయందుంచి పుటము వేయవలయును. దీనిని పంచనింబములతో సేవించిన యెడల సమస్తకుష్ఠములును నశించును. ఈ కుష్ఠకుఠారరసము శివునిచే చెప్పబడెను.

శూలకుఠారము

శ్లో॥ రసభూతిశ్చాభ్రలోహ కాన్తం నాగం చ వఙ్గకమ్ । ప్రవాలం రజతం తామ్రం వరాటం శఙ్ఖశృఙ్గకే ॥1॥ విషం చ పారదం గన్ధం దరదం తాలకం శిలా । సర్వాన్ సమం వినిక్షిప్య వహ్నిమూలరసేన చ ॥2॥ జమ్బీరార్ద్రరసేనైవ పృథగ్భావ్య మర్దయేద్దినమ్ । ధూమానిర్గమనం చైవ దృఢమృద్వస్త్రలేపనాత్ ॥ 3 ॥ ద్వియామం డోలకాయన్త్రే పాచ్యం వహ్నికషాయకైః । స్వాఙ్గశీతలమాదాయ ఖల్వమధ్యే వినిక్షిపేత్ ॥ 4 ॥ వజ్రివల్ల్యార్ద్రచిత్రైశ్చ త్రిదినం మర్దయేద్దృఢమ్। గులికాన్కారయేచ్చైవ ఛాయాశుష్కాంశ్చ కారయేత్ ॥ 5 ॥ గోఘృతస్యానుపానేన ద్విగుఞ్జం భక్షయేత్సుధీః । అజీర్ణం చారుచిం వాన్తిం గ్రహణీమమ్లపిత్తకమ్ ॥ 6 ॥ కాసం శ్వాసం కఫం చైవ వాతవ్యాధీనశేషతః । అనుపానవిశేషేణ సర్వశూలాన్నివారయేత్ ॥ 7 ॥ తైలం సర్షపమమ్లం చ తక్రమిత్యాది వర్జయేత్ । నామ్నా శూలకుఠారోఽయం రాధానాథప్రకల్పితః ॥ 8 ॥

అ॥ రసభస్మ, అభ్రకభస్మ, లోహభస్మ, కాంతభస్మ, సీసభస్మ, వంగభస్మ, పగడభస్మ, రజతభస్మ, తామ్రభస్మ, గవ్వలభస్మ, శంఖభస్మ, శృంగభస్మ, శు॥ నాభి, శు॥ రసము, శు॥ గంధకము, శు॥ ఇంగిలీకము, శు॥ తాళకము, శు॥ మణిశిల, వీనిని సమభాగములుగ గ్రహించి చిత్రమూలము, నిమ్మకాయలు, అల్లము, వీనియొక్క రసములతో నొక్కొక రోజు మర్దించి పొగపోకుండునట్లుగ మట్టిగుడ్డలతో దృఢ

ముగ చుట్టబడిన డోలాయంత్రమందు చిత్రమూలకషాయముతో రెండుజాములు వండి పాంగశీతలమున తీసి ఖల్వమందుంచి నల్లేరు, అల్లము, చిత్రమూలము, వీనియొక్క రసములతో మూడురోజులు దృఢముగ మర్దించి కుప్పెలను కట్టి నీడను ఎండింపవలయును. దీనిని ఆవునేతితో రెండుగురివిందగింజలపరిమితిగ సేవించినయెడల అజీర్ణము, అరుచి, వాంతి, గ్రహణి, అమ్లపిత్తము, దగ్గు, వగర్పు, కఫవ్యాధులు, వాతవ్యాధులు, ఇవి హరించును. అనుపానవిశేషములతో సేవించినయెడల సమస్తశూలలు హరించును. దీనిని సేవించునప్పుడు నూనె, ఆవ, పులుసు, మజ్జిగ, మొదలగువానిని వర్జింపవలయును. ఇది శూలకుఠార మనబడును. కృష్ణునిచే చెప్పబడినది.

సూతికాభరణము

సీ॥ తాళకంబును నాభి తామ్రము మణిశిల పార్వతీంద్రియ
మును పారదమును । నమృతవంగము లోహమభ్రినాగంబును హేమ
టంకణ కాంతహింగులములు । శుంఠి పిప్పలి మరిచశుద్ధనేపాళముల్
తారభస్మము నీలితప్పిటమును । శంఖతుత్థక్షారజాతీఫలంబులు మత్స్య
కూర్మమయూరమహిషసుకరి । ఛాగశార్దూలంబు శశగోధికలచేదు
సమభాగములు గూర్చి సంఖ్యతోను । ఖల్వంబులోనుంచి ఘనమేఘ
నాదంబు చిత్రార్ద్రజంబీరశ్రీతులసిని। నయిదుదినములు మర్దింప నమృత
మౌను । మాషమాత్రప్రమాణంబు మాత్ర గొనిన। సూతికావాత
సర్వాంగశుష్కవాత । పక్షవాతంబులన్నియు పారిపోను । సూతికా
భరణమిదియు శుభము నిచ్చు॥

అ॥ శు॥ తాళకము, శు॥ నాభి, తామ్రభస్మ, శు॥ మణిశిల, శు॥ గంధకము, శు॥ రసము, శు॥ గరళము, వంగభస్మ, లోహభస్మ, అభ్రకభస్మ, సీసభస్మ, సువర్ణభస్మ, శు॥ వెలిగారము, కాంతభస్మ, శు॥ ఇంగిలీకము, శుంఠి, పిప్పళ్లు, మిరియాలు, శు॥ నేపాళములు, రజతభస్మ, నీలిమందు, శంఖభస్మ, శు॥ మైలతుత్థము, యవక్షారము, జాజికాయలు, చేపచేదు, తాబేలుచేదు, నెమలిచేదు, దున్నపోతుచేదు, మొసలిచేదు, మేకచేదు, పులిచేదు, చెవులపిల్లిచేదు, ఉడుముచేదు, వీనిని సమభాగములుగ గ్రహించి ఖల్వమందుంచి తుంగగడ్డలు, చిత్తికూర, చిత్రమూలము, అల్లము, నిమ్మకాయలు, తులసి, వీనియొక్క రసములతో నైదేసిరోజులు మర్దింపవలయును. ఇది అమృతతుల్యముగ నుండును. దీనిని మాషపరిమితిగ నిచ్చినయెడల సూతికావాతములు, సర్వాంగవాతము, శుష్కవాతము, పక్షవాతము, ఇవి నశించును. ఇది సూతికాభరణ మనబడును. శుభమును చేయును.

సూతికాభరణము (వంటయోగము)

శ్లో॥ మృతాభ్రం హేమ వైక్రాన్తం తీక్ష్ణం తామ్రమ్మృతే
సమమ్ । పారదం గన్ధకం రౌప్యం నాగం వఙ్గం సమం సమమ్ ॥ 1 ॥

సర్వం నిర్గుణ్డికాద్రావైర్మర్దయేత్ఖల్వకే తతః । భృఙ్గీ పునర్నవా పాఠా
చిత్రకం వాసకామృతే ॥ 2 ॥ తులసీ చార్కదుత్తూరే ముణ్డీ జమ్భశ్చ
లాఙ్గలీ । కుమారీ కారవల్లీ చ ద్రవైరేషాం విమర్దయేత్ ॥ 3 ॥ కాచ
కూప్యన్తరే క్షిప్త్వా లిప్త్వా వై వస్త్రమృత్తికామ్ । దినం చ వాలుకా
యన్త్రే పచేన్నిత్యాథ చూర్ణయేత్ ॥4॥ మత్స్యస్య చ వరాహస్య కమ
ఠ్యా మహిషస్య చ। మయూరస్య ఫణేశ్చాపి కుక్కుటచ్ఛాగదన్తినామ్
॥ 5 ॥ గోధికాశ్వకపోతానాం మకరస్య చ పిత్తకైః । భావయేత్సూచికా
గ్రేణ భక్షయేత్సూతికాగదే ॥ 6 ॥ ప్లీహగుల్మోదరం పైత్యం గ్రహణీ
మతిసారకమ్ । ధనుర్వాతం కమ్పవాతం హిక్కాబధిరమూకతాః
॥ 7 ॥ కాసం శ్వాసమపస్మారం విభ్రమం సంనిపాతకాన్ । తత్క్షణేన
నిహన్త్యేతానిచ్ఛాపథ్యం ప్రదాపయేత్ ॥ 8 ॥ నారికేలోదకం దాహే
దధ్యన్నం చ ప్రదాపయేత్ । తృష్ణార్తే శీతలం నీరమిక్షుఖణ్డాని భక్ష
యేత్ । సూతికాభరణం నామ రసోఽయం సర్వరోగజిత్ ॥ 9 ॥

అ॥ అభ్రకభస్మ, సువర్ణభస్మ, వైక్రాంతభస్మ, ఖడ్గలోహభస్మ, తామ్రభస్మ, శు॥ నాభి, శు॥ పాదరసము, శు॥ గంధకము, రజతభస్మ, సీసభస్మ, వంగభస్మ, వీనిని సమభాగములుగ ఖల్వమందుంచి వావిలి, గుంటగలగర, గలిజేరు, చిరుబొద్ది, చిత్రమూలము, అడ్డసరము, తిప్పతీగ, తులసి, జిల్లేడు, ఉమ్మెత్త, బోడసరము, నిమ్మకాయలు, చెన్నచెల్లదుంప, కలబంద, కాకరాకు, వీనియొక్క రసములతో మర్దించి కాచకుప్పెయందుంచి మట్టిచే పూయబడిన వస్త్రముతో చుట్టి వాలుకాయంత్రమందు ఒకరోజు వండి తీసి చూర్ణముచేసి చేప, అడవిపంది, తాబేలు, దున్నపోతు, నెమలి, త్రాచుపాము, కోడి, మేక, ఏనుగు, ఉడుము, గుఱ్ఱము, పావురము, మొసలి, వీనియొక్క పిత్తములతో భావన చేయవలయును. దీనిని సూదికొనకువచ్చినంత యిచ్చినయెడల సూతికావ్యాధులు, ప్లీహవ్యాధి, గుల్మము, ఉదరవ్యాధి, పైత్యవ్యాధులు, గ్రహణి, అతిసారము, ధనుర్వాతము, కంపవాతములు, ఎక్కిళ్లు, చెముడు, మూగ, దగ్గు, వగర్పు, అపస్మారము, భ్రమ, సంనిపాతములు, ఇవి వెంటనే నశించును. దీని నిచ్చునప్పుడు ఇచ్ఛాపథ్యమును చేయింపవలయును. దీని సేవనచే తాపము కలిగినయెడల కొబ్బరికాయనీటిని, పెరుగుతో కూడిన యన్నమును, ఇయ్యవలయును. దప్పిక కలిగినయెడల చల్లనినీటిని, చెరుకుముక్కలను, ఇయ్యవలయును. ఇదిసూతికాభరణ మనబడును. సమస్తరోగములనునశింపజేయును.

లఘుసూతికాభరణము

వ॥ రసభస్మ, గరళము, శు॥ నాభి, తామ్రభస్మ, శు॥ మైలతుత్థము, వీనిని చిత్రమూలరసముతో నూరి చేపచేదుతో భావన చేసి సూదికొనకువచ్చినంత యిచ్చినయెడల సూతికావాతములు, సూతికాజ్వరములు, సంనిపాతములు, వాతవ్యాధులు, శ్లేష్మవ్యాధులు, ఇవి నశించును.

సువర్ణాదిసూతికాభరణము

సీ॥ కనకాభ్రకంబులు గంధకలోహములు నాభియు తామ్రంబు నాగభస్మ। వంగవైక్రాంతముల్ వరపారదంబును సమభాగములుగాను సంతరించి। నిర్గుండి కాకర నింబ పునర్నవ వరభృంగరాజంబు వహ్ని తులసి। యర్కంబు కలుబంద యనువైన ముండియు పొలుపుగా చిరుబొద్ది పొత్తిదుంప। తిప్పతీగయు వీని యొప్పైన రసముల గడుశ్రద్ధతో నూరి కాచకుప్పె। లందు నిడి వండి తీసియు పొందుగాను। చూర్ణమును జేసి కుక్కుటసూకరముల। మహిషశిఖిసర్పసైంధవమనుజచేదు। లరయ జేర్చిన సూతికాభరణ మయ్యె॥

అ॥ సువర్ణభస్మ, అభ్రకభస్మ, శు॥ గంధకము, లోహభస్మ, శు॥ నాభి, తామ్రభస్మ, సీసభస్మ, వంగభస్మ, వైక్రాంతభస్మ, శు॥ రసము, వీనిని సమభాగములుగ గ్రహించి వావిలి, కాకర, నిమ్మకాయలు, గలిజేరు, గుంటగలగర, చిత్రమూలము, తులసి, జిల్లేడు, కలుబంద, బోడసరము, చిరుబొద్ది, పొత్తిదుంప, తిప్పతీగ, వీనియొక్క రసములతో మర్దించి కాచకుప్పెయందుంచి వండి తీసి చూర్ణముచేసి కోడి, అడవిపంది, దున్నపోతు, నెమలి, పాము, గుఱ్ఱము, మనుజుడు, వీనియొక్క చేదులతో నూరినయెడల సూతికాభరణ మనబడును.

అమృతసూతికాభరణము

శ్లో॥ సూతం వజ్రం చ తారం బలికనకయుతం నాగవజ్రిం సమాంశం। భాగం తచ్చాహిఫేనం విషగరళయుతం ధూర్తతోయేన భావ్యః। పిత్తైర్మాయూరమత్స్యాజమహిషజనితైర్దివికే మానుషే వా। నామ్నా సూత్యాశ్చ భరణం మునికథితయుతం ప్రాణినాం జీవితార్థమ్ ॥1॥ శ్లో॥ అనుపానవిశేషేణ దేయం గుఞ్జాప్రమాణతః। సూతికం శూలగుల్మౌ చ తిమిరం పక్షకమ్పకౌ ॥2॥ శ్లైష్మికం వాతికం వ్యాధిం నాశయేదగదోత్తమః। విషజ్వరం సంనిపాతం నానాదోషనివారకః॥3॥

అ॥ శు॥ రసము, వంగభస్మ, రజతభస్మ, శు॥ గంధకము, సువర్ణభస్మ, సీసభస్మ, వజ్రభస్మ, శు॥ నల్లమందు, శు॥ నాభి, గరళము, వీనిని సమభాగములుగ గ్రహించి ఉమ్మెత్తరసముతో భావనచేసి నెమలి, చేప, మేక, దున్నపోతు, వీనియొక్క పిత్తములతో భావన చేయవలయును. ఈ సూతికాభరణము ప్రాణులయొక్క జీవనమునిమిత్తము మునీశ్వరులచే చెప్పబడెను. దీనిని అనుపానవిశేషముతో గురివిందగింజపరిమితిగ సేవించినయెడల సూతికావ్యాధులు, శూల, గుల్మము, తిమిరవాతము, పక్షవాతము, కంపవాతము,

శ్లేష్మవ్యాధులు, వాతవ్యాధులు, విషజ్వరము, సంనిపాతము, సమస్తదోషములు, ఇవి నశించును.

విషసూతికాభరణము

శ్లో॥ పారదాభ్రతారతామ్రగన్ధతాలకం శిలాహాటకప్రవాలహేమమాక్షికం చ మౌక్తికమ్। తీక్ష్ణలోహమశ్మసారకాన్తలోహకమ్బువైక్రాన్తతుత్థనాభకం రసాఞ్జనం సమాంశకమ్ ॥1॥ మర్ద్యమేవ నిత్యనాథవేదితం త్ర్యహః పరం మాషబీజమాత్రకైశ్చ కాచకూపిపూరితమ్। వాలుకాఖ్యయన్త్రకేణ పాచితం దినత్రయం స్వాఙ్గశీతమౌషధం సతుల్యవత్సనాభకమ్ ॥2॥ మర్దయేచ్చ కూర్మబర్హిమకరసర్పపిత్తకైశ్ఛాగమహిషఘృష్టిగోధికుక్కుటాఖ్యపిత్తకైః। దన్తిబీజచిత్రమూలవారిణా చ భావయేత్ సిన్ధువారభృఙ్గజైశ్చ నిమ్బనీరపేషితమ్ ॥3॥ వల్లమాత్రమౌషధం చ సర్వరోగశాన్తయే సూతికాదివాతరోగశ్లేష్మరోగశాన్తయే। సూతికాభరణమేవ మన్త్రిజేన భాషితమ్ ॥4॥

అ॥ శు॥ రసము, అభ్రకభస్మ, రజతభస్మ, తామ్రభస్మ, శు॥ గంధకము, శు॥ తాళకము, శు॥ మణిశిల, సువర్ణభస్మ, పగడభస్మ, హేమమాక్షికభస్మ, ముత్తెకభస్మ, ఖడ్గలోహభస్మ, ఇనుపభస్మ, కాంతభస్మ, శంఖభస్మ, వైక్రాంతభస్మ, శు॥ మైలతుత్థము, శు॥ నాభి, రసాంజనము, వీనిని సమభాగములుగ గ్రహించి మూడురోజులు మర్దించి మినపగింజలపరిమితిగ మాత్రలు చేసి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమునందు మూడురోజులు వండి చల్లారినపిదప తీసి దానికి సమానమగు శు॥ నాభిని కలిపి నూరి తాబేలు, నెమలి, మొసలి, త్రాచుపాము, మేక, దున్నపోతు, అడవిపంది, ఉడుము, కోడి, వీనియొక్క పిత్తములతోడను శు॥ నేపాళపుగింజలు, చిత్రమూలము, వీనియొక్క రసములతోడను భావన చేసి వావిలి, గుంటగలగర, వేపచెక్క, వీనిరసములతో మర్దింపవలయును. దీనిని వల్లపరిమితిగ సేవించినచో సమస్తరోగములు, సూతికావాతము మొదలగు వాతవ్యాధులు, శ్లేష్మరోగములు, ఇవి నశించును. ఈసూతికాభరణము మంత్రిజునిచే చెప్పబడెను.

పాషాణసూతికాభరణము

శ్లో॥ రసం హిఙ్గులతాలే చ కాన్తం కనకమభ్రకే। మాక్షికం కునటీం గన్ధం తామ్రం నేపాలతుత్థకే ॥1॥ సైన్ధవం చాఖుపాషాణం పిప్పలీం మరిచటఙ్కణే। సర్వైస్సమాంశమమృతం మర్దయేచ్చిత్రకామ్బునా ॥2॥ వటికాశ్చ ఘటే రుద్ధ్వా పక్త్వా యామచతుష్టయమ్। స్వాఙ్గశీతలముద్ధృత్య పాదాంశం మరిచామృతే ॥3॥ గరలం చ యథా

లాభం మర్ద్యం మాహిషపిత్తకైః । సూచికాగ్రప్రవృత్తం తు జిహ్వా మధ్యే ప్రదాపయేత్ ॥ 4 ॥ సంనిపాతం మహాఘోరం శీఘ్రం జయతి నిశ్చయమ్। సర్వాఙ్గవ్యాపకం వాతం సూతికారోగమేవ చ ॥5॥ ఏతజ్జనితతాపే తు స్నాతవ్యం స్వేచ్ఛయా జలైః । నారికేళజలం దద్యాత్ శీతం చన్దనలేపనమ్ ॥ 6 ॥ ఇక్షుఖణ్డఫలైర్భక్ష్యం తక్రభక్తం యథేప్సితమ్ । బ్రహ్మాస్త్రరసవిఖ్యాతం సూతికాభరణనామకమ్ ॥ 7 ॥

అ॥ శు॥ రసము 1 భా, శు॥ ఇంగిలీకము 1 భా, శు॥ తాళకము 1 భా, కాంత భస్మ 1 భా, సువర్ణభస్మ 1 భా, అభ్రకభస్మ 1 భా, మాక్షికభస్మ 1 భా, శు॥ మణిశిల 1 భా, శు॥ గంధకము 1 భా, తామ్రభస్మ 1 భా, శు॥ నేపాళము 1 భా, శు॥ మైలతుత్థము 1 భా, సైంధవలవణము 1 భా, శు॥ ఉల్లిపాషాణము 1 భా, పిప్పళ్లు 1 భా, మిరియాలు 1 భా, శు॥ టంకణము 1 భా, శు॥ నాభి 17 భా, వీనిని చిత్రమూలరసముతో మర్దించి మాత్రలు చేసి కుండయందుంచి పైన మూకుడుమూసి సంధిబంధనము చేసి నాలుగుజాములు వండి చల్లారినపిదప తీసి మిరియాలు, శు॥ నాభి, వీని నామందును నాల్గవవంతుగను గరళమును తగురీతిగను కలిపి గేదెపిత్తముతో మర్దింపవలయును. దీనిని సూదికొనకు వచ్చునంతగ గ్రహించి నాలుకమధ్యయందుంచిన యెడల మహాఘోరమైనసంనిపాతము, సర్వాంగవాతము, సూతికారోగములు, ఇవి వెంటనే హరించును. దీనిసేవనచే తాపము కలిగినయెడల జలముతో ఇష్టానుసారముగ స్నానము చేయింపవలయును. చల్లనికొబ్బరికాయనీటిని ఇవ్వవలయును. మంచి గంధమును పూయవలయును. చెరుకుముక్కలను, ద్రాక్షపండ్లుమొదలగు పండ్లను, మజ్జిగతోకూడిన అన్నమును, ఇష్టానుసారముగ నియ్యవలయును. ఈ సూతికాభరణమునకు బ్రహ్మాస్త్రరసమనెడి పేరుకూడ కలదు.

రసామృతరసము

ఉ॥ నాగము తారతామ్రములు నాభియు మాక్షికదంతిబీజముల్ । బాగుగ నింగిలీకమును వంగబలీరసముల్ సమానముల్ । గాగని శృంగవేరమున గట్టిగ నూరియు సేపజేసినన్ । వేగమె సంనిపాతములు వెండియు వాతములన్నిటిన్ మహా। రోగములన్ హరించు నిది రూఢి రసామృత మందు రచ్యతా॥

అ॥ సీసభస్మ, రజతభస్మ, తామ్రభస్మ, శు॥ నాభి, మాక్షికభస్మ, శు॥ నేపాల పువిత్తులు, శు॥ ఇంగిలీకము, వంగభస్మ, శు॥ గంధకము, శు॥ రసము, వీనిని సమభాగములుగ గ్రహించి అల్లపురసముతో దృఢముగ మర్దింపవలయును. దీనిని సేవించిన యెడల సంనిపాతములు, వాతవ్యాధులు, మహారోగములు, ఇవి వెంటనే రూఢిగ హరించును. ఇది రసామృత మనబడును.

ప్లీహాంతకరసము

శ్లో॥ హతశుల్బం చ తారం చ గగనాయసమాక్షికమ్ । దరదం శఙ్ఖకం సూతం గన్ధకం నవమం తథా ॥1॥ గుగ్గులుర్వ్యోషరాస్నే వై చేన్ద్రవారుణకం తథా । త్రిఫలా కటుకా దన్తీ దేవదారు చ సైన్ధవమ్ ॥ 2 ॥ త్రివృతం చ యవక్షారం వాతారితైలమర్దితమ్ । అష్టోదరాణి పాణ్డుత్వమానాహం విషమజ్వరమ్ ॥3॥ అజీర్ణమమ్లపిత్తం చ కఫం వై సర్వశూలకమ్ । కాసం శ్వాసం చ శోఫం చ సర్వమాశు వ్యపోహతి ॥4॥ ప్లీహాన్తకరసో నామ ప్లీహోదరవినాశకః । యకృద్వ్యాధిం హరేచ్చైవ మలబన్ధం తథైవ చ ॥5॥

అ॥ తామ్రభస్మ, రజతభస్మ, అభ్రకభస్మ, లోహభస్మ, ముత్యభస్మ, శు॥ ఇంగిలీకము, శంఖభస్మ, శు॥ రసము, శు॥ గంధకము, శు॥ మహిషాక్షిగుగ్గులు, త్రికటుకములు, సన్నరాష్ట్రము, చేదుపుచ్చకాయ, త్రిఫలములు, కటుకరోహిణి, శు॥ నేపాళములు, దేవదారు, సైంధవలవణము, తెగడ, యవక్షారము, వీనిని సమభాగములుగ గ్రహించి ఆముదముతో మర్దింపవలయును. దీనిని సేవించినయెడల ఎనిమిదివిధములగు ఉదరములు, పాండువు, ఆనాహము, విషమజ్వరము, అజీర్ణము, ఆమ్లపిత్తము, కఫవ్యాధులు, సమస్తశూలలు, కాస, శ్వాస, నంజు, ప్లీహోదరము, యకృద్వ్యాధులు, విరేచనబద్ధకము, ఇవి వెంటనే హరించును. ఇది ప్లీహాంతకరస మనబడును.

గ్రహణీకుఠారరసము

శ్లో॥ రసగన్ధకయోశ్చాపి కర్షమేకం సుశోధితమ్ । ద్వయోః కజ్జలికాం కృత్వా హాటకం షోడశాంశకమ్ ॥ 1 ॥ లవఙ్గం నిమ్బపత్రం చ జాతీకోశఫలే తథా । ఏతేషాం కర్షచూర్ణేన సూక్ష్మేణాలాం చైవ మేలయేత్ ॥ 2 ॥ ముక్తాగృహే చ సంస్థాప్య పుటపాకేన సాధయేత్। గుఞ్జాపఞ్చప్రమాణేన ప్రత్యహం భక్షయేన్నరః ॥3॥ సూతికాగ్రహణీరోగం హరత్యేష సునిశ్చితః । దుర్వారం గ్రహణీరోగం చామశూలం చ నాశయేత్ ॥4॥ అర్శోఘ్నో దీపకశ్చైవ బలపుష్టిప్రసాదకః । కాసశ్వాసాతిసారఘ్నో వీర్యవృద్ధికరః పరమ్ । సంసారలోకరక్షార్థమేవం రుద్రేణ భాషితః ॥ 5 ॥

అ॥ శు॥ రసము 1 కర్షము, శు॥ గంధకము 1 క, వీనిని కజ్జలిచేసి సువర్ణభస్మ 1/16 క, లవంగములు 1 క, వేపాకు 1 క, జాపత్రి 1 క, జాజికాయలు 1 క, చిన్న

ఏలకులు 1 క, వీనిని కలిపి ముత్యపుచిప్పలయందుంచి పుటపాకము చేయవలయును. దీనిని ఆయిదుగురివిందగింజలపరిమితిగ ప్రతిదినమందును సేవించినయెడల సూతికాస్త్రీయొక్క గ్రహణీరోగము, కఠినమైన గ్రహణీరోగము, ఆమశూల, అర్శస్సు, కాస, శ్వాస, అతిసారము, ఇవి హరించును. ఇది అగ్నిదీప్తి, బలము, శరీరపుష్టి, వీర్యవృద్ధి, వీనిని చేయును. సంసారములను రక్షించునిమిత్తము ఈశ్వరునిచే చెప్పబడినది.

శూలాంతకరసము

శ్లో॥ టఙ్కణం హోదిణం శృఙ్గం స్వర్ణం గన్ధం మృతం రసమ్ । దినైకమార్ద్రకద్రావైర్మర్ద్యం రుద్ధ్వా పుటే పచేత్ ॥1॥ శూలాన్తకరసో హ్యస్య మాషైకం మధుసర్పిషా । సైన్ధవం జీరకం హిఙ్గు మధ్వాజ్యం చ లిహేదను ॥2॥ సర్వశూలహరః ఖ్యాతో యామమాత్రాన్న సంశయః। అజీర్ణం పాకశూలం చ వాతశూలం హరేత్తథా । ఆమాతిసారం గ్రహణీమగ్నిమాన్ద్యమరోచకమ్ ॥ 3 ॥

అ॥ శు॥ వెలిగారము, లేడికొమ్ముభస్మ, సువర్ణభస్మ, శు॥ గంధకము, రసభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి అల్లపురసముతో నొకరోజు మర్దించి మూకుళ్లయందుంచి సంధిబంధనము చేసి పుటము వేయవలయును. ఇది శూలాంతకరసమని చెప్పబడును. దీనిని తేనె, నెయ్యి, వీనితో మాషపరిమితిగ సేవించి వెంటనే సైంధవలవణము, జీలకర్ర, శు॥ ఇంగువ, తేనె, నెయ్యి, వీనిని పుచ్చుకొనినయెడల సమస్తశూలలును ఒక జాములో నిశ్చయముగ హరించును. అజీర్ణము, పరిణామశూల, వాతశూల, ఆమము, అతిసారము, గ్రహణి, అగ్నిమాంద్యము, అరుచి, ఇవికూడ హరించును.

మహాశూలాంతకరసము

శ్లో॥ టఙ్కణం శృఙ్గకం గన్ధం సువర్ణం తామ్రకం పృథక్।ఏకద్విత్రిచతుఃపఞ్చ క్రమాద్వై భస్మసూతకమ్ ॥1॥ చాఙ్గేర్యాశ్చ ద్రవైర్మర్ద్యం దినైకం గోలకీకృతమ్।గన్ధకం తామ్రపర్ణ్యాథ గోలకాంశం ప్రమర్దయేత్ ॥ 2 ॥ గోలకం లేపయేత్తేన తతో వస్త్రేణ వేష్టయేత్। వాలుకాపూరితే భాణ్డే క్షిప్త్వా పాచ్యం మృగాఙ్కవత్ ॥3॥ ఉద్ధృత్య చూర్ణయేత్ శ్లక్ష్ణం శూలాన్తకరసోత్తమః । మృగాఙ్కవత్ క్షయం హన్తి తద్వన్మాత్రానుసారతః ॥4॥ మహాశూలాన్హరేచ్చైవ శూలా వాతజపాకజా।ఆమజోదరజా శూలా సర్వవ్యాధిహరస్తథా ॥ 5 ॥

అ॥ శు॥ వెలిగారము 1 భా, శృంగభస్మ 2 భా, శు॥ గంధకము 3 భా, సువర్ణభస్మ 4 భా, తామ్రభస్మ 5 భా, రసభస్మ 6 భా, వీనిని పులిచింతరసముతో నొకరోజు మర్దించి ఉండచేసి ఆయుండతో సమానమగు శు॥ గంధకమును తామ్రపర్ణి

రసముతో మర్దించి ఉండకు పూసి బట్టతో చుట్టి ఇసుకతో నింపబడిన కుండయందుంచి మృగాంకరసమువలె వండి తీసి మెత్తగ చూర్ణము చేయవలయును. ఇది శూలాంతకరసమని చెప్పబడును. మృగాంకరసమువలె నిది క్షయను హరించును. మాత్రాభేదముచే మహాశూలలు, వాతశూల, పరిణామశూల, ఆమశూల, ఉదరశూల, సమస్తవ్యాధులు, వీనిని హరింపచేయును.

గ్రహణీరిపురసము

శ్లో॥ ముక్తా సువర్ణం రసగన్ధటఙ్కణాశ్చాభ్రం కపర్దోఽమృతమేవ తుల్యాః। సర్వైస్సమం శఙ్ఖకచూర్ణమత్ర ఖల్వే చ భావ్యోఽతివిషాద్రవేణ ॥1॥ గోలం చ కృత్వా మృదుకర్పటస్థం సంపాచ్య భాణ్డే దివసార్ధకం చ । సర్వాఙ్గశీతో రస ఏష భావ్యో ధత్తూరవాసాహిశిఖద్రవైశ్చ ॥2॥ లోహస్య పాత్రే పరిభావితం చ సిద్ధో భవేత్సంగ్రహణీకవాటః। వాతోత్తరాయాం మరిచాజ్యయుక్తః పిత్తోత్తరాయాం మధుపిప్పలీభిః ॥3॥ కఫోత్తరాయాం విజయారసేన కటుత్రయేణాజ్యయుతో గ్రహణ్యామ్। క్షయే జ్వరే చార్శసి షడ్భగన్దరే చామాతిసారారుచిపీనసేషు। మేహే చ కృచ్ఛ్రే గతధాతునష్టే గుఞ్జాద్వయం చాస్య మహామయఘ్నమ్ ॥4॥

అ॥ ముత్యభస్మ 1 భా, సువర్ణభస్మ 1 భా, శు॥ రసము 1 భా, శు॥గంధకము 1 భా, శు॥ టంకణము 1 భా, అభ్రకభస్మ 1 భా, గవ్వలభస్మ 1 భా, శు॥నాభి 1భా, శంఖభస్మ 8 భా, వీనిని ఖల్వమందుంచి అతివసకషాయముతో భావనచేసి ఉండగచేసి పలుచనిమూకుడునందుంచి కుండయందుంచి ఒకటిన్నరరోజు వండి స్వాంగశీతలమున తీసి ఉమ్మెత్త, నేలతాడి, చిత్రమూలము, వీనియొక్క రసములతో లోహపాత్రయందు భావన చేసినయెడల తయారగును. దీనిని వాతప్రధానమైన గ్రహణీవ్యాధియందు మిరియాలు నెయ్యి వీనితోడను, పిత్తప్రధానమైన గ్రహణీవ్యాధియందు తేనె పిప్పళ్ళు వీనితోడను, కఫప్రధానమైన గ్రహణీవ్యాధియందు గంజాయాకు రసము త్రికటుకములు నెయ్యి వీనితోడను, సేవింపవలయును. క్షయ, జ్వరము, అర్శస్సు, ఆరువిధములగు భగందరములు, ఆమదోషము, అతిసారము, అరుచి, జలుబు, ప్రమేహము, మూత్రకృచ్ఛ్రము, వీర్యనష్టము, వీనియందు రెండుగురివిందగింజలపరిమితిగ నియ్యవలయును. ఇది గొప్పవ్యాధులనుకూడ నశింపజేయును.

రసాయనరసము

శ్లో॥ రసం భస్మీకృతం తోలం గన్ధకం శోధితం సమమ్। లోహం కర్షద్వయం తామ్రమర్ధతోలకసంయుతమ్ ॥1॥సువర్ణం జారితం దద్యాచ్ఛాణార్ధం సువిచక్షణః। అభ్రం కర్షద్వయం దద్యాచ్ఛాణార్ధం చన్ద్రి

చూర్ణకమ్ ॥2॥ శ్యామాబీజం వరీం చైవ బలామతిబలాం తథా । ఏలాం చ దేవపుష్పం చ శాణమానం వినిక్షిపేత్ ॥3॥ జలేన వటకాన్కృత్వా గుఞ్జామాత్రం ప్రదాపయేత్ । సేవనాదస్య కన్దర్పరూపో భవతి మానవః ॥4॥ సహస్రం యాతి నారీణాముత్సాహో జాయతేఽధికః । నిత్యం స్త్రీసేవనాద్యస్తు క్షీణశుక్రో భవేన్నరః ॥5॥ మహాశుక్రో భవేత్సోఽపి సేవనాదస్య నాన్యథా । మహాబలో మహాబుద్ధిర్జాయతే నాత్ర సంశయః ॥6॥ కార్శ్యకారశ్చ స్థూలానాం కృశానాం పుష్టికారకః । రసో వినాశయేత్సర్వా రుజస్సప్తాహభక్షణాత్ । రసాయనరసో నామ శ్రేష్ఠం చైవ రసాయనమ్ ॥7॥

అ॥ రసభస్మ 1 తులము, శు॥ గంధకము 1 తు, లోహభస్మ 2 కర్షములు, తామ్రభస్మ ½ తులము, సువర్ణభస్మ ½ శాణము, అభ్రకభస్మ 2 కర్షములు, పచ్చకర్పూరము ½ శాణము, దూలగొండివిత్తులు 1 శా, పిల్లిపీచర 1 శా, చిన్నముత్తవపులగము 1 శా, పెద్దముత్తవపులగము 1 శా, ఏలకులు 1 శా, లవంగములు 1 శా, వీనిని జలముతో నూరి కుప్పెలు కట్టవలయును దీనిని గురివిందగింజపరిమితిగ సేవించినయెడల మన్మథరూపముకలవాడై వెయ్యిమంది స్త్రీలను రమించును. అధికమగు ఉత్సాహము కలవాడగును. నిత్యము స్త్రీలను రమించుటచే క్షీణించిన శుక్రముకలవాడుకూడ దీనిని సేవించుటచేతనే అధికమగు శుక్రముకలవాడగును. దీనిని సేవించుటచే అధికమగు బలమును, అధికమగు జ్ఞానమును, కలుగును. ఇది స్థూలురను కృశింపజేయును. కృశించినవారిని పుష్టివంతులుగ చేయును. దీనిని ఏడురోజులు సేవించినయెడల సమస్తవ్యాధులు నశించును. ఇది రసాయనరస మనబడును. శ్రేష్ఠమైన రసాయనము.

మేహఖండనరసము

శ్లో॥ మృతసూతాభ్రకే నాగం స్వర్ణం తుల్యం ప్రకల్పయేత్ । మహానిమ్బస్య చూర్ణం తు చతుర్భిస్సమమాహరేత్ ॥1॥ మధునా లేహయేన్మాషం లాలామేహప్రశాన్తయే । సక్షౌద్రరజనీచూర్ణం లేహ్యం నిష్కద్వయం తథా । అసాధ్యం నాశయేన్మేహం మేహఖణ్డనకో రసః ॥2॥

అ॥ రసభస్మ 1 భా, అభ్రకభస్మ 1 భా, సీసభస్మ 1 భా, సువర్ణభస్మ 1 భా, పంచనింబచూర్ణము 4 భా, వీనిని తేనెతో మాషపరిమితిగ పుచ్చుకొని వెంటనే రెండునిష్కముల పరిమితికల పసుపుచూర్ణమును తేనెతో పుచ్చుకొనినయెడల లాలామేహము నశించును. ఈ మేహఖండనరసము అసాధ్యములైన మేహవ్యాధులనుకూడ నశింపజేయును.

మూత్రకృచ్ఛ్రాంతకరసము

శ్లో॥ పారదాభ్రకవైక్రాన్తహేమకాన్తాని గన్ధకమ్ । మౌక్తికం విద్రుమం చైవ ప్రత్యేకం స్యాత్సమం సమమ్ ॥1॥ జమ్బీరద్రవేణ సంమర్ద్య మూషాయాం సన్నిరోధయేత్ । పఞ్చవింశతిసంఖ్యాకైః పుటం దత్వా విచూర్ణయేత్ ॥2॥ మాషమాత్రం రసం దద్యాన్నవనీతసితాయుతమ్ । మూత్రకృచ్ఛ్రాశ్మరీమేహవాతపిత్తకఫామయాన్ । క్షయానఖిలరోగాంశ్చ నాశయేన్నాత్ర సంశయః ॥3॥

అ॥ శు॥ రసము, అభ్రకభస్మ, వైక్రాంతభస్మ, సువర్ణభస్మ, కాంతభస్మ, శు॥ గంధకము, ముత్యభస్మ, పగడభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి నిమ్మకాయల రసముతో మర్దించి మూసయందుంచి సంధిబంధనము చేసి యిరువదియైదుపిడకలతో పుటము వేసి తీసి చూర్ణము చేయవలయును. దీనిని వెన్న, పంచదార, వీనితో మాషపరిమితిగ నిచ్చినయెడల మూత్రకృచ్ఛ్రము, అశ్మరి, మేహవ్యాధి, వాతవ్యాధులు, పిత్తవ్యాధులు, కఫవ్యాధులు, క్షయ, సమస్తవ్యాధులు, ఇవి నిశ్చయముగ నశించును.

కాలకూటరసము

శ్లో॥ రుద్రసంఖ్యామృతం చైవ త్రిభాగం సూతమేవ చ । గన్ధకం పఞ్చభాగం చ శిలాయా ఋతుభాగకమ్ ॥1॥ తామ్రభస్మ చతుర్భాగమృషిభాగం చ టఙ్కణమ్ । తాలకం నవభాగం చ వహ్నిమూలం తథైవ చ ॥2॥ త్రిఫలా చ త్రికటుకం దశ ద్వాదశకం తథా । హిఙ్గుభాగైకసంఖ్యాకముగ్రగన్ధా తథైవ చ ॥3॥ ఏవం ఖల్వే చ సంస్థాప్య హ్యార్ద్రకం వహ్నిమూలకమ్ । జమ్బీరం లశునం చైవ శార్ఙ్గీ శిగ్ర్వర్కమూలకమ్ ॥4॥ లాఙ్గలీ హంసపాదీ చ సిన్ధువారదలాని చ । అఙ్కోలశిగ్రుమూలాని చైభిర్యామం పృథక్పృథక్ ॥5॥ పఞ్చకోలకషాయేణ పఞ్చమూలేన మర్దయేత్ । గుఞ్జామాత్రాం వటీం లబ్ధ్వా శృఙ్గవేరం పిబేదను ॥6॥ అసాధ్యం సన్నిపాతం చ సర్వజ్వరహరం పరమ్ । సన్నిపాతకులం చైవ సప్తదోషాన్వినాశయేత్ ॥7॥ స్నానం కుర్యాత్ప్రయత్నేన శ్రీగన్ధం లేపమాచరేత్ । పథ్యం దధ్యోదనం చైవ ఖర్జూరాదిఫలాన్యపి ॥8॥ తామ్బూలచర్వణం కుర్యాత్క్రమేణైవం సమాచరేత్ । కాలకూటరసో నామ్నా శఙ్కరేణైవ భాషితః । భిషగ్వరైః కృతశ్చైవ రోగాణాం కులనాశకృత్ ॥9॥

అ॥ శు॥ నాభి 11 భా, శు॥ పాదరసము 3 భా, శు॥ గంధకము 5 భా, శు॥ మణిశిల 6 భా, తామ్రభస్మ 4 భా, శు॥ టంకణము 7 భా, శు॥ తాళకము 9 భా, చిత్రమూలము 9 భా, త్రిఫలములు 10 భా, త్రికటుకములు 12 భా, శు॥ ఇంగువ 1 భా, వస 1భా, వీనిని ఖల్వమందుంచి అల్లము, చిత్రమూలము, నిమ్మకాయలు, వెల్లుల్లి, బండిగురివింద, కొఱుమునగ, జిల్లేడువేళ్లు, చెన్నచర్లగడ్డ, హంసపాది, వావిలి, తమలపాకులు, ఊడుగ, మునగవేళ్లు, వీనియొక్క రసములతోడను పంచకోలకషాయముతోడను పంచమూలకషాయముతోడను ఒక్కొకజాము మర్దింపవలయును. దీనిని గురివిందగింజపరిమితికల మాత్రను చేసి అల్లపురసముతో సేవించినయెడల అసాధ్యమైన సంనిపాతము, సమస్తజ్వరములు, సంనిపాతసముదాయములు, సప్తదోషములు, ఇవి హరించును. దీనిని సేవించునప్పుడు స్నానము, చందనలేపనము, పెరుగుతోకూడిన యన్నమును భుజించుట, ఖర్జూరపుపండ్లుమొదలగు పండ్లను భుజించుట, తాంబూలమును వేసికొనుట, వీని నాచరింపవలయును. ఇది కాలకూటరస మనబడును. ఈశ్వరునిచే చెప్పబడినది. దీనిని వైద్యులు చేసి యుపయోగించినయెడల సమస్తవ్యాధులు నశించును.

అమృతకాలకూటరసము

శ్లో॥ సూతం సర్వవిషం హేమ తారం తామ్రం చ పిత్తలమ్। నాగవఙ్గే మృతం కాన్తం మాక్షికం మౌక్తికం శిలా ॥1॥ పాషాణత్రితయం చైవ గన్ధకం మ్లేచ్ఛటఙ్కణౌ । కాంస్యం తీక్ష్ణం చ వైక్రాన్తం తుత్థకం వటభూషణమ్ ॥2॥ ఏతాని సమభాగాని సూక్ష్మచూర్ణాని కారయేత్ । సర్వస్యార్ధం వత్సనాభం నిక్షిపేన్మతిమాన్భిషక్ ॥3॥ మత్స్యమాహిషమాయూరవారాహచ్ఛాగసమ్భవైః। ఇత్యేవం పఞ్చపిత్తైశ్చ దినైకైకం విమర్దయేత్ ॥4॥ అర్కశిగ్రుకసారేణ వహ్నిధుత్తూరలాఙ్గలీ । నిర్గుణ్డీ భృఙ్గముణ్డ్యౌ చ త్రిపాదీ నాగవల్లికా ॥5॥ మాతులుఙ్గామృతే చైవ మాలూరశ్చతురఙ్గులః । కరవీరాన్ఖమన్థే చ రావణో బహుపుత్రికా ॥6॥ ఏతైశ్చ క్రమమర్ద్యం చ మర్దితం త్వథ శోషితమ్ । ఫణిపిత్తైః పునర్భావ్యం ముద్గద్వయపరిమాణకమ్ ॥7॥ ఆర్ద్రకస్య రసేనైవ సంనిపాతం నిహన్తి చ। శ్లేష్మజాన్వివిధాన్వ్యాధీన్వాతవ్యాధీం స్తథైవ చ ॥8॥ తత్క్షణేన నివర్తన్తే రసస్యాస్య ప్రభావతః। రసతాపే తు కర్తవ్యం భోజనం తదనన్తరమ్ ॥9॥ ఉశీరవ్యజనైర్వాయుర్దేయశ్చోదకశీతలైః । కాలకూటరసో నామ విష్ణునా నిర్మితః పురా ॥10॥

అ॥ శు॥ రసము 1 భా, గరళము 1 భా, సువర్ణభస్మ 1 భా, రజతభస్మ 1భా, తామ్రభస్మ 1 భా, ఇత్తడిభస్మ 1 భా, సీసభస్మ 1భా, వంగభస్మ 1 భా, కాంతభస్మ 1 భా, మాక్షికభస్మ 1 భా, ముత్యభస్మ 1 భా, శు॥ మణిశిల 1 భా, శు॥ గౌరీపాషాణము శు॥ దొడ్డిపాషాణము శు॥ ఉల్లిపాషాణము ఇవి 1 భా, శు॥ గంధకము 1 భా, శు॥ ఇంగిలీకము 1 భా, శు॥ టంకణము 1 భా, కంచుభస్మ 1 భా, లోహభస్మ 1 భా, వైక్రాంతభస్మ 1 భా, శు॥ మైలతుత్థము 1 భా, శు॥ తాళకము 1 భా, శు॥నాభి 10½ భా, వీనిని మెత్తగనూరి చేప, దున్నపోతు, నెమలి, అడవిపంది, మేక, వీనియొక్క పిత్తములతో నొక్కొకరోజు మర్దించి జిల్లేడు, మునగవేళ్లు, చిత్రమూలము, ఉమ్మెత్త, లాంగలి (పొత్తి) ముంప, వావిలి, గుంటగలగర, బోడసరము, హంసపాది, తమలపాకులు, మాదీఫలము, తిప్పతీగ, మారేడు, రేల, గన్నేరు, నెల్లి, పెగ్గుమ్ముడు, వాకుడు, వీనియొక్క రసములతో క్రమముగ మర్దించి ఎండించి పాముపిత్తముతో మరల భావనచేయవలయును. దీనిని అల్లపురసముతో రెండుపెసరగింజలపరిమితిగ నిచ్చినయెడల సంనిపాతము, సమస్తశ్లేష్మవ్యాధులు, సమస్తవాతవ్యాధులు, ఇవి దీనియొక్క ప్రభావమువలన వెంటనే హరించును. ఇది తాపమును కలిగించినయెడల భోజనమును పెట్టి పిదప నీళ్లుచల్లబడి చల్లగనున్న వట్టివేళ్లవిసనకర్రలచే విసరవలయును. ఈ కాలకూటరసము విష్ణువుచే పూర్వమందు చెప్పబడినది.

మహాకాలకూటరసము

శ్లో॥ తాలకం గన్ధకం సూతం శిలా టఙ్కణమాక్షికే । దరదం లోహభూతిశ్చ మౌక్తికం చ ఫణేర్విషమ్ ॥ 1 ॥ హిరణ్యం తారతామ్రే చ సర్వస్మాద్ద్విగుణం విషమ్ । మాతులుఙ్గరసైర్మర్ద్యం జమ్బీరస్వరసేన చ ॥ 2 ॥ కాలాహిపిత్తైస్సంభావ్యం దినాని త్రీణి మర్దయేత్ । గుఞ్జామాత్రప్రమాణేన హ్యనుపానవిశేషతః ॥ 3 ॥ దోషజ్వరం విషం హన్తి దాహతాపనివారకః । కాలకూటరసో నామ సోమనాథవినిర్మితః ॥ 4 ॥

అ॥ శు॥ తాళకము 1 భా, శు॥ గంధకము 1 భా, శు॥ రసము 1 భా, శు॥ మణిశిల 1 భా, శు॥ టంకణము 1 భా, మాక్షికభస్మ 1 భా, శు॥ ఇంగిలీకము 1 భా, లోహభస్మ 1 భా, ముత్యభస్మ 1 భా, త్రాచుపామువిషము 1 భా, సువర్ణభస్మ 1 భా, రజతభస్మ 1 భా, తామ్రభస్మ 1 భా, శు॥ నాభి 26 భా, వీనిని మాదీఫలము, నిమ్మకాయ, వీనియొక్క రసములతో మర్దించి నల్లత్రాచుపాముయొక్క పిత్తముతో భావన చేసి మూడుదినములు మర్దింపవలయును. దీనిని అనుపానవిశేషములతో నొకగురివిందగింజపరిమితిగ నిచ్చినయెడల దోషజ్వరము, విషజ్వరము, శరీరము మంట, తాపము, ఇవి నశించును. ఈకాలకూటరసము సోమనాథునిచే చెప్పబడినది.

మౌక్తికాదికాలకూటరసము

శ్లో॥ మౌక్తికం చ రసం చైవ శిలా గన్ధకతాలకే । కఙ్కుష్ఠం

చ విషం హేమ కృష్ణసర్పవిషం సమమ్ ॥1॥ తీక్ష్ణం తారం చ తామ్రం చ నాగభస్మసమన్వితమ్ । ఏతత్సమాంశం మతిమానర్కక్షీరేణ పేషయేత్ ॥ 2 ॥ మత్స్యమాహిషమాయూరవారాహచ్ఛాగపన్నగాః । పిత్తైర్భావితమేతేషాం దినమేకం పృథక్ పృథక్ ॥ 3 ॥ కాలకూటరసో నామ ముద్గమాత్రం ప్రయోజయేత్ । దారుణే సంనిపాతే చ తరుణజ్వరనాశకః । అనుపానవిశేషేణ సర్వరోగహరః పరమ్ ॥ 4 ॥

ఆ॥ ముత్యభస్మ, రసభస్మ, శు॥ మణిశిల, శు॥ గంధకము, శు॥ తాళకము, కంకుష్ఠము, శు॥ నాభి, సువర్ణభస్మ, నల్లత్రాచుపాము విషము, ఖర్పలోహభస్మ, రజతభస్మ, తామ్రభస్మ, సీసభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి జిల్లేడుపాలతో నూరి చేప, దున్నపోతు, నెమలి, అడవిపంది, మేక, పాము, వీనియొక్క పిత్తములతో నొక్కొకరోజు భావన చేయవలయును. ఈ కాలకూటరసమును పెసరగింజ పరిమితిగ నిచ్చినయెడల దారుణమైన సంనిపాతము, తరుణజ్వరము, ఇవి హరించును. అనుపానవిశేషములతో నిది సర్వరోగములను హరించును.

పాషాణకాలకూటరసము

శ్లో॥ సువర్ణం పారదం చైవ హ్యష్టలోహం చ గన్ధకమ్ । సర్వైశ్చాపి సమాయుక్తం హ్యష్టభాగం హాలాహలమ్ ॥ 1 ॥ మనశ్శిలా ద్వాదశ వై గరలం సూతతుల్యకమ్ । తాలకం రసకం చైవ పాషాణత్రితయం తథా ॥ 2 ॥ హిఙ్గులం చ ద్వాదశ వై తత్తుల్యం మాక్షికం తథా । శిగ్ర్వగ్నివరుణైశ్చైవ న్యగ్రోధాదిగణేన చ ॥ 3 ॥ దశమూలకషాయేణ మర్ద్యం మర్ద్యం పునః పునః । కాచకూప్యాం వినిక్షిప్య వాలుకాయాం చ యామకమ్ ॥ 4 ॥ పక్త్వా శీతలముద్ధృత్య ఖల్వమధ్యే వినిక్షిపేత్ । జమ్బీరవారుణైర్నీల్యా కారవేల్లేన భావితమ్ ॥5॥ మత్స్యమాహిషమాయూరవారాహచ్ఛాగపన్నగాః । పారావతకపోతౌ చ గృధ్రమార్జాలకచ్ఛపాః ॥ 6 ॥ ఏతేషాం పిత్తకైర్భావ్యం యామం యామం పృథక్పృథక్ । ముద్గమాత్రప్రమాణేన హ్యనుపానవిశేషతః ॥ 7 ॥ సంనిపాతాన్మహాఘోరాన్ శ్లేష్మవ్యాధీంస్తథైవ చ । వాతవ్యాధీంస్తథా హన్యాన్నాత్ర కార్యా విచారణా ॥8॥ రసతాపే తు కర్తవ్యం భోజనం తదనన్తరమ్ । ఉశీరవ్యజనైర్వాయుర్దేయశ్చోదకశీతలైః ॥9॥ కాలకూటరసో నామ కాలకూటప్రకాశితః । ఉమాశఙ్కరసంవాదే విష్ణునా కథితః పురా ॥10॥

ఆ॥ సువర్ణభస్మ 1 భా, శు॥ పాదరసము 1 భా, రజతభస్మ 1 భా, తామ్రభస్మ 1 భా, లోహభస్మ 1 భా, కాంతభస్మ 1 భా, ఇత్తడిభస్మ 1భా, కంచుభస్మ 1 భా, సీసభస్మ 1 భా, వంగభస్మ 1 భా, శు॥ గంధకము 1 భా, శు॥ నాభి 8 భా, శు॥ మణిశిల 12 భా, గరళము 1 భా, శు॥ తాళకము 1 భా, శు॥ కఫరి 1 భా, శు॥ గౌరీపాషాణము శు॥ ఉల్లిపాషాణము శు॥ దొడ్డిపాషాణము ఇవి 1 భా, శు॥ ఇంగిలీకము 12 భా, మాక్షికభస్మ 12 భా, వీనిని మునగ, చిత్రమూలము, ఉప్పి, న్యగ్రోధాదిగణము, దశమూలములు, వీనియొక్క కషాయములతో బాగుగ మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు ఒకజాము వండి చల్లారినపిదప తీసి ఖల్వమందుంచి నిమ్మకాయలు, ఉలిమిరి, నీలి, కాకరాకు, వీనియొక్క రసములతో భావనచేసి చేప, దున్నపోతు, నెమలి, అడవిపంది, మేక, పాము, పావురము, గువ్వ, గద్ద, పిల్లి, తాబేలు, వీనియొక్క పిత్తములతో నొక్కొకజాము భావన చేయవలయును. దీనిని అనుపానవిశేషములతో పెసరగింజపరిమితిగ నిచ్చినయెడల మహాఘోరమైన సంనిపాతములు, శ్లేష్మవ్యాధులు, వాతవ్యాధులు, ఇవి నిశ్చయముగ హరించును. ఈయౌషధము తాపమునుకలిగించినయెడల భోజనము నివ్వవలయును. పిదప చల్లనినీళ్లుచల్లబడిన వట్టివేళ్ళవిసనకర్రలతో విసరవలయును. ఈ కాలకూటరసము పూర్వమందు పార్వతీపరమేశ్వరసంవాదమందు విష్ణుదేవునిచే చెప్పబడి కాలకూటునిచే ప్రకాశింపచేయబడినది.

మేహకేసరిరసము

శ్లో॥ మృతం వజ్రం సువర్ణం చ కాన్తలోహం చ పారదమ్ । ముక్తాం పుష్పం త్వచం చైవ సూక్ష్మైలాపత్రకేసరాన్ ॥ 1 ॥ సమభాగం విచూర్ణ్యాథ కన్యానీరేణ భావయేత్ । ద్విమాషాం వటికాం ఖాదేద్దుగ్ధాన్నం ప్రపిబేత్తతః ॥ 2 ॥ ప్రమేహం నాశయత్యాశు కేసరీ కరిణం యథా । శుక్రప్రమేహం శమయేత్త్రిరాత్రాన్నాత్ర సంశయః । చిరజాతం ప్రమేహం చ మధుమేహం చ నాశయేత్ ॥ 3 ॥

ఆ॥ వంగభస్మ, సువర్ణభస్మ, కాంతభస్మ, శు॥ రసము, ముత్యభస్మ, లవంగములు, దాసెనచెక్క, చిన్నఏలకులు, ఆకుపత్రి, నాగకేసరములు, వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి కలుబందరసముతో భావనచేసి రెండుమినపగింజల పరిమితిగల మాత్రను సేవించి పాలతోకూడిన అన్నమును భుజించినయెడల నిది, సింహము ఏనుగును వలె ప్రమేహమును హరింపజేయును. శుక్రమేహమును మూడురోజులలో నిశ్చయముగ శమింపచేయును. చిరకాలమై జనించిన ప్రమేహమును, మధుమేహమును, నశింపచేయును.

శ్లేష్మాంతకరసము

శ్లో॥ పారదం గన్ధకం తాలం తాప్యం తామ్రం మనశ్శిలామ్ ।

కృష్ణాక్యాక్షైః స్నుహీక్షీరైర్దినైకం మర్దయేత్సుధీః ॥1॥ ద్విగుఞ్జః శ్లేష్మికం రోగం హన్తి యుక్తానుపానతః । శ్లేష్మాన్తకరసో నామ ఛాగీదుగ్ధం పిబేదను ॥2॥

అ॥ శు॥ రసము, శు॥ గంధకము, శు॥ తాళకము, మాక్షికభస్మ, తామ్రభస్మ, శు॥ మణిశిల, వీనిని పిప్పళ్లకషాయముతోడను, జెముడుపాలతోడను, ఒకరోజు మర్దింపవలయును. దీనిని తగినయనుపానములతో రెండుగురివిందగింజలపరిమితిగ సేవించినయెడల శ్లేష్మసంబంధమగు వ్యాధి నశించును. శ్లేష్మాంతకరసమని చెప్పబడును. దీనిని సేవించినప్పుడు మేకపాలను త్రాగవలయును.

జ్వరాతిసారగ్రహణీరిపురసము

శ్లో॥ కపర్దికాశఙ్ఖకమౌక్తికానాం భస్మాభ్రగన్ధాతివిషా విషం చ । అఫేనసూతం కనకం సకాన్తం సటఙ్కణం సర్వసమానభాగమ్ ॥1॥ జమ్బీరనీరేణ దినం విమర్ద్యం భావ్యం జయోన్మత్తకశృఙ్గవేరైః। మాషప్రమాణం మధునా లిహ్యైనం జ్వరాతిసారగ్రహణీగదేషు ॥ 2 ॥

అ॥ గవ్వలభస్మ, శంఖభస్మ, ముత్యభస్మ, అభ్రకభస్మ, శు॥ గంధకము, అతివస, శు॥ నాభి, శు॥ నల్లమందు, శు॥ రసము, సువర్ణభస్మ, కాంతభస్మ, శు॥ వెలిగారము, వీనిని సమభాగములుగ గ్రహించి నిమ్మకాయలరసముతో నొకరోజు మర్దించి తెక్కలి, ఉమ్మెత్త, అల్లము, వీనియొక్క రసములతో భావన చేయవలయును. దీనిని తేనెతో మాషపరిమితిగ జ్వరము, అతిసారము, గ్రహణి, వీనియందు సేవింపవలయును.

గ్రహణీకవాటరసము

శ్లో॥ తారమౌక్తికహేమాని సారశ్చైకైకభాగకాః। ద్విభాగో గన్ధకస్సూతస్త్రిభాగో మర్దయేదిమాన్ ॥ 1 ॥ కపిత్థస్వరసైర్గాఢం మృగశృఙ్గే తతః క్షిపేత్ । పుటేన్మధ్యపుటేనైవ తత ఉద్ధృత్య మర్దయేత్ ॥2॥ బలారసైస్సప్తవేలమపామార్గరసైస్త్రిధా । లోధ్రప్రతివిషాముస్తాధాతకీన్ద్రయవామృతాః ॥3॥ ప్రత్యేకమేతత్స్వరసైర్భావనా స్యాత్త్రిధా త్రిధా । మాషమాత్రం రసో దేయో మధునా మరిచైస్తథా ॥4॥ హన్యాత్సర్వానతీసారాన్గ్రహణీం సర్వజామపి। కవాటో గ్రహణీరోగే రసోఽయం వహ్నిదీపకః ॥ 5 ॥

అ॥ రజతభస్మ 1 భా, ముత్యభస్మ 1 భా, సువర్ణభస్మ 1 భా, హేమమాక్షికభస్మ 1 భా, శు॥ గంధకము 2 భా, శు॥ రసము 3 భా, వీనిని వెలగరసముతో దృఢ

ముగ మర్దించి లేడికొమ్మునందుంచి మధ్యమపుటము వేసి తీసి ముత్తవపులగపురసముతో నేడురోజులును, ఉత్తరేణిరసముతో మూడురోజులును, మర్దనను చేసి లొద్దుగ, అతివస, తుంగగడ్డలు, ఆరెపువ్వు, కొడిశపాలవిత్తులు, తిప్పతీగ, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ మూడేసిసారులు భావనను చేయవలయును. దీనిని తేనె, మిరియాలు, వీనితో మాషపరిమితిగ నిచ్చినయెడల సమస్తమైన అతిసారములును, త్రిదోషజనిత గ్రహణియు, నశించును. ఇది గ్రహణీరోగమును అడ్డపరుచును. అగ్నిదీప్తిని చేయును.

చంద్రరసము

శ్లో॥ రసభస్మ త్రిభాగం చ భాగైకం తారభస్మకమ్ । మృతమభ్రం చ కాన్తం చ కాసీసం తు శిలాజతు ॥1॥ ఏతాని సమభాగాని ఖల్వమధ్యే వినిక్షిపేత్ ।నిర్గుణ్డీముసలీవాసాజయాజైరగ్నిమన్థజైః ॥2॥ అభయార్ద్రికజైర్మర్ద్యం సప్తాహం చ పృథక్పృథక్ । తద్గోలం కూపికాయన్త్రే షడ్యామం తు తుషాగ్నినా ॥3॥ పచేద్ద్విగుఞ్జాస్సేవ్యో హి సర్వమేహప్రశాన్తయే। నిమ్బబీజకషాయం చ మధుయుక్తం పిబేదను । అయం చన్ద్రరసో నామ్నా సర్వమేహకులాన్తకః ॥4॥

అ॥ రసభస్మ 3 భా, రజతభస్మ 1 భా, అభ్రకభస్మ 1 భా, కాంతభస్మ 1 భా, కాసీసభస్మ 1 భా, శిలాజతుభస్మ 1 భా, వీనిని ఖల్వమందుంచి వావిలి, నేలతాడి, అడ్డసరము, తెక్కలి, నెల్లి, కరక్కాయ, అల్లము, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ నేడేసిరోజులు మర్దించి ఉండగ చేసి కూపికాయంత్రమందు ఊక నిప్పుతో ఆరుజాములు వండవలయును. దీనిని రెండుగురివిందగింజలపరిమితిగ సేవించి తేనెవేయబడిన వేపగింజలకషాయమును త్రాగినయెడల సమస్తమేహములును శాంతించును. ఇది చంద్రరస మనబడును. సమస్తమేహసముదాయమును అంతమొందించును.

ప్రదరాంతకరసము

శ్లో॥ శుద్ధసూతం తథా గన్ధం వఙ్గభస్మ చ రౌప్యకమ్ । ఖర్పరం చ ప్రవాలం చ శాణమానం పృథక్పృథక్ ॥ 1 ॥ తృతీయం తోలకం గ్రాహ్యం కాన్తభస్మ క్షిపేత్సుధీః। కన్యానీరేణ సంమర్ద్యం దినమేకం భిషగ్వరైః । అసాధ్యం ప్రదరం హన్తి భక్షణాన్నాత్ర సంశయః ॥ 2 ॥

అ॥ శు॥ రసము 1 శాణము, శు॥ గంధకము 1 శా, వంగభస్మ 1 శా, రజతభస్మ 1 శా, శు॥ కపరి 1 శా, పగడభస్మ 1 శా, కాంతభస్మ 1/3 తులము, వీనిని ఖల్వమందుంచి కలబందరసముతో నొకరోజు మర్దింపవలయును. దీనిని సేవించినయెడల ప్రదరము నిశ్చయముగ నశించును.

వాతమారకరసము

శ్లో॥ వజ్రం మృతాభ్రకం హేమార్కౌ తీక్ష్ణం ముణ్డం క్రమోత్తరమ్ । మరిచైర్మర్దయేదమ్లవర్గేణ దివసత్రయమ్ ॥ 1 ॥ ద్విక్షారం పఞ్చలవణం మర్దితం స్యాత్సమం సమమ్ । తతో నిర్గుణ్డికాద్రావైర్మర్దయేద్దినసత్రయమ్ ॥ 2 ॥ శుష్కమేతద్విచూర్ణ్యాథ విషం చాస్యాష్టమాంశకమ్ । టఙ్కణం విషతుల్యాంశం దత్వా జమ్బీరజద్రవైః ॥ 3 ॥ భావయేద్దినమేకం తు రసోఽయం వాతమారకః । దాతవ్యో వాతరోగేషు సంనిపాతే విశేషతః ॥ 4 ॥ ద్విగుఞ్జామార్ద్రికద్రావైర్ఘృతైర్వా వాతరోగిణే । నిర్గుణ్డీమూలచూర్ణం తు మాహిషాక్షం చ గుగ్గులుమ్ ॥ 5 ॥ సమాంశం మర్దయేదాజ్యైస్తద్వటీ కర్షసంమితా । అనుయోజ్యా ఘృతైర్నిత్యం స్నిగ్ధముష్ణం చ భోజనమ్ ॥ 6 ॥ మణ్డలాన్నాశయేద్రోగాన్వాతరోగాన్విశేషతః । సంనిపాతే పిబేచ్చాను తాలమూలకషాయకమ్ ॥ 7 ॥

ఆ॥ వజ్రభస్మ 1 భా, అభ్రకభస్మ 2 భా, సువర్ణభస్మ 3 భా, తామ్రభస్మ 4 భా, తీక్ష్ణలోహభస్మ 5 భా, ముండలోహభస్మ 6 భా, వీనిని మిరియాలు, అమ్లవర్గము, వీనియొక్క రసములతో మూడురోజులు మర్దించి క్షారద్వయము, పంచలవణములు, వీని నొక్కొకభాగముగ కలిపి వావిలిరసముతో మూడురోజులు మర్దించి ఎండించి యీమందునకు ఎనిమిదవభాగము శు॥ నాభిని, నాభితో సమానముగ శు॥ టంకణమును, కలిపి నిమ్మకాయలరసముతో నొకరోజు భావన చేయవలయును. ఇది వాతమారకరస మనబడును. దీనిని వాతవ్యాధులయందు నివ్వవలయును. సన్నిపాతములయందు తరుచు ఇయ్యవలయును. వాతరోగికి అల్లపు రసముతోగాని నేతితోగాని రెండుగురివిందగింజల పరిమితిగ నియ్యవలయును. వావిలివేళ్ళచూర్ణము, శు॥ మహిషాక్షిగుగ్గులు, వీనిని సమభాగములుగ గ్రహించి నేతితో మర్దించి కర్షపరిమితికల మాత్రలను చేసి మందుసేవించినవెంటనే ఈ మాత్రను నేతితో సేవించి స్నిగ్ధగుణమును ఉష్ణవీర్యమును గల ఆహారమును సేవించినయెడల నలుబదిరోజులకు సమస్త వ్యాధులు నశించును. వాతవ్యాధులు ముఖ్యముగ నశించును. సంనిపాతమందిచ్చినప్పుడు తాటివేళ్లకషాయమును అనుపానముగ నియ్యవలయును.

ముఖారిరసము

శ్లో॥ మృతసూతం మృతం స్వర్ణం ద్వాభ్యాం తుల్యాం మనశ్శిలామ్। విమర్దయేచ్చ తైలేన చాతసీసంభవేన చ ॥1॥ తద్గోలం వాససా బద్ధ్వా లేపయేచ్చ సమన్తతః। అతసీఫలకల్కేన డోలాయన్త్రే త్ర్యహం పచేత్ । ఉద్ధృత్య ధారయేద్వక్త్రే జిహ్వాదన్తాస్యరోగజిత్ ॥2॥

ఆ॥ రసభస్మ 1 భా, సువర్ణభస్మ 1 భా, శు॥ మణిశిల 2 భా, వీనిని అవిసినూనెతో మర్దించి ఉండగచేసి బట్టయందు కట్టి పైన అంతటను అవిసికాయల కల్కముతో పూసి డోలాయంత్రమందు మూడుదినాలు వండవలయును. దీనిని నోటియందుంచుకొనినచో జిహ్వారోగములు, దంతరోగములు, ముఖ (నోటి) వ్యాధులు, ఇవి నశించును.

వాతనాశకరసము

శ్లో॥ సూతం హాటకవజ్రే చ తామ్రం లోహం చ మాక్షికమ్ । తాలం నీలాఞ్జనం తుత్థం సిన్ధుఫేనం సమాంశకమ్ ॥ 1 ॥ పఞ్చానాం లవణానాం చ భాగమేకం విమర్దయేత్ । వజ్రీక్షీరైర్దినైకం తు రుద్ధ్వా తం భూధరే పచేత్ ॥ 2 ॥ మాషైకమార్ద్రకద్రావైర్లిహ్యాద్వాతవినాశనమ్ । పిప్పలీమూలజక్వాథం సకృష్ణమనుపాయయేత్ ॥ 3 ॥ సర్వాన్వాతవికారాంశ్చ నిహన్త్యాక్షేపకాదికాన్ । వాతనాశకనామా చ రసోఽయం యోగ్యమౌషధమ్ ॥ 4 ॥

ఆ॥ శు॥రసము, సువర్ణభస్మ, వజ్రభస్మ, తామ్రభస్మ, లోహభస్మ, మాక్షికభస్మ, శు॥ తాళకము, శు॥ నీలాంజనము, శు॥ మైలతుత్థము, సముద్రఫేనము, పంచలవణములు, వీని నొక్కొకభాగముగ గ్రహించి నల్లేరురసముతో నొకరోజు మర్దించి మూకుళ్ళయందుంచి సంధిబంధనము చేసి భూధరపుటము వేయవలయును. దీనిని అల్లపురసముతో మాషపరిమితిగ సేవించినయెడల వాతము నశించును. దీనిని సేవించి పిప్పళ్ళతోకూడిన మోడికషాయమును త్రాగినయెడల ఆక్షేపకవాతము మొదలగు సమస్తవాతవ్యాధులును నశించును. ఇది వాతనాశకరసమని చెప్పబడును. యోగ్యమైనయౌషధము.

చతుర్ముఖరసము

శ్లో॥ రసగన్ధకలోహాభ్రం సమం సూతాద్ధి హేమ చ। సర్వం ఖల్వతలే క్షిప్త్వా కన్యయా చ విమర్దయేత్ ॥1॥ ఏరణ్డపత్త్రైరావేష్ట్య ధాన్యరాశౌ దినత్రయమ్ । సంస్థాప్య చ తదుద్ధృత్య సర్వరోగేషు యోజయేత్ ॥ 2 ॥ ఏతద్రసాయనశ్రేష్ఠం త్రిఫలాం మధుసంయుతామ్ । తద్యథాగ్నిబలం ఖాదేద్వలీపలితనాశనమ్ ॥ 3 ॥ క్షయమేకాదశవిధం కాసం పఞ్చవిధం తథా । కుష్ఠమష్టాదశవిధం పాణ్డురోగం ప్రమేహకాన్ ॥ 4 ॥ శూలం శ్వాసం చ హిక్కాం చ మన్దాగ్నిం చామ్లపిత్తకమ్ । వ్రణాన్సర్వానాఢ్యవాతం విసర్పం విద్రధిం తథా ॥ 4 ॥ అపస్మారం మహోన్మాదం సర్వార్శాంసి త్వగామయాన్ ।

క్రమేణ సేవితో హన్తి వృక్షమిన్ద్రాశనిర్యథా ॥ 6 ॥ పుష్టిదం వృష్యమాయుష్యం పుత్రప్రసవకారణమ్ । జగతాం చ హితార్థాయ చతుర్ముఖముఖోదితః । రసశ్చతుర్ముఖో నామ చతుర్ముఖ ఇవాపరః ॥ 7 ॥

ఆ॥ శు॥ రసము 1 భా, శు॥ గంధకము 1 భా, లోహభస్మ 1 భా, అభ్రకభస్మ 1 భా, సువర్ణభస్మ $\frac{1}{4}$ భా, వీనిని ఖల్వమందుంచి కలుబందరసముతో మర్దించి ఆముదపాకులతో చుట్టి ధాన్యరాశియందు మూడురోజులుంచి పిదప తీయవలయును. ఈ రసాయనశ్రేష్ఠమును త్రిఫలములు, తేనె, వీనితో అగ్నిబలానుసారముగ సమస్తవ్యాధులయందు నియ్యవలయును. క్రమముగ సేవించినచో నిది శరీరము ముడుతలు పడుట, వెండ్రుకలు నెరయుట, ఏకాదశక్షయలు, పంచవిధకాసలు, అష్టాదశకుష్ఠములు, పాండురోగము, ప్రమేహములు, శూల, శ్వాస, ఎక్కిళ్లు, అగ్నిమాంద్యము, అమ్లపిత్తము, సమస్తవ్రణములు, ఆఢ్యవాతము, విసర్పము, విద్రధి, అపస్మారము, ఉన్మాదము, సమస్తమూలవ్యాధులు, చర్మవ్యాధులు, వీనిని పిడుగు వృక్షమునువలె నశింపజేయును. శరీరపుష్టి, వీర్యవృద్ధి, ఆయుర్వృద్ధి, పుత్రసంతానప్రాప్తి, వీనిని చేయును. లోకముయొక్క మేలుకొరకు బ్రహ్మదేవునిచే చెప్పబడినది. చతుర్ముఖరసమని చెప్పబడును. బ్రహ్మదేవునివంటిది.

సర్వవాతహరరసము

శ్లో॥ హేమార్కకాన్తలోహాభ్రం సూతభూతిం చ గన్ధకమ్ । వైక్రాన్తం విద్రుమం చైవ తారం తాలసమన్వితమ్ ॥ 1 ॥ సుముహూర్తే ఖల్వమధ్యే చిత్రమూలస్య చ ద్రవైః । చతుర్యామం చ సంమర్ద్య ఛాయాశుష్కం చ కారయేత్ ॥ 2 ॥ కుక్కుటాఖ్యపుటే పక్త్వా స్వాఙ్గశీతలముద్ధరేత్ । ఇదం చ చూర్ణయేత్ శ్లక్ష్ణం తదర్ధం సూతభస్మకమ్ ॥3॥ సూతతుల్యం మృతం తాలం సర్వం ఖల్వే విమర్దయేత్ । చిత్రకార్ద్రకనీరేణ నిర్గుణ్డీవారుణద్రవైః ॥ 4 ॥ వాసానిమ్బరసైర్భావ్యం సప్తధా చ పృథక్పృథక్ । గుఞ్జామాత్రప్రయోగేణ కణామధ్వాజ్యసంయుతమ్ ॥ 5 ॥ సుప్తివాతం వాతశూలం వేదనావాతమేవ చ । స్నాయుకమ్పం గాత్రభఙ్గం పక్షవాతం హనుగ్రహమ్ ॥ 6 ॥ వాతమూర్ఛాం చ తిమిరం వాతాశీతిం చ నాశయేత్ । వన్ధ్యా చ లభతే పుత్రం నష్టవీర్యే ప్రశస్యతే ॥7॥ సర్వవాతహరో నామ సర్వరోగనివారకః । లోకానాముపకారాయ హ్యశ్వినీదేవనిర్మితః ॥8॥

ఆ॥ సువర్ణభస్మ, తామ్రభస్మ, కాంతభస్మ, లోహభస్మ, అభ్రకభస్మ, రసభస్మ, శు॥ గంధకము, వైక్రాంతభస్మ, పగడభస్మ, రజతభస్మ, శు॥ తాళకము, వీనిని సుముహూర్తమందు ఖల్వమందుంచి చిత్రమూలరసముతో నాలుగుజాములు మర్దించి నీడను

ఎండించి కుక్కుటపుటము వేసి చల్లారినపిదప తీసి మెత్తగ నూరి యీమందునకు సగము రసభస్మను రసభస్మతో సమానము తాళకభస్మను కలిపి నూరి చిత్రమూలము, అల్లము, వావిలి, ఉప్పి, అడ్డసరము, వేప, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ నేడేసిరోజులు భావన చేయవలయును. దీనిని పిప్పళ్ళు, నెయ్యి, తేనె, వీనితో నొకగురివిందగింజపరిమితిగ నిచ్చినయెడల సుప్తివాతము, వాతశూల, బాధతోకూడిన వాతము, స్నాయుకంపము, శరీరము చితకకొట్టినట్లుండుట, పక్షవాతము, చెక్కిళ్లుపట్టుకొనిపోవుట, వాతమూర్ఛ, తిమిరవాతము, ఎనుబదివాతవ్యాధులు, ఇవి నశించును. దీనిసేవనచే వంధ్యాస్త్రీ సంతానమును పొందును. ఇంద్రియనష్టమునకు ప్రశస్తమైనది. సర్వవాతహరరసమని చెప్పబడును. సమస్తవ్యాధులను నశింపజేయును. లోకోపకారమునిమిత్తము అశ్వినీదేవతలచే చెప్పబడినది.

వాతకులాంతకరసము

సీ॥ గాఙ్గేయతామ్రముల్ కాన్తభస్మము లోహతారంబు వైక్రాన్తతాలకంబు । బలిరసభస్మముల్ పగడచూర్ణంబును నేకాంశలన్నియు జోకమరియు । వావిలిజిల్లేడుపరిహంసపాదియు వాసభృఙ్గంబులవరరసంబు । వేపచెక్కరసంబు వెస నిమ్మపులుసును గలిజేరుసారముల్ కలియనూరి । వజ్రమూసనునిచి వరుస నొక్కొకజాము వాలుకాయన్త్రన వండి కుప్పె । వెలికిదీసి పునర్నవ వేడ్కనూరి । పరగ గుటికలుగావించి పరకయెత్తు । సేవజేసిన జనులకు సేమమగును । సర్వరోగసమూహముల్ సమసిపోను । నరయ నిదియును వాతకులాన్తకంబు॥

ఆ॥ సువర్ణభస్మ, తామ్రభస్మ, కాంతభస్మ, లోహభస్మ, రజతభస్మ, వైక్రాంతభస్మ, శు॥ తాళకము, గంధకము, రసభస్మ, పగడభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి వావిలి, జిల్లేడు, పిల్లితేగలు, హంసపాది, అడ్డసరము, గుంటగలగర, వేపచెక్క, నిమ్మకాయలు, గలిజేరు, వీనియొక్క రసములతో నూరి వజ్రమూసయందుంచి వాలుకాయంత్రమందు మందమధ్యమతీవ్రాగ్నులచే నొక్కొకజాము వండి మూసను విదల్చి మందును తీసి గలిజేరురసముతో బాగుగ నూరి మాత్రలు జేయవలయును. దీనిని పూటకు పరకయెత్తుచొప్పున సేవించినయెడల సమస్తవ్యాధులు నశించును. క్షేమము కలుగును. దీనిని వాతకులాంతక మందురు.

సర్వవాతకులాంతకరసము

శ్లో॥ సువర్ణం రజతం తామ్రం వైక్రాన్తం కాన్తమభ్రకమ్ । నిరుద్ధలోహభూతిశ్చ సర్వాణి చ సమాంశకమ్ ॥1॥ గన్ధకాద్ద్విగుణం తాలం తాలాద్ద్విగుణకాం శిలామ్ । శిలాయా ద్విగుణం తాప్యం

పాదాంశం రసభస్మకమ్ ॥2॥ ఖల్వమధ్యే వినిక్షిప్య మర్దయేద్దివసద్వయమ్ । సర్వస్యాష్టమభాగేన మేలయేచ్చ హాలాహలమ్ ॥3॥ విషతిన్దుకజైర్ద్రావైః పిష్ట్వా గోలకమాచరేత్ । కాచకూప్యాం వినిక్షిప్య వాలుకాయన్త్రకే పచేత్ ॥4॥ స్వాఙ్గశీతలముద్ధృత్య శుద్ధం హిఙ్గ్వష్టమాంశకమ్ । భావయేద్బీజపూరేణ సప్తయామం విభావయేత్ ॥5॥ చిత్రమూలకషాయేణ సర్వవాతకులాన్తకమ్ । ఘృతేన సహితం పేయం వల్లద్వయప్రమాణకమ్ ॥6॥ నిహన్త్యశీతిం వాతానాం గుల్మాని వివిధాని చ । చతుర్విధం చ మన్దాగ్నిం శూలచ్ఛర్ద్యుదరక్రిమీన్ ॥7॥ ఆధ్మానం చ తథా హిక్కామతిసారమరోచకమ్ । ఏకాదశక్షయాన్హన్తి సర్వవాతకులాన్తకః ॥8॥

ఆ॥ సువర్ణభస్మ 1 భా, రజతభస్మ 1 భా, తామ్రభస్మ 1 భా, వైక్రాంతభస్మ 1 భా, కాంతభస్మ 1 భా, అభ్రకభస్మ 1 భా, లోహభస్మ 1 భా, శు॥గంధకము 1 భా, శు॥ తాళకము 2 భా, శు॥ మణిశిల 4 భా, హేమమాక్షికభస్మ 8 భా, రసభస్మ 2 భా, వీనిని ఖల్వమందుంచి రెండురోజులు నూరి 3 భాగముల శు॥ నాభిని కలిపి విషముష్టికషాయముతో నూరి మాత్రలు చేసి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు వండి స్వాంగశీతలమున తీసి యామందునకు ఎనిమిదవవంతు శు॥ ఇంగువను కలిపి మాదీఫలరసము, చిత్రమూలకషాయము, వీనితో నేడేసిర్యామములు భావన చేయవలయును. ఈ సర్వవాతకులాంతకమును నేతితో రెండువల్లములపరిమితిగ పుచ్చుకొనినయెడల ఎనుబదివాతములు, ఎనుబదిగుల్మములు, నాలుగుఅగ్నిమాంద్యములు, శూల, వాంతి, ఉదరవ్యాధులు, క్రిమివ్యాధులు, కడుపుబ్బరము, ఎక్కిళ్లు, అతిసారము, అరోచకము, పదునొకండుక్షయలు, ఇవి హరించును. ఇది సర్వవాతకులాంతక మనబడును.

వసంతకుసుమాకరము

శ్లో॥ పృథగ్ద్వౌ హాటకం చన్ద్రం త్రయో వఙ్గాహికాన్తజమ్ । చత్వారః పారదోఽభ్రం చ ప్రవాలం మౌక్తికం తథా ॥1॥ గవ్యదుగ్ధేక్షువాసాశ్రీద్విజలైర్నిశయా తథా । మోచకన్దరసైస్సప్త క్రమాద్భావ్యం పృథక్పృథక్ ॥2॥ శతపత్రరసేనైవ మాలత్యాః కుసుమైస్తథా । పశ్చాన్మృగమదైర్భావ్యస్సుసిద్ధో రసరాడ్భవేత్ ॥3॥ కుసుమాకరవిఖ్యాతో వసన్తపదపూర్వకః । వల్లద్వయమితస్సేవ్యస్సితాజ్యమధుసంయుతః ॥4॥ వలీపలితహృన్మేధ్యః కామదస్సుఖదస్సదా । మేహఘ్నః పుష్టిదశ్శ్రేష్ఠః పరం వృష్యో రసాయనమ్ ॥5॥ ఆయుర్వృద్ధికరః పుంసాం ప్రజాజనక ఉత్తమః । క్షయకాసతృషోన్మాదశ్వాసరక్తవిషార్తిజిత్ ॥6॥ సితాచన్దనసంయుక్త

శ్చామ్లపిత్తాదిరోగజిత్ । హన్తి పాణ్డ్వామయాన్ శూలాన్మూత్రాఘాతాశ్మరీర్జయేత్ ॥7॥ సుసాత్మ్యమిష్టం భుఞ్జానో రమయేత్ప్రమదాశతమ్ । యోగవాహీ త్వయం సేవ్యః కాన్తిశ్రీబలవర్ధకః ॥8॥ శ్లో॥ మదనం మదయన్మకముజ్జ్వలయన్ ప్రమదానివహానతివిహ్వలయన్ । సురతైస్సుఖదైర్గతివిస్మయచన్ద్రైర్భవసారజుషామయమేవ సుహృత్ ॥9॥

ఆ॥ సువర్ణభస్మ 2 భా, రజతభస్మ 2 భా, వంగభస్మ 3 భా, సీసభస్మ 3భా, కాంతలోహభస్మ 3 భా, సూత (పాదరస) భస్మ 4 భా, అభ్రకభస్మ 4 భా, పగడభస్మ 4 భా, ముత్యభస్మ 4 భా, వీనిని ఆవుపాలతోడను చెరకు, అడ్డసరము, చందనము, వట్టివేళ్ళు, కురువేరు, పసుపు, అరటిదుంప, కమలములు, మాలతీపుష్పములు, వీనియొక్క రసములతోడను ప్రత్యేకముగ నేడేసిసారులు భావన చేసి పిదప కస్తూరితో భావన చేసినయెడల శ్రేష్ఠమైనయౌషధముగ బాగుగ తయారగును. ఇది వసంతకుసుమాకరమని చెప్పబడును. దీనిని పంచదార, నెయ్యి, తేనె, వీనితో రెండువల్లముల పరిమితిగ సేవింపవలయును. ఇది శరీరముముడతలుపడుట, వెంట్రుకలునెరయుట, వీనిని హరింపజేయును. బుద్ధిబలము, కామము, సుఖము, వీనిని కలిగించును. మేహములను నశింపజేయును. శరీరపుష్టి, వీర్యవృద్ధి, వీనిని కలిగించును. ముసలితనమును, వ్యాధులను, పోగొట్టును. ఆయుర్వృద్ధి, సంతానము, వీనిని కలిగించును. క్షయ, దగ్గు, దప్పిక, ఉన్మాదము, ఆయాసము, రక్తదోషము, విషదోషము, వీనిని నశింపజేయును. పంచదార, చందనము, వీనితో సేవించినయెడల అమ్లపిత్తము మొదలగువ్యాధులు నశించును. పాండువ్యాధులు, శూలలు, మూత్రాఘాతము, అశ్మరి, వీనిని నశింపజేయును. అనుపానభేదములతో సమస్తవ్యాధులను నశింపజేయును. శరీరకాంతి, లక్ష్మి, బలము, వీనిని వృద్ధినొందించును. దీనిని సేవించుచు అభ్యాసమును, ఇష్టమును, అయినయాహారమును భుజింపుచుండినయెడల అధికమగు కామోద్రేకము కలవాడై సుఖకరములైనట్టియు, అనేకవిధములైనట్టియు, సురతములచే స్త్రీసముదాయములను భయకంపితులనుగ జేయుచు ననేకమంది స్త్రీలను రమించును. సంసారసుఖమును పొందువారలకు దీనితో సమానమగు మందు వేరొకటి లేదు.

వసంతకుసుమాకరము (ప్రకారాంతరము)

శ్లో॥ మృతసూతాభ్రకే స్వర్ణం రౌప్యం కాన్తం చ తీక్ష్ణకమ్ । ప్రవాలముక్తాభసితే భసితే నాగవఙ్గయోః ॥1॥ సూతార్ధం భస్మ వైక్రాన్తం గవ్యదుగ్ధేన మర్దయేత్ । జాతీపుష్పసముద్భూతైరసైశ్చ దివసత్రయమ్ ॥2॥ శాల్మలీకదలీద్రాక్షాద్రవైర్గాన్ధారికాద్రవైః । ఏతైస్తు సప్తధా భావ్యం సమ్యక్కస్తూరికాయుతమ్ ॥3॥ శతపత్రరసేనైవ కుఙ్కుమాగరుజద్రవైః । వల్లద్వయమితస్సేవ్యస్సితాజ్యక్షీరసంయుతః ॥4॥ ప్రదరాణి

ప్రమేహాణి యక్ష్మకృచ్ఛ్రాదికాన్హరేత్ । బహుమూత్రం ఖణ్డమూత్రం రక్తస్రావప్రవాహికే ॥5॥ తత్తద్రోగానుపానేన సర్వరోగనివారకః । సర్వపైత్త్యాన్హరేచ్చైవ వసన్తకుసుమాకరః ॥6॥

ఆ॥ రసభస్మ 1 భా, అభ్రకభస్మ 1 భా, సువర్ణభస్మ 1 భా, రజతభస్మ 1 భా, కాంతభస్మ 1 భా, ఖర్పరలోహభస్మ 1 భా, పగడభస్మ 1 భా, ముత్యభస్మ 1 భా, సీసభస్మ 1 భా, వంగభస్మ 1 భా, వైక్రాంతభస్మ ½ భా, వీనిని ఆవుపాలతోడను, జాజిపువ్వుల రసముతోడను, మూడేసిరోజులు మర్దించి కస్తూరిని కలిపి బూరుగచెక్క, అరటిదుంప, ద్రాక్షపండ్లు, గంజాయాకు, పద్మములు, కుంకుమపువ్వు, కృష్ణాగరుచెక్క, వీనియొక్క రసములతో ఏడేసిసారులు భావన చేయవలయును. దీనిని పంచదార, నెయ్యి, పాలు, వీనితో రెండువల్లముల పరిమితిగ సేవించినయెడల ప్రదరము, ప్రమేహములు, రాజయక్ష్మ, మూత్రకృచ్ఛ్రము మొదలగువ్యాధులు, అతిమూత్రము, మూత్రము ఆగిఆగిపడుట, రక్తస్రావము, జిగటవిరేచనములు, ఇవి హరించును. ఆయారోగములకు తగిన అనుపానములతో నిచ్చినయెడల సమస్తవ్యాధులు హరించును. ఇది సమస్త పైత్యవ్యాధులను హరింపజేయును. వసంతకుసుమాకరమని చెప్పబడును.

వసంతకుసుమాకరము (వంటయోగము)

శ్లో॥ ఏకభాగం రుద్రవీర్యం గన్ధకం చ ద్విభాగకమ్ । హేమరౌప్యం ప్రవాలం చ మౌక్తికం హేమమాక్షికమ్ ॥1॥ కాన్తం గగన వైక్రాన్తే త్రిభాగం చ పృథక్పృథక్ । పఞ్చభాగం భుజఙ్గం చ వఙ్గకం పఞ్చభాగకమ్ ॥2॥ ఖల్వమధ్యే తు సర్వాణి నిక్షిప్య లికుచద్రవైః । దాడిమీఖర్జూరవిజయాగోక్షురార్ద్రకక్షీరకైః ॥3॥ మర్దనం త్రిదినం కృత్వా కాచకుమ్భే వినిక్షిపేత్ । క్రమాగ్నా వాలుకాయన్త్రే పాచయేదష్టయామకమ్ ॥4॥ స్వాఙ్గశీతలముద్ధృత్య ఖల్వమధ్యే వినిక్షిపేత్ । కస్తూరికాం చ కాశ్మీరం కర్పూరం జాతికాఫలమ్ ॥5॥ ప్రత్యేకమేకభాగం చ సమాయుఞ్జ్యాద్భిషగ్వరైః । కాన్తారం చన్దనం రమ్భా విదారీ ముసలీ వరీ ॥6॥ శాల్మలీపుష్పజలజే మాలతీకుసుమం తథా । ఇన్దీవరం చ మన్దారం పన్నీరం చ తథా భవేత్ ॥ 7 ॥ సర్వైర్వారైస్త్రైర్విభావ్యం తు త్రిదినం చ పృథక్పృథక్ । వల్లమాత్రప్రమాణేనహ్యనుపానవిశేషతః ॥8॥ సేవితః ప్రాతరుత్థాయ మేహవింశతినాశకః । చతుర్వింశతిపైత్త్యాని పాణ్డుంఛర్దిం క్షయం హరేత్ ॥9॥ శ్వాసకాసగదాన్హన్తి హరిద్రాఖ్యప్రమేహకే । మధుమేహం చేక్షుమేహం బహుమూత్రం చ తన్తుకామ్ ॥10॥

లాలామేహం వసామేహం మూత్రకృచ్ఛ్రాశ్మరీం తథా । రక్తపిత్తం చామ్లపిత్తం నారీణాం ప్రదరం తథా ॥11॥ అఙ్గదాహం లిఙ్గదాహం వృద్ధోఽపి తరుణో భవేత్ । భవేద్వన్ధ్యా పుత్రవతీ పుంస్త్వమేతి నపుంసకః ॥12॥ కుసుమాకరనామాఽయం వసన్తపదపూర్వకః । సర్వరోగాన్నిహన్త్యాశు శమ్భునా పరికల్పితః ॥13॥

ఆ॥ శు॥ రసము 1 భా, శు॥ గంధకము 2 భా, సువర్ణభస్మ 3 భా, రజతభస్మ 3 భా, పగడభస్మ 3 భా, ముత్యభస్మ 3 భా, హేమమాక్షికభస్మ 3 భా, కాంతభస్మ 3 భా, అభ్రకభస్మ 3 భా, వైక్రాంతభస్మ 3 భా, సీసభస్మ 5 భా, వంగభస్మ 5 భా, వీనిని ఖల్వమందుంచి నిమ్మకాయలు, దాక్షపండ్లు, ఖర్జూరపుకాయలు, గంజాయి, పల్లేరు, అల్లము, వీనియొక్క రసములతోడను ఆవుపాలతోడను ప్రత్యేకముగ మూడేసిరోజులు మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమునందు క్రమాగ్నులచే ఎనిమిదిజాములు వండి స్వాంగశీతలమున తీసి ఖల్వమునందుంచి కస్తూరి 1 భా, కుంకుమపువ్వు 1 భా, పచ్చకర్పూరము 1 భా, జాజికాయలు 1 భా, ఇట్లు వీనిని కలిపి చెఱకు, చందనము, అరటి, నేలగుమ్మడి, నేలతాడి, పిల్లిపీచర, బూరుగపుష్పములు, కురువేరు, మాలతీపుష్పములు, నల్లకలువ, మందారపుష్పములు, వీనియొక్క రసములతోడను పన్నీరుతోడను ప్రత్యేకముగ మూడేసిరోజులు భావన చేయవలయును. దీనిని అనుపానవిశేషములతో వల్లపరిమితిగ ఉదయమునలేచి సేవించినచో ఇరువదిమేహములు, ఇరువదినాలుగు పైత్యములు, పాండువు, వాంతి, క్షయ, శ్వాస, కాస, హరిద్రామేహము, శుక్లనష్టము, మధుమేహము, ఇక్షుమేహము, బహుమూత్రము, తంతుమేహము, లాలామేహము, వసామేహము, మూత్రకృచ్ఛ్రము, అశ్మరి, రక్తపిత్తము, అమ్లపిత్తము, ప్రదరవ్యాధులు, శరీరతాపము, లింగతాపము, ఇవి నశించును. దీనిని సేవించుటవలన వృద్ధుడుకూడ యౌవనవంతుడగును. గొడ్డురాలు సంతానవంతురాలగును. నపుంసకుడు పుంస్త్వమును పొందును. సమస్తరోగములు వెంటనే నశించును. ఈ వసంతకుసుమాకరము శివునిచే చెప్పబడెను.

వసంతకుసుమాకరము (కజ్జలి)

శ్లో॥ హేమతారప్రవాలాని వజ్రం వైడూర్యమౌక్తికే । అభ్రకం మృతలోహం చ ద్విభాగం సూతభస్మకమ్ ॥1॥ వఙ్గం నీలం చ వైక్రాన్తం నాగభస్మ సమాంశకమ్ । సర్వాణి చ సమాదాయ హ్యశ్వగన్ధావిదారిభిః ॥2॥ రమ్భాగోక్షురమోచాభిర్వరీవాసేక్షుభిస్తథా । మృణాలచన్దనోశీరజాతిపుష్పైశ్చ వారిణా ॥3॥ ద్రాక్షాఖర్జూర[illegible]హ్లాదైః [illegible] శ్యాక్రేక్షకసారిభైః ॥ మర్దయిత్వా పృథక్త్రీ[illegible]దినాని భిషగుత్తమః ॥4॥ ఘనసారం మృగమదం ప్రత్యేకం చైకభాగకమ్ । మేలయిత్వా లవ

ణ్ణేన కుఙ్కుమస్య ద్రవేణ చ ॥5॥ మాలతీజాతిపుష్పైశ్చ హరిద్రాగరు వారిజైః । సమస్తపుష్పజాత్యా చ పన్నీరేణ చ భావయేత్ ॥6॥ కుసుమాకరవిఖ్యాతో వసన్తపదపూర్వకః । అనుపానవిశేషైశ్చ వల్లమాత్రనిషేవణాత్ ॥7॥ మధుమేహం చేక్షుమేహం బహుమూత్రం చ తన్తుకామ్ । రక్తమేహం మూత్రకృచ్ఛ్రం చాశ్మరీం పిష్టమేహకమ్ ॥8॥ లాలామేహం వసామేహం హారిద్రాశుక్లమేహకమ్ । వివిధాంశ్చ ప్రమేహాంశ్చ నాశయేన్నాత్ర సంశయః ॥9॥ రక్తపిత్తం చామ్లపిత్తం నారీణాం ప్రదరం తథా । క్షయశోషారుచిశ్వాసకాసపాణ్డ్వామయాన్ హరేత్ ॥10॥ ఛర్దిం హిక్కామపస్మారం చోన్మాదం మూర్ఛరోగకమ్ । అఙ్గదాహం లిఙ్గదాహం వృద్ధోఽపి తరుణాయతే ॥11॥ భవేద్వన్ధ్యా పుత్రవతీ పుంస్త్వమేతి పుంసకః । సర్వరోగాన్నిహత్యేష వృష్యశ్చైవ రసాయనమ్ । ఆయుర్మేధాబలకరో నవనాథేన భాషితః ॥12॥

అ॥ సువర్ణభస్మ 1 భా, రజతభస్మ 1 భా, పగడభస్మ 1 భా, వజ్రభస్మ 1 భా, వైడూర్యభస్మ 1 భా, ముత్యభస్మ 1 భా, అభ్రకభస్మ 1 భా, లోహభస్మ 1 భా, రసభస్మ 2 భా, వంగభస్మ 1 భా, నీలభస్మ 1 భా, వైక్రాంతభస్మ 1 భా, సీసభస్మ 1 భా, వీనిని ఖల్వమందుంచి పెన్నేరు, నేలగుమ్మడి, అరటిదుంప, పల్లేరు, బూరుగ, పిల్లిపీచర, అడ్డసరము, చెఱకు, తామరతూండ్లు, మంచిగంధము, వట్టివేరు, జాజిపువ్వులు, కురువేరు, ద్రాక్షపండ్లు, ఖర్జూరపుకాయలు, బూడిదగుమ్మడికాయ, అరటి స్తంభము, అల్లము, పాలసుగంధి, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ మూడేసిరోజులు మర్దించి పచ్చకర్పూరము 1 భా, కస్తూరి 1 భా, కలిపి లవంగములు, కుంకుమపువ్వు, మాలతీపుష్పములు, జాజిపుష్పములు, పసుపు, అగరుచెక్క, పద్మములు, వీనియొక్క రసములతోడను సమస్తవిధములగు పుష్పజాతులయొక్క రసములతోడను పన్నీరు తోడను భావన చేయవలయును. ఇది వసంతకుసుమాకర మనబడును. దీనిని అనుపానవిశేషములతో వల్లపరిమితిగ సేవించినయెడల మధుమేహము, ఇక్షుమేహము, అతిమూత్రము, తంతుమేహము, రక్తమేహము, మూత్రకృచ్ఛ్రము, అశ్మరి, పిష్టమేహము, లాలామేహము, వసామేహము, హారిద్రామేహము, శుక్లమేహము, అన్నివిధములైన ప్రమేహములు, నశించును. ఎంతమాత్రమును సందేహము లేదు. రక్తపిత్తము, అమ్లపిత్తము, శ్వేతప్రదరము, రక్తప్రదరము, క్షయ, నంజు, అరుచి, శ్వాస, కాస, పాండువ్యాధి, వాంతులు, ఎక్కిళ్లు, అపస్మారము, ఉన్మాదము, మూర్ఛరోగము, శరీరతాపము, లింగతాపము, ఇవికూడ నశించును. దీనిని సేవించుటవలన వృద్ధుడు యౌవనవంతుడుగను, గొడ్డురాలు సంతానవంతురాలుగను, నపుంసకుడు పుంస్త్వముకలవాడుగను, అగును. సమస్తమైనరోగములు పోవును. వీర్యవృద్ధి, ఆయుర్వృద్ధి, బుద్ధిబలము, ఇవి కలుగును. ఇది రసాయనము. నవనాథునిచే చెప్పబడెను.

మహావసంతకుసుమాకరము (వంటయోగము)

శ్లో॥ సువర్ణం తామ్రకిట్టం చ వైక్రాన్తం తీక్ష్ణమాయసమ్ । ముక్తాఫలం విద్రుమం చ పారదం గన్ధకం తథా ॥1॥ ప్రత్యేకం చైకభాగం చ నాగం వఙ్గం చ కాన్తకమ్ । అభ్రకం చ శిలాచూర్ణం చన్ద్రం వజ్రం చ టఙ్కణమ్ ॥2॥ ప్రత్యేకం వేదభాగం చ హ్యుత్పలద్రవమర్దితమ్ । వాసావిదారీకూష్మాణ్డచన్దనోశీరవాలకైః ॥3॥ మర్దితం త్రిదినం గాఢం కాచకూప్యాం తు నిక్షిపేత్ । పాచితం తు క్రమేణైవ చైకరాత్రమతన్ద్రితః ॥4॥ స్వాఙ్గశీతలముద్ధృత్య పునః ఖల్వే వినిక్షిపేత్ । గుడూచీసత్త్వసిన్దూరే ప్రత్యేకం వేదభాగకే ॥5॥ ఘనసారం మృగమదం ప్రత్యేకం చైకభాగకమ్ । ఖల్వమధ్యే వినిక్షిప్య సర్వం సంమిశ్రితం తథా ॥6॥ అష్టధా గవ్యదుగ్ధేన శతపత్రరసేన చ । ముసలీక్షుగణేనాష్ట వాలుకోశీరకైస్తథా ॥7॥ భావయేదష్టరాత్రాణి హరిద్రాద్వయజీరకైః । రమ్భాకాణ్డరసేనైవ భావయేదష్టరాత్రకమ్ ॥ 8 ॥ ఇన్దీవరవరీభ్యాం చ చన్దనద్వయజాతిభిః । సమస్తపుష్పజాత్యా చ భావయేదష్టవారకమ్ ॥9॥ కుసుమాకరనామాఽయం వసన్తపదపూర్వకః । ద్వివల్లం వాఽథ వల్లం వా హ్యనుపాననిషేవితమ్ ॥10॥ నానామేహప్రశమకం మూత్రకృచ్ఛ్రం తథాఽశ్మరీమ్ । క్షయం పాణ్డుం చ పిత్తం చ దేహదాహం నిహన్తి చ ॥11॥ కరపాదాక్షిదాహం చ శూలం చాపి శిరోరుజమ్ । మధుమేహం చాతిమూత్రం శ్వాసం కాసార్శసీ తథా ॥12॥ ప్రదరం యోనిశూలం చ వన్ధ్యాదోషం చ యోషితామ్ । వృష్యం రసాయనం శ్రేష్ఠం బుద్ధీంద్రియబలప్రదమ్ ॥13॥

అ॥ సువర్ణభస్మ 1 భా, తామ్రభస్మ 1 భా, మాండూరభస్మ 1 భా, వైక్రాంతభస్మ 1 భా, తీక్ష్ణలోహభస్మ 1 భా, ఇనుపభస్మ 1 భా, ముత్యభస్మ 1 భా, పగడభస్మ 1 భా, శు॥ పాదరసము 1 భా, గంధకము 1 భా, సీసభస్మ 4 భా, వంగభస్మ 4 భా, కాంతభస్మ 4 భా, అభ్రకభస్మ 4 భా, శిలాజతుభస్మ 4 భా, వెండిభస్మ 4 భా, వజ్రభస్మ 4 భా, టంకణభస్మ 4 భా, వీనిని గ్రహించి నల్లకలువ, అడ్డసరము, నేలగుమ్మడి, బూడిదగుమ్మడి, మంచిగంధము, వట్టివేళ్ళు, కురువేరు, వీనిరసములతో ప్రత్యేకముగ మూడేసిరోజులు మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమునందు క్రమాగ్నులచే ఒకరోజు వండి స్వాంగశీతలమున తీసి ఖల్వమం

మంచి తిప్పసత్తు ¼ భా, రససింధూరము 4 భా, పచ్చకర్పూరము 1 భా, కస్తూరి 1 భా, కలిపి ఆవుపాలతోడను పద్మములు, నేలతాడి, ఇక్షుగణము, కురువేరు, వట్టివేరు, పసుపు, మ్రానుపసుపు, జీలకఱ్ఱ, అరటిస్తంభము, నల్లకలువ, పిల్లిపీచర, మంచిగంధము, ఎఱ్ఱచందనము, జాజిపువ్వులు, అన్నిరకముల పువ్వులు, వీనియొక్క రసములతోడను ప్రత్యేకముగ ఎనిమిదేసిరోజులు భావన చేయవలయును. ఇది మహావసంతకుసుమాకరమనబడును. దీనిని అనుపానవిశేషములతో రెండువల్లములపరిమితిగగాని వల్లపరిమితిగగాని సేవించినచో సమస్తప్రమేహములు, మూత్రకృచ్ఛ్రము, అశ్మరి, క్షయ, పాండువు, పైత్యవ్యాధులు, శరీరతాపము, చేతులమంటలు, కాళ్ళమంటలు, కళ్ళమంటలు, శూల, తలనొప్పి, మధుమేహము, అతిమూత్రము, శ్వాస, కాస, మూలశంక, శ్వేతప్రదరము, రక్తప్రదరము, యోనిశూల, వంధ్యాదోషము, ఇవి నశించును. ముసలితనమును, రోగములును, పోవును. వీర్యవృద్ధియు, బుద్ధిబలమును, ఇంద్రియబలమును, కలుగును.

వసంతకుసుమాకరము (వంటయోగము) (ప్రకారాంతరము)

సీ॥ హాటకరౌప్యకాంతాభ్రకభస్మముల్ రసగంధకంబు లింపెసగ సమము । గూరిచి లెస్సగా గోక్షీరముల నూరి గుళికలు గావించి కుప్పెనుంచి । త్రివిధాగ్నులం దొక్కదినము వాలుకయంత్రమున వండి యౌషధమునకు సమము । పగడముత్తియసీసతగరభస్మంబులు రసభూతి రససిందురమును మఱియు । కస్తూరియును పచ్చకర్పూరమును మంచికుంకుమపువ్వును గూర్చి దాక్ష । పండ్లు ఖర్జూరపుపండ్లు ధాత్రీఫలరంభాఫలంబుల రసముతోడ । నేలతాడియు మల్లెపూలరసంబుల మర్దించి పూటకు మాష మెత్తు । మధ్వాజ్యశర్కరామధురోష్ణధారలు మొదలుగా ననుపానములను గొనుచు । మధురాన్నపానముల్ మాంసమద్యంబులు బహువిధభక్ష్యముల్ ఫలము లమర । భుజియింప దేహసంపుష్టి తుష్టియు దృష్టి గలిగించు సంసర్గకామదంబు। కాంతిసుఖదంబు సంతానకారణంబు । నాయురారోగ్యవృద్ధియౌ నవనినివ్వ । సంతకుసుమాకరమున దయాంతరంగ । కంసమదభంగ శ్రీరంగ ఖగతురంగ॥

ఆ॥ సువర్ణభస్మ, రజతభస్మ, కాంతభస్మ, అభ్రకభస్మ, శు॥ రసము, శు॥గంధకము, వీనిని సమభాగములుగ గ్రహించి ఆవుపాలతో నూరి మాత్రలుచేసి కుప్పెయందుంచి వాలుకాయంత్రమునందు మూడగ్నులతోడను ఒకరోజు వండి పగడభస్మ, ముత్యభస్మ, సీసభస్మ, వంగభస్మ, రసభస్మ, రససిందూరము, కస్తూరి, పచ్చకర్పూరము, కుంకుమపువ్వు, వీనినన్నిటిని (కలిపి) వండగా వచ్చిన యామందుతో సమానమగునట్లు కలిపి ద్రాక్షపండ్లు, ఖర్జూరపండ్లు ఉసిరికపండ్లు, అరటిపండ్లు, నేలతాడి,

మల్లెపువ్వు, వీనియొక్క రసములతో మర్దింపవలయును. దీనిని తేనె, నెయ్యి, పంచదార, తియ్యని ఉష్ణధారలు, మొదలగుఅనుపానములతో పూటకు మాషమెత్తు చొప్పున సేవించుచు తియ్యని అన్నపానములు, మాంసము, మద్యము, అనేకవిధములైన పిండివంటకములు, పండ్లు, వీనిని భుజించుచుండినచో శరీరపుష్టి, మనస్సునకు సంతోషము, దివ్యదృష్టి, మన్మథోద్రేకము, శరీరకాంతి, సుఖము, సంతానము, ఆయుర్వృద్ధి, ఆరోగ్యవృద్ధి, వీనిని ఈ వసంతకుసుమాకరము కలుగజేయును.

క్షయరాజమృగాంకరసము

సీ॥ పాలుతామ్రపుభస్మ పాళ్ళు రెండును శిల గంధకంబును తాళకంబు నట్ల । పాళ్ళు రెండును సూతభస్మంబు గలిపి తత్సమభాగ హేమభస్మంబునొసగి । మేకపాలను నిన్ని యేకంబుగా నూరి గవ్వలదొలనిండ కలక ముంచి । వీనిముఖంబుల వెలిగారమును మెత్తగా పాలతో నూరి కప్పివైచి । కుండలో నుంచి మూకుట మూసి మృత్తిక గట్టిగా బూసియు గజపుటమును । వేసి గవ్వలలోన వెలయుచూర్ణము తీసి యహివల్లిరసమున నార్ద్రకమున । చక్కగా నూరి రాజమృగాంకమును చేసి యాయాయివ్యాధులహరములైన । యనుపానములతోడ నడ్డిగెత్తుగ పూటచొప్పున సేవించి యుప్పు పులుసు । నావ నూనెయు నెయ్యి నత్యుష్ణముల మాని విసుగకన్నంబును పెసరపప్పు । కుడుచుచుండిన రోగకులమెల్ల శాంతించు బహువిధక్షయములు బాయునవని। నరుచిమందాగ్నిగుల్మరక్తార్శశూల । పాండుశోఫాంతరాధ్మానపవనకీల । శ్వాసకాసాతిసారముల్ శాంతినొందు । రక్తగతమైన జీర్ణజ్వరంబు లుడుగు॥

ఆ॥ తామ్రభస్మ 1 భా, శు॥మణిశిల 2 భా, శు॥గంధకము 2 భా, శు॥తాళకము 2 భా, రసభస్మ 2 భా, సువర్ణభస్మ 2 భా, వీనిని మేకపాలతో నూరి గవ్వలయందుంచి మేకపాలతో నూరబడిన వెలిగారముతో ఆగవ్వలముఖములను మూసి కుండలో ఉంచి మూకుడు కప్పి సంధిబంధనము చేసి గజపుటము వేసి తీసి గవ్వలయందున్నచూర్ణమును తీసి తమలపాకులు, అల్లము, వీనియొక్క రసములతో నూరి కుప్పెలు కట్టవలయును. ఇది రాజమృగాంక మనబడును. దీనిని వ్యాధులను హరించు ఆ యా అనుపానములతో పూటకు అడ్డిగయెత్తుచొప్పున సేవించుచు ఉప్పు, పులుపు, ఆవ, నూనె, నెయ్యి, వేడిచేయు పదార్థములు, వీనిని భుజింపక పెసరపప్పును, అన్నమును, విసుగుదల లేకుండ తినుచుండినచో అన్నివిధములైన రోగములు, అన్నిక్షయలు, అరుచి, అగ్నిమాంద్యము, గుల్మము, రక్తార్శస్సు, శూల, పాండువు, నంజు, అంత్రవృద్ధి, కడుపుబ్బరము, వాతవ్యాధులు, శ్వాస, కాస, అతిసారము, జీర్ణమై రక్తగతమైన జ్వరములు, ఇవి శాంతి నొందును.

మహామృగాంకరసము

శ్లో॥ నిరుద్ధభస్మ సౌవర్ణం ద్విగుణం భస్మ సూతకమ్।త్రిగుణం భస్మ ముక్తోత్థం శుకపుచ్ఛం చతుర్గుణమ్ ॥1॥ మృతతాప్యం చ పఞ్చాంశం తారభస్మ చతుర్గుణమ్ । సప్తభాగాః ప్రవాలస్య రస తుల్యం చ టఙ్కణమ్ ॥2॥ సర్వమేకత్ర సంమర్ద్య త్రిదినం లుఙ్గ వారిణా । తతశ్చ గోలకం కృత్వా శోషయిత్వా ఖరాతపే ॥3॥ లవణైః పాత్రమాపూర్య తన్మధ్యే గోలకం క్షిపేత్ । తన్ముఖం తు మృదా రుద్ధ్వా పచేద్యామచతుష్టయమ్ ॥4॥ ఆకృష్య చూర్ణితం సర్వం ప్రదేయం పూర్వభాగికమ్ । వజ్రం వాః తదభావే తు వైక్రాన్తం తత్సమాంశకమ్ ॥5॥ శ్లో॥ మహామృగాఙ్కః ఖలు సిద్ధ ఏష శ్రీనన్దినాథప్రకటీకృతోఽయమ్ । వల్లోఽస్య సేవ్యో మరిచాజ్యయుక్తస్సేవ్యోఽథవా పిప్పలికాసమేతః ॥6॥ శ్లో॥ తతోపచారాః కర్తవ్యాస్సర్వే క్షయగదోదితాః । ముద్గం ఘృతం చ భోక్తవ్యం త్యాజ్యం సూతవిరోధి యత్ ॥7॥ శ్లో॥ యక్ష్మాణం బహురూపిణం జ్వరగణం గుల్మం తథా విద్రధిం । మన్దాగ్నిం స్వరభేదకాసమరుచిం వాన్తిం చ మూర్ఛాం భ్రమమ్ । అష్టావేవ మహాగదాన్గదగణాన్పాణ్డ్వామయం కామలాం। పిత్తార్తిం సకలగ్రహాన్బహువిధానన్యాంస్తథా నాశయేత్ ॥8॥

అ॥ సువర్ణభస్మ 1 భా, రసభస్మ 2 భా, ముత్యభస్మ 3 భా, శు॥ గంధకము 4 భా, హేమమాక్షికభస్మ 5 భా, రజతభస్మ 4 భా, పగడభస్మ 7 భా, శు॥ టంకణము 2 భా, వీనిని మాదీఫలరసముతో మూడురోజులు మర్దించి ఉండజేసి మట్టిచే పూయబడిన వస్త్రముతో చుట్టి తీవ్రమైన ఎండలో ఎండించి ఒకకుండయందు ఉప్పు పోసి దానిమధ్యయందా గోలకము నుంచి కుండపైన మూకుడు మూసి సంధిబంధనము చేసి నాలుగుజాములు వండి తీసి నూరి వజ్రభస్మ 1 భా, ఆ భస్మ లేకపోయినచో వైక్రాంతభస్మ 1 భా, కలపవలయును. ఇట్లు సిద్ధమైనది మహామృగాంక మనబడును. ఇది నందినాథునిచే చెప్పబడెను. దీనిని మిరియాలచూర్ణము, నెయ్యి, వీనితోగాని పిప్పళ్ళచూర్ణముతోగాని వల్లపరిమితిగ సేవింపవలయును. క్షయవ్యాధికి చెప్పబడిన ఉపచారముల నన్నిటిని చేయవలయును. పెసరపప్పును, నెయ్యిని, పుచ్చుకొనవలయును. పాదరసమునకు విరుద్ధములైనవానిని విడిచిపెట్టవలయును. ఈవిధముగ చేసినచో అనేకవిధములైన క్షయ, జ్వరసముదాయము, గుల్మము, విద్రధి, అగ్నిమాంద్యము, స్వరభేదము, దగ్గు, అరుచి, వాంతి, మూర్ఛ, భ్రమ, వాతవ్యాధి మొదలగు

ఎనిమిదిమహావ్యాధులు, వ్యాధిసముదాయములు, పాండువు, కామిల, పైత్యవ్యాధులు, సమస్తగ్రహములు, ఇతరమైన అనేకవ్యాధులు, ఇవి నశించును.

మహామృగాంకరసము (ప్రకారాంతరము)

శ్లో॥ శుద్ధసూతం స్వర్ణభూతిం జమ్బీరైర్మర్దయేద్దినమ్ ।తయోర్ద్విగుణితం తామ్రం త్రిభిస్తుల్యం తు గన్ధకమ్ ॥1॥ టఙ్కణం గన్ధకార్ధం చ సర్వం జమ్బీరజైర్ద్రవైః ।చతుర్యామం విమర్ద్యాఽథ వస్త్రే బద్ధ్వా విపాచయేత్ ॥2॥ డోలాయన్త్రే చారనాలే యామాదుద్ధృత్య శోషయేత్ । తతో మృణ్మయభాణ్డాన్తర్లవణం చాఙ్గులద్వయమ్ ॥3॥ ఊర్ధ్వాధశ్చాప్త కృత్వా చ గోలకం వస్త్రకైస్తతః । లవణైః పూరితే భాణ్డే మధ్యే ధృత్వా దినం పచేత్ ॥4॥ పాచ్యం క్రమాగ్నినా సిద్ధో రసశ్చాయం మృగాఙ్కకః । అనేనైవ ప్రకారేణ మృగాఙ్కాన్పాచయేద్రసాన్ ॥5॥ రాజరోగనివృత్త్యర్థం దేయం చాజ్యసితాయుతమ్ । దశభిర్మరిచైస్సార్ధం పిప్పలీమధునాఽపి వా ॥6॥

అ॥ శు॥ రసము 1 భా, సువర్ణభస్మ 1 భా, వీనిని మొదట నిమ్మకాయల రసముతో ఒకరోజు మర్దించి తామ్రభస్మ 4 భా, శు॥ గంధకము 6 భా, శు॥ టంకణము 3 భా, వీనిని కలిపి నిమ్మకాయలరసముతో నాలుగుజాములు మర్దించి బట్టయందు మూటకట్టి డోలాయంత్రమున కలియందు ఒకజాము వండి తీసి ఎండించి ఒకకుండలో రెండంగుళములఉప్పును పోసి క్రిందుమీదుల నెనిమిదిసార్లు బట్టతో చుట్టబడిన యామందుఉండయొక్క మూటను ఆ ఉప్పుమీదనుంచి పైన ఉప్పు బాగుగపోసి ఒకరోజు క్రమాగ్నులచే వండవలయును. ఇట్లు సిద్ధమైనది మహామృగాంక రస మనబడును. ఈవిధముగనే మృగాంకరసములను వండవలయును. దీనిని నెయ్యి, పంచదార, వీనితోగాని పదిమిరియాలచూర్ణముతోగాని పిప్పలిచూర్ణము, తేనె, వీనితోగాని సేవించినయెడల రాజయక్ష్మ పోవును.

మృగాంకరసము

శ్లో॥ రసభూతిం స్వర్ణభూతిం నిష్కం నిష్కం ప్రకల్పయేత్ । శఙ్ఖగన్ధకముక్తానాం ద్వౌ ద్వౌ నిష్కౌ తు చూర్ణయేత్ ॥1॥ ముక్తాభావే వరాటం వా రసభాగం చ టఙ్కణమ్ । వహ్నిగోక్షురక్వాథేన మర్దయేత్ప్రహరద్వయమ్ ॥2॥ తద్గోలకం విశోష్యాథ భాణ్డే లవణపూరితే । పచేద్యామచతుష్కం చ మృగాఙ్కోఽయం మహారసః ॥3॥ రోగరాజనివృత్త్యర్థం చతుర్గుఞ్జామితం ఘృతైః । దాతవ్యం మరిచైస్సార్ధం పిప్పలీమధునాఽపి వా ॥4॥

ఆ॥ రసభస్మ 1 నిష్కము, సువర్ణభస్మ 1 ని, శంఖభస్మ 2 ని, శు॥ గంధకము 2 ని, ముత్యభస్మ 2 ని, ముత్యభస్మ లేనిచో గవ్వలభస్మ 2 ని, శు॥ టంకణము 1 ని, వీనిని చిత్రమూలము, వల్లేరు, వీనియొక్క రసములతో రెండుజాములు మర్దించి ఉండచేసి ఎండించి ఉప్పుతో నిండింపబడిన కుండయందుంచి నాలుగుజాములు వండవలయును. ఈ మృగాంకరసమును నెయ్యి, మిరియాలచూర్ణము, వీనితోగాని పిప్పళ్ళచూర్ణము, తేనె, వీనితోగాని నాలుగురిగువిందగింజలపరిమితిగ సేవించినచో రాజయక్ష్మ నశించును.

లఘుమృగాంకరసము

శ్లో॥ రసభూతిం హేమభూతిం తుల్యం గుఞ్జాద్వయం పృథక్ । పూర్వవచ్చానుపానేన మృగాఙ్కోఽయం క్షయాపహః । ఛాగీదుగ్ధానుపానేన పథ్యం చైవ యథాక్రమమ్ ॥1॥

ఆ॥ రసభస్మ, సువర్ణభస్మ, ఇవి సమభాగములు కలిపి నాలుగుగురివిందగింజల పరిమితిగ ఇదివఱలో చెప్పబడిన అనుపానములతో సేవించుచు మేకపాలను త్రాగి సరియైన పథ్యము చేసినచో ఈ మృగాంకరసము క్షయను పోగొట్టును.

రాజమృగాంకరసము

శ్లో॥ రసభస్మ త్రిభాగం చ భాగైకం హేమభస్మకమ్ । మృతతామ్రస్య భాగైకం శిలాగన్ధకతాలకమ్ ॥1॥ ప్రతిభాగద్వయం శుద్ధమేకీకృత్య విచూర్ణయేత్ । వరాటాన్పూరయేత్తేన హ్యజాక్షీరేణ టఙ్కణమ్ ॥2॥ పిష్ట్వా తేన ముఖం రుద్ధ్వా మృద్భాణ్డే సన్నిధాపయేత్ । శుష్కం గజపుటే పాచ్యం చూర్ణయేత్స్వాఙ్గశీతలమ్ ॥3॥ రసో రాజమృగాఙ్కోఽయం చతుర్గుఞ్జః క్షయాపహః । ఏకోనవింశన్మరిచైర్ఘృతేన సహ భక్షయేత్ ॥4॥ దశానాం పిప్పలీనాం చ చూర్ణం దత్వా ప్రదాపయేత్ । క్షయే కాసే జ్వరే పాణ్డౌ గ్రహణ్యామతిసారకే ॥5॥

ఆ॥ రసభస్మ 3 భా, సువర్ణభస్మ 1 భా, తామ్రభస్మ 1 భా, శు॥ మణిశిల 2 భా, శు॥ గంధకము 2 భా, శు॥ తాళకము 2 భా, వీనిని కలిపి నూరి గవ్వలయందుంచి మేకపాలతో నూరబడిన టంకణముచే ఆగవ్వలయొక్క ముఖములను మూసి కుండయందుంచి మూకుడు కప్పి సంధిబంధనముచేసి ఎండినపిదప గజపుటము వేసి సాంగశీతలమున తీసి చూర్ణము చేయవలయును. ఈ రాజమృగాంకరసమును 19 మిరియములు, 10 పిప్పళ్లు, వీనియొక్క చూర్ణము నెయ్యి వీనితో నాలుగుగురివిందగింజల పరిమితిగ సేవించినచో క్షయ, దగ్గు, జ్వరము, పాండువు, గ్రహణి, అతిసారము, ఇవి నశించును.

రత్నరాజమృగాంకరసము

శ్లో॥ నీలం వజ్రం చ వైడూర్యం తార్క్ష్యకం చ ప్రవాలకమ్ । గోమేదకం మౌక్తికం చ మాణిక్యం పుష్యరాగకమ్ ॥1॥ తామ్రం తీక్ష్ణాభ్రకే కృష్ణం కాన్తసిందూరసవర్ణకే । గన్ధం సూతం విషం తాలం సమాంశం చిత్రకద్రవైః ॥2॥ విశ్వౌషధరసైర్మర్ద్యం వాలుకాయన్త్రకే పచేత్ । త్రిదినం లశునాద్యుక్తం స్వాఙ్గశీతలముద్ధరేత్ ॥3॥ మర్దయేచ్చూర్ణమాఖ్యాతం రత్నరాజమృగాఙ్కకమ్। ఏతస్య మాషమాత్రాం చ భక్షయేత్ క్షయరోగజిత్ ॥4॥

ఆ॥ నీలభస్మ, వజ్రభస్మ, వైడూర్యభస్మ, పచ్చలభస్మ, పగడభస్మ, గోమేదికభస్మ, ముత్యభస్మ, కెంపులభస్మ, పుష్యరాగభస్మ, తామ్రభస్మ, లోహభస్మ, అభ్రకభస్మ, మాండూరభస్మ, కాంతభస్మ, సువర్ణభస్మ, శు॥ గంధకము, శు॥ రసము, శు॥ నాభి, శు॥ తాళకము, వీనిని సమభాగములుగ గ్రహించి చిత్రమూలము, శుంఠి, వీని రసములతో మర్దించి వాలుకాయంత్రమునందు మూడురోజులు క్రమప్రకారముగ వండి సాంగశీతలమున తీసి నూరి చూర్ణము చేయవలయును. ఈ రత్నరాజమృగాంకరసమును మాషప్రమాణముగ సేవించినచో క్షయ నశించును.

మౌక్తికరాజమృగాంకరసము

శ్లో॥ రసేన తుల్యం కనకం తయోర్ద్వై సామ్యేన యుఞ్జ్యాన్నవమౌక్తికాని । రసప్రమాణో బలిరఙ్ఘ్రిభాగః క్షారశ్చ సర్వం తుషవారిణా తు ॥1॥ సంమర్ద్య వస్త్రే తు నిధాయ గోలం దినం పచేత్తం లవణేన పూర్ణే । భాణ్డే మృగాఙ్కోఽయమతిప్రగల్భః క్షయాగ్నిమాన్ద్యగ్రహణీగదేషు ॥2॥ సాజ్యోషణాభిర్మధుపిప్పలీభిర్వల్లోఽస్య దేయో న తతోఽధికస్తు । పథ్యం హితం శీతలమేవ యోజ్యం త్యాజ్యం సదా పిత్తకరం విదాహి ॥3॥

ఆ॥ శు॥ రసము 1 భా, సువర్ణభస్మ 1 భా, ముత్యభస్మ 2 భా, శు॥ గంధకము 1 భా, శు॥ టంకణము $\frac{1}{4}$ భా, వీనిని తాండ్రకషాయముతో నూరి ఉండచేసి మట్టిచే పూయబడిన వస్త్రమునందుంచి దానిని, ఉప్పుతోనిండింపబడిన భాండమునందుంచి ఒకరోజు వండవలయును. గాఢమైన యీ మృగాంకరసమును నెయ్యి, మిరియాలచూర్ణము, వీనితోడను తేనె, పిప్పళ్ళచూర్ణము, వీనితోడను వల్లప్రమాణముగ సేవించినచో క్షయ, అగ్నిమాంద్యము, గ్రహణీరోగము, ఇవి నశించును. వల్లప్రమాణముకంటె ఎక్కువగ సేవింపరాదు. హితకరమైనట్టియు, శీతవీర్యము కలిగినట్టియు, పదార్థములనే భుజింపవలయును, పైత్యమును తాపమును కలిగించు పదార్థములను

ఎప్పుడును భుజింపకూడదు.

నవరత్నరాజమృగాంకరసము

శ్లో॥ సూతం గన్ధకహేమతారరసకం వైక్రాన్తకాన్తాయసం । వజ్రం నాగవవిప్రవాలవిమలామాణిక్యగారుత్మతమ్ । తాప్యం మౌక్తిక పుష్యరాగజలజం వైడూర్యకం శుల్బకం । శుక్తిస్తాలకమభ్రహిఙ్గుల శిలాగోమేదనీలం సమమ్ ॥1॥ గోక్షూరైః ఫణివల్లిసింహవదనాముణ్డీ కణాచిత్రకై । రిక్షుచ్ఛిన్నరుహాహారప్రియజయాదాక్షావరీజద్రవైః । శోఫఘ్నీశతపర్వికామధుజలైస్తచ్ఛాల్మలీధాతకీ । జాతీసన్యబలా చతుష్టయజలక్ష్వఙ్గదేవపుష్పద్రవైః ॥2॥ కర్కోటైస్త్వథ నాగకేసర జలైర్భావ్యం పృథక్సప్తధా । భాణ్డే సిన్ధుభృతే మృగాఙ్కవదయం పాచ్యః క్రమాగ్నౌ దినమ్ । భూయః ప్రాక్సముదాహృతైర్ద్రవ చయైస్తం భావయేత్పూర్వవత్పశ్చాత్తుల్యవిభాగశీతలరజః కస్తూరికా భావనా ॥3॥ గోప్యాద్గోప్యతరం రసాయనమిదం శ్రీశఙ్కరేణోదితం గుఞ్జాం సిన్ధుయుతం కణామధుయుతం శోఫే చ పాణ్డ్వామయే । వాత వ్యాధిముపద్రవైశ్చ సహితం మేహాంస్తథా వింశతిం । సంయోజ్యా చ హరీతకీ గుడయుతా వాతాస్రికే దుర్జయే ॥4॥ గమ్భారే చ గుడూచిసత్వచపలాక్షౌద్రైస్తు సంయోజిత । స్త్వాధ్మానారుచిశూల మాన్ద్యకసనావస్మారవాతోదరాన్ । శ్వాసాన్ సంగ్రహణీం హలీ మకమథో సర్వజ్వరాన్నాశయే । ద్ధాతూన్పోషయతి క్షయం క్షప యతి శ్యామాశతం యౌవనమ్ । ప్రౌఢాటోపయుతం కరోతి సహసా తారుణ్యగర్వోజ్ఝితం । సిద్ధో రాజమృగాఙ్క ఏష జయతి స్వస్వానుపానైర్గదాన్ ॥5॥

అ॥ శు॥ రసము, శు॥ గంధకము, సువర్ణభస్మ, రజతభస్మ, శు॥ కఫరి, వైక్రాంత భస్మ, కాంతభస్మ, లోహభస్మ, వంగభస్మ, సీసభస్మ, వజ్రభస్మ, పగడభస్మ, విమల భస్మ, మాణిక్యభస్మ, మరకతభస్మ, హేమమాక్షికభస్మ, ముత్యభస్మ, పుష్యరాగభస్మ, శంఖభస్మ, వైడూర్యభస్మ, తామ్రభస్మ, ముత్యపుచిప్పలభస్మ, శు॥ తాళకము, అభ్రక భస్మ, శు॥ ఇంగిలీకము, శు॥ మణిశిల, గోమేదభస్మ, నీలభస్మ. వీనిని సమభాగములుగ గ్రహించి పల్లేరు, తమలపాకులు, అడ్డసరము, బోడసరము, పిప్పళ్లు, చిత్రమూలము, చెఱుకు, తిప్పతీగ, మారేడు, గంజాయి, ద్రాక్షపండ్లు, పిల్లిపీచర, గలిజేరు, నల్లగరిక, యష్టిమధుకము, కురువేరు, బూరుగ, ఆరెపువ్వు, జాజికాయలు, బలాచతుష్టయము, దాసెనచెక్క, లవంగములు, కంకోలములు, నాగకేసరములు, వీనియొక్క రసములతో

ప్రత్యేకముగ ఏడేసిసారులు భావన చేసి ఉప్పుతో నింపబడిన కుండయందు మృగాంక రసమువలెనే క్రమాగ్నులయందు ఒకరోజు వండి తీసి పూర్వమందు చెప్పబడిన రస ములతో తిరిగి పూర్వమువలెనే భావన చేసి పచ్చకర్పూరమును, కస్తూరిని, సమభాగ ములుగ కలిపి భావన చేయవలెను. ఇది మిక్కిలి గోపనీయము. ఈ రసాయనము శంకరునిచే చెప్పబడెను. దీనిని గురువిందగింజపరిమితిగ సైంధవలవణము, పిప్పళ్ళ చూర్ణము, తేనె, వీనితో సేవించినయెడల నంజు, పాండువ్యాధి, ఉపద్రవములతో కూడిన వాతవ్యాధులు, ఇరువది మేహములు, ఇవి నశించును. కరక్కాయలచూర్ణము, బెల్లము, వీనితో సేవించినయెడల కఠినమయినట్టియు, అంతరాశ్రయమయినట్టియు, వాతరక్తము నశించును. తిప్పసత్తు, పిప్పళ్ళచూర్ణము, తేనె, వీనితో సేవించినయెడల కడుపుబ్బరము, అరుచి, శూల, అగ్నిమాంద్యము, దగ్గు, అపస్మారము, వాతోదరము, శ్వాస, సంగ్రహణి, హలీమకము, సమస్తజ్వరములు, క్షయ, ఇవి నశించును. ధాతు వులు వృద్ధిపొందును. దీనిని సేవించువాడు మిక్కిలి మదించినవాడై యౌవనవతు లయిన నూరుగురు స్త్రీలయొక్క మదము నణగగొట్టును. ఈ రాజమృగాంకరసమును ఆ యా అనుపానములతో సేవించినయెడల సమస్తవ్యాధులు నివారించును.

నవరత్నమహారాజమృగాంకరసము

శ్లో॥ రసభస్మ త్రిభాగం చ షడ్భాగం హేమభస్మకమ్ । మృత తామ్రం చైకభాగం ద్విభాగం రౌప్యభస్మకమ్ ॥1॥ తత్తుల్యే నాగవఙ్గే చ వజ్రమేకం చతుర్గుణమ్ । గోమేదకం చ ద్విగుణం కాశ్మీరం సప్త మౌక్తికమ్ ॥2॥ పద్మరాగేన్ద్రనీలే చ రాజావర్తం తథైవ చ । గరుడోద్గార వైక్రాన్తే ప్రవాలం హేమమాక్షికమ్ ॥3॥ తీక్ష్ణం కాన్తం వ్యోమ గన్ధా పఞ్చభాగం పృథక్పృథక్ । కదలీకన్దసారేణ మాలతీపుష్పజ ద్రవైః ॥4॥ ఉశీరద్వయసారేణ గోక్షురేణ విమర్దయేత్ । ఏలాలవఙ్గ సారేణ ఘనసారవరీరసైః ॥5॥ ముసలీమూలసారేణ మర్దయేచ్చ పృథక్పృథక్ । త్రియామం వాలుకాయన్త్రే పాచయేత్కమలాగ్నినా ॥6॥ స్వాఙ్గశీతలముద్ధృత్య పూర్వద్రావైర్విమర్దయేత్ । మహారాజమృగాఙ్కోఽయం రాజయక్ష్మరుజాపహః ॥7॥ పీనసం శ్వాసకాసౌ చ పాణ్డు కామలహృద్రుజాః । మహోదరార్శోగ్రహణీవాతపిత్తహలీమకాన్ ॥8॥ దీపకం వృష్యమాయుష్యం కాన్తిశ్రీబలవర్ధకమ్ । తుష్టిపుష్టికరం మేధ్యం సర్వరోగేషు యోజయేత్ ॥9॥ వల్లక్రమమితం సేవ్యం సితాజ్య మధుసంయుతమ్ । వలీపలితవిధ్వంసి కామదం శుభదం తథా ॥10॥ మేహఘ్నం ప్రీతిదం సేవ్యం పరదృగ్జ్ఞానసాధకమ్ । పాణ్డ్వాదిగ్రహణీ

శూలమూత్రాఘాతాశ్మరీహరమ్ ॥11॥ జ్వరఘ్నమతివృష్యం చాప్య తీవ రతికారకమ్ । మహారాజమృగాఙ్కోఽయం సర్వరోగహరః పరమ్ ॥12॥

ఆ॥ రసభస్మ 3 భా, సువర్ణభస్మ 6 భా, తామ్రభస్మ 1 భా, రజతభస్మ 2భా, సీసభస్మ 2 భా, వంగభస్మ 2 భా, వజ్రభస్మ 1 భా, గోమేదికభస్మ 4 భా, కుంకుమపువ్వు 2 భా, ముత్యభస్మ 7 భా, కెంపులభస్మ 7 భా, నీలభస్మ 7 భా, రాజావర్తభస్మ 7 భా, పచ్చలభస్మ 5 భా, వైక్రాంతభస్మ 5 భా, పగడభస్మ 5 భా, హేమమాక్షికభస్మ 5 భా, లోహభస్మ 5 భా, కాంతభస్మ 5 భా, అభ్రకభస్మ 5 భా, శు॥ గంధకము 5 భా, వీనిని గ్రహించి అరటిదుంప, మాలతీపుష్పములు, వట్టివేళ్లు, తెల్లవట్టివేళ్లు, పల్లేరు, ఏలకులు, లవంగములు, తుంగగడ్డలు, పిల్లితేగలు, నేలతాడి, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ మర్దించి వాలుకాయంత్రమునందు కమలాగ్నిచే మూడుజాములు వండి స్వాంగశీతలమున తీసి పూర్వపురసములతో మరల మర్దింపవలయును. ఈ మహారాజమృగాంకరసమును పంచదార, నెయ్యి, తేనె, వీనితో వల్లపరిమితిగ సేవించినయెడల రాజయక్ష్మ, జలుబు, శ్వాస, కాస, పాండువు, కామిల్ల, హృద్రోగము, మహోదరము, అర్శస్సు, గ్రహణి, వాతవ్యాధులు, పైత్యవ్యాధులు, హలీమకము, సమస్తవ్యాధులు, శరీరము ముడతలుపడుట, వెండ్రుకలు నెరయుట, మేహములు, పాండువుమొదలగు వ్యాధులు, గ్రహణి, శూల, మూత్రాఘాతము, అశ్మరి, జ్వరము, ఇవి నశించును, మరియు అగ్నిదీప్తి, వీర్యవృద్ధి, ఆయుర్వృద్ధి, కాంతి, సంభోగశక్తి, మనస్సంతోషము, శరీరపుష్టి, బుద్ధికుశలత, కోరికలు నెరవేరుట, శుభములు, ప్రీతి, పరదృష్టిజ్ఞానము, మిక్కిలి వీర్యవృద్ధి, మిక్కిలి సంభోగశక్తి, ఇవి కలుగును. ఈ మహారాజమృగాంకరసము సర్వరోగములను హరింపజేయును.

విషూచీవిధ్వంసకరసము

శ్లో॥ టఙ్కణం మాక్షికం శుణ్ఠీం పారదం గన్ధకం విషమ్। గరలం సమభాగం స్యాత్సర్వేషాం హిఙ్గులం సమమ్ ॥1॥ మర్దయేజ్జమ్భజద్రావైర్వటీ కార్యా ప్రయత్నతః । శ్వేతసర్షపతుల్యా చ మృతసంజీవనీ తథా ॥2॥ విషూచీం నాశయత్యాశు దధ్యన్నం పథ్యమాచరేత్। త్రిదోషోత్థమతీసారం సర్వోపద్రవసంయుతమ్ ॥3॥

అ॥ పాం॥ వెలిగారము, మాక్షికభస్మ, శుంఠి, శు॥ పాదరసము, శు॥ గంధకము, శు॥ నాభి, గరళము, వీనిని సమభాగములుగను శు॥ ఇంగిలీకమును, వీని అన్నిటియొక్క సముదాయముల సమానముగను గ్రహించి నిమ్మకాయరసముతో మర్దించి తెల్లఆవాలపరిమితిగ మాత్రలను చేయవలయును. దీనిని సేవించినచో విషూచి (కలరా) వెంటనే నశించును. పెరుగుఅన్నమును పథ్యముగ భుజింపవలయును. త్రిదోషములవలన పుట్టినట్టియు సమస్తోపద్రవములతో కూడినట్టియు అతిసారము నశించును.

గోరోచనముమాత్రలు

వ॥ గోరోచనము 1 భా, రసకర్పూరము 1భా, రససిందూరము 1భా, మిరియాలచూర్ణము 1 భా, కటుకరోహిణి 1 భా, నాభి $\frac{1}{2}$ భా, కస్తూరి $\frac{1}{4}$ భా, వీనిని లవంగకషాయముతో మర్దించి పెసరగింజలంతమాత్రలను చేయవలయును. వీనిని చంటిపిల్లలకు చనుపాలతో నియ్యవలయును.

గోరోచనముమాత్రలు (ప్రకారాంతరము)

వ॥ గోరోచనము 1 భా, కటుకరోహిణి 2 భా. ఇంగిలీకము 1 భా, రసకర్పూరము 1 భా, కుంకుమపువ్వు 1 భా, అక్కలకర్ర 1 భా, లవంగములు 1 భా, నాభి $\frac{1}{2}$ భా, వీనిని మిరియాలకషాయముతో మర్దించి పెసరగింజలంతమాత్రలను చేయవలయును. వీనిని చనుపాలతోగాని ఆయాయిఅనుపానములతోగాని చంటిపిల్లలకియ్యవలయును. జలుబు, జ్వరము, దగ్గు, వాంతి, అజీర్ణము, విరేచనములు, ఎగరొప్పు, కడుపుబ్బరము, మలబంధము, మొదలగునవి నశించును. ఆయాయి రోగానుపానములతో పెద్దవారుకూడ పుచ్చుకొనవచ్చును.

మృగాంకపోటలీరసము

శ్లో॥ శఙ్ఖనాభిం గవాం క్షీరైః పేషయేన్నిష్కషోడశ । తేన మూషా ప్రకర్తవ్యా తన్మధ్యే భస్మసూతకమ్॥1॥ నిష్కార్ధం గన్ధకాత్త్రీణి చూర్ణీకృత్య వినిక్షిపేత్ । రుద్ధ్వా తద్వేష్టయేద్వస్త్రైర్మృత్తికాం లేపయేద్బహిః ॥2॥ శోష్యం గజపుటే పాచ్యం మూషయా సహ చూర్ణయేత్ । గుఞ్జామాత్రః క్షయం హన్తి మృగాఙ్కః పోటలీరసః ॥ 3 ॥

ఆ॥ శంఖముయొక్క మొదటి భాగములను 16 నిష్కములుగ గ్రహించి ఆవుపాలతో నూరి దానిని మూష (డిప్ప)గా చేయవలయును. రసభస్మ $\frac{1}{2}$ నిష్కము, శు॥ గంధకము 3 నిష్కములు, వీనిని చూర్ణము చేసి ఆ మూషయందుంచి మూతమూసి దానికి బట్టను చుట్టి పైన మట్టిపూసి ఎండించి గజపుటము వేసి మూషతోకూడ చూర్ణముచేయవలయును. ఈ మృగాంకపోటలీరసమును గురువిందగింజపరిమితిగ సేవించినచో క్షయ పోవును.

ఆనందరసము

శ్లో॥ నాగం వఙ్గం తామ్రభస్మ శుద్ధపారదగన్ధకౌ । అయస్కాన్తం చాభ్రలోహ రాజావర్తం చ మౌక్తికమ్ ॥ 1 ॥ విద్రుమం మృతతారం చ కృష్ణారమ్భాప్రసూనయోః । స్వరసేన తు ఖల్వే చ త్రిదినం మర్దితం పృథక్ ॥ 2 ॥ కాచకూప్యాం నివేశ్యాథ యన్త్రే విద్యా

ధగే పచేత్ । సాఙ్గశీతలముద్ధృత్య గన్ధపుష్పాక్షతార్చనమ్ ॥ 3 ॥ ధూపం దీపం చ నైవేద్యం తామ్బూలం చ సమర్పయేత్ । తథా రసైః పునర్భావ్యం కస్తూరీం కుఙ్కుమం క్షిపేత్ ॥ 4 ॥ కర్పూరం నాగముస్తైస్తు మర్దయేద్యామమాత్రకమ్ । తతస్సంచూర్ణితం కుర్యాత్ వల్లమాత్రం ప్రమాణతః ॥5॥ సక్షౌద్రమాగధీచూర్ణం భక్షితం చ క్షయాపహమ్ । పాణ్డూదరాన్పృఙ్ఖ కాసాన్పీనసం చ హలీమకమ్ ॥6॥ జీర్ణజ్వరం యక్ష్మరాజం ప్లీహప్రదరగుల్మకాన్ । సర్వవాతానుయాన్పిత్తాన్ క్షయకాసం జ్వరం హరేత్ ॥ 7 ॥ దీపకం వృష్యమాయుష్యం తేజోధాతువివర్ధకమ్ । బుద్ధిమాన్నీతిమాన్భూత్వా బహుస్త్రీభిర్భవేత్సుఖీ । ఆనన్దరసవిఖ్యాతస్సర్వరోగహరః పరమ్ ॥ 8 ॥

అ॥ సీసభస్మ, వంగభస్మ, తామ్రభస్మ, శు॥ రసము, శు॥ గంధకము, అయస్కాంతభస్మ, అభ్రకభస్మ, లోహభస్మ, రాజావర్తభస్మ, ముత్యభస్మ, పగడభస్మ, రజతభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి పిప్పళ్ళకషాయముతోడను, అంటిపువ్వురసముతోడను, ప్రత్యేకముగ మూడేసిరోజులు మర్దించి కాచకుప్పెయందుంచి విద్యాధరయంత్రమునందు వండి సాంగశీతలమున తీసి మంచిగంధము, పుష్పములు, అక్షతలు, వీనితో పూజించి ధూపము, దీపము, నైవేద్యము, తాంబూలము, వీనిని సమర్పించి మరల పూర్వపురసములతో భావన చేసి కస్తూరి, కుంకుమపువ్వు, పచ్చకర్పూరము, వీనిని కలిపి నాగముసలరసముతో నొకజాము మర్దించి పిదప చూర్ణము చేయవలయును. దీనిని తేనెతోకూడిన పిప్పళ్ళచూర్ణముతో వల్లపరిమితిగ సేవించిన యెడల క్షయ, పాండువు, ఉదరవ్యాధి, అయిదువిధములగు దగ్గులు, జలుబు, హలీమకము, జీర్ణజ్వరము, రాజయక్ష్మ, ప్లీహవ్యాధి, ప్రదరము, గుల్మము, సమస్తవాత వ్యాధులు, పైత్యవ్యాధులు, క్షయకాస, జ్వరము, ఇవి నశించును. అగ్నిదీప్తి, వీర్యవృద్ధి, ఆయుర్వృద్ధి, తేజస్సు, ధాతువృద్ధి, ఇవి కలుగును. దీనిని సేవించినవాడు బుద్ధిమంతుడును, నీతిమంతుడును, అయి చాలమంది స్త్రీలతో సుఖముగా రమించును. ఈ ఆనందరసము సమస్తరోగములను నివారింపజేయును.

పారదాదిలేపము

శ్లో॥ పారదం మర్దయేన్నిష్కం కృష్ణధత్తూరకద్రవైః । నాగవల్లీద్రవైర్వాఽథ వస్త్రఖణ్డం ప్రలేపయేత్ ॥ 1 ॥ తద్వస్త్రం మస్తకే బద్ధ్వా ధార్యం యామత్రయం తతః । యూకాః పతన్తి నిశ్చేష్టా సలిక్షా నాత్ర సంశయః ॥ 2 ॥

అ॥ నిష్కప్రమాణముకల పాదరసమును నల్లఉమ్మెత్తరసముతోగాని తమలపాకుల రసముతోగాని మర్దింపవలయును. దానిని చిన్నవస్త్రమునకు పూసి ఆవస్త్రమును తలకు చుట్టుకొని మూడుజాములు ఉంచుకొనినచో పేళ్లను, ఈళ్లను, తప్పక చచ్చి పడిపోవును.

ఉదయమార్తాండరసము (తామ్రమైనము)

శ్లో॥ పలోన్మితస్య శుల్బస్య సూక్ష్మపత్రాణి కారయేత్ । తత్సమం గన్ధకం దత్త్వా ఖల్వే సర్వం వినిక్షిపేత్ ॥ 1 ॥ జమ్బీరరససంయుక్తం దినం ఘర్మే నిధాపయేత్ । తతశ్శుల్బే ద్రవీభూతే రసకర్షం నియోజయేత్ ॥ 2 ॥ తత్సిద్ధముదరే యోజ్యం శోఫే చైవ భగన్దరే । నామ్నా తూదయమార్తాణ్డరస ఏవ ప్రకీర్తితః ॥ 3 ॥

అ॥ పలపరిమితికల శు॥ తామ్రమును పలుచని రేకులుగ చేసి ఆరేకులను, పలపరిమితికల శు॥ గంధకమును, ఖల్వమునందుంచి నిమ్మకాయలరసము పోసి ఎండయందుంచి తామ్రపురేకులు కరిగినపిదప కర్షపరిమితిగల రసభస్మను కలపవలయును. సిద్ధమైన దీనిని ఉదరవ్యాధి, నంజు, భగందరము, వీనియందు సేవింపవలయును. ఇది ఉదయమార్తాండరసమని చెప్పబడును.

కృచ్ఛ్రాంతకరసము

శ్లో॥ సూతం స్వర్ణం చ వైక్రాన్తం మృతం తుల్యం చ మర్దయేత్ । మధుయష్టీమేఘరసైర్ద్వియామం తచ్చ గోలకమ్ ॥1॥ శుష్కం బద్ధ్వా పుటేచ్చాపి కరీషాగ్నౌ మహాపుటే । మాషమాత్రం లిహేత్ క్షౌద్రైర్మూత్రకృచ్ఛ్రప్రశాన్తయే । జయన్తీ వా జయా శ్లేష్మకృచ్ఛ్రనుత్తణ్డులోదకైః ॥ 2 ॥

అ॥ రసభస్మ, సువర్ణభస్మ, వైక్రాంతభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి యష్టిమధుకము, తుంగగడ్డలు, వీని రసములతో రెండుజాములు నూరి ఉండజేసి ఎండించి మూకుళ్ళయందుంచి సంధిబంధనము చేసి ఏరుపిడకలతో ఒకరోజు పెద్దపుటము వేయవలయును. దీనిని తేనెతో మాషపరిమితిగ సేవించినచో మూత్రకృచ్ఛ్రము నశించును. తెక్కలినిగాని కరక్కాయనుగాని బియ్యపుకడుగుతో పుచ్చుకొనినచో శ్లేష్మమూత్రకృచ్ఛ్రము నశించును.

కర్పూరరసము

శ్లో॥ హిఙ్గులం చాహిఫేనం చ ముస్తకేన్ద్రయవం తథా । జాతీఫలం చ కర్పూరం సర్వం సంమర్ద్య యత్నతః ॥ 1 ॥ జలేన వటికా కార్యా ద్విగుఞ్జాపరిమాణతః । జ్వరాతిసారిణే చైవ తథాతీసారరోగిణే । షడ్విధాయాం గ్రహణ్యాం చ రక్తాతీసార ఉల్బణే ॥2॥

ఆ॥ శు॥ ఇంగిలీకము, శు॥ నల్లమందు, తుంగగడ్డలు, కొడిశపాలవిత్తులు, జాజికాయ, పచ్చకర్పూరము, వీనిని జలముతో బాగుగ నూరి రెండుగురిగింజల పరిమితిగల మాత్రలను చేయవలయును. వీనిని జ్వరాతిసారము, అతిసారము, అనువిధములైన గ్రహణి, ప్రవృద్ధమైన రక్తాతిసారము, వీనియందు సేవింపవలయును.

క్షయేశ్వరరసము

శ్లో॥ రసగన్ధకయోశ్చూర్ణమేకీకృత్యాభ్రకం తథా । హేమభస్మ సమం కృత్వా మర్దయేద్యామకద్వయమ్ ॥ 1 ॥ త్ర్యూషణాని లవఙ్గైలాటఙ్కణం హేమతుల్యకమ్ । కణ్టకార్యా రసైర్భావ్యమేకవింశతివారకమ్ ॥ 2 ॥ శిగ్రుబీజార్ద్రకరసైస్సప్తధా భావయేత్పృథక్ । రసః క్షయేశ్వరో నామ కాసశ్వాసక్షయాపహః । అనుపానం ప్రయోక్తవ్యం విభీతకఫలత్వచమ్ ॥ 3 ॥

ఆ॥ శు॥ రసము, శు॥ గంధకము, అభ్రకభస్మ, సువర్ణభస్మ, వీని నొక్కొక భాగముగ గ్రహించి రెండుజాములు నూరి త్రికటుకములు, లవంగములు, ఏలకులు, పాం॥ వెలిగారము, వీని నొక్కొకభాగముగ కలిపి నేలములగరసముతో 21 సారలును, మునగగింజలరసముతోడను అల్లపురసముతోడను ప్రత్యేకముగ ఏడేసిసారలును, భావన చేయవలయును. ఈ క్షయేశ్వరరసమును తానికాయపైబెరడుయొక్క అనుపానముతో సేవించినయెడల దగ్గు, వగర్పు, క్షయ, ఇవి నశించును.

రసదోషారియోగము

శ్లో॥ గన్ధకం మాషయుగ్మం చ నాగవల్లీదలైస్సహ । ఖాదయేత్పారదగ్రస్తో దోషశాన్తిస్తదా భవేత్ ॥ 1 ॥

ఆ॥ శు॥ గంధకమును రెండుమాషములపరిమితిగ తమలపాకులతో రసదోషము కలవాడు తినినయెడల రసదోషము వెంటనే శాంతినొందును.

బడబానలరసము

శ్లో॥ శుద్ధసూతం సమం గన్ధం మృతం తామ్రాభ్రటఙ్కణాన్। సాముద్రం చ యవక్షారం సర్జిసైన్ధవనాగరమ్ ॥ 1 ॥ అపామార్గస్య చ క్షారం పాలాశం వత్సనాభకమ్ । ప్రత్యేకం సూతతుల్యం స్యాచ్చూర్ణకార్ద్రేన మర్దయేత్ ॥ 2 ॥ హస్తికన్యాద్రవైశ్చాపహో చార్ద్రియుక్తం పుటేల్లఘు । మాషైకం భక్షయేన్నిత్యం రసోఽయం బడబానలః ॥ 3 ॥ సర్వగుల్మం నిహన్త్యాశు గ్రహణీం చ విశేషతః । సర్వాజీర్ణప్రశమకస్సర్వశూలవినాశకః ॥ 4 ॥

ఆ॥ శు॥ రసము, శు॥ గంధకము, తామ్రభస్మ, అభ్రకభస్మ, పాం॥ వెలిగారము, సాముద్రలవణము, యవక్షారము, స్వర్జికాక్షారము, సైంధవలవణము, శుంఠి, ఉత్తరేణిక్షారము, మోదుగక్షారము, శు॥ నాభి, వీనిని సమభాగములుగ గ్రహించి సెనగపులుసు, అజామోదము, కలబంద, అల్లము, వీనితో ఒకరోజు మర్దించి లఘుపుటము వేయవలయును. ఈ బడబానలరసమును మాషపరిమితిగ సేవించినచో సమస్తగుల్మములు, గ్రహణి, సమస్తములైన అజీర్ణములు, సమస్తశూలలు, పోవును.

కస్తూరికారసము

శ్లో॥ హిఙ్గులం చ విషం టఙ్కం జాతీకోశఫలే తథా। మరిచం పిప్పలీ చైవ కస్తూరీ చ సమాంశకాః ॥1॥ రక్తిద్వయం తతః ఖాదేత్సంనిపాతే సుదారుణే । శ్లేష్మరోగేషు సర్వేషు వాతరోగే తథైవ చ॥2॥

ఆ॥ శు॥ ఇంగిలీకము, శు॥ నాభి, పాం॥ వెలిగారము, జాపత్రి, జాజికాయ, మిరియాలు, పిప్పళ్ళు, కస్తూరి, వీనిని సమభాగములుగ గ్రహించి రెండురక్తులప్రమాణముగ సేవించినచో దారుణసంనిపాతము, సమస్తశ్లేష్మవ్యాధులు, వాతవ్యాధి, ఇవి నశించును.

మధుమేహాంతకరసము

శ్లో॥ స్వర్ణం రౌప్యం మౌక్తికం చ విశుద్ధం చ శిలాజతు । లోహమభ్రం తథా తాప్యం మధుయష్టీ చ పిప్పలీ॥1॥ మరిచం విశ్వకంచేతి సర్వమేకత్ర కారయేత్ । ప్రయత్నాత్ప్రహారం మర్ద్యం కజ్జలాకృతిసన్నిభమ్ ॥2॥ భృఙ్గరాజస్య నిమ్బస్య జమ్బ్వా అపి రసైః పృథక్ । ప్రమేహం వివిధం హన్తి మధుమేహం సుదుస్తరమ్ ॥3॥ వాతపిత్తసముద్భూతం సముద్భూతం తథా కఫాత్ । మధుమేహాన్తకో నామ ప్రమేహకులనాశకః ॥4॥

ఆ॥ సువర్ణభస్మ, రజతభస్మ, ముత్యభస్మ, శు॥ గోమూత్రశిలాజతు, లోహభస్మ, అభ్రకభస్మ, మాక్షికభస్మ, యష్టిమధుకము, పిప్పళ్లు, మిరియాలు, శుంఠి, వీనిని సమభాగములుగ గ్రహించి ఒకజాము కాటుకవలె నూరి గుంటగలగర, వేప, నేరేడు, వీనియొక్క రసములతో వేఱుగ మర్దింపవలయును. దీనిని సేవించినచో సమస్తప్రమేహములు, కఠినమైన మధుమేహము, వాతపిత్తకఫములవలన పుట్టిన మధుమేహము, ఇవి పోవును. ఈ మధుమేహాంతకరసము ప్రమేహసముదాయమును నశింపజేయును.

రక్తగుల్మాంతకరసము

శ్లో॥ తామ్రం దశగుణం స్వర్ణాత్స్వర్ణపాదం కటుత్రికమ్।త్రిఫలా వ్యోషతుల్యా స్యాత్త్రిఫలార్ధమయోరజః ॥ 1 ॥ అయసోఽర్ధం విషం

చైవ సర్వం మర్దయ యత్నతః । రక్తగుల్మాన్తకో నామ నాశయేద్రక్తగుల్మకమ్ ॥2॥

అ॥ తామ్రభస్మ 10 భా, సువర్ణభస్మ 1 భా, త్రికటుకములు $\frac{1}{4}$ భా, త్రిఫలములు $\frac{1}{4}$ భా, లోహభస్మ 1/8 భా, శు॥ నాభి 1/16 భా, వీనిని కలిపి నూరవలయును. ఈ రక్తగుల్మాంతకమును సేవించినచో రక్తగుల్మము నశించును.

మహామేహాంతకరసము

శ్లో॥ సువర్ణం తామ్రతీక్ష్ణే చాప్యాయసం నాగవిద్రుమే । ముక్తాఫలం కమ్బుకం చ పారదం గన్ధకం తథా ॥1॥ ఏతాని చార్ధభాగం స్యాత్పఞ్చభాగం చ రౌప్యకమ్। తత్సమం కాన్తలోహం చ తత్తుల్యం చాభ్రకం తథా ॥2॥ తత్తుల్యం, త్రపుకం చైవ శాల్మలీరసమర్దితమ్ । కాచకూప్యాం వినిక్షిప్య వాలుకాయన్త్రకే పచేత్ ॥3॥ స్వాఙ్గశీతలముద్ధృత్య ఖల్వమధ్యే వినిక్షిపేత్ । సర్వతుల్యం శిలాచూర్ణం తత్పాదాంశం రసేన్ద్రకమ్ ॥4॥ మృగాణ్డజం చార్ధభాగం త్రిఫలారసమర్దితమ్ । అమృతాచన్దనోశీరవటాశ్వత్థవరీరసైః ॥5॥ ముసలీక్షుగణేనాపి కన్యయా చ విమర్దితమ్ । వల్లద్వయప్రమాణం తు హ్యనుపానవిశేషకైః ॥6॥ సేవితో మధుమేహం చ నానామేహం నివారయేత్ । శుక్లమేహం చాతిమూత్రం మూత్రకృచ్ఛ్రం తథాఽశ్మరీమ్ ॥7॥ వసామేహం సురామేహం మజ్జామేహం చ తాపకమ్। లిఙ్గదాహం మూత్రదాహం ద్వివిధం ప్రదరం తథా ॥8॥ క్షయం పాణ్డుం శ్వాసకాసౌ నిద్రానాశం శిరోవ్యథామ్ । మేహాన్తకరసో నామ సర్వమేహకులాన్తకః ॥9॥

అ॥ సువర్ణభస్మ $\frac{1}{2}$ భా, తామ్రభస్మ $\frac{1}{2}$ భా, తీక్ష్ణలోహభస్మ $\frac{1}{2}$ భా, ఇనుపభస్మ $\frac{1}{2}$ భా, సీసభస్మ $\frac{1}{2}$ భా, పగడభస్మ $\frac{1}{2}$ భా, ముత్యభస్మ $\frac{1}{2}$ భా, శంఖభస్మ $\frac{1}{2}$ భా, శు॥ రసము $\frac{1}{2}$ భా, శు॥ గంధకము $\frac{1}{2}$ భా, రజతభస్మ 5 భా, కాంతభస్మ 5 భా, అభ్రకభస్మ 5 భా, వంగభస్మ 5 భా, వీనిని బూరుగరసముతో మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమునందు వండి సాంగశీతలమున తీసి ఖల్వమునందుంచి దానికి సమానమగు శిలాజతుభస్మను, నాల్గవభాగము రససిందూరము, అర్ధభాగము కోడిగ్రుడ్లపెంకులను, కలిపి త్రిఫలములు, తిప్పతీగ, మంచిగంధము, వట్టివేళ్లు, మఱ్ఱి, రావి, పిల్లిపీచర, నేలతాడి, ఇక్షుగణము, కలుబంద, వీనియొక్క రసములతో మర్దింపవలయును. దీనిని అనుపానవిశేషములతో రెండువల్లముల పరిమితిగ సేవించినయెడల మధుమేహము, సమస్తమేహములు, శుక్లమేహము, అతిమూత్రము, మూత్రకృచ్ఛ్రము, అశ్మరి, వసామేహము, సురామేహము, మజ్జామేహము, శరీరతాపము, మేఢ్రమునందు మంట, మూత్రము పోవునప్పుడు మంట, శ్వేతప్రదరము, రక్తప్రదరము, క్షయ, పాండువు, శ్వాస, కాస, నిద్రలేకపోవుట, తలనొప్పి, ఇవి నశించును. ఈ మేహాంతకరసము సర్వమేహములను నివారింపజేయును.

మహామేహాంతకరసము

శ్లో॥ మాణ్డూరస్వర్ణతారాభ్రరవిరసశిలాజిచ్చ వైక్రాన్తముక్తం। గన్ధం నాగం ప్రవాలాయసత్రపుభసితం కాన్తభస్మాపి తుల్యమ్।లామజ్జావాలుకాశ్రీమలయజపయసా సప్తవారం ప్రపిష్ట్వా । సేవ్యో ముద్గప్రమాణో యది సకలరుజా హన్తి మేహాన్తకోఽయమ్ ॥1॥ శ్లో॥ రక్తమేహం మూత్రకృచ్ఛ్రముదకం శుక్లమేహకమ్ । క్షయం పాణ్డుం జ్వరం శోషం శ్వాసం కాసం తథాఽరుచిమ్ । అనుపానవిశేషేణ సర్వమేహాన్వినాశయేత్ ॥2॥

అ॥ మాండూరభస్మ, సువర్ణభస్మ, రజతభస్మ, అభ్రకభస్మ, తామ్రభస్మ, రసభస్మ, శిలాజతుభస్మ, వైక్రాంతభస్మ, ముత్యభస్మ, శు॥ గంధకము, సీసభస్మ, పగడభస్మ, తీక్ష్ణలోహభస్మ, వంగభస్మ, కాంతభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి వట్టివేళ్లు, కురువేరు, మంచిగంధము, వీనియొక్క రసములతోడను ఆవుపాలతోడను ప్రత్యేకముగ ఏడేసిరోజులు నూరవలయును. ఈ మేహాంతకమును పెసరగింజపరిమితిగ సేవించినచో సకలవ్యాధులు, రక్తమేహము, మూత్రకృచ్ఛ్రము, ఉదకమేహము, శుక్లమేహము, క్షయ, పాండువు, జ్వరము, కృశించుట, శ్వాస, కాస, అరుచి, ఇవి పోవును. అనుపానవిశేషములతో సేవించినయెడల సమస్తమేహములు నశించును.

మహామేహాంతకరసము

శ్లో॥ ద్విభాగం కానకం భస్మ తుల్యం శుద్ధం చ గన్ధకమ్ । లోహభస్మ త్రిభాగం చ చతుర్భాగం మృతం రసమ్ ॥1॥ వంగభస్మ త్రిభాగం చ త్రిభాగం నాగభస్మకమ్ । ప్రవాలం మౌక్తికం చైవ గారుడం చ సమం సమమ్ ॥2॥ ఖల్వమధ్యే వినిక్షిప్య మాతులుఙ్గరసేన చ । ఇక్షుఖణ్డరసేనైవ శతావర్యా రసేన చ ॥3॥ దినమేకం విమర్ద్యం తు ద్రాక్షాఖర్జూరకైస్తథా । వటాశ్వత్థకషాయైశ్చ త్రిదినం చ విమర్దయేత్ ॥4॥ ద్విగుఞ్జాపరిమాణేన నవనీతేన సేవయేత్ । వాతమేహం శుక్లమేహం చేక్షుమేహం చ కృచ్ఛ్రకమ్ ॥5॥ రక్తమేహం మూత్రఘాతం క్షయకాసజ్వరాన్హరేత్ । మేహాన్తకరసో నామ పూజ్యపాదేన భాషితః ॥6॥

అ॥ సువర్ణభస్మ 2 భా, శు॥ గంధకము 2 భా, లోహభస్మ 3 భా, రసభస్మ 4 భా, వంగభస్మ 3 భా, సీసభస్మ 3 భా, పగడభస్మ 3 భా, ముత్యభస్మ 3 భా,

పచ్చలభస్మ 3 భా, వీనిని ఖల్వమునందుంచి మాదీఫలములు, చెఱుకుముక్కలు, పిల్లి పీచర, ద్రాక్షపండ్లు, ఖర్జూరపుపండ్లు, వీనియొక్క రసములతో నొక్కొక్క రోజును మఱ్ఱి, రావి, వీనియొక్క కషాయములతో మూడేసిరోజులును మర్దింపవలయును. దీనిని వెన్నతో రెండుగురివిందగింజల ప్రమాణముగ సేవించినచో వాత మేహము, శుక్లమేహము, ఇక్షుమేహము, మూత్రకృచ్ఛ్రము, రక్తమేహము, మూత్రాఘాతము, క్షయ, కాస, జ్వరము, ఇవి నశించును. ఈ మేహాంతకరసము పూజ్యపాదునిచే చెప్పబడెను.

మహామేహాంతకరసము

వ॥ సువర్ణభస్మ 1 భా, తామ్రభస్మ 1 భా, లోహభస్మ 1 భా, సీసభస్మ 1 భా, పగడభస్మ 1 భా, ముత్యభస్మ 1 భా, వజ్రభస్మ 1 భా, వైక్రాంతభస్మ 1 భా, శు॥ రసము 1 భా, శు॥ గంధకము 1 భా, రజతభస్మ 5 భా, కాంతభస్మ 5 భా, అభ్రకభస్మ 5 భా, వంగభస్మ 5 భా, వీనిని కలుబంద, నల్లకలువ, త్రికటుకములు, వీనిరసములతో మర్దించి వాలుకాయంత్రమునందు ఒకరోజు వండి చల్లారిన పిదప తీసి శిలాజతుభస్మ, తిప్పసత్తు, పచ్చకర్పూరము, లవంగములు, జాజికాయలు, వీనిని ప్రత్యేకముగ మందునకు నాల్గవవంతు చొప్పునను, కస్తూరిని ½ భాగముగను, కలిపి తుంగగడ్డలు, వట్టివేళ్ళు, మంచిగంధము, కురువేరు, వీనియొక్క రసములతో మర్దింపవలయును. దీనిని పంచదార, వెన్న, తేనె, మొదలగు అనుపానములతో మూడుగురివిందగింజలపరిమితిగ సేవించినయెడల ఇక్షుమేహము, అతిమూత్రము, మధుమేహము, సురామేహము, వసామేహము, హారిద్రామేహము, శుక్లమేహము, పాండువు, క్షయ, కృశించుట, దగ్గు, దౌర్బల్యము, ఉత్తాపనశక్తిలేకపోవుట, కాళ్ళుమంటలు, చేతులుమంటలు, తలనాదు, నడుమునొప్పులు, మూత్రముపోవునప్పుడుమంట, జీర్ణజ్వరము, అజీర్ణము, రక్తార్శస్సు, గ్రహణి, ప్రదరములు, మొదలగువ్యాధులు పోవును. శరీరకాంతి, బుద్ధికుశలత, ఇంద్రియబలము, ఇవి కలుగుటయేగాక చాలమంది స్త్రీలతో రమించుశక్తికూడ కలుగును. ఈ మేహాంతకరసము వీర్యవృద్ధిని చేయును. ముసలితనమును, వ్యాధులను, పోగొట్టును.

మహామేహాంతకరసము (పుటయోగము)

శ్లో॥ చతుర్భాగం హాటకం చ రసభస్మ చ రౌప్యకమ్ । తీక్ష్ణభూతిం వజ్రభస్మ నాగం వైక్రాన్తమభ్రకమ్ ॥1॥ శిలాం చ గన్ధకం చైవ ప్రత్యేకం చ త్రిభాగకమ్ । సుముహూర్తే క్షిపేత్ఖల్వే త్రిఫలాద్రవమర్దితమ్ ॥2॥ మోదకార్క ఛాయయా శుష్కాన్ పుటేత్సాఙ్గశీతలమ్ । ఉశీర చన్దనరసైశ్చ తస్రో భావనా స్తథా ॥3॥ చతుర్గుఞ్జాప్రమాణేన శర్కరా మధుసంయుతమ్ । మధుమేహం చేక్షుమేహం చాఙ్గతాపం చ నాశయేత్ ॥4॥ ఉదకం శుక్లమేహం చ లాలాతన్తువినాశకమ్ । ఏకాదశక్షయాన్హన్తి కాసశ్వాసౌ నిహన్తి చ ॥5॥ లిఙ్గదాహం శిరోదాహం నానా

రోగాన్నివారయేత్ । బలపుష్టికరం వృష్యం భక్షణాదమృతం భవేత్ । మేహాన్తకరసో నామ్నా మూత్రరోగనివారకః ॥6॥

అ॥ బంగారుభస్మ 4 భా, రసభస్మ 3 భా, రజతభస్మ 3 భా, తీక్ష్ణలోహభస్మ 3 భా, వంగభస్మ 3 భా, సీసభస్మ 3 భా, వైక్రాంతభస్మ 3 భా, అభ్రకభస్మ 3 భా, శిలాజతుభస్మ 3 భా, శు॥ గంధకము 3 భా, వీనిని సుముహూర్తమునందు ఖల్వమందుంచి త్రిఫలారసముతో మర్దించి మాత్రలు చేసి నీడ నెండించి పెదపుటము వేసి స్వాంగశీతలమున తీసి వట్టివేళ్లు, మంచిగంధము, వీనియొక్క రసములతో నాలుగుభావనలు చేయవలయును. దీనిని పంచదార, తేనె, వీనితో నాలుగు గురివిందగింజలపరిమితిగ సేవించినచో మధుమేహము, ఇక్షుమేహము, శరీరతాపము, ఉదకమేహము, శుక్లమేహము, లాలామేహము, తంతుమేహము, ఏకాదశక్షయలు, కాస, శ్వాస, మేఢ్రమునందలిమంట, శిరస్సునందలివేడి, సమస్తరోగములు, ఇవి శాంతించును. బలము, శరీరపుష్టి, వీర్యవృద్ధి, ఇవి కలుగును. ఇది సేవించుటవలన అమృతముతో సమానమగును. ఈ మేహాంతకరసము మూత్రసంబంధమైన సమస్త వ్యాధులను హరింపజేయును.

క్రమవృద్ధిమహామేహాంతకరసము

సీ॥ ముందుగా నొకపాలు ముత్యభస్మంబును పవడభస్మము
రెండుపాళ్లు వెట్టి । తామ్రభస్మము మూడు తనరంగనుంచియు నాగ
భస్మము నాల్గు నయముగాను । అనువైన లోహము నైదుభాగంబులు
కాంతభస్మం బారు ఘనముగాను । ఆరును నొక్కటి యభ్రకభస్మంబు
వంగంబు నెనిమిదిభాగములును । ఖల్వంబులో నుంచి కచ్చూరరసమున
నుప్పి బూరుగు చెఱకు నుస్తినీట । నాల్గుదినంబులు ననువుగా మర్దించి
పూటకడ్డిగెత్తుపుచ్చుకొన్న । వాతపైత్యశ్లేష్మవణకురోగంబులు పాం
డువు మేహముల్ పారిపోను । మూత్రరుజలను క్షయలను మూర్ఛ
నణచు । సకలవ్యాధుల మాన్పను చాలియుండు । విదితమేహాంతక
రమన్ పేరుతోడ । జగతి విఖ్యాతిగన్న దీ యగదరాజు ॥

అ॥ ముత్యభస్మ 1 భా, పగడభస్మ 2 భా, తామ్రభస్మ 3 భా, సీసభస్మ 4 భా, లోహభస్మ 5 భా కాంతభస్మ 6 భా, అభ్రకసిందూరము 7 భా, వంగభస్మ 8 భా, వీనిని ఖల్వమందుంచి కచ్చూరాలు, ఉప్పి, బూరుగ, చెరకు, ఉస్తి, వీనియొక్క రసములతో నాలుగురోజులు మర్దింపవలయును. దీనిని పూటకు అడ్డిగయెత్తుచొప్పున పుచ్చుకొనినచో వాతవ్యాధులు, పైత్యవ్యాధులు, శ్లేష్మవ్యాధులు, వణకురోగములు, పాండురోగములు, మేహములు, మూత్రవ్యాధి, క్షయలు, మూర్ఛలు, సమస్తవ్యాధులు, ఇవి పోవును. ఈ మేహాంతకరసము మిక్కిలి మేలు చేయును.

మహామేహాంతకరసము (వంటయోగము)

శ్లో॥ చతుర్భాగం హాటకం చ రౌప్యకం రసభస్మకమ్। లోహం తామ్రం గన్ధకం చ మాణ్డూరం తాలమభ్రకమ్ ॥ 1 ॥ విద్రుమం మౌక్తికం వజ్రం వైక్రాన్తం నాగవఙ్గకే। సర్వాణి చ సమాయుజ్య ప్రత్యేకం చ త్రిభాగకమ్ ॥ 2 ॥ సర్వమేకత్ర సంచూర్ణ్య ఖల్వమధ్యే వినిక్షిపేత్। న్యగ్రోధత్రిఫలానీరై ర్మర్దయేద్దివసత్రయమ్ ॥ 3 ॥ కాచకూప్యాం వినిక్షిప్య పాచయేత్సాఙ్గశీతలే। విశుద్ధకమఫేనం చ పాదభాగం వినిక్షిపేత్ ॥ 4 ॥ మృగనాభిం వినిక్షిప్య చన్దనోశీరజై రసైః। చాతుర్జాతరసైర్భావ్యం యామే యామే చ భావయేత్ ॥ 5 ॥ క్షిపేచ్చ న్ద్రిం భావనాన్తే గుఞ్జామాత్రప్రమాణతః। అనుపానవిశేషేణ సర్వమేహాన్వ్యపోహతి ॥ 6 ॥ నాశయేన్నిశ్చితం చైవ మధుమేహమతిధ్రువమ్। ఇక్షుమేహం శుక్లమేహమశ్మరీం తన్తుమేహకమ్ ॥ 7 ॥ బహుమూత్రం మహారోగాన్కాసం శ్వాసం క్షయం తథా। జ్వరాతిసారమర్శాంసి కుక్షిగుల్మభగన్దరాన్ ॥ 8 ॥ వివిధాన్ప్రదరాన్హన్తి రక్తపిత్తం చ దారుణమ్। తత్తద్రోగానుపానేన సర్వరోగహరం పరమ్ ॥ 9 ॥ వన్ధ్యా చ లభతే గర్భం వృద్ధోఽపి తరుణాయతే। తుష్టిపుష్టికరం చైవ వృష్యం చైవ రసాయనమ్। మేహాన్తకరసో నామ బ్రహ్మణా నిర్మితః పురా ॥ 10 ॥

అ॥ బంగారుభస్మ 4 భా, రజతభస్మ 3 భా, రసభస్మ 3 భా, లోహభస్మ 3 భా, తామ్రభస్మ 3 భా, శు॥ గంధకము 3 భా, మాండూరభస్మ 3 భా, శు॥ తాలకము 3 భా, అభ్రకభస్మ 3 భా, పగడభస్మ 3 భా, ముత్యభస్మ 3 భా, వజ్రభస్మ 3 భా, వైక్రాంతభస్మ 3 భా, సీసభస్మ 3 భా, వంగభస్మ 3 భా, వీనిని ఖల్వమునందుంచి మఱ్ఱి, త్రిఫలములు, వీనియొక్క రసములతో మూడురోజులు మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమునందు వండి సాంగశీతలమున తీసి శుద్ధి నల్లమందును పైమందునకు నాల్గవవంతుగ కలిపి కస్తూరిని కలిపి మంచిగంధము, వట్టివేళ్లు, చాతుర్జాతకములు, వీనిరసములతో ఒక్కొక్క జాము భావన చేసి పిదప పచ్చకర్పూరమును కలుపవలయును. దీనిని అనుపానవిశేషములతో గుంజాప్రమాణముగ సేవించిన యెడల సర్వమేహములు, మధుమేహము, ఇవి తప్పక నశించును. ఇక్షుమేహము, శుక్లమేహము, అశ్మరి, తంతుమేహము, అతిమూత్రము, కఠినవ్యాధులు, కాస, శ్వాస, క్షయ, జ్వరము, అతిసారము, మూలశంక, ఉదరవ్యాధులు, గుల్మము, భగందరము, సమస్తప్రదరములు, కఠినమైనరక్తపిత్తము, ఇవికూడ నశించును. ఆయారోగములకు తగిన అనుపానములతో సేవించినచో సమస్తరోగములు హరించును. గొడ్డు

రాలు గర్భమును ధరించును. వృద్ధుడుకూడ యౌవనవంతుడగును. మనస్సునకు సంతోషము, శరీరపుష్టి, వీర్యవృద్ధి, ఇవి కలుగును. ఇది రసాయనము. ఈ మేహాంతకరసము పూర్వమునందు బ్రహ్మచే చెప్పబడెను.

తామ్రరసాయనము

శ్లో॥ తామ్రభస్మ త్వజాక్షీరే పాచ్యం తుల్యఘృతే పచేత్। తత్తామ్రం శుద్ధసూతం చ గన్ధకం చ సమం సమమ్ ॥ 1 ॥ నిర్గుణ్డ్యుత్థద్రవైర్మర్ద్యం దినం తద్గోలమాచరేత్। యామైకం వాలుకాయన్త్రే పాచ్యం యోజ్యం ద్విగుఞ్జకమ్ ॥ 2 ॥ బీజపూరస్య మూలం తు సజలం చానుపాయయేత్। తామ్రం రసాయనం నామ్నా చోదరం శూలమూలకే ॥ 3 ॥ అశ్మరీం విద్రధిం కుష్ఠం కఫవ్యాధీనశేషతః। అజీర్ణం తిమిరం హన్తి గుల్మరోగం చ నిశ్చితమ్ ॥ 4 ॥

అ॥ తామ్రభస్మను మేకపాలయందు వండి పిదప సమానమైన నేతియందు వండి ఆ తామ్రభస్మ, శు॥ రసము, శు॥ గంధకము, వీనిని సమభాగములుగ గ్రహించి వావిలిరసముతో ఒకరోజు మర్దించి ఉండచేసి వాలుకాయంత్రమునందు ఒకజాము వండవలయును. మాదీఫలపువేళ్లను నూరి జలముతో కలిపి ఆ అనుపానముతో ఈ తామ్రరసాయనమును రెండుగురిగింజలపరిమితిగ పుచ్చుకొనినచో ఉదరము, శూల, మూలవ్యాధి, అశ్మరి, విద్రధి, కుష్ఠము, సమస్తకఫవ్యాధులు, అజీర్ణము, తిమ్మిర్లు, గుల్మరోగము, ఇవి నశించును.

త్రిపురభైరవరసము

శ్లో॥ భాగా రసస్య భాగశ్చ హేమ్నః పిష్టం విధాయ చ। తథా ద్వాదశభాగాని తామ్రపత్రాణి లేపయేత్ ॥ 1 ॥ ఊర్ధ్వాధో గన్ధకం దత్త్వా పలమాత్రం సమన్తతః। క్షారస్య మృగశృఙ్గస్య చూర్ణం యోజ్యం సమన్తతః ॥ 2 ॥ సిక్త్వేన్మత్స్యాక్షీనీరేణ రుద్ధ్వా యామచతుష్టయమ్। పచేచ్చూల్లహరస్నూతో భవేత్త్రిపురభైరవః ॥ 3 ॥ మాషో మధ్వాజ్యసంయుక్తో దేయోఽస్య పరిణామజే। అన్యైశ్చైరణ్డతైలేన కటుత్రయయుతో హితః ॥ 4 ॥

అ॥ శు॥ రసము 2 భా, బంగారము 1 భా, వీనిని నూరి 12 భాగముల శు॥ తామ్రమును పలుచని రేకులుగా చేసి ఆ రేకులకు పూసి మూకుళ్లయందుంచి క్రిందను మీదను అంతటను ఒకపలము శు॥ గంధకము ఉంచి యవక్షారము, లేడికొమ్ము చూర్ణము, వీనిని అంతటను చల్లి పొన్నగంటికూరరసముతో తడిపి సంధిబంధనము చేసి

నాలుగుజాములు వండవలయును. ఈ త్రిపురభైరవరసమును తేనె, నెయ్యి, వీనితో మాషప్రమాణముగ సేవించినయెడల శూలయు, పరిణామశూలయు, పోవును. ఇతరములైన గుల్మము, ఉదరము, మొదలగువ్యాధులయందు దీనిని త్రికటుకచూర్ణముతోడను, అమృతముతోడను, పుచ్చుకొనవలయును.

పాషాణవజ్రకరసము

శ్లో॥ శుద్ధసూతం త్రిధా గన్ధం ద్రవైశ్శ్వేతపునర్నవైః। మర్దయిత్వా దినం ఖల్వే రుద్ధ్వా తద్భూధరే పచేత్ ॥1॥ పాషాణభేదిచూర్ణం తు సమం యోజ్యం ద్విమాషకమ్। భక్షయేదశ్మరీం హన్తి రసః పాషాణవజ్రకః ॥2॥

అ॥ శు॥ రసము 1 భా, శు॥ గంధకము 3 భా, వీనిని తెల్లగలిజేరురసముతో ఖల్వమునందు ఒకరోజు మర్దించి తీసి భూధరయంత్రమునందుంచి సంధిబంధనము చేసి వండి ఆమందునకు సమానమగు పాషాణభేదిచూర్ణమును కలుపవలయును. ఈ పాషాణవజ్రకరసమును రెండుమాషములపరిమితిగ సేవించినచో అశ్మరి పోవును.

మేహాంతకరసము

సీ॥ కాంతంబు నొక్కటి గగనభస్మము మూడు వంగభస్మము రెండుభాగములును। షడ్భాగములు శిలాజతును జేరిచి వేపచెక్కనీటను నూరఁ జెలువుగాంచు। మేహాంతకము పాలమీగడచే గ్రోల వహ్నిరోగంబుల వడి వారించు। జీరకరసమున నారగించిన మేహవాతముల్ పిత్తముల్ బాసి చనును। ద్రాక్షపండ్లరసంబున దాహమడచు। గసగసాల రసంబున కాకలణచు। త్రిఫలకల్కముచే శుష్క తెవులడంచు। నవని మేహాంతకంబను నాఖ్య దనరి॥

అ॥ కాంతభస్మ 1 భా, అభ్రకభస్మ 3 భా, వంగభస్మ 2 భా, శిలాజతుభస్మ 6 భా, వీనిని వేపచెక్క కషాయముతో నూరవలయును. ఈ మేహాంతకరసమును పాలమీదిమీగడతో సేవించినయెడల అగ్నిమాంద్యములును, జీలకర్రరసముతో సేవించినయెడల మేహవాతములును, పైత్యవ్యాధులును, ద్రాక్షపండ్లరసముతో సేవించినయెడల తాపములును, గసగసాలరసముతో పుచ్చుకొనినచో కాకలును, త్రిఫలాకల్కముతో పుచ్చుకొనినచో కృశించుటయు, నశించును.

మేహాంతకరసము

వ॥ కాంతభస్మ 1 భా, వంగభస్మ 2 భా, లోహభస్మ 3 భా, అభ్రకభస్మ 3 భా, సీసభస్మ 3 భా, రససిందూరము 3 భా, ముత్యభస్మ 1 భా, శు॥ గంధకము 2 భా, వీనిని గ్రహించి ద్రాక్షపండ్లు, నిమ్మకాయలు, కలబంద, జీలకఱ్ఱ, త్రిఫలములు,

వీనిరసములతో మర్దించి కుప్పెలు కట్టవలయును. ఈ మేహాంతకరసమును అనుపానవిశేషములతో పూటకు మూడుగురువిందగింజల పరిమితిగ సేవించినయెడల శుక్లమేహము, వసామేహము, తంతుమేహము మొదలగు సమస్తమేహవ్యాధులు, క్షయ, పాండువు, అగ్నిమాంద్యము, శరీరతాపము, బలహీనము, బుద్ధిమాంద్యము, కాళ్ళుమంటలు, చేతులుమంటలు, నడుమునొప్పి, కాళ్ళులాగుట, కృశించుట, కండ్లుమంటలు, పైత్యవ్యాధులు, మూర్ఛ, అపస్మారము, వీర్యము పలుచనగుట, గుండెదడ, నోటిపూత, ఉత్సాహములేకుండుట, అతిమూత్రము, మూత్రము వెడలునప్పుడు మంట, దగ్గు, వగర్పు, సమస్తప్రదరవ్యాధులు, రక్తపిత్తము, రక్తార్శస్సు, మొదలగువ్యాధులను వెంటనే నివారింపజేయును.

మేహాంతకరసము

వ॥ శిలాజతుభస్మ 2 భా, వంగభస్మ 3 భా, సీసభస్మ 4 భా, అభ్రకభస్మ 5 భా, రససిందూరము 3 భా, రసము 1 భా, గంధకము 1 భా వీనిని ఖర్జూరపుకాయల కషాయముతో మర్దించి కుప్పెలు కట్టవలయును. ఈ మేహాంతకరసమును అనుపానవిశేషములతో పూటకు మూడుగురువిందగింజల పరిమాణముగ సేవించినయెడల మేహములు, రక్తార్శస్సు, మూత్రకృచ్ఛ్రము, తాపము, గ్రహణీదోషము, శుష్కించుట, దగ్గు, మొదలగు వ్యాధులు పోవును.

క్రమవృద్ధిమేహాంతకరసము

శ్లో॥ రసేన్ద్రమేకభాగం చ ద్విభాగం గన్ధకం తథా। త్రిభాగం వఙ్గభూతిం చ చతుర్భాగం చ నాగకమ్॥1॥ పఞ్చభాగం వ్యోమభస్మ షడ్భాగం చ ప్రవాలకమ్। శిలాజిత్సప్తభాగం చ కుఙ్కుమం చాష్టభాగకమ్ ॥2॥ సర్వమేకీకృతం చూర్ణం జమ్బీరామ్లేన మర్దితమ్। మేహాన్తకరసో నామ సర్వమేహవినాశకః॥3॥ సమస్తపైత్యరోగాంశ్చ మూత్రాఘాతం తథైవ చ। అతిమూత్రం బుద్ధిమాన్ద్యం గ్రహణీమప్యపస్మృతిమ్॥4॥ అఙ్గదాహం నేత్రదాహం నారీణాం ప్రదరం తథా। వీర్యదోషం రజోదోషం నాశయేన్నాత్ర సంశయః ॥5॥

అ॥ శు॥ రసము 1 భా, శు॥ గంధకము 2 భా, వంగభస్మ 3 భా, సీసభస్మ 4 భా, అభ్రకభస్మ 5 భా, పగడభస్మ 6 భా, శిలాజతుభస్మ 7 భా, కుంకుమపువ్వు 8 భా, వీనిని నిమ్మకాయపులుసుతో మర్దింపవలయును. ఈ మేహాంతకరసమును సేవించినచో సమస్తమేహములు, సమస్తపైత్యవ్యాధులు, మూత్రాఘాతము, అతిమూత్రము, బుద్ధిమాంద్యము, గ్రహణీదోషము, అపస్మారము, శరీరతాపము, నేత్రములు మండుట, ప్రదరవ్యాధులు, శుక్లదోషములు, రజోదోషములు, ఇవి నశించును.

లఘుమేహాంతకరసము

శ్లో॥ అభ్రకం గన్ధకం సూతం వఙ్గభస్మ సమాంశకమ్ । ఏలా శిలాజతీ చైవ రమ్భానారేణ మర్దయేత్ । ప్రమేహాన్వింశతిం హన్యా త్కామలాపిత్తనాశకమ్ ॥1॥

అ॥ అభ్రకభస్మ, శు॥ గంధకము, శు॥ రసము, వంగభస్మ, ఏలకులు, శిలాజతు భస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి అరటిదుంపరసముతో మర్దింపవలయును. దీనిని సేవించినచో ఇరువది ప్రమేహములు, కామిర్లు, పైత్యము, ఇవి నశించును.

విజయేశ్వరరసము

శ్లో॥ శుద్ధతాలం మృతం సూతం తుల్యం తాభ్యాం చతుర్గుణామ్। భర్జితాం విజయాం చైవ సర్వతుల్యం గుడం క్షిపేత్ ॥1॥ శ్వేతకుష్ఠ హరో నిష్కో రసోఽయం విజయేశ్వరః । దార్వీఖదిరనిమ్బానాం క్వాథం తమనుపాయయేత్ ॥2॥

అ॥ శు॥ తాళకము 1 భా, రసభస్మ 1 భా, వేయించినగంజాయిఆకు 8 భా, బెల్లము 10 భా, వీనిని కలుపవలయును. ఈ విజయేశ్వరరసమును మాని పసుపు, చండ్రి, వేప, వీని కషాయముయొక్క అనుపానముతో నిష్కప్రమాణముగ సేవించి నచో శ్వేతకుష్ఠము నశించును.

జేపాలరసము

శ్లో॥ జేపాలేన సమైస్సూతవ్యోషటఙ్కణగన్ధకైః।నారాచసాఖ్య ద్రసో హ్యేష మాషస్సర్పిస్సితాయుతః । హన్త్యుదావర్తమానాహ ముదరాణి చ గుల్మకమ్ ॥1॥

అ॥ శు॥ రసము 1 భా, త్రికటుకములు 1 భా, శు॥ టంకణము 1 భా, శు॥ గంధకము 1 భా, శు॥ నేపాళములు 4 భా, వీనిని కలుపవలయును. ఈ నారాచరసమును నెయ్యి, పంచదార, వీనితో మాషప్రమాణముగ సేవించినచో ఉదావర్తము, కడుపుబ్బరము, ఉదరవ్యాధి, గుల్మము, ఇవి నశించును.

షడ్వర్గసిందూరము

వ॥ సువర్ణభస్మ 1 భా, శు॥ గంధకము 8 భా, పాం॥ వెలిగారము 8 భా, కాంతభస్మ 2 భా, ఖడ్గలోహభస్మ 12 భా, పాదరసము 5 భా, వీనిని కలుబంద రసముతో మర్దించి వాలుకాయంత్రమునందు వండి తీసి మరల కొలుబందరసముతో నూరి కుప్పెలు కట్టవలయును. దీనిని సేవించినచో నంజు, పాండువు, కామిర్లు, అశీతి వాతములు, అండవాతము, శిరోవాతము, మొదలగు వ్యాధులు నశించును.

సూతశేఖరరసము

శ్లో॥ శుద్ధం సూతం మృతం స్వర్ణం టఙ్కణం వత్సనాభకమ్। వ్యోషమున్మత్తబీజం చ గన్ధకం తామ్రభస్మకమ్ ॥1॥ చాతుర్జాతం శఙ్ఖభస్మ బిల్వమజ్జాకచూరకే । సర్వం సమం క్షిపేత్ఖల్వే మర్ద్యం భృఙ్గరసైర్దినమ్ ॥2॥ ద్విగుఞ్జామధుసర్పిర్భ్యాం గుఞ్జామాత్రాం వటీం చరేత్ । భక్షయేదమ్లపిత్తఘ్నో వాన్తిం శూలామయం హరేత్ ॥3॥ పఞ్చగుల్మాన్స్వ ఞ్చకాసాన్గ్రహణ్యామయనాశకః । త్రిదోషోత్థాతిసార ఘ్నశ్శ్వాసమన్దాగ్నినాశకః॥4॥ఉగ్రహిక్కాముదావర్తం దేహయాప్య గదాపహః । మణ్డలాన్నాత్ర సందేహస్సర్వరోగహరః పరమ్ । రాజ యక్ష్మహరస్సాక్షాద్రసోఽయం సూతశేఖరః ॥5॥

అ॥ శు॥ రసము, సువర్ణభస్మ, శు॥ వెలిగారము, శు॥ నాభి, త్రికటుకములు, శు॥ ఉమ్మెత్తవిత్తులు, శు॥ గంధకము, తామ్రభస్మ, చాతుర్జాతములు, శంఖభస్మ, మారేడుగుంజు, కచ్చూరాలు, వీనిని సమభాగములుగ ఖల్వమందుంచి గుంటగలగర రసముతో ఒకరోజు మర్దించి గురివిందగింజపరిమితిగ మాత్రలను చేయవలయును. రెండుగురివిందగింజలపరిమితిగ తేనె, నెయ్యి, వీనితో దీనిని సేవించినయెడల అమ్లపిత్తము, వాంతి, శూల, అయిదువిధములగు గుల్మములు, అయిదువిధములగు దగ్గులు, గ్రహణీవ్యాధులు, త్రిదోషములవలనపుట్టిన అతిసారము, శ్వాస, అగ్నిమాంద్యము, కఠినమైన ఎక్కిళ్లు, ఉదావర్తము, యాప్యవ్యాధులు, ఇవి నశించును. మండలము రోజులు సేవించినచో సమస్తవ్యాధులు తప్పక నశించును. ఈ సూతశేఖరరసము రాజయక్ష్మను తప్పక నశింపజేయును.

రామబాణరసము

శ్లో॥ తాలకం రసకర్పూరం గౌరీపాషాణశఙ్ఖకే । ఏతాని సమ భాగాని కృష్ణధత్తూరపత్రకైః ॥1॥ మర్దితం చ యథాగాఢం గుఞ్జామాత్రప్రమాణతః । జీరకస్యానుపానేన శీతజ్వరవినాశకః । సంనిపాతం జ్వరం సర్వం హరత్యేవ న సంశయః ॥2॥

అ॥ శు॥ తాళకము, శు॥ రసకర్పూరము, శు॥ గౌరీపాషాణము, శు॥ శంఖపాషాణము, వీనిని సమభాగములుగ గ్రహించి నల్లఉమ్మెత్తాకురసముతో బాగుగ మర్దింపవలయును. జీలకర్రరసముయొక్క అనుపానముతో గురివిందగింజపరిమితిగ సేవించినయెడల శీతజ్వరము, సంనిపాతజ్వరము, సమస్తజ్వరములు, ఇవి తప్పక నశించును,

ప్రవాలపంచామృతరసము

శ్లో॥ప్రవాలముక్తాఫలశఙ్ఖశుక్తికపర్దికానాం చ సమాంశభాగమ్।

ప్రవాలమాత్రం ద్విగుణం ప్రయోజ్యం సర్వైస్సమాంశం రవిదుగ్ధమేవ ॥1॥ ఏకీకృతం తత్ఖలు భాణ్డమధ్యే క్షిప్త్వా ముఖే బన్ధనమత్ర యోజ్యమ్। పుటం విదధ్యాత్సతిశీతలే చ హ్యుద్ధృత్య తద్భస్మ క్షిపేత్కరణ్డే ॥ 2 ॥ నిత్యం ద్వివారం ప్రతిపాకయుక్తం వల్లప్రమాణం హి నరేణ సేవ్యమ్। ఆనాహగుల్మోదరప్లీహకాసశ్వాసాగ్నిమాన్ద్యాన్కఫమారుతోత్థాన్ । అజీర్ణముద్గారహృదామయఘ్నం గ్రహణ్యతీసారవికారనాశమ్ ॥ 3 ॥ శ్లో॥ మేహామయం మూత్రరోగం మూత్రకృచ్ఛ్రం తథాఽశ్మరీమ్ । నాశయేన్నాత్ర సందేహస్సత్యం గురువచో యథా ॥4॥ శ్లో॥ పథ్యాశ్రితం భోజనమాదరేణ సమాచరేన్నిర్మలచిత్తవృత్త్యా। ప్రవాలపఞ్చామృతనామధేయో యోగోత్తమస్సర్వగదాపహారీ ॥ 5 ॥

అ॥ పగడభస్మ 2 భా, ముత్యభస్మ 1 భా, శంఖభస్మ 1 భా, ముత్యపుచిప్పల భస్మ 1 భా, గవ్వలభస్మ 1 భా, జిల్లేడుపాలు 6 భా, వీనిని కలిపి కుండయందుంచి ముఖముమూసి పుటమువేసి బాగుగ చల్లారిన పిదప తీసి ఆభస్మను భరణియందుంచవలయును. దీనిని రోజునకు రెండుసారులు వల్లపరిమితిగ సేవించినచో కడుపుబ్బరము, గుల్మము, ఉదరవ్యాధి, ప్లీహవ్యాధి, దగ్గు, ఆయాసము, అగ్నిమాంద్యము, కఫవ్యాధులు, వాతవ్యాధులు, అజీర్ణము, త్రేనుపులు, హృద్రోగము, గ్రహణి, అతిసారము, మేహవ్యాధులు, మూత్రరోగము, మూత్రకృచ్ఛ్రము, అశ్మరి, ఇవి తప్పక నశించును. దీనిని సేవించినప్పుడు నిర్మలమైన చిత్తవృత్తికలవాడై పథ్యయుక్తమైన ఆహారమును ఆదరముగ భుజింపవలయును. రసశ్రేష్ఠమైన ఈ ప్రవాలపంచామృతము సమస్తవ్యాధులను నశింపజేయును.

సవాయిసంజీవనీరసము

వ॥ శు॥ ఇంగిలీకము 1 తు, శు॥ రసకర్పూరము 1 తు, శు॥ సౌవీరము 1 తు, పటిక 2½ తు, రససిందూరము 1 తు, మృద్దారుసింగు 1 తు, వీనిని తీగజెముడు, గుంటగలగర, వీనియొక్కరసములతో చురకొయిచ్చి చివరకు తేనెమైనము 1 తులము వేసి దింపబోవునప్పుడు 1 తులము శుంఠిచూర్ణము వేసి కొద్దిగ తేనెవేసి బఠానీగింజలంత మాత్రలు కట్టవలయును. దీనిని సవాయి, కొరుకు, మేహవ్రణములు, మొదలగు వ్యాధులయందు పథ్యముతో సేవింపవలయును.

రసప్రతాపమార్తాండరసము

శ్లో॥ రసం హిఙ్గులజేపాలే పృథ్వీదన్తైమ్బుమర్దితమ్ । దినార్ధేన జ్వరం హన్యాద్గుడేన సితయా తథా । చతుర్వల్లమిమం ఖాదేత్సర్వజ్వరప్రశాన్తయే ॥ 1 ॥

అ॥ శు॥రసము, శు॥ ఇంగిలీకము, శు॥ నేపాళములు, వీనిని నేలదంతిరసముతో మర్దింపవలయును. దీనిని బెల్లముతోగాని పంచదారతోగాని నాలుగువల్లములపరిమితిగ సేవించినచో అర్ధదినములో సమస్తజ్వరములు నశించును.

తరుణార్కరసము

శ్లో॥ గన్ధకం టఙ్కణం చాభ్రం విషం దుత్తూరబీజకమ్ । కృష్ణసర్పస్య గరలం రక్తచన్దనవఙ్గకే ॥1॥ ఏతాని సమభాగాని సర్వతుల్యం తు హిఙ్గులమ్ । మాతులుఙ్గరసైర్మర్ద్యం త్రిదినం చ మహామృదు ॥2॥ వటీస్సర్షపమాత్రేణ హ్యనుపానవిశేషతః। తరుణాఖ్యరసో ఖ్యాతస్సర్వజ్వరనివారకః ॥3॥

అ॥ శు॥ గంధకము 1 భా, శు॥ వెలిగారము 1 భా, అభ్రకభస్మ 1 భా, శు॥ నాభి 1 భా, శు॥ ఉమ్మెత్తవిత్తులు 1 భా, నల్లత్రాచుపామువిషము 1 భా, రకచందనము 1 భా, వంగభస్మ 1 భా, ఇంగిలీకము 8 భా, వీనిని మాదీఫలరసముతో మూడురోజులు మిక్కిలి మృదువుగ మర్దించి ఆవాలంతమాత్రలను చేయవలయును. ఈ తరుణార్కరసమును అనుపానవిశేషములతో సేవించినయెడల సర్వజ్వరములు పోవును.

సమగరళ తరుణార్కరసము

శ్లో॥ గోదన్తం హిఙ్గులం తుల్యం ద్వయోస్తుల్యం హాలాహలమ్। త్రయాణాం గరలం తుల్యం గరలం కృష్ణసర్పజమ్ ॥ 1 ॥ మాతులుఙ్గరసైర్మర్ద్యం దినమేకం తు కజ్జలీమ్ । ముద్గప్రమాణవటికాం నారికేలోదకేన చ॥2॥ దాతవ్యం సంనిపాతార్తే తతశ్శైత్యముపాచరేత్ । తరుణార్కరసో నామ మృత్యుం జయతి నిశ్చయమ్ ॥ 3 ॥

అ॥ శు॥ తాళకము 1 భా, శు॥ ఇంగిలీకము 1 భా, శు॥ నాభి 2 భా, నల్లత్రాచుపాముయొక్క గరలము 4 భా, వీనిని మాదీఫలరసముతో ఒకరోజు మెతగమర్దించి పెసరగింజలంత మాత్రలను చేయవలయును. దీనిని కొబ్బరికాయలనీళ్ళతో సేవించి శీతలోపచారములను చేసినచో సంనిపాతజ్వరము నశించును. ఈ తరుణార్కరసము మృత్యువును నిశ్చయముగ జయించును.

మహాతరుణార్కము

శ్లో॥ అభ్రకం గన్ధకం తామ్రం టఙ్కణం నాగవఙ్గకే। మాక్షికం లోహభూతిం చ మౌక్తికం ఫణినో విషమ్॥1॥ హేమ చోన్మత్తబీజాని ప్రవాలం రక్తచన్దనమ్। వంశక్షీరీం చ కస్తూరీం సులోహితమనశ్శిలామ్॥2॥

ఏతత్సర్వం సమాంశం చ సర్వతుల్యం విషం తథా । సర్వేషాం
పాదభాగం చ స్వచ్ఛసూతం చ హిఙ్గులమ్॥3॥ సర్వం ఖల్వే వినిక్షిప్య
జమ్బీరార్ద్రకచిత్రకైః । మర్దయేత్త్రిదినం ఖల్వే నవనీతసమం
మృదు ॥4॥ గుఞ్జాయుగ్మం ప్రదాతవ్యం సంనిపాతాంస్త్రయోదశ ।
త్రిదోషజనితాన్పుంసాం రజోదోషం చ యోషితామ్॥5॥ సర్వవ్యాధీ
న్నిహన్త్యేవ హ్యనుపానవిశేషతః।ద్రాక్షా దాడిమఖర్జూరఫలం దేయం
చ ఖాదయేత్॥6॥దేయముష్ణోదకం చైవ తృష్ణార్తే తు ప్రకల్పయేత్।
సమాచరేద్ధి పథ్యం చ మనసా చాతిభీరుణా । తరుణార్కో మహా
పూర్వో బాలరోగప్రశాన్తికృత్ ॥7॥

అ॥ అభ్రకభస్మ 1భా, శు॥గంధకము 1భా, తామ్రభస్మ 1భా, శు॥టంకణము 1భా, సీసభస్మ 1భా, వంగభస్మ 1భా, మాక్షికభస్మ 1భా, లోహభస్మ 1భా, ముత్యభస్మ 1భా, త్రాచుపాముపిషము 1భా, సువర్ణభస్మ 1భా, శు॥ ఉమ్మెత్తవిత్తులు 1భా, పగడభస్మ 1భా, రక్తచందనము 1భా, తవాక్షీరి 1భా, కస్తూరి 1భా, శు॥ రక్తమణిశిల 1భా, శు॥ నాభి 7భా, శు॥ పాదరసము 8½భా, శు॥ ఇంగిలీకము 8½భా, వీనిని ఖల్వమందుంచి నిమ్మకాయలు, అల్లము, చిత్రమూలము, వీనిరసములతో మూడురోజులు వెన్నవలె మెత్తగ మర్దింపవలయును. దీనిని రెండుగురువిందగింజల పరిమితిగ సేవించినచో పదుమూడు సంనిపాతములు, పురుషులయొక్క త్రిదోషజనిత వ్యాధులు, స్త్రీలయొక్క రజోదోషము, ఇవి నశించును. అనుపానవిశేషములతో సేవించినచో సమస్తవ్యాధులు నశించును. ఈమందును సేవించునప్పుడు ద్రాక్షపండ్లు, దానిమ్మపండ్లు, ఖర్జూరపుపండ్లు, వీనిని తినవలయును. దప్పికఅయినచో వేడినీళ్లు త్రాగవలయును. మిక్కిలిభయముతో కూడిన మనస్సుతో పథ్యము చేయవలయును. ఈ మహాతరుణార్కరసము బాలురవ్యాధులనుకూడ శాంతింపజేయును.

రత్నమహాతరుణార్కము

శ్లో॥ హిఙ్గులం తాలకం చైవ రసగన్ధకటఙ్కణాన్।సమాంశం
వత్సనాభం చ సమాంశం తీక్ష్ణతామ్రకే॥1॥ కాన్తాభ్రస్వర్ణభస్మాని
ప్రవాలం మౌక్తికం తథా।రజతం నాగవఙ్గే చ మాక్షికం చ మనశ్శిలా
॥2॥ వైక్రాన్తం వజ్రవైడూర్యే పుష్యరాగేన్ద్రనీలకే । సర్వాణ్యే
తాని తుల్యాని కృష్ణసర్పవిషం తథా॥3॥ మాతులుఙ్గరసేనైవ మర్ద
యేద్దివసత్రయమ్। చిత్రమూలరసేనైవ మర్దయేద్దినపఞ్చకమ్॥4॥హంస
పాదీరసేనైవ మర్దయేద్దివసద్వయమ్।శిగ్రుమూలరసేనై జమ్బీరామ్లై
ర్దినత్రయమ్॥5॥తత్కాచకూప్యాం నిక్షిప్య వాలుకాయన్త్రమధ్యతః।
మృద్వగ్నినా పచేద్ధీమాన్యామమాత్రం పచేత్క్రమాత్ ॥6॥ స్వాఙ్గశీతల
మాదాయ మర్దయేద్గులికాం స్తతః। స్తన్యానుపానసంయుక్తం ద్విగుఞ్జం
చ ప్రదాపయేత్ ॥7॥ సర్వరోగాన్హరత్యేవ తత్క్షణేన న సంశయః । అను
పానవిశేషేణ సర్వరోగహరః పరమ్ । రత్నేన తరుణార్కశ్చ మహా
యోగేన నిర్మితః ॥8॥

అ॥ శు॥ ఇంగిలీకము, శు॥ తాలకము, శు॥ రసము, శు॥ గంధకము, పొం॥ వెలిగారము, శు॥ నాభి, లోహభస్మ, తామ్రభస్మ, కాంతభస్మ, అభ్రకభస్మ, సువర్ణభస్మ, పగడభస్మ, ముత్యభస్మ, రజతభస్మ, నాగభస్మ, వంగభస్మ, మాక్షికభస్మ, శు॥ మణిశిల, వైక్రాంతభస్మ, వజ్రభస్మ, వైడూర్యభస్మ, పుష్యరాగభస్మ, ఇంద్రనీలభస్మ, నల్లత్రాచుపాముపిషము, వీనిని సమభాగములుగ గ్రహించి ఖల్వమందుంచి మాదీఫలరసముతో మూడురోజులును, చిత్రమూలరసముతో ఐదురోజులును, హంసపాదిరసముతో రెండురోజులును, మునగవేళ్లు నిమ్మకాయలు వీనియొక్క రసములతో ప్రత్యేకముగ మూడేసిరోజులును, మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమునందు మందాగ్నిచే ఒక జామమాత్రము వండి స్వాంగశీతలమున తీసి నూరి కుప్పెలు కట్టవలయును. దీనిని చనుపాల అనుపానముతో రెండుగురివిందగింజలపరిమితిగ సేవించినచో వెంటనే సర్వరోగములు నిస్సందేహముగ నశించును. అనుపానవిశేషములతో సేవించినయెడల ఈ రత్నమహాతరుణార్కము సర్వరోగములను నశింపచేయును.

పాషాణతరుణార్కము

శ్లో॥ రసభూతిం తథా స్వర్ణం మాక్షికం రౌప్యభస్మకమ్ । హి
ఙ్గులం వత్సనాభం చ లోహం కాన్తాభ్రతామ్రకమ్ ॥1॥ గోదన్తం చ
శిలా తాలే ద్విక్షారం బలిసంయుతమ్ । ఏతాని సమభాగాని సంగృహ్య
చ భిషగ్వరైః ॥2॥ సర్వేషాం త్రిగుణం యోజ్యం పాషాణత్రయమేవ
చ । మాతులుఙ్గరసేనైవ సర్వం మర్ద్యం దినావధి ॥3॥ గులికాం
ఛాయయా శుష్కాన్కాచకూప్యాం నివేశయేత్ । వాలుకాయన్త్రకే
పాచ్యం త్రియామం కమలాగ్నినా ॥4॥ స్వాఙ్గశీతలముద్ధృత్య హిఙ్గులం
చ రసార్ధకమ్ । సూతభాగం చ గరలం సర్వతుల్యం విషం తథా ॥5॥
ఖల్వమధ్యే వినిక్షిప్య మర్దయేన్మాతులుఙ్గకైః। సూర్యావర్తముసీభృఙ్గా
స్త్రిపర్ణీ చేన్ద్రవారుణీ॥6॥ధుత్తూరం తులసీ దన్తీ బృహతీ కణ్టకారికా ।
స్నుహ్యర్కా విజయా ముణ్డీ కటుతుమ్బీ జయాఽమృతా॥7॥ఏతేషాం

చ రసేనైవ దినం మర్ద్యం పృథక్పృథక్ । మత్స్యమాహిషమాయూరవారాహచ్ఛాగపన్నగైః ॥8॥ భావనా సప్తదివసాన్కణాక్వాథే దినం దృఢమ్ । ఆర్ద్రకస్యానుపానేన మాక్షికస్యానుపానతః ॥9॥ సంనిపాతజ్వరే ఘోరే త్రిదోషే చాహికజ్వరే । పురాణే తరుణే వాపి చాతుర్థికతిరాత్రికే ॥10॥ అన్యత్ర వివిధే దోషే శమనం చ ప్రణాశయేత్ । స హన్యాద్దుర్బలం జాతం చోద్ధరేచ్చ ముహుర్ముహుః ॥11॥ అనేన చానుపానేన సర్వరోగహరః పరమ్ । ద్రాక్షా దాడిమఖర్జూరఫలం దేయం చ ఖాదయేత్ ॥12॥ దేయముష్ణోదకం చైవ తృష్ణార్తే తు ప్రకల్పయేత్ । యావనాలోదకం చైవ పథ్యం చాపి సమాచరేత్ ॥ 13 ॥ వాతవ్యాధీనశేషాంశ్చ శ్లేష్మవ్యాధీంస్తథైవ చ । తరుణార్కరసో నామ వ్యాపమృత్యుహరః పరమ్ ॥ 14 ॥

అ॥ రసభస్మ 1 భా, స్వర్ణభస్మ 1 భా, మాక్షికభస్మ 1 భా, రజతభస్మ 1 భా, శు॥ ఇంగిలీకము 1 భా, శు॥ నాభి 1 భా, లోహభస్మ 1 భా, కాంతభస్మ 1 భా, అభ్రకభస్మ 1 భా, తామ్రభస్మ 1 భా, శు॥ తాలకము 1 భా, శు॥ మణిశిల 1 భా, శు॥ అరిదలము 1 భా, సద్యఃక్షారము 1 భా, యవక్షారము 1 భా, శు॥ గంధకము 1 భా, శు॥ గౌరీపాషాణము 16 భా, శు॥ తెల్లపాషాణము 16 భా, శు॥ దొడ్డిపాషాణము 16 భా, వీనిని మాదీఫలరసముతో ఒకరోజు మర్దించి మాత్రలు చేసి నీడను ఎండించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమునందు కమలాగ్నిచే మూడుజాములు వండి చల్లారినపిదప తీసి శు॥ ఇంగిలీకము $\frac{1}{2}$ భా, త్రాచుపాముకిషము 1 భా, శు॥ నాభి $65\frac{1}{2}$ భా, వీనినన్నిటిని ఖల్వమందుంచి మాదీఫలము, సూర్యకాంతము, అవిసె, గుంటగలగర, పర్ణత్రితయము, చేదుపుచ్చ, ఉమ్మెత్త, తులసి, నేపాలము, నేలమునగ, వాకుడు, జెముడు, జిల్లేడు, గంజాయి, బోడసరము, చేదుఅనప, కొక్కలి, తిప్పతీగె, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ నొక్కొక్కరోజు మర్దించి చేప, దున్నపోతు, నెమలి, అడవిపంది, మేక, త్రాచుపాము, వీనియొక్క చేదుకట్లతో ఏడురోజులు భావనచేసి పిప్పళ్లకషాయముతో నొకరోజు దృఢముగ మర్దింపవలయును. వీనిని అల్లపురసము, తేనె, వీనియొక్క అనుపానములతో సేవించినయెడల ఘోరమైన సంనిపాతజ్వరము, త్రిదోషమువలన పుట్టిన ఆహికజ్వరము, పురాణముగాని తరుణముగాని అయిన చాతుర్థికజ్వరము, త్ర్యాహికజ్వరము, ఇతరములైన అనేకదోషములు, వ్రణములు, ఇవి నశించును. ఇది దుర్బలుడైనరోగిని నశింపచేయునుగావున మాటిమాటికి చూచుచుండవలయును. పై అనుపానములతో సేవించినయెడల సర్వరోగములు పోవును. దీనిని సేవించునప్పుడు ద్రాక్షపండ్లు, దానిమ్మపండ్లు, ఖర్జూరపుపండ్లు, వీనిని తినవలయును. దప్పిక అయినచో వేడినీళ్లను త్రాగవలయును. యవలగంజిని త్రాగవలయును. పథ్యము చేయవలయును.

ఈ తరుణార్కరసము సమస్తవాతవ్యాధులను, సమస్తశ్లేష్మవ్యాధులను, మృత్యువును, నశింపజేయును.

మహావిషతరుణార్కము

శ్లో॥ రసభూతిం హేమభస్మ మాక్షికస్యాపి భస్మకమ్ । హిఙ్గులం వత్సనాభం చ గౌరీపాషాణమేవ చ ॥1॥ ఏతాని సమభాగాని గృహీత్వా చ భిషగ్వరైః । సర్వేషాం త్రిగుణం సర్పవిషం సంగృహ్య యత్నతః ॥2॥ మాతులుఙ్గరసేనైవ సర్వం మర్ద్యం దినావధి । గులికాంశ్ఛాయయా శుష్కాన్కాచకూప్యాం నివేశయేత్ ॥3॥ వాలుకాయన్త్రమధ్యస్థం పాచితం చ ద్వియామకమ్ । స్వాఙ్గశీతలముద్ధృత్య రసస్యార్ధం చ హిఙ్గులమ్ ॥4॥ తావత్సర్పవిషం దత్త్వా మర్దయేత్పూర్వవద్ద్రవైః । ఏతస్య మాషమాత్రం తు సర్వరోగేషు యోజయేత్ ॥5॥ సంనిపాతే మహాఘోరే నారికేలోదకేన చ । అనేన చానుపానేన దత్త్వా చైనం మహారసమ్ ॥6॥ ద్రాక్షా దాడిమఖర్జూరఫలం దేయం చ ఖాదయేత్ । యావనాలోదకం చైవ పథ్యం చాపి సమాచరేత్ ॥7॥ ఉశీరవ్యజనానాం చ రఞ్జనీయశ్చ వాయునా । తరుణార్కరసో నామ మృత్యుం జయతి నిశ్చయమ్ ॥8॥ ప్రయత్నాద్రోగిణస్సర్వాన్ సంనిపాతేన పీడితాన్ । పూర్వోక్తైరుపచారైశ్చ జీవయేత్తు న సంశయః ॥9॥

అ॥ రసభస్మ 1 భా, సువర్ణభస్మ 1 భా, మాక్షికభస్మ 1 భా, శు॥ ఇంగిలీకము 1 భా, శు॥ నాభి 1 భా, శు॥ గౌరీపాషాణము 1 భా, త్రాచుపాముకిషము 18 భా, వీనిని మాదీఫలరసముతో ఒకరోజు మర్దించి మాత్రలు చేసి నీడను ఎండించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమునందు రెండుజాములువండి చల్లారినపిదప తీసి శు॥ ఇంగిలీకము $\frac{1}{2}$ భా, గరలము $\frac{1}{2}$ భా, వీనిని కలిపి మాదీఫలరసముతో ఒకరోజు మర్దింపవలయును. దీనిని మాషపరిమితిగ సేవించినచో సమస్తరోగములు నశించును. కొబ్బరికాయనీళ్లతో సేవించినచో మహాఘోరమైన సంనిపాతము నశించును. ద్రాక్షపండ్లు, దానిమ్మపండ్లు, ఖర్జూరపుపండ్లు, వీనిని తినవలయును. యవలగంజిని త్రాగవలయును. పథ్యము చేయవలయును. వట్టివేళ్లవిసనకర్రలతో చక్కని గాలి వచ్చునట్లు వీచవలయును. ఈ తరుణార్కరసము మృత్యువును జయించును. జాగ్రత్తగ నిచ్చి పూర్వమునందు చెప్పబడిన యుపచారములను చేసినచో సంనిపాతరోగిని జీవింపజేయును.

కాసశ్వాసహరరసము

శ్లో॥ రసగన్ధకణాపథ్యాకలిద్రుఫలవాసకాః । భార్గీ చేతి క్రమా

ద్వైర్ద్రావైస్తాన్సబిల్వాజద్రవైః ॥1॥ దినానాం వింశతిం పిష్ట్వా కుర్యాత్ క్షౌద్రేణ గోలకాన్ । కర్షప్రమాణమేతస్య వటిమేకం ప్రాతరుత్థితః ॥2॥ దద్యాన్మాసత్రయం క్షుద్రాక్వాథం కణికాయుతమ్ । పిబేత్తదను కాసాచ్చ శ్వాసాచ్చ పరిముచ్యతే ॥3॥

అ॥ శు॥ రసము 1 భా, శు॥ గంధకము 2 భా, పిప్పళ్లు 3 భా, కరక్కాయ 4 భా, తానికాయ 5 భా, అడ్డసరము 6 భా, గంటుభారంగి 7 భా, వీనిని తుమ్మ కషాయముతో ఇరువదిరోజులు మర్దించి తేనెతో కరపరిమితిగ మాత్రలను చేయవలయును. ఉదయమున లేచి ఒక మాత్రచొప్పున పెద్దపిప్పళ్లచూర్ణముతో కూడిన నేలములగకషాయముయొక్క అనుపానముతో మూడుమాసములు సేవించినచో దగ్గును, ఆయాసమును, నశించును.

నయనామృతము

శ్లో॥ రసేన్ద్రభుజగౌ తుల్యౌ తయోర్ద్విగుణమఞ్జనమ్ । సూతతుర్యాంశకర్పూరమఞ్జనం నయనామృతమ్ ॥1॥ తిమిరం పటలం కాచం శుక్రమర్మార్జునాని చ । క్రమాత్పథ్యాశినో హన్తి తథాఽన్యానపి దృగ్గదాన్ ॥2॥

అ॥ రసభస్మ 1 భా, సీసభస్మ 1 భా, రసాంజనము 4 భా, పచ్చకర్పూరము ¼ భా, వీనిని అంజనము వేసికొనుచు పథ్యముగ భుజించుచుండినచో తిమిరము, పటలము, కాచము, శుక్రము, అర్మము, అర్జునము, మొదలగు నేత్రవ్యాధులు పోవును.

చంద్రప్రభారసము

శ్లో॥ శుద్ధసూతం ద్విధా గన్ధం మర్ద్యం నిమ్బకుమార్యోః । ద్వయోర్ద్రావైస్సగోమూత్రైర్దినం వాకుచికాద్రవైః ॥1॥ ముస్తం పిణ్డీతకం క్షిప్త్వా తం రుద్ధ్వా భూధరే పుటేత్ । స్వాఙ్గశీతం సముద్ధృత్య చూర్ణాద్దశగుణం క్షిపేత్ ॥2॥ తథా చ వాకుచీబీజం గోమూత్రే మర్దయేద్దినమ్ । ద్వినిష్కాం వటికాం ఖాదేచ్ఛ్విత్రకుష్ఠవినాశినీ ॥3॥ ఖ్యాతా చన్ద్రప్రభా హ్యేషా కుర్యాత్తక్రేణ భోజనమ్ । కాకోదుమ్బరికామూలం జలైర్ఘృష్టం పిబేదను ॥4॥

అ॥ శు॥ రసము 1 భా, శు॥ గంధకము 2 భా, వీనిని వేపరసము, ఉత్తరేణిరసము, గోమూత్రము, బావంచాలరసము, వీనితో ఒక్కొక్కరోజు మర్దించి తుంగముస్తలు, మ్రింగకాయ, వీనిచూర్ణమును కలిపి భూధరపుటము వేసి చల్లారిన పిదప తీసి దానికి పదిరెట్లు బావంచివిత్తులచూర్ణము కలిపి గోమూత్రముతో ఒక

రోజు మర్దించి రెండునిష్కముల ప్రమాణముగ మాత్రలను చేయవలెను. బ్రహ్మమేడివేళ్ళను ఉదకముతో నూరి ఆరసముయొక్క అనుపానముతో ఈ చంద్రప్రభారసమును సేవించుచు మజ్జిగఅన్నమును భుజించుచుండినచో శ్వేతకుష్ఠము నశించును.

వజ్రకరసము

శ్లో॥ సూక్ష్మచూర్ణం తు మణ్డూరం గోమూత్రే పాచయేద్దినమ్ । వజ్రవల్లీం సమాంశాం చ చిఞ్చాత్వక్క్షారసంయుతామ్ । భక్షితం చాక్షమాత్రం తు హ్యసాధ్యం శ్వయథుం జయేత్ ॥1॥

అ॥ మెత్తని మండూరచూర్ణము, నల్లేరుచూర్ణము, చింతబెరళ్ళబూడిద, వీనిని సమభాగములుగ గ్రహించి గోమూత్రములో నొకదినము వండి తానికాయపరిమితిగ సేవించినయెడల అసాధ్యమైన నంజు హరించును.

సువర్ణసూర్యావర్తి (వంటయోగము)

శ్లో॥ సువర్ణం రజతం వజ్రం లోహం వైక్రాన్తమౌక్తికమ్ । ప్రవాలం నాగకాసీసే గుడూచీసత్త్వమేవ చ ॥1॥ టఙ్కణం జాసహం భూతిం చైకభాగం పృథక్పృథక్ । ద్విభాగం గగనం చైవ సిన్దూరం చ చతుర్దశ ॥2॥ ఇత్థం చ వస్తుసంయుక్తం సమం సర్వైశ్చ హిఙ్గులమ్ । తచ్ఛుద్ధవస్తుభూతిం చ ఖల్వమధ్యే తు నిక్షిపేత్ ॥3॥ ద్రాక్షామలకఖర్జూరకార్పాసకుసుమద్రవైః । కార్పాసబీజసారేణ జమ్బీరేణ విమర్దయేత్ ॥4॥ కపిత్థబిల్వమూలానాం రసేన చ విమర్దయేత్ । ధాన్యకార్ద్రకనారఙ్గజీరక్షుద్రాగ్నికారసైః ॥5॥ మాదీఫలైరావతయోర్దాడిమ్యాశ్చణకస్య చ । కాకబిమ్బస్య సారేణ మర్దితం చ ప్రయత్నతః ॥6॥ తదౌషధం కుక్కుటాణ్డే బిల్వమూలరసేన చ । దోలాయన్త్రే యామమాత్రం పాచితం చ భిషగ్వరైః ॥7॥ స్వాఙ్గశీతం సమాదాయ మృత్తికాలేపమాచరేత్ । పుటపాకం తతః కుర్యాత్కుమారీరసమర్దితమ్ ॥8॥ ముద్గమాత్రం ప్రదాతవ్యమనుపానవిశేషతః । రాజయక్ష్మక్షయాన్హన్తి హిక్కాం చ వమనాని చ ॥9॥ సర్వపైత్త్యం చ తాపం చ సర్వజ్వరనివారకః । సర్వవాతోపశమకస్సర్వమేహవినాశకః ॥10॥ తత్తద్రోగానుపానేన సర్వరోగాన్నికృన్తయేత్ । తుష్టిపుష్టికరః కాన్తివర్ధనో బలవర్ధనః । సువర్ణసూర్యావర్తిరసో నామ విష్ణువినిర్మితః ॥11॥

అ॥ సువర్ణభస్మ 1 భా, రజతభస్మ 1 భా, వంగభస్మ 1 భా, పచ్చకర్పూరము 1 భా, వైక్రాంతభస్మ 1 భా, ముత్యభస్మ 1 భా, పగడభస్మ 1 భా, సీసభస్మ 1 భా, అన్నభేదిభస్మ 1 భా, తిప్పసత్తు 1 భా, పా॥ వెలిగారము 1 భా, సతుభస్మ 1 భా, అభ్రకభస్మ 2 భా, రససిందూరము 14 భా, శు॥ ఇంగిలీకము 28 భా, వీనిని ఖల్వమందుంచి ద్రాక్షపండ్లు, ఉసిరికపండ్లు, ఖర్జూరపుకాయలు, పమిడిప్రత్తిపువ్వులు, పమిడిప్రత్తిగింజలు, నిమ్మకాయలు, వెలగవేళ్లు, మారేడివేళ్లు, ధనియాలు, అల్లము, నారింజకాయలు, జీలకర్ర, పులిచింత, మాదీఫలములు, దబ్బకాయ, దానిమ్మగింజలు, సెనగ, కాకిదొండవిత్తులు, వీనియొక్క రసములతో బాగుగ మర్దించి కోడిగ్రుడ్లయందుంచి డోలాయంత్రమందు మారేడువేళ్లకషాయముతో నొకజాము వండి సాంగశీతలమున తీసి పైన మట్టిపూసి పుటపాకముచేసి కలుబందరసముతో మర్దింపవలయును. దీనిని అనుపానవిశేషములతో పెసరగింజపరిమితిగ నిచ్చినయెడల రాజయక్ష్మ, క్షయ, ఎక్కిళ్లు, వాంతులు, సమస్తపైత్యములు, తాపము, సమస్తజ్వరములు, సమస్తవాతములు, సమస్తమేహములు, ఇవి నశించును. ఇది ఆయారోగములకు తగినఅనుపానములతో సమస్తవ్యాధులను ఖండించును. మనస్సంతోషము, శరీరపుష్టి, కాంతి, బలము, వీనిని కలిగించును. గుణసూర్యావర్తియని చెప్పబడును. పూర్వమందు విష్ణువుచే చెప్పబడినది.

గద్య. ఇతి శ్రీగోదావరీమణ్డలమణ్డనాయమానకోనసీమాన్తర్వర్తి
మోడేకుర్రుగ్రామవాసినా భూసురాగ్రగణ్యేన శ్రీపాదోపనామ్నా
కౌశికసగోత్రపవిత్రేణ వేఙ్కటేశ్వరపౌత్రేణ సోమయాజి
పుత్రేణ సుబ్బమామ్బాగర్భశుక్తిముక్తాఫలాయమానేన
సద్గురుసేవాసమాసాదితసాహితీశబ్దశాస్త్రాయుర్వేదాది
విద్యానిధానేన భిషగ్వరాయుర్వేదభూషణాదిబిరు
దావలీవిరాజమానేన విద్వత్ప్రభుసభాస్థానసమ్మా
ననభ్రాజమానేన సకలసజ్జనవిధేయేన కృష్ణ
మూర్తిశాస్త్రిణా ప్రణీతే ఆయుర్వేదౌ
షధరత్నాకరే తృతీయగుచ్ఛః
సమాప్తః.

ఓమ్

శ్రీరస్తు

ఆరోగ్యమస్తు

ఆంధ్రతాత్పర్యసహిత

ఆయుర్వేదౌషధరత్నాకరము

అనుబద్ధగుచ్ఛము

బ్రహ్మరంధ్రరసము

శ్లో॥ రసాభ్రగన్ధకాంస్తాలం హిఙ్గులం మరిచం తథా। టఙ్కణం సైన్ధవం చైవ సర్వాంశమమృతం తథా ॥ 1 ॥ సర్వపాదసమోపేతం మహిషీపిత్తమర్దితమ్ । బ్రహ్మరన్ధ్రే ప్రయోక్తవ్యం సన్న్యాససజ్ఞానసఙ్గమే ॥2॥ సహస్రకలశైః స్నానం లేపనం చన్దనాదిభిః। ఇత్యుముద్గరసో భోజ్యస్తక్రభక్తం యథేప్సితమ్ ॥3॥

అ॥ శు॥ రసము, అభ్రకభస్మ, శు॥ గంధకము, శు॥ తాళకము, శు॥ఇంగిలీకము, మిరియాలు, శు॥ వెలిగారము, సైంధవలవణము, వీనిని ఒక్కొకభాగముగను శు॥ నాభిని, వీనియన్నిటితో సమానముగను గ్రహించి వీనిని వీనియన్నిటికిని నాలుగవవంతుపరిమితిగల బఱ్ఱెపిత్తముతో మర్దింపవలయును. స్మారకముతప్పి మగతగలిగి యున్నప్పుడు దీనిని బ్రహ్మరంధ్రమునందు ప్రయోగించి వెయ్యికలశములతో స్నానమును, మంచిగంధముమొదలగువానితో లేపనమును, చెఱకురసమును, పెసరకట్టును, మజ్జిగతోకూడిన యన్నమును, ఇష్టానుసారముగ ప్రయోగింపవలయును.

మహాశ్లేష్మాంతకరసము

శ్లో॥ వజ్రమేకం ద్వయంగన్ధం త్రిభాగం సూతకం తథా। చతుర్భాగం చ పిణ్డం చ రౌప్యకం పఞ్చభాగకమ్ ॥1॥ ద్విభాగం కాంస్యకం చైవ హ్యశ్మసారం తథైవ చ । మ్లేచ్ఛభస్మ ద్విభాగం చ త్రిభాగం చాభ్రకం తథా ॥2॥ ఏకభాగాం శిలాం చైవ తత్సమం కనకప్రభమ్ । చిద్భటం ఖర్పరం హేమ యవనేష్టం ద్వయం ద్వయమ్ ॥3॥ ప్రవాలం వారిజం కాన్తం త్రిభాగం కిట్టకం పృథక్ । ద్విభాగం చ వరాటం చ

సౌభాగ్యం శిఖితుత్థకమ్ ॥4॥ ఖల్వమధ్యే వినిక్షిప్య వజ్రివల్ల్యా చ మర్దయేత్ । కాచకూప్యాం వినిక్షిప్య చతుర్యామం తు పాచయేత్ ॥5॥ సర్వసామ్యం హిఙ్గులం చ ఖల్వమధ్యే వినిక్షిపేత్ । చిత్రమూలరసేనైవ వ్యోషేణార్ద్రరసేన వై ॥6॥ జమ్బీరస్య రసేనైవ భార్ఙ్గీముద్గేన భావయేత్ । గుఞ్జామాత్రప్రమాణేన హ్యనుపానవిశేషతః ॥7॥ సర్వశ్లేష్మహరశ్చైవ ప్లీహపాణ్డ్వామయాపహః । అజీర్ణం కఫశూలం చ వాతశూలం నివారయేత్ ॥8॥ అక్షిరోగహరశ్చైవ సర్వరోగహరః పరమ్। శ్లేష్మాన్తకరసో నామ హ్యశ్విభ్యాం పరికీర్తితః ॥9॥

అ॥ వజ్రభస్మ 1 భా, శు॥ గంధకము 2 భా, శు॥ రసము 3 భా, శు॥ పింప తాళకము 4 భా, వెండిభస్మ 5 భా, కంచుభస్మ 2 భా, లోహభస్మ 2 భా, తామ్రభస్మ 2 భా, అభ్రకభస్మ 3 భా, శు॥ మణిశిల 1 భా, శు॥ పత్రితాళకము 1 భా, వంగభస్మ 2 భా, శు॥ కపురి 2 భా, బంగారుభస్మ 2 భా, సీసభస్మ 2 భా, పగడభస్మ 3 భా, శంఖభస్మ 3 భా, కాంతభస్మ 3 భా, మండూరభస్మ 3 భా, గవ్వలభస్మ 2 భా, శు॥ వెలిగారము 2 భా, శు॥ మైలతుత్తము 2 భా, ఇటుల వీనిని గ్రహించి ఖల్వమందుంచి నల్లేరురసముతో నూరి కాచకుప్పెయందుంచి నాలుగు జాములు వండి తీసి ఖల్వమందుంచి యీమందుకు సమానమగు శు॥ ఇంగిలీకమును కలిపి చిత్రమూలము, త్రికటుకములు, అల్లము, నిమ్మకాయలు, వీనియొక్క రసముల తోడను జిల్లేడుపాలతోడను భావనచేయవలయును. దీని నొకగురివిందగింజపరిమితిగ ననుపానవిశేషములతో సేవించినయెడల సమస్తమైన శ్లేష్మములు, ప్లీహవ్యాధి, పాండురోగము, అజీర్ణము, కఫశూల, వాతశూల, నేత్రవ్యాధులు, ఇవి హరించును. సమస్తవ్యాధులు హరించును. శ్లేష్మాంతకరసమని చెప్పబడును. అశ్వినిదేవతలచే చెప్పబడినది.

హృద్రోగచింతామణిరసము

శ్లో॥ పారదం గన్ధకం చాభ్రం లోహం వఙ్గం శిలాజతు । సమం సమం గృహీత్వా చ స్వర్ణం సూతాష్టసమ్మితమ్ ॥1॥ స్వర్ణస్య ద్విగుణం రౌప్యం సర్వమేకత్ర మర్దయేత్ । చిత్రకస్య ద్రవేణాపి భృఙ్గరాజామ్బునా తతః ॥2॥ పార్థస్యాథ కషాయేణ సప్తకృత్వో విభావయేత్ । తతో గుఞ్జామితాః కుర్యాద్వటీశ్ఛాయాప్రశోషితాః ॥3॥ ఏకైకాం దాపయేదాసాం గోధూమక్వాథవారిణా । హృద్రోగాన్నిఖిలాన్ హన్తి వ్యాధీన్ పుప్ఫుసజానపి ॥4॥ ప్రమేహాన్వింశతిం శ్వాసాన్కాసానపి సుదుస్తరాన్ । బలపుష్టికరో హృద్యో రసశ్చిన్తామణిస్స్మృతః ॥5॥

అ॥ శు॥ పాదరసము 1 భా, శు॥ గంధకము 1 భా, అభ్రకభస్మ 1 భా, లోహభస్మ 1 భా, వంగభస్మ 1 భా, శు॥ గోమూత్రశిలాజతు 1 భా, సువర్ణభస్మ $\frac{1}{4}$ భా, రజతభస్మ $\frac{1}{2}$ భా, వీనిని బాగుగ నూరి చిత్రమూలరసము, గుంటగలగరరసము, మద్దిచెక్క కషాయము, వీనితో నేడేసిసారులు భావన చేసి గురివిందగింజపరిమితికల మాత్రలను చేసి నీడ నెండించవలయును. వీనిలో నొక్కొక్క మాత్రను గోధుమల కషాయముతో సేవించినయెడల సమస్తమైన హృద్రోగములు, ఊపిరితిత్తుల సంబంధమగు సమస్తవ్యాధులు, ఇరువది ప్రమేహములు, ఆయాసములు, కఠినమైనదగ్గులు, ఇవి హరించును. ఇది బలమును, పుష్టిని, కలిగించును. హృదయమునకు బలము మొదలగు వానిని చేయును. చింతామణియని చెప్పబడును.

నారాయణకవచము

శ్లో॥ సూతం శుల్బం చ వైక్రాన్తం తారం తీక్ష్ణం చ నాగకమ్ । గగనం హేమభూతిం చ సమభాగాని యోజయేత్ ॥1॥ గన్ధకం ద్విగుణం చైవ సర్వమేకత్ర చూర్ణయేత్ । వజ్రివల్లీరసేనైవ దినమేకం విమర్దయేత్ ॥2॥ యామద్వయం పచేత్తార్క్ష్యే స్వాఙ్గశీతలముద్ధరేత్ । నారాయణస్య కవచం సర్వక్షయహరం పరమ్ ॥3॥

అ॥ శు॥ పాదరసము 1 భా, తామ్రభస్మ 1 భా, వైక్రాంతభస్మ 1 భా, రజతభస్మ 1 భా, తీక్ష్ణలోహభస్మ 1 భా, సీసభస్మ 1 భా, అభ్రకభస్మ 1 భా, సువర్ణభస్మ 1 భా, శు॥ గంధకము 2 భా, వీనినన్నిటిని నూరి నల్లేరురసముతో నొకరోజు మర్దించి తార్క్ష్యపుటమందు రెండుజాములు పక్వము చేసి స్వాంగశీతలమున తీయవలయును. ఈ నారాయణకవచము సమస్తక్షయలను హరింపజేయును.

లఘునారాయణకవచము

శ్లో॥ వఙ్గం తామ్రం లోహభస్మ రససిన్దూరహిఙ్గులే । భూతులస్యా రసేనైవ నవవారం తు మర్దయేత్ ॥1॥ రసదోషం శ్లేష్మరోగం క్షయాన్సర్వాన్నివారయేత్ । నారాయణస్య కవచం విష్ణుపాదేన నిర్మితమ్ ॥2॥

అ॥ వంగభస్మ, తామ్రభస్మ, లోహభస్మ, రససిందూరము, శు॥ ఇంగిలీకము, వీనిని భూతులసిరసముతో తొమ్మిదిరోజులు మర్దింపవలయును. ఇది రసదోషములను, శ్లేష్మవ్యాధులను, సమస్తమగు క్షయలను, నశింపజేయును. ఈ నారాయణకవచము విష్ణువుచే చెప్పబడినది.

శీతభంజీరసము

శ్లో॥ పారదం రసకం తాలం తుత్థం టఙ్కణగన్ధకౌ । సర్వమేతత్సమం శుద్ధం కారవేల్లీరసైర్దినమ్ ॥1॥ మర్దయేత్తేన కల్కేన తామ్ర

పాత్రోదరం లిపేత్ । అఙ్గుల్యర్ధప్రమాణేన తం పచేత్సికతాహ్వయే॥ 2॥ యన్త్రే యావత్స్ఫుటన్త్యేవ వ్రీహయస్తస్య పృష్ఠతః। తామ్రపాత్రం సముద్ధృత్య చూర్ణయేన్మరిచైస్సహ ॥3॥ శీతభఞ్జీరసో నామ ద్విగుఞ్జో వాతికే జ్వరే। దాతవ్యః పర్ణఖణ్డేన ముహూర్తాన్నాశయేజ్జ్వరమ్ ॥4॥

అ॥ శు॥ రసము, శు॥ కఫరి, శు॥ తాళకము, శు॥ మైలతుత్తము, శు॥ వెలిగారము, శు॥ గంధకము, వీనిని సమభాగములుగ గ్రహించి కాకరాకురసముతో నొకదినము మర్దించి యాముద్దను రాగిపాత్రలోపల అంగుళములో నాలుగవవంతుపరిమితిగ పూసి యారాగిపాత్రను వాలుకాయంత్రమందుంచి పైన ధాన్యమును చల్లి యా ధాన్యము పేలువరకు వండవలయును. పిదప తీసి మిరియాలనుకూడ కలిపి చూర్ణము చేయవలయును. ఈశీతభంజీరసమును రెండుగురివిందగింజల పరిమితిగ తమలపాకులతో కూడ నిచ్చినయెడల వాతికజ్వరము పండ్రెండుక్షణములలో నశించును.

అభ్రకపంచామృతరసము

శ్లో॥ భుజఙ్గం త్రిపుకం శైలం కాన్తమభ్రకభస్మకమ్ । ఏకద్వి త్రిచతుష్పఞ్చభాగమేతద్యథాక్రమమ్ ॥ 1 ॥ కాశ్మీరం ఘనసారంచ టఙ్కణం హేమమాక్షికమ్ । సిన్దూరం పూర్వవత్సర్వం ఖల్వమధ్యే వినిక్షిపేత్ ॥2॥ ధత్తూరతులసీభృఙ్గీముణ్డీమర్కటిగోక్షురైః । కుమారీ శాల్మలీరమ్భాగుడూచీభిశ్చ మర్దయేత్ ॥ 3 ॥ గుఞ్జాద్వయప్రమాణేన హ్యనుపానవిశేషతః । వింశతిం మేహజాన్ రోగాన్ వింశతిక్షయరోగకాన్ ॥4॥ వింశతిశ్లేష్మజాన్ రోగాన్ చతుర్వింశతిపైత్తికాన్। చతుర్వింశత్యతీసారాన్ గ్రహణీం శూలకం తథా ॥5॥ మూత్రకృచ్ఛ్రాణి సర్వాణి నాశయేన్నాత్ర సంశయః। స్త్రీణాం ప్రదరరోగంచ యోనిదోషం చ నాశయేత్ ॥6॥ గర్భవృద్ధిం వపుష్పుష్టిం శీతవీర్యం చ కారయేత్ । అన్తర్బాహ్యం తథా తాపం హిక్కాం ఛర్దిం చ నాశయేత్ ॥ 7 ॥ అన్తర్గతం జ్వరం జీర్ణం సర్వాజీర్ణహరః పరమ్ । అభ్రపఞ్చామృతాభిఖ్యస్సీతానాథేన భాషితః ॥8॥

అ॥ సీసభస్మ 1 భా, వంగభస్మ 2 భా, శిలాజతుభస్మ 3 భా, కాంతభస్మ 4 భా, అభ్రకభస్మ 5 భా, కుంకుమపువ్వు 1 భా, పచ్చకర్పూరము 2 భా, శు॥ వెలిగారము 3 భా, హేమమాక్షికభస్మ 4 భా, రససిందూరము 5 భా, ఇట్టుల వీనిని గ్రహించి ఖల్వమందుంచి ఉమ్మెత్త, తులసి, గుంటగలగర, బోడతరము, దూలగోవిల, ఎపల్లేరు, కలుబంద, బూరుగ, అరటిదుంప, తిప్పతీగ, వీనియొక్క రసములతో మర్దింపవలయును. దీనిని రెండుగురివిందగింజలపరిమితిగ అనుపానవిశేషములతో సేవించినయెడల ఇరువది

మేహములు, ఇరువదిక్షయలు, ఇరువదిశ్లేష్మవ్యాధులు, ఇరువదినాలుగుపైత్యవ్యాధులు, ఇరువదినాలుగుఅతిసారములు, గ్రహణీదోషము, శూల, సమస్తములగు మూత్రకృచ్ఛ్రములు, స్త్రీలయొక్క ప్రదరరోగము, యోనిదోషము, ఇవి నశించును. ఇది గర్భవృద్ధిని, శరీరపుష్టిని, చలువను, చేయును. అంతస్తాపము, బాహ్యతాపము, ఎక్కిళ్లు, వాంతి, అంతర్గతజ్వరము, జీర్ణజ్వరము, సమస్తములగు అజీర్ణములు, వీనిని హరింపజేయును. అభ్రకపంచామృతరస మని చెప్పబడును. సీతానాథునిచే చెప్పబడినది.

శూలకుఠారము

శ్లో॥ ప్రవాలం పఞ్చలవణం శఙ్ఖం శుక్తివరాటకౌ। పవిత్రం కోలవహ్నీ చ చాకలాన్ద్రీ మయూరకః ॥ 1 ॥ దుగ్ధమూలం క్షారకం గ్రాహ్యం ప్రత్యేకం చైకభాగకమ్ । చిఞ్చాక్షారం సర్వతుల్యం లికుచస్య రసేన వై ॥ 2 ॥ మర్దయేత్పఞ్చరాత్రం చ హ్యార్ద్రకస్య రసేన చ। ద్వివల్లవటికాం ఖాదేత్సర్వశూలాన్నిహన్తి చ । రసశ్శూలకుఠారోఽయం పూజ్యపాదేన భాషితః ॥ 3 ॥

అ॥ పగడభస్మ, పంచలవణములు, శంఖభస్మ, ముత్యపుచిప్పలభస్మ, గవ్వలభస్మ, జమ్మిక్షారము, రేగుక్షారము, చిత్రమూలక్షారము, గాడిదగడపక్షారము, ఉత్తరేణుక్షారము, వీనినొక్కొకభాగముగను వీనియన్నిటితో సమానమగు చింతక్షారమును, గ్రహించి నిమ్మకాయలరసముతోడను, అల్లపురసముతోడను, అయిదేసిరోజులు మర్దించి రెండువల్లములపరిమితికల మాత్రలను చేసి సేవించినయెడల సమస్తమగు శూలలు హరించును. ఈ శూలకుఠారరసము పూజ్యపాదునిచే చెప్పబడినది.

శ్లీపదారిలోహము

శ్లో॥ హరీతక్యా విభీతక్యా ధాత్ర్యాశ్చూర్ణం సుచూర్ణితమ్ । షట్తోలకప్రమాణేన గ్రాహ్యమేన గుణైషిణా ॥ 1 ॥ తోలద్వయం కాన్తలోహచూర్ణం తద్వచ్ఛిలాజతు। కృత్వైకత్ర సమస్తేషు త్రిఫలాక్వాథభావనా ॥ 2 ॥ శ్లీపదాద్యగదధ్వంసీ సర్వవ్యాధివినాశకః । శ్లీపదారిరితి ఖ్యాతో లోహో మునిభిరర్చితః ॥ 3 ॥

అ॥ కరక్కాయలు తానికాయలు ఉసిరికపప్పు వీనియొక్కచూర్ణమును ఆరుతులముల పరిమితిగను, కాంతలోహభస్మను రెండుతులములపరిమితిగను, శిలాజతును రెండుతులములపరిమితిగను, గ్రహించి త్రిఫలాకషాయముతో భావన చేసి సేవించినయెడల శ్లీపదము(బోదకాలు) మొదలగువ్యాధులును, సమస్తమగువ్యాధులును, నశించును. శ్లీపదారిరసమని చెప్పబడును. మునీశ్వరులచే పొగడబడినది.

ప్లీహారిరసము

శ్లో॥ పారదం టఙ్కణం గన్ధం విషం వ్యోషం ఫలత్రికమ్।తోలకస్య సమోపేతం జైపాలం చ తదర్ధకమ్ ॥ 1 ॥ కింశుకస్య రసేనైవ యామమాత్రం తు మర్దయేత్ । గుఞ్జామాత్రాం వటీం కృత్వా ఛాయాయాం శోషయేత్తతః ॥ 2 ॥ వటికైకా ప్రదాతవ్యా శృఙ్గవేరరసేన చ। గుదాఙ్కురే గుల్మశూలే ప్లీహశోథే కఫాత్మకే ॥ 3 ॥ ఉదావర్తే వాతశూలే శ్వాసకాసజ్వరేషు చ । రసః ప్లీహారినామాఽయం కోష్ఠామయవినాశకః। అమవాతగదాన్నిర్భిన్ద్యాత్ శ్లేష్మామయవినాశకః ॥ 4 ॥

ఆ॥ శు॥ రసము 1 తు, శు॥ వెలిగారము 1°తు, శు॥ గంధకము 1 తు, శు॥ నాభి 1 తు, త్రికటుకములు 1 తు, త్రిఫలములు 1 తు, శు॥ నేపాళములు 3 తు, ఇటుల వీనిని గ్రహించి మోదుగరసముతో నొకజాము మర్దించి గురివిందగింజపరిమితిగ మాత్రలు చేసి నీడను ఎండించి యొకమాత్రను శుంఠిరసముతో సేవించినయెడల మూలవ్యాధి, గుల్మము, శూల, కఫమువలన కలిగిన ప్లీహవ్యాధి, నంజు, ఉదావర్తము, వాతశూల, ఆయాసము, దగ్గు, జ్వరము, ఇవి నశించును. ఇది ప్లీహారిరసమని చెప్పబడును. కోష్ఠవ్యాధులను నశింపచేయును. అమముచేగాని వాతముచేగాని కఫముచేగాని కలిగినవ్యాధులను నశింపచేయును.

వైక్రాంతకాంతవల్లభరసము

శ్లో॥ కాన్తం షోడశభాగం చ చతుర్దశమయోరజః। కిట్టం ద్వాదశభాగం చ దశభాగం తు టఙ్కణమ్ ॥ 1 ॥ దశభాగాం శుల్బభూతిం నాగవఙ్గేఽష్టభాగకే।షడ్భాగం త్వభ్రకం చాపి కుసటీం చాష్టభాగికామ్ ॥ 2 ॥ శైలజం చాపి షడ్భాగం ప్రవాలం పఞ్చభాగకమ్ । మౌక్తికం చ చతుర్భాగం వైక్రాన్తం చ త్రిభాగకమ్ ॥ 3 ॥ సర్వతుల్యం చ సూతం చ గన్ధకం చాపి తత్సమమ్ । సప్తరాత్రం మర్దయేచ్చ పఞ్చకోలకషాయకైః ॥ 4 ॥ ఆర్ద్రకస్య రసేనైవ త్రిఫలాయా రసేన చ।సిన్ధువారరసేనైవ వహ్నిమూలరసేన చ ॥ 5 ॥ ఆర్ద్రమాషోదరే న్యస్య వాలుకాయన్త్రకే క్షిపేత్ । పాచయేత్సప్తరాత్రం తు సంగ్రాహ్యః సూక్ష్మచూర్ణితః ॥ 6 ॥ సేవితో మధునా యుక్తశ్చానుపానవిశేషతః ॥ 7 ॥ అర్ధనిష్కప్రమాణేన రాజయక్ష్మనికృన్తకః। పాణ్డురోగం గుల్మరోగం గ్రహణీరోగకం తథా । ॥ 8 ॥ కాసశ్వాసౌ జ్వరం ఛర్దిం ప్లీహోదరమరోచకమ్ । మన్దాగ్నిం కుష్ఠ

రోగం చ మూత్రరోగం భగన్దరమ్ ॥ 9 ॥ వాతశూలేహరేత్సర్వ్యస్తథా చైవాతిదీపకః। తుష్టిపుష్టికరః కాన్తివర్ధకో బలవర్ధనః ॥ 10 ॥ కాన్తవల్లభనామాఽయం విష్ణునా నిర్మితః పురా । సర్వపాణ్డుక్షయహరో లోకస్యారోగ్యకారణమ్ ॥ 11 ॥

ఆ॥ కాంతభస్మ 16 భా, ఉక్కుభస్మ 14 భా, మాండూరభస్మ 12 భా, శు॥ వెలిగారము 10 భా, తామ్రభస్మ 10 భా, సీసభస్మ 8 భా, వంగభస్మ 8 భా, అభ్రకభస్మ 6 భా, శు॥ మణిశిల 8 భా, శిలాజతుభస్మ 6 భా, పగడపుభస్మ 5 భా, ముత్యపుభస్మ 4 భా, వైక్రాంతభస్మ 3 భా, శు॥ రసము 110 భా, శు॥ గంధకము 110 భా, ఇటుల వీనిని గ్రహించి పంచకోలములు, అల్లము, త్రిఫలములు, వావిలి, చిత్రమూలము, వీనియొక్క రసములతో నేడేసిరోజులు మర్దించి ఆర్ద్రమాసయందుంచి వాలుకాయంత్రమందు ఏడురోజులు వండి తీసి మెత్తగ నూరి అర్ధనిష్కపరిమితిగ తేనెతో కలిపి అనుపానవిశేషములతో సేవించినయెడల రాజయక్ష్మ, పాండురోగము, గుల్మము, గ్రహణీరోగము, దగ్గు, ఆయాసము, జ్వరము, వాంతి, ప్లీహోదరము, అరోచకము, అగ్నిమాంద్యము, కుష్ఠము, మూత్రరోగము, భగందరము, వాతవ్యాధి, శూల, ఈవ్యాధులు హరించును. వీర్యవృద్ధి, అధికమగుజాఠరదీప్తి, మనస్సంతోషము, శరీరపుష్టి, శరీరకాంతి, బలము, వీనిని కలిగించును. ఈ కాంతవల్లభరసము విష్ణువుచే పూర్వకాలమందు చెప్పబడినది. సమస్తములగు పాండురోగములను, క్షయలను, హరించును. లోకమున కారోగ్యమును కలిగించును.

కిన్నరకంఠరసము

శ్లో॥ రసం గన్ధకమభ్రం చ మాక్షికం లోహమేవ చ । కర్షప్రమాణం సంగృహ్య వైక్రాన్తం రసపాదికమ్ ॥ 1 ॥ వైక్రాన్తార్ధం తథా హేమ రౌప్యం హేమచతుర్గుణమ్ । వాసాయాశ్చ తథా భార్గ్యా బృహత్యోరార్ద్రకస్య చ ॥ 2 ॥ స్వరసేన సరస్వత్యా భావయిత్వా పృథక్పృథక్ । రక్తిద్వయమితాః కుర్యాద్వటీశ్ఛాయాప్రశోషితాః ॥ 3 ॥ స్వరభేదానశేషాంశ్చ కాసాన్ శ్వాసాంశ్చ దారుణాన్। నిఖిలాన్కఫజాన్వ్యాధీన్వాతశ్లేష్మసముద్భవాన్ ॥ 4 ॥ హన్యాత్కిన్నరకణ్ఠాఖ్యో రసోఽసౌ రుద్రనిర్మితః । కిన్నరస్యేవ కణ్ఠస్య స్వరోఽస్య ప్రాశనాద్భవేత్ ॥ 5 ॥

ఆ॥ శు॥ రసము 1 కర్షము, శు॥ గంధకము 1 క, అభ్రకభస్మ 1 క, మాక్షికభస్మ 1 క, లోహభస్మ 1 క, వైక్రాంతభస్మ $\frac{1}{4}$ క, సువర్ణభస్మ 1/8 క, రజతభస్మ $\frac{1}{2}$ క, వీనిని అడ్డసరము, గంటుభారంగి, చిన నేలములగ, పెద నేలములగ, అల్లము, సర

స్వతీయాకు, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ భావన చేసి రెండురక్తికల పరిమితికల మాత్రలను చేసి పిప్పి సెండింపవలయును. ఇది సమస్తమైనస్వరభేదములు, దగ్గులు, దారుణమైనఆయాసములు, సమస్తమైనశ్లేష్మవ్యాధులు, వాతశ్లేష్మములచే జనించిన వ్యాధులు, వీనిని హరింపజేయును. కిన్నరకంఠరసమని చెప్పబడును. ఈశ్వరునిచే చెప్పబడినది. దీనిని సేవించుటచే కిన్నరకంఠస్వరముతో సమానమగు కంఠస్వరము కలుగును.

ద్విగుణసిందూరము

వ॥ శు॥ ఇంగిలీకము 10 భా, శు॥ గంధకము 20 భా, వీనిని కలుబందరసముతో మూడురోజులు మర్దించి వాలుకాయంత్రమందు 2-3 రోజులు వండవలయును. ఎర్రగ సిందూరించును. దీనిని తగినఅనుపానముతో రెండుగురివిందగింజలపరిమితిగ మేహవ్యాధులు, జీర్ణించినసవాయివ్యాధులు, రక్తదోషములు, శుక్లనష్టము, శరీరము వెచ్చగ నుండుట, దగ్గు, మొదలగువ్యాధులయందు దియ్యవలయును.

పంచాననరసము

శ్లో॥ పారదాంశకతుత్థం చ గన్ధం జైపాలపిప్పలీః। ఆరగ్వధఫలాన్మజ్జాం వజ్రీక్షీరేణ భావయేత్ ॥1॥ ధాత్రీరసయుతం ఖాదేద్రక్తగుల్మప్రశాన్తయే। చిఞ్చాదలరసం చాను పథ్యం దధ్యోదనం హితమ్ ॥2॥

అ॥ శు॥ రసము, శు॥ మైలతుత్థము, శు॥ గంధకము, శు॥ నేపాళములు, పిప్పళ్ళు, రేలగుజ్జు, వీనిని సమభాగములుగ గ్రహించి జెముడుపాలతో భావన చేసి ఉసిరికపండ్లరసముతోకూడ పుచ్చుకొని వెంటనే చింతాకులరసమును త్రాగి పెరుగుతోకూడిన యన్నమును తినినయెడల రక్తగుల్మము నశించును,

శిలావంగేశ్వరరసము

శ్లో॥ త్రిఫ్రుకం దశభాగం చ తత్సమం తు శిలాజతు। పారదం దశభాగం చ తత్సమం గన్ధకం తథా ॥1॥ కుమార్యాశ్చ రసేనైవ మర్దయేదేకరాత్రకమ్। వాలుకాయాం కాచకుమ్భే త్రిదినం పాచయేత్తథా ॥2॥ సాఙ్గశీతం విచూర్ణ్యాథ ద్వివల్లం సేవయేత్తథా। తనుపుష్టిం వర్ధయేచ్ఛ శుక్లదోషం నిహన్తి చ ॥3॥ త్రివిధం మూత్రకృచ్ఛ్రం చ బహుమూత్రం చ నాశయేత్। శిలావఙ్గేశ్వరో నామ రసో రుద్రేణ భాషితః ॥4॥

అ॥ వంగభస్మ 10 భా, కర్పూరశిలాజతుభస్మ 10 భా, శు॥ పాదరసము 10 భా, శు॥ గంధకము 10 భా, వీనిని కలుబందరసముతో నొకరోజు మర్దించి, కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు మూడురోజులు వండి స్వాంగశీతలమున తీసి చూర్ణముచేయవలయును. దీనిని రెండువల్లములపరిమితిగ సేవించినయెడల శరీరపుష్టి

కలుగును. శుక్లదోషములు, మూడువిధములగు మూత్రకృచ్ఛ్రము, బహుమూత్రము, ఇవి నశించును. ఇది శిలావంగేశ్వరమని చెప్పబడును. ఈశ్వరునిచే చెప్పబడినది.

తారకేశ్వరరసము

శ్లో॥ శుద్ధం సూతం సమం గన్ధం లోహం వఙ్గం మృతాభ్రకమ్। దురాలభాం యవక్షారం బీజం గోక్షురజం శివామ్ ॥ 1 ॥ సమాంశం భావయేత్సర్వం కూష్మాణ్డఫలవారిణా। పఞ్చతృణభవక్వాథే రసే గోక్షురజే తథా ॥2॥ సంపిష్య వటికా కార్యా ద్విగుఞ్జాఫలమానతః। మధునా మిశ్రితం లేహ్యం మూత్రకృచ్ఛ్రవినాశకమ్ ॥3॥ ఉదుమ్బరఫలం పక్వం చూర్ణితం కర్షమాత్రకమ్। లేహయేన్మధునా సార్ధమనుపానం సుఖావహమ్। అజాక్షీరం భవేత్పథ్యం శర్కరేక్షురసో హితః ॥4॥

అ॥ శు॥ రసము, శు॥ గంధకము, లోహభస్మ, వంగభస్మ, అభ్రకభస్మ, దూలగొండి, యవక్షారము, పల్లేరుకాయలు, కరక్కాయ, వీనిని సమభాగములుగ గ్రహించి బూడిదగుమ్మడికాయరసమందును, తృణపంచమూలముయొక్క కషాయమందును, పల్లేరురసమందును, భావన చేసి నూరి రెండుగురివిందగింజల పరిమితిగల మాత్రలను చేసి తేనెతో కలిపి పుచ్చుకొని వెంటనే మేడిపండుచూర్ణమును కర్షపరిమితిగ తేనెతో నాకవలయును. మేకపాలను, పంచదారను, చెరుకురసమును, సేవింపవలయును. ఇట్లు చేసినయెడల మూత్రకృచ్ఛ్రము నశించును.

స్వర్ణవంగము

శ్లో॥ ప్రక్షిప్య భాజనే వజ్గమాయసే వాపి మృణ్మయే। విద్రుతే వహ్నితాపేన తస్మింస్తన్మానకం రసమ్ ॥1॥ క్షిప్త్వా సంచూర్ణయేత్తత్ర నవసారం చ గన్ధకమ్। తనువాసోమృదాలిప్తకాచకూప్యాం నిధాయ చ ॥2॥ తత్సర్వం సికతాయన్త్రే పచేద్యామచతుష్టయమ్। పాకాత్సఞ్జాయతే చిత్రం కీర్ణం హేమకణైరివ ॥3॥ రమణీయతరం స్వర్ణవఙ్గం నామ రసాయనమ్। బల్యం మేహహరం కాన్తిమేధావీర్యాగ్నివర్ధకమ్ ॥ 4 ॥

అ॥ శు॥ వంగము 1 భా, ఇనుపపాత్రయందుగాని మట్టిపాత్రయందుగాని యుంచి కరగించి యందు శు॥ పాదరసము 1 భా, ఉంచి పిదప ఖల్వమందుంచి నవాసారము 1 భా, శు॥ గంధకము 1 భా, వీనిని వేసి నూరి పలుచని మట్టిగుడ్డలచే చుట్టబడిన కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు నాలుగుజాములు వండవలయును. పాకమైనపిదప బంగారపుకణములతో వ్యాప్తమైనట్లు రమణీయముగ నుండును.

స్వర్ణవంగమని చెప్పబడును. ఇది రసాయనము. బలమును కలిగించును. మేహములను హరించును. శరీరకాంతి, బుద్ధిబలము, శుక్లము, జాఠరాగ్ని, వీనిని వృద్ధినొందించును.

సంనిపాతభైరవరసము (వంటయోగము)

శ్లో॥ శుద్ధసూతం తథా గన్ధం టఙ్కణం తామ్రభస్మకమ్। దరదం తారకం చైవ తీక్ష్ణలోహం మనశ్శిలామ్ ॥ 1 ॥ ద్విత్థుత్థం కాన్తలోహాభ్రే తాలకం నాగవఙ్గకే। నీలాఞ్జనం చ సర్వాణి ఖల్వమధ్యే వినిక్షిపేత్ ॥ 2 ॥ జమ్బీరఫలసారేణ చిత్రమూలరసేన చ। మర్దయేత్త్రిదినం చైవ గుఞ్జాం శుష్కం ప్రమాణతః ॥ 3 ॥ కాచకూప్యాం వినిక్షిప్య వాలుకాయన్త్రమధ్యతః। త్రియామం పాచయేద్వహ్నౌ స్వాఙ్గశీతలముద్ధరేత్ ॥ 4 ॥ ఖల్వమధ్యే వినిక్షిప్య ద్విభాగం వత్సనాభకమ్। మర్దయేత్పూర్వనీరాభ్యాం ద్వియామం మర్దితం తథా ॥ 5 ॥ గుఞ్జామాత్రం ప్రదాతవ్యమనుపానవిశేషతః। సంనిపాతే మహాఘోరే విషమజ్వర ఏవ చ ॥ 6 ॥ సర్వానపి చ రోగాన్వై సంనిపాతకులాన్ హరేత్। భైరవస్సంనిపాతానాం శఙ్కరేణ ప్రకల్పితః ॥ 7 ॥

ఆ॥ శు॥ రసము, శు॥ గంధకము, శు॥ వెలిగారము, తామ్రభస్మ, శు॥ ఇంగిలీకము, వెండిభస్మ, ఉక్కుభస్మ, శు॥ మణిశిల, శు॥ మైలతుత్థము, శు॥ పాలతుత్థము, కాంతభస్మ, అభ్రకభస్మ, శు॥ తాళకము, సీసభస్మ, వంగభస్మ, శు॥ నీలాంజనము, వీనిని సమభాగములుగ గ్రహించి ఖల్వమందుంచి నిమ్మకాయలరసముతోడను, చిత్రమూలరసముతోడను, మూడురోజులు మర్దించి గురువిందగింజలంతమాత్రలను చేసియెండించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు మూడుజాములు వండి చల్లారినపిదప తీసి ఖల్వమందుంచి రెండుభాగముల శు॥ నాభిని కలిపి నిమ్మకాయలరసముతోడను, చిత్రమూలరసముతోడను, రెండుజాములు నూరవలయును. దీనిని గురివిందగింజపరిమితిగ అనుపానవిశేషములతో దారుణమైన సంనిపాతజ్వరమందును విషజ్వరమందును ఇయ్యవలయును. ఇది మూడుదోషములవలనను కలిగిన సమస్తవ్యాధులను హరించును. సంనిపాతములను నశింపజేయును. శంకరునిచే చెప్పబడినది.

హేమనాథరసము

శ్లో॥ సూతం గన్ధం హేమ తాప్యం ప్రత్యేకం కోలసమ్మితమ్। అయశ్చన్ద్రం ప్రవాలం చ వఙ్గం చార్ధం వినిక్షిపేత్ ॥ 1 ॥ ఫణిఫేనస్య తోయేన కదలీకుసుమేన చ। ఉదుమ్బరరసేనాపి సప్తధా పరిమర్దయేత్ ॥ 2 ॥ వల్లమాత్రాం వటీం ఖాదేద్యథావ్యాధ్యనుపానతః। ప్రమేహా

న్వింశతిం హన్తి బహుమూత్రం సుదారుణమ్ ॥ 3 ॥ సోమరోగం క్షయం చైవ శ్వాసం కాసమురఃక్షతమ్। హేమనాథరసో నామ్నా కృష్ణాత్రేయేణ భాషితః ॥ 4 ॥ రసగన్ధకయోస్స్థానే షడ్గుణో బలిజారితః। ప్రయోజితో భవేన్నౄణాం విశేషఫలదాయకః ॥ 5 ॥

ఆ॥ శు॥ రసము, శు॥ గంధకము, సువర్ణభస్మ, మాక్షికభస్మ, వీని నొక్కొక్క కోలపరిమితిగను లోహభస్మ, వెండిభస్మ, పగడభస్మ, వంగభస్మ, వీని నొక్కొక యర్ధకోలపరిమితిగను గ్రహించి నల్లమందు, అరటిపువ్వు, మేడి, వీనియొక్క రసములతో నేడేసిరోజులు మర్దించి వల్లపరిమితిగ మాత్రలను చేసి వ్యాధికి తగిన యనుపానముతో పుచ్చుకొనినయెడల ఇరువదివిధములగు ప్రమేహములు, దారుణమైన బహుమూత్రము, సోమరోగము, క్షయ, శ్వాస, కాస, ఉరఃక్షతము, ఇవి నశించును. హేమనాథరసమనెడి పేరుతో కృష్ణాత్రేయునిచే చెప్పబడినది. రసగంధకములకు బదులుగ, రసమునకు ఆరురెట్లు గంధకమును వేసికొని వండుకొనిన షడ్గుణమును వేసికొనినయెడల అధికమగు గుణము నిచ్చును.

రసమాణిక్యము

శ్లో॥ తాలకం వంశపత్రాఖ్యం కూష్మాణ్డసలిలే క్షిపేత్। సప్తధా వా త్రిధా వాపి దధ్నాఽమ్లేన తథైవ చ ॥ 1 ॥ శోధయిత్వా పునశ్శుష్కం చూర్ణయేత్తణ్డులాకృతిమ్। తతశ్శరావకే యన్త్రే స్థాపయేత్కుశలో భిషక్ ॥ 2 ॥ బదరీపల్లవోత్థేన లేపనం కారయేత్తతః। అరుణాభమధఃపాత్రం తావజ్జ్వాలాః ప్రదాపయేత్ ॥ 3 ॥ స్వాఙ్గశీతం చ గృహ్ణీయాన్మాణిక్యాభో భవేద్రసః। ఘృతక్షౌద్రేణ సంమర్ద్య ఖాదయేద్రక్తికాద్వయమ్ ॥ 4 ॥ సంపూజ్య దేవదేవేశం కుష్ఠరోగాద్విముచ్యతే। స్ఫుటితం గలితం కుష్ఠం వాతరక్తం భగన్దరమ్ ॥ 5 ॥ నాడీవ్రణం వ్రణం దుష్టముపదంశం విచర్చికామ్। నాసాస్యసమ్భవాన్ రోగాన్ క్షయాన్హన్యాత్సుదారుణాన్। పుణ్డరీకం చ చర్మాఖ్యం విస్ఫోటం మణ్డలం తథా ॥ 6 ॥

ఆ॥ పత్రితాళకమును బూడిదగుమ్మడికాయరసమందును, పుల్లనిపెరుగునందును ఏడురోజులుగాని మూడురోజులుగాని ఉంచవలయును. శుద్ధమగును. దీనిని ఎండించి బియ్యపుగింజలవలె చూర్ణముచేసి పెద్దమూకుళ్లయందుంచి రేగుచిగుళ్లముద్దతో పైన పూసి పొయ్యిమీదనుంచి క్రిందపాత్ర ఎర్రగనగువరకు మంటను వేయవలయును. చల్లారినపిదప తీయవలయును. మాణిక్యపురంగుకలదిగ నుండును. దీనిని నూరి నెయ్యి, తేనె, వీనితో రెండురక్తికలపరిమితిగ నియ్యవలయును. ఈశ్వరుని పూజింపవలయును.

ఇట్లు చేసినచో కుష్ఠరోగమునుండి విముక్తుడగును. బ్రద్దలగుచున్నట్టియు, జారుచున్నట్టియు, కుష్ఠము నశించును. వాతరక్తము, భగందరము, నాడీవ్రణము, దుష్టమైన వ్రణము, ఉపదంశము (కొరుకువ్యాధి), విచర్చికాకుష్ఠము, నాసికావ్యాధులు, ముఖవ్యాధులు, దారుణమైనక్షయలు, పుండరీకకుష్ఠము, గజచర్మకుష్ఠము, విస్ఫోటకుష్ఠము, మండలకుష్ఠము, ఇవి నశించును.

శ్వాసకాలేశ్వరరసము

శ్లో॥ మృతం వజ్రం మృతం లోహం మృతార్కం మృతమభ్రకమ్। శుద్ధసూతం తథా గన్ధం మాక్షికం హిఙ్గులం విషమ్ ॥ 1 ॥ జాతీఫలం లవఙ్గం చ త్వగేలానాగకేసరాన్। ఉన్మత్తకస్య బీజాని జైపాలం రాత్రిదుర్లభే ॥ 2 ॥ ఏతాని సమభాగాని మరిచం హరనేత్రకమ్। సర్వం తచ్చ క్షిపేత్ఖల్వే లోహదణ్డేన మర్దయేత్ ॥ 3 ॥ తావచ్చూర్ణీకృతం ధీమాన్యావత్సూతో న దృశ్యతే। శకాసనస్య స్వరసైర్భావనాశ్చైకవింశతిః ॥ 4 ॥ ద్విగుఞ్జా చోత్తమా మాత్రా హ్యార్ద్రకస్వరసైర్యుతా। తదర్ధా బాలవృద్ధేషు పథ్యం దేయం తదుచ్యతే ॥ 5 ॥ పఞ్చశ్వాసాన్ క్షయం కాసం యక్ష్మరాజం నిహన్తి చ। శ్వాసకాలేశ్వరో నామ లోకానామపి దుర్లభః ॥ 6 ॥

అ॥ వంగభస్మ 1 భా, లోహభస్మ 1 భా, తామ్రభస్మ 1 భా, అభ్రకభస్మ 1 భా, శు॥రసము 1 భా, శు॥గంధకము 1 భా, స్వర్ణమాక్షికభస్మ 1భా, శు॥ఇంగిలీకము 1 భా, శు॥ నాభి 1 భా, జాజికాయలు 1 భా, లవంగములు 1 భా, దాసెనచెక్క 1 భా, ఏలక్కాయలు 1 భా, నాగకేసరములు 1 భా, శు॥ ఉమ్మెత్తవిత్తులు 1 భా, శు॥ నేపాళపువిత్తులు 1భా, పసపు 1 భా, కచ్చూరములు 1 భా, మిరియాలు 3 భా, వీనినన్నిటిని ఖల్వమందుంచి లోహదండముతో పాదరసము బాగుగ కలియువరకు నూరి కొడిశపాలరసముతో ఇరువదియొకపర్యాయము భావన చేయవలయును. దీనిని రెండుగురివిందగింజలపరిమితిగ సేవించినయెడల ఉత్తమమాత్రగ నుండును. అల్లపురసముతో పుచ్చుకొనవలయును. బాలురకును వృద్ధులకును ఒకగురివిందగింజపరిమితిగ నియ్యవలయును. ఇది అయిదువిధములైన శ్వాసలు, క్షయ, కాస, రాజయక్ష్మ, వీనిని నశింపజేయును. శ్వాసకాలేశ్వరమని ప్రసిద్ధమైనది. మిక్కిలి దుర్లభమైనది.

కందర్పరసము

శ్లో॥ రసం గన్ధం ప్రవాలం చ కాఞ్చనం గిరిమృత్తికామ్। వైక్రాన్తం రజతం శఙ్ఖం మౌక్తికం చ సమం సమమ్ ॥ 1 ॥ న్యగ్రో

ధస్య కషాయేణ భావయిత్వా చ సప్తధా। వల్లోన్మానాం వటీం కృత్వా త్రిఫలాక్వాథవారిణా ॥2॥ సురప్రియస్యార్జునస్య క్వాథేనాఽఽభామ్భసాఽపి వా। ఔపసర్గికమేహస్య శాన్త్యర్థం వినియోజయేత్ ॥ 3 ॥

అ॥ శు॥ రసము, శు॥ గంధకము, పగడపుభస్మ, సువర్ణభస్మ, గైరికము, వైక్రాంతభస్మ, వెండిభస్మ, శంఖభస్మ, ముత్యభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి మఱ్ఱికషాయముతో ఏడురోజులు భావన చేసి వల్లపరిమితిగల మాత్రలను చేసి త్రిఫలములయొక్కగాని దేవదారుయొక్కగాని మద్దియొక్కగాని తుమ్మయొక్కగాని కషాయముతో పుచ్చుకొనినయెడల అంటుమేహము (పచ్చసెగ మొదలగునవి) నశించును.

దీపనాగ్నికుమారము (మందాగ్నికుమారము)

శ్లో॥ సమానౌ గన్ధకరసౌ తదర్ధం వత్సనాభకమ్। రసస్య తామ్రభస్మాపి సమం సంచూర్ణ్య మర్దయేత్ ॥1॥ హంసపాదీరసేనాథ కాచకూప్యాం వినిక్షిపేత్। వాలుకాయన్త్రవిధినా త్రియామం పాచయేద్బుధః ॥2॥ రసార్ధమమృతం క్షిప్త్వా పునస్సంచూర్ణ్య దాపయేత్। వహ్నిత్రికటుసిన్ధూత్థయుక్తేనార్ద్రకవారిణా ॥ 3 ॥ గుఞ్జామాత్రం ప్రదాతవ్యం మన్దాగ్నౌ సంనిపాతకే। ధనుర్వాతేఽప్యజీర్ణేషు శూలేషు క్షయకాసయోః। దీపనాగ్నికుమారాఖ్యో రసోఽయం ప్లీహగుల్మజిత్ ॥ 4 ॥

అ॥ శు॥ గంధకము, శు॥ రసము, శు॥ నాభి, తామ్రభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి నూరి హంసపాదిరసముతో మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు మూడుజాములు వండి తీసి రసములో సగముభాగము శు॥ నాభిని కలిపి నూరవలయును. దీనిని చిత్రమూలము, త్రికటుకములు, సైంధవలవణము, వీనియొక్క చూర్ణముతోకూడిన అల్లపురసముతో గురివిందగింజపరిమితిగ అగ్నిమాంద్యము, సంనిపాతము, ధనుర్వాతము, అజీర్ణము, శూల, క్షయ, దగ్గు, ప్లీహవ్యాధి, గుల్మము, ఈ వ్యాధులయం దియ్యవలయును. ఇది దీపనాగ్నికుమారరసమని చెప్పబడును.

కామధేనురసము

శ్లో॥ సిన్దూరమభ్రం నాగం చ కర్పూరం హేమమాక్షికమ్। ఖర్పరం రజతం చాపి మర్దయేత్కమలామ్భసా ॥1॥ తతో గుఞ్జామితాః కృత్వా వటీశ్ఛాయాప్రశోషితాః। ఏకైకాం దాపయేదాసాం కసేరుకరసేన చ ॥ 2 ॥ ప్రమేహాన్వింశతిం హన్తి శుక్రమేహం విశేషతః। జ్వరం జీర్ణం చ యక్ష్మాణం కామధేన్వభిధో రసః ॥ 3 ॥

అ॥ రససిందూరము, అభ్రకభస్మ, సీసభస్మ, పచ్చకర్పూరము, హేమమాక్షిక భస్మ, శు॥ కపర్ది, వెండిభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి పద్మములరసముతో మర్దించి గురివిందగింజపరిమితిగల మాత్రలను చేసి నీడయందు ఎండించి ఒక్కొకమాత్రను తుంగగడ్డలరసముతో నియ్యవలయును. ఇరువదివిధములగు ప్రమేహములను నశింపచేయును. శుక్రస్రావమును ప్రధానముగ నశింపచేయును. జీర్ణజ్వరమును, రాజయక్ష్మను, నశింపచేయును. కామధేనురసమని చెప్పబడును.

శ్వేతారిరసము

శ్లో॥ శుద్ధసూతం సమం గన్ధం త్రిఫలాం భృఙ్గవాకుచీమ్ ।
భల్లాతకం తిలం కృష్ణం నిమ్బబీజం సమం సమమ్ ॥ 1 ॥ మర్దయేత్ భృఙ్గజద్రావైః శోష్యం పేష్యం పునః పునః । ఇత్థం కుర్యాత్త్రిసప్తాహం రసః శ్వేతారికో భవేత్ । మధ్వాజ్యైర్మాషమాత్రం తు ఖాదే చ్ఛ్వేతం వినాశయేత్ ॥ 2 ॥

అ॥ శు॥ రసము, శు॥ గంధకము, త్రిఫలములు, గుంటగలగర, బావంచాలు, శు॥ జీడిగింజలు, నల్లనువ్వులు, వేపగింజలు, వీనిని సమభాగములుగ గ్రహించి గుంటగలగరరసముతో నూరి ఎండింపవలయును. మరల నూరి ఎండింపవలయును. ఇట్లు ఇరువదియొకరోజు నూరుచు ఎండించుచుండవలయును. శ్వేతారిరసమని చెప్పబడును. దీనిని మాషపరిమితిగ తేనె, నెయ్యి, వీనితో సేవించినయెడల శ్వేతకుష్ఠము (బొల్లి) నశించును.

శ్వాసకుఠారరసము

శ్లో॥ రసో గన్ధో విషం చాపి టఙ్కణశ్చ మనశ్శిలా । ఏతాని కర్షమాత్రాణి మరిచం చాష్టకర్షకమ్ ॥ 1 ॥ కటుత్రయం కర్షయుగ్మం పృథగత్ర వినిక్షిపేత్ । రసశ్శ్వాసకుఠారోఽయం సర్వశ్వాసనివారకః ॥ 2 ॥

అ॥ శు॥ పాదరసము 1 కర్షము, శు॥ గంధకము 1 క, శు॥ నాభి 1 క, శు॥ వెలిగారము 1 క, శు॥ మణిశిల 1 క, మిరియాలు 8 క, త్రికటుకములు 2 క, ఇట్లు వీనిని గ్రహింపవలయును. ఇది శ్వాసకుఠార మనబడును. సమస్తశ్వాసలను నివారింపజేయును.

ఉదయభాస్కరరసము

శ్లో॥ గన్ధకేన హతం తామ్రం దశభాగం సముద్ధరేత్ । ఊషణం పఞ్చభాగం స్యాదమృతం చ ద్విభాగకమ్ ॥ 1 ॥ దాతవ్యం కుష్ఠినే సమ్యగనుపానస్య యోగతః । గలితే స్ఫుటితే చైవ విపులే మణ్డలే తథా । విచర్చికాదద్రుపామాసర్వకుష్ఠప్రశాన్తయే ॥ 2 ॥

అ॥ గంధకముతో చేయబడిన తామ్రభస్మ 10 భా, మిరియాలు 5 భా, శు॥ నాభి 2 భా, ఇటుల వీని నేకముగ గ్రహించి తగిన యనుపానముతో నిచ్చినయెడల మాంసముజారుచున్నట్టియు, చర్మముపగిలినట్టియు, బాగుగవ్యాపించినట్టియు, కుష్ఠము నశించును. మండలము, విచర్చిక, దద్రు, పామ, మొదలగు సమస్తకుష్ఠములను నశించును.

సిందూరభూషణము

శ్లో॥ దరదం విమ్రమభ్రకాస్త శిలజం వఙ్గం చ గన్ధం తథా । సౌభాగ్యం సమభాగయుక్తకథితం సర్వైస్సమం సిద్ధకమ్ । సర్వం మర్దయ హంసపాదసురసైర్గుఞ్జైకమాత్రాన్వితం । ప్రఖ్యాతం భువి సోమనాథకథితం సిన్దూరభూషాఖ్యకమ్ ॥ 1 ॥

అ॥ శు॥ ఇంగిలీకము, పగడభస్మ, అభ్రకభస్మ, కాంతభస్మ, శిలాజతుభస్మ, వంగభస్మ, శు॥ గంధకము, శు॥ వెలిగారము, వీనిని సమభాగములుగను రససిందూరమును, వీనియన్నిటితో సమానముగను గ్రహించి హంసపాదిరసముతో మర్దించి యొకగురివిందగింజపరిమితిగ సేవింపవలయును. ఈసిందూరభూషణము సోమనాథునిచే చెప్పబడినది.

మహాతాలకేశ్వరరసము

శ్లో॥ సంమర్ద్య తాలకం శుష్కం వంశపత్రాఖ్యముచ్చకైః । కూష్మాణ్డనీరైః సంభావ్య త్రిదినం శోషయేత్పునః ॥ 1 ॥ ఘృతకన్యాద్రవైర్వ్యాభయో భావయేచ్చ దినత్రయమ్ । సంమర్ద్య కాఞ్జికేనైవ దధ్యామ్లేన విమర్దయేత్ ॥ 2 ॥ సంమర్ద్య చూర్ణం సలిలే రసే పౌనర్నవే పునః । త్రిదినం మర్దయిత్వా తు కారయేత్ ఖటికాకృతిమ్ ॥ 3 ॥ స్థాల్యాం దృఢతరాయాం తు పలాశక్షారసఞ్చయమ్ । ఉపర్యధశ్చ తాలస్య క్షారం దత్వా శరావకైః ॥ 4 ॥ పిధాయ లేపయేద్యత్నాత్పూరయేత్ క్షారసఞ్చయమ్ । పునా రుద్ధం శరావేణ లేపయేత్తద్దృఢం పునః ॥ 5 ॥ ద్వాత్రింశద్యామపర్యన్తం వహ్నిజ్వాలాం ప్రదాపయేత్ । ఏవం సిద్ధేన తాలేన గన్ధతుల్యేన మేలయేత్ ॥ 6 ॥ ద్వయోస్తుల్యం జీర్ణతామ్రం వాలుకాయన్త్రగం పచేత్ । అయం తాలేశ్వరో నామ రసః పరమదుర్లభః ॥ 7 ॥ హన్త్యష్టాదశ కుష్ఠాని వాతశోణితనాశకః । రక్తమణ్డలమత్యుగ్రం స్ఫుటితం గలితం తథా ॥ 8 ॥ బహురూపం సర్వజాతం నాశయేదవికల్పతః । దుష్టవ్రణం విసర్పం చ త్వగ్దోషం చ వినాశయేత్ । దృష్టో వారసహస్రం చ రోగవారణకేసరీ ॥ 9 ॥

అ॥ శు॥ పత్రితాళకమును పొడిగనే బాగుగ నూరి బూడిదగుమ్మడికాయ రసముతో మూడురోజులు భావన చేసి మరల నెండించి నేతితోడను, కలుబందరసముతోడను, మూడురోజులు భావన చేసి కాంజికముతోడను, పుల్లనిపెరుగుతోడను, నూరి చూర్ణించి నీటితో నూరి గలిజేరురసముతో మూడురోజులు నూరి గుండ్రనిబిళ్లను చేయవలయును. ఒకమూకుడుయందు మెత్తగక్షారమును పోసి యందుపై ఆతాళకపుబిళ్లను ఉంచి పైనకూడ క్షారమును పోసి మూకుడును బోర్లించి బాగుగ సంధిబంధనమును చేయవలయును. ఒక గట్టికుండయందు మెత్తగక్షారమును పోసి యందుపై ఈమూకుడు సంపుటమును పెట్టి పైన నిండుగ క్షారమును పోసి కుండపైన మూకుడుమూసి గట్టిగ సంధిబంధనము చేసి ముప్పదిరెండుజాములు వండవలయును. ఇట్లు వండబడినతాళకము 1 భా, శు॥గంధకము 1 భా, తామ్రభస్మ 2 భా, ఇటుల వీనిని గ్రహించి వాలుకాయంత్రమందు వండవలయును. ఇది తాళేశ్వరరసమని చెప్పబడును. మిక్కిలి దుర్లభమైనది. ఇది పదునెనిమిది కుష్ఠములను, వాతరకమును, నశింపచేయును. ఎఱ్ఱనిదద్దుర్లు కలిగినట్టియు, దారుణమైనట్టియు, పగుళ్లుకలిగినట్టియు, మాంసమును స్రవించుచున్నట్టియు, అనేకవిధములైనట్టియు, మూడుదోషములచేతను జనించునట్టియు, కుష్ఠమును నశింపచేయును. దుష్టవ్రణమును, విసర్పమును, చర్మదోషమును, నశింపచేయును. దీనియొక్క గుణములు వెయ్యిసారులు చూడబడినవి. కుష్ఠరోగమనెడి ఏనుగునకు సింహమువంటిది.

మేహాంతకరసము

శ్లో॥ కాన్తమేకం ద్వయం వఙ్గమభ్రకం తు త్రిభాగకమ్ । చతుర్భాగం శిలాజిచ్చ నిమ్బతోయేన మర్దయేత్ ॥ 1 ॥ బదరాస్థిప్రమాణేన భక్షయేత్ ప్రాతరుత్థితః । నవనీతేన సంయుక్తస్సద్యో మేహం వినాశయేత్ ॥ 2 ॥

అ॥ కాంతభస్మ 1 భా, వంగభస్మ 2 భా, అభ్రకభస్మ 3 భా, శిలాజతుభస్మ 4 భా, వీనిని వేపరసముతో మర్దింపవలయును. దీనిని రేగుగింజపరిమితిగ వెన్నతో ఉదయమున సేవించినయెడల మేహము వెంటనే నశించును.

కామినీవిద్రావణరసము

శ్లో॥ ఆకారకరభం శుణ్ఠీం లవఙ్గం కుఙ్కుమం కణామ్ । జాతీఫలం చ తత్కోశం చన్దనం కార్షికం పృథక్ ॥ 1 ॥ హిఙ్గులం గన్ధకం శాణం ఫణిఫేనం పలోన్మితమ్ । గుఞ్జాత్రియమితాం కుర్యాత్సంమర్ద్య వటికాం భిషక్ ॥2॥ పయసా పరిపీతోఽయం శుక్రస్తమ్భకరో రసః । విద్రావణః కామినీనాం వశీకరణ ఏవ చ ॥ 3 ॥

అ॥ అక్కలకఱ్ఱ, శుంఠి, లవంగములు, కుంకుమపువ్వు, పిప్పళ్లు, జాజికాయలు, జాపత్రి, చందనము, వీని నొక్కొక కర్ష పరిమితిగను శు॥ ఇంగిలీకమును, శు॥ గంధ

కమును, ఒక్కొక శాణపరిమితిగను శు॥ నల్లమందును, ఒక పలపరిమితిగను గ్రహించి నూరి (నీటితో) మూడుగురివిందగింజలపరిమితిగల మాత్రలను చేయవలయును. వీనిని పాలతో సేవించినయెడల శుక్రస్తంభనమును చేయును. స్త్రీలయొక్క మనస్సును కరగించును. స్త్రీలను వశ్యలనుగ చేయును.

ప్రళయానలరౌద్రరసము

శ్లో॥ హిఙ్గులోత్థరసం భాగం ద్విభాగం గన్ధకం తథా । బాణభాగాభ్రిగోదన్తే కాలభాగాం మనశ్శిలామ్॥1॥టఙ్కణం నేత్రభాగం చ రసితం ఋతుభాగకమ్ । ఏకభాగం చ జైపాలం ద్విభాగం చ హాలాహాలమ్ ॥2॥ దరదం చ చతుర్భాగం లోహం తామ్రం చ భాగకమ్ । సర్వం ఖల్వోదరే క్షిప్త్వా క్షీరేణార్కస్య మర్దయేత్ ॥3॥ సిన్దువారాగ్నిదుత్తూరజమ్బీరైశ్చ కరిల్లకైః । గన్ధతాలవిషమ్లేచ్ఛభాగాంస్తత్ర క్షిపేద్బుధః ॥ 4 ॥ దశమూలకషాయేణ మర్దయేద్యామయుగ్మకమ్ । పఞ్చకోలకషాయేణ మర్దయేద్యామమాత్రకమ్ ॥ 5 ॥ పచేత్ క్షిప్త్వా తామ్రపాత్రే ద్వాయామా వాలుకాగ్నినా । స్వాఙ్గశీతలముద్ధృత్య వల్లమాత్రప్రమాణతః ॥6॥ యోజయేత్తరుణోపేతే దోషవాతజ్వరేఽపి చ । పిత్తవాతగతే చైవ ప్రత్యహం తరుణేఽపి చ ॥ 7 ॥ చాతుర్థికే త్రిరాత్రే చ హ్యన్యత్ర వివిధే జ్వరే । ఆమే చ దీపకం జ్ఞేయం దాహం స్వేదోల్బణం జయేత్ ॥ 8 ॥ పయశ్శాల్యోదనం పథ్యం దధితక్రసమన్వితమ్ । సితయా మిశ్రితం తోయం నారికేలామ్బు వై తథా ॥ 9 ॥ కదల్యాశ్చ ఫలాన్యత్ర పక్వాని వివిధాని చ । తామ్బూలం చన్దనం చైవ దేయం తత్ర భిషగ్వరైః ॥10॥ వాపీకూపతటాకేషు స్నానం కుర్యాద్యథేచ్ఛయా । ప్రలయానలరౌద్రాఖ్యో రసః కాలాగ్నిభైరవః ॥11॥

అ॥ శు॥ ఇంగిలీకమునుండి తీయబడినపాదరసము 1 భా, శు॥గంధకము 2 భా, అభ్రకభస్మ 5 భా, శు॥తాళకము 5 భా, శు॥మణిశిల 3 భా, శు॥వెలిగారము 2 భా, శు॥ ఉల్లిపాషాణము 6 భా, శు॥ నేపాళములు 1 భా, శు॥ నాభి 2 భా, శు॥ ఇంగిలీకము 4 భా, లోహభస్మ 1 భా, తామ్రభస్మ 1 భా, వీనిని ఖల్వమందుంచి జిల్లేడుపాలతోడను వావిల్లి, చిత్రమూలము, ఉమ్మెత్త, నిమ్మకాయలు, కాకర, వీనియొక్క రసములతోడను మర్దించి పిదప గంధకము, తాళకము, నాభి,తామ్రభస్మ, వీనినిప్పుడు మొదటచెప్పిన భాగములప్రకారముగ నుంచి దశమూలకషాయముతో రెండుజాములును, పంచకోలకషాయముతో నొకజామును, మర్దించి తామ్రపాత్రయందుంచి

వాలుకాయంత్రమందు రెండుజాములు వండి సాంగశీతలమున తీయవలయును. దీని నొకవల్లపరిమితిగ తరుణజ్వరము, దోషజ్వరము, వాతజ్వరము, పిత్తవాతజ్వరము, ప్రత్యహమునుండుతరుణజ్వరము, చాతుర్థికజ్వరము, త్ర్యాహికజ్వరము, సమస్తమైన జ్వరములు, ఆమము, అగ్నిమాంద్యము, తాపము, అధికమగు చెమట, వీనియందియ్య వలయును. దీని నిచ్చునప్పుడు పాలు, శాల్యన్నము, పెరుగు, మజ్జిగ, పంచదారకలుపబడిన జలము, కొబ్బరికాయనీళ్లు, అరటిపండ్లు, తాంబూలము, వీని నియ్యవలయును. చందన లేపనమును చేయవలయును. దిగుడుబావులు, బావులు, చెరువులు, వీనియందిష్టాను సారముగ స్నానము చేయింపవలయును. ఇది ప్రళయానలరౌద్రరసమనియు, కాలాగ్నిభైరవరసమనియు, చెప్పబడును.

మన్మథాభ్రరసము

శ్లో॥ రసగన్ధకయోర్గ్రాహ్యం పలమేకం సుశోధితమ్ । అభ్రం నిశ్చన్ద్రికం దద్యాత్పలార్ధం చ విచక్షణః ॥ 1 ॥ కర్పూరం తోలకం దద్యాద్వఙ్గం వై కోలసమ్మితమ్ । తామ్రం తోలార్ధకం తత్ర నిక్షేపం మారితం పునః ॥2॥ లోహాకర్షం సుజీర్ణం చ వృద్ధదారం చ జీరకమ్ । విదారీం శతమూలీం చ క్షురబీజం బలాం తథా ॥3॥ మర్కట్యతిపిషాం చైవ జాతీకోశఫలే తథా । లవఙ్గం విజయాబీజం శ్వేతసర్జం యవానికామ్। శాణభాగాన్ గృహీత్వైతానేకీకృత్యైవ పేషయేత్ ॥4॥ గుఞ్జాద్వయం తు కర్తవ్యం కోష్ణం క్షీరం పిబేదను। గృహే యస్య శతం నార్యో విద్యన్తేఽతివ్యవాయినః ॥5॥ న తస్య లిఙ్గశైథిల్యమౌషధస్యాస్య సేవనాత్ । న చ శుక్రం క్షయం యాతి న బలం హ్రాసతాం వ్రజేత్ ॥6॥ కామరూపో భవేన్నిత్యం వృద్ధః షోడశవర్షవత్ ।రసః శ్రీమన్మథాభ్రోఽయం మహేశేన ప్రకాశితః ॥7॥ అస్య భక్షణమాత్రేణ కాష్ఠం జీర్యతి తత్క్షణాత్ । నాశయేత్ ధ్వజభఙ్గాదీన్ రోగానన్యోగకృతానపి ॥8॥

అ॥ శు॥ రసము 1 పలము, శు॥ గంధకము 1 ప, అభ్రకభస్మ ½ ప, పచ్చకర్పూరము 1 తులము, వంగభస్మ 1 కోలము, తామ్రభస్మ ½ తులము, లోహభస్మ 1 కర్షము, బొద్దికూర, జీలకఱ్ఱ, నేలగుమ్మడి, పిల్లిపీచర, గొలిమిడివిత్తులు, ముత్తవపులగము, దూలగోవిలవిత్తులు, అతివస, జాజికాయలు, జాపత్రి, లవంగాలు, గంజాయివిత్తులు, తెల్లగుగ్గిలము, ఓమము, వీని నొక్కొక శాణము, ఇటుల వీనిని గ్రహించి కలిపి నూరి (నీటితో) రెండుగురువిందగింజల పరిమితిగల మాత్రలను చేయవలయును. వీనిని సేవించి వెంటనే గోరువెచ్చని పాలను త్రాగవలయును. అధికమైథునమునాచరించు స్వభావముకలిగి యనేకస్త్రీలుకలవాడు దీనిని సేవించినయెడల వానికి లింగశైథిల్యముగాని శుక్రక్షయముగాని బలహానిగాని కలుగనేరదు. ముసలివాడు సేవించిన

యెడల పదునారు సంవత్సరములు వయస్సుకలవానివలె నై మన్మథునితో సమానుడగును. ఈ మన్మథాభ్రరసము మహేశునిచే చెప్పబడినది. దీనిని సేవించుటచే పుడకలుకూడ వెంటనే జీర్ణమగును. దుర్యోగములచే గలిగిన ధ్వజభంగము మొదలగు రోగములు నశించును.

అపుటాగ్నికుమారము

శ్లో॥ రసస్య భాగాశ్చత్వారో వఙ్గం చాష్ట ప్రకల్పయేత్ ।చత్వారో మరిచం గన్ధం విషకం చ త్రిభాగకమ్ ॥ 1 ॥ ద్వాదశ స్ఫటికాం చాపి సర్వం చూర్ణం ప్రకల్పయేత్ ।అపుటాగ్నికుమారోఽయం దీయతాం గుఞ్జమాత్రకమ్ । ఆర్ద్రకస్వరసేనైవ సంనిపాతజ్వరాపహః ॥2॥

అ॥ శు॥ పాదరసము 4 భా, వంగభస్మ 8 భా, మిరియాలు 4 భా, శు॥గంధకము 3 భా, శు॥ నాభి 3 భా, పటిక 12 భా, వీనిని నూరి ఈ అపుటాగ్నికుమారమును ఒకగురివిందగింజపరిమితిగ అల్లపురసముతో సేవించినయెడల సంనిపాతజ్వరములు నశించును.

ప్రదరారిరసము

శ్లో॥ వఙ్గాయః ఫణిఫేనశ్చ రసః షడ్గుణజారితః । మూలం రక్తోత్పలభవం రక్తచన్దనమేవ చ ॥ 1 ॥ సమం సర్వమశోకస్య క్వాథైస్సంమర్ద్య యత్నతః । చణకాభా వటీ కార్యాఽశోకక్వాథం పిబేదను॥2॥ ప్రదరారిరసో హన్తి ద్వివిధం ప్రదరామయమ్।వస్తౌ చ వేదనాం రక్తస్రావం ఘోరజ్వరం తథా ॥3॥ మూత్రాధిక్యాదికాంశ్చైవ భాస్కరస్తిమిరం యథా। అథవా త్వగశోకస్య గుడూచీ వాసకత్వచః ॥4॥రసాఞ్జనం ముస్తకం చ రక్తచన్దనమేవ చ। ఏషామనుపిబేత్క్వాథం సర్వప్రదరశాన్తయే ॥ 5 ॥

అ॥ వంగభస్మ, లోహభస్మ, శు॥నల్లమందు, ఆరురెట్లుగంధకముతో వండబడినరసము (షడ్గుణము), ఎఱ్ఱకలువదుంప, ఎఱ్ఱచందనము, వీనిని సమభాగములుగ గ్రహించి అశోకపట్టకషాయముతో బాగుగ మర్దించి సెనగలంతమాత్రలను చేయవలయును. వీనిని సేవించి వెంటనే అశోకపట్టకషాయమును త్రాగవలయును. ఈప్రదరారిరసము శ్వేతప్రదరమును, రక్తప్రదరమును, వస్తియందలిబాధను, రక్తస్రావమును, తీవ్రమైనజ్వరమును, అతిమూత్రము మొదలగు వ్యాధులను, సూర్యుడు చీకటినివలె హరించును. లేక అశోకపట్ట, తిప్పతీగ, కొడిశపాలపట్ట, రసాంజనము, తుంగగడ్డలు, ఎఱ్ఱచందనము, వీనియొక్క కషాయమును వెంటనే త్రాగినయెడల సమస్తములైన ప్రదరములను హరించును.

జోగినీరసము

శ్లో॥ రసం విషం గన్ధకం చ టఙ్కణం తాలకం తథా। త్రికటు

త్రిఫలాం త్రైవ త్రైపాలం చ సమం సమమ్ । భృఙ్గరాజేన సంమర్ద్యం జీవయేజ్జోగిసీరసః ॥ 1 ॥

అ॥ శు॥ పాదరసము, శు॥ నాభి, శు॥ గంధకము, శు॥ వెలిగారము, శు॥ తాళకము, త్రికటుకములు, త్రిఫలములు, శు॥ నేపాళములు, వీనిని సమభాగములుగ గ్రహించి గుంటగలగరరసముతో మర్దింపవలయును. ఇది ప్రాణము నిచ్చును. జోగిసిరసమని చెప్పబడును.

నవలోహాగ్నికుమారము

శ్లో॥ సంశుద్ధం పారదం తుల్యం భస్మ లౌహాష్టకం సమమ్ । అర్కమూలకషాయేణ మర్దితం దినపఞ్చకమ్ । కూపికాయాం నివేశ్యాథ లేపయేత్సప్తమృత్తికామ్ ॥ 1 ॥ మృద్వగ్నినా వాలుకాభిర్ద్వాదశప్రహరం పచేత్ । స్వాఙ్గశీతలముద్ధృత్య మర్దితం చూర్ణయేత్తతః ॥ 2 ॥ గుఞ్జామాత్రం ప్రదాతవ్యం సర్వరోగాన్వినాశయేత్ । సంనిపాతం తు శీఘ్రం చ సర్వజ్వరహరః పరమ్ । ప్రఖ్యాతం నవలోహాఖ్యో రసో హ్యగ్నికుమారకః ॥ 3 ॥

అ॥ శు॥ రసము, సువర్ణభస్మ, రజతభస్మ, వంగభస్మ, లోహభస్మ, నాగభస్మ, తామ్రభస్మ, కంచుభస్మ, ఇత్తడిభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి జిల్లేడువేళ్ల కషాయముతో నైదురోజులు మర్దించి కాచకుప్పెయందుంచి మట్టిపూసిన గుడ్డలు చుట్టి వాలుకాయంత్రమందు మందాగ్నిచే పన్నెండుజాములు వండి స్వాంగశీతలమువ తీసి మర్దించి చూర్ణము చేయవలయును. దీనిని గురివిందగింజపరిమితిగ నిచ్చినయెడల సమస్తవ్యాధులు నశించును. సంనిపాతము వెంటనే హరించును. సమస్తజ్వరములు హరించును. ఇది నవలోహాగ్నికుమారమని చెప్పబడును.

అర్ధనారీశ్వరరసము

శ్లో॥ వరాటం టఙ్కణం శుద్ధం పఞ్చభాగసమన్వితమ్ । నవభాగం మరీచస్య విషం భాగత్రయం మతమ్ ॥ 1 ॥ స్తన్యేన వటికాం కృత్వా నస్యం దద్యాద్విచక్షణః । శిరోవికారాన్వివిధాన్ హన్తి శ్లేష్మోత్తరానపి ॥ 2 ॥

అ॥ గవ్వలభస్మ 5 భా, శు॥ వెలిగారము 5 భా, మిరియాలు 9 భా, శు॥ నాభి 3 భా, ఇటుల వీనిని గ్రహించి చనుబాలతో నూరి కణికలను చేసి నస్యముగ నుపయోగించినచో శ్లేష్మము (జలుబు) వలన కలిగినట్టిగాని స్వయముగ కలిగినట్టిగాని శిరోవ్యాధు లన్నియు నశించును.

చంద్రప్రభారసము (ప్రభావతీరసము)

శ్లో॥ శఙ్ఖం వరాటకం శుల్బం ప్రత్యేకం చార్ధభాగకమ్ । భుజఙ్గం కాన్తలోహం చ ప్రత్యేకం వేదభాగకమ్ ॥ 1 ॥ తత్తుల్యం త్రపుకం చైవ

సర్వతుల్యం మృతాభ్రకమ్ । అభ్రతుల్యం శిలాజిచ్చ ఖల్వమధ్యే వినిక్షిపేత్ ॥ 2 ॥ నిమ్బునీరేణ సంమర్ద్య సప్తాహం భావయేద్దృఢమ్ । ద్వివల్లవటికాం ఖాదేత్సర్వమేహాన్నిహన్తి చ ॥ 3 ॥ మూత్రకృచ్ఛ్రం శిలామేహం బహుమూత్రం నిహన్తి చ । శుక్లమేహం తథాత్యుగ్రం హ్యగ్నిరోగం చ నాశయేత్ । చన్ద్రప్రభావతీనామా చన్ద్రవాక్యప్రభాషితః ॥ 4 ॥

అ॥ శంఖభస్మ $\frac{1}{2}$ భా, గవ్వలభస్మ $\frac{1}{2}$ భా, తామ్రభస్మ $\frac{1}{2}$ భా, సీసభస్మ 4 భా, కాంతలోహభస్మ 4 భా, వంగభస్మ $9\frac{1}{2}$ భా, అభ్రకభస్మ 19 భా, కర్పూరశిలాజతుభస్మ 19 భా, వీనిని ఖల్వమందుంచి నిమ్మకాయరలసముతో నేడురోజులు దృఢమగు మర్దనను, భావనను, చేసి రెండువల్లములపరిమితికల మాత్రలను చేయవలయును. దీనిని సేవించినయెడల సమస్తమగు మేహములు, మూత్రకృచ్ఛ్రము, మూత్రమందు రాళ్లుపడుట, అతిమూత్రము, దారుణమైన శుక్లమేహము, జాఠరాగ్నిసంబంధమగు వ్యాధులు, ఇవి నశించును. ఇది ప్రభావతీరస మనబడును. చంద్రునిచే చెప్పబడినది.

నిత్యోదితరసము

శ్లో॥ మృతసూతార్కలౌహాభ్రం విషం గన్ధం సమం సమమ్ । సర్వతుల్యాంశభల్లాతఫలమేకత్ర చూర్ణయేత్ ॥ 1 ॥ ద్రవైః శూరణమాణోత్థైర్భావ్యం ఖల్వే దినత్రయమ్ । భాగమాత్రం లిహేదాజ్యైః రసైశ్చార్శాంసి నాశయేత్ । రసో నిత్యోదితో నామ గుదోద్భవకులాన్తకః ॥ 2 ॥

అ॥ రసభస్మ, తామ్రభస్మ, లోహభస్మ, అభ్రకభస్మ, శు॥ నాభి, శు॥ గంధకము, వీనిని సమభాగములుగను శు॥ జీడిగింజలను, వీనియన్నిటితో సమానముగను గ్రహించి చూర్ణించి అడవికందరసముతో మూడురోజులు ఖల్వమునందు భావన చేయవలయును. దీనిని మేకమాంసపురసముతో సేవించినయెడల మూలవ్యాధులు నశించును. నిత్యోదితరసమని చెప్పబడును.

రజఃప్రవర్తకరసము

శ్లో॥ టఙ్కణం హిఙ్గు కాసీసం కన్యాసారం సమాంశకమ్ । కుమారీస్వరసే మర్ద్యం చణకప్రమితా వటీ ॥ 1 ॥ రజోరోధం కష్టరజో వేదనాశ్చ తదుద్భవాః । రజఃప్రవర్తినీ నామ వటీ తూర్ణం వినాశయేత్ । భాషితా నీలకణ్ఠేన వహ్నిః కాష్ఠచయం యథా ॥ 2 ॥

అ॥ పా॥ వెలిగారము, శు॥ ఇంగువ, కాసీససిందూరము, ముసాంబ్రము, వీనిని సమభాగములుగ గ్రహించి కలబందరసముతో మర్దించి సెనగగింజలంతమాత్రలను చేసి సేవించినయెడల రజస్సు సరిగ వెడలకుంచుట, రజస్సు వెడలునప్పుడు బాధ,

రజస్సంబంధమైన బాధలు, ఇవి నశించును. రజఃప్రవర్తనీవటి యని చెప్పబడును. నీలకంఠునిచే చెప్పబడినది. కష్టములసముదాయమును అగ్నివలె, నిది రజోదోషములను వెంటనే నశింపజేయును.

వాతాగ్నికుమారము

శ్లో॥ రసగన్ధకతాలానామేకద్విత్రిపలం క్రమాత్ । హంసపాదీరసేనాథ సూక్ష్మచూర్ణాని మర్దయేత్ ॥1॥ నిధాయ కూపికామధ్యే వాలుకాయన్త్రికే పచేత్ । క్రమాగ్నా త్రిదినం సాధు తతశ్శీతం సముద్ధరేత్ ॥2॥ విషం కలాంశమానేన యోజనీయం భిషగ్వరైః । స్యాద్వాతాగ్నికుమారాఖ్యో గుఞ్జామాత్రప్రమాణకమ్ ॥3॥ సంనిపాతే ధనుర్వాతే గృధ్రస్యామపబాహుకే । సర్వాఙ్గకమ్పవాతే చ హ్యగ్నిమాన్ద్యే తథైవ చ ॥4॥

ఆ॥ శు॥ రసము 1 పలము, శు॥ గంధకము 2 ప, శు॥ తాళకము 3 ప, ఇటుల వీనిని గ్రహించి మెత్తగ చూర్ణించి హంసపాదిరసముతో మర్దించి కుప్పెయందుంచి వాలుకాయంత్రమందు క్రమాగ్నులచే మూడురోజులు వండి స్వాంగశీతలమయినపిదప తీసి యాయౌషధమునకు పదునారవవంతు శు॥ నాభిని కలుపవలయును. ఇది వాతాగ్నికుమార మని చెప్పబడును. దీనిని గురివిందగింజపరిమితిగ సంనిపాతము, ధనుర్వాతము, గృధ్రసి, అపబాహుకము, సర్వాంగవాతము, కంపవాతము, అగ్నిమాంద్యము, వీనియం దియ్యవలయును.

వంటబాలసూర్యోదయము

శ్లో॥ చతుష్పలం గన్ధకం చ చతుష్పలరసం తథా। పలమేకం తాలకం చ పలార్ధం చ మనశ్శిలామ్ ॥1॥ శిలార్ధం టఙ్కణం చైవ సర్వైస్తుల్యం తు హిఙ్గులమ్ । శాఖావృక్షస్య పత్రైస్తు మర్దయేచ్చ దినత్రయమ్ ॥2॥ కాచకూప్యన్తరే క్షిప్త్వా వాలుకాయన్త్రకే పచేత్ । మన్దాగ్నినా చ త్రిదినం స్వాఙ్గశీతలముద్ధరేత్ । బాలసూర్యోదయాభశ్చ సర్వజ్వరకులాన్తకః ॥3॥

ఆ॥ శు॥ గంధకము 4 పలములు, శు॥ రసము 4 ప, శు॥ తాళకము 1 ప, శు॥ మణిశిల 1/2 ప, శు॥ వెలిగారము 1/4 ప, శు॥ ఇంగిలీకము 9 3/4 ప, ఇట్టుల వీనిని గ్రహించి రేకుఆకులరసముతో మూడురోజులుమర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు మందాగ్నిచే మూడురోజులు వండి చల్లారినపిదప తీయవలయును.

ఉదయించుచున్న బాలసూర్యునితో సమానమైన కాంతిని(ఎఱుపును)కలిగియుండును. సమస్తమగు జ్వరములను హరించును.

విషమజ్వరాంతకరసము

శ్లో॥ కిరాతః పర్పటో దారు పృశ్నిపర్ణీ మనశ్శిలా। త్రికటు త్రాయమాణా చ ఛిన్నాఽరిష్టః పటోలకమ్ ॥1॥ మూర్వామూలం ఖర్పరాభ్రే సమభాగాని కారయేత్ । సర్వాఙ్గం జారితం తీక్ష్ణం వారిణా మర్దయేద్భిషక్ ॥2॥ చతుర్గుఞ్జామితం దద్యాత్ కిరాతక్వాథసంయుతమ్। ప్లీహాగ్నిసాదదౌర్బల్యయకృచ్ఛోథసమన్వితాన్ । సర్వాన్ జ్వరాన్నిహన్త్యేవ భాస్కరస్తిమిరం యథా ॥3॥

ఆ॥ నేలవేము, పర్పాటకము, దేవదారు, కోలపొన్న, శు॥ మణిశిల, త్రికటుకములు, కలుగ్రానుగ, తిప్పతీగ, వేప, చేమపొట్ల, చాగదుంప, శు॥ కఫరి, అభ్రకభస్మ, వీనిని సమభాగములుగను లోహభస్మను, వీనియన్నిటితో సమానముగను గ్రహించి ఉదకముతో నూరవలయును. దీనిని నాలుగుగురివిందగింజలపరిమితిగ నేలవేముకషాయముతో సేవించినయెడల ప్లీహాభివృద్ధి, అగ్నిమాంద్యము, దౌర్బల్యము, యకృద్వృద్ధి, నంజు, వీనితో కూడిన సమస్తములగు జ్వరములును సూర్యునివలన చీకటివలె నశించును.

మృత్యుంజయరసము

శ్లో॥ విషస్యైకస్తథా భాగో మరిచం పిప్పలీ కణః। గన్ధకస్య తథా భాగో భాగస్స్యాట్టఙ్కణస్య వై ॥1॥ సర్వత్ర సమభాగస్స్యాద్ద్విభాగం హిఙ్గులం భవేత్ । జమ్బీరస్య రసేనాత్ర హిఙ్గులం భావయేద్భిషక్ ॥2॥ రసశ్చైతత్సమభాగస్స్యాద్ధిఙ్గులం నేష్యతే తథా । గోమూత్రశోధితం చాత్ర విషం సౌరవిశోషితమ్ ॥3॥ చూర్ణయేత్ఖల్వమధ్యే తు ముద్గమాత్రాం వటీం చరేత్ । మధునా లేహనం ప్రోక్తం సర్వజ్వరనివృత్తయే ॥4॥ దధివార్యనుపానేన వాతజ్వరనిబర్హణః । ఆర్ద్రికస్య రసైః పానం దారుణే సాంనిపాతికే ॥ 5 ॥ జమ్బీరరసయోగేన హ్యజీర్ణజ్వరనాశకః । అజాజీగుడసంయుక్తో విషమజ్వరనాశకః ॥6॥ జీర్ణజ్వరే మహాఘోరే పురుషే యౌవనాన్వితే । పూర్ణా మాత్రా ప్రదాతవ్యా పూర్ణం వటిచతుష్టయమ్ ॥7॥ అతిక్షీణేఽతివృద్ధే చ శిశౌ చాల్పవయస్యపి । తుర్యమాత్రా ప్రదాతవ్యా వ్యవస్థా సారనిశ్చితా ॥8॥ నవజ్వరే ప్రదానేన

యామైకాన్నాశయేజ్జ్వరమ్। అక్షీణే చ కఫాభావే దాహే వై వాత పైత్తికే ॥9॥ సితాం దద్యాత్ప్రయత్నేన నారికేలాంబు నిర్భయమ్। అయం మృత్యుంజయో నామ రసస్సర్వజ్వరాపహః । అనుపానప్రభేదేన నిహన్తి సకలాన్గదాన్ ॥ 10 ॥

ఆ॥ శు॥ నాభి 1 భా, మిరియాలు 1 భా, పిప్పళ్లు 1 భా, జీలకర్ర 1 భా, శు॥ గంధకము 1 భా, శు॥ వెలిగారము 1 భా, శు॥ ఇంగిలీకము 2 భా, (లేక) శు॥ పాదరసము 1 భా, ఇట్లు వీనిని గ్రహింపవలయును. ఇందు వేయు ఇంగిలీకమును నిమ్మకాయరసముతో భావన చేయవలయును. ఇందు పాదరసమును వేసికొనునెడల ఇంగిలీకమును వేయనవసరము లేదు. ఇందు గోమూత్రముతో భావనచేయబడి ఎండయందెండింపబడిన నాభిని వేయవలయును. పై వస్తువులను ఖల్వమందుంచి నూరి పెసరగింజలంత మాత్రలను చేయవలయును. తేనెతో సేవించినయెడల సమస్తజ్వరములను, పెరుగుమీదినీటితో సేవించినయెడల వాతజ్వరమును, అల్లపురసముతో సేవించినయెడల దారుణమైన సంనిపాతమును, నిమ్మకాయలరసముతో సేవించినయెడల అజీర్ణజ్వరమును, సోపు బెల్లము వీనితో సేవించినయెడల విషమజ్వరమును, నశించును. జీర్ణజ్వరమందును, ఘోరమైన జ్వరమందును, యౌవనవంతునికి కలిగిన జ్వరమందును, పూర్ణమైన మోతాదుగ అనగా నాలుగుమాత్రలుచొప్పున ఇయ్యవలయును. మిక్కిలి క్షీణించినవారు, మిక్కిలివృద్ధులు, శిశువు, స్వల్పవయస్సుకలవారు, వీరికి నాలవవంతు పరిమితిగ నియ్యవలయును. మోతాదుయొక్క నిశ్చయము బలము ననుసరించియుండును. నవజ్వరమందిచ్చినయెడల నొకజామునకే యాజ్వరము నశించును. రోగి క్షీణించకుండ నుండి కఫము లేకుండనుండి వాతపిత్తములకు సంబంధముండి తాపముగ నున్నయెడల పంచదారను, కొబ్బరికాయనీటిని, నిర్భయముగ నియ్యవలయును. ఇది మృత్యుంజయ రసమనబడును. సమస్తజ్వరములను హరింపజేయును. అనుపానభేదములతో సమస్త వ్యాధులను నశింపజేయును.

కనకబాలసూర్యోదయము (వంటయోగము)

శ్లో॥ రసం బలిం తాలకం చ టఙ్కణం తుల్యభాగకమ్ । నవసారం హేమభస్మ గగనం రజతం తథా ॥1॥ తామ్రం విద్రుమతీక్ష్ణే చ వజ్రం చాపి సమం సమమ్ । రవిణా చ సమూలేన మర్దయేదార్ద్రకేణ చ ॥2॥ చిత్రమూలరసేనాపి మర్దనం చ పృథక్పృథక్ । కాచకూప్యాం వినిక్షిప్య మృదువస్త్రైశ్చ వేష్టయేత్ ॥3॥ వాలుకాయన్త్రకే పాచ్యం చోదయేద్రవిరూపకమ్ । బాలసూర్యోదయో నామ నాశయేత్సకలా రుజః । వాతజాస్వివిధాన్రోగాన్హన్తి సద్యః క్షయానపి ॥4॥

ఆ॥ శు॥ పాదరసము, శు॥ గంధకము, శు॥ తాళకము, శు॥ వెలిగారము, నవాసారము, సువర్ణభస్మ, అభ్రకభస్మ, రజతభస్మ, తామ్రభస్మ, పగడభస్మ, ఖడ్గలోహ

భస్మ, వంగభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి వేళ్ళతోకూడిన జిల్లేడు, అల్లము, చిత్రమూలము, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ ఆరేసిరోజులు మర్దించి కాచకుప్పెయందుంచి పైన సన్నని వస్త్రములతో (మట్టిపూయబడిన) చుట్టి వాలుకాయంత్రమందు వండి సూర్యుని (ఉదయించుచున్న)తో సమానవర్ణము కల యా మందును గ్రహింపవలయును. ఇది బాలసూర్యోదయమని చెప్పబడును. సమస్తవ్యాధులను, వాతవ్యాధులను, క్షయలను, వెంటనే నశింపచేయును.

పూర్ణచంద్రరసము

శ్లో॥ ద్వికర్షం శుద్ధసూతం చ గన్ధకం చ ద్వికర్షకమ్। లోహభస్మ పలం చాభ్రం జారితం చ పలాంశకమ్ ॥1॥ ద్వితోలం రజతం చైవ వజ్రభస్మ ద్వికర్షకమ్। సువర్ణం తోలకం చైవ తామ్రం కాంస్యం చ తత్సమమ్ ॥2॥ జాతీఫలం చన్ద్రపుష్పమేలాం త్వక్పత్రజీరకాన్। కర్పూరం వనితాం ముస్తం కర్షం కర్షం పృథక్పృథక్ ॥3॥ సర్వం ఖల్వతలే క్షిప్త్వా కన్యారసవిమర్దితమ్ । భావయిత్వా వరీతోయైరురుబూకరసేన చ ॥4॥ ఏరణ్డపత్రైస్సంవేష్ట్య ధాన్యే రాత్రిం దివోషితమ్ । ఉద్ధృత్య మర్దయేత్కృత్వా వటికా వల్లసంమితాః ॥5॥ ఖాదేచ్చ వటికామేకాం పర్ణఖణ్డేన సంయుతామ్ । సర్వవ్యాధివినాశాయ కాశీనాథేన నిర్మితః ॥6॥ పూర్ణచన్ద్రరసో నామ్నా సర్వరోగేషు యోజయేత్ । బల్యం రసాయనం చైవ వాజీకరణ ఉత్తమః ॥7॥ అయమష్ఠీలికాం హన్తి కాసం శ్వాసమరోచకమ్ । ఆమశూలం కటీశూలం హృచ్ఛూలం పక్తిశూలకమ్ ॥8॥ అగ్నిమాన్ద్యమజీర్ణం చ గ్రహణీం చిరజాం పరామ్ । ఆమవాతం చామ్లపిత్తం భగన్దరమపి దురితమ్ ॥9॥ కామలాం పాణ్డురోగం చ ప్రమేహం వాతశోణితమ్ । నాతఃపరతరం శ్రేష్ఠం విద్యతే వాజికర్మణి ॥ 10 ॥ రసస్యాస్య ప్రసాదేన నరో భవతి నిర్గదః । మేధాం చ లభతే వాగ్మీ తుష్టిపుష్టిసమన్వితః ॥11॥ మదనస్య సమాం కాన్తిం మదనస్య సమం బలమ్। గీయతే మదనేనైవ మదనస్య సమం వపుః ॥12॥ ప్రియాం చైవ రతిప్రాయాం పశ్యేచ్చ మదనాకులః । స్త్రీణామప్యనపత్యానాం దుర్బలానాం హితం తథా ॥13॥ క్షీణానామల్పశుక్రాణాం వృద్ధానాం వాతరేతసామ్। ఓజస్తేజస్కరశ్చాయం స్త్రీషు కామవివర్ధకః ॥శ్లో॥ అభ్యాసేన నిహన్తి మృత్యుపలితే సర్వామయధ్వంసకః । వృద్ధానాం మదనోదయోదయ

కరః ప్రోక్తో ఘాస్త్రనాసజ్జమే। నిత్యానన్దకర స్తథాతిసుఖదో భూపైస్సదా సేవ్యతే। సృష్టస్సిద్ధఫలో రసాయనవరశ్శ్రీపూర్ణచన్ద్రో రసః ॥ 6 ॥

అ॥ శు॥ రసము 2 కర్షములు, శు॥ గంధకము 2 క, లోహభస్మ 1 పలము, అభ్రకభస్మ 1 ప, రజతభస్మ 2 తులములు, వంగభస్మ 2 కర్షములు, సువర్ణభస్మ 1 తులము, తామ్రభస్మ 1 తు, కంచుభస్మ 1 తు, జాజికాయలు 1 కర్షము, లవంగములు 1 క, ఏలకులు 1 క. దాల్చినచెక్క 1 క, అకపత్రి 1 క, జీలకర్ర 1 క, పచ్చకర్పూరము 1 క, శ్రేంఖణము 1 క, తుంగముస్తలు 1 క, వీనిని ఖల్వమందుంచి కలబంద రసముతో మర్దించి పిల్లిపీచర, ఆముదపువేళ్ళు. వీనియొక్క రసములతో భావనచేసి ఆముదపాకులతో చుట్టి ధాన్యపురాశియం దొకరాత్రింబవలు నుంచి తీసి నూరి వల్లపరిమితికల మాత్రలను చేయవలయును. ఒక మాత్రను తమలపాకులతో సేవించిన యెడల సమస్తవ్యాధులు నశించును. ఇది కాశీరాజుచే చెప్పబడినది. పూర్ణచంద్రరస మనబడును. దీనిని సమస్తవ్యాధులయందియ్యవలయును. ఇది బలమును కలిగించును. రసాయనము. శ్రేష్ఠమైన వాజీకరణము. అష్ఠీలిక, దగ్గు, ఆయాసము, అరోచకము, ఆమశూల, కటిశూల, హృదయశూల, పరిణామశూల, అగ్నిమాంద్యము, అజీర్ణము, చిరకాలమునుండియున్న గ్రహణీవ్యాధి, ఆమవాతము, అమ్లపిత్తము, భగందరము, కామిల్ల, పాండురోగము, ప్రమేహము, వాతరక్తము, వీనిని నశింపజేయును. దీని కంటె శ్రేష్ఠమైన వాజీకరణము లేదు. దీనిని సేవించుటచే వ్యాధులు లేనివాడగును. బుద్ధికుశలత, వాక్పటుత్వము, మనస్సంతోషము, శరీరపుష్టి, మన్మథునితో సమానమైన శరీరకాంతి, మన్మథబలము, మన్మథగానము, మన్మథశరీరము, వీనిని పొందును. మన్మథోద్రేకముకలవాడై భార్యను రతీదేవితో సమానమైనదానిగ తలచును. సంతానము లేనట్టియు, దుర్బలలైనట్టియు, స్త్రీలకు హితకరమయినది. క్షీణించినవారలకును, స్వల్పమగు శుక్రముకలవారికిని, వృద్ధులకును, వాతముచే చెడినశుక్రముకలవారలకును, హితకరమైనది. ఓజస్సును, తేజస్సును, కలిగించును. కామమును వృద్ధినొందించును. కొంత కాలము సేవించినయెడల మృత్యువును, ముసలితనమును, సమస్తవ్యాధులను, కలుగకుండచేయును. దీనిని సేవించినచో ముసలివారుకూడ మన్మథోద్రేకము కలవారై ప్రౌఢలగుస్త్రీలను సురతముచే తృప్తిపరచెదరు. ఇది ఎల్లప్పుడు ఆనందమును, అధికమగు సుఖమును, కలిగించును. రాజులచే సేవింపబడుచున్నది. ఈ పూర్ణచంద్రరసము రసాయనములలో శ్రేష్ఠమైనది. పై గుణములను నిశ్చయముగ కలిగించును. ఉపయోగించి చూడబడినది.

మేహగజాంకుశము

శ్లో॥ దరదదారదవజ్రలవఙ్గకం। శరదశారదనీరదపారదమ్। గరుడగారుడతన్త్రసమర్దితం। పిబతు దారుణమేహగజాఙ్కుశమ్ ॥ 1 ॥

అ॥ శు॥ ఇంగిలీకము, శిలాజతుభస్మ, వంగభస్మ, లవంగములు, రససిందూరము, పగడభస్మ, అభ్రకభస్మ, అయస్కాంతభస్మ, సీసభస్మ, ముత్యభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి దూసరితీగరసముతో మర్దింపవలయును. ఇది దారుణమైన మేహములను నశింపచేయును.

కఫచింతామణి

శ్లో॥ పారదాభ్రే ఖడ్గలోహం తారతామ్రే చ గన్ధకమ్। కాన్తం నాగం వఙ్గతాలే వైక్రాన్తాయశ్శిలాశ్చ వై ॥1॥ కిట్టశుక్తి విద్రుమం చ వరాటం హేమమాక్షికమ్। బృహత్యా వజ్రివహ్నిభ్యాం బదరీసిన్ధు భృఙ్గకైః ॥2॥ పఞ్చకోలైశ్చ సంమర్ద్య కృత్వా చ గులికాం స్తతః। కాచకూప్యాం వినిక్షిప్య వాలుకాభిధయన్త్రకే ॥3॥ త్రిదినం పాచయిత్వాఽథ స్వాఙ్గశీతలముద్ధరేత్। కాంస్యభస్మ చ తత్తుల్యం వాసయా నాగపత్రకైః ॥4॥ ముణ్డ్యా చ వజ్రవల్ల్యా చ బృహతీచిత్రమూలకైః। ప్రత్యేకం సప్తదివసం మర్దయేదనుపానకైః ॥ 5 ॥ ఏకగుఞ్జాప్రమాణేన కాసం శ్వాసం క్షయం హరేత్। వాతవ్యాధీంశ్చ సర్వాంస్తు కఫరోగాన్విశేషతః। కఫచిన్తామణిర్నామ హ్యశ్వినీదేవనిర్మితః ॥6॥

అ॥ శు॥ పాదరసము, అభ్రకభస్మ, ఖడ్గలోహభస్మ, రజతభస్మ, తామ్రభస్మ, శు॥ గంధకము, కాంతలోహభస్మ, సీసభస్మ, వంగభస్మ, శు॥ తాళకము, వైక్రాంత భస్మ, ఇనుపలోహభస్మ, శు॥ మణిశిల, మాండూరభస్మ, ముత్యపుచిప్పలభస్మ, పగడభస్మ, గవ్వలభస్మ, హేమమాక్షికభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి నేలములగ, జెముడు, చిత్రమూలము, రేగు, వావిలి, గుంటగలగర, పంచకోలములు, వీనియొక్క రసములతో మర్దించి మాత్రలనుచేసి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు మూడురోజులు వండి స్వాంగశీతలమునతీసి ఆమందుకు సమానమగు కంచుభస్మను కలిపి అడ్డసరము, తమలపాకులు, బోడసరము, నల్లేరు, నేలములగ, చిత్రమూలము, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ నేడేసిరోజులు మర్దింపవలయును. దీనిని అనుపానవిశేషములతో నొకగురివిందగింజపరిమితిగ సేవించినయెడల దగ్గు, ఆయాసము, క్షయ, సమస్తమగు వాతవ్యాధులు, ఇవి నశించును. కఫవ్యాధులు ముఖ్యముగ నశించును. కఫచింతామణి యనబడును. అశ్వినీదేవతలచే చెప్పబడినది.

గద్య. ఇతి శ్రీగోదావరీమణ్డలమణ్డనాయమానకోనసీమాన్తర్వర్తిమోడే
కుఱ్ఱుగ్రామవాసినా భూసురాగ్రగణ్యేన శ్రీపాదోపనామ్నా కౌశిక
సగోత్రపవిత్రేణ వేఙ్కటేశ్వరపౌత్రేణ సోమయాజిపుత్రేణ
సుబ్బమామ్బాగర్భశుక్తిముక్తాఫలాయమానేన సద్గురు
సేవాసమాసాదితసాహిత్యశబ్దశాస్త్రాయుర్వేదాదివిద్యా
నిధానేన భిషగ్వరాయుర్వేదభూషణాదిబిరుదా

వలీవిరాజమానేన విద్వత్ప్రభుసభాస్థానసమ్మా
ననభ్రాజమానేన సకలసజ్జనవిధేయేన
కృష్ణమూర్తిశాస్త్రిణా ప్రణీతే ఆయు
ర్వేదౌషధరత్నాకరే అనుబద్ధగుచ్ఛ
స్సమాప్తః

తృతీయముద్రణమునందు నూతనముగ చేర్చబడిన యోగములు.

షడ్గుణబలిజారితమకరధ్వజము

శ్లో॥ పలమేకం సువర్ణస్య రసేన్ద్రస్య పలాష్టకమ్ । రసస్య ద్విగుణం గన్ధం కజ్జలీకృత్య యత్నతః ॥1॥ కుమారికారసైర్భావ్యం కాచపాత్రే నిధాపయేత్ । సంస్థాప్య వాలుకాయన్త్రే క్రమశ స్త్రిదినం పచేత్ ॥2॥ స్వాఙ్గశీతం సమాదాయ పుష్పారుణరజస్సమమ్। రసస్య షడ్గుణైర్గన్ధైః పూర్వవత్కజ్జలీకృతే॥3॥ భావితే పాచితే సమ్యక్ షడ్గుణో బలిజారితః। యవమాత్రం ప్రదాతవ్యమహివల్లీదలైస్సహ ॥4॥ విధివత్సేవితో హ్యేవ ముమూర్షుమపి జీవయేత్ । ఏతదభ్యాసతశ్చైవ జరామరణనాశనమ్ ॥5॥ అనుపానవిశేషేణ కరోతి వివిధాన్గుణాన్ । జ్వరం త్రిదోషజం ఘోరం మన్దాగ్నిత్వమరోచకమ్ ॥ 6 ॥ అన్యాంశ్చ వివిధాన్రోగాన్నాశయేన్నాత్ర సంశయః । కరోత్యగ్నిం బలం పుంసాం వలీపలితనాశకః ॥7॥ మేధాయుఃకాన్తిజనకః కామోద్దీపనకృన్మహాన్। భాస్వజ్జ్యోతిర్యథా భాతి కాచే నీలాదికే శుభే। తథాఽనుపానభేదేన క్రియావాన్మకరధ్వజః ॥8॥

అ॥ స్వర్ణపత్రము 1 పలము, శు॥ పాదరసము 8 ప, శు॥ గంధకము 16 ప, వీనిని మెత్తగనూరి కలుబందరసముతో భావన చేసి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమునందు క్రమాగ్నులచే మూడురోజులు వండవలయును. చల్లారినపిదప పువ్వులయొక్క ఎర్రనిపరాగముతో సమానముగ నున్న దానిని గ్రహించి మరల 16 పలముల శు॥ గంధకమును చేర్చి మెత్తగనూరి పూర్వమునందువలెనే వండవలయును. గంధకము రసమునకు ఆరురెట్లు అగునట్లు మరల పూర్వమునందువలెనే వండ

వలయును. ఇట్లు మర్దింపబడి వండబడి ఆరురెట్లుగంధకము జీర్ణింపచేయబడిన ఇది షడ్గుణ బలిజారితమకరధ్వజ మనబడును. దీనిని తమలపాకులతో యవపరిమితిగ నియ్యవలయును. విధిప్రకారముగ సేవించినచో చచ్చుటకు సిద్ధముగ నున్నవానినికూడ బ్రతికింపచేయును. దీనిని సేవించుచుండినచో ముసలితనమును మరణమును కలుగకుండును. అనుపానవిశేషములతో అనేకగుణములను కలిగించును. మూడుదోషములవలన జనించినట్టియు ఘోరమైనట్టియు జ్వరమును, అగ్నిమాంద్యమును, అరోచకమును, ఇట్టియితరవ్యాధులను, తప్పక నశింపచేయును. జాఠరవృద్ధిని, బలమును, చేయును. శరీరము ముడతలుపడుటను, వెంట్రుకలు నెరయుటను, నశింపచేయును. బుద్ధికుశలత, ఆయువు, మన్మథోద్రేకము, వీనిని వృద్ధినొందించును. నీలము మొదలగు పరిశుభ్రమైన కాచమణులయందు సూర్యకిరణమువలె నీ మకరధ్వజము అనుపానభేదములతో గుణములను కలుగచేయును.

వ్యాధిహరణరసము

శ్లో॥ హిఙ్గులోత్థరసం భాగం రసకర్పూరకం ద్విధా। రసతుల్యం బలిం దద్యాత్ దత్వాస్యాత్ఖల్వే తు కజ్జలీమ్ ॥1॥ మృత్పాత్రైః పఞ్చధా బద్ధ్వా వాలుకాయన్త్రకే పచేత్। దినైకం తు క్రమాగ్నా తు స్వాఙ్గశీతం సముద్ధరేత్ ॥2॥ పూజయేద్గురువిప్రాదీన్ యథారోగం ప్రయోజయేత్ । గుఞ్జాచతుష్టయం ఖాదేన్నాగవల్లీదలైర్యుతమ్ ॥3॥ షణ్డోఽపి లభతే పుంస్త్వం వాజీకరణముత్తమమ్। అపుత్రః పుత్రమాప్నోతి జీవేచ్చ శరదాం శతమ్ ॥4॥ వలీపలితహృచ్ఛూలవాతశ్లేష్మోపదంశకాన్ । హరేద్వ్యాధిహరస్సూతః పూజ్యపాదేన నిర్మితః ॥5॥

అ॥ ఇంగిలీకమునుండి తీయబడి శుద్ధిచేయబడిన పాదరసము 1 భా, శు॥ రసకర్పూరము 2 భా, శు॥ గంధకము 1 భా, వీనిని మెత్తగ నూరి కోడిగ్రుడ్డునందు పోసి మట్టిపూయబడిన గుడ్డలతో పైన నైదుసారులు చుట్టి వాలుకాయంత్రమునందొక రోజు క్రమాగ్నులచే వండి స్వాంగశీతలమున తీయవలయును. గురువులు బ్రాహ్మణులు మొదలగువారిని పూజించి ఆయా రోగములకు తగునట్లు నాలుగుగురివిందగింజలపరిమితిగ తమలపాకులతో సేవింపవలయును. నపుంసకుడుకూడ పుంస్త్వము నొందును. వాజీకరణౌషధములలో శ్రేష్ఠమైనదిగ నుండును. సంతానములేనివాడు సంతానము నొందును. అనేకసంవత్సరములు జీవించును. శరీరము ముడతలు పడుట, వెంట్రుకలు నెరయుట, హృదయశూల, వాతవ్యాధులు, శ్లేష్మవ్యాధులు, ఉపదంశవ్యాధులు, వీనిని నశింపజేయును. ఈ వ్యాధిహారణరసము పూజ్యపాదునిచే చెప్పబడినది.

పంచబాణరసము

శ్లో॥ మృతసూతాభ్రకే స్వర్ణం కాన్తం తీక్ష్ణం మృతం తథా। ప్రవాలం మౌక్తికం వజ్రం శోధితం చ శిలాజతు ॥1॥ తామ్రాప్యే

మృతం నాగం కస్తూరీ రోచనం తథా। సర్వం సమం ఖల్వమధ్యే సుముహూర్తే వినిక్షిపేత్ ॥ 2 ॥ రమ్భా గోక్షురశాల్మల్యౌ చేక్షుర్ద్రాక్షా శతావరీ। కోకిలాక్షస్య బీజాని మర్కటీ జీరకో బలా ॥ 3 ॥ అశ్వగన్ధా విదారీ చ తథా భూశర్కరాఽపి చ। మృణాలం బిసశ్రీబేరే నారికేలశ్చ కుష్ఠకమ్॥4॥ చన్దనం జాతిపత్రీ చ ఫలం ముస్తం సుచన్దనమ్। వివర్ణం తులసీబీజం కూష్మాణ్డకదలీఫలే ॥ 5 ॥ దాడిమీ ఖర్జూర విజయే చార్ద్రం చైతైర్విమర్దయేత్। ఘనసారం మేలయిత్వా హ్యౌషధస్య దశాంశకమ్ ॥6॥ ఏతద్రసాయనం ఖల్వే పన్నీరేణ చ భావయేత్। గుటికా ఛాయయా శుష్కా వంశనాలే వినిక్షిపేత్ ॥7॥ చతుర్గుఞ్జాప్రమాణేన శర్కరాక్షీరమిశ్రితమ్। పూర్వకాలే తథా గ్రాహ్యం త్వపరాహ్ణే తదర్ధకమ్ ॥8॥ రాత్రౌ గోక్షీరసితయా చాభ్యాసేన గుణౌషధమ్। వలీపలితనాశం చ వృద్ధోఽపి తరుణాయతే ॥ 9 ॥ షణ్ఢోఽపి లభతే పుత్రం వీర్యవృద్ధికరం నృణామ్। స్తమ్భనం మోహనం చైవ ద్రావణం పుష్టివర్ధకమ్ ॥ 10 ॥ మధుమేహం చేక్షుమేహం బహుమూత్రం చ తన్తుకామ్। లాలామేహం హస్తిమేహం హరిద్రా శుక్లమేహకే ॥11॥ రక్తమేహం మూత్రకృచ్ఛ్రం చాశ్మరీం ప్రదరం తథా। కదలీకాకవన్ధ్యాత్వం స్త్రీణాం రోగవినాశనమ్ ॥ 12 ॥ ఛర్దిం హిక్కామపస్మారం హ్యున్మాదం మూర్ఛరోగకమ్। అఙ్గదాహం లిఙ్గదాహం నష్టవీర్యప్రపూరకమ్ ॥ 13 ॥ ఏకాదశ క్షయాంశ్చైవ కామలాం పాణ్డురోగకమ్। అర్శో రక్తాతిసారం చ గుల్మం శూలం వినాశయేత్ ॥ 14 ॥ శ్రేష్ఠం రసాయనం జ్ఞేయం మన్మథోద్రేకకారకమ్। పఞ్చబాణరసో నామ హ్యశ్వినీదేవనిర్మితః ॥ 15 ॥

అ॥ రసభస్మ, అభ్రకభస్మ, సువర్ణభస్మ, కాంతభస్మ, లోహభస్మ, పగడభస్మ, ముత్యభస్మ, వంగభస్మ, శు॥ గోమూత్రశిలాజతు, తామ్రభస్మ, రజతభస్మ, సీసభస్మ, కస్తూరి, గోరోచనము, వీని నన్నిటిని సమభాగములుగ గ్రహించి సుముహూర్తమున ఖల్వమునందుంచి అరటి, పల్లేరు, బూరుగ, చెరకు, అడసరము, పిల్లిపీచర, దూలగొండివిత్తులు, జీలకర్ర, ముత్తవపులగము, పెన్నేరు, నేలగుమ్మడి, భూశర్కర, తామరతూండ్లు, తామరఅగర్లు, కురువేరు, చెంగల్వకోష్టు, చందనము జాపత్రి, జాజికాయలు, తుంగగడ్డలు, తెల్లచందనము, నల్లతులసిగింజలు, బూడిద గుమ్మడికాయ, అరటిపండ్లు, దాడిమపండ్లు, ఖర్జూరపుకాయలు, అల్లము, వీని యొక్క రసములతోడను కొబ్బరికాయనీటితోడను మర్దించి ఈ ఔషధమునకు

పదియవవంతు పచ్చకర్పూరమును చేర్చి పన్నీరుతో భావనచేసి మాత్రలను చేసి నీడను ఎండించి వెదురుగొట్టమునందుంచవలయును. దీనిని నాలుగుగురివింద గింజల పరిమితిగ పంచదార, పాలు, వీనితో ఉదయమునందును మధ్యాహ్నమునందును రాత్రియందును పుచ్చుకొనవలయును. మధ్యాహ్నమునందు అర్ధపరిమితిగ పుచ్చుకొనవలయును. ఈ రసాయనమును కొంతకాలము సేవించినచో శ్రేష్ఠమైన గుణములను కలిగించును. శరీరము ముడతలుపడుటయు, వెంట్రుకలు నెరయుటయు, నశించును. ముసలివాడుకూడ యౌవనవంతుడగును. నపుంసకుడుకూడ సంతానమునొందును. వీర్యవృద్ధిని వీర్యస్తంభనమును చేయును. మోహమును కలిగించును. మనస్సును ద్రవింపజేయును. శరీరపుష్టిని కలిగించును. మధుమేహము, ఇక్షుమేహము, బహుమూత్రము. తంతుమేహము, లాలామేహము, హస్తిమేహము, హరిద్రామేహము, శుక్లమేహము, రక్తమేహము, మూత్రకృచ్ఛ్రము, అశ్మరి, ప్రదరము, కదలీవంధ్యాత్వము, కాకవంధ్యాత్వము, స్త్రీలయొక్క వ్యాధులు, వాంతి, ఎక్కిళ్లు, అపస్మారము, ఉన్మాదము, మూర్ఛ, శరీరతాపము, లింగమునందలి తాపము, శుక్రనాశము, పదునొకండు క్షయలు, కామిల, పాండురోగము, అర్శస్సు, రక్తాతిసారము, గుల్మము, శూల, వీనిని నశింపచేయును. రసాయనములలో శ్రేష్ఠమైనదిగ నుండును. మన్మథోద్రేకమును కలిగించును. పంచబాణరసమని ప్రసిద్ధమైనది. అశ్వినిదేవతలచే చెప్పబడినది.

వాతాంతకరసము

శ్లో॥ రసం బలిం చాభ్రతాలే చాయసం నాగవఙ్గకే। శుల్బం వరాటకం శఙ్ఖం కుటటీం కాంస్యకిట్టకే ॥1॥ తుత్థద్వయం హిఙ్గులం చ సౌభాగ్యం వత్సనాభకమ్। గృహీత్వా సమభాగం తు చార్కక్షీరే దినత్రయమ్ ॥2॥ మర్దయేన్మాషమాత్రం చ కాచకుమ్భే వినిక్షిపేత్। మన్దాగ్నౌ వాలుకాయన్త్రే పాచయేచ్చ త్రిరాత్రికమ్॥3॥ తత్తుల్యం విషతిన్దుం చ ఖల్వమధ్యే వినిక్షిపేత్। వీరవృక్షో పూతివహ్నా కరమ్భా వత్రిసిన్ధుకే ॥4॥ వైజయన్తీ భృఙ్గరాజో జమ్భశ్చైషాం రసేన చ। పృథక్పృథక్త్రివారం చ మర్దయేదతియత్నతః ॥5॥ ముద్గమాత్రాం వటీం ఖాదేదశీతిర్వాతనాశనమ్। సర్వామయాన్నిహన్త్యేవ తత్క్షణేన న సంశయః। వాతాన్తకరసో నామ శమ్భునా పరికల్పితః ॥6॥

అ॥ శు॥ రసము, శు॥ గంధకము, అభ్రకభస్మ, శు॥ తాళకము, లోహభస్మ, సీసభస్మ, వంగభస్మ, తామ్రభస్మ, గవ్వలభస్మ, శంఖభస్మ, శు॥ మణిశిల, కంచుభస్మ, మాండూరభస్మ, శు॥ మైలతుత్థము, శు॥ పాలతుత్థము, శు॥ ఇంగిలీకము, శు॥ వెలిగారము, శు॥ నాభి, వీనిని సమభాగములుగ గ్రహించి జిల్లేడుపాలతో మూడురోజులు మర్దించి మాషపరిమితిగల మాత్రలను చేసి కొచకుప్పెయందుంచి వాలుకాయంత్రమునందు మందాగ్నిచే మూడురోజులు వండి ఆ మందునకు

సమానముగ శు॥ విషముష్టిగింజలను కలిపి ఖల్వమునందుంచి జెణుతురు, నెమలి అడుగుచెట్టు, చిత్రమూలము, దుష్టపు, గ్రంథితగరము, వావిలి, తెక్కలి, గుంట గలగర, నిమ్మకాయలు, వీనియొక్క రసములతో ప్రత్యేకముగ మూడేసిరోజులు బాగుగ మర్దించి పెసరగింజలంత మాత్రలను చేసి సేవించినచో ఎనుబదివాతములను, సమస్తవ్యాధులను, వెంటనే తప్పక నశింపచేయును. ఈ వాతాంతకరసము ఈశ్వరునిచే చెప్పబడినది.

సవాయిసంజీవనీరసము (ప్రకారాంతరము)

శ్లో॥ సూతగన్ధకస్లేచ్ఛాని తుత్థం వహ్నిం చ తిన్దుకమ్ । రసభస్మారుష్కరే చ గౌరీపాషాణమేవ చ ॥ 1 ॥ ప్రత్యేకం చైక భాగం చ ఖల్వమధ్యే వినిక్షిపేత్ । నిమ్బద్రవేణ సంమర్ద్యం ముద్గ మాత్రం తు సేవయేత్ ॥ 2 ॥ శతం సవామేహరోగాన్ వ్రణాన్ సర్వాంశ్చ నాశయేత్ । సవాసంజీవనీనామా రసస్త్రైలోక్యపూజితః ॥ 3 ॥

అ॥ శు॥ రసము, శు॥ గంధకము, శు॥ ఇంగిలీకము, శు॥ పాలతుత్థము, చిత్రమూలము, శు॥ విషముష్టిగింజలు, రసభస్మ, శు॥ జీడిగింజలు, గౌరీపాషాణము, వీనిని ప్రత్యేకముగ ఒక్కొక్కభాగముచొప్పున గ్రహించి ఖల్వమునందుంచి వేపచెక్కరసముతో మర్దించి పెసరగింజలంత మాత్రలను చేసి సేవించినచో అనేకవిధములైన సవామేహములు, సమస్తవ్రణములు, నశించును. సవాసంజీవనీరసమని చెప్పబడును.

కృష్ణోషణరసము

శ్లో॥ అకరాంభకకృష్ణే చ ప్రత్యేకసమభాగికే । ద్వితుల్యం రససిన్దూరం మర్దయేద్భృఙ్గరాజకైః ॥ 1 ॥ గుఞ్జామాత్రాం వటీం ఖాదేత్సర్వజ్వరనివారకః । శోథం పాణ్డుం నిహన్త్యేవ తత్క్షణేన న సంశయః । కృష్ణోషణరసో నామ సర్వామయనివారకః ॥ 2 ॥

అ॥ అక్కలకర్ర 1 భా, మిరియాలు 1 భా, రససిందూరము 2 భా, వీనిని గుంటగలగరరసముతో మర్దించి గురివిందగింజలంత మాత్రలను చేసి సేవించినచో సమస్తజ్వరములు, నంజు, పాండువు, ఇవి వెంటనే తప్పక నశించును. ఈ కృష్ణోషణరసము సమస్తవ్యాధులను నశింపచేయును.

త్రైలోక్యాడంబరరసము

శ్లో॥ రసగన్ధకతామ్రాణి లోహమభ్రం విషం తథా । టఙ్కణం సర్జకాక్షారం దరదం చ కపర్దికాః ॥ 1 ॥ అర్కక్షీరేణ సంమర్ద్య

వజ్రక్షీరేణ భావయేత్ । నిర్గుణ్ఢ్యా భృఙ్గరాజస్య చార్ద్రకస్య ద్రవేణ చ ॥ 2 ॥ గుల్మే జలోదరే రోగే శోఫే పాణ్డ్వామయే క్షయే । శూలే విషూచికాయాం చ హ్యనుపానైః ప్రయోజయేత్ ॥ 3 ॥ త్రైలోక్యాడమ్బరో నామ కథితో రోగశాన్తయే । వల్లమాత్రప్రమాణేన త్రిసప్తాహం ప్రదాపయేత్ ॥ 4 ॥

అ॥ శు॥ రసము, శు॥ గంధకము, తామ్రభస్మ, లోహభస్మ, అభ్రకభస్మ, శు॥ నాభి, సర్జక్షారము, శు॥ వెలిగారము, శు॥ ఇంగిలీకము, గవ్వలభస్మ, వీనిని సమభాగములుగ గ్రహించి జిల్లేడుపాలు, జెముడుపాలు, వావిలిరసము, గుంటగలగరరసము, అల్లపురసము, వీనితో మర్దనను భావనను చేయవలయును. దీనిని గుల్మము, జలోదరము, నంజు, పాండువ్యాధి, క్షయ, శూల, విషూచి, వీనియందు తగు అనుపానములతో నియ్యవలయును. ఈ త్రైలోక్యాడంబరరసము రోగములుశాంతించు నిమిత్తము చెప్పబడినది. వల్లపరిమితిగ ఇరువదియొక్కరోజులు ఇయ్యవలయును.

విషూచీగజకేసరిరసము

శ్లో॥ టఙ్కణం పారదం గన్ధం ప్రత్యేకం వేదభాగకమ్ । శుక్తి ప్రవాలశఙ్ఖాంశ్చ ముక్తాఫలవరాటికే ॥ 1 ॥ పృథక్పృథక్పఞ్చభాగం విషం ద్వాదశభాగకమ్ । ద్వాత్రింశద్భాగకృష్ణం చ బిల్వశ్చారలుపోద్ధకా ॥ 2 ॥ కపిత్థనిమ్బచూతాశ్చ కుటజం శాల్మలీ తథా । జమ్బూ రేషాం చ నిర్యాసం ప్రత్యేకం చైకభాగకమ్ ॥ 3 ॥ నవభాగమఫేనం చ లికుచస్య రసేన చ । మర్దయేద్దశరాత్రం తు వల్లమాత్రం తు భక్షయేత్ ॥ 4 ॥ అత్యుగ్రాం త్రివిధాం చైవ విషూచీం వాతరోగకమ్ । జ్వరాతిసారం గ్రహణీం సర్వశూలాన్నిహన్తి చ ॥ 5 ॥ విషూచీగదనామాని కేసరీ కరిణం యథా । లోకానాముపకారాయ శమ్భునా పరికల్పితః ॥ 6 ॥

అ॥ శు॥ వెలిగారము శు॥ పాదరసము శు॥ గంధకము వీనిని నాలుగేసిభాగములుగను, ముత్యపుచిప్పలభస్మ పగడభస్మ శంఖభస్మ ముత్యభస్మ గవ్వలభస్మ వీనిని ఐదేసిభాగములుగను, నాభిని పండ్రెండుభాగములుగను, మిరియాలను ముప్పదిరెండు భాగములుగను, మారేడు పెద్దమ్రాను లొద్దుగ వెలగ వేప మామిడి దానిమ్మ బూరుగ నేరేడు వీనిజిగురులను ఒక్కొక్కభాగముగను, శు॥ నల్లమందును తొమ్మిది భాగములుగను, గ్రహించి నిమ్మకాయరసముతో పదిరోజులు మర్దించి వల్లపరిమితిగ సేవించినచో ఉగ్రమైనట్టియు మూడువిధములైనట్టియు విషూచి, వాతవ్యాధులు, జ్వరాతిసారము, గ్రహణి, సమస్తశూలలు, ఇవి నశించును. సింహము ఏనుగునవలె

నిది విషూచిని నశింపచేయును. లోకము యొక్క ఉపకారముకొరకు ఈశ్వరునిచే చెప్పబడినది.

భీమసేనకర్పూరము (పచ్చకర్పూరము)

శ్లో॥ సుధాంశోర్వసుభాగాః స్యురేలాభాగద్వయం తథా । చన్దనం చాబ్ధిఫేనం చ బీజం కతకసంభవమ్ ॥ 1 ॥ రసాఞ్జనం భద్రముస్తం ప్రత్యేకం భాగసమ్మితమ్ । సర్వం దుగ్ధే విమర్ద్యాథ పిష్టం గోధూమపిష్టవత్ ॥ 2 ॥ కృత్వా పాత్రే నిధాయాథ క్షిపేత్పాత్రం తథోపరి । అధః ప్రజ్వాలయేద్దీపం వర్త్యాఽఙ్గుష్ఠసమానయా ॥ 3 ॥ ఏవం ప్రహరపర్యన్తం వహ్నిం కుర్యాచ్చ యుక్తితః । పాత్రస్యోపరి భాగం తు శీతలం రక్షయేద్బుధః ॥ 4 ॥ సదాఽఽర్ద్రచైలఖణ్డేన శీతలేన చ వారిణా । స్వాఙ్గశీతం తతో జ్ఞాత్వా పశ్చాత్కర్పూరమాహరేత్ ॥ 5 ॥ స్ఫటికాకారమత్యచ్ఛం శ్వేతం హీరమణిప్రభమ్। భీమసేనాఖ్యకర్పూరమౌషధేషు ప్రయోజయేత్ ॥ 6 ॥

అ॥ ముద్దపొరటికర్పూరము 8 భా, ఏలక్కాయలు 2 భా, చందనము 1 భా, సముద్రపునురుగు 1 భా, చిల్లగింజలు 1 భా, రసాంజనము, 1 భా, భద్రముస్తలు 1 భా, వీనిని ఆవుపాలతో నూరి గోధుమపిండినివలె ముద్దను చేసి ఒక పాత్రయందుంచి పైన పాత్రను పెట్టి వ్రేలితోసమానమగు వత్తిని వెలిగించి అడుగుపాత్రయొక్క క్రిందను రెండుజాము లుంచవలయును. పై పాత్రయొక్క పై భాగమందు తడిగుడ్డలను చల్లనినీటిని వేయుచు చల్లగ నుండునట్లు చేయవలయును. అట్లు రెండుజాములు వండి స్వాంగశీతలమైనపిదప స్ఫటికమువలెను మిక్కిలి స్వచ్ఛముగను తెల్లగను వజ్రమువంటి కాంతిగలదిగను నున్న కర్పూరమును గ్రహింపవలయును. ఇది భీమసేనకర్పూర మనబడును. సమస్తౌషధములయందును ఉపయోగింపవలయును.

లోహసౌవీరము

వ॥ శు॥ లోహరజనును 1 భాగముగను, శు॥ సౌవీరపాషాణమును 1 భాగముగను, గ్రహింపవలయును. లోహశోధనవిధి:—లోహరజనును ఇనుపకళాయియందు బాగుగ వేయించి నువ్వులనూనెయందు ముంచవలయును. పిదప వేడినీటితో కడుగవలయును. ఇట్లు రెండుపర్యాయములు చేసినయెడల శుద్ధినొందును. లేక లోహరజనును నిమ్మకాయరసమునం దొకరాత్రియంతయు నానబెట్టి మరునాడు వేడినీటితో కడిగి ఎండయం దెండింపవలయును. ఇట్లు నాలుగు రోజులు చేయవలయును. సౌవీరశోధనవిధి:— సౌవీరమును చనుపాలయందుంచి ఆ చనుపాలింగురువరకు ఎండయం దుంచవలయును. ఇట్లు ఇరువదియొకపర్యాయములు

చేయవలయును. తరువాత ఎండింపవలయును. లేక సౌవీరమును ఆవుపాలయందుంచి పాలు గట్టిపడువరకు ఎండలో పెట్టి పిమ్మట వేడినీటితో కడిగి ఎండింపవలయును. ఇట్లు శుద్ధిచేయబడిన లోహసౌవీరములను ఖల్వమునందుంచి మెత్తని చూర్ణమగువరకు బాగుగ నూరి పిమ్మట ఆ మృదుచూర్ణమును శరావసంపుటమునందుంచి చక్కగ సంధిబంధనమును చేసి ఎండించి పొయ్యిమీద పెట్టి ఆరుగంటలకాలము వండవలయును. అందు మొదటి రెండుగంటలు మధ్యమాగ్నిచేతను తర్వాత నాలుగుగంటలు తీక్ష్ణాగ్నిచేతను వండవలయును. స్వాంగశీతలమున సిందూరమును గ్రహింపవలయును. మాత్ర—1 మొదలు 5 గ్రెయినులవరకు. వాతరోగములకు ముఖ్యముగ నుపయోగింపవలయును.

రససిందూరవిధి

శ్లో॥ శుద్ధసూతస్య గృహ్ణీయాద్భిషగ్భాగచతుష్టయమ్ । శుద్ధగన్ధస్య భాగైకం తావత్కృత్రిమగన్ధకమ్ ॥ 1 ॥ అథవా పారదస్యార్ధం శుద్ధగన్ధకమేవ హి । తయోః కజ్జలికాం కుర్యాద్దినమేకం విమర్దయేత్ ॥ 2 ॥ మృత్తికాం వాససా సార్ధం కుట్టయేదతియత్నతః । తయా వారత్రయం సమ్యక్కాచకూపీం ప్రలేపయేత్ ॥ 3 ॥ మృత్తికాం శోషయిత్వా తు కూప్యాం కజ్జలికాం క్షిపేత్ । తాం కూపీం వాలుకాయన్త్రే స్థాపయిత్వా రసం పచేత్ ॥ 4 ॥ అగ్నిం నిరన్తరం దద్యాద్యావద్దినచతుష్టయమ్ । గృహ్ణీయాదూర్ధ్వసంలగ్నం సిన్దూరసదృశం రసమ్ ॥ 5 ॥

అ॥ శు॥ పాదరసము 4 భా, శు॥ గంధకము 1 భా, కృత్రిమగంధకము 1 భా, ఇటుల వీనిని గ్రహింపవలయును. లేక శు॥ పాదరసము 1 భా, శు॥ గంధకము $\frac{1}{2}$ భా, ఇటుల వీనిని గ్రహింపవలయును. వీనిని ఒకరోజు మర్దించి కజ్జలి చేయవలయును. మట్టిని బాగుగ నలియగొట్టి గుడ్డకు పూసి కాచకుప్పెకు మూడుసారులు చుట్టవలయును. మట్టి ఎండినపిదప ఆ కాచకుప్పెయందు కజ్జలిని పోసి వాలుకాయంత్రమునం దుంచి నాలుగుదినములు ఎడతెగకుండగ మంటను వేసి వండవలయును. పిమ్మట కుప్పెకుపైన పట్టుకొనియున్న రససిందూరమును గ్రహింపవలయును.

హింగుళోత్థరససిందూరము

వ॥ శు॥ ఇంగిలీకము 1 భా, శు॥ గంధకము 1 భా, ఈ రెండింటిని మెత్తగ నూరి కాచకుప్పెయందు పోసి వాలుకాయంత్రమునందు మూడుదినములు క్రమాగ్నులతో వండి సిందూరమును గ్రహింపవలయును.

రసకర్పూరనిర్మాణవిధి

శ్లో॥ శుద్ధసూతసమం కుర్యాత్ప్రత్యేకం గైరికం సుధీః । ఇష్టికాం ఖటికాం తద్వత్స్ఫటికాం సిన్ధుజన్మ చ ॥ 1 ॥ వల్మీకం క్షారలవణం భాణ్డరఞ్జకమృత్తికామ్ । సర్వాణ్యేతాని సంచూర్ణ్య వాససా చాపి శోధయేత్ ॥ 2 ॥ ఏభిశ్చూర్ణైర్యుతం సూతం యావద్యామం విమర్దయేత్ । తచ్చూర్ణసహితం సూతం స్థాలీమధ్యే పరిక్షిపేత్ ॥ 3 ॥ తస్యాః స్థాల్యా ముఖే స్థాలీమపరాం ధారయేత్సమామ్ । సవస్త్రకుట్టితమృదా ముద్రయేదనయోర్ముఖమ్ ॥ 4 ॥ సంశోష్య ముద్రయేద్భూయో భూయః సంశోష్య ముద్రయేత్ । సమ్యగ్విశోష్య ముద్రాం తాం స్థాలీం చుల్ల్యాం విధారయేత్ ॥ 5 ॥ అగ్నిం నిరన్తరం దద్యాద్యావద్దినచతుష్టయమ్ । అఙ్గారోపరి తద్యన్త్రం రక్షేద్యత్నాదహర్నిశమ్ ॥6॥ శనైరుద్ఘాటయేద్యన్త్రమూర్ధ్వస్థాలిగతం రసమ్। కర్పూరవత్సువిమలం గృహ్ణీయాద్గుణవత్తరమ్ ॥7॥ శ్లో॥ తద్దేవకుసుమచన్దనకస్తూరీకుఙ్కుమైర్యుక్తమ్ । ఖాదన్హరతి ఫిరఙ్గం వ్యాధిం సోపద్రవం సపది ॥8॥ విదధాతి వహ్నిదీప్తిం పుష్టిం వీర్యం బలం విపులమ్ । మయరతి రమణీశతకం రసకర్పూరస్య సేవకః సతతమ్ ॥ 9 ॥

అ॥ గైరికము, ఇటుకరాయి, సుద్ద, పటిక, సైంధవలవణము, పుట్టమన్ను, సురేకారము, కుండలకు రంగువేయుమన్ను, వీనిని ప్రత్యేకముగ ఒక్కొక్కభాగము చొప్పున గ్రహించి చూర్ణించి వస్త్రగాలితముచేసి అందు శు॥ పాదరసము 1 భా, చేర్చి ఒకజాము మర్దించి ఒకపాత్రయందు పోసి ఆపాత్రతోసమానమైన పాత్రను పైన బోర్లించి ఈరెండింటియొక్క ముఖమును మట్టిచే పూయబడిన గుడ్డతో చుట్టి చీలచేసి ఎండింపవలయును. మరల చీలచేసి ఎండింపవలయును. ఇట్లు మూడుసారులు చేయవలయును. పిమ్మట ఆ సంపుటమును బొగ్గులపొయ్యిమీద నుంచి నాలుగురోజులు రాత్రింబగళ్లు ఎడతెగకుండ అగ్నియుండునట్లు చేయవలయును. తరువాత ఆ సంపుటమును మెల్లగ విప్పి పైపాత్రకు పట్టినట్టియు కర్పూరమువలె స్వచ్ఛముగనున్నట్టియు శ్రేష్ఠమైన గుణములుకలిగినట్టియు రసకర్పూరమును గ్రహింపవలయును. దానిని లవంగములు, చందనము, కస్తూరి, కుంకుమపువ్వు, వీనితో సేవించినయెడల ఉపద్రవములతోకూడిన ఫిరంగవ్యాధులు (సవాయిమొదలగునవి) వెంటనే నశించును. అగ్నిదీప్తి, శరీరపుష్టి, వీర్యవృద్ధి, బలము, ఇవి కలుగును. చాలమంది స్త్రీలతో రమింపుశక్తి కలవాడగును.

గ్రన్థస్సమాప్తః

ఔషధనామములకర్థము

పేరులయొక్క ఉద్దేశము

ఒకే పేరుగల ఔషధయోగములు కొన్ని యున్నప్పుడు ఆ యోగమునందు వస్తువులు స్వల్పముగ కలిసినచో "లఘు" అనియు, అధికముగ కలిసినచో "మహా" అనియు, బంగారము కలిసినచో "సువర్ణ" లేక "సువర్ణాది" అనియు, మొదలగు పేరులు వ్యవహారజ్ఞానముకొరకై ఏర్పరచబడును. ఒక్కొక్కప్పుడు అనేకయోగములు లేకపోయినను అధికముగువస్తువులు కలియుటచే, బంగారము కలియుటచే, మొదలగు కారణములచే "మహా" "సువర్ణ" మొదలగు పేరులుండును. మరియు వంట కజ్జలీ పుటభేదములు, మందునందు కలియు ముఖ్యవస్తువులు, మందుయొక్క ముఖ్యగుణము, మందుయొక్క వర్ణము, మందుయొక్క స్వభావము మొదలగువాని ననుసరించి మందులయొక్క పేరు లుండును. పేరుచేతనే మందుయొక్క స్వభావము, ముఖ్యగుణము, ముఖ్యముగ కలియు వస్తువు, మొదలగునవి తెలియునట్లుగ మందుల యొక్క పేరులు పెద్దలచే పరికల్పింపబడినవి.

పేజీ

కాంతవల్లభరసము—కోరబడెడి యౌషధములలో ప్రధానమైనది. లేక కాంతము ప్రధానముగ కలది. కావున కాంతవల్లభరసమని చెప్పబడును. 3

రజతలోహరసాయనము— వెండియును లోహమును ఇందు ప్రధానముగ నుండును. కావున రజతలోహరసాయనమని చెప్పబడును. 5

జ్వరగజాంకుశము—జ్వరమనే ఏనుగునకు అంకుశమువంటిది. కావున జ్వరగజాంకుశమని చెప్పబడును. 8

సూచికాముఖరసము— సూదియొక్క కొనచే గ్రహింపదగిన యౌషధము. కావున సూచికాముఖరసమని చెప్పబడును. 9

పంచవక్త్రరసము— సింహముతో సమానమైన పరాక్రమము కలది. కావున పంచవక్త్రరసమని చెప్పబడును. 9

చండభానురసము— తీక్ష్ణమైన సూర్యునితో సమానమైనది. అనగా తీవ్రముగ పనిచేయునది. కావున చండభానురస మనబడును. 10

సంనిపాతభైరవము—సంనిపాతములకు భయమును కలిగించునది. కావున సంనిపాతభైరవమని చెప్పబడును. 10

వైష్ణవరసము—విష్ణువుచే చెప్పబడినది. కావున వైష్ణవరసమని చెప్పబడును. 11

సూచికాభరణరసము—సూదిచే భరింప(గ్రహింప)దగిన యౌషధము. కావున సూచికాభరణరసమని చెప్పబడును. 11

పేజీ

వాతవిధ్వంసనరసము—వాతమును ధ్వంసము (నశింప) చేయునది. కావున వాతవిధ్వంసనరసమని చెప్పబడును. 12

జ్వరగజకేసరిరసము—జ్వరమనెడి ఏనుగునకు సింహమువంటిది. కావున జ్వరగజకేసరి యనబడును. 15

పైత్త్యాంతకము—పైత్య వ్యాధులను నశింపజేయునది. కావున పైత్యాంతక మనబడును. 16

హేమరజతరసాయనము—బంగారమును, వెండియు, కలిసిన యౌషధము. కావున హేమరజతరసాయనమని చెప్పబడును. 16

వాతకుఠారరసము—వాతమునకు గండ్రగొడ్డలివంటిది (నశింప చేయునది). కావున వాతకుఠారరసమని చెప్పబడును. 17

వాతగజాంకుశరసము—వాతమనే గజమునకు అంకుశమువంటిది. అనగా వాతములను నశింపజేయునది. కావున వాతగజాంకుశరస మనబడును. 17

సింహప్రతీపాలనము—సింహముతో సమానమైన పరాక్రమము కలది. కావున సింహప్రతీపాలన మనబడును. 18

వాతరాక్షసము—వాతములనుండి రక్షించునది. కావున వాత రాక్షస మనబడును. 19

మహాలక్ష్మీవిలాసరసము—లక్ష్మీప్రదమైనయౌషధము. కావున లక్ష్మీవిలాస మనబడును. 27

వంగాదియోగము—వంగభస్మ ఆదియందు గల యోగము. కావున వంగాదియోగమని చెప్పబడును. 29

సుధానిధిరసము—అమృతమునకు స్థానమైనది. అనగా అమృత ముతో సమానమైనది. కావున సుధానిధిరసమని చెప్పబడును. 30

మహాతాళేశ్వరరసము— తాళకముకలిసిన యౌషధము. కావున మహాతాళేశ్వరరసమని చెప్పబడును. 30

విద్యాధరరసము— దేవతాభేదములగు విద్యాధరులచేగూడ సేవింపదగినది. కావున విద్యాధరరసమని చెప్పబడును. 31

రసభూపతి—రసౌషధములలో శ్రేష్ఠమైనది. కావున రసభూపతి యనబడును. 32

త్రినేత్రరసము—ఈశ్వరునియొక్క మూడవ నేత్రము ద్రవ్యము లనువలె నిది పరిణామశూలను నశింపజేయును. కావున త్రినేత్రరసమనిచెప్పబడును. 32

పేజీ

స్వచ్ఛందభైరవరసము— రోగములయొక్క స్వాతంత్ర్యము నకు భయమును కలిగించునది. అనగా రోగములను నశింపజేయునది. కావున స్వచ్ఛందభైరవరసమని చెప్పబడును. 33

మహాచంద్రికలారసము— చంద్రునియొక్క కలలవలె చలు వను చేసి పైత్యవ్యాధులు మొదలగు వానిని నశింపచేయునది. కావున చంద్రి కలారసమని చెప్పబడును. 33

శూలగజకేసరిరసము— శూలయనెడు గజమునకు సింహమువం టిది. కావున శూలగజకేసరిరసమని చెప్పబడును. 34

సిందూరభూషణము—చక్కని ఎరుపువర్ణముగల యౌషధము. కావున సిందూరభూషణమని చెప్పబడును. 35

ఆమకుఠారము—ఆమమునకు గండ్రగొడ్డలివంటిది (భేదించునది). కావున ఆమకుఠారమని చెప్పబడును. 37

ఆనందరసము—గ్రహణీవ్యాధులను నశింపచేసి ఆనందమును కలి గించునది. కావున ఆనందరస మనబడును. 37

గ్రహణీవజ్రకవాటరసము— గ్రహణీరోగము నాపుటకు వజ్ర ముతో చేయబడిన తలుపువంటిది. కావున గ్రహణీవజ్రకవాటరసమని చెప్పబడును. 38

ప్రదరరిపురసము—ప్రదరములను నశింపజేయునది. కావున ప్రదర రిపురసమనబడును. 39

మృతసంజీవనీరసము—అతిసారము మొదలగువానిచే చచ్చుటకు సిద్ధముగనున్నవానినికూడ జీవింపచేయునది. కావున మృతసంజీవనీరస మన బడును. 39

లోకనాథరసము—శ్రేష్ఠమైన యౌషధము. కావున లోకనాథ రసమని చెప్పబడును. 43

హృదయబంధురసము—హృదయమునకు మేలును కలుగచేయు నది. కావున హృదయబంధురసమని చెప్పబడును. 43

శూలేభహారిరసము—శూలయనెడి ఏనుగునకు సింహమువంటిది. కావున శూలేభహారిరస మనబడును. 43

సువర్ణభూపతి—బంగారముకలిసిన శ్రేష్ఠమైనయౌషధము. కావున సువర్ణభూపతియని చెప్పబడును. 44

గుంజాగర్భరసము—గురివిందగింజలు కలసినదగుటచే గుంజాగర్భ రసమని చెప్పబడును. 45

పేజీ

రక్తమాహేశ్వరరసము— రక్తమును రక్తపిత్తము మొదలగు వానిని నశింపచేయువానిలో శ్రేష్ఠమైనది. కావున రక్తమాహేశ్వరమని చెప్పబడును. 46

క్షయకుఠారము—క్షయలకు గండ్రగొడ్డలివంటిది. అనగా క్షయలను నశింపచేయునది. కావున క్షయకుఠారమని చెప్పబడును. 48

అశ్మరీకుఠారము—మూలవ్యాధికి గండ్రగొడ్డలివంటిది (ఛేదించునది). కావున అశ్మరీకుఠారమని చెప్పబడును. 50

శుద్ధామృతరసము—అమృతము అనగా తిప్పసత్తు. ఇది విశేషముగ నిందు కలియును. కనుక శుద్ధామృతరస మనబడును. 51

క్షయగజకేసరిరసము—క్షయయనెడి ఏనుగునకు సింహామువంటిది. కావున క్షయగజకేసరియని చెప్పబడును. 51

కీటమర్దరసము—కృములను నశింపజేయునది. కావున కీటమర్దరసమనియు కృమిముద్గరసమనియు చెప్పబడును. 52

స్మృతిసాగరరసము—బుద్ధిని విస్తరింపజేయునది. కావున స్మృతిసాగరరసమని చెప్పబడును. 53

శ్వాసకాసక్షయమత్తగజకేసరిరసము— శ్వాసకాసక్షయలనెడి మదించినగజములకు సింహామువంటిది. కావున శ్వాసకాసక్షయమత్తగజకేసరిరసమని చెప్పబడును. 53

అజీర్ణబడబానలరసము— అజీర్ణమును బడబాగ్నివలె దహింపచేయునది. కావున అజీర్ణబడబానలరసమని చెప్పబడును. 54

ఛర్దిరిపురసము—వాంతిని నశింపజేయునది. కావున ఛర్దిరిపురస మనబడును. 56

అరోచకరిపురసము—నోటి అరోచకమునకు శత్రువు (నశింప జేయునది). కావున అరోచకరిపురసమని చెప్పబడును. 56

త్రిభువనకీర్తిరసము— మూడులోకములయందును ప్రసిద్ధమైనది. కావున త్రిభువనకీర్తిరసమని చెప్పబడును. 56

క్రవ్యాదరసము—భుజించినమాంసమును తినునది(వెంటనే జీర్ణింప జేయునది). లేక మాంసమును భుజించువారలకు హితకరమైనది. అనగా మాంసాహారమునుకూడ వెంటనే జీర్ణింపజేయునది. కావున క్రవ్యాదరసమని చెప్పబడును. 57

శీతాంకుశరసము— శీతజ్వరములకు అంకుశమువంటిది. కావున శీతాంకుశరసమని చెప్పబడును. 61

పేజీ

రక్తపిత్తకులకుఠారరసము — రక్తపిత్తసముదాయములను నశింప జేయునది. కావున రక్తపిత్తకులకుఠారరస మనబడును. 62

కృమికుఠారరసము — కృమివ్యాధులను నశింపజేయునది. కావున కృమికుఠారమని చెప్పబడును. 62

స్వర్ణవంగము (హేమసుందరరసము)—బంగారమువలె నుండునట్టియు వంగసంబంధము కలిగినట్టియు యౌషధము. కావున స్వర్ణవంగమని చెప్పబడును. మరియు బంగారమువలె సుందరముగనుండు నౌషధము. కావున హేమసుందరరసమని కూడ చెప్పబడును. 63

వంగరాజీయము —వంగము ప్రధానముగ కలదగుటచేగాని వంగము కలిసిన యౌషధములలో శ్రేష్ఠమైనదగుటచే గాని వంగరాజీయమని చెప్పబడును. 64

అమృతకలానిధిరసము— అమృతకల అనగా నాభియొక్క భాగము కలిసినది. కావున అమృతకలానిధిరస మనబడును. 65

రసరాట్—రసౌషధములలో శ్రేష్ఠమైనది. కావున రసరాట్ అని చెప్పబడును. 66

అగ్నిముఖరసము—జఠరదీప్తిని చేయునది. కావున అగ్నిముఖరస మనబడును. 66

శంఖోదరరసము— శంఖభస్మ ప్రధానముగ కలది. కావున శంఖోదరరస మనబడును. 67

వంగేశ్వరరసము—వంగగుణ ప్రధానమైనది. కావున వంగేశ్వరరస మనబడును. 67

విష్ణుచక్రరసము—విష్ణుచక్రము రాక్షసులను సంహారించినభంగి నిది సమస్తవ్యాధులను నశింపజేయును. కావున విష్ణుచక్రరసమని చెప్పబడును. 70

అగ్నికుమారరసము—జాఠరాగ్నిని కోమలమైనదానినిగ చేయునది. అనగా వృద్ధిపరచునది. కావున అగ్నికుమారరసమని చెప్పబడును. 71

హుతాశనరసము—భుజించిన అహారమును హుతము చేయునది (జీర్ణింపచేయునది). కావున హుతాశనరసమని చెప్పబడును. 76

జ్వరాంకుశరసము— జ్వరమునకు అంకుశమువంటిది. కావున జ్వరాంకుశరసమని చెప్పబడును. 79

లోకనాథరసము— లోకమునందు శ్రేష్ఠమైన యౌషధము. కావున్న లోకనాథరసమని చెప్పబడును. 81

పేజీ

నవగ్రహి—తొమ్మిది వస్తువులను గ్రహించి తయారు చేయబడునది (తయారు చేయబడినది). కావున నవగ్రహియని చెప్పబడును. లేక పుచ్చుకొనునప్పుడు తొమ్మిది చుట్లు (సారులు) అరగదీసి పుచ్చుకొనదగినది. కావున నవగ్రహియని చెప్పబడును. 86

షడ్గుణము—పాదరసమునకు ఆరురెట్లు గంధకముతో వండబడునది. కావున షడ్గుణ మనబడును. 89

సర్వమేహారిపురసము— సమస్తమేహములను నశింపజేయునది. కావున సర్వమేహారిపురస మనబడును. 89

సువర్ణకల్పామృతము— బంగారము కలిసి అమృతతుల్యముగ నుండునది. కావున సువర్ణకల్పామృత మనబడును. 90

శ్లేష్మవిధ్వంసిరసము—శ్లేష్మములను, శ్లేష్మవ్యాధులను, నశింపజేయును. కావున శ్లేష్మవిధ్వంసి యనబడును. 90

కఫవిధ్వంసినీరసము—కఫమును, కఫవ్యాధులను, నశింపజేయునది. కావున కఫవిధ్వంసిని యనబడును. 91

పూర్ణచంద్రోదయము— పదునారు భాగముల గంధకమును కలిగి యుండుటచే గాని చంద్రోదయమువలె మన్మథోద్రేకమును కలిగించునదగుటచే గాని చంద్రునితో సమానమగు కాంతిని కలిగించునదగుటచేగాని పూర్ణచంద్రోదయమని చెప్పబడునని యందురు. (మన్మథోద్రేకమును కలిగించునది. కావున మకరధ్వజమనికూడ కొన్ని గ్రంథములయందు చెప్పబడినది. కాని పూర్ణచంద్రోదయమునకు మకరధ్వజమనెడి వాడుక ఆంధ్రదేశములో లేదు.) 93

మకరధ్వజము—మకరధ్వజుడనగా మన్మథుడు. మన్మథోద్రేకమును కలిగించునది. కావున మకరధ్వజమని చెప్పబడును. 94

షడ్గుణబలిజారితమకరధ్వజము—ఆరురెట్లు గంధకముతో వండబడినది. కావున షడ్గుణబలిజారితమకరధ్వజమని చెప్పబడును. 96

సిద్ధమకరధ్వజము—సిద్ధులకొరకు చెప్పబడినది. కావున సిద్ధమకరధ్వజమని చెప్పబడును. 96

పంచశరరసము— మన్మథోద్రేకమును కలిగించునది. కావున పంచశరరసమని చెప్పబడును. 98

రాజరసాయనము— రసాయనములలో శ్రేష్ఠమైనది. కావున రాజరసాయనమని చెప్పబడును. 99

మహాకామసంజీవనరసము—అధికమగు కామోద్రేకమును కలిగించునది. కావున మహాకామసంజీవనరసమని చెప్పబడును. 100

పేజీ

పర్పటీరసము—అప్పడమువలె పలచగ తయారగు నౌషధము. కావున పర్పటీరసమని చెప్పబడును. 103

శూలనికృంతకము—శూలలను నశింపచేయునది. కావున శూలనికృంతకమని చెప్పబడును. 104

చంద్రశీతరసము—చంద్రునివలె చలువను చేయునది. కావున చంద్రశీతరసమని చెప్పబడును. 104

ఆమకులాంతకము—ఆమమును నశింపజేయునది. కావున ఆమకులాంతకమని చెప్పబడును. 105

కామవిలాసరసము— మన్మథోద్రేకమును కలిగించునది. కావున కామవిలాసరసమని చెప్పబడును. 106

సూర్యప్రభారసము—సూర్యునితో సమానమైన తీక్ష్ణగుణముకలది. కావున సూర్యప్రభారసమనబడును. 106

బాలసూర్యోదయము—ఉదయించుచున్న బాలసూర్యుని యొక్క వర్ణమువంటి వర్ణముకలది. కావున బాలసూర్యోదయమని చెప్పబడును. 109

కామేశ్వరరసము—కామమును వృద్ధిపరచునది. కావున కామేశ్వరరసమని చెప్పబడును. 114

కృశామృతరసము—కృశించినవారలకు అమృతముతో సమానమైనది. కావున కృశామృతరస మనబడును. 115

సువర్ణలోహరసాయనము—బంగారము, లోహము, ప్రధానముగ కల యౌషధము. కావున సువర్ణలోహరసాయన మనబడును. 116

సూతికారిరసము—సూతికావ్యాధులను నశింపజేయునది. కావున సూతకారిరసమని చెప్పబడు. 116

సువర్ణతిలకరసము—బంగారము భూషణముగాగల యౌషధము. కావున సువర్ణతిలక రసమనబడును. 117

తామ్రలోహరసాయనము—తామ్రము, లోహము, ప్రధానముగ కల యౌషధము. కావున తామ్రలోహరసాయన మనబడును. 118

కాసశ్వాసాంకుశరసము—దగ్గునకును, అయాసమునకును, అంకుశమువంటిది. కావున కాసశ్వాసాంకుశ మనబడును. 118

ఆనందరసము—మేహములను నశింపజేసి ఆనందమును కలిగించునది. కావున ఆనందరస మనబడును. 119

పేజీ

పేజీ

పేజీ

వసంతకుసుమాకరము:—వసంతఋతువునందలిపుష్పములకు స్థానము. అనగా వసంతఋతువునందు పుష్పించు పుష్పములన్నిటియొక్క రసములచే భావనచేయతగినది. కావున వసంతకుసుమాకరమని చెప్పబడును. 198

విషూచీవిధ్వంసకరసము:—విషూచిని (కలరాను) నశింపజేయునది. కావున విషూచీవిధ్వంసకరసమని చెప్పబడును. 212

ఆనందరసము:—క్షయ మొదలగు వ్యాధులను నశింపజేసి సంతోషమును కలిగించునది. కావున ఆనందరసమని చెప్పబడును. 213

కృచ్ఛ్రాంతకరసము:—మూత్రకృచ్ఛ్రమును నశింపజేయునది. కావున కృచ్ఛ్రాంతకరస మనబడును. 215

కర్పూరరసము—హారతికర్పూరముకలిసిన యౌషధము. కావున కర్పూరరస మనబడును. 215

రసదోషారియోగము:—రసదోషములను నశింపజేయు యోగము. కావున రసదోషారియోగమని చెప్పబడును. 216

మధుమేహాంతకరసము—మధుమేహమును నశింపజేయునది. కావున మధుమేహాంతకరస మనబడును. 217

రక్తగుల్మాంతకరసము:—రక్తగుల్మమును అంతమొందించునది. కావున రక్తగుల్మాంతకరసమని చెప్పబడును. 217

మహామేహాంతకరసము—మేహములను నశింపజేయువానిలో గొప్పది. కావున మహామేహాంతకరసమని చెప్పబడును. 218

తామ్రరసాయనము:—తామ్రప్రధానమైన యౌషధము. కావున తామ్రరసాయనమని చెప్పబడును. 223

పాషాణవజ్రరసము—రాళ్ళను (అశ్మరిని) భేదించునది. కావున పాషాణవజ్రరసమని చెప్పబడును. 224

మేహాంతకరసము:—మేహములను నశింపజేయునది. కావున మేహాంతకరసమని చెప్పబడును. 224

జేపాలరసము—నేపాళము ప్రధానముగ కలిసిన యౌషధము. కావున జేపాలరసమని చెప్పబడును. 226

షడ్వర్గసిందూరము:—ఆరువస్తువులు కలిసిన సిందూరౌషధము. కావున షడ్వర్గసిందూర మనబడును. 226

సూతశేఖరరసము—రసౌషధములలో శ్రేష్ఠమైనది. కావున సూతశేఖరరస మనబడును. 227

రామబాణరసము—రామబాణమువలె నమోఘముగ జ్వరములను నశింపజేయునది. కావున రామబాణరస మనబడును. 227

ప్రవాలపంచామృతరసము—ప్రవాలప్రధానమైన ఐదు వస్తువులుకలిసి అమృతముతో సమానమైనది. కావున ప్రవాలపంచామృతరసమని చెప్పబడును. 227

సవాయిసంజీవనీరసము—సవాయివ్యాధికలవారలను రక్షించునది. కావున సవాయిసంజీవనీరసమని చెప్పబడును. 228

రసప్రతాపమార్తాండరసము—తీవ్రమైన సూర్యునితో సమానమైన ప్రతాపము కలది. కావున రసప్రతాపమార్తాండరసమని చెప్పబడును. 228

తరుణార్కము—తరుణసూర్యునితో సమానమైన తీక్ష్ణగుణము కలది. కావున తరుణార్కమని చెప్పబడును. 229

కాసశ్వాసహరరసము—దగ్గును, ఆయాసమును, హరింపజేయునది. కావున కాసశ్వాసహరరసమని చెప్పబడును. 233

నయనామృతము—నేత్రములకు అమృతముతో సమానమైనది. కావున నయనామృతమని చెప్పబడును. 234

బ్రహ్మరంధ్రరసము—బ్రహ్మరంధ్రమునందు ప్రయోగింపదగిన యౌషధము. కావున బ్రహ్మరంధ్రరసమని చెప్పబడును. 237

హృద్రోగచింతామణిరసము—హృద్రోగములకు చింతామణి వంటిది. కావున హృద్రోగచింతామణి యని చెప్పబడును. 388

శీతభంజీరసము—శీతజ్వరములను నశింపజేయునది. కావున శీతభంజీరసమని చెప్పబడును. 239

ప్లీహారిరసము—ప్లీహవ్యాధులకు శత్రువు. కావున ప్లీహారిరసమని చెప్పబడును. 242

పంచాననరసము—రక్తగుల్మములకు సింహమువంటిది. కావున పంచాననరసమని చెప్పబడును. 244

తారకేశ్వరరసము—చంద్రుడువలె చలవను చేయునది. కావున తారకేశ్వరరసమని చెప్పబడును. 245

హేమనాథరసము—బంగారము కలిసిన యౌషధము. కావున హేమనాథరసమని చెప్పబడును. 246

పేజీ

రసమాణిక్యము:—మాణిక్యములవలె మెరయుచుండు నౌషధము. కావున రసమాణిక్యమని చెప్పబడును. 247

కామధేనురసము:— కోరినకోరికలను ఇచ్చునది. అనగా ప్రమేహములను నశింపజేయునది. కావున కామధేనురసమని చెప్పబడును. 248

శ్వేతారిరసము:—శ్వేతకుష్ఠమునకు శత్రువు. కావున శ్వేతారి రసమని చెప్పబడును. 249

మహాతాలకేశ్వరరసము—తాలకము ప్రధానముగాగల యౌషధము. కావున మహాతాలకేశ్వరరసమని చెప్పబడును. 250

కామినీవిద్రావణరసము—స్త్రీలయొక్క మనస్సును కరగించునది. కావున కామినీవిద్రావణరసమని చెప్పబడును. 251

ప్రళయానలరౌద్రరసము— ప్రళయకాలమందలియగ్నితో సమానమైన రౌద్రముకలది. కావున ప్రళయానలరౌద్రరసమని చెప్పబడును. 252

మన్మథాభ్రరసము— మన్మథునితో సమానముగ చేయునది. కావున మన్మథాభ్రరసమని చెప్పబడును. 253

ప్రదరారిరసము—ప్రదరములకు శత్రువు. కావున ప్రదరారి రసమని చెప్పబడును. 254

రజఃప్రవర్తకరసము—ఆర్తవమును సరిగ ప్రవర్తింపజేయునది. కావున రజఃప్రవర్తకరసమని చెప్పబడును. 257

బాలసూర్యోదయము—ఉదయించుచున్న బాలసూర్యునియొక్క వర్ణమువంటి వర్ణము(ఎఱుపు)కలది. కావున బాలసూర్యోదయమని చెప్పబడును. 258

విషమజ్వరాంతకరసము—విషమజ్వరములను నశింపచేయునది. కావున విషమజ్వరాంతకరసమని చెప్పబడును. 259

మృత్యుంజయరసము—మృత్యువును నశింపజేయునది. కావున మృత్యుంజయరసమని చెప్పబడును. 259

మేహగజాంకుశము— మేహములనెడి ఏనుగులకు అంకుశము వంటిది. కావున మేహగజాంకుశమని చెప్పబడును. 262

సువర్ణ,మహా, మొదలగు పేరులు కలుగుటకు కారణములు ప్రారంభమున వివరించి వ్రాయుటచేతను, కొన్నిటికి అర్థములు సరిగ తెలియకపోవుటచేతను, కొన్నిటికి తెలిసియుకూడ ప్రయోజనకారిగ నుండకపోవుటచేతను, అన్ని యోగములయొక్క పేరులకు అర్థమును వ్రాసి చదువరులకు శ్రమను కలిగించలేను. మరియు అంతక, కుఠార, అరి, మొదలగు శబ్దములు చాలసారులు వచ్చుటచే వానికి అర్థమును గ్రహింపగలుగుదురు గదా యని అట్టిశబ్దములు తుదను కల చాలయోగములకు అర్థమును వ్రాయుట మానితిని.

ఔషధవిశేషవివరణము

కాంతవల్లభరసము పేజీ 3

ఇందు శిలాజతు అనగా తెల్లగనుండు కర్పూరశిలాజతుభస్మనే అనేకులు వేయుచున్నారు. కాని గోమూత్రశిలాజతును వేయుట శ్రేష్ఠము. మర్దననిమిత్తము రసము లేవియు చెప్పబడి యుండకపోవుటచే నీటితో మర్దింపవలయును. ఆర్ద్రమాసయని చెప్పబడియున్నను ఇతరౌషధములను వండు గాజుకుప్పెలలో వండుచున్నారు. యోగమునందు చెప్పబడిన భాగములప్రకారముగ వేసిన(నూరిన)ఔషధమును 2,3,4 కుప్పెలయందుంచి వండవచ్చును. పాకవిశేషపరిజ్ఞానము-కడ్డీకి రసగంధకకజ్జలి పట్టుకొనుట మానగనే మణిశిల పచ్చగ పట్టుకొనును. పిమ్మట వెలిగారమును కర్పూరశిలాజతును కలిసి తెల్లగ బూడిద పూసినట్లు పట్టుకొనును. పిమ్మట పాదరసము తెల్లగ పట్టుకొనును. పాదరసము కడ్డీకి పట్టుకొనుట ప్రారంభింపగనే చుట్టను మానక కడ్డీకి గంధకపువాసన కొంచెమైనను లేనంతవరకు వండవలయును, ఒక్కొక్కప్పుడు 5,6 రోజులకే పక్వమగును. విశేషపరిజ్ఞానము—రసము సిందూరించి కొంతభాగము వంటకుప్పెపైభాగమునందు (లోపల) పట్టుకొనును. కొంతభాగము కుప్పెఅడుగుభాగమునందున్న యౌషధముపైన సిందూరించియుండును. వంటకుప్పెను అడుగుభాగమునందున్న యౌషధమును పైభాగమునందు పట్టుకొనియున్న సిందూరమును తీసి ఏకముగ కలిపి నీటితో నూరి కుప్పెలను కట్టవలయును. త్రిఫలారసము, కలబందరసము, మొదలగువానితో నూరి కుప్పెలను కట్టు సాంప్రదాయముకూడ కలదు. గోమూత్రశిలాజతును వేయునెడల వంటయైనపిదప కుప్పెలను కట్టునిమిత్తము నూరునప్పుడు వేయవలయును. తయారైన మందుకుప్పెలు కొంచెము ఎరుపువర్ణముకలసిన నలుపువర్ణమును కలిగియుండి గట్టిగ బరువుగ నుండును.

రజతలోహరసాయనము పేజీ 5

3-వ యోగమునందు తీక్ష్ణ(ఖడ్గ)లోహమని సామాన్యముగ చెప్పబడియున్నను 1,2,4,5-వ యోగములయందు జీవలోహము (లోహరజను) అని చెప్పబడియుండుటచే నీ రజతలోహరసాయనము లన్నిటియందును శుద్ధిచేయబడిన ఖడ్గలోహపురజనునే వేయవలయును. భస్మను వేసినను బాగుగ పనిచేయును. ఈ యోగములయందు (రజతలోహరసాయనములయందు)రజనును వేయవలయునని ప్రత్యేకముగ చెప్పుటకు తగిన కారణము లేదు (తెలియదు). రజనును కలిపి వండిన మందుయొక్క కుప్పెలు మిక్కిలి గట్టిగ నుండును. కొందరు వెండినికూడ రజనుగనే వేసెదరు. కాని భస్మనే వేయుట శ్రేష్ఠము. పాకవిశేషపరిజ్ఞానము—రసగంధకకజ్జలి కడ్డీకి పట్టుకొనుట మానినపిదప రసము కడ్డీకి తెల్లగ పట్టుకొనుటకు ప్రారంభించును. అప్పుడు పక్వమైనట్లు తెలిసికొనవలయును. వీనిలో కొన్నియోగములయందు కొన్నిగుణములు చెప్పబడియుండకపోయినను ప్రతియోగమునందును ఆగుణములన్నియు నున్నవని తెలిసికొనవలయును. ఈ యోగములయందు వ్రాయబడిన గుణములన్నిటియందును ఇది చక్కగ పనిచేయును. వెండి అధికముగ కలిసినది మేహప్రధానమైన వ్యాధులయందును, లోహ మధికముగ

కలిపినది వాతశ్లేష్మప్రధానమైన వ్యాధులయందును, చక్కగ పనిచేయును. ఆయా అనుపానములతో అరగదీసి చంటిపిల్లలకుకలుగు దగ్గు, ఎగరొప్పు, డొక్కలెగర వేయుట, మొదలగువానియందుకూడ వాడెదరు.

సన్నిపాతభైరవి పేజీ 10

ఇందు శు॥ మణిశిల 3 భా, శు॥ వెలిగారము 3 భా, శు॥ ఇంగిలీకము 12 భా, అనెడి అర్థభేదముకూడ కలదు. దీనిని సన్నిపాతజ్వరము మొదలగువానియందు కలిగిన అతిసారములయందును, జలుబు మొదలగువానియందును, కూడ వాడెదరు. జ్వరము, జలుబు, మొదలగువానియందు కలికముగకూడ నుపయోగించెదరు.

వాతవిధ్వంసి పేజీ 12

ఇందు అల్లము అనుస్థలమున జిల్లేడు అనియు, నిమ్మకాయ అను స్థలమున వేప అనియు, అర్థము కలుగునట్లు పాఠభేదములు కలవు. మరియు నేలయుసిరిక మొదలగు మరి కొన్ని రసములతో కూడ మర్దింపవలసినట్లుగ కొన్ని యధికపాఠములు కలవు. దీనిని జ్వరమునందుకలిగిన అతిసారమునందు ఉపయోగించు సాంప్రదాయము కలదు.

వాతగజాంకుశము పేజీ 17

ఇందు కొందరు గంధకమును 8 భాగములుగ వేయుదురు. కాని అట్లు వేయుటకు తగిన అవకాశము కనబడదు. విశేషగుణములు—ఇందు ముషిణిగింజలు కలియుటచే అజీర్ణము, నరములయొక్క బలహీనత, అగ్నిమాంద్యము, గుండెవ్యాధులు, మలబంధము, మొదలగువానినికూడ నశింపజేయును.

మహాలక్ష్మీవిలాసము పేజీ 17

పుటయోగమునందు "ఏతత్సమం వ్యోమరసేన మర్ద్యం" వీనిని సమభాగములుగ త్రికటుకషాయముతో మర్దించి అని పాఠభేదము కలదు. ఈ పాఠము ననుసరించినచో సమానమగు రసభస్మను వేయనవసరములేదు. క్రమవృద్ధిమహాలక్ష్మీవిలాసరసమునందు మామూలుగ నుపయోగించు రససిందూరమును వేసెదరు. కాని ఇంగిలీకమునుండి తీయబడినరసముతో వండబడిన రససిందూరమునే వేయుట శ్రేష్ఠము త్రిఫలాకషాయమును పోసి నూరగనే ఔషధము కొద్దిగ నల్లగ నగును. కుంకుమపువ్వును, కస్తూరిని, బహుస్వల్పముగ అనగా సువర్ణభస్మను 1 తులము చొప్పున గ్రహించినయెడల వానిని ఒక్కొక్క $\frac{1}{4}$ తులము చొప్పున గ్రహింపవలయును. విశేషగుణములు—శుక్లస్రావము, నాడి నీరసముగనుండుట, పొడిదగ్గు, పొడిఆయాసము, శరీరము ఎల్లప్పుడును వేడిగనుండుట, వేడివలన బలహీనముగనుండుట, క్షయ, శ్వేతరక్తప్రదరములు, మొదలగు వేడివలన కలిగిన వ్యాధులయందు అమోఘములగు గుణముల నిచ్చును.

రసభూపతి పేజీ 32

క్షయ దగ్గు ఆయాసము అజీర్ణము తిమ్మిర్లు మొదలగు శ్లేష్మవ్యాధులను, వాతవ్యాధులను, చంటిపిల్లలకుకలుగు జలుబు డొక్కలెగరవేయుట మొదలగు వ్యాధులను, ఇది నశింపజేయును.

స్వచ్ఛందభైరవరసము పేజీ 32

ఈయోగమునందు చెప్పబడకపోయినను దీనిని తమలపాకులరసముతో మర్దించెదరు. విశేషగుణములు—వాంతి, జ్వరము, జలుబు, దగ్గు, అజీర్ణము, అతిసారము, మొదలగు పసిపిల్లలకుకలుగు వ్యాధులయందు ప్రధానముగ వాడెదరు.

సిందూరభూషణము పేజీ 35

దీనిని కోటిపూత, రక్తప్రదరములు, శుక్లనష్టము, మొదలగు ఉష్ణప్రధానమైన వ్యాధులయందుకూడ తరుచు వాడెదరు. లఘుసిందూరభూషణమునుమాత్రము గర్భిణీ స్త్రీలకుకలుగు సమస్తవ్యాధులయందును వాడెదరు.

స్వర్ణమాల్యవసంతము పేజీ 40

ఇందు వెన్నను మిక్కిలిస్వల్పముగనే వేసి మర్దింపవలయును. వెన్నను అధికముగ వేసినచో మందునందలి చమురు ఆరక వుప్పెలు సరిగ కానేరవు. మిగిలిన మూడు యోగములయందు వెన్నయని సామాన్యముగ చెప్పబడియున్నను పచ్చిపాలను చిలకగ వచ్చిన వెన్ననే గ్రహించుట శ్రేష్ఠము.

తాలకభస్మయోగము పేజీ 47

తాళకమును ముక్కగ నుంచుటకంటె ఉత్తరేణాకుపసరుతో నూరి బిళ్ళచేసి యుంచుట శ్రేష్ఠము. ఉత్తరేణిబూడిదను కుండయందు 5-6 అంగుళములయెత్తున పోసి పైన తాళకమునుంచి పైన మరల 4-5 అంగుళముల యెత్తున ఉత్తరేణిబూడిదను పోయవలయును. కొందరు కుండపైన మూకుడునుబోర్లించి సంధిబంధనమును చేసెదరు.

కీటమర్దరసము పేజీ 52

కృములను, కృములవలన కలిగిన వ్యాధులను, నశింపజేయుననియు జాఠరదీప్తిని మూడురోజులలో కలుగజేయుననియు గ్రంథాంతరములయందు చెప్పబడినది.

క్రవ్యాదరసము పేజీ 57

తామ్రభస్మ 1 పలము, లోహభస్మ 1 ప, అనియు తామ్రభస్మ $\frac{1}{4}$ ప, లోహభస్మ $\frac{1}{4}$ ప, అనియు మొదటి క్రవ్యాదరసమునందు పాఠభేదములు కలవు. ఈ భాగముల ననుసరించి వెలిగారము మొదలగువానియొక్క భాగములను మార్చుకొనవలయును. "తదర్ధపఞ్చలవణైః" (వెలిగారమునకు సగముభాగము పంచలవణములు) అని యోగాంతరమునందు కలదు. శ్లో॥ విశ్వాహిఙ్గుబిడైస్సార్ధం క్రవ్యాదో భక్షితో రసః। గుల్మానశేషాన్ ప్లీహానం విద్రధీనపి నాశయేత్॥ శుంఠి, ఇంగువ, బిడాలవణము, వీనితో క్రవ్యాదరసమును సేవించినయెడల సమస్తగుల్మములును, ప్లీహవ్యాధులును, విద్రధులును, నశించును. అనియుకూడ గ్రంథాంతరమునందు కలదు. ఈక్రవ్యాదరసములలో కొన్నిటియందు, తయారైన పిదప ఎండించి నూరి సీసాయందుంచవలయునని చెప్పబడియున్నను తడిగ ముద్దగనే యుంచెదరు.

స్వర్ణవంగము పేజీ 63

మొదట వంగమును కరగించి పొయ్యిమీదనుండిదింపి వెంటనే యందు పాదరస

మును పోసి వెంటనే మఱియొక పాత్రియందు పోయవలయును. కొద్దికాలమునకు (వెంటనే) బిళ్లవలె నగును. దానిని ఖల్వమందుంచి నలియగొట్టినచో తొందరగనే ముక్కలుగ విరుగును. దీనిని మెత్తగనూరి పిదప గంధకమును వేసి నూరి కలుబందరసముతో మర్దించి తుదకు నవాసారమును వేసి మరల కలుబందరసముతోడనే మర్దింపవలయును. నవాసారమును వేసినపిదప కలుబందరసమును మిక్కిలిస్వల్పముగనే వేయుచు మర్దింపవలయును. కలుబందరసము అధికమైనచో మందంతయు మిక్కిలి పలచనై చాలదినములవరకు గట్టిపడదు. వంగమును పలచనిరేకులుగ చేయించి చిన్న చిన్నముక్కలుగ కత్తిరించి పాదరసమునందు వేసి నూరినను పాదరసమునందు కలిసిపోవును. పిదప గంధకమునుచేర్చుట మొదలగువానిని చేయవచ్చును. పాకవిశేషపరిజ్ఞానము—పదేసితులములచొప్పున వేసి యొక్కకుప్పెయందు వండినచో సుమారు 15-30 గంటలు వండవలయును. మందు ఉడుకునప్పుడు కడ్డీవేసినయెడల మొదట కొద్దిగ నల్లగ పట్టుకొనును. క్రిమముగ బంగారపువర్ణముగ పట్టుకొనును. అప్పుడు పూర్తిగపక్వమైనట్లు తెలిసికొనవలయును. మరియు మొదట కడ్డీవేసినప్పుడు నవాసారము తెల్లనిజిగురుగ పట్టుకొనును. పాకమువచ్చునప్పటికి క్రిమముగ పట్టుకొనుట తగ్గును. మరియు మందునందువేసిన కడ్డీకి గంధకపువాసన లేకుండ నుండవలయును. ఇదియు పాకలక్షణమే. దీనికి కుప్పెయొక్క మూతియందు సిందూరముండదు. మందు అడుగుననే యుండును. బంగారపు వర్ణమును కలిగియుండును. పదితులములచొప్పున వేసినప్పుడు తయారైనమందు సుమారు 12-15 తులము లుండును. మందు మిక్కిలి చులకనగ నుండును. దీనిని కుప్పెలుకట్టరు. దీనిని నూరి నిలవయుంచి వండినచో పాకము సరిగ రానేరదు. ఈమందును ఎట్టిసీసాలయందైనను (మట్టిపూసినగుడ్డలు చుట్టియే) వండెదరు. మరియు మట్టిమూకుళ్ళయందుంచి సంధిబంధనముచేసి యీసంపుటమును పొయ్యిమీదబెట్టి వండెదరు. ఇట్లుచేయునప్పుడు పైమూకుడునకు మధ్యయందు సన్నని రంధ్రిమును పొడిచి యీరంధ్రిమునుండి కడ్డీని వేయుచు పాకమును చూచుచుండవలయును. కాచకుప్పెయందు వండినమందే చక్కనివర్ణమును కలిగియుండును. దీనియందు వండినను మందునకు పైభాగమున కొంత మిగిలి నల్లగ నున్నయెడల దానిని తీసివేసి శుభ్రిమైనదానినే గ్రిహింపవలయును. విశేషగుణములు— సెగవ్యాధులయందుకూడ ప్రిధానముగ నిచ్చెదరు.

రసరాట్ పేజీ 66

ఇందు వస్తువుల నన్నిటిని సమభాగములుగ గ్రిహింపవలయుననికూడ కొందరి మతము కలదు. దీనిని మూకుళ్ళయందుంచి బాగుగ సంధిబంధనము చేసి గంధకము నశించునట్లు పుటమును వేయవలయును. లేక పొయ్యిమీదనుంచి మంట వేయవలయును. విశేషగుణములు:— నంజు, తిమ్మెర్లు, దగ్గు, మొదలగువ్యాధులయందు వాడవచ్చును. చంటిపిల్లలకుకలుగు దగ్గు, ఎగరొప్పు, జలుబు, డొక్కలెగురవేయుట, మొదలగు శ్లేష్మవ్యాధులయందు ప్రిధానముగ వాడెదరు.

సూర్యావర్తి పేజీ 73

లఘుసూర్యావర్తి:—పమిడిపత్తిగింజలను కొద్దిగ వేయించి బట్టయందు మూట

గ కట్టి సామాన్యము నలియగొట్టి తీసి యీగింజలను విదల్చినయెడల నందలి పప్పు క్రిందపడును. గింజలలో నింకను పప్పు మిగిలియున్నట్లు తోచినయెడల మరల బట్టలో కట్టి మరల నలియకొట్టి విదల్పవలయును. గింజలను హెచ్చుగ (ఎఱ్ఱగగాని దోరగగాని) వేయించినయెడల పప్పు నల్లగ మాడిపోవును. కాన గింజలకు బాగుగవేడితగల (కలుగ) గనే వేగినట్లు గుర్తింపవలయును. 4 తులములగింజలకు 1 తులముపప్పు దిగును. కాకి దొండ యనగా కొద్దిగ పొడుగుగనుండు కాయలు కలదానిని గాక గుండ్రిముగ నుండు కాయలు కలదానిని గ్రిహింపవలయును. వీనివిత్తులు బీరవిత్తులవలె నుండును. బజారులో దొరకును. ఈవిత్తులపై పెంకును తీసివేసి లోనిపప్పును తీసికొనవలయును. ఈ విత్తులను అడ్డముగ గోడుగ నుంచి పైన మెల్లగ కొట్టినచో పైపెంకు త్వరలో నేకముగ నూడిపోయి లోనిపప్పు త్వరలో బయటికితీసికొనుటకు బాగుగ వీలుగనుండును. తులము గింజలనుండి $\frac{1}{2}$ తులము పప్పు వచ్చును. ముత్యభస్మ అని చెప్పబడియున్నను కొందరు ముత్యపుచిప్పలభస్మనే వేయుదురు. చముగుకల పప్పులు కలియుటచే కుప్పెలు త్వరలో నారవు. విశేషగుణములు:— లఘుసూర్యావర్తి చలవను చేయునది. కావున నోటిపూత మొదలగు ఉడుకుతోకూడిన పైత్యవ్యాధులయందు చక్కగ పనిచేయును. దీనిని గర్భిణీస్త్రీలకు కలుగు పైత్యవ్యాధులన్నిటియందును ఉపయోగించెదరు.

సువర్ణసూర్యావర్తి:—కొందరు దీనియందు కేవలము బంగారమునే వేయుదురు. కాని భస్మనువేయుట శ్రేష్ఠము. ఇందు టంకణము 2 భా, అనిపాఠభేదము కలదు. కస్తూరిని తుదకు కలిపి నూరవలయును. లవంగములకషాయముతో నధికముగ మర్దించినయెడల మందు నల్లగ నగును. ఇది ఉడుకుతోకూడిన పైత్యవ్యాధులయందుకంటె వాతముతోకూడిన పైత్యవ్యాధులయందు అమోఘముగ పనిచేయును. దీనికి సువర్ణసూర్యావర్తి, సువర్ణగురుసూర్యావర్తి, గురుసూర్యావర్తి, మహాసూర్యావర్తి, అనెడి పేరులు కలవు.

వంటసువర్ణసూర్యావర్తి:— రాగిపాత్రియని చెప్పబడియున్నను కాచకుప్పెలయందుకూడ వండెదరు. ఇందు బంగారుభస్మను తులముచొప్పున గ్రిహించినయెడల కస్తూరిని అగతులముగాని పావుతులముగాని వేయవలయును. పచ్చకర్పూరమును ఒక తులము వేయవలయును. పైత్యవ్యాధులయందు చక్కగ పనిచేయును.

హుతాశనరసము పేజీ 77

దీనిని కొందరు గుంటగలగరసముతో మర్దించెదరు. దీనిని శూల, పరిణామశూల, మొదలగువానియందుకూడ నియ్యవచ్చును.

శీతాంశురసము పేజీ 78

కొందరు త్రికటుచూర్ణమును 4 భాగములుగను, కొందరు శుంఠిని 2 భా, పిప్పళ్ళు 2 భా, మిరియా - 2 భా, ఇటులను గ్రిహించెదరు. కాని అట్లుచేయుటకు సరియైన ఆధారము కనబడదు. దీనిని కొందరు వేపచెక్కరసముతోడను, కొందరు నిమ్మకాయరసముతోడను, కొందరు రెండింటియొక్క రసములతోడను, మర్దించెదరు.

"జమ్మ" అని గాని "నిమ్మా" అని గాని పాఠభేద మున్నప్పుడే నిమ్మకాయరసముతో మర్దింపవలెను. కాని "నిమ్బ" అనెడి పాఠ మున్నప్పుడు వేపచెక్కరసముతోడనే మర్దింపవలయును. విశేష గుణములు:— దీనిని జలుబు, శిరోభారము, తలనొప్పి, జలుబుజ్వరము, మొదలగువానియందు నేత్రములలో కలికముగ వేయుదురు. శీతపైత్య జ్వరములయందు దీనిని, ఆనందభైరవిని, కలిపి మాత్రలుగట్టి అల్లపురసముతో నుపయోగించెదరు. తేలుకాటు మొదలగువానికికూడ నుపయోగించెదరు.

లోకనాథరసము పేజీ 81

మహాలోకనాథరసమునందు వ్యాధిభేదము ననుసరించి అనుపానములును, పథ్యమును, చెప్పబడినవి. కాని గ్రంథవిస్తరభీతిచే వానిని వ్రాయలేదు.

ఆనందభైరవరసము పేజీ 84

మొదటి యోగమునందు కేవలము అల్లపురసముతోనే మర్దన చెప్పబడియున్నను నిమ్మకాయరసముతో కూడ మర్దించుట సాంప్రదాయసిద్ధమైనది. మొదటియోగమును చతురానందభైరవియనియు, రెండవయోగమును మస్త్యానందభైరవియనియు, మూడవయోగమును పంచానందభైరవియనియు, కొందరు వ్యవహరించెదరు. ఆనందభైరవిని నాలుకయందుంచి చప్పరించినచో నాలుకయందు చిమచిమకలిగి నాలుకలాగుచున్నట్లుండకూడదనియు అవి తగ్గునరకు మర్దింపవలయుననియు చెప్పెదరు. దీర్ఘకాలము మర్దించుట శ్రేష్ఠమే కావచ్చును. కాని నాభి, పిప్పళ్లు, మొదలగునవి కలిసిన ఏమందును చప్పరించినను చిమచిమ మొదలగునవి కలుగవచ్చును. కాన చిమచిమ మొదలగునవి తగ్గునరకు మర్దింపవలయుననియు అట్టిమందే శ్రేష్ఠమనియు చెప్పుటకు తగినయవకాశము లేదు. వైద్యోపారములగు మందులను చప్పరించు స్వభావముండుటచే దీనిని చప్పరించునప్పుడు అట్టిబాధలు లేకుండునట్లుండవలయునని కొందరట్లు చెప్పియుండవచ్చును.

నవగ్రహి పేజీ 86

కొందరు "గౌరీశిలా" యనునప్పుడు గౌరీపాషాణము, తెల్లపాషాణము, అనెడి అర్థమును పరికల్పించి పదివస్తువులను వేయుచున్నారు. వారిమతమునందు, "నవఖల్వ మధ్యే" యనునప్పుడు క్రొత్త (మంచి) ఖల్వమునందు అని యర్థము. పాకవిశేషపరిజ్ఞానము:— రసగంధకకజ్జలి కడ్డీకి నల్లగ పట్టుకొనుట మానగనే కడ్డీ కొద్దిగ పచ్చగనగును. అప్పుడు ఔషధము పక్వమైనట్లు అనుకొని వెంటనే మంటను తీసివేయవలెను. ఔషధమంతయు కలిసి పక్వమై వంటకుప్పెయడుగుభాగమునందు గడ్డకట్టి యుండును. బాగుగ నూరి కుప్పెలు కట్టవలయును. ఈ కుప్పెలు శీతాంశురసముకంటె కొంచెము తక్కువగనున్న పచ్చనిరంగును కలిగియుండును. విశేషగుణములు:— దీనిని సేవించుటచే శ్లేష్మవ్యాధులు, దోషజ్వరములు, సన్నిపాతజ్వరములు, విషమజ్వరములు, సవాయి వ్యాధులు, కుష్ఠములు, సూతికావ్యాధులు, మొదలగునవి నశించును. విశేషపరిజ్ఞానము:— పాషాణము మొదలగు తీక్ష్ణద్రవ్యములు కలియుటచే స్వల్పపరిమాణముగను కఠినపథ్యముతోడను నియ్యవలయును. కొందరు పాదరసమును, గంధకమును,

ప్రత్యేకముగ అన్నివస్తువులను సమానముగ వేయుదురు. అట్లు చేసినయెడల సిందూర మధికముగ నేర్పడును. అందుచే మందుకుప్పెలు ఎఱ్ఱగ నుండును. ఇట్లు చేయబడిన యౌషధము తీవ్రముగ పనిచేయక సౌమ్యముగ పనిచేయును.

లక్ష్మీవిలాసము పేజీ 86

పాదరసము, గంధకము, మణిశిల, తాళకము, మొదలగునవి కలిసిన ఇంకొకవిధమగు లక్ష్మీవిలాసము కలదని కొందరు చెప్పెదరు.

కస్తూరిమాత్రలు పేజీ 87

వీనిని ఆవాలకంటె పెద్దవిగను పెసరగింజలకంటె చిన్నవిగను చేయవలయును. ఇవి. వీనియందుపడు కస్తూరియొక్క పరిమాణముననుసరించి అనగా మొత్తముమందులో కస్తూరి ఎన్నవవంతు కలిసినదో దానినిబట్టి గుణముల నిచ్చును. కస్తూరి అధికముగ కలుపబడినవిగాని వాతరాక్షసము మొదలగునవి చేర్చబడినవిగాని సూతికావాతము, దోషజ్వరము, మొదలగువానిని నశింపజేయును. కస్తూరి తక్కువగ కలుపబడినవానిని చంటిపిల్లలకుకలుగు జలుబు మొదలగువానియందు సామాన్యముగ వాడవలయును.

షడ్గుణము పేజీ 89

పాదరసమునకు సమానమగు గంధకమును చేర్చుచు ఆరుసార్లు వండుపద్ధతియు, రెండురెట్ల గంధకమును చేర్చుచు మూడుసార్లు వండుపద్ధతియు, మూడురెట్ల గంధకమును చేర్చుచు రెండుసార్లు వండుపద్ధతియు, ఆరురెట్లగంధకమును ఒకేసారి చేర్చి ఒకేసారి వండుపద్ధతియు, కలవు. ఎన్నిసారులు వండెదరో అన్నిరెట్లు అధికముగ గుణము లుండునని చెప్పెదరు. ఒకేసారి వండవలచినను అన్నిరెట్ల గంధకమును నొకేసారి వేయక ఒకభాగమును వేసి బాగుగ నూరుచు మరల ఇంకొకభాగమును వేయుచుండవలయును. ఒకేసారి వేసినయెడల గంధకము పాదరసముతో సరిగ కలియదు. వండవలసిన వంటల ననుసరించి మొదటివంటలయందు లేతపాకములుగ నుండగనే దించుచుండవలయును. లేనిచో తుదకు ముదురువంటు యగును. విశేషగుణములు:— ఇది ఆరురెట్లగంధకముతో వండబడినదిగావున చక్కగ రక్తశుద్ధిని చేయును. జీర్ణించినసవాయివ్యాధులను నశింపచేయును. గంధకముసమానముగ చేర్చబడినది రోగములను నశింపచేయుననియు, రెండురెట్లుగంధకము చేర్చబడినది రాజయక్ష్మను నశింపచేయుననియు, మూడురెట్లు చేర్చబడినది అధికముగుమన్మథోద్రేకముకలవానిగ చేయుననియు, నాలుగురెట్లుచేర్చబడినది తేజోవంతునిగను సర్వశాస్త్రప్రావీణ్యముకలవానిగను చేయుననియు, అయిదురెట్లు చేర్చబడినది సిద్ధునిగ చేయుననియు, ఆరురెట్లుచేర్చబడినది మృత్యువును నశింపజేయుననియు, యోగరత్నాకరమునందు చెప్పబడినది.

సువర్ణాదిలేపము పేజీ 90

ఈ లేపనమును శరీరమునకు చేయవలయునో నాలుకకు చేయవలయునో స్పష్టముగ చెప్పలేదు. కాని సంనిపాతజ్వరములయందు పగడము, ముత్యము, రుద్రాక్ష, మొదలగువానిని చనుపాలతోగాని నీటితోగాని అరగతీసి నాలుకకు పూసి బంగారపు రేకుతో గీయు సాంప్రదాయము కలదు.

పూర్ణచంద్రోదయము పేజీ 93

ఇందు స్వర్ణదలమని స్పష్టముగ చెప్పుటచే పలచగ రేకులుగగాని చుట్టలుగగాని యుండు కుందనమునే వేయవలయును. కేవలకుందనమును వేసినయెడల అడుగున మిగిలియున్న దీనిని మరల కరిగించినయెడల ముద్దగ బంగారమగును. కావున సరిగ నిది జీర్ణమై సరియైన గుణములను కలిగింపదు. కాబట్టి సువర్ణభస్మనే వేయవలయునని కొందరు చెప్పెదరు. కుందనమును వేయునెడల దానిని మొదట పాదరసములో 4, 5 రోజులు బాగుగ నూరి పిదప గంధకమును చేర్చి నూరవలయును. "మేము చేసినయెడల బంగారము పైకి ఎక్కి సిందూరములో కలియును" అని కొందరు చెప్పెదరు. కాని నమ్మతగిన విషయముగ కనపడదు. పాదరసమునందు బంగారమును ఆరుమాసము లుంచి నూరినచో బంగారము పైకి ఎక్కునని చెప్పెదరు. అట్లుచేయగా కార్యసిద్ధి కలుగలేదు. "ఫలానిరసముతో మర్దించినచో పైకి ఎక్కును" అని చాలమంది అనేకరసములను చెప్పిరి. కాని మాకు నమ్మకముగ చెప్పిన కొంతమందియొక్క మాటలను విని చెమ్మతీగ, ఉత్తరేణు, మొదలగువానియొక్క రసములతో వారుచెప్పిన విధముననే నూరి వండితిమి. కాని ఎంతమాత్రము పైకి ఎక్కలేదు. రసమునకు అష్టాదశసంస్కారములు చేసినచో పైకి ఎక్కునని కొందరు చెప్పెదరు. అది ఎంతవరకు నిజమో తెలియదు. "ఇట్లు మేము చేసితిమి. పైకి ఎక్కినది" అని ఎవరును ధైర్యముగ చెప్పలేదు. బంగారము కలిసిన ఇతర వంటౌషధములును, ఇతరలోహములుకలిసిన లోహరసాయనము మొదలగునవియు, కలవు. లోహము పైకి ఎక్కునా ? బంగారము పైకి ఎక్కునా ? అనెడి విచక్షణలను వానిలో మాని కేవలపూర్ణచంద్రోదయమునొద్దనే బంగారము ఎక్కుట విషయమై ఆలోచన కలుగుటకు కారణము తెలియదు. "అడుగున నున్న బంగారము జీర్ణము కాదు. దానితో కలిసియుండుటచే సిందూరమునందు బంగారుగుణము కొంత సంక్రమించును. కావున అడుగుననున్న బంగారమును తీసికొని కేవలసిందూరమునే వాడవలయును" అని కొందరు చెప్పెదరు. కాని అడుగున భస్మరూపకముగ నున్న బంగారమును కూడ కలుపుటయే సాంప్రదాయము. కుందనమును మాని భస్మను వేసినయెడల ఎట్టిసందేహమును లేదు. అనుపానద్రవ్యములను కలుపువిషయమై అర్థము 2,3 విధములుగ స్ఫురించుచున్నది. అనేకమంది అనేకవిధములుగ కలుపుకొనుచున్నారు. కస్తూరియొక్కయు పచ్చకర్పూరముయొక్కయు భాగముల ననుసరించి వేడిచేయుట, మందముచేయుట, మొదలగు లక్షణము లొక్కొక్కప్పుడు కలుగుచున్నవి. అర్థభేదములును, వేసికొనువిధానములును, గుణములును, గ్రంథవిస్తరభీతిచే వ్రాయలేదు. అనుభవమునుమాత్రము వ్రాయుచున్నాను. పైనున్న సిందూరమును అడుగుననున్న బంగారమును పూర్తిగ గ్రహించి జాజికాయలు, పిప్పళ్ళు, లవంగములు, వీనిని ప్రత్యేకముగ మొదటవేసినబంగారమునకు సమానముగను, పచ్చకర్పూరమును సగముగను, కస్తూరిని పదునారవవంతుగను, గ్రహించి అనగా సిందూరమును బంగారమును కలిసిన మందు ఒకతులమైనయెడల జాజికాయలు మొదలగు మూడింటిని వేడయొత్తుచొప్పునను, పచ్చకర్పూరమును అణాఎత్తుగను, కస్తూరిని అరకాని(సుమారు ¼ చిన్నము) చొప్పునను, కలుపవలయును. మందముచేయుననెడి

భావముతో పచ్చకర్పూరమును శాస్త్రవిహితమగు భాగములో సగము తగ్గించడమైనది. అనుపానవస్తువులను కలిపినపిదప మొదటిరసములతో మర్దింపక పన్నీరుతో మర్దించు సాంప్రదాయము కలదు.

మొదటియోగమునకు పూర్ణచంద్రోదయమనియు, మూడవయోగమునకు మకరధ్వజమనియు, నాల్గవయోగమునకు మకరధ్వజము లేక షడ్గుణబలిజారితమకరధ్వజమనియు, అయిదవయోగమునకు సిద్ధమకరధ్వజమనియు, వాడుకకలదు. ఈనాలిగింటికిని రసము, గంధకము, బంగారము, వీనియొక్కయు వంతులయొక్కయు భేదముల ననుసరించియే భేదము కాని యితరభేదము లేదు. కాని బంగారము మొదలగువానియొక్క ఆధిక్యమునుబట్టి గుణాధిక్యమునందు భేద ముండును.

మకరధ్వజమునందుకూడ అనుపానవిషయమై అర్థభేదములును, సాంప్రదాయభేదములును, కలవు. పూర్ణచంద్రోదయమునందువలెనే చూచుకొనుడు.

షడ్గుణబలిజారితమకరధ్వజము మొదలగువానియందు అనుపానవస్తువులు చెప్పబడకపోయినను తగువిధమున కలుపుకొనవచ్చును.

మకరధ్వజమునందు మిరియాలు అని చెప్పబడియున్నది. పూర్ణచంద్రోదయమునందు పిప్పళ్లను వేయుచున్నారు. ఇందు "త్ర్యూషణ" (త్రికటుకములు) అని పాఠభేదములు కలవు. ఇటువంటి అనేకవిషయములు విమర్శింపదగినవి కలవు. కాని గ్రంథవిస్తరభీతిచే ఏమియు విమర్శింపలేదు.

సిద్ధమకరధ్వజమునకు కొన్నిగ్రంథములయందు పాఠభేదము కొద్దిగ కలదు. మరియు రెండురెట్లు గంధకమును చేర్చుచు మూడుసార్లు వండవలయుననికూడ స్పష్టముగ కలదు.

సూతికామాత్రలు పేజీ 99

వీనిని పెసరగింజలకంటె పెద్దవిగను కందిగింజలకంటె చిన్నవిగను చేయవలయును. ఈమూడువిధానములలో క్రమముగ నొకదానికంటె నింకొకటి అధికగుణము కలదిగ నుండును. ఈమాత్రలను ప్రసవమైనరోజు మొదలుకొని మూడురోజులవరకు ప్రతిసాయంకాలము ఒక్కొకమాత్రగను, పథ్యమునిచ్చురోజునను స్నానముచేయించు రోజునను ఉదయమున ఒక్కొకమాత్రగను, ఇచ్చునట్టి సాంప్రదాయము కలదు. అట్లు చేసినచో ఏవ్యాధియు చేరదని పెద్దలయభిప్రాయము. ఏవ్యాధియైనను కలిగినయెడల తగిన అనుపానముతో తగినన్ని మాత్రల నియ్యవలయును.

మహాకామసంజీవనరసము పేజీ 100

ఈయోగము చాలబాగుగ పనిచేయునని విని దీనినిమిత్తము చాల ప్రయత్నించితిమనియు, ఈప్రకారముచేసి యుపయోగింపగ చాలబాగుగ పనిచేసినదనియు, శుక్లనష్టము దగ్గు శ్వేతరక్తప్రదరములు మొదలగువానిమీదకూడ చాలబాగుగ పనిచేసినదనియు, అనేకులు చెప్పిరి.

పర్పటీరసము పేజీ 102

పేడను వెడల్పుగ నుండు కుండుగ కట్టి దానిపైన లేతయరటాకువేసి కరగించిన మందును దానియందుపోసి పైన మరల లేతయరటాకును కప్పియుంచినచో

కొద్దికాలమునకే గట్టిపడి పలచగ అప్పడములైనగును. దీనిని నూరి జాగ్రత్తచేయవలయును. తొలుత గంధకమును కరగించి యందు మిగిలినవస్తువులను వేసి కలిసినపిదప అరటాకునందు పోయవలెనని శ్లోకములో చెప్పబడియున్నది. కాని అన్నిటిని కలిపి నూరినపిదపనే కరగించి పోయుట సాంప్రదాయము. బంగాళాదేశస్థులు పర్పటీరసములను గ్రహణీరోగము మొదలగువానియందు తరుచుగ నుపయోగించెదరు.

బాలసూర్యోదయము పేజీ 108

వీనిలో కజ్జల్యౌషధము లేర్పడ నుండకపోయినను బాలసూర్యోదయమని పేరు పెట్టుటకు తగినకారణము కనబడదు. కజ్జలీబాలసూర్యోదయములయందు ఆరూఢశబ్దమునకు ఇంగువ అనియు. గవ్యలభస్మ అనియు. అర్థభేదములు కలవు. బాలసూర్యోదయములను జీర్ణజ్వరములు, ఉడుకులు, శ్వేతరక్తప్రదరములు, మొదలగువానియందు ప్రధానముగ వాడెదరు.

వసంతకుసుమాకరము పేజీ 198

బసవరాజీయము మొదలగు కొన్నిగ్రంథములయందు కొద్దిపుష్పములచేతనే భావన చెప్పబడియున్నను "వసంతఋతువునందలి పుష్పములన్నిటిచే భావనచేయదగినది" అనెడి వసంతకుసుమాకరశబ్దముయొక్క అర్థమునసరించియు. 'శతపత్రరసైనైవ' అనుచోట "శతపుష్పరసైనైవ" (అనేకపుష్పములయొక్క రసముతో) అనెడి పాఠభేదముండుటచేతను, కొన్నియోగములయందు "అనేకపుష్పజాత్యా చ" (అనేకపుష్పములతో) అనెడి పాఠముండుటచేతను, ఈవసంతకుసుమాకరమును అనేకవిధములగు (అనుకూలములైన) పుష్పములయొక్క రసములతో భావనచేయవలయును. మరియు నిందు "వాసానేత్రగణేన చ" అనెడి పాఠభేదము కలదనియు వాసానేత్రగణమని పుష్పములధికముగకల గణమొకటి కలదనియు అద్రవ్యరసములన్నిటితో భావనచేయవలయుననియు కొందరు చెప్పెదరు. శాస్త్రమునందు ఆయా రసములతో కేవలభావనలే చెప్పబడియున్నను భావనచేయుచు మర్దనకూడ చేయుట సాంప్రదాయసిద్ధమై యున్నది. గంధకసంయోగము లేనిచో పాదరసము ఇతరద్రవ్యములతో సరిగ సమ్మేళనము కానేరదు. కావున నిందలి సూతశబ్దముచే రసభస్మను గ్రహింపవలసియున్నది. ఇందు రసభస్మను వేసినచో వేడినిచేయును గావున శ్లో॥ బాలసూర్యోదయే తద్వద్వసంతకుసుమాకరే । సూతశబ్దప్రయోగేణ రససిందూరమానయేత్ ॥ అనెడి సాంప్రదాయశ్లోకమునసరించి రసభస్మకు బదులుగ రససిందూరమును వేయుదురు. రససిందూరముకంటె షడ్గుణము గుణవత్తరమైనదగుటచే కొందరు షడ్గుణమునే వేయుదురు. రసము యోగవాహి (ఏవస్తువులతో కలియునో యావస్తులయొక్క గుణములనే వృద్ధిపరచును) అనెడి శక్తి కలది గావున సూతశబ్దముచే రసభస్మనే గ్రహింపవచ్చునని కొందరుపెద్దలు చెప్పుదురు. రసభస్మను వేసిన యౌషధము స్వల్పమగు నలుపువర్ణమును, రససిందూరమునుగాని షడ్గుణమునుగాని వేసిన యౌషధము బహుస్వల్పమగు ఎరుపువర్ణమును గలిగియుండును. ఈయౌషధముయొక్క మధ్యయందు సెనగగింజలనుంచినచో తడిసి మొలకలనెత్తవలయునని

చెప్పెదరు. అనగా ఎప్పుడును పచ్చిగ (తడిగ) నుండవలెనని భావము. సమస్తమగు పుష్పములయొక్క రసములతోడను భావనను మర్దనను చేయుటచేతనే యిట్లుండును. ఈ యుద్దేశము ననుసరించియే యీ విషయము చెప్పబడుచున్నది. పుష్పములయందు తేనె కలదు. తేనెకలిసి మర్దింపబడినమందు ఆరక పచ్చిగనే యుండును. దీనిని కస్తూరితో భావనచేయవలె ననగా కస్తూరిని నీటిలో కలిపి ఆద్రవముతో భావనచేయవలయును. ఇందు కస్తూరి సువాసననిమిత్తమే చెప్పబడినది. కాని గుణమును ప్రధానముగ నెంచి చెప్పబడలేదు. కాన కస్తూరియొక్క పరిమాణము సామాన్యముగ చెప్పబడియున్నను భాగమనునప్పుడు తులమును గ్రహించినప్పుడు కస్తూరిని ఒకఅణాయెత్తు చొప్పున కలుపవలయును. అధికముగ కలిపినచో వేడిచేయును. ఇతరయోగములయందు కస్తూరిని ఒకభాగముగ కలుపవలయునని స్పష్టముగ చెప్పబడియుండుటచే నిందు ఒకభాగముచొప్పున అనగా భాగశబ్దముచే తులమును గ్రహించినప్పుడు కస్తూరినికూడ తులముగ గ్రహింపవలయునని కొందరు చెప్పెదరు. కాని యది సాంప్రదాయసిద్ధముగనున్నట్లు కనబడదు. వసంతకుసుమాకరమును వసంతఋతువునందే పుచ్చుకొనవలయునని కొందరనెదరు. వసంతఋతువునందు వేడిమిని తగ్గించుటకై పుచ్చుకొనవచ్చును. కాని యితరఋతువులయందు పుచ్చుకొనకూడదనుటకు తగిన కారణము లేదు. దీనిని సేవించునప్పుడు ఇతరయోగములయందుచెప్పబడిన కుంకుమపువ్వు, పచ్చకర్పూరము, జాజికాయలు, మొదలగు అనుపానద్రవ్యములను దీనియందు కొందరు కలుపుకొనెదరు. దీనిని మాత్రలుగ చేసి ఆవుపాలతోగాని ఆయా కషాయములతోగాని కేవలమాత్రలుగనేగాని సేవించుపద్ధతి కలదు.

ఉదయమార్తాండరసము (తామ్రమైనము) పేజీ 215

దీనియందు గంధకమును తామ్రమునకు రెట్టింపుగకూడ వేయు సాంప్రదాయము కలదు. కొందరు తామ్రమునకు నాల్గవవంతు రసభస్మను వేయుదురు. నిమ్మకాయరసమును పోయుచు ఛర్దిపోవువరకు 10—15 రోజులు ఎండయందుంచవలయును. దీనిని జీర్ణించిన సవాయివ్యాధులు, శూలలు, అజీర్ణము, కుష్ఠము, మొదలగు వ్యాధులయందు కూడ నుపయోగింపవచ్చును.

సువర్ణసూర్యావర్తి (వంటయోగము) పేజీ 235

ఇది పైత్యవ్యాధులయందును, ఉష్ణవ్యాధులయందును, చక్కగ పనిచేయును.

శీతభంజీరసము పేజీ 239

ఇందుచెప్పబడిన ద్రవ్యములను ఆరుతులములుగ గ్రహించి ఆరుతులముల పరిమితికల శు॥ రాగిసంపుటమునందు పూసి కుండయందుంచి పైన ఇసుకపోసి దానిమీద ధాన్యమును చల్లి ధాన్యము పేలువరకు వండి పిదప నాసంపుటమును, ఆరుతులముల మిరియాలను, కలిపి నూరి చూర్ణము చేయవలయునని చెప్పెదరు.

రసమాణిక్యము పేజీ 247

మూడుతులముల తాళకమును చూర్ణించి రెండు పెద్దమూకుళ్ళయందుంచి సామాన్యపు మంటయందు మూడుగంటలు వండి తీసినయెడల సిందూరించియుండును. అడుగుననున్నపాత్రి ఎఱ్ఱగా మారవలసిన మంట వేయనక్కఱలేదు. తెల్లఅభ్రకపు రేకులమధ్యయందుంచి పైన మట్టిపూసిన గుడ్డలను దళసరిగ చుట్టి 7-8 పిడకలతో పుటము వేసినను సిందూరించును. లేక ఈసంపుటమును క్రింద స్పిరిట్ దీపముంచుటకు వీలగునట్లు ఎత్తుగ నుంచి క్రింద స్పిరిట్ దీపమును అరగంటవరకుంచి తీసినచో ఎఱ్ఱగ సిందూరించియుండును. రెండు తెల్ల అభ్రకపు రేకులమధ్యయందు తాళకచూర్ణమునుంచి పైన ఏమియుచేయకుండగనే చక్కనినిప్పులుకల కుంపటిమీదనుంచినచో 2-3 నిమిషములకే సిందూరించును. సిందూరించుచున్నట్లు పైఅభ్రకపు రేకులోనుండి అద్దములోనుండివలెనే తెలియుచునే యుండును. సిందూరించగనే తీయవలయును. మరికొన్ని విషయములు భస్మపత్రికయందు వ్రాయబడియున్నవి. దీనిని దగ్గు, ఆయాసము. మొదలగు శ్లేష్మవ్యాధులయందుకూడ నుపయోగింపవచ్చును.

జోగినీరసము పేజీ 255

దీనిని పెసరగింజంత మాత్రలనుగ చేయవలయును. ఇది విషమజ్వరము, శీతపైత్త్యజ్వరము, ఆమజ్వరము, అజీర్ణజ్వరము. మొదలగువానిని నశింపజేయును.

బాలసూర్యోదయము పేజీ 258

కడ్డీకి రసగంధకకజ్జలి పట్టుకొనుట మానగనే పక్వమైనట్లు తెలిసికొనవలయును. ఒక్కొక్కప్పుడు మందు గడ్డకట్టి కుప్పెకు అడుగుభాగమునందే యుండును. విశేష గుణములు—జీర్ణజ్వరము, మేహజ్వరము, శ్వేతప్రదరము, రక్తప్రదరము, మొదలగు వానిని నశింపజేయును.

జ్ఞప్తి:— ప్రతిరోగముయొక్కయు ప్రతివిషయమును విమర్శించి వ్రాసిన యెడల అంతములేని విషయమగును. సమస్తవిషయములును వేరువేరు స్థలములయందు విమర్శించబడియుండుటచే ప్రతిరోగముయొద్దను అవసరములేదని వ్రాయలేదు. ప్రత్యేకముగ అవసరమనితోచిన విషయములనే వ్రాసితిని.

ఔషధవిషయములు

1. కాంతవల్లభరసము, వంటబాలసూర్యోదయము, మొదలగు టంకణముకలియు వంటయౌషధములయందు టంకణమును పొంగించకుండగనే వేయవలయునని పెద్దలు చెప్పెదరు.

2. రజతలోహరసాయనము, వాతరాక్షసము, మొదలగు పుటౌషధములయందు గాని వంటయౌషధములయందుగాని గంధకము పూర్తిగ నశింపక మిగిలియున్నట్లు తోచినయెడల మరల కొన్నిరసములతో మర్దించి మరల బాగుగ పుటమునుగాని వంటను గాని చేయవలయును.

3. షడ్గుణము, పూర్ణచంద్రోదయము, కాంతవల్లభరసము, మొదలగు వంటయౌషధములయందు గంధకము మిగిలినయెడల పైసిందూరము మొదలగువానినన్నిటిని కలిపి మరల కొంతగంధకమును చేర్చి ఆయా రసములతో నూరి మరల సరిగ వండవలయును.

4. ఔషధము పక్వమైనపిదప మందువచ్చినపరిమాణముకంటె నధికముగనుండుట, నిప్పుమీదనుంచినచో కొద్దిగపచ్చగను గంధకపువాసనతోడను పొగవచ్చుట, మందుయొక్కవర్ణము సరిగలేకుండుట, కుప్పెలు గట్టిగలేకుండుట, బరువుగ లేకుండుట, మొదలగు కారణములచే గంధకము మొదలగునవి సరిగ జీర్ణింపలేదని తెలిసికొనవలయును.

5. సువర్ణము, లోహము, తామ్రము, తాళకము, రసము, మణిశిల, గంధకము, అని సామాన్యముగ చెప్పబడియున్నను వంటయౌషధములయందుగాని కజ్జల్యౌషధముల యందుగాని సువర్ణము మొదలగువానిని పరిశుభ్రమగు భస్మములుగను తాళకము మొదలగు వానిని బాగుగ శుద్ధిచేయబడినవిగను చేర్చుకొనవలయును.

6. "ఈవస్తువులను గ్రహింపవలయును" అని సామాన్యముగ చెప్పి మర్దన ద్రవము, మాత్రలనుచేయుట, పరిమితి, అనుపానము, మొదలగునవి చెప్పకపోయినప్పుడు అన్నిటిని ఖల్వమునందుంచి జలముతో నూరి కుప్పెలను కట్టిగాని మాత్రలను చేసిగాని మెత్తనిచూర్ణముగ నుంచిగాని తగినమోతాదుతో తగినఅనుపానముతో నియ్యవలయును.

7. ఆనందభైరవి, పైత్త్యాంతకము, క్రివ్యాది, మొదలగునవి అరి గట్టిగనైన యెడల మరల నిమ్మకాయరసము మొదలగువానితో మర్దించి తడిగనుండునట్లు చేయవచ్చును.

8. కాంతవల్లభరసము మొదలగు మందులయందు పైనున్న సిందూరమునుకూడ కలిపి నూరి కుప్పెలు కట్టవలయును.

9. షడ్గుణము, స్వర్ణవంగము, మొదలగువానినికూడ నూరి కుప్పెలు కట్టవచ్చును.

10. పైత్త్యాంతకము, ఆనందభైరవి, క్రివ్యాది, మొదలగు నిమ్మకాయరసముగాని ఉప్పులుగాని ప్రధానముగకలియు మందులను నూరునప్పుడు కలియతిప్పు

టక్కై ఇనుపసంబంధమైన రేకుల నుపయోగించినయెడల కిలుముతగిలి మందులు చెడును. కావున కిలుమెక్కని వెదురుబద్దమొదలగువాని నుపయోగింపవలయును.

11. జైపాళములుకలిసిన నారాచరసము, భేదిజ్వరాంకుశము, మొదలగు మందులను నూరునప్పుడుగాని మాత్రలు చేయునప్పుడుగాని యామందును ముఖము మొదలగువానికి అంటనిచ్చినయెడల కొన్నితత్త్వములకు చర్మము పొక్కును. కాన అంటనీయకుండుట మంచిది.

12. క్రవ్యాదిమొదలగు ముద్దగనుండు మందులను నిలవచేయుటకుగాని చిల్లరగ వాడుటకుగాని తూచుటకు ముందు ఆయాపాత్రలను తూచి (పడికట్టి) పిదప మందును తూచినయెడల మందు త్రాసునకు అంటదు. మరియు నిలవయుంచు పాత్రను మొదట తూచి ఆతూకమును పాత్రమీద నుంచినయెడల మందు ఎంత నిలవయున్నదియు తెలిసికొనదలచినప్పుడు పాత్రతోకూడ తూచి పాత్రభారమును (బరువును) తీసివేసినయెడల మందుయొక్క పరిమితి తెలియకలదు.

13. ప్రతిమందును పరిశుభ్రమైన సీసాయందుంచవలయును. ప్రతిసీసాకును సరియైనమూత యుండవలయును. ప్రతిమందునకును స్పష్టమైన పేరు తప్పక యుండవలయును.

14. క్రవ్యాది, పైత్యాంతకము, ఆనందభైరవి, మొదలగు మెత్తనిమందులను కూడ కుప్పెలుగ చేసి యుంచవచ్చును.

$\frac{1}{14}$. ఆనందభైరవి, క్రవ్యాది, మొదలగు పుల్లనిద్రవములుగాని ఉప్పులుగాని సిన మందులనువేసినట్టి సీసాలకు గాజు బిరడాలు మొదలగువానియొక్క మూతల నుంచవలయును. కాని కిలుమెక్కునట్టి సీనారేకు మొదలగువానియొక్క మూతల నుంచకూడదు. వీనిని జాడీలయందుకూడ నుంచవచ్చును.

15. మందును ఖల్వములో వేయుటకు ప్రారంభించిన రోజుమొదలుకొని నిలవ చేయువరకును ఏరోజున ఏవస్తువు వేయబడినది ? ఎప్పుడు ఏరసముతో ఎన్నిదినములు మర్దింపబడినది? మధ్య ఏయే మార్పులు జరిగినవి? మొదలగు సంగతుల నన్నిటిని వివరముగ నొకపుస్తకమున తప్పక వ్రాయుట యనేకవిధముల మంచిది.

16. ఆయా మందులయందు నాభి, ముషిణిగింజలు, మొదలగు విషవస్తువులు కలియునప్పుడు వానిని చూర్ణముచేసి వేయవచ్చును. కాని విషవస్తువులుకావున చూర్ణముచేయకయే వేసి ఆయారసములతో నానినపిదప నూరవచ్చును. లేదా మొదట తూచి ఆయా రసములలో వేరుగ నానబెట్టి మందునందు కలిపి నూరవచ్చును.

17. మందును వండినపిదప కుప్పెలుకట్టుటకు ఫలానిరసముతో నూరవలెనని చెప్పనియెడల మొదటిరసములతోగాని నీటితోగాని సాంప్రదాయానుసారమగు ద్రవముతోగాని నూరి కుప్పెలు కట్టవలయును.

18. అగ్నికుమారము, లఘుసూర్యావర్తి, కాంతవల్లభరసము, మొదలగు వెలిగారముకలిసినట్టి మందులయొక్క కుప్పెలు, కొంతకాలమునకు లోనివెలిగారము పైకి వచ్చుటచే కొంచెము తెల్లతెల్లగ నుండవచ్చును.

19. మందును కుప్పెలుగ కట్టుటకు బాగుగ నూరినపిదప ప్రారంభమున 2, 3, 4, 5, 7, 8, 9, 11, మొదలగు అణాలఎత్తుచొప్పున 5, 6 విధములగు కుప్పెలను కట్టి

ఏకుప్పె ఎంతపరిమితిగ కట్టినదియు గుర్తుంచుకొని బాగుగ ఆరినపిదప ఎంతపరిమితిగకట్టిన కుప్పె ఎంతపరిమితికి వచ్చినదియు ఎన్నవవంతు తగ్గినదియు మొదలగుసంగతులు తెలిసికొని అనగా 5 అణాలఎత్తుగ తూచినమందు ఆరినపిదప $\frac{1}{4}$ తులము కుప్పెయైనయెడల ప్రతి $\frac{1}{4}$ తులమునకు ఇంకొకఅణాఎత్తు హెచ్చుచేర్చుచు $\frac{1}{4}$ తు, $\frac{1}{2}$ తు, 1 తు, మొదలగు కుప్పెలు కట్టవలయును. ఖల్వమునందువేసిన మందు స్వల్పమైనయెడల ఏకముగా తీసి తూచి మొదటవేసిన మందునకు ఎంతహెచ్చున్నదియు గుర్తెరిగి ప్రతికుప్పెకు ఆహెచ్చులను వేయుచు అనగా మొదటవేసిన మందు 10 తులములైయుండి కుప్పెలు కట్టునప్పుడు తూచగా 15 తులములున్నయెడల $\frac{1}{4}$ కుప్పెకు రెండుఅణాలఎత్తుచొప్పున హెచ్చుచేర్చి (6 అణాలఎత్తు తూచి) అనగా ప్రతి $\frac{1}{4}$ తులమునకును రెండణాలఎత్తు హెచ్చుచేర్చుచు కుప్పెలు కట్టవలెను. మందును ఖల్వములో వేసినదిమొదలు అన్ని సంగతుల నొకపుస్తకములో వ్రాయుమని చెప్పియుంటిని. మందుకుప్పెలు ఎంతఎత్తు హెచ్చువేయగా ఎంతఎత్తునకు సరిగ సరిపోయినదియు నాపుస్తకములో వ్రాసినయెడల మరియొకసారి ఏమియు శ్రమ యక్కరలేకయే సరిగ కుప్పెలు కట్టవచ్చును.

20. ప్రతిమందుకుప్పెకును మొహరు (పేరు)ఉండుట అనేకవిధముల మంచిది. కాన ప్రతిమందునకును పేరును వేయవలయును. ఏకారణముచేనైనను అన్ని మొహరులను చేయించుటకు వీలులేనియెడల అచ్చాఫీసునందలి చిన్నయక్షరములను తెచ్చి యేకముగ కట్టి దానితో నొక్కినయెడల అక్షరములు లోనికి పడగలవు.

21. చేతికి నూనెను పూసికొని కుప్పెలు చేసినయెడల కుప్పెలు బాగు (నున్న)గ వచ్చును. మొహరుకుకూడ నూనెను పూయుచుండినచో అక్షరములు సరిగపడును. కాని మందుకుప్పెలకు నూనె తగులుట అంత శ్రేష్ఠము కాదు.

22. మందులను, అరుగుస్వభావములేనట్టియు అనుకూలముగనున్నట్టియు మంచి ఖల్వములయందు నూరవలయును.

23. ఎర్రగనున్నమందులుగాని తెల్లగనున్నమందులుగాని త్రిఫలాకషాయముతో మర్దనచేయుటచే కొద్దిగ నల్లనగును.

24. పాకముహెచ్చుగవచ్చిన షడ్గుణము, పూర్ణచంద్రోదయము, మొదలగు మందులు వేడిని చేయును.

25. పాకముతక్కువగవచ్చిన కాంతవల్లభరసము, రజతలోహరసాయనము, మొదలగు మందులయొక్క కుప్పెలు సరియైనవర్ణముకలవిగను గట్టిగను నుండకపోవుటయేకాక వేడిని చేయక సరియైనగుణములను కలిగింపనేరవు.

26. రసము, గంధకము, ఇవికల ప్రతిమందునందును ప్రారంభమున రసమును గంధకమును కలిపి కజ్జలిచేసి అనగా కాటుకవలె నూరి పిదపనే మిగిలినవస్తువులను వేయవలయును. అట్లు చేయనియెడల రసము సరిగసమ్మేళనము కానేరదు.

27. పూర్ణచంద్రోదయము, సిద్ధమకరధ్వజము, మొదలగు కుందనముకలియునట్టి వంటి ఔషధములయందు తొలుత బంగారమును కేవలపాదరసమునందు 5-6 రోజులు బాగుగ నూరి పిదపనే గంధకమును కలిపి నూరవలయును.

28. వెండిరజనుకలియు రజతలోహరసాయనము మొదలగువానియందు తొలుత వెండిరజనును రసమునందు 2, 3 రోజులు నూరి పిదప గంధకముమొదలగువానిని క్రమముగ కలపవలయును.

29. వంగముకలియు స్వర్ణవంగము, వంగరాజీయము, మొదలగు వంటయౌషధములయందు వంగమును రేకులనుగ జేయించి చింతాకులవలె కత్తిరించి రసమునందు బాగుగ కలియువరకు నూరి పిదప గంధకము మొదలగువానిని కలిపి నూరవలయును. లేదా వంగమును కరిగించి యందు పాదరసమును పోసి వెంటనే ఇంకొకపాత్రియందు పోసి చల్లారినపిదప నూరినయెడల మెత్తగ చూర్ణమగును. పిదప గంధకము మొదలగువానిని చేర్చి నూరవలయును.

30. మందును కుప్పెలుగ చేసినపిదప నీడయందు బాగుగ ఎండినపిదపనే జాగ్రత చేయవలయును. లేనిచో త్వరలో నారకపోవుటయేగాక కొన్నికుప్పెలకు బూజుకూడ పట్టవచ్చును. ఎండయందు దెండించినచో మందుయొక్క గుణమునకు వైపరీత్యము కలుగుటయేకాక కుప్పెలు సరిగనుండక పగులుట మొదలగు వికృతములు కలుగును.

31. వస్తువులను సామాన్యముగ చెప్పి భాగములను చెప్పనియెడల సమభాగములుగ గ్రహింపవలయును. "వీనిని వండవలయును" అని చెప్పినను అన్నిటిని కలిపి నూరియే వండవలయును. కాని కుప్పెయందు వండవలయునని సామాన్యముగ చెప్పినను వాలుకాయంత్రమునందే వండవలయును. సామాన్యముగ చెప్పినను క్రమాగ్నులయందే వండవలయును. చెప్పకపోయినను సాంగశీతలముననే తీయవలయును. 1, 2, 3 మొదలగు రోజులు చెప్పినను చెప్పకపోయినను సరియైన పాకమునొందువరకు వండవలయును. చెప్పకపోయినను నూరి కుప్పెలు కట్టవలయును. చెప్పకపోయినను ఇటులనే యనేక విషయములను గ్రహింపవలయును.

32. శీతాంశురసము, సంనిపాతము, కాలకూటము, మొదలగు మందులయందు కలియు తాళకమును వేరుగ కాటుకవలె నూరి కలపవలయును. లేనిచో అన్నియు కలిసినపిదప నెంతగ మర్దించినను తాళకపుతళుకు నశింపదు.

33. మనశ్శిలనుకూడ వేరుగ నూరి కలుపుటయే శ్రేష్ఠము.

34. పైత్యాంతకము, ఆనందభైరవి, సూర్యావర్తి, సంనిపాతభైరవి, సిందూరభూషణము, మొదలగువానియందుకలియు ఇంగిలీకమును, రససిందూరమును, తొలుత ఆయా రసములతో బాగుగ పలచగ నూరినపిదప ఆయావస్తువులను కలిపి నూరినయెడల ఇంగిలీకమును రససిందూరమును సరిగకలియుటయేకాక మందులకు సరియైన వర్ణముకూడ కలుగును.

35. సంనిపాతభైరవి, సూర్యావర్తి, సిందూరభూషణము, క్రవ్యాది, పంచవక్త్రరసము, మొదలగు కజ్జల్యౌషధములయందు వేయు టంకణము (వెలిగారము)ను పొంగించకుండగనే భాగప్రకారముగ తూచి పిదప పొంగించి వేయవలయును. ఇతర ద్రవ్యములను శుద్ధియైనపిదపనే భాగప్రకారముగ తూచివేయుచుండగ పొంగించిన పిదప అధికముగ తగ్గుస్వభావముగల దీనినిట్లు వేయుటకు సాంప్రదాయముగాక • వేరు కారణము కనబడదు. మరియు కాంతవల్లభరసము, వంటబాలసూర్యోదయము, మొదలగు

వంటయౌషధములయందు పొంగించకుండగనే వేయవలయునని చెప్పెదరు. ఇంగువను కూడ భాగప్రకారముగ తూచియే పొంగించెదరు.

36. సంనిపాతభైరవి, లఘుసూర్యావర్తి, మొదలగు కొన్నియౌషధములకు మర్దనయు, భావనయు, కొద్దిరోజులే చెప్పబడియున్నను కొందరు చాలదినములు చేయుదురు.

37. సంనిపాతభైరవి, శ్లేష్మకీరసము, మొదలగు కొన్నిమందులను తయారైన పిదప కుప్పెలుగ కట్టుమని చెప్పకపోయినను కుప్పెలగను కట్టవలయును.

38. అగ్నికుమారము, శీతాంశురసము, వాతగజాంకుశము, వాతవిధ్వంసి హుతాశనము, మొదలగు కొన్నిమందులను తయారైనపిదప కుప్పెలుగను మాత్రలుగను కూడ చేసెదరు.

39. వాతమును నశింపచేయునని సామాన్యముగ చెప్పియున్నను వికృతినొందిన వాతముచేకలిగిన సమస్తవ్యాధులనుకూడ నశింపచేయునని తెలిసికొనవలయును. ఇటులనే పిత్తకఫములవిషయమైకూడ తెలిసికొనవలయును.

40. వసంతకుసుమాకరము, క్రమవృద్ధిమహాలక్ష్మీవిలాసము, మహాసువర్ణసూర్యావర్తి, మొదలగు మందులయందు కస్తూరి, కుంకుమపువ్వు, పచ్చకర్పూరము, మొదలగువానికి భాగములు చెప్పకపోయినను, కొన్నిసమాగములయందు "యథాలాభమ్" అని సామాన్యముగ చెప్పినను, యుక్తినిబట్టియు సందర్భానుసారముగను వేయవలయును.

41. నవాసారము మొదలగు క్షారములుకలిసిన స్వర్ణవంగము మొదలగువానిని నూరి నిలువయుంచి వండినయెడల పాకము సరిగరాక మందు సరిగ తయారుకాదు. షడ్గుణము, కాంతవల్లభరసము, మొదలగు మందులనుకూడ నూరినవెంటనే వండుటయే శ్రేష్ఠము.

42. కొన్నియౌషధములు సరియైనమాత్రలుగ కానియెడల కొందరు కొంచెము తుమ్మబంకను కలిపెదరు. కాని యిది శ్రేష్ఠమైనపద్ధతి కాదు.

43. సంనిపాతభైరవి, లఘుసూర్యావర్తి, శీతాంశురసము, మొదలగు వానిని శాస్త్రమునందు చెప్పబడినరోజులకంటె హెచ్చురోజులు మర్దించినయెడలనే వాని యొక్క కుప్పెలు చాలరోజులవరకు మెత్తగ నుండును. కాని శాస్త్రమునందుచెప్పిన రోజులప్రకారమే మర్దించినయెడల కుప్పెలు వెంటనే గట్టిపడును.

44. కొన్నిమందులయందు భావన చెప్పక ఆయారసములతో కేవలమర్దననే చెప్పినను సాయంకాలమునందు మందుకలియువరకు రసమును పోసి రాత్రి యారసముతో ఊరనిచ్చి మరునాడు నూరుట శ్రేష్ఠము.

45. షడ్గుణము, స్వర్ణవంగము, పూర్ణచంద్రోదయము, మొదలగు మందులయందు పాదరసము బాగుగ కలియకుండగనే రసమును పోసి నూరినయెడల పాదరసము ఉండలుగ పైకితేలును. అప్పుడు మందును బాగుగ ఆరనిచ్చి పాదరసము బాగుగ కలియువరకు మర్దించి పిదప రసములను పోసి నూరవలయును.

46. నవాసారము మొదలగు క్షారములు కలిసిన స్వర్ణవంగము మొదలగు మందుల యందుగాని ఉప్పులు అధికముగ కలిసిన మందులయందుగాని నూరునప్పుడు రసముల నధికముగ పోయక కొద్దికొద్దిగ పోయుచుండవలయును. అధికముగ పోసినయెడల బాగుగ పలచగనై త్వరలో నారవు.

47. మందులను నూరునప్పుడు రసమధికముగ పోసి నీరువలె చేసి నూరక గరిటె జారుపాకమువలె నుండునట్లుగ కొద్దిరసము నే పోయుచు నూరవలయును. అంతకంటె పలచనగనున్నగాని గట్టిగనున్నగాని మందు సరిగ నలుగదు. కాని ప్రారంభమున నొకసారి రసమధికముగ పోసి పలచగచేసి నూరినయెడల, మందునందు మొరుము (ఘన) పదార్థమున్నచో ప్రత్యేకముగ ఖల్వముయొక్క మధ్యకు వచ్చి చక్కగనలిగి మందులో బాగుగ కలియగలవు.

48. మందులో కస్తూరి, కుంకుమపువ్వు, మొదలగు ద్రవ్యములను కలుపునెడల ముందుగ ఆయా రసములలో బాగుగకలిపి మందులోపోసినచో చక్కగ కలియగలవు.

49. ఒకరసముతో మర్దించి యింకొకరసమును పోయునెడల పూర్వపురసము బాగుగఆరి మందుఆరినపిదపనే తరువాతిరసమును పోయవలయును.

50. కొందరు భావనను సామాన్యదృష్టితో చూచి మర్దనమాత్రము చేసి భావనను చేయరు. భావనయనగా సామాన్యముగ నారసముతో ఊరుట యని యర్థము. అట్లూరుటవలన నా రసమునందలి గుణము మందునందు చక్కగ సంక్రమించును. కాన భావనకూడ మిక్కిలి యవసరమే యగును.

51. వారితరమైనలోహభస్మ, నిశ్చంద్రికమైన అభ్రకభస్మ, అని కొన్ని రోగములయందుమాత్రమే చెప్పినను సామాన్యముగ చెప్పినట్లనుకొని ప్రతియోగమునందును లోహభస్మను, అభ్రకభస్మను, ఇట్టివానినే వేయవలయుననియే కాక ప్రతిభస్మను ఆయాపరీక్షాలక్షణములతోకూడి నిర్దుష్టముగనున్నవానినే గ్రహింపవలయునని కూడ తెలిసికొనవలయును.

52 మందు మొత్తము 10 లేక 30 లేక 40 తులములుండునట్లు రోగములలో చెప్పినను మనయిష్టము ననుసరించి 20 లేక 50 లేక 35 తులములుండునట్లు తయారు చేయవచ్చును.

53. మందులను నూరునప్పుడు దుమ్ము మొదలగునవి పడకుండ నుండవలయును. మరియు రాత్రులయందుగాని నూరనిసమయమునందుగాని ఏవిధములగు దోషములు సంక్రమించకుండునట్లు తగినమూతలను తప్పక యుంచవలయును.

54. శాస్త్రమునకు భిన్నముగ అధికద్రవ్యములను చేర్చుట, అధికమగురసములతో మర్దించుట, అధికమగురోజులు మర్దించుట, మొదలగు వానిని కొందరు చేయు

దురు. అట్లుచేయుట ఎంతమాత్రమును మంచిదికాదు. శాస్త్రమునందు చెప్పినవిధముననే చేయవలయును.

55. మందును చేయునప్పుడుగాని ఉపయోగించునప్పుడుగాని ఇందు ఏవస్తువు, ఏ రసము, ఏవిధానము, ఎందునిమిత్తము చెప్పబడినదో ఆలోచించుకొనుచుండవలయును.

56. వంటయౌషధములను తయారైనపిదప మాత్రలనుగ చేయవలయునని చెప్పినను కుప్పెలనుగ చేయవచ్చును.

57. గంధకముమిగిలిన స్వర్ణవంగము మొదలగునవి వేడినే చేయును.

58. తామ్రపాత్ర, మూస, ఆర్ద్రమూస, మొదలగువానియందు వండవలయునని చెప్పినప్పుడు వానియందే వండుట శ్రేష్ఠము. కాని అట్టిస్థలములయందు కొందరు కాచకుప్పె మొదలగువానినే యుపయోగించుచున్నారు.

59. వసంతకుసుమాకరము, క్రవ్యాది, మొదలగు మందులను మాత్రలనుగ చేయునప్పుడు మందు చేతికి పట్టుకొనునెడల త్రిఫలాచూర్ణము, త్రికటుచూర్ణము, మొదలగువానిని చేతికి పూసికొనవలయును.

60. మందును మర్దించునప్పుడు నిటునటునున్న మందును పాత్రముతో పాత్రముక్రిందకు తీయుచు చక్కని నేర్పుతో ఎటులనైనను మందునకు వత్తిడికలిగి నలుగునట్లు దృఢముగ మర్దింపవలయును. పాత్రము నిటునటుత్రిప్పుట మర్దనయనబడదు.

61. మందును మర్దించునప్పుడు ప్రక్కలనున్న మందునుగాని పాత్రమునకు ప్రక్కనపట్టుకొనినమందునుగాని తీసి ఖల్వమధ్యయందుంచుటకు ఇనుపరేకులు, వెదురు బద్దలు, మొదలగు పలుచనిపరికరముల నుపయోగింపవలయును.

62. ఆనందభైరవి, పైత్యాంతకము, క్రవ్యాది, మొదలగుమందులు ఎప్పటికిని ఆరక ముద్దగ నుండుటకై కొందరు తుదకు కొద్దిగ తేనెను వేసి మర్దించి నిలువచేసెదరు. కాని ఇది శ్రేష్ఠమైన పద్ధతి కానేరదు.

63. 2-3 సారులు వండవలసి మరల నూరవలసిన మకరధ్వజము, సిద్ధమకరధ్వజము, మొదలగువానియందు క్రిందనున్న బంగారమును, పైనున్న సిందూరమును, కలిపియే మర్దించుచుండవలయును.

సేవనావిషయములు

64. గర్భిణీస్త్రీలకు కలుగు వ్యాధులయందు లఘుసిందూరభూషణము, లఘుసూర్యావర్తి, మాదీఫలరసాయనము, వీనినే వాడవలయును గాని రసవిషగంధకములు కలిసిన ఇతరౌషధములను వాడకూడదని చెప్పెదరు. గర్భిణీస్త్రీలకు పైత్యసంబంధమగు లక్షణములు తరచు కలుగుచుండును గావున మాదీఫలరసాయనమును, లఘుసూర్యావర్తిని, వాడవచ్చును. ఉదరమువలనకలుగు వ్యాధులయందు లఘుసిందూరభూషణమును వాడవచ్చును. ఇతరౌషధములను వాడకూడదనుటకు ఎట్టిహేతువును కనబడదు. ఎందుకనగా గంధకముకలిసిన సిందూరభూషణమును, ఇంగిలీకము మొదలగు ననేకవస్తువులు కలిసిన సూర్యావర్తిని, వాడుటలేదా? కావున నిమందులతో సమానస్వభావముగల ననేకౌషధములను అవసరమునుబట్టి వాడవచ్చును. కాని రసవిషగంధకములు కలిసిన యౌషధములను వాడకూడదనగా "మిక్కిలి తీక్ష్ణగుణముకలిగి వేడిచేసి గర్భమును నశింపజేయు మందులను ఎంతమాత్రము వాడకూడ" దనెడి అభిప్రాయమును మాత్రము పూర్తిగ గుర్తెరుగవలయును. మిక్కిలి వేడినిగాని మిక్కిలి చలువనుగాని చేయు మందులను వాడక సమశీతములగు మందులనే వాడవలయుననెడి సిద్ధాంతమునుకూడ మనస్సునందుంచుకొనవలయును. మరియు సమశీతలములగు చూర్ణములు, ఆసవములు, అరిష్టములు, కషాయములు, మొదలగువానినికూడ నిస్సందేహముగ వాడవచ్చును.

65. ఒకేజాతికల రోగములు కొన్ని యున్నప్పుడు ఒకరోగమునం దనేకగుణములను చెప్పి ఇంకొకరోగమునందు ఆగుణములన్నిటిని చెప్పకపోయినను ఆగుణములన్నియు నున్నట్లుగనే తెలిసికొనవలయును. ఉదాహరణము—రజతలోహరసాయనము, వాతరాక్షసము. సూతికాహరణము, మొదలగునవి.

66. కొన్నిరోగములయందు ప్రధానగుణమునుగాని ఇంకను కొద్దిగుణములనుగాని చెప్పి యున్నను, అందుకలియువస్తువులగుణమునను సరించి యింకను ననేకగుణము లున్నట్లూహించుకొనవలయును. ఉ॥ రసభూపతి, వాతగజాంకుశము, ఉదయమార్తాండరసము, రసరాట్, మొదలగునవి.

67. ఈమందు ఈవ్యాధిని నశింపజేయునని సామాన్యముగ చెప్పినను ఆమందునందు వేసిన వస్తువులయొక్క గుణములను గుర్తెరిగి వ్యాధి వాతమువలన జనించినదా? పిత్తమువలన జనించినదా? ద్వంద్వమువలన జనించినదా? మొదలగు విషయములను ఊహించుకొని ఉపయోగింపవలయును. ఉ॥ దగ్గులమీద పనిచేయునని సామాన్యముగ చెప్పబడియున్నను సిందూరభూషణము వేడిసంబంధమగు దగ్గులమీదను, సువర్ణభూపతి శ్లేష్మసంబంధమగు దగ్గులమీదను, లోకనాథము అజీర్ణముతోకూడిన దగ్గులమీదను, మహాలక్ష్మీవిలాసము ద్వంద్వముతోకూడిన దగ్గులమీదను, పనిచేయును.

68. పూర్ణచంద్రోదయము, అభ్రకము, మొదలగుమందులను కలిపి పొట్లములు కట్టుకొనకయే తేనెతో నూరి ముద్దగజేసి యుంచి మాత్రగనుపయోగించు పద్ధతికూడ కలదు.

69. రజతలోహరసాయనము, కాంతవల్లభరసము, మొదలగు మందులన్నిటిని నుపయోగించుటకు నూరునప్పుడు గట్టుకవలె మెత్తగ నూరి పొట్లములు కట్టవలయును. మెత్తగ నూరనిచో సరిగ జీర్ణముకాక సరిగ పనిచేయదు.

70. మందును తేనెమొదలగువానితో పుచ్చుకొనునపుడు కాగితమునందే కలిపి పుచ్చుకొనక దబ్బ, నారింజ, రావి, మర్రి, మొదలగువానియొక్క ఆకులయందుగాని తమలపాకులయందుగాని కలిపి పుచ్చుకొనవలయును. ఆయారసములతో పుచ్చుకొనునెడల మందునుగాని రసమునుగాని వికృతినొందింపని వెండిపాత్రమొదలగువానియందు కలిపి పుచ్చుకొనవలయును. మందును పుచ్చుకొనినవెంటనే, ఆకు మొదలగునవియైనయెడల చింపివేయవలయుననియు పాత్రఅయినయెడల బోర్లించవలయుననియు చెప్పెదరు. అట్లుచేయనియెడల రక్షస్సులు మొదలగునవి యందు సంక్రమించి మందుయొక్క శక్తి తగ్గింపచేయునని శాస్త్రమునందు చెప్పబడినది.

71. స్వల్పమగు వర్ణభేదముచే మందులు మంచివనిగాని చెడ్డవనిగాని అనుకొనుటకు వీలులేదు.

72. మందుకప్పెనుచూచి ఇది ఈమందు అని నిర్ధారణచేయుటకు ఎంతమాత్రము వీలులేదు.

73. ఆయావ్యాధులకు తగిన అనుపానములతో వాడవలయునని సామాన్యముగ చెప్పినప్పుడు అనేకవిషయములను మనస్సునందుంచుకొని అనుపానమును ప్రయోగింపవలయును. అనుపానోద్దేశములకై "భస్మప్రకాశికను" చూడుడు.

74. తగిన అనుపానములతో నుపయోగింపవలయునని ప్రతిమందునందును చెప్పకపోయినను చెప్పినట్లుగనే యూహించి తగిన అనుపానములతో వాడవలయును.

75. మందులను సేవించువిషయమై గురివిందగింజలు, వల్లము, మాషము, మొదలగు పరిమితులను చెప్పినప్పుడు ఆయాపరిమితిగ వాడవచ్చును. కాని మాషము మొదలగు కొన్నిపరిమితులయందు, మాషమనగా ఎనిమిదిగురివిందగింజలు అగుటచే మోతాదు హెచ్చుగనున్నట్లు కనబడుచున్నది. ఔషధసేవనాపరిమితినిగూర్చి భస్మప్రకాశికను, పరిమాణమునుగూర్చి యీగ్రంథమునందలి సామాన్యవిషయములను చూడుడు. ప్రస్తుతము రసౌషధములనుగాని భస్మములనుగాని అరచిన్నము (2 గురివిందగింజలు) పరిమితిగ రోజునకు రెండుసారులు వాడుపద్ధతి కలదు. అవసరమునుబట్టియు మందుయొక్క స్వభావమునుబట్టియు ఒకచిన్నము మోతాదువరకును రోజునకు నాలుగుసారులువరకును కూడ వాడెదరు. మకరధ్వజము మొదలగు రాజౌషధములను ఒకతులము 2-3 నెలలుకూడ వాడెదరు. కాంతవల్లభరసము, రజతలోహరసాయనము, మొదలగువానిని రోజు మొత్తమునకు అరచిన్నము అనగా ఒకతులము రెండునెలలుకూడ వాడినను తృప్తికరములగు గుణముల నిచ్చినవి.

76. ప్రతివ్యాధియందును ప్రధానకారణమును తెలిసికొని మందును ప్రయోగింపవలయును. జీర్ణించిన సవాయివ్యాధి, ప్రదరవ్యాధి, మొదలగువానివలన కలిగిన పాండువ్యాధియందు రక్తమునుకలిగించుననెడి సామాన్యోద్దేశముతో కాంతవల్లభరసము మొదలగువానిని ఇచ్చినయెడల లాభముకలుగనేరదు. ప్రధానవ్యాధిని తగ్గించుచు రక్తమును కలిగించునౌషధము నియ్యవలసియుండును.

77. మందును ప్రయోగించునప్పుడు శరీరములోనున్న లక్షణములకన్నిటికి నేకముగనుపయోగించు మందును ప్రయోగించుట శ్రేష్ఠము. దగ్గు, శుక్లనష్టము, పాండువు, ఇవియున్నప్పుడు రజతలోహరసాయనము నియ్యవలయును.

78. కాంతవల్లభరసము, రజతలోహరసాయనము, మొదలగు కొన్నిమందులు సేవించుచున్నప్పటికంటె మాననపిదపనే చక్కగ పనిచేయును.

79. అధికమగు మందులను ప్రయోగించినయెడల నొక్కొక్కప్పుడు వికృతియే కలుగును. అప్పుడు 1-2 మందులనుమాత్రము వాడుటగాని ఏమందును వాడకుండుటగాని చేయవలయును.

80. తక్కువవస్తువులుకలిసిన మందులు తక్కువగ పనిచేయుననియు, అధికమగు వస్తువులుగాని బంగారము కస్తూరి మొదలగు ఖరీదుగల వస్తువులుగాని కలిసిన మందులు అధికముగ పనిచేయుననియు, అనుకొనుటకు వీలులేదు. ఉ॥ లఘుసూర్యావర్తి ఉడుకుతో కూడిన పైత్యములమీద చక్కగ పనిచేయును. అట్టివ్యాధులయందు సువర్ణసూర్యావర్తి పనిచేయకపోవుటయేగాక వేడినికూడ చేయును. సువర్ణసూర్యావర్తి వాతముతో కూడిన పైత్యవ్యాధులమీద చక్కగ పనిచేయును.

81. కొన్నియోగములయందు స్వాంగశీతలమువ తీసి సేవించినయెడల, మాత్రలనుచేసి సేవించినయెడల, మర్దించి సేవించినయెడల, మొదలగు వాక్యములచే వెంటనే సేవింపవలయుననెడి అభిప్రాయము కలుగుచున్నది. వెంటనే సేవింపవచ్చును. కాని నిలవయుంచికూడ సేవింపవచ్చును. కాని మందును ఎప్పటికప్పుడు తయారుచేయవలెననెడి భావముమాత్రము స్ఫురింపదు.

82. కొన్నియోగములయందు వ్యాధులను వరుసగచెప్పుచు మధ్యమధ్య అయిదువిధములగు దగ్గులను, ఇరువదిమేహములను, అని చెప్పబడియుండును. అట్టిచోట పాండువును, భగందరములను, అని సామాన్యముగ చెప్పబడియున్నను అయిదువిధములగు పాండువులను, ఆరువిధములగు భగందరములను, నశింపజేయునని గ్రహింపవలయును. మరియు మరియొకచోట దగ్గులను, మేహములను, అని సామాన్యముగ చెప్పినను అయిదువిధములైన, ఇరువదివిధములైన, అనియే గ్రహింపవలసియుండును.

83. మందునుపయోగించునప్పుడు, ఇందుకలియు ద్రవ్యములేవి? వీనియొక్క గుణములేవి? గుణములయొక్క తరతమాదిభేదము లేవి? రోగముయొక్క స్వభావమేమి? ఏదోషములు కలవు? దోషములయొక్క తరతమాదిభేదములెవ్వి? మొదలగు ననేకవిషయములను తప్పక నాలోచింపవలయును. కాని ఇది సామాన్యవిషయము కాదు.

84. దీనిని తేనె, నెయ్యి, మొదలగువానితో మాషపరిమితిగ నని చెప్పినప్పుడు తేనెమొదలగువానినిగాక కేవలమందునే మాషపరిమితిగ సేవింపవలయును.

సందేహసమాధానములు

85. ప్రశ్న :— కాంతవల్లభరసము, రజతలోహరసాయనము, రసరాట్, రసభూపతి, లోహరసాయనము, మొదలగు కంటయౌషధములయందు వేయవలసిన లోహములు పచ్చివా? లేక కొన్ని పుటములు వేయబడినవా? లేక పూర్తిగపుటములు వేయబడినవా?

86. సమాధానము — కేవలపచ్చిలోహములను వేయుట శ్రేష్ఠముకాదు. పూర్తిగ పుటములనువేసిన లోహములనే వేయవలయును. కాని ఔషధమును వండవలసిన కాలపరిమితి ననుసరించియు, మందునందు ఇంకనుకలియు రసము గంధకము మొదలగు (లోహములను మృతత్వము నొందించు) ద్రవ్యములయొక్క సంబంధము ననుసరించియు, కొద్దిపుటములుతక్కువగ వేయబడిన లోహములనుకూడ చేర్చవచ్చును. పచ్చిలోహములను వేసినయెడల కుప్పెలు గట్టిగ బరువుగనుండును. కాని అందునిమిత్తము పచ్చిలోహములను వేయ నవసరములేదు. పూర్తియైన భస్మములను వేసినను గంధకము మొదలగునవి పూర్తిగజీర్ణమైనయెడల కుప్పెలు గట్టిగ బరువుగనే యుండును. పచ్చిలోహములు వేయబడిన మందులుకూడ కొంతవరకు పనిచేయును.

87. ప్ర॥ శిలాజతు అని సామాన్యముగ చెప్పినప్పుడు గోమూత్రశిలాజతా? కర్పూరశిలాజతా?

88. స॥ కర్పూరశిలాజతునే చాలమంది వేయుదురు. కాని రసాయనత్వము మొదలగు గుణములననుసరించి కొన్నియోగములయందు గోమూత్రశిలాజతు చేర్చవలసియుండును.

89. ప్ర॥ మందులయందు వేయు శుంఠి, కరక్కాయలు, పిప్పళ్లు, లవంగములు, జాజికాయలు, మొదలగువానిని ఎట్లు చేర్చవలయును? ఎప్పుడు తూచవలయును?

90. స॥ చూర్ణించి వస్త్రగాలితముచేసి చేర్చుటయే శ్రేష్ఠము. కొందరు వస్తువులను భాగప్రకారముగ తూచి వస్త్రగాలితముచేసి ఆచూర్ణమును చేర్చెదరు. ఇది ఎంతమాత్రమును మంచిపద్ధతి కాదు. ఎందుచేననగా వస్త్రముగాలితముచేయునప్పటికి కొన్నిచూర్ణములు మొత్తముభాగములో సగమువరకుకూడ తగ్గును. మరియు చూర్ణించువానియొక్క స్వభావమునుసరించి ఇటునటుపోవుట మొదలగు కారణములచే కొంత తగ్గవచ్చును. అప్పుడు వస్తువు పూర్తిపరిమాణముగ వేయబడకపోవును. శాస్త్రకారుడు శుంఠి యొకతులమని చెప్పినప్పుడు మందులో నొకతులము కలియవలయుననియే వానియభిప్రాయము. కాని మొదటనే తూచిపోగా మిగిలినంత వేయుమని యభిప్రాయము కాదు. ఇట్లు భిన్నముగ చేయుటచేతనే సువర్ణసూర్యావర్తి లోకనాథము మొదలగు మందులు కొందరుచేసినవి ఒకవిధమగురంగుగను, కొందరుచేసినవి ఇంకొకవిధమగు రంగుగను, కొందరుచేసినవి బరువుగను, కొందరుచేసినవి చులకనగను, నుండును. ఇంతియేకాక ఒకరు చేసినదియే యొకసారి యొకవిధముగను ఇంకొకసారి ఇంకొకవిధముగను నుండుటకుకూడ నిదియే కారణము. మరియు ఎప్పుడును ఒకేవిధమగు భాగముల ప్రకారముగనే చేసి

నను మొత్తమునందు ఒకసారి కాసుగ తగ్గుచుండుటయు ఇంకొకసారి మరల కొద్దిగ హెచ్చుచుండుటయు ఇతరులవలన అనుమానమునుపడుచుండుటయు మొదలగు అవస్థలు కూడ కలుగుచున్నవి. కొందరు ప్రతివస్తువును చెప్పినభాగముకంటె కొంచెము హెచ్చుగ వేసి యేకముగ కలిపి వస్త్రగాలితముచేసి ఆద్రవ్యములయొక్క మొత్తమునకు సరిపోవునట్లు అనగా నాలుగుమూరికాద్రవ్యములుండిన యొక్కొకతులమని చెప్పబడియున్నప్పుడు ఒకటిన్నరతులముచొప్పున తూచి చూర్ణించి యాచూర్ణమును నాలుగుతులములుగ తూచి వేసెదరు. ఈపద్ధతికూడ యంత శ్రేష్ఠమైనది కాదు. ఎందుచేతనగా? పిప్పళ్ళు, తెగడ, మొదలగువానియందు మెరుమెక్కువ పోవచ్చును. వెదురుప్పు మొదలగునవి గాలికి కొంతయధికముగ పోవచ్చును. ఇట్టికారణములచే వస్తుభాగము సరిగ కలియనేరదు. కొందరు ప్రతివస్తువును వేరువేరుగ చూర్ణించి యాచూర్ణములను ఆయాభాగములప్రకారముగ వేరువేరుగ తూచి ఖల్వములో వేయుదురు. ఇదియే ఉత్తమమైనపద్ధతియనుటకు ఎంతమాత్రమును సందేహములేదు. కొందరు శుంఠి, మిరియాలు, మొదలగు మృదుద్రవ్యములను జాజికాయ, జీలకర్ర, మొదలగు చమురు కలిగి వస్త్రగాలితముకాని ద్రవ్యములను వస్త్రగాలితము చేయకుండగనే వేసెదరు. ఇది మంచిపద్ధతియని చెప్పుటకు వీలులేదు.

91. ప్ర॥ శీతాంశురసము, వాతగజాంకుశము, శూలనికృంతనము, వాతమారకరసము, మొదలగువానియందు చెప్పబడిన త్రికటుకములు, త్రిఫలములు, పంచలవణములు, క్షారద్వయము, మొదలగువానిని ప్రత్యేకముగ ఆయాభాగములప్రకారముగ గ్రహింపవలయునా? లేక సాముదాయికముగ అనగా అన్నిటినికలిపియే భాగప్రకారముగ గ్రహింపవలయునా?

92. స॥ కొందరు వేరువేరుగనే భాగములప్రకారముగ గ్రహించెదరు. కాని యది శాస్త్రకారునియొక్క యభిమతముగ కన్పట్టదు ఎందుచేతనగా శ్లీపదారిలోహము మొదలగు మందులయందు త్రిఫలములని యేకముగ చెప్పక కరక్కాయ మొదలగువానిని వేరుగ చెప్పియుండుటచేతను, వాతవిధ్వంసి మొదలగుయోగములయందు శుంఠిని పిప్పళ్ళను మిరియాలను వేరువేరుగ చెప్పి ప్రత్యేకముగ నొక్కొక్కభాగముగ గ్రహింపవలయునని కంఠోక్తిగ స్పష్టముగ చెప్పుటచేతను, కొన్నియోగములయందు చాతుర్జాతకములు లవణత్రయము మొదలగు సాముదాయికశబ్దములను ప్రయోగించుటకు వీలుగనున్నను ఆద్రవ్యములను వేరువేరుగనే చెప్పుటచేతను, శాస్త్రకారునియొక్క అభిప్రాయము కలిసియే భాగప్రకారముగ గ్రహింపవలసినదిగ తోచుచున్నది. మరియు త్రికటు, చాతుర్జాతక, లవణపంచక, మొదలగుశబ్దములచే సముదాయమే గ్రాహ్యమగును. కాన సముదాయమునే భాగముగ గ్రహింపవలయును. ఆయాద్రవ్యవాచకములగు పదములను సంస్కృతమూలమునందు సమాహారముగ చెప్పినప్పుడు ఆద్రవ్యములను వేరువేరుగ గ్రహించుచుండుటచేతను, ఇట్టిసముదాయములుకలిసిన యోగములయందు ప్రత్యేకముగఅని చెప్పినప్పుడు నాప్రత్యేకత సముదాయమునకూడ సమన్వయించునదగుటచేతను, ఇట్టిసముదాయములనుకూడ వేరుగనే గ్రహింపవలయునని కొందరుచెప్పెదరు. కాని అంతటితో

ఆవాదమునకు బలము కలుగనేరదు. ఏలాద్వయము, ద్విక్షారము, మొదలగు మూడు ద్రవ్యములకుతక్కువగ కల అనగా రెండుద్రవ్యములుకల సముదాయమును వేరువేరు భాగములుగనే గ్రహించుచున్నారు. ఇచ్చటమాత్ర మిట్లుచేయుటకు సాంప్రదాయమనిగాక వేరుకారణమును చెప్పుటకు వీలుకనబడదు.

93. ప్ర॥ సేవించుటకు రెండుగురువిందగింజలు, మాసము, మొదలగు పరిమితి చెప్పినపుడు ఒకమోతాదునకనియా? రోజుమొత్తమునకనియా?

94. స॥ ఒక్కొకమోతాదునకనియే గ్రహింపవలసియున్నది.

1/94. ప్ర॥ మాత్రలనుచేయునప్పుడు మాష, ముద్గ, చణక, గుంజ, సర్షప, మొదలగు పరిమితులను చెప్పినపుడు వానియాకారమంతయనియా? వానితూకమంతయనియా?

95. స॥ వానియాకారమంతయనియే తెలిసికొనవలయును.

96. ప్ర॥ కొన్నిరోగములయందు మర్దననిమిత్తము కొన్నిరసములను చెప్పి వీనితో నొకరోజు మర్దింపవలయును. అని సామాన్యముగ చెప్పినప్పుడు అన్నిరసములను కలిపి వానితో నొకరోజు మర్దింపవలయునా? వేరువేరుగ నొకరోజు మర్దింపవలయునా? వేరువేరుగా నొక్కొకరోజు మర్దింపవలయునా?

97. స॥ అన్నిరసములనుకలిపి మర్దించుట శ్రేష్ఠముకాదు. ఒకరోజుననేగాక ఒక్కొకరసముతో నొక్కొకరోజు మర్దింపవలయును.

98. ప్ర॥ మందును బలానుసారముగ నుపయోగింపవలయుననగా నేమి?

99. స॥ రోగియొక్కయు, మందుయొక్కయు, రోగముయొక్కయు, బలము ననుసరించి ఉపయోగింపవలయునని యభిప్రాయము.

100. ప్ర॥ ఈరసములతో మర్దింపవలయును. అని సామాన్యముగ చెప్పినపుడు అన్నిరసములను కలిపియా? వేరువేరుగనా?

101. స॥ వేరువేరుగ ననియే యర్థము.

1/101. ప్ర॥ మూడురసములను చెప్పి అయిదురోజులు మర్దింపవలయునని చెప్పినపుడు ఎట్లుమర్దింపవలయును?

102. స॥ ఒక్కొకరసముతో నైదేసిరోజులు మర్దింపవలయును.

103. ప్ర॥ ఎన్నిదినములు మర్దింపవలసినదియును నిర్ధారణగ చెప్పని శీతాంశురసము మొదలగు మందులను ఎన్నిదినములు మర్దింపవలయును?

104. స॥ ఒకరోజుమాత్రమే మర్దింపవలసియుండును. కాని 10-15 రోజులు కూడ మర్దించెదరు.

105. ప్ర॥ త్రికటు, త్రిఫల, త్రిజాత, మొదలగువానియొక్క కషాయములతో మర్దింపవలయునని చెప్పినప్పుడు శుంఠి మొదలగువానిని వేరువేరుగ కషాయముకాచి మర్దింపవలయునా? మూడేసిద్రవ్యములను కలిపి కషాయముకాచి మర్దింపవలయునా?

106. స॥ మూడేసిద్రవ్యములను కలిపియే కషాయముకాచి దానితో మర్దింపవలయును. ఇట్లులనే చాతుర్జాత, పంచకోల, మొదలగువానియొద్దకూడ గ్రహింపవలయును.

107. ప్ర॥ కజ్జల్యౌషధము లనగా నేమి?

108. స॥ రసగంధకములను కలిపి కాటుకవలె నూరి మిగిలిన వస్తువులనుకూడ కలిపి మెత్తగనూరి వంటవండినవసరములేక వంటవండకపోవుటచే రసగంధకకజ్జలితో కూడ కలిసియున్న యౌషధములు కావున కజ్జల్యౌషధము లనిచెప్పబడును. అనగా వండబడనియౌషధములని యర్థము.

109. ప్ర॥ వంటయౌషధము లనగా నేమి?

110. స॥ అగ్నిసంయోగముచే పక్వముచేయబడిన యౌషధములని యర్థము. వీనిని పచితౌషధములు మొదలగు శబ్దములచే వ్యవహరించినచో బాగుగనుండెడిది.

111. ప్ర॥ సంనివాతభైరవి, శీతాంశురసము, మొదలగువానిని చిత్రమూలము వేపచెక్క మొదలగువానియొక్క నిజరసములతో మర్దింపవలయునా? లేక ఏమిచేయవలయును?

112. స॥ నిజరసములతో మర్దించుటయే మిక్కిలి శ్రేష్ఠము. లేనిచో వానియొక్క కషాయములతో మర్దింపవలసియుండును.

113. ప్ర॥ శాస్త్రకారు లిన్నివిధములగు యోగముల నెందులకు చెప్పిరి?

114. స॥ యోగములందలి ద్రవ్యసంయోగమును ఆద్రవ్యముల సంబంధమగు గుణములయొక్క తరతమాదిభేదములను తెలిసికొనియు, వ్యాధులయందలి వాతాదులయొక్క సంయోగమును తరతమాదిభేదములను తెలిసికొనియు, ఔషధములను ప్రయోగించువేళల నీ యోగములు చాలునాయనెడి సందేహము కలుగుచున్నది.

115. ప్ర॥ వంటయౌషధములను వండినవెంటనే సేవింపరాదనియు, నిలవయున్నచో నధికగుణముల నిచ్చుననియు, నిలవయున్న కజ్జల్యౌషధములు గుణప్రదములు కావనియు, అనుటకు కారణ మేమి?

116. స॥ అగ్నిసంయోగముచే వండినవెంటనే కొంతతీవ్రగుణమును కలిగియుండుననియు, మాగిన (నిలవయున్న) కొలదియు తీవ్రతతగ్గి వస్తుసమ్మేళనము బాగుగనై యధికగుణములను కలిగించుననియు, అభిప్రాయము. కజ్జల్యౌషధములయందు మూలికలు చాలవరకు కలియును. మూలికలయొక్క గుణము చిరకాలము నిలవయుండదు. కాన కజ్జల్యౌషధములు చిరకాలమున్నచో గుణప్రదములు కానేరవు. సామాన్యముగ వంటయౌషధములలో మూలికలు కలియవు. కొన్నిటియందు కలిసినను వంటయందు మూలికాభాగమంతయు నశించియేపోవును. మరియు తాళకము, మణిశిల, మొదలగు సామాన్య పదార్థములుగూడ నశించి ఘనపదార్థములే మిగులును. కాన వంటయౌషధములు నిలవయున్నచో గుణప్రదములనుటకు ఎంతమాత్రమును సందేహము లేదు.

117. ప్ర॥ ఈమందును తేనె, నెయ్యి, పంచదార, వెన్న, వీనితో సేవింపవలయునని సామాన్యముగ చెప్పినప్పుడు వీనినన్నిటిని కలిపియా? వీనిలో నొక్కదానితోడనా? ఎంతపరిమితిగ కలుపవలయును.

118. స॥ ఒక్కొక్కదానితో ననియే యభిప్రాయము. అవసరమునుబట్టి వానిలో దేనితోనైనను సేవింపవచ్చును. మరియు 2,3 టితో కలిపికూడ సేవింపవచ్చును. వీనిని మందుబాగుగకలియునంతపరిమితిగ నుపయోగింపవలయును.

119. ప్ర॥ శుంఠి, దాసెనచెక్క, అల్లము, మొదలగు ద్రవ్యములయొక్క అనుపానములతో సేవింపవలయునని సామాన్యముగ చెప్పినప్పుడు ఎట్లు సేవింపవలయును?

120. స॥ ఆద్రవ్యములనుండి స్వరసమునుగాని కషాయమునుగాని గ్రహించి యాద్రవముతో సేవింపవలయును. ఈద్రవానుపానమును 2, 3, 4 పలములపరిమితిగ నిచ్చుట సాంప్రదాయము. శుంఠి, మిరియాలు, మొదలగువానిని చూర్ణముగకూడ చేర్చవచ్చును. చూర్ణమును అనుపానముగ చేర్చునెడల మందునకు 2, 3, 4 రెట్లు చేర్చుటసాంప్రదాయము.

121. ప్ర॥ రసగంధకములు తక్కువగ కలిసినట్టిగాని గంధకము కలియనట్టిగాని పాదరసము కలియనట్టిగాని వంటవసంతకుసుమాకరము, నవలోహాగ్నికుమారము, పాషాణవాతరాక్షసము, మొదలగు మందులను వండుట ఎట్లు? అవి వంటయౌషధము లెట్లగును?

122. స॥ వంటయనగా ఉడ్డీకించుటయనియే యర్థము. సిందూరములేనిచో వంటయౌషధముగ కాకపోనేరదు. పాదరసమధికముగ కలిసి సిందూరములేని కాంతవల్లభరసము, రజతలోహరసాయనము, మొదలగునవి వంటయౌషధములు కాలేదా? ఈమందులను ఆయాయోగములయందుచెప్పిన కాలప్రకారముగగాని గంధకము మొదలగు ఇతర పదార్థములు నశించువరకుగాని వండవలయును.

123. ప్ర॥ మందులను తయారైనపిదప కుప్పెలనుగ చేయుటకు కారణ మేమి?

124. స॥ కుప్పెలనుగజేసినచో అక్షరములను వేయుటకు వీలుగనుండును. ఇటునటుపడినను నశింపకుండును. మరియు తీసికొనుట మొదలగువానికి సౌకర్యముగ నుండుటయేగాక మందునందలి ఘాటు (శక్తి) త్వరలో నశింపజాలదు. ఈయుద్దేశముతోడనే కొందరు అభ్రకము, లోహము, మొదలగువానిని భస్మపూర్తియైన పిదప మెత్తగనూరియుంచక బిళ్ళలుగనే యుంచెదరు. కాని కాంతవల్లభరసము మొదలగు కొన్నిమందులను చూర్ణముగ నుంచవలసినదనియే స్పష్టముగ చెప్పబడియున్నది. కాని కాంతవల్లభరసము, రజతలోహరసాయనము, మొదలగుమందులను కుప్పెలుగచేసినను కొందరు తరుచుగ వాడుకొనుటకై 2, 3 తులములను ఏకముగ చూర్ణముచేసి యుంచుకొనుచు వాడుకొనుచుందురు.

125. ప్ర॥ వాతపిత్తశ్లేష్మవ్యాధులను అని సామాన్యముగ చెప్పినప్పుడు మూడు దోషములవలనను కలిగినవ్యాధుల ననియా? ప్రత్యేకదోషములచే కలిగిన వ్యాధుల ననియా? మరియు "వాతపిత్తవ్యాధులను" మొదలగు రెండేసిదోషములు కలిసిన వ్యాధులను చెప్పినప్పుడు ద్వంద్వవ్యాధుల ననియా? లేక ప్రత్యేకదోషములచే కలిగిన వ్యాధుల ననియా?

126. స॥ ప్రత్యేకదోషములచే కలిగినవ్యాధుల ననియే యనుకొనవలయును. అట్లయినచో ప్రత్యేకదోషములవలన కలిగినవ్యాధులను, రెండేసిదోషములవలనకలిగిన వ్యాధులను, మూడుదోషములవలనకలిగిన వ్యాధులను, కూడ గ్రహించుటకు వీలుగనుండును. కాని కొన్ని యోగములయందు పిత్తవ్యాధులనిచెప్పి వాతపిత్తవ్యాధుల

ననియు, కొన్నిరోగములయందు వాతవ్యాధులనిచెప్పి వాతపిత్తశ్లేష్మవ్యాధులన నియు, మరల చెప్పుటచే పైయభిప్రాయము సరియైనదికాదని కొంతసందేహ మేర్పడు చున్నది. కాన నావిషయమును రోగానుసారముగ నిర్ధారణ చేయవలసియుండును.

127. ప్ర॥ మందును కొన్నిరసములతో మర్దనముగాని భావనముగాని రెండిటినిగాని చేయవలయునని చెప్పినప్పుడు ఆరసములను క్రమము (వరుస) గ గ్రహింపవలయునా? వరుసగగాక యిష్టమువచ్చినట్లు గ్రహింపవచ్చునా?

128. స॥ వరుసగనే గ్రహింపవలయును. శాస్త్రకారు లనేకయుద్దేశములను మనస్సునందుంచుకొని వరుసను చెప్పియుండవచ్చును. అట్లు చేయనియెడల గుణభేదము కలుగుటయేగాక మందులయందు వర్ణభేదముకూడ కలుగుచుండును. వసంతకుసుమాకరము మొదలగు కొన్నియోగములయందు "క్రమాత్" (వరుసగ) అని స్పష్టముగ చెప్పియే యున్నారు.

129. ప్ర॥ ఎండుద్రవ్యములను కొన్నిటిని, పచ్చిద్రవ్యములను కొన్నిటిని, పండ్లను కొన్నిటిని, చెప్పి వీనిరసములతో అని సామాన్యముగ చెప్పినప్పుడు ఏమిచేయ వలయును?

130. స॥ పచ్చిద్రవ్యములనుండి స్వరసములను, పండ్లనుండి రసమును, ఎండుద్రవ్య ములనుండి కషాయములను, గ్రహింపవలయును.

131. ప్ర॥ వీనితో మర్దింపవలయునని గాని భావనచేయవలయునని గాని చెప్పి నప్పుడు ఏమిచేయవలయును?

132. స॥ వానియొక్క రసములతో మర్దనముగాని భావనముగాని చేయ వలయును.

1/132. ప్ర॥ మందును సేవించుటకు మండలము, అర్ధమండలము, మాసము, మొదలగు కాలపరిమితిని చెప్పకపోయినయెడల ఎన్నిరోజులు సేవింపవలయును?

133. స॥ ఇన్నిరోజులని చెప్పినను, చెప్పకపోయినను, వ్యాధి శాంతించువరకు సేవింపవలయును.

134. ప్ర॥ వంటగాని పుటముగాని అయినపిదప నామందునకు సమానముగాని సగముగాని నాభిమొదలగువానిని కలపవలయునని చెప్పినపుడు మొదటవేసిన మందున కనియా? పక్వమయిన మందున కనియా?

135. స॥ పక్వమైనమందునకే సమానముగగాని సగముగగాని కలపవలయును.

136. ప్ర॥ చాల యోగములలో కాస, శ్వాస, పాండు, క్షయ, మొదలగు కొన్నిరోగములను తరచుగ చెప్పుటకు కారణ మేమి?

137. స॥ ఇవి తరచు సంభవించునవనియు, బాధాజనకములనియు, ఉపద్రవ కరములనియు మొదలగు నుద్దేశములతో వీనిని తరుచుగ చెప్పియుండవచ్చును.

138. ప్ర॥ మర్దించుట కుద్దేశ మేమి?

139. స॥ మర్దించుటవలన ఘనరూపమును వీడి మృదుత్వము నొందును. అందువలన మందంతయు సరిగ జీర్ణమై పూర్ణమైనగుణములను కలిగించును. మరియు నాయా ద్రవ

ములతో మర్దించుటవలన త్వరలో మృదుత్వము నొందుటయేగాక నాద్రవద్రవ్యముల యొక్క గుణములుకూడ శరీరములో సంక్రమించును.

140. ప్ర॥ మందును 1. 2, 5 మొదలగు రోజులు మర్దింపవలయునని చెప్పిన ప్పుడు రాత్రింబవళ్లు ఎడతెగకుండ నేకముగ మర్దింపవలయునా? రాత్రులయందు మాని పగటియందు మర్దించిన చాలునా? లేక పగటియందుకూడ అపుడపుడు మానుచుండ వచ్చునా?

141. స॥ కొన్నియోగములయందు "రాత్రిందివా" (రాత్రింబవళ్లు) అని స్పష్టముగ చెప్పబడియున్నను పగటియందుమాత్రమే మర్దించుట సాంప్రదాయమై యున్నది. పగటి యందుకూడ అప్పుడప్పుడు మానుట యెంతమాత్రము మంచిది కానేరదు.

ఔషధపాకవివరణము

1/141. మర్దింపబడినమందును మట్టిపూయబడినగుడ్డలతో చుట్టబడిన కాచకుప్పె యందుంచవలయును. ఒకకుండలో పలచగ నిసుక పోసి యందుపైన సీసానుంచి సీసా మూతివరకు ఇసుక పోసి పొయ్యిమీదనుంచి సరియైన అగ్నిచే పాకమువచ్చువరకు వండవలయును.

2/141. మందును వండుటకు పూర్వము శాస్త్రవిహితములగు మర్దనల నన్నిటిని చక్కగ చేయవలయును. చక్కగ ఆరినపిదపనే దీనిని కాచకుప్పెయందు పోయవల యును. తడియున్నచో మందు చెడవచ్చును.

142. మందును వండుపాత్రలయొక్క వివరణము—మందును కాచ కుప్పె, పింగాణీగిన్నెలు, మొదలగు ననేకపాత్రలయందు వండవచ్చును.

143. అడుగు గుండ్రముగను మూతి పొడుగుగను నుండి దళసరిగ నుండునట్టి తేజాపసీసాలనబడు కుప్పెలయందు వండవచ్చును. ఈసీసా చాలదృఢముగ (గట్టిగ) నుండును. త్వరలో బ్రద్దలగునను భయము లేదు. ఇందు వండినయెడల పాకము కొంచె మాలస్యముగ వచ్చును. మరియు మందు మూతివద్దకు వచ్చి మూతిని కప్పివేయుచుం డును. అందుచే తరుచు కడ్డీవేయ నవసరము కలుగుచుండును. కాని యిందు వండబడిన మందు ఏవిధముగను నశింపక అంతయు సరిగవచ్చును. కుప్పెను బ్రద్దలుకొట్టగా పైసిందూ రము కురిడీకాయచెక్కవలె సులభముగ నూడిపడును. అట్లు రాక పట్టుకొనియున్నను చులకనగ తీయుటకు వీలుగనుండును. బ్రద్దలుకొట్టునప్పుడు పెద్దముక్కలుగ బ్రద్దలగును. కావున మందునందు సీసాముక్కలు చిన్నవిగను విశేషముగను కలియుటకు వీలుండదు. ఈ సీసాను బ్రద్దలుకొట్టియే మందును గ్రహింపవలసియుండును.

144. కొండపల్లికుప్పెలనిగాని జగ్గంపేటకుప్పెలనిగాని చెప్పబడుచు లోపల నుండు సీసాభాగము కాగితమంత పలచగనుండి పైన సుమారు పావుఅంగుళముదళ సరిగ నేవలము మన్నుచేపూయబడి గుండ్రముగనుండి ఒలిచిన పెద్దకొబ్బరికాయవలెనుండు కుప్పెలయందుకూడ వండవచ్చును. దీనియందు వండినచో సీసా పలచగనుండుటవలన

పాకము త్వరలో వచ్చును. తరుచు మూతిమూయుట, కడ్డీలు వేయవలసియుండుట, మొదలగు కష్టములేవియు కలుగవు. కాని సీసా మిక్కిలిపలచగనుండుటచే ఏమాత్రము వత్తిడి కలిగినను త్వరలో పగిలిపోవును. అందుచే మందువండినపిదప తీయుట, ఇటునటు తీసికొనివెళ్లుట, మొదలగువానికి భయముగ నుండును. మరియు మందునుతీయుటకు కుప్పెను బ్రద్దలుకొట్టినప్పుడు లోపలిసీసా మిక్కిలి సన్ననిముక్కలుగనై మందులో చాలకలియును. ఆముక్కలను తీయుటకుకూడ మిక్కిలి కష్టముగ నుండును. పలచనిసీసాను పట్టుకొనియుండుటచే నిందలి సిందూరమును తీయుటకూడ బహుకష్టముగనే యుండును. త్వరలో రానేరదు. మరియు చిన్నచిన్న ముక్కలుగ నగుచుండును. ఈముక్కలను నీటిలోతడిపి సన్ననిచాకుతో విదల్చినయెడల సిందూరము సీసాముక్కలనుండి కొంతత్వరలో విడును.

145. మందులను ఎట్టిసీసాలయందైనను వండవచ్చునని కొందరు చెప్పెదరు. కాంతవల్లభరసము, స్వర్ణవంగము, మొదలగు అడుగుననుండు మందులను అట్లు వండుకొనవచ్చును. కాని సిందూరప్రధానమైనమందులను వండుట కంత సమంజసముగ నుండవు. మరియు అడుగున సరిగ గుండ్రముగ నుండకపోవుటచే కాంతవల్లభరసము మొదలగునవికూడ సరిగ పక్వముకాకపోవచ్చును.

146. అడుగున కొద్దిగ అంచుకలిగి కొంతవరకు గుండ్రముగనుండి మూతిసన్నముగ నుండి కాశీకుప్పెలనబడు సీసాలయందు వండవచ్చునని కొందరు చెప్పెదరు. కాని దానినిగూర్చి విశేషానుభవము లేకపోవుటచే విశేషించి వ్రాయ వీలు కలుగలేదు.

147. అడుగున ఏవిధమగు అంచులును లేక తట్టుగ గుండ్రముగ నుండి మధ్యయందు సన్నముగాని లావుగాని లేకుండ సమానముగ పొడుగుగనుండి క్రిందిభాగముకంటె పైభాగము కొంచెము వెడల్పుగనుండి అంచులు సమానముగనున్న రెండు పింగాణిగిన్నెలను గ్రహించి వానియందుకూడ వండెదరు. వీనియొక్క రెండుమూతులను నొకదానిపై నొకటియుంచినచో సరిగ సంపుటమై యొకేపాత్రవలె నుండవలయును. మధ్యయందు ఇనుముకల అనగా ఇనుమునకు పింగాణీపూయబడిన పాత్రిలనే గ్రహింపవలయును. పైనబోర్లించు పాత్రకు మధ్యయందు కడ్డీపోవుటకు వీలుగనుండునట్లు సన్నని రంధ్రమును చేయవలయును. బియ్యము, మినుములు, వీనినికలపి కొద్దిగనీళ్లుపోసి జిగురు వచ్చులాగున నూరి ముద్దగ చేయవలయును. ఈపింగాణిగిన్నెలకు రెండింటిని కలిపిన ప్రదేశమున ఈముద్దచే పూసి సంధిబంధనముచేసి పిదప మట్టిపూసిన గుడ్డపీలికలను సంధిబంధనముచుట్టును చుట్టవలయును. పిదప సంపుటమునకంతటను మట్టితోపూయబడిన గుడ్డలను చుట్టవలయును. ఇందు మందును వండినయెడల ఎట్టికష్టములును కలుగవు. సంధిబంధనమును విప్పి సిందూరమునుగాని అడుగుననున్న మందునుగాని సుఖముగ గ్రహింపవచ్చును. సీసాముక్కలు మొదలగునవి కలియునటిభయముగాని శ్రమగాని ఏమియు కలుగదు. మందు ఇటునటు ఎంతమాత్రము పోనేరదు. పాత్రలను కొద్దిగకూడ పట్టుకొనదు. చాకు మొదలగువానితో సుఖముగ తీయవచ్చును. ఇది చాలసుఖకరమైన పద్ధతిగ నున్నది. మరియు నీ పాత్రలను 2, 3, 4 వంటల

వరకుకూడ నుపయోగింపవచ్చును. పింగాణీ నిషేధమనుట ఎట్లున్నను, అట్టిపాత్రిలయందు వండబడిన మందు వికృతినొందునేమోయని కొందరుపెద్దలతో సంప్రదించగ పింగాణీయనునది కాచభేదమే యనియు దానిసంపర్కముచే వండబడినమందు ఎంతమాత్రము వికృతినొందదనియు నిస్సందేహముగ నీ పాత్రిలయందు వండవచ్చుననియు చెప్పిరి. మరియు నీ పింగాణీయందు అడ్డుపరచుశక్తి యధికముగ కలదనియు నందుచే పాత్రిమధ్యయందున్న ఇనుముయొక్క గుణము మందునకు ఎంతమాత్రము సంక్రమింపదనియు కూడ చెప్పిరి. సంధిబంధనమును విప్పి మందును తీసినపిదప మరల సంధిబంధనమును చేయుచు 2,3,4 వంటలవరకు నీ పాత్రల నుపయోగింపవచ్చును. మంటవేడిమిచే క్రిందిపాత్రి త్వరలో చెడును. పైపాత్రి 5,6 వంటలవరకుకూడ నుపయోగించును. ఏకారణముచేతనైనను 1,2, వంటలకే క్రిందిపాత్రియొక్కగాని పైపాత్రియొక్కగాని పింగాణీపూత పోయినయెడల నా పాత్రిను మరల నెంతమాత్రి ముపయోగింపకూడదు.

148. ఒకడాకపైన సమానమగు ఇంకొకడాకను బోర్లించి మట్టిగుడ్డలచే సంధిబంధనముచేసి యందు స్వర్ణవంగము మొదలగు మందులను వండెదరు. కడ్డీవేసి పాకము చూచుటకును మందువందలి గంధకము పోవుటకును పైనబోర్లించుడాకకు సన్ననిరంధ్రమును (సంధిబంధనముచేయకుండగనే) చేయవలయును. ఇట్టి దీనియందు రజతలోహరసాయనము, రసభూపతి, మొదలగు మందులను మాత్రలనుగ (చిన్నచిన్న కుప్పెలనుగ) జేసి పోసి వండవచ్చును. ఎటులనగా మంటను వేయుచు అప్పుడప్పుడుసంపుటమును ఎత్తి కదల్చుచుండినయెడల మందుకుప్పెలు క్రిందివి మీదునకును మీదివి క్రిందునకును వచ్చుచుండును. పైడాకయొక్క రంధ్రమునుండి వచ్చు పొగకు గంధకపురంగు పోయి తెలుపు కలుగగనే పాకమువచ్చినట్లు గుర్తింపవచ్చును. లేదా సంపుటమును ఎత్తి ముక్కువద్దనుంచి వాసనచూచినచో గంధకమున్నదియు లేనిదియు వాసనవలన స్పష్టముగ తెలియును. మందును చూర్ణముగనైనను పోసి వండవచ్చును. ఇట్లు చేసినయెడల అప్పుడప్పుడు విదల్చనవసరము లేదు. రంధ్రమునుండివచ్చు పొగవలనను, సంపుటమును ఎత్తి ముక్కువద్దనుంచి వాసనచూచుటవలనను, కడ్డీనివేసి చూచుటవలనను, గంధకము నశించినదియు లేనిదియు పూర్తిగ గ్రహింపవచ్చును. గంధకము పూర్తిగనశింపగనే పాకము వచ్చినట్లు గ్రహింపవచ్చును. చిన్నకుప్పెలుగచేసి వండబడినమందు పాకానంతరముకూడ కుప్పెలుగనే యుండును. వానిని మరల నూరి కుప్పెలను కట్టవలయును. పైమూకుడునకు 2, 3, రంధ్రములనుకూడ చేయవచ్చును. రజతలోహరసాయనము, వాతరాక్షసము, మొదలగువానికి వాలుకాయంత్రమునందేగాక పుటమునందుకూడ పాకమును చెప్పుటచే నిట్లుకూడ పక్వము చేయవచ్చును. కాని శాస్త్రకారులుచెప్పినవిధముననే చేయుట మంచిది.

149. సమానమగు రెండుమూకుళ్లకు దృఢమగు సంధిబంధనమును చేసి యందు రసరాట్, స్వర్ణవంగము, మొదలగు మందులను వండెదరు. పైమూకుడునకు రంధ్రమును చేయవలయును. ఇందు రజతలోహరసాయనము, వాతరాక్షసము, మొదలగు మందులనుకూడ వండవచ్చును. పైనచెప్పిన డాకలసంపుటముయొక్క విషయములన్నిటి నిచ్చటకూడ గ్రహింపవలయును. డాకలసంపుటమైనచో ఎత్తి విదల్చుట, గంధకమును వాసన

చూచుట, మొదలగువానికి సౌకర్యముగనుండును. మూకుళ్ళసంపుటమునకు వేశి హెచ్చుగ తగులును.

150. అడుగున తట్టుగ గుండ్రముగ నుండి, ముఖము అడుగువలెనే వెడల్పుగ నుండి, పింగాణీగిన్నెలవలెనుండు, పొడుము (నస్యము) చేయుటకుపయోగించు మట్టిపాత్రలను సమానమగు వానిని రెండిటిని గ్రహించి పింగాణీగిన్నెలకువలెనే సంధిబంధనము మొదలగు వానిని చేసి యీసంపుటమునందుకూడ కాచకుప్పెలయందువలె సన్ని యౌషధములను వండవచ్చును. ఇట్టి సంపుటమైనయెడల బ్రద్దలగుననియు, మందునందు సీసాముక్కలు పడుననియు, మొదలగు భయములేవియు కలుగవు. ఈపాత్రలను 2-3 సారులవరకుకూడ నుపయోగింపవచ్చును. కాని యొకకష్టముమాత్రము కలదు. పైనయుంచిన మట్టిపాత్ర ఎంతసన్నగనున్నను సిందూరము దానిని గట్టిగ పట్టుకొని త్వరలో సరిగ రానేరదు. అందుచే కొంతయౌషధము నశింపవచ్చును. కాంతవల్లభరసము, రజతలోహరసాయనము, మొదలగువానిని వండుట కనుకూలముగనే యుండును.

151. పైనచెప్పినటువంటి గుండ్రనిమట్టిపాత్రను దానికిసమానమగు పింగాణిపాత్రను గ్రహించి పింగాణీగిన్నెను పైనబోర్లించి ఇదివరలోచెప్పినవిధముననే సంధిబంధనము మొదలగువానిని చేసి యీసంపుటమునందుకూడ మందును పక్వము చేయవచ్చును. ఇట్లు చేసినయెడల పైపాత్రకు సిందూరము గట్టిగ పట్టుకొనుట, త్వరలో సరిగ రాకపోవుట, కొంత నశించుట, మొదలగునవి కలుగనేరవు. క్రిందిపాత్రను 2-3 వంటలయిన తరువాత తీసివేసి పైపాత్రను 5-6 వంటలవరకు నుపయోగింపవచ్చును.

152. మందునువండుపాత్రలకు మృత్తికాలేపమాచరించు (మట్టినిపూయు) విధానము—— పుట్టమన్ను మొదలగుబాగుగజిగురుకల పరిశుభ్రమగు మట్టిని తీసికొనివచ్చి నీటితో గరిటెజారుపాకమువలె నుండునట్లు కలుపవలయును. పరిశుభ్రమగు సన్నని వస్త్రమును తెచ్చి ఆయాపాత్రలకు సరిగ సరిపోవునట్టుల నలుచదరముగ చిన్నముక్కలుగ చింపవలయును. దీనిని సమానమగు పీటమొదలగు వానియందు పరచి పైన మట్టిని పలచగ సరిగ పూసి మధ్యయందు ఆయాపాత్రల నుంచి మట్టివస్త్రముయొక్క నాలుగుకొనలను పైకితీసి ఆయాపాత్రలయొక్క పైభాగమువరకు వచ్చునట్లు చేసి చేతితో అంతటను అదిమి ఆపాత్రలకు సరిగ కలియునట్లు చేయవలయును. బట్ట ముడతలుపడినయెడల నా ముడతలను విప్పి అంతటను సరిగకలియునట్లు చేయవలయును. ఎంతసరిగచేసినను పాత్రయొక్క పైభాగమునందు ముడతలుపడుట, సరిగ కలియకపోవుట, మొదలగునవి కలుగవచ్చును. అచ్చట చిన్న చిన్నముక్కలను వేయుటగాని మరలబట్టచుట్టునప్పుడు కలియనిప్రదేశమునకువచ్చునట్లు చేయుటగాని చేయవలయును. మరల పైవిధముననే మట్టిగుడ్డను చుట్టవలయును. ఇట్లు 3 సారులు మొదలు 7 సారులవరకు సందర్భానుసారముగ చుట్టవలయును. వాలుకాయంత్రవిధానమునందు అంగుళిముదళిసరియగువరకు చుట్టవలయునని చెప్పబడియున్నది. అచ్చటచ్చట కొన్నియోగములయందు ఏడుసారులు చుట్టవలయునని చెప్పబడియున్నది.

చాలయోగములయందు పరిమితియే చెప్పబడియుండలేదు. వాలుకాయంత్రవిధానమునందు చెప్పబడినవిధానమున అంగుళిముదళిసరియగువరకు చుట్టుటయే శ్రేష్ఠము. కాని అరంగుళము లేక పాతికయంగుళముమాత్రమే చుట్టు సాంప్రదాయములుకూడ కలవు. దళసరిగ చుట్టుటవలన ఔషధము కొంచెమాలస్యముగ పక్వమగును. ఇట్లగుటవలన గుణవృద్ధియేగాని గుణహాని యెంతమాత్రము కలుగదు.

153. అంగుళిముదళిసరిగగాని ఏడుసారులుగాని మట్టిగుడ్డలను చుట్టవలచిన యెడల కొంతవరకు చుట్టి అది ఆరినపిదపనే మరల చుట్టుట మంచిది.

154. మట్టిపూయబడిన జగ్గంపేటకుప్పెలు మొదలగువానికి వేరుగ మట్టిగుడ్డలను చుట్టనవసరము లేదు.

155. పాత్రలకు మట్టిగుడ్డలను చుట్టుట పాత్రయందు మందును పోసినపిదపనా? లేక మందునుపోయకుండగనే చుట్టి పిదప మందును పోయవలయునా? అనెడి సందేహము కలుగుచున్నది. మందునుపోసినపిదప మట్టిగుడ్డలను చుట్టవలయుననియు, మట్టిగుడ్డలచే చుట్టబడిన కాచకుప్పెయందు మందును పోయవలయుననియు, రెండువిధలుగకూడ శాస్త్రమునందు చెప్పబడినది. కాన ఎప్పుడైనను పోయవచ్చును. మట్టిపూయబడిన జగ్గంపేటకుప్పెలు మొదలగు వానియందు పిదపనే పోయవలసియుండును. ముఖము కొద్దిగ పెద్దదిగ నుండి పొడుగుగనుండు తేజాపకుప్పెలు మొదలగువానియందు ఎప్పుడు పోసినను సమానమే. కాని పింగాణీసంపుటము మొదలగువానియందుమాత్రము భేదముగలదు. మట్టిపూసినపిదప పోయునెడల సన్నరంధ్రముగుండ కొద్దికొద్దిగ మెల్లగ పోయవలసియుండును. కొంతమందు ఇటునటుకూడ పోవును. పూర్వమునందే మందును పోయునెడల నిటునటుపోకుండగ ఏకముగ సుఖముగ త్వరలో పోయవచ్చును. చిన్న చిన్నకుప్పెలనుగ చేసి డాకలు మొదలగువానియందు వండునెడలగాని శాస్త్రమునందు చెప్పినవిధమున మాత్రలను(చిన్నకుప్పెలను)గ చేసి వండునెడలగాని మట్టినిచుట్టుటకు పూర్వమే మందును పోయవలసియుండును. మట్టిగుడ్డలనుచుట్టుటకుపూర్వమే మందును పోయుట యనేకవిధముల మంచిది.

156 కుప్పెయందు మందునుపోయుట——మట్టిగుడ్డలను చుట్టినపిదప పోయవలసివచ్చినయెడల ఆయారంధ్రములగుండ, చిగురున సన్నముగ పొడుగుగనుండు సీనా రేకుగరాటాలు మొదలగువానిద్వారా గాని దళసరియగు కాగితములను క్రింద సన్నముగను పైనవెడల్పుగను ఉండునట్లు చుట్టి దానిద్వారాగాని మందును మెల్లమెల్లగ పోయవలయును. మాత్రలను ఆయారంధ్రములగుండ పోయవలసివచ్చునెడల ఆరంధ్రములకు తగినంతమాత్రలనే చేయవలయును. వండవలసినమందును పాత్రయందు ఎంతవరకు పోయవలయుననగా మందుచే పాత్రయొక్క నాల్గవవంతుగాని సగముభాగముగాని మూడువంతులుగాని నిండువరకు పోయవచ్చును. ఎంతవరకుపోసినను పాకము కొంచెముహెచ్చుతక్కువలుగ సమానకాలముననే వచ్చును. షడ్గుణము, పూర్ణచంద్రోదయము, మొదలగు సిందూరప్రధానమైనట్టియు గంధకమధికముగ కలిసినట్టియు మందులను నాల్గవవంతువరకుగాని సగమువరకుగాని పోయవలయును. అధికముగపోసినచో

ఉడుకునప్పుడు పొంగి బయటికి వచ్చును. కాంతవల్లీరసము, రజతలోహరసాయనము, మొదలగు లోహప్రధానమైనట్టియు క్రిందచేయుచున్నట్టియు మందులను మూడువంతుల వరకుకూడ పోసి వండవచ్చును. ఇవి ఉడుకునప్పుడు పొంగుట మొదలగు లక్షణముల నెంతమాత్రము కలిగియుండవు.

157. కుండియొక్క స్వభావము—— గట్టిముగ మూతవిడల్పుగ నుండి త్వరగ పగులుస్వభావములేని కుండను గ్రహింపవలయును. సంపుటముతో సమానమైనఎత్తుకలదిగ (మధ్యయందుంచినప్పుడు) నుండవలయును. సంపుటముంచినప్పుడు చుట్టును సుమారు అరజానెడు వైశాల్య ముండవలెను. వైశాల్యము కొంచెము హెచ్చుగగాని తక్కువగగాని యుండవచ్చును. ఎత్తుమాత్రము సంపుటముకంటె కొంత అధికముగనే యుండవలయును గాని తక్కువగ నుండరాదు. ఈకుండను 1, 2, సారులకంటె నధికముగ నుపయోగింపకూడదు. ఇనుపపాత్రి మొదలగువానినికూడ వండుటకు నుపయోగింపవచ్చును.

158. ఇసుకపోయుట——మందువండదలచినకుండను చుట్టుకుదురు మొదలగువానియందు సరిగనుంచి కొద్దిగ ఇసుకను పోసి సుమారు అంగుళములో $\frac{1}{8}$ లేక $\frac{1}{4}$ లేక $\frac{1}{2}$ వంతు దట్టముగనుండునట్లు చేతితో పలచగపరచి యందుపై సంపుటము నుంచి సంపుటముయొక్క పైభాగమువరకు ఇసుకను పోయవలయును. ఇసుక లోనపడకుండునట్లు సంపుటముయొక్కరంధ్రమును కాగితము మొదలగువానితో మూసి పట్టుకొనవలయును. ఇసుకను పోయునప్పుడు సంపుటముకదలి ఇటునటు వంగకుండునట్లును, కదలి ఇసుక అడుగునకు హెచ్చుగగాని ప్రక్కలకు హెచ్చుతగ్గులుగగాని చేరకుండునట్లును, సంపుటమును చేతితో కొద్దిగ అదిమి పట్టుకొనవలయును. సంపుటముయొక్క అడుగునపోయుఇసుకను ఇప్పుడు పోయుపరిమాణముకంటె అధికముగనే పోయవలసినదిగ వాలుకాయంత్రవిధానమునందు చెప్పబడియున్నది. నాలుగుమూరెడాకులదట్టముగ పోయవలయునని పెద్దలు చెప్పెదరని కొందరు చెప్పెదరు. ప్రారంభమున వ్రాసినవిధమునపోయుట ఇప్పటి వాడుకయై యున్నది. ఎట్లుపోసినను పోయవచ్చును. దట్టముయొక్క అధిక్యతననుసరించి పాక కాల మధిక మగును. వేడి బాగుగతగిలి పాకముత్వరలో వచ్చుటకై కొందరు గువ్వరాళ్ళను (పెద్దవిగనుండు ఇసుకరాళ్ళను) పోయుదురు. కొందరు మొరముగనుండు ఇసుకను పోయుదురు. కొందరు అడుగున గువ్వరాళ్ళను పైన మొరముఇసుకను పోయుదురు. కొందరు అడుగున సన్ననిఇసుకను పోసి పైన మొరముఇసుకనుగాని గువ్వరాళ్ళనుగాని పోయుదురు. ఎటులనైనను విశేషభేదమేమియు లేదు. ఒకసారియుపయోగించిన ఇసుకను 1, 2, సారులకంటె నధికముగ నుపయోగింపరాదు. మూతిపొడుగుగనుండు తేజాపసీసాయైనచో మూతిచిగురువరకు పోయ నవసరము లేదు. మూతిలో సగమువరకు పోసినను చాలును.

159. పొయిలయొక్క స్వభావము——దృఢముగను, కుండయుంచుటకనుకూలముగను, కుండకు వేడిసరిగతగులునట్లును, కట్టబడినవిగ నుండవలయును. సుమారు మూరెడుఎత్తుకలిగియుండవలయును. క్రిందునుమీదనుగుండ్రముగనుండవలయును. ముందు

భాగమునమాత్రము కట్టెలుంచుటకు కొద్దిగ రంధ్ర ముండవలయును. గుండ్రముగ కట్టునప్పుడు క్రిందిభాగమునందుకంటె పైభాగమునకు వైశాల్యమును క్రమముగ కొద్దిగ తగ్గించవలయును. అట్లుచేసినయెడల వేడి బాగుగ తగులును. పైనుండు వైశాల్యము కుండకంటె కొద్దిగ తక్కువగ నుండవలయును. చాల తక్కువగనున్నను హెచ్చుగనుండి ఇతరసాధనములచే కుండను పొయ్యిమీద నిలవపెట్టినను వేడి సరిగ తగలదు. అన్నిటికంటె ముఖ్యమేమనగా కుండనుంచినప్పుడు పొయ్యికిని కుండకును మధ్య ఏమియు అవకాశములేక అతికించినట్లుగ నున్నచో మంట నాలుగుప్రదేశములకును వ్యాపింపక పైకి సరిగ పోనేరక ఏదియో యొక పైప్రునకు పోవుచుండును. అట్లగుటచే మందు త్వరలో పాకమునొందకపోవుటయేగాక సరిగ పక్వముకూడ కానేరదు. కావున పొయ్యిమీద నాలుగుచిన్నదిమ్మలను (ఎత్తులను) సుమారు $\frac{1}{4}$ లేక $\frac{1}{2}$ అంగుళముఎత్తుగనుండునట్లు కట్టవలయును. అట్లుచేయుటచే కుండ కొంచెము ఎత్తుగనుండి అడ్డులేకపోవుటచే అగ్నిజ్వాలలు నలుప్రదేశములకును చక్కగప్రజ్వలించి యౌషధము సరిగ పాకము నొందగలదు. కొందరు భూమిలోనికి పొయ్యిని త్రవ్వి పైన గుండ్రముగకట్టి యందుపై కుండనుంచి వండెదరు. ఇట్లు చేసినచో గాలి తగలక మంట సరిగ వ్యాపించి వేడి నిలకడగ తగులునని చెప్పెదరు. పొయ్యిలనుగురించి యింకను ననేకవిషయములు కలవుగాని విశేషప్రయోజనకారులు కాకపోవుటచేతను గ్రంథవిస్తరభీతిచేతను వ్రాయలేదు.

160. అగ్నులు——మందాగ్ని, మధ్యమాగ్ని, తీక్ష్ణాగ్ని (గాఢాగ్ని), అని అగ్నులు మూడువిధములుగనుండునని కొందరిమతము. వీనిని అగ్నిత్రయ మందురు. దీపాగ్ని, కమలాగ్ని, మధ్యమాగ్ని, గాఢాగ్ని, అని అగ్నులు నాలుగువిధములుగ నుండునని కొందరందురు. వీనినే చతుర్విధాగ్నులు లేక అగ్నిచతుష్టయము అని అందురు. ఇంకను కొన్ని మతభేదములు గలవు. దీపాగ్నియనినను కమలాగ్నియనినను ప్రత్యక్షమగువస్తువులతో సరిపోల్చుటచే కొంతవరకు గ్రహింపవచ్చును. మందాగ్నియనగా కమలాగ్నివలె కన్పట్టుచున్నది. కాని మధ్యమాగ్నియనినను గాఢాగ్నియనినను సరిగ చెప్పుట కష్టము. సాంప్రదాయమునుగాని యుక్తినిగాని అనుసరించి వానిని గ్రహింపవలయును. ఈఅగ్నులను క్రమముగ వేయవలయును. మందునకుచెప్పిన కాలపరిమితి ననుసరించిగాని అనుభవము ననుసరించిగాని ఈఅగ్నులయొక్క కాలమును విభాగముచేసికొనవలయును. క్రమాగ్నులచే వండవలయునని చాలయోగములయందు చెప్పుటచే నీ విభాగము చాలయవసరమైనది. యుక్తినిబట్టిచూచినను చాలయవసరమే. తొలుత స్వల్పమగుమంటను వేసినయెడల వస్తువులన్నియు కరిగి కలిసి మెల్లగ పక్వమగును. ఒకదానితో నింకొకటి సరిగ సమ్మేళనమగును. పిదప మంటను క్రమముగ హెచ్చింపనిచో అనవసరమగు గంధకాదులు జీర్ణించి నశింపనేరవు. తుదకు గాఢాగ్ని చెప్పబడినది. పాకసమయమున గాఢాగ్నినివేయుట యుక్తినిబట్టి చూచినచో నేవిధముగను సమంజసముగనుండదు. పాకసమయమున మందాగ్నినివేయుటయే యనేకవిధముల మంచిది. ఇట్టివిభాగము సిద్ధమకరధ్వజయోగమునందు స్పష్టముగ చక్కగ చెప్పబడినది. ఈ విభాగమే కొందరిమతమునందు అగ్నిచతుష్టయముగ నుండవచ్చును.

161. పాకపరిజ్ఞానము— మందును, పొయ్యిమీద పెట్టిన కొన్నిగంటలకు ఉడుకుటకు ప్రారంభమై పలచగ నగును. పిదప క్రమముగా నుడుకుచు ముద్దగ నగుచుండును. ఇందు కడ్డిని వేయుచుండినచో వానియొక్క పరిణామములన్నియు తెలియుచుండును. గంధ్రము నుండు గోదుగుపోచలు మొదలగువానిని కడ్డీలనుగ నుపయోగింపవలయును. ఇవి సమానముగనుండి అడుగున కొనమొదలగునవి లేకుండ నుంచవలయును. దీనిని కుప్పెయొక్క గంధ్రముగుండ కుప్పెయందు వేసి యొకనిమిషములోపుగనే తీసి చూచినచో మందుయొక్క పరిణామములు చాలవరకు తెలియును. ముద్దగనంటుట తగ్గుచున్న కొలదియు పాకోన్ముఖమైనదానిగ తెలియవలయును. ముద్దగపట్టుకొనుట క్రమముగ తగ్గి కొద్దిగ పలచగ పట్టుకొనును. క్రమముగ నింకను పలచగ (సన్నముగ) చెమర్చినట్లు పట్టుకొనును. తుదకు కడ్డచివరన పలచగ పట్టుటకూడ మాని చివరనుంచి క్రమముగ పట్టుట తగ్గుచుండును. అప్పుడింకను పాకోన్ముఖమైనదని గ్రహింపవచ్చును. తుదకు కడ్డీవేయునప్పుడు కుప్పెయొక్క ముఖమువద్దనే కొద్దిగ చెమర్చినట్లుగ పట్టును. కొంతసేపటికి ఎచ్చటను ఏమియు పట్టక వేసినవిధముగనే పొడిగ నుండును. అప్పుడు గంధకము నశించినట్లును పాకము వచ్చినట్లును గ్రహించి మంటను తీసి నిప్పులను అటులనే యుంచినచో సరిగ పక్వమై యుండును. కాని చెమర్చుటకూడ మానగనే 1-2గంటలలో పూర్తిగ పాకమునకు వచ్చునని గ్రహించి కొద్దిగమంటను వేయుచు కడ్డని వేసి చూచుచుండినచో కుప్పెలో వేసిన కడ్డీయొక్క భాగము బూడిదపూసినట్లు తెల్లగనగును. క్రమముగ నింకను తెల్లగనగుచు ముగ్గుపూసినట్లగుచుండును. క్రమముగ తెల్లగ స్వచ్ఛముగనై వెండిని పూసినట్లుగాని వెండితోనే చేయబడినట్లుగాని యుండును. కుప్పెలో వేయుటకు పూర్వము కడ్డీయంతయు నల్లగనుండి కుప్పెలో వేసి వెంటనే తీయునప్పటికి సగము వెండితోను సగమునలుపుతోను చేయబడినట్లుండి చూపరులకు అధికమగు నాశ్చర్యమును కలిగించుచుండును. అప్పుడు గంధకమంతయు పూర్తిగ నశించినదనియు పాదరసముకూడ పైకివచ్చుటకు ప్రారంభించినదనియు తెలిసికొని వెంటనే పొయ్యిలో నున్న నిప్పులనుకూడ ఆర్పివేయవలయును. చెమర్చుటమానగనే కడ్డీని వాసనచూచినచో గంధకపు వాసనను కలిగియుండును. క్రమముగ నా వాసనకూడ తగ్గి రసము కొద్దిగ తెల్లగ పట్టుట ప్రారంభించును. రసముపట్టుచున్నకొలదియు కడ్డ తెల్లగ నగుచుండును. అప్పుడు చేతి వ్రేళ్ళకు కొద్దిగ తడిచేసి కడ్డీని నొక్కి రాచినచో పాదరసము తెల్లగ చిన్నచిన్న ఉండలుగ వ్రేళ్లరేఖలలో అంటియుండును. క్రమముగ పాదరసము బాగుగ అంటుటయేగాక కడ్డీని నీటిలో నుంచిగాని ఊరకనేగాని చూచినచో కడ్డీకి తెల్లగ చిన్నచిన్న ఉండలుగ పట్టి కనబడుచునేయుండును. కడ్డీని నీటిలో ముంచి అరచేతిలో నొక్కి రాచినచో పాదరసము అరచేతిలోనికి దిగును. ఈలక్షణములు కడ్డీకి వెండిపూసినట్లుండునప్పుడు కలుగును. ఇంకను పొయ్యిమీద నుంచినచో పాదరసము కడ్డీతో ముద్దలుముద్దలుగ వచ్చుచు మందు మాడిపోవును. కాన కడ్డీ తెల్లగనై పాదరసము చేతివ్రేళ్లకు పట్టుట ప్రారంభింపగనే పాకముసరిగవచ్చినట్లుగ్రహించి నిప్పులనుకూడ ఆర్పవలయును. కడ్డీకి చెమర్చుటమానగనే మంటను తీసి నిప్పులనుంచినచో నొక్కొకప్పుడు

లోపల గంధకము కొద్దిగ మిగులవచ్చును. లేక పాకము హెచ్చుగ రావచ్చును. కాని కొద్దిమంటను వేయుచు లక్షణములన్నిటిని చూచి సరియైనపాకములో దింపవచ్చుననెడి అభిప్రాయముతోనే పిదపకూడ కొద్దిగ మంటనువేసి సరియైనపాకమును చూచి నిప్పులను కూడ ఆర్పుమని చెప్పితిమి. పైన చెప్పిన పాకలక్షణములనుబట్టి ఎట్టివారైనను నిర్భయముగ మందులను వండవచ్చును. కడ్డీకి ముద్దగపట్టుటయు చెమర్చుటయుకూడ మానువరకు ఏమియుభయములేదు. పిదప కొద్దికాలములోగాని కడ్డీ కొద్దిగ తెల్లనగుట ప్రారంభింపగనేగాని నిప్పులను చల్లార్చినయెడల మందు సరిగ పక్వమునొందియుండును. కడ్డీకి ఏమియుపట్టక చెమర్చకుండ పొడిగ నుండుటయు, తెల్లగ నగుటయు, ప్రత్యక్షములగు విషయములే కదా! ఈలక్షణములను మాచేమునుండిచూచియైనను పాకమును గుర్తింపవచ్చును. కాని ఎంతవ్రాసినను దగ్గరనుండి స్వయముగచెప్పుచున్నను అన్నమును క్రొత్తగవండుమనిపి అన్నమును తరుచుకలియత్రిప్పుచు మెతుకులను చాలసారులు చూచుచు చేతులువ్రేళ్లను కాల్చుకొనుట మొదలగు నవస్థలను పొందుచు తుదకు అన్నమును చెడకొట్టునట్లు ఔషధమునుకూడ ప్రారంభమున కొందరు చెడకొట్టవచ్చును. కాని క్రమముగ నన్ని సంగతులును తెలియకలవు. పైనచెప్పిన పాకలక్షణములన్నియు షడ్గుణము, పూర్ణచంద్రోదయము, రజతచంద్రోదయము, మకరధ్వజము, సిద్ధమకరధ్వజము, మొదలగు సిందూరప్రధానములగు మందులకే కలుగును. కాంతవల్లభరసము, రజతలోహరసాయనము, వసంతకుసుమాకరము, నవగ్రహ, వంటుబాలసూర్యోదయము, మొదలగు మందులయందు పాకలక్షణములు వేరుగ నుండును. వానికి ముఖ్యలక్షణము లేమియనగా గంధకపువాసన కడ్డీకైనను లేకుండ గంధకము నశించుట, తాళకము మణిశిల వెలిగారము మొదలగునవి కడ్డీకంటుకొనుచు తెలియుచు లేచిపోవుట, మొదలగునవి. కాంతవల్లభరసము రజతలోహరసాయనము మొదలగు లోహప్రధానమైనట్టియు, కొంతకాల మధికముగ వండినను నష్టములేనట్టియు, మందులను కొంతకాల మధికముగనే వండవలయును. ఔషధవిషయములయందును, ఔషధపాకసామాన్యవిషయములయందును, ఈవిషయములు చాలవరకు వ్రాయబడియుండుటచేతను ఇంతకంటె వివరించి వ్రాయుటకు వీలులేకపోవుటచేతను ఇతరమందులయొక్క పాకలక్షణములను ఇంతకంటె వ్రాయక విరమింపవలసివచ్చినది. మరియు నవగ్రహ వంటుబాలసూర్యోదయము మొదలగు కొన్నియౌషధములు ఒకసమయమున కొన్నిలక్షణములతో పాకమునొంది యొకవిధముగ నుండును. ఇంకొకసారి వండునప్పుడింకొకవిధమగు లక్షణములతో పాకమునొంది మరియొకవిధముగ నుండును. ఒకసారి అడుగున గడ్డకట్టి అధికముగ నుండును. ఇంకొకసారి గడ్డకట్టక మెత్తగనుండి చాలతక్కువగ నుండును. గడ్డకట్టుట మెత్తగనుండుట మొదలగువాని ననుసరించి, తయారైన మందుయొక్క కుప్పెలు వేరువేరు రంగులలో నుండును. ఒక్కొకమందునకే ఇట్టి అనేకవిషయములుండుటచే వ్రాయబూనినచో నవన్నియు ననేకగ్రంథములగునని తలంచుటచేతను విషయవిమర్శకులకు నివియే కొంతవరకు మార్గదర్శకములుగ నుండునని తలంచుటచేతను నీవిషయములను ఇంతటితో పరిసమాప్తినొందించితిని.

ఔషధపాకసామాన్యనియమములు

162. వంటువండునప్పుడు ఏకారణముచేనైనను కుప్పెయొక్క రంధ్రమును మందు మూసివేయవచ్చును. మూసివేయునని తోచినప్పుడే కడ్డీని లోనికి వేసి మూతియొద్ద అంచులను అనునట్లుగ గుండ్రముగ మెల్లగ త్రిప్పినయెడల క్రమముగ రంధ్రము పెద్దది యగును. రంధ్రము పూర్తిగ మూయబడి లోనికి కడ్డీ చొరకున్నయెడల కడ్డీని ఎర్రగ కాల్చి రంధ్రమునుండి మెల్లగ నొక్కినయెడల క్రమముగ రంధ్ర మేర్పడును. త్వరలో రంధ్ర మేర్పడనియెడల రంధ్ర మేర్పడువరకు ఎర్రగ కాల్చి పెట్టుచుండవలయును.

163. రంధ్రమేర్పడనియెడల నీక్రిందివిధముగ పాకమును గుర్తింపవలయును. ఒక చిన్న నల్లని కుండపెంకును కుప్పెయొక్క రంధ్రముపైనుంచి అప్పుడప్పుడు తీసి చూచుచుండవలయును. గంధక మున్నంతవరకు చెమర్చుచు రంధ్రాకారముగ గుండ్రముగ ఆకుండపెంకును పట్టుచునే యుండును. గంధకము నశింపగనే చెమర్చుటయు పట్టుటయు మానును. క్రమముగ కుండపెంకునకు గంధకపువాసనకూడ యుండదు. పిదప పాదరసము చిల్లపెంకునకు రంధ్రాకారముగ తెల్లగపట్టును. అప్పుడు వ్రేళ్ళతో రాచిన యెడల పాదరసము వ్రేళ్ళకంటును. అప్పుడు పాకమువచ్చినట్లు గుర్తింపవలయును. అనగా కడ్డీవేసిచూచినప్పుడు కలుగు పాకలక్షణములే కలుగును. కడ్డీతోనైనయెడల లోనికివేసి చూచుట, చిల్లపెంకుతోనైనయెడల పైనుంచి చూచుట, ఇదియే భేదము. మూతినితెరచియుంచి తరుచు కడ్డీని వేయుటకంటె మూతిని మూయించియే వండుట మంచిదని పెద్దలు చెప్పెదరు. అనుభవమును ధైర్యమును అధికముగ లేనియెడల నిట్లుచేయుటకష్టము.

164. కొందరు మట్టితో బిరడాలను చేసిగాని లావుగనుండు పెంకుతో బిరడాలను చేసిగాని మూతియందు పెట్టి అప్పుడప్పుడు తీసి చూచుచు ఇదివరలో చెప్పిన చెమర్చుట మొదలగు పాకలక్షణములను బిరడాగుండ గ్రహించుచు పక్వముచేసెదరు.

165. కొందరు పైన బిరడాను పెట్టి పచ్చిటంకణమును పాలతో నూరి దానితోగాని కేవలము మన్నుతోగాని బాగుగ సంధిబంధనముచేసి వండెదరు. ఇట్లుచేయునప్పుడు కేవల అనుభవముచేతనే పాకమును గుర్తింపవలసియుండును. అపుడు కుప్పెవద్దవాసనచూచినచో గంధకపువాసన లేకుండుట, కుప్పెలోనుండి సూక్ష్మముగవచ్చు పొగ గంధకపురంగుగాని వాసనగాని లేనిదై తెల్లగనుండుట, మొదలగు కొన్నిలక్షణములచేకూడ పాకమును గుర్తింపవచ్చును.

166. కడ్డీని వేసి యొకసారి గుండ్రముగ త్రిప్పి యొకనిమిషము కుప్పెయందు వదలియుంచి వెంటనే సరిగ మెల్లగ తీయవలయును. త్రిప్పినవెంటనే తీసినయెడల కడ్డీతో మందువచ్చి ముఖమునొద్దపట్టి ముఖమును మూయును.

167. కడ్డీని తీసినవెంటనే నిప్పునందుంచినచో గంధకపువాసనతోడను, పొగతోడను, పచ్చగ మంట వచ్చును. తుదకు కొద్దిగ చెమర్చునప్పుడుకూడ నిప్పునందుంచినచో గంధకపువాసనయు, మంటయు, వచ్చుచునే యుండును.

1/167. కడ్డీని తరుచు ఎర్రగకాల్చి చల్లార్చుచుండవలయును. అందుచే దానిని పట్టియున్న గంధకము బాగుగ నశించును. లేనిచో మరలవేయునప్పుడు ఆదివరకు పట్టియున్న గంధకమే మనకు కనపడవచ్చును.

168. కడ్డీని మందుకుప్పెనుండి తీసినవెంటనే, శుభ్రమైన గుడ్డముక్కను తడిపి 5,6 మడతలుగ పెట్టియుంచుకొని దానితో నొక్కితుడవవలయును. కడ్డీకిపట్టియున్న మందంతయు దానికి పట్టును. గుడ్డమడతచే కడ్డీమధ్యయందు చుట్టినట్లు నొక్కిపట్టి మందున్న కడ్డీభాగమును మెల్లగ లాగినచో మందంతయు నొకేభాగమున ముద్దగ పట్టును. ఇష్టమువచ్చినట్లు ఊడిచినచో గుడ్డనంతను పట్టును. ఈగుడ్డను తడుపుటచే మందుయొక్కయు కడ్డీయొక్కయు వేడిమిచే గుడ్డగాని చేతివ్రేళ్లుగాని కాలకుండును. మరియు మందు సరిగపట్టి వెంటనే చల్లారి గుడ్డను గట్టిగ జిగురువలె పట్టును. ముక్కలు ముక్కలుగ వచ్చివేయును. వెంటనే ఈమందును ఒలిచి తీసి మూతిరంధ్రముగుండ మందుకుప్పెలో వేయవలయును. ఈగుడ్డ ఆరినయెడల అప్పుడప్పుడు తడుపుచుండవలయును. ఈగుడ్డను, కడ్డీని, శుభ్రముగు పింగాణీకంచము మొదలగువానియందు ఉంచవలయును.

169. మందునందు గంధకమున్నంతవరకు కుప్పెనుండి వచ్చుపొగ పచ్చగ గంధకపు వాసనతో వచ్చును. గంధకము నశింపగనే గంధకపువాసన ఏమియులేకుండ తెల్లగ వచ్చును.

170. సిందూరప్రధానములగు మందులయొక్క కుప్పెలను పాకసమయమున మూతిగుండ చూచినచో అడుగుభాగమున ఎర్రగనుండును. మరియు పాకసమయమున మూతిరంధ్రమునందు వ్రేలును ఉంచినచో చల్లగనుండును.

171. ఉడుకుచున్నమందు ముద్దగగట్టిపడగనే కడ్డీతో తీసి గుజ్జకు రాచినప్పుడు గట్టిపడినపిదప కొద్దిగముక్కను ఖల్వములో నూరినయెడల కొద్దిగ నెర్రగ నగును. పాకమువచ్చుచున్నకొలదియు బాగుగ ఎర్రపడుచుండును. పైకిచూచుటకుమాత్రము నల్లగనే యుండును.

172. మందు ఉడుకునప్పుడు వేడిగనున్నకుండ, కుప్పె, మొదలగువానిమీద నీళ్లు పడకూడదు.

173. వంటుమధ్యయందు కుండ బ్రద్దలైనయెడల వెంటనే సంపుటమును ఇంకొకకుండయందుంచి వండవలయును.

174. ఒక్కొకప్పుడు కుప్పెయందొకవిధమగు ఆవిరి బయలుదేరి కుప్పెబ్రద్దలగుటకూడ సంభవించును. అప్పుడు అధికమగుధ్వని కలుగును. ఇందుచేతనే మూతిమూసి వండుటకు కొందరు భయపడెదరు.

175. గంధకాదుల పరిమితి, మర్దన, ఇనుకపోయుట, కుప్పె, మంట, మొదలగు వానియొక్క భేదముల ననుసరించి మందు 2.3 రోజులు వ్యత్యాసముగ పక్వమగును. మరియు ఒకేసారిపెట్టిన యొకేవిధమగుమందుకుప్పెలలో కొన్ని రెండురోజులకే పక్వమగును. కొన్ని 4-5 రోజులకు పక్వముకావచ్చును.

176. స్వర్ణవంగము, కాంతవల్లభరసము, మొదలగువానియందు కడ్డీని మందు అడుగునకు పోనిచ్చియే సంశోధపువాసనను చూచుచుండవలయును.

177. మందు పక్వమై సాంగశీతలమైనపిదప బయటికి జాగ్రత్తగా తీసి తేజాప కుప్పెయైనచో పైనున్న మట్టిగుడ్డలను గీకివేసి అడ్డముగ చుట్టిన బద్దలు కొట్టియు, పలచనికుప్పెయైనయెడల ముక్కతోడనే మధ్యకు బద్దలుకొట్టియు, పింగాణీ గిన్నెలు మొదలగు సంపుటము లైనచో పైనున్న మట్టిగుడ్డలను తీసి సంధిబంధనమును విప్పియు, మందును గ్రహింపవలయును.

178. మందు పక్వమైనది తెలిసికొనుటకు పాకలక్షణములే ప్రధానములు. కాని రోజులు ప్రధానము కాదు.

179. కొందరు రసభూపతి, రజతలోహరసాయనము, రసరాట్, మొదలగు వానిని డాకలసంపుటమునందు వండుట, రసభూపతికికూడ పుటము వేయుట, మొదలగు వానిని చేయుదురు. ఇవి సిందూరప్రధానములు కాక గంధకాదులు జీర్ణింపవలసినవి మాత్రమే యగుటచే వారియిష్టప్రకారముగ జీర్ణింపచేయుచున్నారు. కాని శాస్త్ర మార్గము ననుసరించుటయే శ్రేష్ఠము.

180. మందును కుప్పెయందు పోసినది మొదలు, కాగితము మొదలగు వానిని బిరడాగ చేసి కుప్పెయొక్క రంధ్రమును మూయవలయును. అట్లుచేయుటచే ఇసుకను పోయునప్పుడందు ఇసుకపడకుండ నుండును. పోసినపిదపకూడ ప్రక్కలనుండిపడుట మొదలగునవి కలుగకపోవుటయే గాక పూర్వమునందు క్రిమికీటాదు లందు చేరకుండును. మరియు కుప్పెకు మట్టిగుడ్డలు చుట్టినప్పటినుండియుకూడ మూతయుండుటయే మంచిది. లేనిచో మందునుపోయుటకు పూర్వమునందే క్రిమికీటాదులు,దుమ్ము, మొదలగునవి చేరియుండవచ్చును. ఈ ఉద్దేశములతోడనే మందుపక్వమవగనే చిల్లపెంకు మొదలగు వానినుంచి మూతిని కప్పవలయును.

181. ఒక్కొక్కకుండలో 2,3,4, కుప్పెలనుకూడనుంచి వండెదరు. ఇట్లు వండునెడల అడుగుపాత్రక్రిందను పైనను మిక్కిలి వెడల్పుగ నుండవలయును. పెద్దదిగనుండు ఇనపబూర్లెమూకుడు మొదలగువానినికూడ నుపయోగింపవచ్చును. కుప్పెల నధికముగ నుంచినకొలదియు పాక మధిక కాలమునకు వచ్చును. అన్నిసీసాలయందలి మందునకును పాకము ఒకే సమయమున రాదు. పాకమువచ్చిన కుప్పెయొక్క అడుగునకు అడుగున వంపుగనుండు కొడవలి మొదలగువానిని పోనిచ్చి దానితో కుప్పెను ఎత్తి లాగి మెల్లిగ తీయవలయును. ఇట్లు తీయునపుడు ఇతరకుప్పెలు కదల వచ్చును. వేరువిధములగు మందుల నొకేపాత్రయందుంచి వండకూడదు. ఎటులైన నీపద్ధతి శ్రేయస్కరము కానేరదు.

182. నిలచికాలునట్టియు వేడి యధికముగ నుండునట్టియు తుమ్మ, చింత, మొదలగువానియొక్క కట్టెలను మంటనిమిత్త ముపయోగించవలయును. ఆ యా మందులకు ప్రత్యేకమగు కట్టెలను చెప్పినయెడల వానినే యుపయోగింపవలయును.

183. కట్టెలను అధికముగ ఎక్కువేయకుండగను మంటను అశ్రద్ధగ చూడకను సమానమగు మంటయుండునట్లు చూడవలయును.

184. వండునప్పుడు కడ్డీని తరుచువేయుట మంచియలవాటుకాదు

1/184. ఒకేసమయమున నొకేజాతియల మందునే వండవలయునుగాని 2,3, జాతుల మందులను ఒకేసమయమున వండుట మంచిదికాదు.

185. 2,3, జాతుల నొకేసారి వండునెడల వానిని కొంచెము దూరముదూరముగ పెట్టి వండవలయును. కడ్డీలు దేనికివానికే వేరు నుండవలయును. ఒకమందునందుంచు కడ్డీని ఇంకొకమందునం దుంచుచుండకూడదు.

186. సిందూరప్రధానములగు మందులను వండునప్పుడు కుప్పెలోనుండి మంట రావచ్చును. అప్పుడు కడ్డీనివేసి మందును కలియత్రిప్పినయెడల నామంట పోవును. లేదా? చిల్లపెంకును తడిపి మూతిమీద నుంచవలయును. లేదా! గుడ్డను తడిపి 2,3, మడతలుగ పెట్టి కుప్పెముఖముపై బాగుగ వేయవలయును. అప్పటికిని తగ్గనియెడల పొయ్యిలోని మంటనుకూడ తగ్గింపవలయును. లోన మంటవుండినయెడల ఔషధము మిక్కిలి త్వరలో పక్వమునొంది సరియైన గుణముల నెంతమాత్రమును కలిగింపదు.

187. కడ్డీని తరుచు వేసి చూడవలచుకొన్నను కుప్పెయొక్క రంధ్రమును చిల్లపెంకుచే కప్పియుంచుటయే యనేకవిధముల మంచిది.

188. మూతిపాడుగుగనుండు తేజాపకుప్పెలయొక్క ముఖము వంటమధ్యయందు చిగురున కొంత విరగవచ్చును. అందుచేతనే దీనికి ఇసుక కొంతతగ్గించి పోయవలసినదిగ చెప్పబడినది.

189. గంధకమధికముగ కలిసినట్టిగాని కుప్పెయందధికముగ పోయబడినట్టి గాని మందు వండునప్పుడు పొంగి పైకి వచ్చుచున్నయెడల కడ్డీతో కలియత్రిప్పవలయును. లేదా! మంటను చాలవరకు తగ్గించుటనుకూడ చేయవలయును.

190. మందును పొయ్యిమీదనుంచి మంటవేయుటకు పూర్వము పూజమొదలగు వానిని చేయవలయును.

191. వండునప్పుడు దగ్గరకు ఋతుస్నాతలు, పాదరక్షలు(జోళ్ళు)కలవారు, మొదలగువారిని రానియ్యకుండుటయే గాక ఇతరులనుకూడ అందరిని తరుచు రానియ్యకూడదనియు గోప్యముగ వండవలయుననియు చెప్పెదరు.

192. ఘనౌషధములనుగాని అధికమగుఔషధములనుగాని వండినప్పుడు కొందరు బ్రాహ్మణసంతర్పణ మొదలగువానినికూడ చేయుదురు.

193. సిందూరప్రధానములగు నౌషధములయందు సిందూరము మొదటవేసిన పాదరసమునకు సమానముగ వచ్చును. లేక బహుస్వల్పముగ తగ్గవచ్చును.

194. గంధకము కొద్దిగమిగిలినచో లేతపాకమనియు, గంధకము మిగలక పాదరసము (సిందూరము) నశింపకయున్నచో న్యాయ (సరియైన) పాకమనియు, పాదరసము నశించినచో దగ్ధ (మాడు) పాకమనియు, చెప్పబడును. లేతపాకమునుగాని మాడుపాకమునుగాని పొందిన మందు కొద్దిగనల్లగనుండుటయే గాక వేడిమినికూడ చేయును. సరియైనపాకమును పొందినమందు సరియైన రంగుమువర్ణములోనుండి సరియైనగుణములను కలిగించును.

195. 2-3 సార్లు వండవలసిన షడ్గుణము, మకరధ్వజము, మొదలగువానిని ప్రారంభములో చాలలేతపాకముగనే దింపుచు తుదకు సరియైన పాకములో దింపవలెను.

196. ఒక్కొక్కప్పుడు సరిగనే ఉడుకుచు పాకలక్షణములన్నియు సరిగ కలిగి మందుమాత్రము కుప్పెను విడల్చిచూడగ నందు ఏమియు నుండక వట్టిడిప్పలే యుండును. ఇందులకు గంధకాదులు మంచివికాకుండుట, మర్దన సరిలేకుండుట, మొదలగునవియే కారణములు. కడ్డీతో తీసినమందు జిగురుగ నల్లగ లేకుండుట, తీసిన ఈమందును ఖల్వములోనుంచి నూరినయెడల కొంచెమైనను ఎఱ్ఱగలేక మట్టివలె నుండుట, మొదలగు లక్షణములచే నీ వినాశపాకమును(మందుండకపోవుటను)కూడ మనము గుర్తింపవచ్చును. కాని మనమప్పుడు చేయునదేదియు లేదు.

197. మందును కుప్పెనుండి తీయగనే తూచి నిలవయుండవలసిన ద్రవ్యముల యొక్కయు నశింపవలసిన ద్రవ్యములయొక్కయు విభాగమును తెలిసికొని నశింపవలసిన ద్రవ్యములు నశించినదియు లేనిదియు తెలిసికొనవలయును.

198. రజతచంద్రోదయము, పూర్ణచంద్రోదయము, మొదలగు మందులయందడుగున నుండు వెండి, బంగారము, మొదలగునవి మొదట వేసినతూకముకంటె నధికముగకూడ నుండవచ్చును. గంధకాదులయందున్న పిట్టుకూడ నడుగునకు చేరుటయే ఇందులకు కారణము. అడుగున నేమియు నుండనవసరములేని షడ్గుణమునందడుగున నేదియోయుండుట చూచుచునేయున్నాము.

199. వేడి బాగుగతగిలి ఔషధము త్వరగ పక్వమగుటకై మందునువండు కుండకు అడుగుభాగమున కొందరు 3-4 రంధ్రములను పొడిచెదరు. ఈవిషయమునుగూర్చి శాస్త్రమునందెచ్చటను చెప్పబడియుండలేదు. త్వరగ పక్వమగుటకు చేయబడు ప్రయత్నములంత మంచివి కానేరవు.

200. మర్దింపబడినమందును మాత్రలుగచేసి వండవలయునని చాలయోగముల యందు చెప్పబడియున్నది. అట్లుచేయుమనుటకు ప్రత్యేకమగుయుక్తి ఏమియు కనపడదు. అట్లుచేసినను ఏవిధమగునష్టమును లేదు. చూర్ణముగనే పోసి వండుసాంప్రదాయముకూడ చాలవరకుకలదు.

201. మందును కొంతవరకు వండి ఏకారణముచేనైనను మానవలసివచ్చినయెడల నేమిచేయవలయుననగా అటులనేయుంచి కొద్దిరోజులైనపిదప వండవచ్చును. కాని పాకము సరిగ రానేరదనియు, స్వర్ణవంగము మొదలగునవి చెడుననియు, రజతలోహ రసాయనము మొదలగునవి సరిగ పాకమునొందవచ్చుననియు, తోచుచున్నది. దీనినిగూర్చి విశేషానుభవము లేకపోవుటచే విశేషించి వ్రాయుటకు వీలుకలుగలేదు.

202. మందులను స్వయముగ వండకూడదని తలచి కొందరు ఇతరులచే వండించెదరు. కొందరు స్వయముగనే వండెదరు.

సామాన్యవిషయములు

203. వైద్యస్వభావము— కొంతమంది వైద్యులను దగ్ధహస్తులనియు, కొంతమందిని అమృతహస్తులనియు, కొందఱు తలంచుచుందురు. అది వారివారి అభిప్రాయమునుబట్టి యుండును. ఎవరునుకూడ రోగులనందఱిని బ్రతికింపలేరు. కాని జనవాక్యమునుకూడ నొకవిధముగ సమర్థింపవచ్చును. కొందఱువైద్యులు రోగియొద్దకు వెళ్ళినది మొదలు ఇతరవిషయముల నేమియు నాలోచింపక రోగస్వభావమేమి? ఎట్టి మందును ప్రయోగించినయెడల రోగము నిశ్చయముగ నశించును? రోగియొక్క బాధను మన మెట్లు నివర్తింపచేయగలము? ఏవిధమునగాని మనము రోగిని మోసపుచ్చుటలేదు గదా? యనెడి నిష్కల్మషములగు ననేకభావములతో "ఈమందును ఇచ్చుచున్నాను ఇది పనిచేసి తీరవలయును" అనెడి అభినివేశముతోకూడిన మనస్సుతో మందు నిచ్చెదరు. అట్టిమందును అభినివేశముతోకూడిన మనశ్శక్తియు కలిసి నిశ్చయముగ పనిచేయును. మనశ్శక్తికూడ కొంతవరకు పనిచేయునని అందరికిని తెలిసినవిషయమే. పూర్వమునందు ఋషీశ్వరులు అభినివేశముతో "నీవు ఫలానివిధముగ నగుదువుగాక" యని శపించగా నావిధముగ నైనట్లును, యుద్ధములయందు మంత్రమును జపించి "నీవు బ్రహ్మాస్త్రమై అందరిని నశింపజేయుదువుగాక"యని గడ్డిపరకనుకూడ విసరగ నది బ్రహ్మాస్త్రమై యందరిని నశింపజేసినట్లును, పురాణాది గాథలనుండి వినుటలేదా? ఈమనశ్శక్తియనునది సామాన్యముగ కలుగునదికాదు. రావలెనన్నచో వచ్చునదికాదు. మందుయొక్క గుణమును మనశ్శక్తియు కలిసినచో నధికముగపనిచేయుటకు సందేహము లేదు. మందులను సమానముగ తయారుచేసినను కొందరుచేసినవి బాగుగపనిచేయుననియు, కొందరుచేసినవి బాగుగపనిచేయవనియు, వాడుకలుకలుగుటకుకూడ నిదియే కొంతకారణము. బాగుగపని చేయవలయుననెడి అభినివేశముతో చేసినయెడల నామనశ్శక్తి మందులయందు సంక్రమించి అధికమగు గుణముగలవానినిగ చేయును. ఈవైద్యులిచ్చినయెడలగాని ఈ వైద్యునియొద్దనున్న మందును ఇచ్చినయెడలగాని వ్యాధితగ్గుననెడి రోగియొక్కయు ఇతరుల యొక్కయు నమ్మిక (మనశ్శక్తి) కూడ కలిసినచో వ్యాధి యింకను నిశ్చయముగ తగ్గుననియు, మందులు అధికమగు గుణముకలవిగ నుండుననియు, వేరుగ చెప్పనవసరము లేదు. కొందరు ప్రధానవిషయముల నాలోచింపక ఇతరవిషయములనే ఆలోచించుచుండినయెడల మనశ్శక్తి యటుండ రోగనిర్ధారణాదికమే సరిగ లేకపోవుటచే వ్యాధి సరిగ శమింపనేరదు. ఇట్టిభావముల ననుసరించియే వైద్యులకు అమృతహస్తులనియు, దగ్ధహస్తులనియు, పేరులు వచ్చుచున్నట్లు కనబడుచున్నది.

204. సాంగశీతలము లేక స్వాంగశీతలము— అంగములతోకూడ లేక తనయొక్క అంగములతోకూడ చల్లారినదానికి సాంగశీతలము లేక స్వాంగశీతల మనిపేరు. మందునకు అంగము లేవియనగా? సీసా, ఇసుక, కుండ, పొయ్యి, మొదలగునవి. మందు పక్వమవగనే తొందరపడి పొయ్యి,కుండ, మొదలగువానిమీద నీళ్ళుపోసి

చల్లార్చి తీయక సరిగ మ్రగ్గి చల్లారినపిదపనే తీయవలెనని యభిప్రాయము. అన్నము సరిగ ఉమ్మగిలినపిదపను, కూరలు పులుసు మొదలగునవి సరిగ మ్రగ్గినపిదపను, ఆయా రసములు సరిగ సమ్మేళనమగుటచే రుచిమంతములుగ నుండునట్లు మందులుకూడ వేడిమీద సరిగ మ్రగ్గినపిదపనే గుణవత్తరములుగ నుండునని యభిప్రాయము.

205. పొట్లములనుకట్టుట—పరిశుభ్రమైన కాగితములను నలుచదరముగ చింపవలయును. ఒకకాగితముమీద నింకొకకాగితమును కొద్దిగ నెక్కించుచు వరుసగ పరచవలయును. నలుబదిపొట్లములను కట్టుకొనవలసినయెడల పదేసికాగితముల చొప్పున నాలుగుపంక్తులుగ పరచవలయును. రెండవపంక్తికాగితములనుకూడ మొదటిపంక్తికాగితములమీద కొద్దిగ ఎక్కనియ్యవలయును. ఇట్లెక్కించుటచే కాగితములు చాలదూరము వ్యాపించకపోవుటయేగాక గాలివేసినను ఎగరవు. ఎగిరినను మందు,ప్రక్క కాగితముమీదనే పడును. సంఖ్యప్రకారముగ పంక్తులుగ పరచినచో ఎన్నికాగితములను పరచినదియు సుఖముగ తెలిసికొనుచుండవచ్చును. మందును వరుసగవేసికొనుచు తుదకు అన్నిపొట్లములయందును మందు సరిగ నుండునట్లు సవరింపవలయును. పొట్లమును కట్టునప్పుడు మందు ఇటునటులేకుండ ఒకేప్రక్కకు వచ్చునట్లు చేసి పొట్లము విడిపోకుండునట్లును అందముగనుండునట్లును చివరలు మొదలగునవి పైకి లేకుండునట్లును హస్తకౌశలముతో చురుకుగ కట్టవలయును. సిరాయొక్క గుణము మందులో సంక్రమించును గావున అచ్చుకాగితములలో పొట్లములను కట్టకూడదని చెప్పెదరు. పొట్లములను బేసిసంఖ్యగ కట్టవలెనుగాని సరిసంఖ్యగ కట్టకూడదని చెప్పెదరు. ఇందులకు శాస్త్రప్రామాణ్యముగాని యుక్తిగాని కనపడదు.

206. రసశబ్దార్థము—ప్రతిమందుయొక్క పేరునకును తుదను "రసము" అనెడిపదము కలదు. దీనినిట్లు ప్రధానముగ చేర్చుటకు కారణ మాలోచింపవలయును. రసములనగా మహారసములు,ఉపరసములు, సాధారణరసములు, మొదలగునవి. అవి ఇందు చేరును గావున రసమని చెప్పబడును. మరియు "రస్యతే రోగశాన్త్యై ఇతి రసః" (రోగము నశించుకొరకు తినబడునది) కావున రసమని చెప్పబడును. కావున రసమనగా మందని సరియైన అర్థము. ఓషధులచే తయారుచేయబడినది "ఔషధము" అని అన్వర్థనామమున్నను రూఢ్యర్థముచే ఔషధశబ్దమువలన నీమందులనుకూడ గ్రహింపవచ్చును.

207. ఆయుర్వేదమునందలి పరిమాణము—పలము మొదలగు శబ్దములకు సరియైన నిర్ధారణ లేకపోవుటచే చాలమంది బాధనొందుచున్నారు. అనేకులు అనేకవిధములుగ గ్రహించుచున్నారు. ఇందులకు కారణమేమనగా శాస్త్రకారులు 2,3, విధములుగ చెప్పియుండుటయే గాక దేశభేదములచేగూడ ననేకవాడుకలు కలవు. పలమనగా 3 తులములనియు, 4 తులములనియు, 6 తులములనియు, 8 తులములనియు, వాడుకలు దేశభేదములచే కలవు. ఆవాలు, గురివిందగింజలు, మినుములు, మొదలగు వానిని శాస్త్రప్రకారముగ తూచుచు హెచ్చించుచు పలము మొదలగువానిని నిర్ధారణ చేయుదమన్నను అట్లుచేయుటకుకూడ వీలుకలుగలేదు. ఆవాలుగాని గురివిందగింజలుగాని

మినుములుగాని చాలరకములుగ లేవా? దేనిని గ్రహింపవలయును? పలమనుదానికి 3 తులములనియో 4 లేక 8 తులములనియో నిర్ధారణచేసికొని దానినిబట్టి క్రిందిపరిమాణమును తగ్గించుకొనుటయు మీదిపరిమాణమును హెచ్చించుకొనుటయు చేయవచ్చును. అనగా పలమనుదానికి 4 తులములని నిర్ధారణచేసికొని కర్షమనగా పలములో నాల్గవవంతు కావున 1 తులమనియు, శాణమనగా పదునాఱవవంతు కావున $\frac{1}{4}$ తులమనియు, ప్రస్థమనగా పలమునకు పదునాఱురెట్లు కావున 64 తులములనియు, నిర్ధారణ చేసికొనవలయును. ఇదియే కొంతమంచిపద్ధతిగ కనపడుచున్నది. కాని ఇట్లుగ్రహించినయెడల కొన్నిసమయములయందుమాత్రము భేదము కలుగును. ఒకయోగమునందు రసము 1 పలము, నాభి 1 తులము, అని ఉన్నదనుకొనుడు. తులమనునది అందరికిని సమానమేగదా! అప్పుడు పలమనగా 4 తులములని గ్రహించినవానికి నాభి రసములో నాలగవవంతును, 6 తులములనిగ్రహించినవారికి ఆరవవంతును, 8 తులములనిగ్రహించినవారికి ఎనిమిదవవంతును, అగును. మరియు ద్రవద్రవ్యములను వానికి ప్రత్యేకముగ చెప్పిన కుడవాదిప్రమాణముగ కొలిచి ఇతరద్రవ్యములను పలాదిపరిమితిగ తూచినప్పుడు భేదము కలుగును. కుడవమనగా ప్రస్తుతపు అంగుళముల పరిమితిగ నాలుగంగుళముల లోతును నాలుగంగుళముల వెడల్పును కల పాత్రను గ్రహించితిమనుకొనుడు. అప్పుడు ఇతరద్రవ్యములను పలాదులచే ఒక్కొకరు ఒక్కొకరీతిగ వేసినయెడల ద్రవ్యసమ్మేళనమునందు భేదము కలుగుటలేదా! అంగుళమనుదానిని పరిమితిలో నొక్కొకరు ఒక్కొకవిధముగ గ్రహించినయెడల ఇంకను భేదములు కలుగునని వేరుగ వ్రాయనవసరములేదు. పరిమాణమునుగూర్చి ప్రస్తుతము ఇదమిత్థమని నిర్ధారణచేయుటకు వీలులేదు. కాని పలము నొకవిధముగ పరిష్కరించుకొని దానినిబట్టియే ఇతరపరిమాణములను నిర్ధారణచేసికొనుట కొంతవరకు మంచిదని తోచుచున్నది.

వాడుకలోనున్న యోగములు

ఈగ్రంథమునందు ఒకేజాతిగల యోగము లనేకములుండుటచే ఏయోగమును చేయవలయునవెడి సందేహము కొందరికి కలుగవచ్చును. అట్టిసందేహము నివర్తించుటకు ఆంధ్రదేశమునందు ప్రసిద్ధముగ చేయబడుచున్నవానిని వరుసగ వ్రాయుచున్నాను.

నవరత్నచింతామణి, విశేషముగ చేయబడునది కాకపోవుటచే నిర్ణయించి వ్రాయవీలు కలుగలేదు.

జ్ఞప్తి - ఒకేజాతిగల యోగము లనేకములున్నప్పుడే సందేహము కలుగును. సందేహనివృత్తికొరకు నీపట్టికను వ్రాయదలచుటచే విడిగనున్న సంనిపాతభైరవి, శీతాంశురసము, మొదలగుయోగముల నీపట్టికయందు వ్రాయలేదు. చేయదగిన యోగము వేరుపేజీయందున్నచో పేజీసంఖ్యమాత్రమియ్యబడినది. ఉదాహరణము - హరితాళనము. ఇతరసందేహయోగములతో కలిసియున్నచో పేజీసంఖ్యవ్రాయుచు యోగసంఖ్యకూడ వ్రాయబడినది. ఉ॥ లఘుసూర్యావర్తి. అన్నియు చేయదగిన యోగములే అయినచో వివరమువ్రాయక పేజీసంఖ్యమాత్రమియ్యబడినది. ఉ॥ రజతలోహరసాయనము, కస్తూరిమాత్రలు. నిస్సందేహముగనున్న కొన్నియోగములనుకూడ కొన్నిస్థలములయందు సందర్భానుసారముగ నాజాతిలో చేర్చి వ్రాసితిని. ఉ॥ క్రవ్యాది. కొన్ని యొకేజాతిగనున్నను వానియొక్క పేరులచేతనే స్పష్టముగ తెలియుచుండుటచే మరల నిందు వ్రాయలేదు. ఉ॥ కాంతవల్లభరసము, సువర్ణకాంతవల్లభరసము.

గ్రంథవిషయము

సమాప్తము.

వైద్యగ్రంథప్రకటన

భస్మప్రకాశిక

నాచే రచియింపబడిన ఆయుర్వేదౌషధరత్నాకరమునందే భస్మలను వివరముగ వ్రాయదలచుకొంటిని. కాని ఆగ్రంథరాజమును త్వరలో వైద్యసోదరులకు అందజేయవలెనని నా మిత్రులు కొందరును, నా మనంబును నన్ను తొందరచేయుటచే అప్పుడట్లు చేయజాలకుంటిని. నా ఆయుర్వేదౌషధరత్నాకరమును చూచిన ప్రతివారును మీరు ఇంక నేమైనను గ్రంథములను తయారుచేసినారా? లేక తయారుచేయుచున్నారా? వానినిగాని వానికేట్లాగులనుగాని వెంటనే పంపుడనియు భస్మలను గూర్చి యొకపుస్తకమును వ్రాసి వెంటనే ప్రచురింపవలెననియు ఫలానియోగమునందలి ఫలానిభస్మను ఏప్రక్రియప్రకారము ఏవిధమున తయారుచేయవలెననియు అనేకవిధముల జాబులు వ్రాయుచున్నారు. మరియు కొంతమంది స్వయముగవచ్చి కొన్నిసంగతులను తెలిసికొని వెళ్లుచున్నారు. ప్రతిజాబునకును సమాధానము వ్రాయుటయు ప్రతిమనుష్యునకును సమాధానము చెప్పుటయు శ్రమయని తలంచియు, భస్మలను గురించి వివరముగ వ్రాయుభారము నామీదనే యున్నదని గ్రహించియు, నేను ఇదివరకే వ్రాయదలచుకొనియున్న ఈ గ్రంథమును వ్రాసితిని. ఇందు సువర్ణ రజత అభ్రక తీక్ష్ణలోహ కాంతలోహ మండూర వంగ సీస తామ్ర గంధక ఇంగిలీక తాళకాదులు ఎటువంటివి గ్రహింపవలసినదియు ఎటువంటివి విసర్జింపవలసినదియు వానియొక్క శుద్ధివిధానములు భస్మవిధానములు మొదలగునవియు విపులముగ వ్రాయబడినవి. శుద్ధులయొక్క ప్రక్రియలును భస్మలయొక్క ప్రక్రియలును అనుభవపూర్వకముగ విపులముగ వ్రాయబడినవి. ఎటులననగా: తీక్ష్ణలోహభస్మనిమిత్తము ఏయేవస్తువులను గ్రహించవలసినదియు, ఎట్లు శుద్ధిచేయవలసినదియు, రజమును ఎట్లు కోయించవలసినదియు, రజమును శుద్ధిచేయునెడల ఎట్లు శుద్ధిచేయవలసినదియు, ఏయేవస్తువులను సంయోగముచేసి ఏయేరసములతో నూరుచు ఎంతవరకు పుటములు వేయవలసినదియు, మోతాదు విశేషగుణములు మొదలగునవియు అతివిపులముగ వ్రాయబడినవి. వంగభస్మనిమిత్తము ఎటువంటివంగమును గ్రహింపవలసినదియు, శుద్ధిచేయవలసిన విధానమును, ఏయేరసములయందు శుద్ధిచేయతగినదియు, వేయింపవలసిన విధానమును, ఏయేవస్తువులతో వేయింపతగినదియు, వంగమును రేకులుగ చేయించి ఆయావస్తువులను సంయోగముచేసి మూటకట్టి ఘటమునందు పేలాలవలె పేల్చు విధానమును, పేల్చుటకు ఉపయోగించు వస్తువులును, వేయించినపిదపగాని పేల్చినపిదపగాని ఇంకను భస్మచేయవలసిన విధానము మొదలగునవియు, వివరముగ వ్రాయబడినవి. అభ్రకముయొక్క భేదములును, శుద్ధియు, ధాన్యాభ్రకవిధానమును, ఏయేరసములతో మర్దించుచు ఎంతవరకు పుటములు వేయతగినదియు, తళుకును త్వరలో నశింపుజేయు వస్తువులును, అభ్రకభస్మను ఎరుపుచేయు వస్తువులును, వివరముగ వ్రాయబడినవి. తామ్రమును వెండియు ఏయే వస్తువులతో ఎట్లు చచ్చునదియు, పిదప భస్మవిధానము మొదలగునవియు, వివరముగ వ్రాయబడినవి. సువర్ణభస్మ అనేకప్రక్రియలతో అనుభవపూర్వకముగ వ్రాయబడినది. ఇంగిలీకమునుండి ఊర్ధ్వపాతన తిర్యక్‌పాతన యంత్రములచేతను, జలయంత్రముచేతను, ఆయావస్తువులతో గుడ్డయందు చుట్టి మూకుళ్ళయందుంచియు, రసమును తీయువిధానము చెప్పబడినది. కుండమీద నీళ్లను

పోయు విధానమును, ఎంతఇంగిలీకమునకు ఎంతకాలము మంట వేయవలసినదియు, ఎంత రసమువచ్చునదియు, కుండలను ఊడ్చి రసమును గ్రహింపవలసిన విధానమును, చెప్పబడినవి. గంధకశుద్ధి గంధకతైలము మొదలగునవన్నియు అతివిపులముగ వ్రాయబడినవి. తాలక మైలతుత్థ శంఖ కాసీస ప్రవాల ముత్య వరాటాది సమస్తద్రవ్యములయొక్కయు శుద్ధులను భస్మలను విమర్శించి వ్రాయబడినవి. మరియు ఇంగిలీకపుకట్లు ఇంగిలీకమైనములు ఇంగిలీకభస్మములును, సమస్తపాషాణములయొక్కయు శుద్ధులు భస్మవిధానములు మైనములు కట్లు మాత్రలు పలాస్త్రిలు మోతాదు అనుపానము గుణములు పథ్యములు మొదలగునవియు, తామ్రమైనము పచ్చకర్పూరమును చేయువిధానము నారికేళరసాయనము గంధకపువ్వును మాడుజేయపట్లు మొదలగునవన్నియు, వ్రాయబడినవి. ఆయాద్రవ్యములయొక్క మంచిచెడుగులును, శుద్ధిచేయదగిన విధానభేదములును, ఇందునిమిత్తముపయోగించు ద్రవ్యములును, భస్మచేయదగిన విధానభేదములును, ఇందునిమిత్తముపయోగించు ద్రవ్యములును, ఎంతవరకు భస్మచేయవలసినదియు, భస్మచేయునప్పుడు ముద్దకట్టుట గట్టిపడుట రంగుమారుట మొదలగునవి సంభవించినచో ఏమిచేయవలసినదియు, ఆయాప్రక్రియలచే భస్మ ఏరంగులో తయారగునదియు, మొదటవేసినపరిమాణమునకు ఎంతతగ్గునదియు, సిద్ధభస్మపరీక్షావిధానము, మోతాదు, విశేషగుణములు, మొదలగునవన్నియు ప్రతిభస్మమునకు వరుసగ విపులముగ వ్రాయబడినవి. ప్రతివిషయమునకు శ్లోకమును తెలుగువ్యాఖ్యయు చక్కనివిమర్శనయు కలవు. ఇటువంటిగ్రంథము ఆంధ్రదేశమునందు ఇదివర కెన్నడును వెలువడియుండలేదు. ఈగ్రంథసాహాయ్యమువలన వైద్యమనగ దెలియనివారు డ ప్రతిభస్మమును తయారుచేయుటకును రోగములయందు వాడుటకును గొప్పఅనుభవముకలవారితో సమానమైనజ్ఞానమును సంపాదింపగలరు. వెల రు. 1-0-0

ఆంధ్రభైషజ్యరత్నావలి

సంస్కృతమునందున్న భైషజ్యరత్నావళిని ఆంధ్రవైద్యులందరును వినియుందురు. ప్రకృతము విశేషముగ వాడబడుచున్న ఆసవ అరిష్ట చూర్ణ లేహ గుటికాదులకిదియే ఆధారమనియు ఇందు అమూల్యములైన యోగరాజములు కలవనియుకూడ వినియుందురు. ఆంధ్రదేశమునందు ప్రసిద్ధములైన రసౌషధములను సంగ్రహించి 'ఆయుర్వేదౌషధరత్నాకరము' అనెడిపేరుతో నొకగ్రంథమును రచించినవాడనై యందుపయుక్తములగుభస్మములను గూర్చి యొకగ్రంథము విపులముగవ్రాయవలసినదిగ యనేకవైద్యసోదరులచేతను నామనంబుచేతను ప్రేరేపింపబడి 'భస్మప్రకాశిక' యనెడి పేరుతో నొకగ్రంథమును రచించి మిగిలిన ఆసవారిష్టచూర్ణాదియోగములనుగూడ ఆంధ్రవైద్యసోదరులకు అందించవలసిన భారముకూడ నామీద నేయున్నదని గ్రహించి సంస్కృతమునందున్న భైషజ్యరత్నావళిని అధారముగగైకొని మిక్కిలి వ్యయప్రయాసలను సహించి ఈ 'ఆంధ్రభైషజ్యరత్నావళిని' రచించితిని. ఇందు ఆసవారిష్టాదిప్రతిప్రకరణముయొక్క తుదను, భైషజ్యరత్నావళియందు లేనట్టియు ప్రకృతము వాడుకలోనున్నట్టియు అనేకయోగములు అనుబంధితములుగ చేర్చబడినవి. మరియు గ్రంథముయొక్క తుదను పరిశేషితానుబంధితములు అనునొక ప్రకరణముచే సామాన్యౌషధయోగము లన్నియు

చెప్పబడినవి. కాన సమస్తౌషధయోగములు నిందునుండుటచే ఔషధయోగముల నిమిత్తము ఇంక ఏపుస్తకమును అవసరములేదు. మరియు ప్రతిప్రకరణముయొక్కయు తుదను ఆయా మందులు ఎట్లుచేయవలసినదియు మోతాదు మొదలగునవియు సాధ్యమైనంత వివరముగ వ్రాయబడినవి. ప్రత్యేకవిషయములు వ్రాయవలసిన అవసరముగల యోగములకు ఆయాయోగములయొక్క తుదనే ఆయా విషయములు వ్రాయబడినవి. కాన ఆసవారిష్టాదిప్రతియోగములును స్త్రీలుకూడ నిస్సందేహముగ చేయుటకు తగినట్లు వ్రాయబడినవి. ఇటువంటి గ్రంథరాజము ఆంధ్రమునందెన్నడును వెలువడియుండలేదు. ఒకసారి చూచినచో సమస్తసంగతులును మీకే తెలియగలవు. ప్రతియోగమునకు శ్లోకమును, చక్కని తెలుగువ్యాఖ్యయు, కలవు. ఈ గ్రంథమునందు అశోకారిష్టము సారస్వతారిష్టము వాసారిష్టము ద్రాక్షారిష్టము అర్జునారిష్టము అశ్వగంధారిష్టము అభయారిష్టము అమృతారిష్టము బలారిష్టము శిరీషారిష్టము జీరకాద్యరిష్టము మొదలగు అరిష్టములును, చందనాసవము లోహాసవము ఉశీరాసవము అహిఫేనాసవము నారికేళాసవము మృగమదాసవము సారివాద్యాసవము మొదలగు ఆసవములును, అశ్వగంధాదిచూర్ణము ఏలాదిచూర్ణము చందనాదిచూర్ణము సారస్వతచూర్ణము పుష్యానుగచూర్ణము రసోత్తమాదిచూర్ణము సుదర్శనచూర్ణము మహాసుదర్శనచూర్ణము జాతీఫలాదిచూర్ణము మొదలగుచూర్ణములును, గుడూచ్యాదికషాయము ఆమ్రాదికషాయము కుటజాదికషాయము పంచవల్కలకషాయము మంజిష్ఠాదికషాయము బృహన్మంజిష్ఠాదికషాయము మొదలగు కషాయములును, అమృతగుగ్గులు రసాభ్రగుగ్గులు రాస్నాగుగ్గులు యోగరాజగుగ్గులు మహాయోగరాజగుగ్గులు మొదలగు గుగ్గులులును, అశ్వగంధాదిలేహము మదనకామేశ్వరిలేహము సారివాదిలేహము నారసింహలేహము చ్యవనప్రాశలేహము కూష్మాండలేహము శతమూలికాదిలేహము వాసావలేహము త్రివృల్లేహము మొదలగు లేహములును, ఇచ్ఛాభేదివటి ముస్తాదివటి అశోకవటి శంఖవటి సూరణవటి మదనమోదకము చంద్రప్రభావటి అగ్నితుండివటి కాంచనగుటిక రతివల్లభమోదకము మొదలగు మాత్రలును, అశోకఘృతము సారస్వతఘృతము పంచతిక్తగుగ్గులుఘృతము అశ్వగంధాదిఘృతము అమృతప్రాశఘృతము అర్జునఘృతము అష్టమంగళఘృతము మొదలగు ఘృతములును, నారాయణతైలము బలాతైలము మాషతైలము విష్ణుతైలము భృంగరాజతైలము విషముష్టితైలము చందనాదితైలము హిమసాగరతైలము క్షారతైలము మొదలగు తైలములును, వ్రాయబడినవి. పరిశేషితానుబంధమునందు శంఖద్రావకము పంచతిక్తపానకము జంబీరాదిపానకము భృంగామలకతైలము అమృతామలకతైలము మాదీఫలరసాయనము దంతధావనచూర్ణములు మధూచ్ఛిష్టాదిలేపము భావనకరక్కాయ మొదలగునవియు వ్రాయబడినవి. వెల రు. 2-0-0

చరకసంహిత

చికిత్సాస్థానము (ఆంధ్రీకృతము)

చరకచికిత్సాస్థానము సమస్తభాషలయందును తర్జుమాచేయబడి భారతదేశమునందంతటను సమస్తప్రాంతములందును పూజింపబడుచుండుటయేగాక ఆంగ్లేయభాష

యందు తర్జుమాచేయబడి ఆంగ్లేయులచేగూడ నాదరింపబడుచున్నసంగతి ఆంధ్రవైద్య సోదరులకందరికిని తెలిసినవిషయమే. మరియు,

శ్లో॥ నిదానే మాధవః శ్రేష్ఠః సూత్రస్థానే తు వాగ్భటః ।
శారీరే సుశ్రుతః శ్రేష్ఠః చరకస్తు చికిత్సితే॥

అనెడి శ్లోకమును ప్రతివైద్యుడు నెరిగియేయుండును. ఇట్టి చరకచికిత్సాస్థానము ఆంధ్రదేశమున నింతవరకు నాంధ్రములో వెలువడియుండకపోవుట యెంతయో కొరంతగా నున్నది. ఇట్టికొరంత దీర్చుటకు నాకెన్నియో దినములనుండి యుత్సాహమున్నను ఆయుర్వేదౌషధరత్నాకరము, భస్మప్రకాశిక, ఆంధ్రభైషజ్యరత్నావళి, యనెడి మూడుపుస్తకములను ప్రచురించుటచేతను ఇంకను ననేకవిధములగు కార్యభారముల చేతను నా యాంధ్రవైద్యసోదరులకు నందింపజేయుటకు మిక్కిలి యాతురత పడుచు నెట్టకేలకు ఆ ధన్వంతర్యనుగ్రహమువలన నీ చరకచికిత్సాస్థానమునుగూడ నా వైద్యసోదరులకు నందింపజేయగలిగినందులకు ఆ ధన్వంతరి కనేకవందనము లర్పించుచున్నాడను. ఇందు అమూల్యములగు రసాయనయోగములును, వాజీకరణయోగములును, కలవు. మరియు జ్వరము, అతిసారము, రక్తపిత్తము, రాజయక్ష్మ, అపస్మారము, మొదలగు సమస్తవ్యాధులకు నిదానము సంప్రాప్తి చికిత్సాక్రమము మొదలైనవన్నియు సవివరముగ చెప్పబడినవి. ఇంతవివరముగ నేగ్రంథమునందును చెప్పబడియుండలేదు. ఆయుర్వేదగ్రంథములలో ప్రధానమగు నీచరకసంహితాసాహాయ్యమున ఆయుర్వేదము నందలి యనేకవిషయములను తెలిసికొని శాస్త్రయుక్తముగ చికిత్సను జేయగలరు. చ్యవనప్రాశ, తాళీసాదిచూర్ణము, మొదలగు నౌషధయోగములకన్నిటికి నిదియే ప్రధాన గ్రంథమై యున్నది. ఈ గ్రంథముయొక్క ప్రాశస్త్య మందరికిని తెలిసినదగుటచే నింతకంటె వివరించి వ్రాయ నవసర మెంతమాత్రమును లేదు. ఇందు ముప్పది యధ్యాయములు కలవు. ఈ ప్రకటనను జూచిన ప్రతివారు నీ గ్రంథమును స్వీకరించి ఆయుర్వేదమునం దపారమగు జ్ఞానమును సంపాదించి నాశ్రమకు తగినసాఫల్యమును కలుగజేయ ప్రార్థించుచున్నాడను. వెల రు. 6—0—0

అనుభవదీపిక

ఇదియొక అపూర్వ అత్యద్భుతనూతనగ్రంథము. ఇందలి విశేష మేమనగా? మేము మా ఫార్మసీయందు ఔషధములను చేయునప్పుడు స్వయముగ దగ్గర నుండి చూచుచు ఎప్పుడు ఏమిచేసినదియు మొదలగు సంగతుల నన్నిటిని ప్రతిమందునకును మందుప్రారంభించిన రోజు మొదలు తయారై జాగ్రతచేయువరకు మంచిచెడ్డలతో కూడ అతివివరముగ ఒకబుక్కులో వ్రాయుచుందుము. ఉదాహరణము - కొంతవల్లభ రసమును తయారుచేసిన ప్రతిసమయమునందును ఎట్టిలోహములను చేర్చినదియు, మిగిలిన వస్తువులను ఏవిధముగ చేర్చినదియు, అందుకుగల కారణములును, ఏకుప్పెలో ఎంతమందు పోసి ఏరోజున ఎన్నిగంటలకు పొయ్యిమీద పెట్టినదియు, ఏరోజున ఎన్నిగంటలకు దింపినదియు, దింపులోపుగ ఎన్నెన్ని మార్పులు జరిగినదియు, పిదప ఏరసముతో నూరి ఎంతెంత హెచ్చువేసి కుప్పెలుకట్టినదియు అరిసపిదప ఎట్లున్నదియు, మొదలగు

సంగతులను అతివివరణముగ వ్రాసితిమి. ఇంకను విశేష మేమనగా సగము సగము వంటలోనే కుప్పెలనుతీసి బ్రద్దలుకొట్టి లోపల ఏమి జరుగుచున్నదియు, పిదప మేము యేమి చేసినదియు, వివరముగ వ్రాసితివి . అంతియేగాక మాయొక్క లోపముచే గాని విధివశమున గాని ఏమైనను లోపములు సంభవించినయెడల వానిని స్పష్టముగ వ్రాసితిమి. ఇటులనే ప్రతిమందునకును వ్రాసితిమి. అందుచే ప్రతివారును ప్రతిమందును మిక్కిలి నిస్సందేహముగ చేసికొనవచ్చును. జ్ఞానాభివృద్ధికై కొన్నిమందులను చాలమార్పులతో చేసి చూచి వ్రాసితిమి. ఎట్లనగా వంటయౌషధములను పుటవిధానముగను, పుటౌషధములను వంటవిధానముగను, తయారుచేసియు చిన్నపుటము చెప్పబడినదానిని పెద్దపుటముచేతను, పెద్దపుటము చెప్పబడినదానిని చిన్నపుటముచేతను, తయారుచేసియు వ్రాసితిమి. శాస్త్రమునందుచెప్పబడినరోజులకు ఎక్కువగ గాని తక్కువగ గాని వండిచూచి వ్రాసితిమి. ఇవన్నియు జ్ఞానాభివృద్ధికొరకే. ఇట్లు ప్రతిమందునకును వ్రాసితిమి. మఱియు భస్మలు, ఆసవారిష్టములు, తైలములు, మొదలగువానియొక్క సంగతులను వ్రాసితిమి. ఇంతయేల? ఈపుస్తకమును వ్రాయునప్పుడు మేము అనేకచిత్రవిచిత్రములగు మార్పులను చేయుటచే సుమారు 20 సంవత్సరములనుండియు సంపాదించిన జ్ఞానము కంటె అనేకవిధములగు జ్ఞానమును సంపాదించితిమి. ఇంతకంటె మేమేమి వ్రాయవలయునో మాకే తెలియకున్నది. ఈ పుస్తకమునుచూచిన ప్రతివారును అధికమగు ఆశ్చర్యమును సంతోషమును పొందుచున్నారు. ఈ పుస్తకమును తెప్పించుకొని చూచినచో అన్ని సంగతులును మీకే బోధపడగలవు.

వెల ప్రతి 1 కి రు. 1-0-0

చరకసంహిత

(స్థానషట్కము)

ఆయుర్వేదచికిత్సాగ్రంథములలో అత్యుత్తమమగు చరకసంహితయందలి చికిత్సాస్థానమును ఇదివరలో ఆంధ్రీకరించి ప్రచురించినసంగతి అందరికిని తెలిసియే యున్నది. అత్యుత్తమమగు చరకసంహితను పూర్తిగ ఆంధ్రములోనికి పరివర్తనము చేయవలయునని అప్పటినుండియు పరిపూర్ణమైన ఉత్సాహముకలదు. ఒక ఉద్గ్రంథమును భాషాంతరీకరించుటలో అనేకవిధములగు వ్యయప్రయాసలను ఓర్వవలసియున్నది. మరియు ధనము, ఓర్పు, అనేక కార్యములను విడిచిపెట్టుట, అనేక శాస్త్రములయందుజ్ఞానము, మొదలగు ననేకవిషయములు కావలసియుండును. అనేక పరిస్థితులు అడ్డువచ్చుటవలన ఇప్పటివరకు పూర్తిచేయజాలకపోతిని. ఇదివరలో ఒక చికిత్సాస్థానమును మాత్రమే ఆంధ్రీకరించియుంటిమి. ఇప్పుడు మిగిలిన నిదాన విమాన శారీర ఇంద్రియ కల్ప సిద్ధిస్థానములను ఆంధ్రీకరించి "చరకసంహిత (స్థానషట్కము)" అనుపేరుతో ఒకేసంపుటముగ ప్రచురించితిమి. చరకముయొక్క పేరును వినిన ప్రతివైద్యునకును, మాచికిత్సాస్థానమునుచూచిన ప్రతిమానవునకును చరకమునందలి ఆధిక్య

మునుగూర్చి వేరుగ వ్రాయనవసరము లేదు. అయినను స్థానములయందలి విషయములను ఉదాహరణముగ వ్రాయుచున్నాము. నిదానస్థానమునందు జ్వరము, కుష్ఠము, ప్రమేహము, మొదలగు వ్యాధులయొక్క నిదానము, పూర్వరూపము ఉపశయము సంప్రాప్తి మొదలగునవి అతివివరముగ చెప్పబడినవి. నిదానమువిషయమై ఇతరగ్రంథములలో ఎచ్చటనుగూడ ఇంతవిపులముగ చెప్పబడియుండలేదు. ఇంకను చిత్రమేమనగా! ఆయాసందర్భములనుబట్టి చికిత్సకూడ తగువిధమున సంగ్రహముగ చెప్పబడినది. విమానస్థానమునందు ఎవరికిని సామాన్యముగ అర్థముకాని శాస్త్రవిషయములనేకములు కలవు. కలరా మొదలగు సాంక్రామికవ్యాధులనుగూర్చి చక్కగ చెప్పబడినది. ఆహారనియమములును విహారనియమములును ఆశ్చర్యకరముగ వ్రాయబడినవి. ప్రధానములగు శారీరవిషయములును చికిత్సావిషయములునుకూడ చెప్పబడినవి. దోషములు, మధురాదిరసములు, వ్యాధులు, గుర్వాదిగుణములు, ద్రవ్యస్వభావము, మొదలగు శాస్త్రప్రధానవిషయములు అతిగంభీరముగ వివరింపబడినవి. శాస్త్రమునకాధారమగు ముఖ్యవిషయములిందుకలవనియు వీనిననుసరించియే ఇతరగ్రంథములయందలి విషయములు వ్రాయబడినవనియు చెప్పినచో అతిశయోక్తి కానేరదు. విమానస్థానమనెడి పేరు తెలిసిన అందరికిని ఈసంగతి తెలిసియేయుండును. శారీరస్థానమునందు శుక్రస్వభావము, ఆర్తవస్వభావము, గర్భముకలుగువిధము, గర్భము అభివృద్ధినొందువిధము, శరీరమునందలి ఇంద్రియాదివివరణము, గర్భస్రావము కలుగుటకు కారణము, గర్భము సరిగ నిలుచుటకు ఉపాయములు, గర్భిణీస్త్రీలు ఆచరింపతగినవిధానములు, శిశువును పెంచవలసినవిధానములు, మొదలగునవి అతివివరముగను నవీనపద్ధతులకు తగునట్లుగను వ్రాయబడినవి. ఇంద్రియస్థానమునందు ప్రతివ్యాధియొక్కయు అరిష్టలక్షణములు అనగా మరణమునుకలిగించులక్షణములు మొదలగునవి అతివివరముగ చెప్పబడినవి. వైద్యుడు వ్యాధియొక్క సాధ్యాసాధ్యదుష్టలక్షణములను పూర్తిగ తెలిసికొనినప్పుడే సరియగు చికిత్సను చేయగలడు. కావున ఆలక్షణములను తెలిసికొనుటకై చరకుడు వానినంత వివరముగ వ్రాసియున్నాడు. కల్పస్థానమునందు వమనములనిమిత్తమును విరేచనములనిమిత్తమును ఉపయోగింపతగిన ద్రవ్యములయొక్క అనేకకల్పనలు చెప్పబడినవి. ఒక్కొక్కమూలికనుగూర్చి ఒక్కొక్క అధ్యాయమును చెప్పియున్నాడు. దీనినిబట్టి ఎంత వివరముగ చెప్పియున్నదియు మీరే గ్రహించుకొనగలరు. ఈ విషయములను చూచినచో శాస్త్రమునందిట్టి విషయములు కలవాయని ఆశ్చర్యమును పొందగలరు. సిద్ధిస్థానమునందు అనువాసనవస్తి నిరూహవస్తి మొదలగు శోధనకర్మలయొక్క విభాగమును, ఎట్టివారికి ఏవిధముగ చేయింపవలసినదియు, అందువలన కలుగు ఫలితములును, వమనములు విరేచనములు వస్తికర్మ మొదలగునవి అధికమైనప్పుడుగాని తక్కువైనప్పుడుగాని చేయవలసిన విధానములును, పిదప నాచరింపవలసిన పథ్యాదులును, వివరముగ చెప్పబడినవి. ఆయుర్వేదచికిత్సకు ప్రధానములగు పంచకర్మలును అతివివరముగ చెప్పబడినవి. చరకుడు ఒక్కొక్క విషయమునే గ్రహించి ఎట్లు చెప్పునో వేరుగ వ్రాయనక్కరలేదు. ప్రారంభించిన ప్రతివిషయమును అతివివరముగ పూర్తిగ వ్రాసియే విడిచిపెట్టును. కాబట్టి నేనింక

విశేషించి వ్రాయనక్కరలేదు. కొద్దిప్రతులనే ముద్రింపించితిమి. చరకమునందలి గౌరవాతిశయముచే త్వరలోనే ఖర్చుపడగలవు. కాన త్వరలో ఆర్డరు ఇచ్చువారికే లభింపగలవు. వెల ప్రతి 1 కి రు 7—0—0 లు.

N. B. మంచి కాగితములమీద ముద్రింపబడినది. క్యాలికో బైండు చేయబడినది. గొప్పగ్రంథము. కాన వెల అధికముగ వేయవలసియున్నను అందరికిని సులభముగ నుండునట్లు తక్కువవెలయే వేయబడినది.

జ్ఞప్తి—ప్రతిపుస్తకమునకును ప్రతిదఫాకును పోస్టేజి వగైరాఖర్చులను కొనువారే భరింపవలయును. భస్మప్రకాశికను, ఆంధ్రభైషజ్యరత్నావళిని, ఒకేసారి తెప్పించుకొనువెడల పోస్టేజిని మేమే భరించెదము. ఈరెండుగ్రంథములను ఆయుర్వేదౌషధరత్నాకరమునుకూడ నొకేసారి తెప్పించుకొనువెడల అయిదురూపాయలకును, ఈ మూడుగ్రంథములను చరకచికిత్సాస్థానమునుకూడ నొకేసారి తెప్పించుకొనువెడల పదిరూపాయలకును, ఈనాలుగుగ్రంథములను అనుభవదీపికను ఒకేసారి తెప్పించుకొనువెడల పదిరూపాయలపండ్రెండణాలకును, ఈ అయిదుగ్రంథములను చరకసంహితస్థానషట్కమును ఒకేసారి తెప్పించుకొనువెడల పదునారురూపాయలకును, పంపెదము. ఎట్లు తెప్పించుకొనినను పోస్టేజీ వేరే. వైవిధముగకాక వేరువిధముగ కలిపి తెప్పించుకొనువెడల సందర్భానుసారముగ తగ్గించి పంపెదము.

వలయువారు వ్రాయవలసిన విలాసము:—

డాక్టర్, శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి,
బెజవాడ.

మనవి:—భస్మప్రకాశికయొక్కయు ఆంధ్రభైషజ్యరత్నావళియొక్కయు తృతీయముద్రణమును, చరకచికిత్సాస్థానముయొక్కయు అనుభవదీపికయొక్కయు ద్వితీయముద్రణమును, నూతనముగ ఆంధ్రీకరింపబడుచున్న చరకసంహిత (స్థానషట్కము) యొక్క ప్రథమముద్రణమును, కొద్దిరోజులలో పూర్తికాగలవు. పిమ్మట దైవానుగ్రహమున్నచో "చరకసంహిత సూత్రస్థానమును" కూడ ప్రచురింప దలచితిమి. కావున వైద్యసోదరులకు ఆసంగతి మనవిచేయడమైనది.

ప్రకటన

ఆయుర్వేదౌషధముల నన్నిటిని శాస్త్రప్రకారముగ పరిశుభ్రముగ తయారుచేసి స్వల్పలాభమునకే విక్రయించి సర్వజనులకును సౌకర్యమును కలిగించి ఆయుర్వేదాభివృద్ధికి తోడ్పడనెంచి "కృష్ణా ఫార్మసి" అనెడిపేరుతో నొక ఆయుర్వేదౌషధకర్మాగారమును స్థాపించితిమి. సమస్తౌషధములును విరివిగ తయారుచేయబడుచున్నవి. మునిసిపాల్టీలు, తాలూకాబోర్డులు, డిస్ట్రిక్టుబోర్డులు, మొదలగు గొప్పగొప్పసంస్థలకు మందులు సప్లైచేయబడును. మలబారు హిమాలయప్రాంతము మొదలగు దూరదేశములనుండి యనేకవిధములగు మూలికలను తెప్పించియు, అభ్రకము మొదలగువానిని అనేకవిధములుగ పరీక్షలుచేయించియు, ప్రతిమందునకును స్వయముగ దగ్గర ఉండియు, మందులను తయారుచేయించెదము. అందుచే అమోఘముగ మిక్కిలి చక్కగ పనిచేయును. మిక్కిలి చౌకగ దొరుకును. ఇంతటి సౌకర్యము మరెచ్చటను కలుగదని మా అభిప్రాయము. మీకు ఏమందుకావలసినను మాకు వ్రాయుడు. కావలసినచో కేటలాగు పంపబడును.

ఈపుస్తకముగాని మాయితరపుస్తకములుగాని మందులుగాని ...నవారు

డాక్టర్, శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి,
బెజవాడ.

అని వ్రాయవలయును.

హెచ్చరిక—ఈ పుస్తకము క్రమప్రకారముగ "రిజిష్టర్డు" చేయ... ...డి. కాన ఇందలి యోగములనుగాని విషయములనుగాని ఇత... ...రును ఏవిధముగను ప్రకటింపకూడదు.

ఇట్లు,
గ్రంథకర్త.

END OF
TITLE